Donated by Smt A. Lai...

న్యాయనిర్ణేతలు మీరే అయితే?

(జవాబులు)

సైకిల్ షాపు సేఠ్ జీ రు. 200/-లు నష్టాన్ని భరించ వలసిందే! రవి మైనారిటీ తీరని పసివాడు. డబ్బు యిస్తున్నాడుగా అనుకొని అలాంటివాళ్ళు అడిగింది యిచ్చేయటం అమ్మకం దార్ల తప్పు. యింట్లో వాళ్ళ తల్లిదండ్రులు కాని లేక పెద్ద వాళ్ళు గాని దానికి అంగీకరిస్తున్నారో లేదో కనుక్కోవడమే కాకుండా, ఆ అబ్బాయి కొను క్కొన్న వస్తువును జాగ్రత్తగా సంరక్షించుకో గలడా అని కూడా ఆలోచించడం దుకాణందార్ల ప్రథమ కర్తవ్యం!

✤ ✤ ✤

2. పోలీసులు చెప్పింది నిజమే! రాముడూ, భీముడూ యిద్దరూ శిక్షను అనుభవించ వలసిందే! నేరం చేయడం ఎంత తప్పో, అలాంటి నేరానికి సహాయ కారిగా వుండటం కూడా అంతే తప్పు. రాముడు ఆ అమ్మాయిని ఏం చేయలేదన్నాడు కదా? తన స్నేహితుడిని కూడా ఆ నేరాన్ని చేయకుండా వారించానన్నాడు కదా? నిజంగా అలాంటి ఉద్దే శ్యమే వున్న వాడయితే కారును సరాసరి ప పోలీసు స్టేషను వద్దకో తోలుకొని పోయి వుండ వచ్చుగా!

✤ ✤ ✤

3. విశ్వం తరఫు లాయరు వాదనే సరైనది! జాగ్రత్త కోసం కట్టబడిన ఫుట్ పాత్ ల మీద నడిచే వాళ్ళు మళ్ళీ తాము 'ప్రత్యేక జాగ్రత్త' తీసుకోనవసరం లేదు. ప్రపంచంలో ముప్పాతిక వంతు నగటు మనుషులే. ఉదయంనుండి ఆఫీసులో పనిచేసి వచ్చే వాళ్ళు యితర విషయాలు ఆలోచిస్తూ, బడ లికతో, పరధ్యానంగా వుండటం సర్వసాధారణమే!

లేఖలు

ముద్దులొలొకు ముఖచిత్రాలతో వెలువడే మా "అపరాధ పరిశోధన'కు మా హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు. రాధ మాచేతుల్లో వాలగానే ముందు మేము చదివేది—'రక్తం పీల్చే రాబందులు.' ఎందుకంటే ఎంత భయంకరంగా వుంటుందో అంత సస్పెన్సుగా ఉండటమే కాకుండా ఆసక్తిగా కూడా వుంటోంది. ఇక 'పిశాచాలదిబ్బ'ను గురించి వేరే చెప్పాలా? కథల్లో నాటు బాంబు, ఉరి, తీరిన కసి ఫర్వాలేదు. 'నమ్మలేని నగ్న సత్యాలను, నిజంగా నమ్మలేక పోతున్నాము. 'అపరాధ పరిశోధన'లోని విశేషాలను ఎంత వ్రాసినా అది అతిశయోక్తి అనిపించుకోదు.

—ఎమ్. జి. జమాల్ & సరోజ, మామ్డ.

డిసెంబరు '78 నెల' అపరాధ పరిశోధన 'ఎప్పటి కన్నా పదిరోజులు ముందే అందించినందుకు అభినందనలు. దయచేసి "యఫ్. బి. ఐ. పరిశోధనల"ను పుస్తక రూపంలో తెస్తారని ఆశిస్తున్నాను. "రక్తం పీల్చే రాబందులు" సీరియల్ చాలా ఇంటరెస్టింగ్‌గా వుంది. "సంక్రాంతి ప్రత్యేక సంచిక" అత్యధిక శోభాయమానంగా మా ముందుంచాలని మనవి.

కాసుల రాజేశ్వర్, పరకాల.

డిసెంబరు నెల "అపతాధ పరిశోధన" ముఖచిత్రం చూడముచ్చటగా యున్నది. 'యఫ్. బి. ఐ. పరిశోధనలు" శీర్షికను ఈ నెలతో నిలిపివేసినందుకు చింతించుచున్నాము.

ఓసీ-రాక్షసీ! నీ ఆయువు నేటితో మూడినది!
వీరు నిజంగా రిహార్సల్సే చేస్తున్నారా...?!
Gopi


దెబ్బ!

పెన్షన్ చెక్కు మార్చుకుందామని—బ్యాంక్ మెట్లెక్కుతున్న మోహన్‌రావును 'ఢీ' కొట్టింది, అత్యంత నవ నాగరిక దుస్తులతో వున్న ఆ సుందరి! ఈ అనుకోని సంఘటనతో, ఆమె ఎడమ చంక కిందవున్న వేనిటీబేగ్ క్రింద పడిపోయింది.

మోహనరావు ఒక్క క్షణం దిమ్మరపోయి, తేరుకునేసరికి ఆమె కనురెప్పపాటులో కుడిచేతి సంచిలోనుండి రివాల్వర్‌ను బయటికితీసి, మోహనరావుకు గురిపెట్టింది.

"ఒక్క అడుగు కదిలేవా చచ్చిపోతావు, పక్కకి తప్పుకోవోయీ ముసలి బాబూ!" అని గర్జిస్తూ, ఎడమ చేతిలోని సంచితో మోహనరావుని బలంగా కొట్టింది; ఆ సుందరి.

ఆడవాళ్ళ చేతిలో—అందులో ఎడంచేతిలో అంత సత్తువ వుంటుందని మోహనరావు ఎన్నడూ అనుకోలేదు.

ఆ సంచిలో నోట్లు-నిండివుండటంవల్ల కాబోలు, కొంచెం గట్టిగానే—పొట్టపైన తగిలింది దెబ్బ— మోహనరావుకి! "అమ్మో!" అంటూ బాధతో మూలిగి, వకఅడుగు పక్కకు వేసేడు.

సుందరి మెరుపులాగ, కుడిచేత్తో రివాల్వర్ మడమని మోహనరావు తలపైనకొట్టి, క్షణం ఆలస్యం చేయకుండా పారిపోయింది.

* * *

మాజీ కమీషనర్ మోహనరావు, తలపాగాలాగా తలచుట్టూ కట్టబడిన కట్టుతో, కళ్ళు తెరచి చూసేడు.

ఆరుగురు అబలలు అతని చుట్టూ మూగివున్నారు.

"నాన్నా! మీరేమీ మాట్లాడొద్దు బాగా రెస్టు తీసుకోండి." అన్నది—18 ఏళ్ళ సుజాత. మోహనరావు

ముద్దులకుమార్తె—వాలుగవది!

"అవునండి. డాక్టరుగారు చెప్పేరు. మీరు కదల కూడదట! బాగా రెస్టుతీసుకోవాలట." అన్నది మోహన రావు భార్య లక్ష్మీదేవి, హాస్పిటలు మంచం చివరగా నిలబడి.

"ముసలిబాబట! ముసలిబాబు! ఎంత అవమానం! తప్పుకోండి అనికూడా అనలేదు—తప్పుకోవోయిట!" గొణుక్కుంటూ మోహనరావు పడకమీద కూర్చుని "నా సిగరెట్ పెట్టె ఏదీ?" అని అడిగేడు.

ఇందిర — మోహనరావు రెండవ కుమార్తె—22 ఏళ్ళ అమ్మాయి ముందుకొచ్చి. "సిగరట్లు కాల్చకూడదుట నాన్నా, డాక్టర్‌గారు చెప్పేరు" అన్నది.

తనచుట్టూ కాళ్ళవరకు కప్పబడివున్న శాలువని లాగేసి, మంచం చివరకు కాళ్ళు వేళ్ళాడేసి కూర్చుని, "వాకీ పైజమా, హాస్పిటలు చొక్కా ఎవరు తొడిగేరు?" అని ప్రశ్నించేడు కోపంతో!

కాన్పుకి సిద్ధంగావున్న పెద్దకుమార్తె లలిత అదుర్దాగా ముందుకొచ్చి "పడుకోండి నాన్నారూ, ఠాత్రల్లా మీకు అసలు వళ్ళు తెలియదు" అన్నది.

"ఈ రెస్టుచాలదా? జ్యోతీ, నా పేంట్ చొక్కా, ఎక్కడున్నాయో అందుకో అమ్మా!" అన్నాడు మోహన రావు.

జ్యోతిఅంటే అయిదవ పుత్రిక. తండ్రి మాటంటే జవదాటని అనుంగు పుత్రికారత్నం. ఆఖరు అమ్మాయి. పదహారేళ్ళ కుందనపు బొమ్మ

"నాన్నా! నీకు చాలా పెద్ద గాయం అయ్యింది నానా! ఎక్కడికీ కదలకూడదు కొన్నాళ్ళు." అందిమూడవ

కుమార్తె శ్యామల ఆదుర్దాతో.

"నా పేంట్, షర్టు యిట్లా అందుకుంటూరా, లేక పోతే నేనే వెళ్ళి వెతుక్కుని, వేసుకోమంటూరా?" అంటూ లేచి జ్యోతి యిచ్చిన బట్టలు అందుకని, "కళ్ళుమూసు కోండి కాస్సేపు" అంటూ చకచకా బట్టలు మార్చు కున్నాడు మోహనరావు.

ఎవ్వరికీ ఏవిధమైన సమాధానం చెప్పకుండానే మోహనరావు గంభీరంగా హాస్పిటలు బయటికి నడవ సాగేడు.

అతని వెనకాల అయిదుగురు కుమార్తెలు, భార్య, యిద్దరు నర్సులు, కేకలు వేసుకుంటూ, హాస్పిటలు గుమ్మం వరకు వెళ్ళేరు.

మోహనరావు చలించకుండా, టకటక నడుచు కుంటూ హాస్పిటలు దాటి వెళ్ళిపోయేడు.

పోలీసు కమీషనర్ గారి ఆఫీసు—హాస్పిటలుకి అర ఫర్లాంగు దూరంలో వుంది.

మోహనరావు చకచక కమీషనర్ గారి గదిలో జొరబడి 'విత్ యువర్ పర్మిషన్' అంటూ గది తలుపు బంధించి, వచ్చి కుర్చీలో చతికిల బడ్డాడు.

కమీషనర్ సుందర్రావు ఆశ్చర్యపోతూ, "ఏమిటి విశేషం? ఎవరైనా హంతకుడు తరుము కొస్తున్నాడా?" అన్నాడు.

"హంతకుడు కాదు.... నా సంసారం!" అన్నాడు.

"ఎట్లావుంది వంట్లో! బాగా బలంగా తగిలినట్లు వుందికదూ, దెబ్బ!" అన్నాడు...సుందర్రావు.

"దెబ్బకేంగాని, విశేషాలు చెప్పండి" అన్నాడు. మోహనరావు.

"విశేషాలు ఏమున్నాయి. నిన్నటి బ్యాంకిచోరీలో 30 వేల రూపాయలవరకు పోయేయి." అన్నాడు సుందర్రావు.

"ముందు ఓ సిగరెట్ యివ్వండి. ఆ హాస్పిటల్లో నా సిగరెట్లన్నీ దాచేసేరు." అన్నాడు మోహనరావు.

"ష్యూర్!.. తీసుకోండి" అంటూ గోల్డ్ ఫ్లేక్ పేకెట్ ఆఫర్ చేసేడు సుందర్రావు.

"థాంక్సు" అంటూ సిగరెట్ తీసుకుని, వెల్గించి, మనసారా దమ్ములాగి, పొగవదలి, ఆనందంతో తేలిపోతూ, "నన్ను అవమానం చేసిన" ఆడొంగగాడిదని గురించిన యిన్ఫర్మేషన్ ఏమైనా వుంటే యివ్వండి. ఆగాడిదని ఎట్లాగైనా జైలుకి పంపిస్తేగాని, నాకడుపుమంట చల్లారదు. అది కాదు సార్. ఎన్నిచోట్ల ఎన్ని దొంగతనాలు జరగడం లేదు. అనవసరంగా—వత్తపుణ్యానికి నన్న 'తప్పుకోవోయి—ముసలిబాబూ!' అంటుందా! ఇన్నాళ్ళ సర్వీస్లో వక్కనాడూ—ఏ రాస్కెలూ నన్ను యింతమాట అన లేదు సార్. ఇంతబతుకు బతికి ఇంటి వెనకాల చచ్చినట్లు—ఆఖరికి యీనాటికి—వక ఆడది—యింత గాత కూసి, పైగా రివాల్వర్తో కాల్చుతుందా? లేదుసార్! దాన్ని ఎట్లాగైనా నేను పట్టుకొని జైలుకి పంపి తీరాలి. అంతవరకు నాకు నిద్ర వుండదు!"

"ష్యూర్! అట్లాగే చెయ్యండి! మీకు ఏ విధమైన సాయం కావలసి వచ్చినా మేం వున్నాం. అయినా మా ప్రయత్నాలు మేము చేస్తూ వుంటాం. కింద పడిపోయిన వేనిటీబాగ్లో దొరికిన కారు డ్రైవింగ్ లైసెన్సు ప్రకారం ఆ దొంగ పేరు కె సరళ. అయివుండాలి. బంజారహిల్సులో మకాం అనివుంది. ఇది తప్పుడు ఎడ్రెస్సు అయివుండా

లని నా నమ్మకం. సెంట్రల్ ఇంటెలిజెన్స కూడా యీ అడ్రస్, లైసెన్సు యిచ్చిన ఆఫీసు వగైరా విషయాలు దర్యాప్తు చేస్తోంది." అన్నాడు సుందర్రావు

"ఈ కేసు అప్పుడే సెంట్రల్ యింటెలిజన్సుకి ఎట్లా వెళ్ళింది?" అన్నాడు ఆశ్చర్యంతో మోహనరావు.

"బ్యాంకులో డబ్బుపోయిన కాసేపటికి, ఎరో డ్రోమ్‌వద్ద,ఎయిర్ ఫోర్స్‌వాళ్ళ కాలనీలో దొంగతనం జరిగింది దాంతో సెంట్రల్ యింటెలిజన్సు రంగంలోకి వురికింది ఇది ఆమెది నాలుగో దొంగతనం."

"ఊc! బాగుంది. అయితే ఆ రాణీగారి వానిటీ బాగ్ మీద వేలిముద్రలు ఏమైనా వున్నాయేమో చూసేరా?" అడిగేడు మోహనరావు, సిగరెట్‌ను పూర్వపు ఆనందంతో పీల్చలేక, పీలుస్తూ.

"ఉహూ! గర్తుంచుకోవాలి! కాని ఆ నల్లటి లెదర్ వేనిటీబాగ్‌లో డ్రైవింగ్ లైసన్సు వుంది దాని నంబర్ 366402. లైసన్సు కె సరళ పేరిటవుంది. ఎడ్రెస్సు 104 బంజారాహిల్సు. హైద్రాబాద్. పోతే,రోజారంగు లిప్‌స్టిక్—అది ఆట్టే వాడబడలేదు. చిన్న చేతి రుమాలు ఒకటి వుంది."

మోహనరావు ఆశ్చర్యంతో కనుబొమ్మల్ని ఎగరవేసి, "ఏమిటి? ఇంతేనా?" అన్నాడు, తన చెవుల్నితవే నమ్మలేనట్లు.

"అవును అంతే!" అన్నాడు సుందర్రావు.

గది తలుపును లక్ష్మీదేవి దడదడ తట్టుతూ, "ఏమండీ, ఏమండీ!" అంటోంది బయటినుంచి.

"నా భార్యేలెండి. కాస్సేపు వాళ్ళగొడవ మరచిపోదాం మనం ఊc!ఇంతకీ ఆదొంగ గాడిద ఎట్లా తప్పిం

చుకుని పారిపోయిందిఅంటారు?" అన్నాడు మోహనరావు.

"నీలపురంగుఎంబాసిడర్ కారులో పారిపోయింది. లైసన్సు ప్లేట్ నిండా మట్టివుండి నంబర్ బాగా కనబడటం లేదు. 67,68 మోడల్సులో ఏదోవకటి అయివుండాలి."

"ఇంకేమీ పనికొచ్చే యిన్ఫర్మేషన్ లేదా?" అని అడిగేడు మోహనరావు, లేచి నిలబడుతూ.

"లేకేం! వుంది. సబ్ యిన్స్పెక్టర్ రంగారావు కేరవాన్ పోలీస్ స్టేషన్ లోంచి ఫోన్ చేసేడు అరగంట క్రితమే. అయిదడుగుల రెండు అంగుళాల ఎత్తుండే ఓ ఎర్రటి సుందరి, వకగంటన్నర క్రింతం, కేరవాన్ దగ్గర బేంక్ లోంచి, రివాల్వర్ చూపించి, పాతిక వేలు ఎత్తుకుని పోయిందట. ఆ అమ్మాయి భుజాన, ఎర్రటి షాపింగ్ బేగ్ వకటి వేలాడుతూ వుందిట" అన్నాడు పోలీసు కమీషనర్ సుందర్రావు

మోహనరావు ఓసారి పొట్టతడుముకొని లేచాడు, "థాంక్యూ, సార్" అంటూ.

వీధి తలుపు తెరిచే సరికి తేనెటీగల్లా మోహన్రావు కుంటుంబం అతనిచుట్టూ మూగింది.

* * *

దగ్గర నేవున్న ఎయిర్ ఫోర్స్ కాలనీలో కల్నల్ రఘునాధసింగ్ సణిగేడు "అదెట్లా కుదుర్తుంది. పైగా మీరు సివిలియన్ "అన్నాడు

"సివిలియన్‌గా నాకు చాలా బాధ్యత వుంది. ఈ కేసుని పూర్తిగా సెంట్రల్ యింటెలిజన్స్ వాళ్ళకి వది లెయ్యడానికి వీల్లేదు. నా ప్రయత్నం నేనూ చేస్తాను. ఇప్పుడు నన్ను మీరు ఎంత త్వరగా లకిడీకాపూల్ కి చేర వేస్తే అంత త్వరగా మీకాలనీ బేంక్ డబ్బు మీకుతిరిగి

దొరుకుతుంది.

"అవచ్చు, మోహనరావుగారూ! కాని యీ సమయంలో నన్ను, మీరు కారులో అంతదూరం తీసుకెళ్ళమనడం, సమంజసంగా లేదు."

"సమంజసంగా లేకపోవచ్చుసార్! ఈవ్యవహారంలో సామాన్య పౌరుడిగా మనందరికి కొన్ని బాధ్యతలున్నాయి. ఆ బాధ్యతల్ని తప్పించుకోచూడటం అసమంజసం గాని, నెరవేర్చుకోవడం ఏమీ అసమంజసం కాదు. మీదగ్గర కారుంది గనక, యిప్పుడు రైళ్ళు బస్సులుఏమీలేవు గనక, మీసాయం అడుగుతున్నా. ఏమంటారు?" అన్నాడు మోహనరావు, ఆఖరకు వచ్చిన సిగరెట్ ముక్కని నిర్లక్ష్యంగా అవతల పడేస్తూ.

"సరే మీరంత యిదిగా అడుగుతూ వుంటే, ఎట్లా కాదంటాను. సరే పదండి."

ఇద్దరూ కలిసి కారులో బేగంపేట పోలీసుస్టేషన్ కి వెళ్ళేరు.

బేగంపేట ఇన్స్పెక్టర్ దొంగతనం విషయం ఎత్తేసరికి మండిపోసాగేడు. "చాలాదారుణం సార్! దారుణం! తిన్నగా బ్యాంక్ లోకి వచ్చి, ఆ దొంగముండ రివాల్వర్ చూపించి, ధైర్యంగా డబ్బు ఎత్తుకొనిపోయింది చూడండి. ఒకటికాదు రెండుకాదు, యిరవయివేలు."

"'క్లూ'లు ఏమైనా చిక్కేయా?" అడిగాడు మోహనరావు.

"ఏక్లూలులేవు. ముమూలు ఎత్తు, పొడుగు, శరీరపు రంగు వగైరా వర్ణనలే. భుజాన మాత్రం ట్రావెలింగ్ బేగ్ వుంది."

"అదీ తెలిసిన వర్ణనే, సరే లక్ డీకాపూల్ దగ్గర లాడ్జిలో రెండు రోజుల పాటుంటాను. ఏదైనా కొత్త యిన్ఫర్మేషన్ దొరికితే ఫోన్ చెయ్యండి. అన్నట్లు మరో సాయం. మీ వద్ద సంకెళ్ళు వుంటే యిప్పించండి. మళ్ళీ వాపస్ చేయిస్తాను." అన్నాడు మోహనరావు.

కల్నల్ పొట్ట పగిలేట్లు విరగబడి నవ్వసాగేడు. ఎట్లాగైతేనేం నవ్వుని ఆపుకొని, "అదేమిటి? అప్పుడే దొంగ దొరికిపోయినట్లు సంకెళ్ళు అడుగు తున్నారు?" అన్నాడు.

"దొరికిపోయినట్లే. దాని కథ యింకో రోజులో ముగుస్తుంది." అన్నాడు సీరియస్‌గా మోహనరావు.

"అయితే యిస్తాను. తీసుకెళ్ళండి." అంటూ సంకెళ్ళ జత వకటి యిచ్చేడు బేగంపేట పోలీసు ఇన్‌స్పెక్టర్ యాదగిరి.

మోహనరావు, ఇన్‌స్పెక్టర్ యాదగిరికి 'థాంక్సు' చెప్పి, కలనల్‌గారి కారులో లక్ డీకాపూల్ చేరుకుని, ఆయనకి థాంక్సు చెప్పి, దిగి పోయాడు.

మరునాడు సాయంత్రం మోహనరావుకి ఫోన్ వచ్చింది, ఇన్‌స్పెక్టర్ యాదగిరి నుంచి.

"విశేషాలు కొత్తవి ఏమైనా వున్నాయా?" అడిగాడు మోహనరావు.

"అవును సార్. రెండు విషయాలు వున్నాయి. మొదటిది— ఆ గజదొంగ సుందరిని పట్టుకున్న వాళ్ళకి 25000 రూపాయలు బహుమతి యిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది."

"ఆఁ! పాతిక వేలే!" అన్నాడు మోహనరావు ఆశ్చర్యపోతూ... అడ్డొచ్చి.

"అవును. పాతిక వేలు! రెండో విశేషం: ఇవ్వేళ ఉదయం—ఆ సుందరి మలక్ పేట లోని బేంక్ లో డబ్బు కట్ట బోతూన్న మార్వాడీ చేతిలోంచి పది వేలు లాక్కుని వుడాయించేసింది. కుడిచేతిలో రివాల్వర్ వుందిట."

"ఎక్కడన్నారు?"

"మలకపేట్ లో. ఇప్పుడు అక్కడకి వెళ్తారా మీరు?" అన్నాడు ఇన్ స్పెక్టర్ యాదగిరి.

"అక్కర లేదు."

అని ఫోన్ పెట్టేసి, రూం బాయిని పిల్చి, "అరే బాబూ! మేనేజర్ ని అడిగి, ఒక టెలిగ్రాం ఫారం, ఆంధ్రప్రదేశ్ రోడ్ మేప్, పది అంగుళాల గట్టి దారం, వక స్కేలు త్వరగా పట్టుకురా." అనిచెప్పి, సిగరెట్ వకటి వెల్గించుకుని, టేబిల్ దగ్గర ఆలోచిస్తూ కూర్చున్నాడు.

రూంబాయ్ పదినిముషాల్లో టెలిగ్రాం ఫారం, రోడ్ మేప్, దారమూ, స్కేలూ తీసుకొచ్చి యిచ్చాడు.

మోహానరావు గది తలుపు వేసేసుకుని, రోడ్ మేప్ ని బల్లపైన పరిచి, దారాన్ని, స్కేలుని తీసుకుని, పనికి వుపక్రమించేడు.

ఓ పదినిమిషాల తర్వాత తలుపు తీసేసి, టెలిగ్రాం ఫారం నింపడం పూర్తిచేసి, రూంబాయ్ ని పిల్చి, "నీకో రూపాయి బహుమానం. దీన్ని అర్జంటుగా పెద్ద పోష్టాఫీసులో యిచ్చెయ్యాలి. ఇదిగో టెలిగ్రాంకి డబ్బు. అర్ధరాత్రి నాకు ఏదైనా టెలిగ్రాం వస్తే, లేపు." అని చెప్పి, కిందకి భోజనం చెయ్యడానికి వెళ్ళిపోయేడు మోహానరావు, వుత్సాహంగా.

* * *

తెల్లవారు ఝామున నాలుగింటికి మోహనరావు మాంచిగాఢ నిద్రలో వుండగా, టెలిగ్రాఫ్ బంట్రోతు వచ్చి రూంబాయ్‌ని లేపేడు.

రూంబాయ్ మోహనరావుని లేపేడు.

మోహనరావు టెలిగ్రాం చదువుకొని, రూంబాయ్‌తో చెప్పేడు.

"అర్జెంటుగా నాకో టాక్సీ పట్టుకురా. అర్జెంట్."

హడావిడిగా తన బట్టలు సంచిలో పర్దుకుని, సంకెళ్ళు కూడా బేగ్‌లో భద్రంగా వున్నాయో, లేవో అని మరో మారు చెక్ చేసుకుని, బయటికి నడచాడు.

* * *

మోహనరావు వచ్చిన అలికిడి విని కమీషనర్ గారు ఆలోచనల్లోంచి యివతల పడి, సిగరెట్‌ని నోట్లోంచి బయటికి లాగి, చేత్తో పట్టుకున్నారు. సంకెళ్ళలో వున్న సుందరిని చూడగానే ఆ సిగరెట్ చేతిలోంచి జారి నేలపై పడింది.

"ఈవిడే సార్! గజదొంగ సరళాదేవి. ఈయన పోలీసు కమీషనర్ గారు" అంటూ, మోహనరావు యిద్దరికీ పరిచయం చేసేడు.

"గుడ్ యీవెనింగ్ దేవిగారూ!" అంటూ నవ్వుతూ లేచేడు కమీషనర్ సుందర్రావ్.

"ఏడవండి." అంది రుసరుస లాడుతూ సంకెళ్ళలో బంధింప బడిన సుందరి.

ఆమె గొంతు యింత బొంగురుగా వుందేమా అని, కమీషనర్ గారు కాస్త ఆశ్చర్యపోయేరు.

"ఈవిడను ఎట్లా కనుక్కున్నారు సార్?" అన్నాడు కమీషనర్ గారు.

'సార్' అని తనని గౌరవంగా సంబోధించినందుకు, మోహనరావు ఛాతీ రెండు అంగుళాలు పైకి వుబికింది.

"ఈ సుందరి, బేంక్ దొంగతనాలు చేసే ప్రదేశాలకి చాలా కొద్ది మైళ్ళ దూరంలోనే నివసిస్తూ వుండి వుండాలని అనుమానం వేసింది నాకు." అన్నాడు మోహనరావు.

"ఊ! తర్వాత." అన్నాడు కుతూహలంగా సుందర్రావు.

"తర్వాత ఏముంది? హైస్కూలు జామెట్రీ గుర్తొచ్చింది. ఈ దొంగతనాలు జరిగిన కేరవాన్, ఫలక్‌నుమా, మలకపేట, బేగంపేట వగైరా ప్రదేశాలను మేప్ మీద తిన్నటి గీతలతో కలిపి, వాటికి పెర్‌పెండిక్యులర్‌గా ఒకో గీత గేస్తే, యీ గీతలన్నీ ఒకే కేంద్రంలో కలుస్తున్నాయి. ఆ ప్రాంత యీ సుందరి నివసిస్తూన్న స్థలమని నా వూహ. ఆ కేంద్రం ఉస్మానియా హాస్పటలు దగ్గర కొచ్చింది. సాధారణంగా దొంగలు పేర్లు మార్చుకుంటారు. ఎంత పేరు మార్చుకున్నా యింటి పేరో, మార్చుకున్న పేరులో కొంత భాగమో మార్చకుండా వుంచుకుంటారు. అంచేత హాస్పటలు ఏరియాలోని నా మిత్రుడు ఎస్.ఐ. మనోహరానికి టెలిగ్రాం యిచ్చేను—ఆ ప్రాంతంలో ఎవరైనా—కొత్తగా బయటికి వచ్చిన దొంగలు వున్నారా అని. నా అనుమానాన్ని ధృవపరుస్తూ కె.సుందరయ్యా అనేదొంగ ఆ ప్రాంతలోకొత్తగాబయటికి వచ్చినట్లు సమాధానం అడ్రసు ప్రకారం వచ్చింది. వెంటనే వెళ్ళి, నా అనుమానాన్ని దృఢ పర్చుకొని అరెస్టు చేసేను."

"మరి అతనెక్కడ? ఈమె ఎవరు?" అడిగాడు

సుందర్రావు ఆశ్చర్యంతో.

"అతనే– యీామె." అంటూ మోహనరావు, సుందరి విగ్గును వూడ లాగేడు.

సుందరయ్య, మోహనరావును మింగేసేట్లు చూస్తూ నిలబడ్డాడు.

సుందర్రావు ఆశ్చర్యంతో కనుబొమలు ఎగర వేసేడు.

"సుందరయ్యా! నువ్వో చిన్న పొరబాటు చేసేవు. దాంతో నాకు సుందరి నిజంగా ఆడదేనా అనే అను మానం వచ్చింది. నాకు ఆరుగురు ఆడపిల్లలున్నారు, అందులో ఏ వక్కరికీ యిప్పుడు పదహారేళ్ళకి తక్కువ. 22 ఏళ్ళకి ఎక్కువలేవు. కాని వాళ్ళ వేనిటీ బేగ్సులో ఎన్నడూ అయిదారు రకాల అలంకార ద్రవ్యాలకి తక్కువ వుండేవి కావు. మరి నీ బేగ్‌లో ఒక్క లిప్‌స్టిక్ మాత్రమే వుంది. అదిగాక నీవు నన్ను కొట్టిన దెబ్బ యీ జన్మలో మరచిపోలేను. ఆడవాళ్ళు అంత బలంగా దెబ్బ కొట్టగల రంటే, నాకు నమ్మకం కల్గలేదు. చివరకు నా అనుమానమే నిజం అయ్యింది." చెప్పాడు మోహన రావు.

ఎలక్ట్రిషియన్:– ఈ వైరు పట్టుకో!

అసిస్టెంట్:– పట్టుకున్నాను.

ఎలక్ట్రిషియన్:– ఏమైనా అయిందా?

అసిస్టెంట్:– లేదు.

ఎలక్ట్రిషియన్:– అయితే ఆ రెండో వైరు పట్టుకోకు. కరెంట్ పాస్ అవుతుంది.

—రంకిరెడ్డిరాము, తాడేపల్లిగూడెం

రచయితతో బాతాఖానీ

సుప్రసిద్ధ డిటెక్టివ్ నవలా రచయిత
శ్రీ విశ్వప్రసాద్ గారితో పరిచయం.

ప్ర: విశ్వప్రసాద్‌గారూ! మీ పూర్తి పేరేమిటో తెలుసుకోవచ్చా?

జ: ఇంటిపేరు 'ముప్పన'. పూర్తిపేరు చాలా పెద్దది. ఆ పేరులోంచి ఐదు అక్షరాలు 'విశ్వప్రసాద్' గా రూపొందాయి. పూర్తిపేరు కంటే ఈపేరే అందరికీ తెలుసు.

ప్ర: మీరీ సాహిత్యరంగంలోకి ప్రవేశించి ఎంత కాలం అయింది? అంతకు పూర్వం ఏం చేసేవారు?

జ: 20 ఏళ్ళయింది. 1952 నుండి కథలు, గేయాలు, నాటికలు వ్రాస్తూ 1956లో మొదటి నవల వ్రాశాను. 1950 నుండి 1960 వరకు ఉపాధ్యాయ వృత్తి చేశాను.

ప్ర: మీ తొలినవల ఏదండి? ఇప్పటికి ఎన్ని నవలలు వ్రాశారు? ఎన్ని ప్రచురించ బడ్డాయి?

జ: కలిమితెచ్చినకల్లోలం—నా మొదటి నవల. ఇప్పటికి నూరు నవలల కంటే ఎక్కువే వ్రాసి వుంటాను. వ్రాసినవన్నీ ప్రచురింప బడ్డాయి.

ప్ర: కథలు ఏమైనా వ్రాశారా?

జ: 20 కథలు వ్రాశాను. తర్వాత తెలుసుకున్నాను— నాకు చిన్న కథలు వ్రాయడం చేత కాదని. వెంటనే మానేశాను.

ప్ర: మీ రచనలన్నీ పునర్ముద్రణలతో సహా ఎన్ని వేల కాపీలు అమ్ముడై వుంటాయో, చెప్పగలరా?

జ: దాదాపు యిరవై లక్షల కాపీలు.

ప్ర: వాటిలో ఏ నవల ఎక్కువ కాపీలు అమ్ముడయింది? ఎన్ని సార్లు ముద్రించారు?

జ: వేళ్యా. ఇప్పటికి ఆరుసార్లు ముద్రించారు. ఏడోసారి ముద్రిస్తున్నారు.

ప్ర; మీ నవలల్లో మీకు అన్నిటా బాగా పేరు తెచ్చిన నవల ఏదో చెప్తారా?

జ: తనకు పుట్టిన బిడ్డల్లో ఏ బిడ్డ గొప్పవాడు అని అడిగితే, ఏ తండ్రీ చెప్పలేడు. మమకారం అలాంటిది. నేను వ్రాసిన నవలలన్నీ ఐదారు సార్లు పునర్ముద్రింపబడ్డాయి. కొన్ని లక్షల కాపీలు అమ్ముడయ్యాయి. అయితే మీరు అడిగినట్లు పేరు తెచ్చే 'మంచి'నవల ఒకటి వ్రాయాలనుకుంటున్నాను. వ్రాస్తాను.

ప్ర: ఈ మధ్య మీరు చలనచిత్రాలకు కూడా కథలు వ్రాస్తున్నారు. ఇప్పటివరకు ఎన్ని చిత్రాలకు వ్రాశారు? వాటి పేర్లుకూడా చెప్పండి?

జ: ఆరు. జగత్ కిలాడీలు, రౌడీ రాణి, మాస్టర్ కిలాడీ, జేమ్స్ బాండ్ 777, భలే మోసగాడు, కత్తుల రత్తయ్య.

ప్ర: వీటన్నిటికి మాటలు కూడా మీరే వ్రాశారా?

జ: అవును. అన్నిటి నేనే కథ

ప్ర: మీ తొలిచిత్రం ఏదండీ?

జ: జగత్ కిలాడీలు.

ప్ర: మీకు పేరుతెచ్చిన చిత్రమేది?

జ: ముమ్ముందు రావాలి.

ప్ర: మీరు సాంఘిక చిత్రాలకు కథ- మాటలు ఎందుకు వ్రాయడం లేదు?

జ: నేను పుట్టినప్పటి నుండి 'సున్నిత మనస్తత్వాన్ని' ఎక్కువగా యిష్ట పడతాను. దాన్నే 'సెంటిమెంటల్' అంటారు. నేను వ్రాసిన డిటెక్టివ్ నవలల కంటే సాంఘిక నవలల్నే పాఠకులు ఎక్కువగా ఆదరించారు. వాటిలో సెంటిమెంట్ ఎక్కువ. నిజం చెప్పాలంటే, నేను సాంఘిక చిత్రాల్లో ఎక్కువగా రాణించగలననే నమ్మకం వుంది. నా మీద ప్రొడ్యూసర్లకు, డైరెక్టర్లకు నమ్మకం కలిగి నప్పుడు, సాంఘిక చిత్రాలకే కథలు, మాటలు వ్రాస్తాను.

ప్ర: సినిమా కథకీ, మామూలు నవలకీ వ్రాయటానికి ఏమైనా తేడా వుందా? రెంటిలో ఏది వ్రాయటం కష్టమని మీ అభిప్రాయం?

జ: నవలలో రచయితకి స్వేచ్ఛ వుంటుంది. ఏ రచయిత అయినా నవల బాగా వ్రాయగలుగుతాడు. పబ్లిషర్‌కి నచ్చితే అది వెలుగులోకి వస్తుంది. ప్రజాదరణ పొందుతుంది.

సినిమా కథలో రచయితకు స్వేచ్ఛ వుండదు. కథ, పాత్రచిత్రణ మొదలైన వివరాలు తెలియని వ్యక్తుల ప్రమేయం ఎక్కువగా వుంటుంది. అంతా కలసి రచయిత వ్రాసిన కథను పీకి పాకం పెట్టి, నానా రభస చేస్తారు. కథ రాసిన రచయిత సినిమా చూస్తే

గుండె ఆగి పోతుంది.

ప్ర: తెలుగులో ప్రస్తుతం వచ్చే 'క్రైమ్' చిత్రాలపై మీ అభిప్రాయం ఏమిటి? ఇంతకంటే మంచి చిత్రాలు రావాలంటే ఎలాంటి కృషి అవసర మంటారు?

జ: విడుదలయిన చిత్రాల్లో మూడొంతులు మంచివే వచ్చాయి. ఇంతకంటే మంచి చిత్రాలు రావాలంటే రచయిత భావాల్ని, కథను, పాత్రల స్వభావాన్ని, సంభాషణల్లోని మెలికలను దర్శకుడు క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలి. క్రైమ్ కథలు వ్రాయగల రచయిత లున్నారు. వారిని అర్థం చేసుకోగల ప్రతిభావంతులైన దర్శకులు కావాలి.

ప్ర: మన డిటెక్టివ్ సాహిత్యంలో రచనే వృత్తిగా తీసుకొని జీవించే రచయితలు వున్నారా? లేక దీనినే వృత్తిగా తీసుకొని దీనిపైనే ఆధారపడి జీవించ వచ్చునంటారా?

జ: సాహిత్యం అన్న తర్వాత ఏదైనా ఒకటే!

సాహిత్యాన్ని వృత్తిగా తీసుకున్న రచయితలు చాలా మంది వున్నారు. అయితే 'రచయిత'గా మంచి పేరు సంపాదించుకుంటే, ఈవృత్తి మీదే ఆధార పడవచ్చు.

ప్ర: మీ వయస్సు, వృత్తి, విద్యాభ్యాసం. సంతానం గురించి వివరాలు చెప్తారా?

జ: 36 సంవత్సరాలు. మొదట్లో ఉపాధ్యాయ వృత్తి. తర్వాత రచన. ఆ తర్వాత రచన-ప్రచురణ.

తెలుగు, హిందీ, యింగ్లీషు బాగా వచ్చు. చాలా సర్టిఫికెట్స్ వున్నాయి.

ఇద్దరబ్బాయిలు, ఒక పాప.

పెద్దబ్బాయి. పేరు M.S. భగవాన్, రెండో

అబ్బాయి M.B. భగవాన్. పాప పేరు—సరస్వతి. ముగ్గురూ కాన్వెంటులో చదువు కుంటున్నారు.

ప్ర: మీ జన్మస్థలం ఏదండీ?

జ: పెద్దాపురం—తూర్పు గోదావరి జిల్లా.

ప్ర: డిటెక్టివ్ రచన చేసేటప్పుడు మీరు ముఖ్యంగా తీసుకొనే జాగ్రత్తలు ఏమిటో వివరిస్తారా?

జ: తెల్ల కాగితాలు, పెన్ను, కామ్ రూమ్.

క్షమించాలి. ఓ ప్లాటు ఆలోచించడం, కథ వ్రాయడం నాకు అలవాటు లేదు. ఆలోచిస్తే నాకు ప్లాటు కుదరదు. అందుకని, వ్రాయడం మొదలు పెట్టి, వ్రాస్తూ, ఆలోచిస్తూ, అల్లుకుంటాను కథను.

ప్ర: 'విధి' ని నమ్ముతారా మీరు?

జ: నేను నాస్తికుణ్ని. 'విధి' మీద, 'అదృష్టం' మీద నాకు నమ్మకంలేదు 'మనిషిమీద', 'మానవ ప్రయత్నం' మీద నాకు నమ్మకం ఎక్కువ.

ప్ర: శ్రీమతి ఇందిరా గాంధీ తీసుకొస్తున్న సంస్కరణల మీద, ప్రస్తుత రాజకీయ పరిణామాల మీద మీ అభిప్రాయం ఏమిటి?

జ: శ్రీమతి ఇందిరా గాంధీ— మనం పురాణాల్లో చదువుకునే ఆదిశక్తిలాంటిది. ఆమెకు తిరుగు లేదు. ఆమె గురించి మనం చర్చించ నక్కర్లేదు. ఆలోచించ కూడదు.

ఒక్కటి మాత్రం నిజం. ఆమె చేతిలో భారతదేశం సర్వాంగ సుందరంగా, సుఖసౌఖ్యాలతో తులతూగుతుంది.

ప్ర: మీరు మొదటి నుండీ రచయిత కావాలనుకునేవారా? లేక అనుకోకుండా యీ రంగంలోకి దిగారా? మొదట్లో మీ అనుభూతులు ఎలా వుండేవి?

జ: చదువుకునే రోజుల నుండీ 'రచయిత'ను కా

లనే అనుకున్నాను. అయ్యాను. చెయ్యాలనుకున్న పని చేస్తున్నాను కనుక, అప్పుడుగాని, యిప్పుడుగాని అనుభూతులంటూ లేవు. అంతా మామూలే

ప్ర: ప్రసాద్ గారూ! మిమ్మల్ని రచయితగా పరిచయం చేసినవారెవరు? వృద్ధిలోకి రావటానికి సహాకరించిన వారెవరు?

జ: .V.S. సంస్థవారు, ఆ సంస్థ అధినేత M. వెంకటేశ్వర్లు సెట్టిగారు.

ప్ర: ప్రస్తుతం మీరేవైనా కొత్త నవలలు వ్రాస్తున్నారా? వాటి గురించి చెప్పండి?

జ: నా క్రొత్త నవలలు ఈ నెలలోనే విడుదలవుతున్నాయి.

ఒకటి— ఛాలెంజి రాణి.

రెండు— రాణీలకు రాణి.

ప్ర: 'జీవితం' గురించి మీ అభిప్రాయం ఏలాంటిది?

జ: జీవితం పూలపాన్పు కాదు. మంచి, మానవత్వాలతోను, నీతి-నిజాయితీల తోను మనం మన జీవితాన్ని పూల పాన్పు చేసుకోవాలి. చెడ్డను విస్మరించి, మంచిని, కష్టాలను లెక్క చెయ్యకుండా సుఖాన్ని పొంద గలిగిందే 'జీవితం'.

ప్ర: 'డబ్బు' గురించి మీ అభిప్రాయమేమిటి? మానవ జీవితంలో డబ్బు విలువ ఎంత వరకు?

జ: డబ్బు కోసం మనం బ్రతకడంలేదు, బ్రతకకూడదు. డబ్బు మనల్ని సంపాదించలేదు. అలా సంపాదిస్తే మనం వస్తువుతో సమానం.

మనం డబ్బును సంపాదిస్తున్నాం. డబ్బు మనకు బానిస.

మరో విషయం: తినడానికి మనం పుట్టలేదు. బ్రతకడానికి తింటున్నాం. డబ్బు విషయం కూడా అంతే.డబ్బు కోసం మనం బ్రతకడం లేదు. మన కోసం డబ్బు చలామణీ అవుతున్నది.

ప్ర: రచయితగా మీ అనుభవాలు తెలుసుకోవాలని వుంది?

జ: రాజకీయ వేత్తలు, సినిమా నటీ నటులు— తాము చాలా గొప్ప వారనుకుంటారు. ప్రజలు తమను గౌరవిస్తారని, ఆరాధిస్తారని, ప్రేమిస్తారని అనుకుంటారు.

కాని, రచయితకు— అంతరంగికంగా, రహస్యంగా లభించే గౌరవం, ఆరాధన, ప్రేమలకంటే రాజకీయ నాయకులకు, సినీ నటీ నటులకు లభించవేమోనని నా అభిప్రాయం.

ఈ విషయంలో నేను అనుభవించింది తక్కువే అయినా, ఆనందించింది చాలా- చాలా ఎక్కువ.

ప్ర: నూతన రచయితలకు మీ రెంతవరకు ప్రోత్సాహమిస్తున్నారు?ఒకరచయిత వెలుగులోకి రావాలంటే కృషి అవసరమా లేక, పరి తులు కలిసి రావాలంటారా?

జ: భగవాన్ పబ్లికేషన్స్ స్థాపించాక నేను చాలా మంది క్రొత్త రచయితల్ని ప్రోత్సహించాను. రచయితగా పేరు పొందాలంటే కృషే కాదు — భాష, భావ కల్పనల మహాసాగరం వుండాలి. 'పరిస్థితి', 'ప్రోత్సాహం', 'అదృష్టం', అంటే; నేను నమ్మను.

ప్ర: మీ జీవితాశయం ఏమిటి?

జ: ప్రస్తుతం. నేను వ్రాసిన నూట చిల్లర నవలలు 'భగవాన్ పబ్లికేషన్స్' ద్వారా ఏజంట్లు, పాఠకులు కోరి

గానే తేవనకుండా— అన్నీ అందజేయాలనుకుంటున్నాను. 1972 లో యిదే నా ఆశయం.

ఇదిగాక ఆశయాలంటారా— యింకా—చాలా—చాలా వున్నాయి. అమల్లో పెట్టాక మీకే తెలుస్తాయి.

ప్ర: మీ ఆశయాలు అమల్లోకి వచ్చే సమయం కోసం నిరీక్షించమంటారా?

జ: వద్దు. ఎప్పటి కప్పుడు మీకు నేనే చెబుతాను.

ప్ర: మీ అభిమానులకు మీరు వుత్తరాలు వ్రాస్తారా? కోరితే మీ ఫోటోలు పంపగలరా?

జ: నా అభిమానులందరికీ ఎప్పటి కప్పుడు ఉత్తరాలు వ్రాస్తాను. విడి విడిగా ఫోటోలు పంపలేక, నా ప్రతి పుస్తకం మీద నా ఫోటో ప్రచురించాను

ప్ర: 'అపరాధ పరిశోధన'లో ఇంత వరకు మీ కథ ఏదీ పడలేదు. మీ అభిమానుల కది నిరుత్సాహంగా వుంది. మీరేమంటారు?

జ: గొంతుకలో వెలక్కాయ పడ్డ ప్రశ్న వేశారు "అపరాధ పరిశోధన" 'మనది'. కాని; మన పత్రికలో నేను కథ వ్రాయకపోవడం నాకే నిరుత్సాహంగా వుంది. కాని; నేను పది పేజీల కథ వ్రాయాలంటే వంద పేజీల నవల అవుతుంది. వంద పేజీల నవల వ్రాయాలనుకుంటే వెయ్యి పేజీల సీరియల్ అవుతుంది. "అపరాధ పరిశోధన" కు నేను చాలా రుణపడి వున్నాను. ఎప్పుడో బాకీ తీర్చుకుంటాను, వడ్డీతో సహా.

ప్ర: మీ అభిమానులకు మీరిచ్చే సందేశం ఏమిటి?

జ: మంచి పత్రికలను, ప్రచురణ సంస్థలను ప్రోత్సహించండి మంచి నవలలు,రచనలు చదవండి మంచి రచయితలను ఉత్సాహపరచండి.

*

విశ్వప్రసాద్ రచనలు

జూలై విడుదల:—

1. ఛాలెంజి రాణి	రు. 2.00
2. జానీ వాకర్ (మొదటి భాగం)	రు. 2.00

జూలై విడుదల :—

1. రాణీలకు రాణి	రు. 2.00
2. జానీవాకర్ (ఆఖరి భాగం)	రు. 2.00

ప్రతులకు :—

భగవాన్ పబ్లికేషన్స్

మద్రాసు - 24.

కె.వి.యస్.ప్రకాశరావు

పసివాని హత్య

ఉదయం ఎనిమిది గంటలయింది.

వేడి టీ త్రాగి, చార్మినార్ సిగరెట్టు వెలిగించి, క్లయింట్స నుండి వచ్చిన వుత్తరాలను చూస్తూ కూచున్నాడు డిటెక్టివ్ అశ్వనీ కుమార్.

గది గుమ్మంముందు అలికిడి విని తలెత్తి చూశాడు.

టీ కొట్టు కుర్రాడు నిలబడి ఉన్నాడు.

"ఏరా! గ్లాసు తీసుకొని వెళ్తావా ?"

"మా అయ్య లెక్క పట్టుకొని రమ్మన్నాడండి."

కుర్రాడి మాటలు విని వాడికేసి వురుముతూ చూశాడు అశ్వని. అప్పుడే లోపలికి ప్రవేశించిన రేవతిని చూసి, కోపమంతా ఆమె పై చూపాడు.

"నీలాంటి అసిస్టెంటు నా దగ్గరుండడం శుద్ధ వేస్టు! వాడు చూడు, బాకీ, బాకీ అంటూ నిలబడ్డాడు. యిప్పుడున్నది నే నొక్కడినే కాబట్టి సరిపోయింది. రేపిదే ఎవరయినా క్లయింట్స వున్నప్పుడడిగితే నా పరువేం కాను. బాకీలు జమ కట్టలేదా ?"

"బాస్ !" చిన్నగా అన్నది రేవతి. "యిప్పుడే బాకీ జమ కట్టి వస్తున్నాను. యింతలో వాడిక్కడికి వచ్చాడు." అంటూ కుర్రాడికేసి చూసి 'నువ్వు పోరా.' అన్నదామె.

అశ్వనిలో కోపం మంచులా కరిగిపోయింది.

"రేవతీ యిక మీదట సాధ్యమయినంత వరకు అప్పులు చేయకు !" అన్నాడతను.

రేవతి నవ్వుకుంటూ లోపలి గదిలోనికి వెళ్ళింది. అప్పులు చేయకపోతే బాస్‌కు చార్మినార్ సిగరట్లు లభ్యం కావు ! టీలు సప్లయి నిలచి పోతాయి. ఎటొచ్చి తనే రెండు వైపులా చివాట్లు భరించాలి.

వీధిలో కారు ఆగిన ధ్వని, 'రేవతీ!' అనే బాస్ కేక విని, హేండ్ బుక్కు, పెన్సిల్ తీసుకొని అశ్వని ముందు నిలబడింది రేవతి.

లోపలికి ప్రవేశించిన వ్యక్తిని చూసి దీర్ఘంగా నిట్టూర్చి "మీరా డాక్టర్ ! ఎవరో పెద్ద క్లయింటు వచ్చారనుకున్నాను." అన్నాడు అశ్వని.

డాక్టర్ కేశవరావు నవ్వుతూ ఒక కుర్చీలో కూచుని, "అశ్వనీ ! యిప్పుడు నేను నీకు క్లయింటునే!'' అన్నాడు.

''మీకు నా సహాయమా ! వాటె వండర్ ! నమ్మలేను.'' అన్నాడు అశ్వని సిగరట్టు పీల్చుతూ.

డాక్టర్ కేశవరావుకి సుమారు అరువది సంవత్సరాలుంటాయి. ప్రైవేటు డాక్టరుగా పట్నంలో ప్రసిద్ధి పొందాడు. ఎందరినో మృత్యుముఖంనుండి కాపాడాడతను.

అశ్వనికి,డాక్టర్ కేశవరావంటే ఎనలేని అభిమానం. అందుకు కారణం లేకపోలేదు. అశ్వనిని కూడ మరణశయ్య నుండి తేవదీ సినవాడు డాక్టర్ కేశవరావే! ఆ అభిమానమే అశ్వనిది.

"నిజంగా అశ్వని ! చిత్రమయిన కేసు. నువ్వు అపరాధులను బంధించాలి ఫీజు కూడ యిస్తాను."నవ్వుతూ అన్నాడు డాక్టర్ కేశవరావు.

"సారీ డాక్టర్ ! మీరు ఫీజు యిస్తే నేను అసలు కేసు తీసుకోను," అన్నాడు అశ్వని.

"అదికాదు అశ్వని. నీ టరమ్సు నీవి."

"కాదనను, కాని మీరు నాకు పితృ సమానులు. ఇక కేసు గురించి చెప్పండి." దృష్టిని మరోవైపు మరల్చుతూ అడిగాడు అశ్వని కుమార్.

"అశ్వనీ ! యిప్పుడే నేను ఒక చోటకు వెళ్ళి వచ్చాను. అక్కడి దృశ్యమంతా నా కనులముందే కదు ల్లాడుతోంది" డాక్టర్ కంఠం గద్గ మయింది. కళ్ళలో కన్నీరు చినికింది. రుద్ర మయిన, వణికే కంఠంతో తిరిగి యిలా అన్నాడు కేశవరావు.

"అశ్వనీ ! లక్షాధికారి శివరావు పేరు నువ్వు వినే వుంటావు. ఆయన మనుమడు, మూడు నెలల పసికందు- ఘోరంగా హత్య చేయబడ్డాడు."

"మూడు నెలల పసికందా ! ఆశ్చర్యంగా వుందే ?" విచారంగా అన్నాడు అశ్వని.

"అవును అశ్వనీ ! నాకు ఏడు గంటలకు శివరావు గారి వద్దనుండి ఫోను వచ్చింది. వారి మనవడిని చూడడా నికి వెంటనే రమ్మని. కారు వేసుకొని వెళ్ళాను. కాని అప్పటికే ఆ పసికందు ప్రాణం విడిచాడు.

"ఎలా చంపారా పసికందుని ?"

"పీక నులిమి హత్య చేశారు. కనుగుడ్లు బయటకు వచ్చాయి. అశ్వనీ ! ఆ పసి కందు ఎవరి కపకారం చేశాడు ? నువ్వు పరిశోధించు. ఆ దుర్మార్గుల్ని శిక్షించు. పిల్లలు దేముడితో సమానమే ! అంత కర్కశ హృదయు లాయింట్లో ఎవరున్నారు? యినస్పెక్టర్ రజనీకాంత్ కేసుని టేకప్ చేశాడు. అక్కడ వివరాలు సంపాదించుకొనిరా ! నాకు తెలిసినవి నేను చెప్తాను"అన్నాడుడాక్టర్ కేశవరావు.

"యస్,డాక్టర్"అంటూ లేచినిలబడాడు డిటెక్టివ్ అశ్వని కుమార్.

2

"కమాన్ అశ్వని ! యిదిగో శవం" అన్నాడు

ఇనస్పెక్టర్ రజనీకాంత్, అసిస్టెంటు రేవతితో లోపలకు ప్రవేశిస్తున్న డిటెక్టివ్ అశ్వనీకుమార్‌ని చూచి.

పసివాని శవాన్ని చూడగానే అశ్వని హృదయం బాధతో మూలిగింది. దబ్బపండులా వున్న ఆ పిల్లవానిని చంపడానికి హంతకులకు చేతులెలా వచ్చాయో ! అంతటి రాక్షసులు యీ యింటిలో వున్నారా ? ఏమయినా అటువంటి కిరాతకులను విడిచిపెట్టకూడదు.

అశ్వని, రజనీకాంత్ వైపు చూశాడు.

"ఫ్రెండ్ రజనీ ! డాక్టరు యొక్క అభిప్రాయమేమిటి ?"

"సుమారు పది గంటల ప్రాంతంలో యీ పసివాని పీక పిసుకుటచే మరణించి వుండవచ్చునని డాక్టర్ అభిప్రాయం. పిల్లవానిని చూసావుగా ! ఒక చేతితో సునాయాసంగా పీక పిసకవచ్చు. యిక వేలిముద్రలు పీక చుట్టూ లేవని వేలి ముద్ర నిపుణుడి అభిప్రాయం. బహుశా చేతికి ఏ రుమాలు చుట్టుకునో హత్య చేసివుండవచ్చును."

"యింట్లో వారిని విచారించావా ? యింట్లో వుండేది ఎవరెవరు ?" చార్మినార్ పీలుస్తూ అడిగాడు అశ్వని.

"యీ ఇల్లొక పుష్పక విమానం లాంటిది," నవ్వుతూ అన్నాడు రజని. "యీ యింటి యజమాని శివరావు లక్షల కధిపతి. ఇద్దరు కొడుకులు. పెద్దవాడు శేషగిరి రావు. నలుబది ఏళ్ళువుంటాయి. అతని కొడుకే యిప్పుడు హత్య చేయబడింది. భార్య సుమిత్ర. 35 సంవత్సరాలుంటాయామెకు. భర్త, అతుగు జాడల్లో నడుస్తుందని విన్నాను.

రెండవ కొడుకు సుబ్బారావు. అతని భార్య సుశీల. రెండు సంవత్సరాల చంటిపాప ఉంది వారికి.

ఇక అమ్మాయిలు యిద్దరు. శేషగిరి రావు కన్న పెద్దావిడ సుభద్ర. యిక్కడకు వచ్చి రెండు నెలలయింది. పురిటికి వచ్చిందిట. ఆమెకు యిద్దరాడ పిల్లలు. ఆమె చెల్లెలు కృష్ణవేణి భర్తతో యిక్కడే వుంటోంది భర్త రాజేశ్వర రావుకి ఎక్కడా వుద్యోగం దొరకలేదుట వాళ్ళకు ఒకతే సంతానం. ఆడపిల్ల! యిక పనిమనిషి, తోటవాడు, వంటవాడు వుండనే వున్నారు."

''శివరావు గారితో మాట్లాడదాము పద,'' అన్నాడు అశ్వని.

శివరావుగారు ఒక కుర్చీలో దిగాలుపడి కూచున్నారు మనుమని హత్య ఆయన్ని విపరీతంగా కృంగ దీసిందనే చెప్పవచ్చును.

"అశ్వనీకుమార్ గారూ! మీరు పేరుపొందిన డిటెక్టివులు. పాలు గారే పసి బాలుని హత్యచేయడానికి ఎవరికి చేతులు వచ్చాయి! మీరు పరిశోధించి హంతకులను బంధించి, ఆ పసిబాలుని ఆత్మ శాంతింపజేయండి." అన్నారు శివరావుగారు.

"మీరు చెప్పినది నిజమే! నాకు కొన్ని వివరాలు చెప్పండి. మీ ఆస్తి ఎవరికయినా వీలునామా వ్రాశారా?" చార్మినార్ సిగరెట్ వెలిగించుకుంటూ అడిగాడు అశ్వని.

"వీలునామా ఏనాడో రిజిష్టరయింది. ఆ వివరాలు ప్రకారం ఆస్తిలో అందరికి సమాన భాగముంది. అందులోనే మరొక క్లాజు కలిపాను. ఆ క్లాజు ప్రకారం ఎవరికయితే మగ సంతానం కలిగితేఅ, పిల్లవానికి మిగిలినవారి ఆస్తిలో సగం భాగం చెందుతుంది."

"అంటే యిప్పుడు హత్యచేయబడిన పసివానికి ఆస్తిలో అంతా తలో సగభాగ మివ్వాలంటారు?" ఆశ్చర్యంగా అడిగాడు అశ్వని.

"అవును. అందరికి మగ సంతానం కలిగితే, ఎవరి ఆస్తి వారికే వుంటుంది కదా! ఆ ఆస్తే నా మనుమనిపాట్టపెట్టు కుందను కుంటున్నాను." విచారంగా నిటూరుస్తూ అన్నారు శివరావు.

"మీరి వీలునామా యీ విధంగా వ్రాయడానికి కారణం?" బలంగా పొగపీలుస్తూ అడిగాడు అశ్వని.

"నాదో వెర్రి! మనుమలపై కోరికతో అలా వ్రాశాను. మరో కారణం లేదు."

అశ్వనికుమార్ ఆలోచనలు పరిపరి విధాల సాగాయి. పసివాని హత్యకు కారణం ఆస్తేనా! అయితే కారణం తల్లిదండ్రులకు తప్ప మిగిలిన వారందరకు వుంది. ఆస్తి పసివానికి యివ్వడానికి యిష్టంలేక ఎవరు చేశారీ హత్య! సుబ్బారావా? లేక మేనత్తలు సుభద్రా, కృష్ణవేణా? ఎవరు? ముందుగా ఒక్కొక్కరిని పిలచి పరీక్షిస్తేనే కాని ఏ నిర్ణయానికి రాలేడతను. ఒక నిర్ణయానికి వచ్చి రజనీకాంత్ కేసి చూశాడు అశ్వని.

3

కుర్చీలో కూర్చున్న సుమిత్రవైపు తేరిపార జూస్తూ "హృదయం పంజరిగిందమ్మా," అని అడిగాడు అశ్వని.

సుమిత్ర రెండు చేతులతో మొహాన్ని కప్పుకొని భోరుమని విలపించింది.

ఆ తల్లియొక్క విచారాన్ని చూస్తూంటే అశ్వని

హృదయం ద్రవించి పోయింది. కళ్ళు చెమ్మగిల్లాయి. బలవంతాన తనలో వచ్చే వుద్వేగాన్ని అపుకుంటూ "జరిగింది చెప్పండి" అన్నాడు అశ్వని.

"ఏం చెప్పమంటారు ? వుదయమే లేచి యీ చేతులతోనే స్నానంచేయించి, తొట్టిలో పడుకోబెట్టాను. పాలుకలిపి తీసుకొని వద్దామని లోపలకువెళ్ళి పదినిమిషా లలో పాలగ్లాసుతో వచ్చి చూచేసరికి, నా బాబు గిలగిల మని వూపిరి ఆడక కొట్టుకుంటున్నాడు. నా కేకలకు అంతా వచ్చారు. మరో పదినిమిషాలలో డాక్టరుగారు వచ్చి పెదవి విరిచారు. నా బాబుని అన్యాయంగా పొట్టను పెట్టుకున్నారు ఘాతుకులు !" అంది సుమిత్ర.

"పాలు తీసుకొని రావడానికి అంత ఆలస్య మయిందా ?"

"పాలు పూర్తిగా కాగలేదు. అందుచే ఆలస్య మయిం ."

"మీరు మీబాబు దగ్గరకు వచ్చేసరికి అక్కడ ఎవరయినా వున్నారా ?" అడిగాడు అశ్వని మరో చార్మినార్ వెలిగించుకుంటూ.

"ఎవరూ లేరు. అంతకు పూర్వమే వారిపని ముగించుకొని వెళ్ళిపోయి వుంటారు."

"మీ మామగారు వీలునామా వ్రాశారుట. ఆ వివ రాలు మీకు తెలుసునా ?"

"నాకేమిటి బాబూ ! యీ యింట్లో అందరికి తెలుసును. ఆస్థిలో సగభాగం యివ్వవలసి వుంటుందని ఎవరో యీ హత్యచేశారు." అంది సుమిత్ర.

"మరో ప్రశ్న ! యింతకు పూర్వం మీకు సంతానం

లేదా ?" అడిగాడు అశ్విని.

"లేదు. మా వివాహమయి సుమారు పండ్రెండు సంవత్సరాలవుతోంది. లేక లేక కలిగిన మా వరప్రసాదంవీడే ! వీడొక్కడే బాబూ !" గొల్లుమంది సుమిత్ర.

"మీరు వెళ్ళండి" ఏదో ఆలోచిస్తూ అన్నాడు అశ్విని. ఆమె వెళ్ళిన పిదప దిగాలు పడి కూర్చున్న శేషగిరి రావు వైపుచూస్తూ, "మీరేమయినా చెప్తారా ? ఎవరి నయినా అనుమానిస్తున్నారా ?" అడిగాడు అశ్విని.

"అశ్వనీకుమార్ గారూ ! యీ యింట్లో వారంతా నా తోబుట్టువులు. ఎవరి ననుమానించను తమ్ముళ్ణా ! సోదరీలనా !! నాకు పిచ్చెక్కుతోంది ?"

శేషగిరిరావుని కూడ పంపించి, పొగగాలిలోకి వదల్తూ, ఆలోచనలో పడ్డాడు అశ్విని.

"ఫ్రెండ్ ! నీ అభిప్రాయం ఏమిటి ?" అడిగాడు రజనీకాంత్.

"వూహించి చెప్పాలంటే యీహత్య ఆస్తికోసం జరిగినట్లే తోస్తోంది. యీ పిల్లవానికి ఆస్తిలో భాగమివ్వడం యిష్టంలేక అంతా కలసికట్టుగా ఆలోచించో, లేక ఏ ఒకరో యీ హత్య చేసివుండవచ్చును. మరే యితర కారణం కన్పించుటలేదు. మిగిలినవారిని కూడ ఒక్కొక్కరినే యీ గదిలోకి పంపించు," అన్నాడు అశ్వనీకుమార్.

వారి ద్వారా లభించిన సమాచారం ఏమీ ఉపయోగించేదిగా కనిపించలేదు అశ్వనికి. విచిత్రమేమిటంటే ఆ పసివాని వుయ్యాల తొట్టివద్ద హత్యకుముందు ఎవరో ఒకరు సంచరించడం రెండవవాడు చూడడమే ! అంత మంది తిరిగే యింట్లో హంతకుడో, హంతకురాలో హత్య వుదయాన్నే చేయడం ధైర్యంతో కూడిన పనిలా తోచింది

అశ్వనికి.

మరికొన్ని వివరాలలో సుబ్బారావు, సుశీల ఒక నిమిషంపాటు అక్కడవుండడం చూశామన్నారు కృష్ణవేణి. "కృష్ణవేణి పిల్లవాడిని ముద్దు పెట్టుకోవడం నేను గమనించకపోలేదు అన్నది" సుభద్ర. "సుభద్ర వాడి పెదవులను చప్పరించింది" అన్నాడు శేషగిరిరావు. మామయ్య కూడ కొద్దిసేపు బాబుని ఆడించాడన్నారు పిల్లలు.

వాళ్ళలో ఎవరు హత్యచేశారు ? వేలిముద్రలు లేకుండా హంతకులు జాగ్రత్తపడ్డారు ? ఏవిధంగా హంతకుల్ని పట్టుకోవడం ? హంతకులెవరయినప్పటికి చాలా తెలివిగా హత్యచేశారు ?

అశ్వని చికాకుగా ఖాళీసిగరెట్టు పాకెట్టు గిరవాటు వేసి, మరో చార్మినార్ పాకెట్టుతీసి వెలిగించాడు !

"ఒరేయ్ అశ్వనీ ! యీ కేసులో నీకు అపజయం తప్పదురా !" అంతరాత్మ అన్నది.

"ఛస్, నోర్ముయ్ !" అంతరాత్మ పీకనొక్కి, "బాబూ ! నీ ఆత్మకుశాంతి కలిగిస్తాను. తెలివిగా నిన్ను మట్టుపెట్టిన హంతకులను జుట్టుపట్టుకొని బయటకు బరబర లాక్కొస్తాను. నన్ను నమ్ము !" అన్నాడు అశ్వని.

"ఎవరిని నమ్మమంటున్నావు" అడిగాడు రజని.

"యూడామ్......రజనీ ! నేను కేశవరావుగారి దగ్గరకు వెళ్తున్నాను యిక్కడ నీ పని ముగించుకొని, రా" అంటూ చెప్పుల్ని టపటప లాడించుకుంటూ బయలుదేరాడు అశ్వని.

4

"కమాన్ అశ్వని !" అంటూ డాక్టర్ కేశవరావు

అశ్వనికి హార్లిక్స్ గ్లాసు అందించాడు.

"థాంక్సు డాక్టర్ !"

"ఎంతవరకు వచ్చింది నీ పరిశోధన !"

"నా పీకలవరకు !"

"వాటే యిడియట్ అశ్వని ? ఏమయింది ?" ఆతృతగా అడిగారు డాక్టర్ కేశవరావు.

"సారీ డాక్టర్ ! హంతకుడు అమోఘమయిన తెలివితేటలు వుపయోగించకపోయినా, ఫలానా వారే హంతకులని నిర్ణయించడానికి ఏ ఆధారాలు లభ్యంకాలేదు. హత్యకు కారణం ఒక్కటే కనిపిస్తోంది ! దాని నాధారంగా హంతకులుగా ఎవరి ననుమానించాలో చెప్పలేము. కాని ఆధారాలుతేవే ! సృష్టిద్దామంటే ఎక్కడా అవకాశంలేదు . ఎలా ? డాక్టర్ ! యీ కేసు నిజంగా నన్ను పరీక్షకు నిలుపుతోంది ? యీ కేసులో ఓడిపోతే యికనా పరిశోధనలకు స్వస్తి ...!"

"డోంట్ బి ఫూలిష్ అశ్వని ! హంతకులు ఎక్కడో అక్కడ తప్పటడుగు వేయక మానరు ?"

"అది నాకూ తెలుసు డాక్టర్ ! కాని..." ఆగిపోయి, తిరిగి "మీకీకేసుతో తెలిసినవివరాలు చెప్పండి" అంటూ చార్మినార్ వెలిగించి, "మీ పర్మిషన్ తో !" అన్నాడు అశ్వని.

"నాకు తెలిసిన వివరాలు నీకుముందే చెప్పాను. నీకీకేసుతో పనికివస్తుందోరాదో, ఒకవిషయం...".

"ఏమిటది డాక్టర్ ?" ఆతృతగా అడిగాడు అశ్వని గబగబ చార్మినార్ పీలుస్తూ.

డాక్టర్ కేశవరావు చెప్పినది వింటూనే కనుబొమ్మలు ముడిచి బలంగా సిగరెట్టుపొగ గుండెలలోకి

పిల్చాడు. "నిజంగానా డాక్టర్?"

"కరక్టు !"

కొద్దిసేపు ఆలోచిస్తూ వుండిపోయాడు అశ్వనీ కుమార్. చీకట్లో వెలుగురేఖ కన్పించింది. డాక్టర్ చెప్పినది నిజమయితే, ఆ పసివానిని హత్యచేయడానికి కారణం—? వలవేయాలి ? ఎలా ??

"డాక్టర్ మీఫోను వుపయోగిస్తున్నాను," అంటూ శివరావుగారి యింటికి ఫోనుచేసి, "ఎవరు మాట్లాడేది ?" బొంగురు కంఠంతో అడిగాడు అశ్వని. జవాబువిని కళ్ళు చిట్లించాడు సంతోషంతో .

"గుడ్ ! నీగురించే ఫోనుచేశాను. ఎందుకు చేశావీ హత్య ??" మరింత బొంగురు కంఠం వుపయోగించాడు అశ్వని. "యూ డామ్..."అనబోయి నిలదొక్కుకుంటూ, "నన్ను మోసగించలేవు ! కళ్ళారా చూశాను,..."దబా యించాడు.

"................... "

"ఇప్పుడయినా అంగీకరిస్తున్నావా ? గుడ్ !" వికటంగా నవ్వాడు అశ్వని.

"...................."

"నాకా ! అలా దారిలోకిరా బుజ్జి ! "ఫోన్‌తో ముద్దెట్టుకొని "పదివేలు పట్టుకొని రిట్జ్ హోటల్—రూమ్ నెం 606కి రా. మరోగంటలో సిద్ధంగావుండాలి. ఓ.కే.!"

"........................"

అశ్వని ఫోను హాండిల్సుపై వుంచాడు. "అశ్వని ! ఏమిటీ నాటకం ?" ఆశ్చర్యంగా అడిగాడు కేశవరావు.

"బ్లాక్ మెయిలా !"

"డాక్టర్ ! హంతకులు బ్లాక్ మెయిలర్సుకే లొంగు

తారు. బహుశా, నన్నుహత్యచేయడానికికూడ ప్రయత్నం జరగవచ్చును," అన్నాడు అశ్వని.

"బి ఎలర్ట్ !"

"నాకా భయంలేదు డాక్టర్ ! ఆ పసివానిని హత్యచేసిన హంతకు...యీ చేతితో నాకూ హత్యచేయా లని వుంది ! కాని మనకు చట్టాలువున్నాయి . ఆ స్టుపిడ్ కి గుణపాఠం నేర్పడానికే యీ వలపన్నాను. వా చక్ర బంధంలో యిరికించి, కటకటాలమధ్యకు తోసిపడేస్తాను," గర్జిస్తూ అన్నాడు అశ్వని.

5

తలమీదనుండి కాళ్ళవరకు నల్లటి ముసుగుధరించి అశ్వనీకుమార్ రిట్జ్‌హోటల్ రూమ్ నెం. 56 లో 'అటు యిటు తిరుగ సాగాడు.

హంతకుడు ఏక్షణమయినా రావచ్చును . తను జాగరూకతలో వుండాలి !

తలుపు చప్పుడువిని, "లోపలికిరా !" అన్నాడు డిటెక్టివ్ అశ్వనీ కుమార్ .

ఆవ్యక్తి దిక్కులుచూస్తూ లోపలకు అడుగుపెట్టి, ముసుగులోవున్న అశ్వనిని చూస్తూ"ఎందుకు నన్ను బ్లాక్ మెయిల్ చేస్తున్నావ్ ? నే నేమీ హత్య చేయలేదు." అన్నాడు.

"అబద్ధమాడి నిజాన్ని కప్పివుచ్చలేవు ! నువ్వు హంతకుడివి ! నీలోదయ ఏకోశానాలేదు. నువ్వునరరూప రాక్షసుడివి ?" కోపంగా బుసలుకొడుతూ అన్నాడు అశ్వని.

"ఎవరు నువ్వు ? యీ డబ్బు తీసుకొని తిరిగి బ్లాక్

మెయిల్ చేయనని నమ్మకమేమిటి ?''

దగ్గరగా నవ్వాడు అశ్వని. "నువ్వు హంతకుడివి. నీకొక నమ్మక మేర్పరచాలా ఫూల్ !" హేళనగా అన్నాడు అశ్వని.

ఆవ్యక్తి మొహం కందగడ్డలా తయారయింది. జేబులోకి చేతిని పోనివ్వసాగాడు.

మరుక్షణం "చేతిని ఏమాత్రం కదిపినా, నాచేతిలో పిస్టల్ గుండు యీ ముసుగు ద్వారావచ్చి నీగుండెల్లో దిగుతుంది. జాగ్రత్త !'' గర్జిస్తూ అన్నాడు అశ్వని, ముసుగు నుండి పిస్టల్ కొనగుచ్చుతూ !

ఆ వ్యక్తి కొన్నిక్షణాలు మౌనంగావుండి "ఆల్ రైట్ !'' యిక నన్ను బ్లాక్ మెయిల్ చేయవని నమ్ముతున్నాను. యిదిగో నీవు కోరినడబ్బు!" అన్నాడు.

అశ్వని గబగబ ముందుకువచ్చి, బలంగా ఆ వ్యక్తి దవడలపైకొట్టి, "నీచుడా ! ఆ పసివానిని హత్యచేయడానికి చేతులెలా వచ్చాయి? ఆ బిడ్డ నీకొడుకు కాదనేగా! హత్యచేస్తే ఆస్తిగురించే యీహత్యజరిగిందని అపోహ పడాలనేగా ?" అన్నాడు.

ఆ వ్యక్తి నిర్ఘాంతపోతూ, "యీవిషయం నీకెలా తెలుసు ?'' అడిగాడు.

"చెప్పాలా ! నీవు సంతానానికి అనర్హుడివి. డాక్టర్ కేశవరావు ద్వారా ఆ విషయం నిర్ధారణ చేసుకున్నావు ! కాని సుమిత్రకు సంతతికలిగింది . ఎలా__?

తిరిగి కేశవరావుని సంప్రదించేవు. డాక్టరుగా సర్టిఫై చేస్తూ పూర్వపు విషయమే నొక్కి చెప్పాడు. అయినప్పుడు సుమిత్రకు యితరసంబంధ ముందనుకోవాలి! ఆ సంబంధం వలనే బిడ్డనుకన్నది సుమిత్ర! పాపం

ఆమెకు నీవు సంతానానికి యోగ్యుడివి కాదని తెలియదు. తెలిస్తే ఆమె అడ్డదారులు తొక్కకపోను ! యీహాత్య జరగకపోను !'' ఆగాడు అశ్వని.

తిరిగి ఆవ్యక్తికేసి సూటిగాచూస్తూ అన్నాడు.

''మిస్టర్ శేషగిరిరావు ! ఎప్పుడయితే బాబు నీ కొడుకు కాదని తెలుసుకున్నావో, అప్పుడే నీలో విషబీజాలు నాటుకొని, సుమిత్రపై కోపం పెంచుకున్నావు . అమాయకుడైన పసివానిని నీ కొడుకుగా స్వీకరించలేక హాత్యచేద్దామని నిర్ణయించుకున్నావు ! వీలునామాలోని క్లాజులు నీకు బాగా సహాయపడ్డాయి. ఆస్తి కోసమే యీ హాత్య జరిగినట్లు పోలీసులు భావిస్తారని తలంచావు.

శేషగిరిరావ్ ! డాక్టర్ కేశవరావు నీవిషయం వెల్లడించక పోతే, నీఆలోచన సఫలీకృతమయి, అధర్మం జయించేది ! నిన్ను రెడ్ హేండెడ్‌గా బంధించడానికే వల విసిరాను.''

"ఎవరునువ్వు ? నీకీ విషయాతెలా తెలిసాయి ?''

వెనకడుగువేస్తూ అడిగాడు శేషగిరిరావు

ముసుగు నుండి బయటపడిన అశ్వనీకుమార్‌ను చూస్తూ కొయ్యబారిపోయి, పారిపోజూసాడు శేషగిరి రావు.

కాని, యింతలో గదిలోనికి ప్రవేశించి రజనీకాంత్ అతని చేతులకు బేడీలు తగిలించాడు.

''థాంక్స్ అశ్వని! ఏఆధారంలేని కేసుని సులభంగా పరిష్కరించి దోషులను పట్టిచ్చావు.'' అన్నాడు రజనీ కాంత్.

★

రచయితతో ఇంటర్వ్యూ

సంస్థా గ్రంథాలయం

ప్రఖ్యాత యువ డిటెక్టివ్ రచయిత
శ్రీ కె. శివరామ్ గారితో పరిచయం.

ప్ర: శివరామ్‌గారూ! మీ పూర్తి పేరేమిటి?

జ: కాళహస్తి శివరామ్.

ప్ర: మీరు వ్రాసిన మొదటి డిటెక్టివ్ రచన ఏది? అది ఎప్పుడు, ఎవరు ప్రచురించారు?

జ: చిన్న నవల 'పిశాచాల నిలయం'. అక్టోబరు, 1968 "అపరాధ పరిశోధన"లో ప్రచురితమైనది.

ప్ర: మీ కథలు చాలావరకు "అపరాధ పరిశోధన" లోనే వస్తున్నాయి. కారణం? ఇతర పత్రికలకు, పబ్లిషర్సుకు మీ రచనలు యిచ్చే వుద్దేశం లేదా?

జ: ఏదైనా ఒక పత్రిక మూలంగా రచయితగా పరిచయమై, స్థిరపడ్డ తరువాత ఇతర పత్రికలకు, పబ్లిషర్సుకు యివ్వాలని నా వుద్దేశం.

ప్ర: డిటెక్టివ్ సాహిత్యంపై మీ అభిప్రాయ మేమిటి? మీరు స్వయంగా ఎప్పుడైనా డిటెక్షన్ చేశారా?

జ: సదభిప్రాయమే. ప్రస్తుతం ప్రపంచంలో డిటెక్టివ్ సాహిత్యం విరివిగా అమ్మబడుతూ, చదవ బడుతూంది. అంతేగాక, సినీపరిశ్రమ పూర్తిగా డిటెక్టివ్ సాహిత్యంలో లీనమైపోయి వుంది. అంటె డిటెక్టివ్

సాహిత్యాన్ని ఉపయోగించు కుంటున్నారన్నమాట. ఈ సాహిత్యం తన విలువను పెంచుకుంటూ, పుంజుకుం టూంది. నేను స్వయంగా డిటెక్షన్ చేయడానికి నాకింకా అవకాశం లభించలేదు.

ప్ర: డిటెక్టివ్ సాహిత్యం మనకు నిత్యజీవితంలో ఏవిధంగానైనా ఉపయోగ పడుతుందంటారా?

జ: ఒక దినపత్రికలా ఉపయోగ పడుతుందం టాను. దినపత్రిక మూలంగా ఈ ప్రపంచాన్ని గురించి తెల్సుకోవచ్చు. డిటెక్టివ్ సాహిత్యం మూలంగా నిత్య జీవితంలో మన చుట్టూగల కుళ్ళు, కల్మషం, మోసం, దగా యిట్టె గ్రహించవచ్చు.

ప్ర: రచయితగా మీరు జీవితంలో పొందిన అనుభ వాలు కొన్ని చెప్పగలరా?

జ: నాకింకా చెప్పుకోదగ్గ అనుభవాలు సంభవించలేదు.

ప్ర: దేవుడు, దెయ్యం, జాతకం—వీటిలో మీకు నమ్మకమున్నదా?

జ: దేవుని మీది నమ్మకం కొన్నివేల సంవత్సరాల నుండి వాద ప్రతివాదనలకు, తర్క వితర్కాలకు గురై జటిల సమస్యగామారి వుండిపోతూంది. కానీ వాదానికి, తర్కానికి, దేవుడు మానవ సృష్టి' అని జవాబు వచ్చింది. మానవ సృష్టి అన్నప్పుడు తప్పక ప్రయోజనం వుందని నాకు స్ఫురిస్తూంది. ఎందుకంటారేమో ఈ యిల్లు, ఈ చొక్కా, ఈ కలం, ఈ బెంచీ...కాదు ప్రతి నిత్యావసర వస్తువు మానవునిచే సృష్టించబడింది. ప్రతి వస్తువు మూలంగా మనం ఉపయోగం పొందుతున్నాం—నా కలం మొన్నటి వఱకు చెడిపోయింది. మూల పడేశాను. నిరుప

యోగంగానే వుండిపోయింది. బాగు చేయించాను. నా కిప్పుడు వుపయోగ పడుతూంది. దేవుడూ అంతే! ఇక దెయ్యం అనేది భయం భ్రాంతి మూలంగా కల్పించ బడింది. నాకు నమ్మకం లేదు. దయ్యాలు చెప్పబడు జాత కంలో నాకు నమ్మకం లేదు.

ప్ర: మీకు అదృష్టం కలిసొచ్చి లాటరీలో కొన్ని లక్షలు వస్తే ఏంచేస్తారు? అప్పుడు కూడా డిటెక్టివ్ నవలలు వ్రాస్తారా?

జ: మీరన్నట్టు నాకు లాటరీలో లక్షలు వస్తే వెంటనే లాటరీలను రద్దుచేయడానికి పెద్ద ఎత్తున ఉద్యమం లేవదీస్తాను. లాటరీ సామాన్యుని జీవితంలో నిప్పులు కురి పిస్తూంది. ఆశలు రేపి సోమరితనంవైపు మళ్ళిస్తూంది ఫలంగా ఇక్కట్లు ఆవరించు కుంటున్నాయి ప్రజలను సుమార్గానికి మళ్ళించ వలసిన ప్రభుత్వాలు వక్రిస్తున్నాయి. నిప్పులో పెట్రోలు పోస్తున్నాయి అందుకే (నవ్వుతూ) భస్మాసురిడిలా తిరగబడతాను తిరగవద్దా డిటెక్టివ్ నవలలు వ్రాస్తూనే వుంటాను

ప్ర: మీ జన్మస్థలం ఎక్కడ?

జ: చిత్తూరు జిల్లా, కాళహస్తి తాలూకా కొణతనేరి గ్రామం.

ప్ర: మీ వయస్సు, సంతానం, విద్యాభ్యాసం మొదలైన వివరాలు చెప్తారా?

జ: ఇరవై ఆరు. సంతానానికి మూలం అయిన పెళ్ళి నాకింకా కాలేదండోయ్. నా చదువు ఆర్థిక దుస్థితుల మూలంగా కుంటుపడి డిగ్రీని అందుకోలేక పోయింది.

ప్ర: రాజకీయాలలో మీకు ప్రవేశమున్నదా

ఇందిరా గాంధీ తీసుకొస్తున్న భూసంస్కరణలపై మీ అభిప్రాయ మేమిటి? అవి నిరుద్యోగ సమస్యను, పేదరికాన్ని ఎంత వరకు తొలగించ గలవు?

జ: రాజకీయాలను ఊబిఅని, బురద గుంటని, నీతి నిజాయితీలు లేనివని కొందరు అభిజ్ఞులు వర్ణిస్తున్నారు. నేనెలా ప్రవేశం పెట్టుకో గలను! శ్రీమతి ఇందిరా గాంధి తీసుకొచ్చిన భూసంస్కరణ, పెద్ద వృక్షాలను నరికి కొమ్మలను పాతి పెట్టినట్టుంది. పాతి పెట్టిన కొమ్మలు విస్తారంగా గోచరిస్తాయేగానీ ఫలితం కనబడడం లేదు. ఎందుకంటె 'పరిమితి' మూలంగా కొమ్మలు బ్రతికి పెద్దవై వృక్షాలు కాజాలవు వృక్షాలుగా పెద్దవి కావు గనక కాయలు, పండ్లు లభించవని అనుకుంటున్నాను. కానీ యీ సంస్కరణ ప్రతి దేశంలోను ఎప్పటికైనా తప్పని సరి జరిగి తీరవలసిన దేనని కొందరు విజ్ఞులు చెప్పగా విన్నాను. భూసంస్కరణల మూలంగా నిరుద్యోగ సమస్య అగ్రికల్చరల్ లో కాస్త కుదుట పడవచ్చు. పేదరికాన్ని తొలగించగలదీ లేనిదీ వేచి చూడవలసిన విషయం. పేదరికం భూసంస్కరణల మీద ఆధారపడి లేదు. అతివృష్టి, అనావృష్టి మీద ఆధారపడి వుంది.

ప్ర: మీ అభిరుచులు ఏమిటి? తీరిక వేళల్లో ఏమి చేస్తుంటారు?

జ: చదవడం, వ్రాయడం, కృషి చేయడం! తీరిక వేళల్లో కథలకు నవలలకు కావలసిన కథా వస్తువును, సంఘటనలను కల్పిస్తూ వూహాజగత్తులో విహరిస్తూ వుంటాను.

ప్ర: మీ అభిమాన తెలుగు రచయిత లెవరు?

జ: శ్రీ కొమ్మూరి సాంబశివరావుగారు.

ప్ర: శివరామ్‌గారూ! మీకు జీవితంలో తీరని కోరిక లున్నాయా? మీ జీవితాశయం ఏమిటి?

జ: తీరని కోరికలంటూ నా కెప్పుడూ లేవు. కారణం, నా తాహత్తుకు మించిన కోర్కెలను కోరను. స్తోమతకు మించిన ఆశలను పెంచుకోను. నా జీవితాశయం... మానసిక ప్రవృత్తి మీద ఒక మంచి పుస్తకం వ్రాయాలని. మనసు అనుకున్నది కళ్ళు చూస్తాయి. మనసు అనుకున్నది నోరు మాట్లాడుతుంది. మనసు అనుకున్నది చేతులు చేస్తాయి. మనసు అనుకున్న చోటుకి కాళ్ళు నడుస్తాయి. ప్రతి ఒక్కని జీవితమూ ఇందులోనే వుంది. మనసుని అదుపులో వుంచుకుని జీవితంలో పురోగమించడానికి గల వ్యాసాలు వ్రాయాలని వుంది. దానికి తగిన ప్రయత్నము చేస్తున్నాను.

ప్ర: జీవితానికి మీ నిర్వచనం ఏమిటి?

జ: ప్రస్తుత కాల పరిస్థితుల దృష్ట్యా సలసల కాగే మానెలో పడ్డ నీటిబొట్టు!

ప్ర: 'మరణశిక్ష' ను తీసి వేయాలనే వాదనపై మీ అభిప్రాయం ఏమిటి?

జ: వెలిగే దీపాన్ని ఆర్పడం లాంటిది. దీపం ఆరిపోగానే చీకటి ఆవరించుకుంటుంది చీకటి నేరస్థుల నేస్తమని మనకందరకూ తెల్సిన విషయమె.

ప్ర: చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టమంటారు. అలాగే చిన్న నేరానికి కూడా పెద్ద శిక్ష విధించినప్పుడే నేరస్థుల సంఖ్య తగ్గుతుందంటాను. మీరేమంటారు?

జ: అవునండి. ముమ్మాటికి నిజం. చిన్న గొయ్యి త్రవ్వాలన్నా, పెద్ద చెరువు తీయాలన్నా, లోతైన

నూతిని త్రవ్వాలన్నా గడ్డ పారతోనే సాధ్యపడడమే గాక కులభతరమవుతుంది గానీ, సూదితో చేయగలమా!? చిన్న పెద్ద భేదం లేకుండా శిక్ష మాత్రం పెద్దదిగా వుంటె నేరాలు తప్పనిసరి తగ్గి తీరుతాయి.

ప్ర: డిటెక్టివ్ రచనలు చేయటంలో సామాన్యంగా రచయితకు ఏలాంటి ఇబ్బందులు ఎదురవుతుంటాయి?

జ: ఫలానా అని చెప్పడానికి నాకింకా అనుభవం చాలదు. అయితే ఒక విషయం మాత్రం నిజం. రచన చేయడం ప్రయాణం చేయడం లాంటిది. ఒక్కొక్కపారి నడిచి వెళ్ళినా, సైకిల్ మీద వెళ్ళినా, స్కూటర్ మీద వెళ్ళినా, కార్లో వెళ్ళినా యెన్నో ఆటంకాలు యెదురై ప్రయాణాన్ని కుంటు పరుస్తాయి. ఎవరో ఒకరు అడ్డం రావడమో, ట్రాఫిక్ సిగ్నల్స్ ఆపడమో, లేక వాహనంలో మిస్టేక్ జరగడమో జరుగుతుంది. ఒక్కొక్కసారి ప్రయాణం అతి సాఫీగా నిరాఘాటంగా సాగిపోతుంది. అదే విధంగా ఈ రచన చేయడమూనూ!

ప్ర: చివరి ప్రశ్న. మీ ప్రియ పాఠకులకు మీరిచ్చే సందేశ మేమిటి?

జ: నన్నింత కాలం ఆదరించు పాఠకులకు, ఇకపై ఆదరించబోవు పాఠకులకు సందేశం లాటి విన్నపం....... తమ తమ జీవ్వాలను అదుపులో వుంచుకోవాలని. ఆరోగ్యానికి మూలం నాలుక. అంటె రుచిని అరికట్టుకోవాలి. రుచికి బానిసైతే అనారోగ్యానికి దారితీస్తుంది. అదేలాగు మాటకు మూలం నాలుక. మాట మూలంగా నల్గురిలో, స్నేహితుల్లో, ఇంట్లో అనర్థాలకు దారి తీసే ప్రమాదముంది. అందుకే నాలుకను మాత్రం జాగ్రత్తగా వుపయోగించు కోవాలి. ★

కొడుకు పెళ్ళి. పెళ్లి!

సాయంత్రం ఆరుగంటలైంది.

ప్రమీల వాకిలితలుపు తాళం తీస్తుండగా....ఒక వేగంతో ఓ జీపు వచ్చి వాకిలిముందు ఆగింది.

జీపులోంచి కాకీ దుస్తుల్లో వున్నతను దిగాడు. సీట్లో కూర్చున్న ముసలి డ్రైవరు పొడిదగ్గు దగ్గుతూ, మధ్యమధ్య బీడీ కాలుస్తూ, కారులోంచి తలబైటికి పెట్టి చూస్తున్నాడు.

ప్రమీల 'ఆ జీవ్ ఎందుకు వచ్చిందా?' అని ఆలోచిస్తూ నుంచుంది.

ఓసారి నలువైపులా చూచి కాకీ దుస్తులతను ప్రమీల దగ్గరకు వచ్చాడు.

"ప్రైవేట్‌గా పనిచేసే వర్ధూ సుందరమ్మగారి ఇల్లు ఏదో చూపిస్తారా ?" కాకీదుస్తులతను అడిగాడు.

"దేనికి'' అంది ప్రమీల ఆతృతగా.

''అర్జంటుగా వారి ఇల్లు కావలసి వచ్చింది. తెలిస్తే తొందరగా చెప్పండి'' కొద్దిగా విసుగ్గా అడిగాడు కాకీ దుస్తులతను.

'అర్జంటు' అనంగానే ప్రమీల గుండెలు దడదడ లాడాయి.

"సుందరమ్మగారు మా అమ్మగారు. ఇదే మా ఇల్లు. దేనికి ?" అంది ప్రమీల.

కాకీదుస్తులతను జాలిగా చూచాడు ప్రమీలను.

"జీవ్‌లో ఎక్కండి వెళదాం" అన్నాడు.

"దేనికి అని అడిగితే, చెప్పకుండా ఏమిటీ గోల"

ప్రమీల విసుగ్గా అంది.

"దామోదరవ్ గారి వద్ద సుందరమ్మ గారు టైపిస్ట్‌గా ఉంటున్నారుగదా? ఓ గంట క్రితం సుంద

రమ్మగారికి హార్ట్ ఎటాక్‌లా వచ్చి షైప్ చేస్తూ పడిపోయ్యారు."

"ఆ(....., అమ్మ పడిపోయిందా? ఇప్పుడు ఎక్కడుందీ? ఎలా ఉంది?" ప్రమీల ఏడ్పు ఆపుకుంటూ అడిగింది.

"దామోదరన్‌గారు, విజయా నర్సింగ్ హోమ్‌లో వెంటనే చేర్పించారు. ఇంతకుముందే తెలివి వచ్చింది. యీ వీధిపేరు, ఎడ్రస్ మీ అమ్మగారే చెప్పి, మీరు ఇంట్లోనే ఉంటారని వెంటపెట్టుకు తీసుకురమ్మని, చెప్పారు. దామోదరన్‌గారు ఆఫీస్ జీప్ ఇచ్చి పంపించారు. నేను వారి ఆఫీసులో జవాన్‌ని. తొందరగా వెళదాం పదండమ్మా."

కాకీ దుస్తులతను వివరంగా వినయంగా చెప్పాడు.

ఎక్కడికైనా వెళ్ళాల్సివస్తే పక్కింటి బామ్మగారికి చెప్పి, తాళంచెవులిచ్చి వెళ్ళటం ప్రమీలకు అలవాటు.

ఆదుర్దాతో, ఆందోళనా మనస్కురాలయిన ప్రమీల ఆ సంగతే మరిచి జీపు ఎక్కింది.

దుమ్ము రేపుకుంటూ జీపు ముందుకు కదిలింది.

తండ్రి పోయింతర్వాత గత్యంతరంలేక సుఖ సంతోషాలు దూరమైనా ఉద్యోగంతో చేరక తప్పలేదు అమ్మకు.

తను బాగా చదవాలన్నదే అమ్మ కోరిక. వచ్చే కొద్దిపాటి జీతంతోనే అమ్మ కష్టపడుతూ తనను చదివించింది.

తనూ అమ్మ కనుసన్నలలో మెదులుతూ యీ ఏడే, బి.ఎ. లో చేరింది. ఇప్పుడు అమ్మకి ఇలా వచ్చింది

ఆలోచిస్తున్న ప్రమీల ఒక్కసారి బైటికిచూచి పులిక్కిపడింది.

"విజయా నర్సింగ్ హోమ్‌కి దారి ఇటుగాదే?" అంది.

"అవును ఇటుగాదు?'' కాకీ దుస్తులతను తాపీగా అన్నాడు.

ప్రమీల అనుమానంగా అతనిని చూచింది. అప్పటికే జీపు ఊరు చివరికి వచ్చింది.

"ఆపు." ప్రమీల గట్టిగా అరచింది.

"అరిస్తే నీ వంటికే మంచిది గాదు."

"మీరు మోసగాళ్ళు, అరిచి కేకలేస్తాను.'' ధైర్యం కూడగట్టుకుని ప్రమీల అంది.

కాకీ దుస్తులతను ఫక్కున నవ్వాడు.

అతను జేబులోంచి నల్లగా నిగ నిగ లాడుతున్న పిస్తోలు తీసాడు.

"పిచ్చి వేషాలు వేయకు. బ్రతికున్న మీ అమ్మకు నీ శవాన్ని కానుకగా పంపించాల్సి వస్తుంది. జాగ్రత్త!" అన్నాడు.

2

సాయంత్రం ఆరు గంటలయింది.

సరోజా, నళిని ఇద్దరేవో కబుర్లు చెప్పుకుంటూ.... పేవ్ మెంట్ ప్రక్కగా చిన్నగా నడుస్తున్నారు.

నల్లరంగు చిన్న కారు ఒకటి సరోజను రాచుకుంటూపోయి ఆగింది.

సరోజ 'కెవ్' మంటూ పక్కకు పడిపోబోయి నిలదొక్కుకుంది.

సరోజ, నళిని ఇద్దరూ ఆ కారులోని వ్యక్తి వైపు కోపంగా చూస్తూ నుంచున్నారు.

కారు డోర్ తెరుచుకుని ఓ వృద్ధుడు బైటికొచ్చాడు. పరుగు లాంటి నడకతో వీళ్ళ దగ్గరకు వచ్చాడు

రిమ్‌లెస్ కళ్ళద్దాలు. గ్లాస్‌కో దోవతి. మల్లెపూవు లాంటి సిల్కు లాల్చీ. భుజం మీద జరీకండువా. కుడి చేతిలో హేండ్‌స్టిక్.

గంభీరంగా, హుందాగా, లక్ష్మీదేవికి పిత్రంద్రిలా ఉన్నాడు ఆ వృద్ధుడు.

"పొరపాటు మాదే అమ్మాయి డ్రైవరు కొత్త వాడు. బీదవాడని జాలితలచి ఉద్యోగం ఇచ్చాను. మా కారులో ఎక్కండి మీ ఇంటి దగ్గర దించి పోతాము ఆలోచించకండి. మీ వయసు అమ్మాయి నాకూ ఉంది." అన్నాడు.

నళిని, సరోజ వృద్ధుడి మాటలకు సంశయించకుండా కారు ఎక్కారు.

అంతే! వారిని మళ్ళీ చూసిన వాళ్ళు లేరు.

3

డిటెక్టివ్ విజయ్‌కృష్ణ బాత్‌రూమ్ లోంచి బైటకొచ్చి, డ్రెస్సింగ్ టేబుల్ ముందు నిలచి, తల దువ్వుకుంటూ యీలపాట మొదలు పెట్టాడు.

గుమ్మంలో నిలిచి ఉన్న అసిస్టెంట్ అజమ్ చందర్‌ని అద్దంలోంచి చూచి, "కమిన్," అన్నాడు

"సార్, మీ కోసం ప్రొప్రయిటర్ ప్రకాశ్ రావు క్రింద వెయిట్ చేస్తున్నారు. మీతో మాట్లాడాలంటు

న్నారు." అజమ్ చందర్ వినయంగా చెప్పాడు.

"ఒన్ మినిట్ వెయిట్ చేయమని చెప్పు. డ్రస్ చేసుకుని వస్తాను"

అలాగే అన్నట్లు తలఊపి, అజమ్ బయటికెళ్ళాడు.

రాధిక బీరువాలోంచి అష్ కలర్ సూట్ తీసి విజయ్‌కి అందించింది. అయిదు నిముషాలలో డ్రెస్ చేసుకొని, తన కన్సల్టింగ్ రూమ్‌లోకి ప్రవేశించాడు.

"చెప్పండి" అన్నాడు ముక్తసరిగా విజయ్

ప్రకాశ్ రావు ఓసారి గొంతు సవరించుకున్నాడు.

అజమ్ లెటర్ పాడ్, కలమూ తీసుకుని సర్దుకు కూర్చున్నాడు.

"రాణి. ఏమయిందో మీరు వెదికి పెట్టాలి." అన్నాడు ప్రకాశ్ రావు.

"వివరంగా చెప్పండి."

"రాణి నా పెద్ద కూతురు. సైల్లాలో ఇంటర్ చదువుతున్నది. నిన్న అయిదు గంటలకు ఇల్లు చేరాల్సింది ఇంతవరకూ ఇంటికిరాలేదు."

"అప్పుడప్పుడు మీ అమ్మాయి ఆలస్యంగా ఇంటికి రావటం, స్నేహితుల ఇళ్ళల్లో చాలా సేపు ఉండటం, మీతో చెప్పకుండా సినిమాలకు వెళ్ళటం, మరే విధమైన అలవాట్లుగానీ ఉన్నాయా!"

"రాణి అందరు ఆడ పిల్లలు లాంటిది కాదు. తనేమో, తన చదువేమో, అంతే. నిన్నటి నుంచీ ఇంటికి రాకపోవటం మా కందరికీ ఆందోళన కలిగిస్తున్నది. నిజమో గాలివార్తలోగాని, అందమైన అమ్మాయిలు యీ మధ్య మాయ మవుతున్నారని పుకారు బైలు దేరింది." చెప్పాడు ప్రకాశ్ రావు.

"మీ అమ్మాయి ఫోటో ఏమయినా తీసు కొచ్చారా?"

ప్రకాశ్ రావు జేబులోంచి చిన్న ఫోటో తీసి అందించాడు మౌనంగా. అందమైన మోము, అమాయకంగా ఉన్న పెద్ద పెద్ద కళ్ళు. రాణీ ఫోటో చూచి, 'బ్యూటీక్వీన్' అనుకున్నాడు విజయ్ మనసులో.

"ఇంతవరకూ మీరు పోలీసుల సహాయం కోర లేదా?" విజయ్ ప్రశ్నించాడు.

"ఆడపిల్ల తండ్రిని. పోలీసుల సహాయం కోరటం కన్నా, మెడలో డప్పు తగిలించుకుని దండోర వేయటమే ఉత్తమం."

"మీ అడ్రస్ ఇచ్చి వెళ్ళండి. సాయంత్రం మీ ఇంటి కొస్తాము. రాణీ సంగతి యీ లోపల తెలియక పోతే, రంగంలోకి దిగుతాము. ఇప్పుడు అర్జంటుగా మరో చోటుకి వెళ్ళాల్సి వుంది" చెప్పాడు విజయ్.

4

వీధి గేటు వద్ద పచార్లు చేస్తున్న ధర్మరాజు మాటిమాటికీ చేతి వాచీ చూసుకుంటున్నాడు

'రాజ్ దూత్' స్పీడ్ గా వచ్చి చటుక్కున ఆగింది.

డిటెక్టివ్ లిద్దరినీ చూచి 'విష్' చేశాడు ధర్మరాజు.

"మీ కోసమే ఎదురు చూస్తున్నాను. రండి లోపలికెళదాం." అంటూ ధర్మరాజు దారి తీశాడు.

ధర్మరాజు వెనుకనే మౌనంగా నడిచారు ఇరువురూ.

పాత జమిందారీ అందాలు చిందుతున్నాయి


నేను ప్రజల సొమ్ము తింటున్నానని
నాపై అపనింద మోపారు - అంత అబద్ధ
నేనేమన్నా దయ్యాన్ని - భూతాన్ని అంత
మొత్తం తినడానికి!

ఆ భవనమంతా.

విజయకృష్ణ అంతా ఓ కంటితో గమనిస్తూ ధర్మ రాజు వెనుక ఓ గదిలో ప్రవేశించాడు.

పెద్ద పందిరి మంచం. దాని మీద పట్టు పరుపు వాలీసులు. రాజసం ఉట్టి పడుతున్న ఓ వృద్ధుడు దాని మీద పడుకోని ఉన్నాడు. మెడదాకా కాశ్మీర్ శాలువా కప్పుకున్నాడు.

వీళ్ళని చూచి 'రండి' అన్నట్లు తలవూపాడు.

"మా అన్నగారు రామరాజుగారు. నాలుగు నెలల క్రితం అకస్మాత్‌గా రెండు కాళ్ళూ పడిపో య్యాయి." ధర్మరాజు చెప్పాడు.

"పెరాల్ సిస్ అనుకుంటాను?" విజయ చెయి ర్‌లో కూర్చుంటూ అన్నాడు రామరాజుతో

"పేరు పొందిన డాక్టర్లందరూ చూశారు పెరాల్ సిస్ లాంటిదే అంటారు. తెనుగు వైద్యుల ఇదో రకం వాతం అన్నారు. ఎన్ని వైద్యాలు చేసినా ఫలితం శూన్యం. చివరికి మాధర్మ, ఎవడో కోయవాడి చేత ఆకు పసరు వైద్యం చేయిస్తున్నాడు." దీర్ఘమైన నిట్టూర్పు వదులుతూ అన్నాడు రామరాజు.

"అన్నగారుని యీ స్థితిలో చూడటం నాకు చాలా బాధగా ఉంది వేటలో ఆయన సాటిలేని మేటి. యీనాడు ఇలా ఉన్నారంటే నాకెంతో బాధగా ఉంది. ఏ పుట్టలో ఏ పాము ఉందో అని, ఓ కోయ వారని పిలిచి వాడి వైద్యమూ చూస్తున్నాను" ధర్మరాజు చెప్పాడు.

"ఏదీ కాళ్ళు చూపించండి" విజయ్ అడిగాడు.

ధర్మరాజు, రామరాజు కాళ్ళ మీద శాలువా తొలిగించాడు

రెండు కాళ్ళూ మోకాలిదాకా బొమికకి చర్మం అతికించినట్లు పీలగా ఉన్నాయి. ఆకు పచ్చని ఆకు పసరు ఒత్తుగా కాళ్ళకు పూయబడిఉంది.

"ఆ రోజు ఏమయింది?" విజయ్ ప్రశ్నించాడు.

"ఉదయం మామూలుగా లేవబోయ్యాను. కానిలేవ లేక పొయ్యాను. నా కాళ్ళు నా ఆధీనంలో లేవు. తెలివి మామూలుగానే ఉంది.'' రామరాజు అన్నాడు.

''ఐ. సీ." అంటూ విజయ్ తల పంకించాడు.

"గోరు చుట్టు మీద రోకలిపోటు అన్నట్లు నాస్థితి ఇలా ఉంటే, మా అమ్మాయి మాలినీదేవి నిన్న ఉదయం నుంచీ కనిపించటం లేదు. నాకు ఒక్కతే సంతానం.ధర్మ, భార్య పోయిందని మళ్ళీ పెళ్ళి చేసుకోలేదు. మా వంశంలో ఏకైక వారసురాలు మాలిని. నా బిడ్డ ఏమయిందో కనుక్కొని నా కప్ప జెప్పండి. మీరడిగిన ఫీజు ఇస్తాను" ఆవేశంగా, ఆందోళనగా రామరాజు అన్నాడు.

విజయ్, అజమ్ వైపు చూశాడు. అజమ్ అర్థం అయిందంటూ కనుసాంజ్ఞ చేశాడు.

"ధర్మ, వీరిని నీ గదికి తీసుకెళ్ళి కావలసిన వివరాలన్నీ ఇవ్వు. మీ పేరు ప్రఖ్యాతులు విని మిమ్మల్ని పిలిచి నందుకు తప్పక నా బిడ్డ నాకు దక్కుతుందని ఆశతో నిరీక్షిస్తున్నాను" రామరాజు అన్నాడు.

"మీ ఆశ నిరాశ కాదని హామీ ఇస్తున్నాను." అంటూ విజయ్ లేచాడు.

ధర్మరాజు గదిలో కూర్చుని మాలినీదేవి గురించి వివరంగా అడుగుతున్నాడు విజయ్, ధర్మరాజుని.

అజయ్,ఆ గదిలో ఉన్న గ్లాసు డోర్ బుక్ స్వేల్ఫలో ఉన్న రకరకాల బుక్స్‌ని తిరిగేస్తూ నుంచున్నాడు.

మరో పావు గంటకి కావలసిన విషయాలు సేక రించి, ధర్మరాజు వద్ద సెలవు తీసుకుని 'రాజ్‌దూత' దగ్గ రకు వచ్చిన విజయ్ కంట, 'రాజ్‌దూత' హేండిల్‌లో గుండ్రంగా చుట్టి, దోపిన చిన్న కాగితం కనపడింది.

రాజ్‌దూతను స్టార్ట్ చేస్తూ, ఆ కాగితాన్ని చటు క్కున జేబులో వేసుకుని, తల ఎత్తి ఆ భవనం వైపు చూశాడు విజయ్.

ఆ భవనం మూడో అంతస్తునున్న చిన్న కిటికీ గుండా వీళ్ళనే చూస్తున్న ఓ తలకాయ చటుక్కున పక్కకి తొలిగింది.

రాజ్‌దూత్ ముందుకు దూకింది.

5

"అజయ్, ఇంతవరకూ మాయమైన అమ్మాయిలు ఎంతమంది? మనం ఇప్పటి వరకూ చేసిన పరిశోధనవల్ల ఏం గ్రహించావు?"

"మాయమైంది పదహారు మంది అమ్మాయిలు సార్! మన దగ్గరకు వచ్చిన కేసులు పదకొండు. అమ్మా యిలంతా మైనరులోపు వాళ్ళు, మ్యారేజీకాని వాళ్ళు, అందమైనవాళ్ళు."

"వెరిగుడ్, రాధీ నీకేమయినా ఆలోచన వచ్చిందా?"

"మాయమైన అమ్మాయిలు అంతా అందమైన వాళ్ళే! ముఖ్యంగా అది గమనించాలి. కయ్యానికి కాలు దువ్వుతున్న శత్రుదేశాలవాళ్ళు... మన దేశంలో అల్ల కల్లోలం రేపటానికి ప్లాన్ వేసి ఇలా చేస్తున్నారేమో?"

అంతలో, బయట తలుపు చప్పుడు వినిపించింది.

"ఎవరో పిలుస్తున్నారు చూడు, రాధీ!" విజయ్ అన్నాడు.

రాధిక బైటికెళ్ళి చేతిలో చిన్న కవరుతో లోపలికి వచ్చింది.

"కవరు ఎవరిచ్చారు రాధీ?" విజయ్ కవరు ఓపెన్ చేస్తూ అడిగాడు..

"గుమ్మంలో ఎవరూ లేరు. కవరు మటుకు పడేసి ఉంది."

"నే వెళ్ళి చూస్తాను" అజయ్ చటుక్కున లేచాడు.

"లాభంలేదు అజయ్. ఇదేదో చూద్దాము" అంటూ అజయ్‌ని వారించి, కవరులో ఉన్న కాగితం తీసి విజయ్ పైకి చదవటం మొదలు పెట్టాడు.

"డిటెక్టివ్ విజయ్‌కృష్ణకు—

నీ దగ్గరకు యీ మధ్య చాలా కేసులొచ్చాయిట. నీ అంత తెలివి గలవాడు లేడని ఉబ్బిపోతున్నావుట. బెలూన్‌కి గూడా గాలి ఎక్కువయితే ఠప్ మని పేలిపోతుంది. జాగ్రత్త!

వారం రోజులలో మాయమైన అమ్మాయిలు సురక్షితంగా విడుదలవుతారు.

నీవు అమ్మాయిల కోసం చేసే పరిశోధన యీ రోజుతో నిలిపేయ్! లేకపోతే నీకు మృత్యువు తప్పదు!

ఒకే మాట— ఒకే బాణం మాలత్యం!!

ఇట్లు

'రెండు తలల శిఖండి'."

విజయ్ చదవటం ముగించి, రెండు తలల శిఖండి పక్కనే రెండు తలలున్న బాణం గుర్తుచూచి, ఆలోచిస్తూ ఉండి పోయ్యాడు.

6

అర్ధరాత్రి——

గాఢాంధకారం నలువైపులా తాండవమాడుతున్నది.

ఓ మానవాకారం చకచకా అడుగులేస్తూ ముందుకు పోతున్నది.

ఆ మానవాకారాన్ని అనుసరిస్తూ కొద్ది దూరంలో మరో ఆకారం వెంటాడుతున్నది.

ఇరువురూ పావు గంట సేపు నడిచారు.

ముందున్న ఆకారాన్ని అనుసరిస్తున్న అతను దోవ కడ్డంగా పడుకున్న వీధి కుక్క మీద చూడక కాలు వేశాడు

'కుయ్'మంటూ అరచి అవతలికి పరిగెత్తిందికుక్క.

కుక్క మీద కాలు వేసిన అతను ఒక్క అంగలో అక్కడే ఉన్న చెత్తకుండీ చాటున దాక్కున్నాడు.

మొదటి ఆగంతకుడు చటుక్కున వెను తిరిగి చూచాడు. అంధకారం ఎక్కిరించింది. తిరిగి ముందుకు చకచకా అడుగులేస్తూ సాగిపోతున్నాడు. బైలు దేరాడు.

కొద్ది దూరం వెళ్ళి ఆగంతకుడు వెను తిరిగాడు.

కన్ను మూసి తెరిచేటంతలో ఆగంతకుడి ఎడం చేతి లోని టార్చి వెలగటం, కుడి చేతిలోని పిస్టల్ ప్రేలటం ఒకేసారి జరిగింది.

వెన్నాడుతున్న అతను ఒక్క కేక పెట్టి, ముందుకు పడిపోయ్యాడు.

నలువైపులా ఒకసారి చూచి, ఆగంతకుడు పరుగు లంకించుకున్నాడు.

పది నిమిషాలు నిశ్శబ్దంగా గడిచి పొయ్యాయి.

గొంతు దెబ్బ తగిలి ముందుకు ఒరిగి పోయిన అతను చటుక్కున లేచాడు. వడివడిగా అడుగులేస్తూ మరో మార్గం పట్టాడు.

మరో పావు గంట నడిచి మూడంతస్తుల మేడ వెనుక చేరాడు. అటూఇటూ చూచి పిట్ట గోడ దూకి లోపలికి వెళ్ళిపోయాడు.

అర గంట లోపలనే గడిపి, తిరిగి అతను పిట్ట గోడ మీద నుంచి బైటికి దూకి ముందుకు సాగాడు.

అతని చేతిలో చిన్న మూట ఉంది.

మరి కాసేపటికి అతను ఆ చిమ్మ చీకటిలో కలిసి పొయ్యాడు.

7

ఇంపాలా కారు గేటు లోపలికిరాగానే అసిస్టెంట్ రాధికవసారాలోకి వచ్చింది ఎదుర్గాగా.

విజయ్‌కృష్ణ చేతి మీద కోటు అందుకుని, వెనుకనే నడుస్తూ రాధిక అంది.

"సర్కిల్ ఇనస్పెక్టరు రాజశేఖర రెడ్డి, వచ్చి వెళ్ళారు మీ కోసం."

"ఓహో, రాజు వచ్చాడా? ఎన్నాళ్ళయింది చూచి? ఎప్పుడొచ్చాడు. ఏమన్నాడు? ఎక్కడ దిగాడు?"

"కొద్ది మార్పులుగా వారూ ఇవే ప్రశ్నలడిగారు. ఎక్కడ దిగాడు అని మీరు అడిగారు. ఎక్కడి కెళ్ళాడని ఆయనడిగారు."

"గుడ్, తరువాత చెప్పు." విజయ్ టై విప్పు

కుంటూ అడిగాడు.

"రెండు నిమిషాలు మాత్రమే ఉన్నారు. హోటల్ 'సావేరి' రూమ్ నెం. 55 లో వుంటానని. ఐదు గంటలకు మిమ్మల్ని అక్కడ కలుసుకోమ్మని చెప్పారు." చెప్పింది రాధిక.

విజయ్‌కృష్ణ వెంటనే లాంబెట్రా ఎక్కి, హోటల్ సావేరికి దారితీశాడు.

రాజశేఖర్ రెడ్డిని చూచి మూడేళ్ళయింది. చదువుకొనే రోజుల్లో రాజునీ నన్నూ చూచిన మిత్ర బృందం, క్రిష్ణార్జునులు అని నిక్ నేమ్ తగిలించారు. ఒకే ప్రాణంలా మెలిగిన యిరువురూ చదువు పూర్తి కాగానే చెరోమూలకీ విసిరేయబడ్డారు. లెటర్స్‌మటుకు వ్రాసు కోటం యీరోజు వరకూ మానలేదు. ఆలోచిస్తున్న విజయ్‌కృష్ణ, 'హోటల్ సావెరి'ని చూచి ఠక్‌మని లాంబెట్రాకీ అలోచనకీ బ్రేక్ వేశాడు.

పరుగులాంటి నడకతో, రూమ్ నెం. 55 చేరి తలుపులు నెట్టాడు విజయ్‌కృష్ణ. రూమ్‌లో ఎవరూ లేరు.

ఆశ్చర్యపోతూ, లోపలికి అడుగు వేశాడు.

తలుపుచాటున పొంచివున్న ఒకతను పిస్టల్ విజయ్‌కృష్ణ వీపుకు గురిపెట్టి పేల్చబోయాడు.

అప్పుడే టేబుల్ మీద నిలువుటద్దంలో చూచి, కను మూసి తెరిచేటంతలో వెనక్కు పిల్లిమొగ్గ వేశాడు.

అతడు పేల్చిన పిస్టల్‌లోని గుండు అద్దాన్ని భళ్ళు మని బద్దలుచేసింది.

విజయ్‌కృష్ణ బిగించిన ఉక్కు పిడికిలి అతని మూతిని ముద్దు పెట్టుకుంది. పిస్టల్ దూరంగా ఎగిరిపడింది.

అతను "అబ్బా" అని మూల్గాడు. వెంటనే తేరు

కొని విజయ్‌కృష్ణను ఒక్క తోపుతోసి, బయటకి పరుగు లంకించుకున్నాడు.

విజయ్‌కృష్ణ తెప్పరిల్లేలోపల అతను కనుమరుగయ్యాడు.

8

ఫోన్ మ్రోగటం విని రిసీవర్ అందుకున్నాడు.

"యస్, విజయ్‌కృష్ణ స్పీకింగ్."

"సార్ ! నేను బాలూని." అవతల వైపు నుంచి బాలూ కంఠస్వరం వినిపించింది.

"నీకోసమే చూస్తున్నాను బాలూ, వాట్ ఇన్‌ఫర్మేషన్"

"సార్, మూడుముక్కల్లో చెబుతాను. టైమ్‌లేదు తిరిగి సాయంత్రం వస్తాను. హోటల్ మేనకా, ఎదురు రాళ్ళగుట్ట, త్రీపాలెస్, రెండు తలల శిఖండి స్థావరాలు, రామన్న, లచ్చ...అబ్బా...?" చెబుతూ చెబుతూ బాలూ కేక పెట్టాడు.

"హలో, హలో.... బాలూ, బాలూ" విజయ్ ఫోన్‌లో అరిచాడు.

క్షణం ఆలస్యం-చేయకుండా రిసీవర్ క్రెడిల్ మీద ఉంచి పరుగున బైటికొచ్చాడు.

అజమ్ చందర్ గూడా విజయ్‌కృష్ణ వేనకనే పరిగెత్తివచ్చి కారు స్టార్టుచేశాడు.

క్షణంలో ఇంపాలా రాకెట్‌లా ముందుకు దూసుకుపోయింది.

9

రాత్రి ఒంటిగంట సమయం.

శీతువు పిట్టలూ, గుడ్లగూబలూ పోటీపడి అరుస్తున్నాయి.

చీకటి చిందులేస్తున్నది.

చలి ఒణికి పోతున్నది.

బ్లాక్ సూటు వేసుకున్న విజయ్‌కృష్ణ, అజయ్ చందర్ ముందుకు నడుస్తున్నారు.

వారిని అనుసరిస్తూ ఇనస్పెక్టర్ వెంగళరావు, సబ్ ఇనస్పెక్టర్ మంగళరావు, పోలీసు సిబ్బంది నడుస్తున్నారు.

పావుగంట గడిచిపోయింది.

అంతా చటుక్కున ఆగిపోయ్యారు.

'రెడీ' అన్నట్లు ఒకరిచెయ్యొకరు ఒకసారి నొక్కచూచుకుని వదిలేశారు.

ఇట్లు ఇట్లు చీలి మూడు దారులు పట్టారు.

విజయ్‌కృష్ణ, అజమ్‌చందర్ కొద్ది దూరం నడచి, వెలుతురు కనపడంగానే చెట్లచాటు నక్కి అక్కడి దృశ్యం చూడసాగారు.

అక్కడ ఓ దృఢకాయుడు కాళికాదేవి విగ్రహం ముందు కూర్చొని, చిన్నగా మంత్రాలు ఉచ్ఛరిస్తున్నాడు.

మరో దృఢకాయుడు బరువైన కత్తి భుజం మీద పెట్టుకుని, శిలా విగ్రహంలా ప్రక్కనే నుంచున్నాడు.

అతని పక్కగా మరో నలుగురు చేతులో కాగడాలు పట్టుకుని నుంచున్నారు.

వాళ్ళ వేషధారణ అడవిజాతి వాళ్ళని పోలి ఉంది.

మరో పక్క నవనాగరికంగా ఉన్న ఓ వ్యక్తి ఓ బండరాయి మీద కాలు మీద కాలు వేసుకుని కూర్చు

న్నాడు. చేతిలో తుపాకీ, మరో చేతిలో సిగార్ ఉన్నాయి.

ఓ పక్క ఇరవై మంది అమ్మాయిలు కాళ్ళూ చేతులూ బంధించబడి కుప్పగా కూలబడి ఉన్నారు.

మంత్రాలు చదివే వ్యక్తి లేచి నిలబడి ఏదో సౌజ్ఞ చేశాడు. నుంచున్న వాళ్ళల్లో ఒకడు ఒకమ్మాయిని మూటలా ఎత్తి పట్టుకొచ్చి, శక్తి కాళ్ళదగ్గరపడ వేశాడు.

కత్తి పట్టుకున్న దృఢకాయుడు ముందుకు అడుగేశాడు.

అంతే-- గాలిలో తుపాకులు పేలాయి నలువైపులా పోలీసులు చుట్టు ముట్టారు. కొద్దిఘర్షణ తర్వాత అందరికీ బేడీలు తగిలించారు.

నవనాగరీకుడు సిగ్గుతో తలవంచుకున్నాడు. అతడే ధర్మరాజు!

10

ఇనస్పెక్టర్ వెంగళరావు కాఫీ కప్పు టేబిల్ మీద పెడుతూ, కేసు వివరాలు అడిగాడు.

విజయ్ చిన్నగా నవ్వి, "నా దగ్గరకు ఒకే రకమైన కేసులు ఒకనెల లోపల చాలా వచ్చాయి. అన్నీ అమ్మాయిలు మాయం కావటం గురించే. మాయమైన వాళ్ళంతా పెళ్ళికాని వారు, పద్దెనిమిదేళ్ళ లోపువాళ్ళు.

అదే సమయంలో ఓ జమిందారీ కుటుంబంలోని వ్యక్తి నా వద్దకు వచ్చాడు. అతడే ధర్మరాజు.

రామరాజు, ధర్మరాజు అన్నదమ్ములు. ధర్మరాజు చెడు అలవాట్లు రామరాజుకు బాధ కల్గించాయి. అందుకే ఇరువురూ వేరు పడి పోయ్యారు. ఇది ఆరేళ్ళ క్రితం

సంగతి.

ఆస్తులు పంచుకుని భార్యతో రంగూన్ వెళ్ళి పోయాడు. ధర్మరాజు భార్య చనిపోవటం, ఆస్తి తరిగి పోవటం, రాజభరణాలు రద్దుగావటం, ధర్మరాజుకి అడవుల కెళ్ళే యోగం పట్టింది.

ధర్మరాజుకి మొదటి నుంచీ పుస్తకాల పిచ్చి. తాతలనాటి తాటాకు పత్రం ఒకటి పాత పుస్తకాల లోంచి బైట పడింది. ఆ పత్రాన్ని ఎందరికో చూపించాడు ఎవరికీ అర్ధం కాలేదు.

"అది పిశాచాల భాష. కొండజాతి వాళ్ళకు అర్ధం కావలసిందే" ఎవరో అన్నారు.

మాయలూ మంత్రాలు నేర్చిన 'సుండా' జాతి వాళ్ళనుపట్టుకుని స్నేహం చేసుకున్నాడు.

'సుంధా' ముఠా నాయకుడు ఆపత్రం అర్ధం వివరించాడు.

గుప్తనిధి పాతి పెట్టబడి ఉందని చెప్పి, ఆనిధిపొందాలంటే, నిధి పాతి పెట్టబడ్డ చోట కొన్ని దుష్టశక్తులున్నవనీ, వాటికి ఇరవై మంది పెళ్ళికాని అందమైన అమ్మాయిలను బలియిస్తే నిది దక్కుతుందని చెప్పాడు.

ధర్మరాజు, సుంధా జాతీ వాళ్ళూ చెయ్యీ చెయ్యీ కలిపారు.

కిందటి ఏడాది ధర్మరాజు రిక్త హస్తాలతో, శాంత మూర్తి అవతారంతో అన్న దగ్గరకు వచ్చాడు. రామరాజు జాలి తలచి తన ఇంట్లో ఉండ నిచ్చాడు.

అమ్మాయిలను దొంగిలిస్తూ మరో, వైపు రామరాజు కాళ్ళు చచ్చుపడేటట్లు 'సుంధా' వాళ్ళ ముందు ఉపయోగించాడు. తరువాత మాలినీదేవిని గూడా

మాయం చేశాడు.

'సుంఢా' వాళ్ళల్లో కొందరు కోయ వాళ్ళలా వేషాలు మార్చుకుని ఊళ్ళో తిరుగుతూ ధర్మరాజుని కలుసుకొనేవాళ్ళు.

అన్నగారికి తన మీద అనుమానం లేదు. ఎప్పటికైనా, నాలాంటి నీలాంటి వాళ్ళ వల్ల ముప్పు కలగ వచ్చు. అందువల్లా అన్నగారి కోరిక మీద నా దగ్గరకు వచ్చాడు ధర్మరాజు.

"అయితే రామరాజు స్థితి అసహజంగా కనపడింది నాకు. అజయ్‌కి రామరాజు బుక్ షెల్ఫ్‌లో అటవికులూ వాళ్ళ ఆచారాలు, మంత్ర శక్తులు, ఇలాటి బుక్స్ అసహజంగా కనపడ్డాయి ఇంట్లోంచి బైటికొచ్చిన మాకు ఆ ఇంట్లో ఉన్న ముసలి దాసీది ఒక కాగితం మీద చిన్న క్లూ అందించింది. అప్పుడు అది ఎవరు రాసిందీ తెలియ లేదు.

తరువాత నాకో లేఖ అందింది. అందులో రెండు తలల బాణం నన్ను ఆకర్షించింది. పరిశోధన మొదలు పెట్టాను.

తనని అనుమానిస్తున్నట్లు ధర్మరాజు పసిగట్టి నన్ను హత్య చేయటానికి ఎన్నో రకాలు ప్రయత్నించి, లాభం లేక, నా ఫ్రెండ్ రాజశేఖర్ రెడ్డిని కలుసుకొనే మిషతో హోటల్‌కి రప్పించాడు. అక్కడ నా చేతి దెబ్బ రుచి చూచి పారిపొయ్యాడు. అక్కడ పడిన పిస్టల్, దాని మీద వేలిముద్రలూ ధర్మరాజుని పట్టిచ్చాయి.

ధర్మరాజుని పట్టుకోకుండా, స్నేహంగా ఉంటూనే ఓ పక్క అతడి పాత జీవితం ఎంక్వయిరీచేస్తూ, వెయ్యి కళ్ళతో ధర్మరాజుని వెంబడించి కథంతా తెలుసు

కున్నాను." చెప్పాడు విజయ్.

"అయితే నాకు రెండు అనుమానాలు వున్నాయి" వెంగళ రావు ఆసక్తిగా ఆగిపోయాడు.

"అడగండి." విజయ్ చిరునవ్వుతో అన్నాడు

"రామరాజు కాళ్ళు......."

"మీ లాకప్‌లో ఉన్న సుండా' నాయకుణ్ణి రెండు చురక లేయండి. చాలు."

"మరి, ఆ 'నిధి' అలావది తెయ్యటమేనా?"

విజయ్ పెద్దగా నవ్వాడు.

వెంగళరావు తెల్ల ముఖం వేశాడు.

"అక్కడగాని, ఆ తాటాకు మీదగానీ నిధీ లేదూ, నిక్షేపమూ లేదు. సుంధా జాతిలో సంతానం తక్కువై పోతున్నది. వాళ్ళ జాతి చాలా వరకు నశించింది. ఆడ పిల్లలు పుట్టటం అరుదుయిపోయింది. వాళ్ళ శక్తి దేవతకు అమ్మాయిలను బలిస్తే, జాతి వృద్ధి అవుతుందని వాళ్ళ నమ్మకం. నాటకంఆడారు. గ్రహించని ధరరాజు దురాశ పడ్డాడు" చెప్పటం ముగించాడు విజయ్‌కృష్ణ. ★

"ఎన్నో హత్యలు దొంగతనాలు చేసి, ఇరవై ఏళ్ళ నుంచీ పోలీసులకు పట్టుబడకుండా తప్పించుకు తిరుగుతున్న గజదొంగ గంగుల్ని మీరు ఒంటరిగా ఎలా పట్టుకోగలిగారు, జోక్స్‌బాండ్ గారూ!" అడిగాడు పత్రికా విలేఖరి!

"అఁ. ఏముందీ? వాడు నన్ను చంపటానికి వచ్చాడు. నేను పరుగెత్తాను. వాడూ నా వెంట పడ్డాడు బాగా తాగి ఉన్నాడేమో, రాయి తగిలి బోర్లాపడ్డాడు. బలమైన దెబ్బ తగిలినట్టుంది. మళ్ళీ లేవలేక పోయాడు. అంతే!" చెప్పాడు జోక్స్‌బాండ్ హీరో ఫోజుపెట్టి.

—విజయశ్రీ, విజయవాడ-11.

నేరస్థుల రూపురేఖలు!

నేరస్థులను ప్రత్యక్షంగా పోలీసులు చూడక పోయినా, వెంటనే ఆవ్యక్తులను ఫోటోలు తీసి, పత్రికలలో ప్రచురించటానికి కూడా మార్గాలున్నాయని మీకు తెలుసా?

10"×4"×7" కొలతలుగల పెట్టెలో ముఖానికి సంబంధించిన 550 వివిధ భాగాలుంటాయి. నేరస్తులను ప్రత్యక్షంగా చూసినవారి వర్ణనల ప్రకారము ఆభాగాలను ఏరి కూర్చితే నేరస్తుల ఆకారాలొస్తాయి. ఆ ఆకారాల్ని మరి కొన్ని సున్నితమైన మార్పులతో స
రూపాలతో సరిపోతుంది. వాటిని ఫోటో తీయించి, వాటిని వెంటనే పత్రికలలో ప్రకటించేవారు. ఆవిధంగా తక్షణమే ఆరాతీయగలిగేవారు.

ఈ పద్ధతిముందుగా అమెరికాలోని ఏలాన్‌పంజల్స పోలీస్‌శాఖ ప్రారంభించి, అనేక విజయాలనుసాధించింది! తరువాత ప్రపంచం అంతా అలుముకుంది.

20 సంవత్సరములు కృషిఫలితముగా చాలా శ్రమతో 'హెక్ మోనాల్ట్' అనే అనుభవపోలీసు అధికారి నేరస్థులందరి ముఖాలను చిన్న పెట్టెలో చాడు.

—సేకరణ: 'మంజూష.'

క్రైమ్‌లో తమాషాలు

అర్ధరాత్రి హత్య!

(మొదటి బహుమతి రు.10/-లు పొందిన రచన.)

అర్ధరాత్రి దాటింది.

ఆ సమయంలోనే గజ దొంగ కోటిని వెంటాడుతున్నాడు ఎస్. ఐ. అప్పారావ్.

సందులు గొందులు తిరుగుతూ చివరికి ఒ బంగళా ముందు ఆగాడు గజదొంగ

అప్పారావ్ ఆశ్చర్యపోయాడు.

ఎందుకంటే, అ బంగళా అతనిదే!

అప్పారావ్ పై కోటికి ముందటినుండే పగవుంది. 'ఇవ్వాళే వీడి ప్రాణం ఆఖరు' అనుకుంటూ కోట గేట్ తెరుచుకొని ముందుకు సాగాడు.

బంగళా పూర్తిగా చీకటితో నిండి వుంది ఇంతకు ముందు రెండుమార్లు దొంగతనం చేసాడు కాబట్టి, ఆ బంగళాలోని ప్రతి గది అతనికి తెలుసు.

నేరుగా వెళ్ళి అప్పారావ్ పడుకునే గది ముందు ఆగాడు:

కిటికీలో నుండి తొంగి చూసాడు. బెడ్ పై ఎవరో పడుకో నున్నది కనిపించింది.

తలుపులు మెల్లగా తోసి చూశాడు కోటి. అవి తెరుచుకున్నవి. మెల్లగా లోనికడుగెట్టాడు. జేబులో

నుండి బటన్ చాకు తీసి ముందుకు జరిగాడు.

చాకు ఎత్తి బెడ్ పై పడుకున్న వ్య_ ంండెలో దించబోయాడు.

కాని, తన చేతిని ఎవరో గట్టిగా పట్టుకునే సరికి ఆశ్చర్యపోయాడు కోటి. కుడికాలు పైకెత్తి అలాగే వెనక్కి తన్నాడు. అంతే, వెనక నుండి పట్టుకున్న ఎస్.ఐ అప్పారావ్ క్రిందపడి పోయాడు.

'ఎవడ్రానీవు?' అంటూ ఎడమ చేతితో ఎస్. ఐ. చొక్కాపట్టుకుని గూబగుయ్‌మనేట్లు ఇంగ్లీష్ ఫైటిచ్చాడు. 'అమ్మో' అంటూ వెళ్ళి గోడను ఢీకొన్నాడు. కోటి మళ్ళీ ఇంకొటిచ్చాడు.

ఈసారి వచ్చి బెడ్ పై పడ్డాడు అప్పారావ్. అరుస్తూ బెడ్ లైట్ వెలిగించాడు.

కోటి నోరు తెరిచాడు. అంటె, ఇంతకు ముందు బెడ్ పై ఏవరూ లేరన్న మాట! ఈసారి జేబులో చేయి పెట్టి రివాల్వర్ తీయడానికి ప్రయత్నించాడు కోటి.

కాని అప్పారావ్ అతనికి ఆ అవకాశము ఇవ్వకుండానే తలగడ క్రింద వున్న రివాల్వర్ తీసి, రెండు మార్లు "ధన్ ధన్" మనిపించాడు.

అంతే! భయంకరమైన చావుకేక వినిపించింది అతనికి.

"అమ్మబాబోయ్! హత్య, హత్య!!" అంటూ బెడ్ పై నుండి దొర్లి క్రింద పడ్డాడు ఎస్. ఐ.అప్పారావు.

అతని కల చెదిరిపోయింది. క్రింది నుండి లేచి కళ్ళు తెరిచాడు. అతని తల తిరిగినంతయింది. నోట్లో నుండి మాటలు రావడం లేదు.

ఎదురుగా గుమ్మందగ్గర అతని భార్య పడి వున్నది.

ఆమె గుండెలో నుండి రక్తం ధారపాతంగా కారుతుంది
ఆ ఆశ్చర్యంతో తన చేతిలోకి చూసుకున్నాడు. రివాల్వర్ కనిపించింది చేతిలో.

'అమ్మా' అంటూ అరుస్తూ స్పృహ తప్పిపోయాడు ఎస్. ఐ. అప్పారావ్.

—యన్. శ్రవణకుమార్, హైద్రాబాద్-4.

దేవత॰

(రెండవ బహుమతి రు.5/-లు పొందిన రచన.)

ఐదేళ్ళ అరుణ, తల్లితో ఇలా అంది.

"అమ్మా! దేవతలకు రెక్కలుంటాయని, వారు ఎగురుతారని మవ్వోసారి చెప్పావు గదే?"

"ఆఁ అవును'' అంది తల్లి.

''అమ్మా! రాత్రి నన్ను ఆడించే పని మనిషిని నాన్న దేవత అన్నారే, అది ఎప్పుడు ఎగిరిపోతుందే?" అంది అరుణ.

"రేపు పొద్దుటేనమ్మా!" అంది తల్లి.

—ఆర్.కె.సుధీర్ కుమార్, సికింద్రాబాద్-26.

టెలిఫోన్ తమాషా!

పనిలేని పాపారావు, ఇంటి ముందర 'ప్రైవేట్ డిటెక్టివ్ పాపారావు' అని ఓ బోర్డు వ్రేలాడ గట్టుకుని, కేసుల కోసమై పడిగాపులు పడుతున్నాడు.

ప్రఖ్యాత డిటెక్టివ్ పాపారావు గారికి అంత వరకు ఒక్క కేసు రాలేదు. వస్తుందనే ఆశ అతనితో ఏనాడో సమాధి అయ్యింది.

తానే ఈ అమెరికాలోనే ఉండిఉంటే, ప్రపంచ ప్రఖ్యాతి వహించే వాడనని అనుకుంటుంటాడు.

అయితే, అతనికో ఆఫీసుంది. అందులో ఫైల్స్ ఉన్నాయి. కుర్చీలున్నాయి. ఇలాగే పనికి రాని పతిక రాలు . బోలెడున్నాయి. అందులోనే పాపారావు ఉంటాడు— ఎవరికైన తను పనికిరావచ్చుననే భావనతో.

అదే ఆఫీస్‌లో ఓ టెలిఫోనుంది. దాని వయిర్లు బయట ఏ ఎక్స్చేంజ్‌తో కనెక్షన్ కలిగి లేవు. బయట నుండి ఫోన్స్‌రావు. లోనుండి బయటకు కాల్స్ వెళ్ళ లేవు. అది చూపరుల కోసమై టెలిఫోన్, పాపారావు లాగే పనికి రాదు.

అంతలో—

ఒక వ్యక్తి గాబరాగా పాపారావు ఆఫీస్ కేసి రావ డము గమనించాడు డిటెక్టివ్. అందుకే కేసుల్లేని ఫైల్లు ముందేసుకొని టెలిఫోన్‌లో మాట్లాడుతున్నట్లు నటించ సాగాడు.

"సారీ సార్! నాకు తల ఎత్తే తీరికే లేదు. కేసు ల్లో మునిగి చాలా బిజీగా ఉన్నాను. మీరింకే డిటెక్టివ్ నైనా కన్సల్ట్ చేయండి." అంటూ పని చేయని ఫోన్‌ను హుక్‌పై ఉంచాడు.

వచ్చిన వ్యక్తి కేసి చూస్తూ, "కూర్చోండి. ఏదైన పని ఉందా?" ప్రశ్నించాడు పాపారావు.

"అవునండి" అన్నాడు వచ్చిన వ్యక్తి.

"చెప్పండి! నాచేతనయినంత మటుకు సహాయం చేస్తాను." అన్నాడు పాపారావు లోలోన సంతోష పడి పోతూ.

"సార్! అర్జంట్‌గా ఫోన్ చేయాలి. ఇదిగో

కాల్ చార్జ్" అంటూ అతను పైసలు తీసి టేబిల్ మీద పెట్టి, టెలిఫోన్ రిసీవర్ అందుకున్నాడు.

—జి. వాసుదేవు, బొంబే —బొం 25

ఆరుగురి ఫీజు!!

ఒకావిడ తన కొడుకు పన్ను పీకించడానికి డాక్టరు వద్దకు తీసుకు వచ్చింది. పన్ను పీకిన తర్వాత డాక్టరు 12 రూపాయలు ఇమ్మన్నాడు.

ఆమె:– (ఆశ్చర్యంగా) ఇదేమిటండీ! ఒక్క పన్ను పీకడానికి 12 రూపాయలా?

డాక్టరు:– నిజమే. ఒక్క పన్ను పీకడానికి 2 రూపాయలే. కాని మీ అబ్బాయి కేకలు విని, పన్ను పీకించుకోడానికి వచ్చిన 5 గురు పారి పొయ్యారు.

—బి. శ్యామలా గాంధి, భీమవరం.

దొంగ బుద్ధులు!

ఒక గజదొంగ తన కొడుకుని దొంగతనంలో ఆరి తేరిన వాడిగా చేశాడు. ఒకనాడు తన కొడుకు ప్రజ్ఞ తెలుసుకోదలచి ఇలా అడిగాడు.

తండ్రి:– ఒరేయ్! మనిద్దరం కలిసి ఒక కోటీశ్వరుని ఇంటికి దొంగతనానికి వెళ్ళేమనుకో. మనం ఏం చెయ్యాలిరా?

కుమారుడు:- ఇద్దరం కలిసి ఇనప్పెట్టి గదిలోకి వెళ్ళాలి. నువ్వు ఇనప్పెట్టి తాళం బ్రద్దలు కొట్టి తలుపు తీయాలి. నేను డబ్బు సంచిలో సర్దుతాను. ఇద్దరం కలిసి పారిపోయి వచ్చెయ్యాలి.

తండ్రి:- పోలీసులను తప్పించుకోవాలంటే?

కుమారుడు:- డబ్బును ఎక్కడైనా జాగ్రత్తగా పాతెయ్యాలి. కొన్నాళ్ళపాటు మన మెక్కడికైనా పారిపోవాలి కొన్నాళ్ళకి తిరిగి వచ్చి ఆ డబ్బును బయటికి తీయాలి.

తండ్రి:- ఆ తరువాత...??

కుమారుడు:- ఆ డబ్బును అనుభవించడానికి నువ్వో, నేనో బ్రతికి ఉండాలి!

—బండారు రామనారాయణరావు, విశాఖపట్నం.

ఇదికాకపోతే, అది?

ఒకసారి డిటెక్టివ్ గుండుసూది దూర ప్రయాణం చెయ్యవలసి వచ్చింది. బస్సు ఎక్కాడు. బస్సు అంతా జనంతో నిండుగా ఉంది.

డిటెక్టివ్ గుండు సూదికి రెండు సీట్ల ముందు వరసలో, ఎదురుగా ఒక అందమైన అమ్మాయి కూర్చుంది.

ఆ అమ్మాయిని చూసి గుటకలు మింగ సాగాడు.

అసలే వచ్చి కటిక బ్రహ్మచారి మన గుండుసూది. ఆ అమ్మాయిని తదేకంగా చూస్తూ, పోజులు కొట్ట సాగాడు. మనస్సంతా ఎక్కడో తేలిపోతోంది.

మంచి అవకాశం గుండుసూదికి రానే వచ్చింది. సమయం చూసి చిరునవ్వు విసిరేసాడు.

అంతే! అనుకోని మూడ్ ఎదురయింది గుండుసూదికి.

తను నవ్వడమేమిటి, వెంటనే ఆ అమ్మాయి ప్రక్కనున్న అతనితో ఏదో చెప్పడమేమిటి, వెంటనే ఆ ఆసామి విసురుగా లేచి గుండుసూది కాలర్ పట్టుకొని పైకి లేవదీయడమేమిటి, క్షణాల మీద జరిగిపోయాయి.

అనుకోని ఈ సంఘటనకు గుండు సూదికి మూర్ఛ వచ్చినంత పనయింది.

బస్సులోనివారందరూ తమనేచూస్తున్నారు.

"పరా రాస్కల్! ఇందాకటి నుంచి చూస్తు న్నాను. నా పెళ్ళాంవంక ఆ చూపులేమిటి? చిరునవ్వులు నవ్వుతున్నావట?"

ఆసామి గొంతుక ఆ బస్సులో కంగు మంది. తలలు తిప్పని వారు కూడా తలలెత్తి చూసారు వారి వంక.

కుడితిలో పడ్డ ఎలుకలా ఉంది, అతని పరిస్థితి.

ఛ. ఛ. తనొక డిటెక్టివ్. నలుగురిలో నవ్వులు పాలవకుండా చూసుకోవాలి. ఎదురుగా చూసాడు. తటు క్కున మెరిసిందొక ఆలోచన డిటెక్టివ్ గుండుసూది మెదడులో.

ఎక్కడలేని ధైర్యం వచ్చింది. చటు క్కున అతని చెయ్యిని కాలర్ మీద నుంచి లాగేసాడు.

"పోవయ్యా! నీ పెళ్ళాన్ని ఎవరు చూసి నవ్వారు వెనుకనున్న అమ్మాయిని చూసి నవ్వాను. నీకేం?" అన్నాడు దురుసుగా.

అంతే! ఆసామి ఒకసారి వెనక్కి తిరిగి చూసి, గురి చూసి గుండుసూది దవడ మీద చెల్ మనిపించాడు.

ఇంతకీ వెనుకనున్న అమ్మాయిని చూపించి గుండు సూదిగారు తప్పుకుందామనుకున్నారు. కాని, ఆ అమ్మాయి కూడా అతని చెల్లెలని తెలియదు పాపం, గుండు సూదికి!

—వి గోపాలరావ్, రాజమండ్రి.

దోమ దూరలేని....?

భార్య:— ఏమండి! లేవండి. బయట కాల్పులు జరుపుతున్నారు పోలీసులు. తుపాకీ గుళ్ళు గానీ వచ్చి

తగులుతాయ్ మీకు! అక్కడ నుండిలేవండి?

భర్త:- ఓసి, పిచ్చిదానా? దోమయినా దూరలేని ఈ దోమతెరలోకి ఆ తుపాకీ గుళ్ళు ఎలా వస్తాయే! గొడవ చేయక పడుకో!!

—మల్లి సూర్యనారయణ, పుల్లేటికుర్రు.

శవం ?

అర్ధరాత్రి—

ఇద్దరు బాటసారులు ఒక ఇంటి తలుపు తట్టారు. ఆ ఇంట్లో నివసించే ప్రొఫెసర్ వచ్చి తలుపు తీసాడు.

"ఎవరు మీరు? ఏం కావాలి?" అనడిగాడు.

"మేము దారిలో ఒక శవం చూసాము. అది మీకేమోనని చెప్పటానికి వచ్చాం" అన్నారు వాళ్ళు.

దానికి ప్రొఫెసర్ కంగారు పడి "అతడు ఎలా ఉన్నాడు?" అని అడిగాడు.

"సరిగా మీ అంత పొడుగు, మీ అంత లావు"

"అతడు ఎరుపు రంగు చొక్కా వేసుకున్నాడా!" మరింత కంగారుగా అడిగాడు ప్రొఫెసర్.

"ఔను" అని సమాధాన మిచ్చారు వాళ్ళు.

"తెల్ల రంగు ఫ్యాంటు వేసుకున్నాడా!"

"ఔను."

"మెడలో బంగారపు గొలుసు ఉందా!"

"లేదు."

"అయితే, అది నా శవం కాదు వెళ్ళండి"

వినుక్కుంటూ తలుపులు వేసుకున్నాడు ప్రొఫెసర్.

—రంకిరెడ్డి రాము, కాకినాడ—3.

దొంగ—పోలీస్.

అవి నేను మిలటరీ పోలీస్‌గా ట్రెయినింగ్ అయ్యే రోజులు. అప్పుడు మిలటరీ బేరక్స్‌లో దొంగ తనాలు విపరీతంగా జరుగుతుండేవి.

నాకు ట్రెయినింగ్ ఇచ్చేందుకు ఇద్దరు సమర్థు లయిన మిలటరీ పోలీస్‌లని నాతో పాటు జతగా వుంచారు. ఒకనాడు—

భయపడుతూ మాముందు లారీ ఆపిన డ్రయివ ర్‌ని చూసి, ఆ ఇద్దరు పోలీసులు కొద్దిగా గర్వంగా నాతో అన్నారు, దొంగని ఏవిధంగా పట్టుకో బోతోంది చూడమని.

లారీ లోపల, వెనక, సీట్ కింద, ఖాళీ డ్రైమ్లలో, లారీ కింద, డ్రయివర్ జేబులు అంతా వెతికారు. కాని ఏమీదొరకలేదు. చివరకి లారీని పంపించేసారు.

తర్వాత తెలిసింది, ఆ, లారీ డ్రయివర్ ఎందుకు అంతగా భయపడ్డాడో మా ముందు. ఆ లారీని ఎత్తుకు పోతున్నాడు డ్రయివర్?

—ఎమ్. వి. కెమూర్తి. సికింద్రాబాద్.

పిచ్చోడు!

ఒక గంట నుండి వెంటాడు తున్నాడు ఆ టాక్సీని డిటెక్టివ్ జాన్‌వర్ అసిస్టెంటు ఇన్‌సాన్ మోటర్ సైకిల్ మీద.

తన బాస్ చెప్పాడు ఆ కారులో ఉన్నతన్ని వెంటా డమని. ఒక గంట నుండి తన దృష్టిలో నుండి తప్పించు కోలేదు ఆ టాక్సి. తనకు తనే గర్వ పడుతున్నాడు ఇన్

సాన్.

ఇంతలో హఠాత్తుగా ఆ టాక్సీ ఒక మలుపు వద్ద ఆగింది!

ఆ మలుపు వద్దకు వచ్చి ఆగాడు ఇన్‌సాన్. అప్పుడే తను వెంటాడుతున్న బ్లూ షర్టు అతను బార్‌బర్ షాపు లోకి వెళ్ళుతున్నాడు. మోటర్ సైకిల్ పార్క్ చేసి, కీ తీసుకొని షర్టు జేబులో వేసుకొని, చుట్టు పక్కల ఒకసారిచూసి, ఆ షాప్‌లోకి నడిచాడు ఇన్‌సాన్.

అక్కడ కూర్చున్నాడే కాని ఆలోచిస్తున్నాడు. ఈ బార్‌బర్ షాపు ఈముఠాకు కేంద్రమేమో? ఇందులో ఖాళీగా కూర్చుంటె తన్ను అనుమానించవచ్చు.

గడ్డము చేసుకుందామా అని ఆలోచించి చెంపపై చెయ్యి వేసుకున్నాడు ఇన్‌సాన్. అప్పుడు జ్ఞాపకం వచ్చింది, తను ప్రొద్దున్నే గడ్డం చేసుకున్నట్టు.

పోనీ తల కత్తిరించుకుంటె? అయ్యోయో! నిన్ననే కత్తిరించుకుంటినె! అయితే ఏం చేయ్యాలి?

పోనీ, గుండు చేసుకుంటె? ఐడియా! అవును. గుండు చేసుకోవాలి. అప్పుడు నన్ను ఎవ్వరు గుర్తించరు. మారు వేషము వేసుకున్నట్టు ఎవ్వరు అనుమానించరు. తర్వాత విగ్గు పెట్టుకుంటె సరిపోతుంది.

షర్టు విప్పి, గుండు చేయించుకుంటున్నాడు ఇన్‌సాన్.

సగం గుండు చేశాడు మంగలి.

ఆ సమయంలో, మోటర్ సైకిల్ స్టార్ట్ అయిన చప్పుడు అయింది. అవును అది తనదే. కీ ఎక్కడిది? అరె, తన షర్టు అక్కడ తగలేసాడు. అక్కడ నుండి తీసాడన్న మాట.

"అయ్యో, నా మోటర్ సైకిల్" అంటూ ఒక దుముకు దుమికి బయటకు పరిగెత్తాడు ఇన్‌సాన్.

అప్పటికే స్టార్ట్ అయి వెళ్ళి పోయింది మోటర్ సైకిల్.

అప్పుడు చూసాడు తన మీద రాళ్ళు పడుతుండగా. రాళ్ళు వస్తున్న వైపు చూసాడు ఇన్‌సాన్. అక్కడి పిల్లలందరు "పిచ్చోడు, పిచ్చోడు" అంటూ రాళ్ళు రువ్వ సాగారు.

అప్పుడు చూసుకున్నాడు తనను. చిరిగిన బనీన్, సగం గుండు నున్నగా, సగం వెంట్రుకలు, ఆత్రంలో గుండు చేస్తుండగా లేవటంతో తెగి రక్తం కారుతున్న తల, రక్తం అంటిన బట్టలు చూసుకుని, 'నన్ను పిచ్చివాడు అనకుండా ఏం చేస్తారులే?' అని పిచ్చివాడికి మల్లే నవ్వుకుంటూ బార్‌బర్ షాపులోకి పరిగెత్తాడు.

—యం. బి. అనంతరావ్, మెదక్.

జాబితా?

ఒకతన్ని పిచ్చికుక్క కరచింది.

డాక్టరు, "లాభం లేదు. పిచ్చి నీక్కూడా ఎక్కుతుంది." అన్నాడు.

అదివిని ఆమనిషి ఇంటికివచ్చి, కలం కాగితం తీసుకొని పరపరాగికేస్తున్నాడు.

అంతలో అతని భార్య అక్కడకొచ్చింది.

"ఈకష్టసమయంలో విశ్రాంతిగా వుండాలిగానీ.... ఈ వీలునామా ఎందుకు వ్రాస్తున్నారండి" అంది భార్య.

"ఇది వీలునామాగాదే పిచ్చి మొగమా! నాకు పిచ్చెక్కితే ఎవరెవర్ని కరవాలో వాళ్ళ పేర్ల జాబితా

వ్రాసుకుంటున్నాను"

—'మంజూష', గుంటూరు-2.

ప్రియురాలి బహుమతి!!

చేతిలో ఉన్న ఉత్తరాన్ని మళ్లీ ఒకసారి చదువుకున్నాడు నాథం.

"డియర్ నాథం!

ఇంకో సారి ఇలా ఉత్తరం వ్రాయకు. ఇదే మా అన్నయ్య కంట్లోపడింది, ఎలాగోలా తప్పించుకున్నాను. ఈరోజు రాత్రి పదిగంటలకు నీరూముకు వస్తాను. నేవచ్చే వరకు తలుపులు వేసిఉంచు నేవచ్చి తలుపు తట్టుతాను తప్పకుండా వస్తాను!

ఒకసారి ఉత్తరాన్ని ముద్దు పెట్టుకొని, జేబులో పెట్టుకున్నాడు నాథం.

సరిగ్గా రాత్రి పదింటికి గది తలుపు చప్పుడైంది.

శరీరమంతా సెంటు వాసనను వెదజల్లు కుంటూ వెళ్ళి తలుపు తీసిన నాథం దవడపై, గట్టిగా దెబ్బ పడింది.

'అబ్బా' అంటూ మూలిగాడు నాథం. దెబ్బకు కళ్ళు బైర్లు కమ్మాయి.

"మళ్ళీ నాచెల్లికి ఉత్తరాలు వ్రాశావా, నీకవాన్ని పూడ్చి పెడతాను. జాగ్రత్త!" అని గర్జించి వెళ్ళిపోయాడు హేమ అన్నయ్య.

దవడలు సరిచేసుకున్నాడు నాథం!

—నంబు కృష్ణస్వామి, హైద్రాబాద్-24

క్లాస్ మేట్!

క్రొత్తగా వచ్చిన లెక్చరర్ ఒక విద్యార్థితో—

"మిష్టర్! నిన్నెక్కడో చూచినట్టున్నానే?"

స్టూడెంట్:– "అవును సార్. స్కూల్ ఫైనల్‌లో మీరు నాక్లాస్ మేటండీ" అన్నాడు తాపీగా.

—ఎమ్. ఎస్. ఆచార్య, ఖాజాపూర్—

అవతారపురుషుడు!

"ఏమయ్యా! ఈమధ్య కేసులే తేవటములేదే!" అడిగాడు ఇనస్పెక్టరు పురుషోత్తం, కానిస్టేబుల్ రంగయ్యను.

"ఏమి చేసేది సార్! ఈమధ్య దొంగ పనులన్నీ పెద్ద మనుష్యులే చేసేస్తున్నారు సార్! వారిని చూస్తూ ఎలా అరెస్టు చేసేది? ఇంతెందుకండీ! మొన్నటి రోజు నాలుగు కేసులు నాచేతులార పోగొట్టు కొన్నాను" విచారముతో అన్నాడు రంగయ్య.

"నాలుగు కేసులా?" ఆశ్చర్యముతో నోరు తెరిచాడు ఇనస్పెక్టర్.

"ఔనుసార్! మొన్న మధ్యాహ్నం సుమారు మూడు గంటలప్పుడు క్లబ్‌లో పేకాటాడుతున్న ఒక ముఠాను పట్టుకొన్నాను. ఆముఠా నాయకుడు ఒక పెద్ద మనిషి, అతనిని చూస్తూ చూస్తూ ఎలా అరెస్ట్ చేసేదని మంచలించి వదితేసాను.

అదేరోజు సాయంత్రము సుమారు 6 గంటలప్పుడు ఒక కల్లు దుకాణములో బాగా త్రాగిపడివున్న త్రాగుబోతు వెధవను అరెస్టు చేయాలనుకొని పరీక్షగా చూచేసరికి అతను కూడా పెద్దమనిషే. చివాట్లు పెట్టి విడిచిపెట్టాను.

"ఆ తర్వాత ఫస్టుషో" వదిలాక ఒక సాని దాని

ఇంట్లో ఒక వ్యక్తిని పట్టుకొన్నాము. టార్చి వెలుగులో ముఖం చూస్తే అతనూ పెద్ద మనిషే!

"సెంండ్ షో వదిలిన తర్వాత ఒకవీధిలో ఇంటి కాంపౌండు గోడ దూకి పోతున్న దొంగ వెధవను పట్టుకొని చూచే సరికి, వాడూ పెద్దమనిషేసార్!" తనయేడు పంతా ఏకరువు పెట్టుకొన్నాడు. కానిస్టేబుల్ రంగయ్య!

"డామిట్! చెడ్డపనులు చేసే వాళ్ళు పెద్దమనుషులైతే మాత్రమేమయ్యా! అరెస్టు చేయక? ఇంతకూ ఆ పెద్దమనుషుల పేర్లు తెలుసా?" ఇనస్పెక్టర్ పురుషోత్తం కంఠము ఖంగున మ్రోగింది.

"పెద్ద మనుషులు గాదుసార్! పెద్ద మనిషిసార్!" గొణికాడు రంగయ్య.

"వాట్? పెద్దమనిషా? అంటే ఇదంతా ఒకడేనా చేసింది? ఎవడయ్యా? ఆ అవతార పురుషుడు!" ఆశ్చర్యముతో అడిగాడు ఇనస్పెక్టర్.

"చెప్పితే నాపై కోప్పడరు గదాసార్, అతను మీ ... తండ్రి గారు సార్!", నసిగాడు రంగయ్య.

—జి. పార్థసారథి, పుంగనూర్.

ఘాటు కవిత్వం!

కవి:— నేను వ్రాసిన కవిత్వం ఎలా వుందండీ? చాలా ఘాటుగా వుందా, సార్!

పబ్లిషరు:— ఏం, అలా అడుగుతున్నారు?

కవి:— ఆఁ! ఏంలేదు. సిరాలో కాస్త మిరియాల పొడి, కారం కలిపి వ్రాశాను!

—పామర్తి విజయలక్ష్మి, వీరంకిలాకు

పెందుర్తి మాస్టర్జీ

ఎఫ్.బి.ఐ. పరిశోధనలు

—టెంపోనాథ్

10. బ్యాంకు దోపిడీలు!

అమెరికా దేశంలోని పోలీసులను, ఫెడరల్ ఏజెంట్లను ప్రతిక్షణం వేధించుకు తినే అనేకరకాల నేరస్థులలో బ్యాంకు దోపిడి దారులు ముఖ్యులు.

వెడల్పాటి రహదారులు, రాకెట్ వేగంతో పరిగెత్తేసరికొత్త కార్లు, కనిపించిన చోట్ల సంపాదించగలిగే మారణాయుధాలు, ప్రతి హైరోడ్డు మీదా ఎక్కడో ఒకచోట కనిపించే బ్యాంకులు, వాటిల్లోని ఖజానాలలో మూలిగే డాలర్ల కట్టలు–అన్నీ కలిసి తెలివి, ధైర్యసాహసాలున్న ప్రతి వాడినీ యిట్టే కవ్వించడం అతిసహజం అక్కడ. అందుకే నేర్పుగలవాడు నిజాయితీని దూరం చేసుకొని నేరంతో నేస్తంకడతాడు. ఏదోఒక ఆయుధం చేతబట్టుకొని బ్యాంకులో మెరుపులా ఒక్క క్షణం మెరిసి మాయమౌతాడు. ఆ ఒక్క క్షణంలోనే వేలు, లక్షలు విలువచేసే డబ్బును దోచుకుంటాడు.

ఒక ప్రక్క ఈ "మెరుపువీరుల" బారినుండి రక్షించడానికి బ్యాంకుల్లో రకరకాల రక్షణ ఏర్పాట్లు, సీక్రెట్ కేమెరాలు, అలారం టెలివిజన్లు, కరెంటు ప్రవహించే వైర్లు మొదలైన పరికరాలు, ఎక్కువవుతున్నా మరో ప్రక్క వీరి ఆగడాలు నిరాటంకంగా సాగుతూనే

వున్నాయి.

ఒక్క 1959 వ సంవత్సరం లోనే FBI శాఖ 782 బ్యాంకు చోరీ కేసులను పరిశోధించింది! మరో వంద కేసుల్లో లోకల్ పోలీసులే దర్యాప్తు కొనసాగించి దుండగులను పట్టుకొన్నారు!!

యిన్ని వందల కేసుల్లో కూడా 1957 లో సాన్ ఫ్రాన్సిస్కో సిటీలో జరిగిన బ్యాంకు చోరీ అతివిచిత్రమైనదీ, అత్యంత విడ్డూరమైనదిగా ఫెడరల్ బ్యూరో శాఖ వారి ఫైళ్ళలో అగ్రస్థానాన్ని సంపాదించింది.

ఆరడుగుల ఒక అంగుళం ఎత్తు. బలమైనఛాతీ. కండలు తిరిగిన శరీరం. చూడ్డానికి అందంగా అమాయకుడిలా కన్పిస్తాడు. వయస్సు సుమారు 40 ఏళ్ళుంటాయ్. అతని పేరు విల్లియమ్ లీబ్షేర్. సాన్ఫ్రాన్సిస్కో నగరానికి దగ్గరలో వున్న "ఫేర్ఫాక్స్" ప్రాంతంలో అతని నివాసం.

అతనొక ఆటోమొబైల్ బ్రోకర్. అందమైన రెండవభార్య, పెద్ద భవనం, బ్యాంకులో తన పేరు మీద కావలసినంత డబ్బు-అతన్ని అందరిదృష్టి లోనూ పడేట్టు చేసింది. అలాంటి వాళ్ళు సంఘంలో పెద్ద మనుష్యులుగా చెలామణి కావటం కష్టం కాదు.

ఆ రోజు జూన్ 14, 1957. ఎప్పటిలాగే ఉదయం పూట భార్య వద్ద వీడ్కోలు తీసుకొని ఆఫీసుకి బయలుదేరాడు. ఆఉదయం అమ్మకానికి వచ్చిన ఆ రెండు కార్లను బేరంచేసి కొనేశాడు.

లీబ్షెర్ మధ్యాహ్నం భోజనము ముగించుకొని తనసొంత కారులో బయలుదేరి సాన్ఫ్రాన్సిస్కోకు ఉత్తరంగా యాభై మైళ్ళ దూరానవున్న "ఫేర్ఫీల్డ్" ను

చేరుకున్నాడు. మైన్‌రోడ్డు ప్రక్కనే వున్న "పార్కింగ్ లాట్"లో తన కారును ఆపి,చుట్టూపరికించాడు. ఎవ్వరూ లేదన్న నిర్ధారణకి వచ్చిన తరువాత కారులోని గ్లవు కంపార్టుమెంటు నుండి ఒక చిన్న మేకప్ పెట్టెని బయటకు తీశాడు.

మేకప్ పెన్సిల్‌తో ముక్కు క్రింద సన్నని మీసాన్ని అతికించుకున్నాడు. కళ్ళు కుంచించుకొని ముడతలు పడ్డట్టుగా కనిపించేందుకు కళ్ళ చివరన సన్నని గీతలు గీసుకున్నాడు. వయస్సు మళ్ళిన వాడికి మల్లే నోటి చుట్టూ బుగ్గల్లో ముడతలు సృష్టించు కొన్నాడు.

పసుపు పచ్చని రంగుగల కళ్ళద్దాలను ధరించి, తల మీద టోపి పెట్టుకొని, అద్దంలో ఒక సారి పరీక్షగా చూసుకున్నాడు, ఆ చిన్న మార్పులుచాలు. తన నెవరూ గుర్తు పట్టలేరు. సంతృప్తిగా నవ్వుకొని, సీటు అడుగున నుండి ఒక చిన్న పిస్టల్‌ని బయటకు తీశాడు. కోటు జేబులో నుండి బయటకు లాగిన ఒక మేజోడులో ఆ పిస్టల్‌ని పెట్టేశాడు. దానికి ఒక ప్రక్కగా చిన్న రంధ్రం వుంది. చూస్తే ఆ రంధ్రంలో తుపాకి గొట్టం కనిపిస్తుంది.

లీబ్‌షెర్ కారులో నుండి క్రిందకు దిగాడు. తన వయస్సు, మేకప్‌తో మరో పదేళ్ళు పెరిగి పోయింది. తనిప్పుడు యాభై ఏళ్ళ ముసలి వాడిలా కన్పిస్తాడు.

గబగబా అడుగు లేసుకుంటూ మలుపు తిరిగి, అటు ప్రక్క వీధిలో వున్న "ఫస్ట్ వెస్టర్న్ బ్యాంక్" లోనికి ప్రవేశించాడు.

బ్యాంకులో అట్టే హడావుడి లేదు. కౌంటర్లలో కాషియర్లు డబ్బు కట్టలు ముందేసుక్కూర్చున్నారు. లీబ్‌షెర్ గబగబా ఒక కౌంటర్ దగ్గరకు నడిచి జేబులో

నుండి డిపాజిట్ స్లిప్ తీసి బల్ల వెనుక వున్న స్త్రీ ముం దుంచాడు. ఆమె స్లిప్ అందుకోబోయి క్షణం పాటు ఆగి పోయింది. స్లిప్ మీదే మరో కాగితం కూడా వుంది.

"నిన్ను తుపాకీలతో కాల్చేయడానికి నా వెనుక ఇద్దరు తయారుగా వున్నారు. నోరు మెదిపా వంటే ప్రాణం పోతుంది. కిక్కురు మన కుండా నీ దగ్గర వున్న డబ్బంతా తీసి ఈ బ్యాగ్‌లో పడేయ్. వక్రచేష్టలు, అలారం సిగ్నల్ యిచ్చావంటే నా చేతుల్లో కనిపిస్తున్న సీసాలోని ద్రావకం నీ మొహాన్ని కాల్చేస్తుంది. అయిదు నిముషాల వ్యవధి యివ్వు లేదా వెళ్తూ వెళ్తూ నీ ప్రాణాలే కాదు, నీ తోటి గుమాస్తాల ప్రాణాలు కూడా తీసుకు వెళ్తాను. జాగ్రత్త! నోట్ల కట్టలు బ్యాగ్‌లో పడెయ్! !" అని వుంది అందులో.

కాషియర్ మొహం పాలిపోయింది. వణికిపోతూ లీబ్‌షెర్ చేతుల వంక చూసింది. కుడి చేతిలో చిన్న సీసా—లోన తెల్లగా ఏదో ఏసిడ్—కనిపించింది. వణికే చేతులతో తన దగ్గరున్న 25,000 డాలర్లను బాగ్‌లో వేసి, కళ్ళు తేల వేసింది.

ఆ దారుణం నుండి తేరుకొని, క్యాషియర్ సహాయం కోసం నోరు తెరిచే లోపలే లీబ్‌షేర్ బయటకు వచ్చేశాడు !

క్షణం ఆలస్యం చేయకుండా రోడ్డుదాటి, మలుపు తిరిగి ఒక్క పరుగున తన కారులోకి చేరుకున్నాడు. టోపీని, కళ్ళద్దాలను, డబ్బు కట్టలున్న బ్యాగ్‌ను, పిస్టల్‌ని, బెదిరింపు ఉత్తరాన్ని సీటుక్రింద దాచేశాడు. గ్లవ్ కంపార్ట్‌మెంటులో తయారుగా ఉంచిన క్లీనింగ్ క్రీమ్‌తో మేకప్‌ను తుడుచుకొని,తల దువ్వుకున్నాడు.

మరో నిముషాని కల్లా అతని కారు "ఫేర్ ఫాక్స్" వైపు నిరాంటంకంగా పరిగెత్తింది.

అతని కెదురుగానే రెండు పోలీసు కార్లు సైరన్ మోగించుకుంటూ బ్యాంక్ వైపు పరుగులు తీశాయి.

నాపాసిటీ సరిహద్దుల్లో పోలీసులు రోడ్డును బ్లాకు చేసి కార్లను తనిఖీ చేయటం అతని కంట పడింది. అయినా లీబ్ షెర్ భయపడ లేదు. యిద్దరు పోలీసాఫీసర్లు రూటీన్ గా బ్యాంక్ దుండగుడి కోసం వెదుకుతున్నారు. లీబ్ షెర్ వృత్తిని, చిరునామాను, కారు నెంబర్లును నోటు చేసుకొని వెళ్ళనిచ్చారు.

విలియమ్ లీబ్ షేర్ నవ్వుకుంటూ, కారుని ఇంటి ముఖం పట్టించాడు. నిజానికి విలియం అలాంటి దొంగ తనం చేయటం అది పదమూడవసారి! కేవలం 18 నెలల కాలంలో సాన్ ఫ్రాన్సిస్కో నగర పరిసర ప్రాంతాలలో వెలసిన బ్యాంకులలో పదమూడుసార్లు "డేరింగ్ డేలైట్ రాబరీ" చేసాడంటే విలియం ఆ వృత్తిలో ఎంత నేర్పరో, ధైర్యవంతుడో మనకు అర్థమౌతుంది.

దొంగతనం జరిగిన మరుసటిరోజు పేపర్లలో ఆ వార్త ప్రముఖంగా ప్రకటించబడింది. దుండగుడెవరో పోలీసులకు కూడా అంతుపట్టనట్టూ, దర్యాప్తు సాగుతున్నట్టూ వుంది. బ్యాంకు పనివారలు కాని, కాషియర్ గాని ఆగంతకుని ఆచూకీ తెలిపే వివరాలూ, క్లూలు ఏదీ అందించ లేక పోయారు. యితరు లెవరూ కూడా ఆ వ్యక్తిని గాని, అతడు పారిపోవడానికి ఉపయోగించిన కారునుగానీ చూసినట్టు వార్తలు లేకపోవడంతో కేసు ముందుకు నడవ లేక పోయింది.

విలియమ్ లీబ్ షేర్ కూడా ఒకప్పుడు బ్యాంక్ లో

"టెల్లర్" గా పనిచేసిన వాడే. బ్యాంకుల్లోని కట్టు దిట్టాలు, అందులో పనిచేసే వ్యక్తుల నడవడికలు అతనికి బాగా తెలుసు. బ్యాంకు ఉద్యోగస్థుల మన స్తత్వాలను క్షుణ్ణంగా చదివి ఒక పథకం వేసుకున్నాడు.

అలాంటి దొంగతనాలలో సాధారణంగా అందరూ హడలి, తమ తమ ప్రాణాలను కాపాడుకునే ఆత్రుతలో వుంటారనీ, దొంగయొక్క రూపు రేఖలు, అతని ఆన వాళ్ళు గుర్తించుకునే వారు చాలా తక్కువనీ అతనికి అవగాహన అయింది. అంతే కాదు పిస్టలు చూపించి ప్రాణాలు తీసేస్తానని బెదిరిస్తూ వుంటే డబ్బు యివ్వనని ఎవరు మాత్రం ఎలా అనగలరు?

లీబ్ షెర్ కి అన్ని దిక్కులా గ్రీన్ సిగ్నలే కనిపించింది. పద్నాలవసారిగా జూలై 10, 1957 సాయంత్రం పాత టెక్నిక్ నే ఉపయోగించి సాన్ ఫ్రాన్ సిస్కో లోని "అమెరికన్ ట్రస్టు కంపెనీ" ని ముట్టడించి సుమారు 7 వేల డాలర్లు దాకా సంపాదించ గలిగాడు.

ఆ నాడు కూడా పోలీసులకు పిలుపు వచ్చింది. వాళ్ళతో పాటే FBI తరఫున కొందరు స్పెషల్ ఆఫీసర్లు కూడా రంగంలోకి దిగారు. దర్యాప్తు చురుకుగా సాగింది.

గత ఒకటిన్నర సంవత్సరం నుండీ రకరకాల బ్యాంకులను దోచుకుంటున్నది ఒక్కడే అనేది నిర్వివాదాంశం. ఒకటే పోకడ, అదే ముసలి చూపులు, యాసిడ్ పోసి మొహాన్ని కాల్చేస్తాననే బెదిరింపు.... అయితే ఎవడీ గుండెలు తీసిన బంటు?

ఫెడరల్ ఏజెంట్లు అనుమానం కలిగిన ప్రతివాడిని గురించి క్షుణ్ణంగా ఆరా తీశారు. పాత ఫైలీలను, బ్యాంకు చోరీలలో పాల్గొన్న దుండగులను వెంటాడారు. వారి

ఎలిబీలు నిజమో కాదో తేల్చుకున్నారు. నష్టపోయిన బ్యాంకులలోని పనివాళ్ళను, ఉద్యోగస్థులను పదేపదే కలుసుకొని విచారించారు. పాత ఫైళ్ళను తిరిగేసి కేసులను ఆమూలాగ్రం పరిశీలించడం ప్రారంభించారు.

వాళ్ళ పరిశోధన, ఫలితాలను యివ్వడం ప్రారంభించింది. చిన్న చిన్న క్లూలు పైకి తేలాయి కొని కొన్ని ఆశ్చర్యకరమైన విశేషాలు బయట పడ్డాయి

అలాంటి వాటిల్లో ముఖ్యమైనది 'బ్యాంక్ ఆఫ్ అమెరికా' దొంగతనం కేసు. అది జూలై 18, 1956 న సంభవించింది. ఆనాడు దుండగుడు 'పే-ఇన్' స్లిప్ మీద 'చంపేస్తానని' వ్రాసి బెదిరించి, డబ్బు తీసుకున్న తరువాత ఆ కాగితాన్ని అలాగే వదిలి పెట్టేశాడు. అది దుండగుడి చేతివ్రాతను కనుక్కోడానికి వీలుపడింది.

ఆ దుండగుడు వయస్సులో ఎలా కనిపిస్తున్నా ఎత్తు మాత్రం ఆరు అడుగుల మీద ఒకటి లేక రెండంగుళాలుంటాయనీ, బలంగా కనిపిస్తాడనీ తేలింది.

ఆ సందర్భంలోనే ఒకసాక్షి మూలంగా మరో విషయం ఫైళ్ళలో కెక్కింది ఆ సాక్షి ఒక చైనీస్ డాక్టరు. "ఫేర్ ఫీల్డ్"లో దొంగతనం జరిగినప్పుడు అతను అక్కడే వున్నాడు. ఆయన నేత్రచికిత్సలో నిపుణుడు. దుండగుడు ధరించిన పసుపు పచ్చని కళ్ళద్దాల వంక చూశాడట. ఆ అద్దాలు మామూలు చలువ అద్దాల లాంటివి కావనీ, ఒక ప్రత్యేకమైన "కాలోబార్" లెన్సస్ తోనూ "సురోన్" ఫ్రేముతోనూ వున్నాయని, ప్రమాణం చేసి చెప్పాడు.

దాంతో FBI ఏజంట్లు అలాంటి కళ్ళద్దాలు సాన్ ఫ్రాన్ సిస్కోలో గాని, ఆ చుట్టు ప్రక్కలగాని ఎవరెవరి

'ప్రిస్క్రైబ్' చేయబడ్డాయో వెతకటం ప్రారంభించారు.

అదృష్టం కొద్దీ ఆ సమయంలోనే ఒకానొక టీచర్ నాపాసిటీ పోలీసులకు మరో వార్తను అందించాడు. ఆనాడు జూన్ 14 న "ఫేర్ ఫీల్డ్" లోని బ్యాంకులో దొంగతనం జరిగిన సమయంలో ఒకానొక వ్యక్తి ఆ ప్రాంతంలో హడావుడిగా పరిగెత్తి, పసుపు పచ్చని పాకార్డ్ కారులో కూర్చుని శరవేగంగా దూసుకుపోయాడని, అతని వాలకం తనకు అనుమానం కలిగించిందనీ అన్నాడు.

దాంతో FBI ఏజంట్లు "డిపార్టుమెంటు ఆఫ్ మోటార్ వెహికల్స్" అధికారులను కలుసుకొని పసుపు పచ్చని పాకార్డ్ మోటారు కార్లు ఎవరెవరి కున్నాయో ఒకలిస్టులో వ్రాసుకొని, ఒక్కొక్కరి ఎలిబీలను పరీక్షించడం ప్రారంభించారు. అయినా ఏదీ తేలక పోయింది.

యిలాంటి కేసులు పరిశోధకుల ఓపికను, సహనాన్ని పరీక్షకు పెడతాయి. దర్యాప్తు కుంటి నడక నడుస్తోనే వుంది. రకరకాల వార్తలు అందడం ప్రారంభ మయింది. నాపాసిటీ పోలీసుశాఖనుండి ఒక లిస్టు ఫెడరల్ ఏజంట్లకు చేరింది. బ్యాంకు దొంగతనం జరిగిననాడు నాపాసిటీ పరిహద్దుల్లో పోలీసులు ఆ ప్రాంతంలో సంచరించిన కార్లను తనిఖీ చేసినప్పటి లిస్టు అది. అందులో ఆ రోజు ఒకే ఒక పసుపు పచ్చని పాకార్డ్ ఆ సమయంలో అక్కడ వుండినట్టు తేలింది!

ఫెడరల్ ఏజంట్లకు ఊపిరి వచ్చినట్టయింది. క్షణం ఆలస్యం చేయకుండా ఆ కారు స్వంతదారుడు అయిన విలియమ్ లీబ్ షెర్ మీద నిఘా వేసి, అతడి దినచర్యలను ఒక కంట కనిపెట్టసాగారు.

కొందరు ఆఫీసర్లు అతడి ఆఫీసుకు వెళ్ళి, లీబ్ షెర్

చేతివ్రాతగల కొన్ని కాగితాలను సంపాదించారు. బ్యాంకు లో బెదిరిస్తూ వ్రాసిన ఉత్తరంలోని చేతివ్రాతతో పోల్చి చూసి రెండూ ఒకటేనని నిపుణుడు కనుక్కొన్నాడు.

మరి కొందరి రహస్య పరిశోధనలలో విలియమ్ లీబ్ షెర్ కారులో సీట్లక్రింద పిస్తలు, తెల్లటి ద్రావకం గల చిన్న సీసా, మేకప్ బాక్సు, కళ్ళజోడు కనిపించాయి.

పోలీసుల అనుమానం ధృవపడింది. వెనువెంటనే విలియమ్ లీబ్ షెర్ అరెస్టయ్యాడు. విలియం ప్రతిఘటించ డానికి ప్రయత్నించినా చివరకు ఒప్పేసు కున్నాడు.

సెప్టెంబరు 11, 1957 న అమెరికా ఫెడరల్ కోర్టు విలియమ్ లీబ్ షెర్ కు పదిహేను సంవత్సరాల కఠిన కారాగారశిక్షను విధించింది.

కారులో దొరికిన సీసాలోని తెల్లటి ద్రావకం రూపంలో వున్నది యాసిడ్ కాదనీ, వట్టి నీళ్ళనీ తెలుసు కొన్న అమెరికన్ ప్రజలందరూ ఆశ్చర్యంతో ముక్కు మీద వేలేసుకున్నారు!

[యిలాంటి విపరీతమైన నేరాలు, ఘోరాలు అమెరి కాలో నానాటికీ పెరిగి పోతున్నాయి. వాటిని అరికట్ట డానికి నేరపరిశోధనలో పోలీసులు, ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అధికారులు ఎన్నోరకాల క్రొత్త పంథాలు త్రొక్కుతున్నారు.

ఉద్యోగ నిర్వహణలో, న్యాయసంరక్షణలో ఫెడ రల్ ఏజంట్లు ఎందరో నిస్వార్థంగా దేశంకోసం ప్రాణాలు వదిలారు. అటువంటి వారున్న ప్రతి చోటా న్యాయం మూడు పువ్వులా, ఆరుకాయల్లా వెల్లివిరుస్తుంది. అలాంటి సుపుత్రులను ప్రపంచ ప్రజలందరూ గౌరవిస్తారు.]

—: ఇంతటితో ఈ శీర్షిక సమాప్తం :—

ఉరి

శ్రీయుగంధర్

కోకిల అతని చేతులను విదిలించుకొని ప్రక్కకు తిరిగి పడుకొంది. అమృతరావ్ సన్నగా నవ్వాడు. గులాబీ రంగులో మిలమిల మెరుస్తూవున్న ఆమెవీపు మీద చెయ్యివేశాడు. సన్నగా వేలితో గికుతూ, ముందుకు వంగి ఆమె చెవిలో రహస్యంగా ఏదో చెప్పాడు.

కోకిల కిలకిల మని నవ్వి ముందుకు తిరిగి, రెండు చేతుల్నీ అతని మెడచుట్టూ వేసి దగ్గరకు లాక్కొని గట్టిగా గుండెలకు హత్తుకొంది. తలలో దాగిన మల్లెపూలు, ఒంటికి రాసుకున్న సుగంధం అతన్ని మెల్లిగా మైకంలోకి లాగుతున్నాయి. ఎర్రగా మెరుస్తూ, విల్లులా వంగివున్న ఆమె పెదవులను అందుకొని మృదువుగా ముద్దాడాడు.

కోకిల అతని పెదవులపై చేతులు వేసింది. "ఏం నిర్ణయించావు?" ప్రశ్నించింది.

"నిర్ణయించడానికేముంది? పథకాలు, కట్టుదిట్టాలు అన్నీ పూర్తయ్యాయి. అమలు పరచడమే బాకీ" అన్నాడు అమృతరావ్.

" తప్పటడుగులు వేసే అవకాశం లేకుండా చూడాలి".

అమృతరావ్ నవ్వాడు. లేచి కూర్చొని, టీపాయ్ మీదున్న సిగరెట్ కేసు నందుకొని సిగరెట్ ముట్టించాడు. గట్టిగా రెండు దమ్ములు లాగి కోకిల వంక చూశాడు. "డార్లింగ్! నీభర్త సుగుణాకర్ కొద్ది రోజులలో ఆత్మ హత్య చేసుకొని చనిపోతాడు..." అన్నాడు

"ఆత్మహత్యా,మరి మనప్లాను" కోకిల ఆశ్చరంగా మధ్యలో నే ప్రశ్నించింది.

"డార్లింగ్! అదే మనప్లాను. రెండు నెలల నుండీ కార్యాన్ని ఎలా నెరవేర్చాలా అని ఉపాయాలు ఆలో

చిస్తున్నా దెందుకు? 'ఇది హత్య' అని అందరూ తెలుసుకోడానికా? కాదు. చూస్తూవుండు. మరోపది రోజుల్లో అతని ఆత్మహత్య ఉదంతం బయట పడుతుంది".

"డియర్" కోకిల ఏదో అడగబోయింది.

"డార్లింగ్, వద్దు. వివరాలు తెలుసుకొని అనుమానాలతో మనస్సుపాడు చేసుకోకు".

కోకిల మత్రేం మాట్లాడలేదు. అతన్ని తన ఒడిలోకి లాక్కొని కళ్ళుమూసింది.

* * *

ఆలోచనలతోనే వారం రోజులు గిర్రున తిరిగి పోయాయి. సుగుణాకర్ నాలుగురోజులక్రితం తన భార్యను పుట్టింటికి పంపించాడట. నెలరోజులు రాదని తెలిసింది.

అమృతరావ్ గడియారం వంక చూశాడు. పద కొండు గంటలైంది. మరోగంటలో సుగుణాకర్ క్లబ్బు నుండి బయటకొస్తాడు. తన పథకాన్ని ఆరోజు అమలు పరచాలనే నిర్ణ గానికొచ్చాడు. తనకీ రాత్రి అన్ని విధాలా అనుకూలంగా వుంటుందని అతని గట్టి నమ్మకం.

మొహం కడుక్కొని, నీలంరంగు సూటు వేసుకున్నాడు. పెట్టెలో నుండి గ్లౌసుతీసి చేతులకు ధరించాడు. తనగది నుండి సుగుణాకర్ యింటికి ఒక మైలు దూరంవుంటుంది. అంతదూరం నడవటమే ఉత్తమం అనుకున్నాడు.

పావుతక్కువ పన్నెండైంది.సుగుణాకర్ యింట్లో దీపాలు వెలగడం లేదు.అంటే అతనింకా రాలేదన్నమాట.

రోడ్లో దీపాలు మిణుకు మిణుకు మంటున్నాయి. వీధంతా నిర్మానుష్యంగా వుంది. అమృతరావ్ మెల్లగా

చీకటిలో అడుగులేసుకుంటూ యింటిముందుకు వచ్చాడు. అదృష్టం; అతన్నెవ్వరూ గమనించలేదు.

జేబులో నుండి తాళంచెవిని తీసి కన్నంలో దూర్చి క్లిక్ మనిపించాడు. తలుపులు తోసుకొని లోపలకు ప్రవేశించాడు. లోపల ఎవరైనా ఉన్నారేమోనని నిముషం పాటు ఊపిరి బిగపట్టుకొని కదలకుండా నిలబడ్డాడు. తన జాగ్రత్తకు తనే మెల్లగా నవ్వుకొన్నాడు. యిల్లు తాళం వేసి, చీకటి గుయ్ మంటూంటే లోపల ఎవరుంటారు?

తలుపులు మూసేశాడు. తాళం పడిపోయింది. హాల్లో లైట్ స్విచ్ ఎక్కడుందో, ఏ ఏ గదులు ఎక్కడున్నాయో అన్నీ తెలుసు. అయినా అమృతరావ్ లైటు వెలిగించలేదు.

మెల్లగా మెట్లమ్మట పైకి వెళ్ళాడు. పడకగది తలుపులు తీసుకొని లోపలికి వెళ్ళాడు. గది ఖాళీగావుంది. మంచంప్రక్కనే రెండు కుర్చీలు, ఒక పడక కుర్చీవుంది. తలెత్తి పైన చూశాడు. పైన మూడు రెక్కల సీలింగ్ ఫాన్ కనిపించింది.

మంచంప్రక్కనే వున్న బటన్ నొక్కడంతో ఎర్రని నైట్ బల్బు సన్నగా వెలిగింది. తలుపు వెనుకవున్న కొక్కనికి వ్రేలాడుతున్న సిల్కు నైట్ గౌను వంక చూశాడు. దానికి నాడాలాగా నడుంవద్ద వున్న సిల్కు దారాన్ని బయటికి లాగాడు.

క్షణకాలం ఆదారాన్ని నిమురుతూవుండిపోయాడు పెదవులు వంకర్లు తిరిగి విషపు నవ్వును బహూకరించింది. అమృతరావ్ చేతులకున్న గ్లవుసును తీసేయదలచుకోలేదు. వేలిముద్రలు పడకుండా వుండాలంటే ఆ మాత్రం జాగ్రత్త అవసరం. పాదాల కున్న బూట్లు తీసేశా

కుర్చీని ఫాన్ క్రిందకు లాగి మేజోళ్ళు వున్న పాదాల తోనే కుర్చీపై కెక్కాడు. సిల్కుదారాన్ని ఫాన్ కడ్డీ చుట్టూ పోనిచ్చి క్రిందకు తీసుకున్నాడు. ఒక చివరను ఫాన్‌కు బలంగా కట్టి, మరో చివర ఉచ్చు బిగించాడు.

తల దూర్చేంత మేర లూజ్ చేసి తలను అందులోకి పెట్టి సైజు సరిపోయిందన్నట్టుగా తల పంకించాడు. తల తీసేసి రెండు చేతులలోనూ దారాన్ని పట్టుకొని బలంగా క్రిందకు లాగి చూశాడు. ఉరి త్రాడు పటిష్ఠంగావుంది అన్నతృప్తి ఏర్పడ్డ తరువాత క్రిందకుదిగాడు. బూట్లు వేసుకొని జేబులోనుండి రుమాలు తీసి కుర్చీని శుభ్రంగా తుడిచేశాడు.

పడకగది తలుపులు మూసుకొని బయటికి వచ్చే శాడు. చీకటిలో బాల్కనీలో నిలబడి రోడ్డువంక చూస్తూ నిముషాలు లెక్క పెట్టాడు.

పన్నెండు దాటింది. రోడ్డు చివరన సుగుణాకర్ నీడలా అగుపించాడు. తూలుతూ తడబడుతూ వస్తు న్నాడు. అమృతరావ్ మరింత చీకట్లోకి వెళ్ళి అతనివంకే చూశాడు.

సుగుణాకర్ వస్తున్నవాడల్లా హఠాత్తుగా తూలి పడిపోయాడు. మూడు నిముషాల తర్వాత అతి కష్టం మీద లేచి నిలబడ్డాడు. బట్టలు దులుపుకొని అక్కడున్న పొదలవంక చూస్తూ ఏదో తిడుతూ కాళ్ళతో వాటిని రెండు తన్ని ముందుకు కదిలాడు.

పదడుగులు ముందుకు వేశాడు. దీపస్తంభం కని పించింది. దానిచుట్టూ రెండుచేతులు పోనిచ్చి, నిద్ర పోయేవాడిలా మొహాన్ని స్తంభానికి ఆనించాడు.

పావుగంట గడిచింది. యింటి గుమ్మానికి, ఆ దీప

స్తంభానికి వున్న దూరం యిరవై గజాలే. తూలుతూ యింటిముందుకు వచ్చాడు.

మీద నుండి జాగ్రత్తగా సుగుణాకర్‌ని గమనించాడు అమృతరావ్. ఎన్నడూ త్రాగనంత విపరీతంగా తాగాడేమో. నోట్లో తెల్లగా నురుగు కారుతోంది. క్షణంలోనైనా కుప్పగా కూలిపోయేలా కనిపిస్తున్నాడు. తాళం చెవికోసం చేతులు తడబడుతున్నాయి. పాంట్ జేబు ఎక్కడుందో తెలియనట్టుంది సుగుణాకర్‌కి. జేబులో చేయి వేస్తున్నాననుకొని తొడలమీదే రాసుకుంటున్నాడు. అప్పుడప్పుడు ఎక్కిళ్ళు వస్తున్నట్టుగా 'యక్, యక్' అంటున్నాడు.

అమృతరావ్ మొహం నిండుగా చెమటలు పట్టేసింది. సుగుణాకర్ తలుపులు తీసుకొని లోపల రాలేక మెట్లమీదే పడుకుంటే యింతప్రయాసా వృథా అయిపోతుంది. క్షణం ఆలస్యంగాకుండా వెనక్కి తిరిగాడు. బాల్కనీదాటి, చప్పుడు చేయనంత మెల్లగా నడవా దాటుకొని, మెట్లుదిగి, హాల్లోకొచ్చాడు. జేబులో నుండి తాళంచెవి తీసి కన్నంలో వేసి మెల్లగా క్లిక్‌మనిపించాడు. తలుపు ప్రక్కనే అలాగే నిలబడి పోయాడు.

మరో అయిదు నిముషాలకు సుగుణాకర్ తలుపుల మీద చేతులు వేసినట్టుంది. గబుక్కున తలుపులు తెరుచుకున్నాయి. తూలుతూ సుగుణాకర్ లోపలికి వచ్చాడు.

పూర్తిగా తాగిన మత్తులో మతి పోగొట్టుకున్న అతన్ని ఏంచేసినా గమనించే స్థితిలో లేడనిపించింది అమృతరావుకు. తలుపులు మూసేశి, అతని భుజాలు పట్టుకొని మెట్లమ్మట పైకి తీసుకెళ్ళాడు. పడకగది తలుపులు

తెరిచాడు.

సుగుణాకర్ లోనికి అడుగేసి, అలాగే గోడకు అతుక్కుపోయాడు. నోరంతా ఒకటే బ్రాందీవాసన. ఊపిరి విడువడమే కష్టంగా వుందేమో. ఉశ్వాస నిశ్వాసాలు తారాస్థాయి నందుకొంది. అవసానదశలో వున్న రోగిలా కనిపించాడు సుగుణాకర్.

అతని పరిస్థితి తనకు అనుకూలంగానే వుంది అనుకొన్నాడు అమృతరావ్. అతన్నిపట్టి పడక్కుర్చీలో పడేశాడు.దబ్బున తలప్రక్కకు వ్రేలాడేసి అందులో కూలబడిపోయాడు సుగుణాకర్.

కోకిల అందాల అపరంజి బొమ్మ. తన ప్రేయసి. ఆమెకు సుగుణాకర్ అంటే గిట్టదు. అదే తనంటె పడిచస్తుంది. సుగుణాకర్ మరణం తర్వాత అతని ఆస్థి అంతా ఆవిడకే!

అందుకే తామిద్దరూ కలిసి సుగుణాకర్‌ని మట్టుపెట్టాలని ఎప్పటినుండో ఆలోచిస్తున్నారు. అందుకే, తన సలహా మీదే ఆవిడ భర్తను నిర్లక్ష్యపరిచి, ఆ అమాయకుడిని క్షోభ పెట్టింది! సుగుణాకర్‌కి తనభార్య మరెవరితోనో తిరుగుతున్నట్టు తెలిసినా, ఆమెను వశపరుచుకొన్న వ్యక్తి తన మిత్రుడు అమృతరావే అని మాత్రం తెలియదు!! ప్రాణమిత్రుడనని తలపోసి ఆ యింటి మూడో తాళపుచెవిని తనదగ్గర భద్రపరిచాడు. అది యీరోజు తనకెంతో ఉపయోగించింది.

అమృతరావు నవ్వుకుంటూ పడకకుర్చీలో కదలకుండా పడుకొనివున్న సుగుణాకర్‌ను అతికష్టంమీద భుజం మీదవేసుకొని, కుర్చీ మీది కెక్కి, అతడి మెడకు ఉరి బిగించి, కుర్చీమీద నిలబెట్టి, క్రిందకు దిగాడు.

క్షణం ఆలోచించి, కుర్చీ వెనక్కు వచ్చి, మంచం మీద నిలబడి కుర్చీని సుగుణాకర్ కాళ్ళక్రింద నుండి వచ్చేటట్టుగా ఒక్క తన్ను తన్నాడు. కుర్చీ వెళ్ళి తలుపు దగ్గరగా పడిపోయింది.

సుగుణాకర్ శరీరం మరుక్షణంలో గదిమధ్యన వ్రేలాడ సాగింది! ఉచ్చు బిగిసుకొన్న శరీరం అటు యిటూ వూగిసలాడింది! విలవిల తన్నుకుంటున్నాడేమో అనిపించింది అమృతరావుకు.

ఎలాగైతేనేం? సుగుణాకర్ ఉరిపోసుకొని 'ఆత్మ హత్య' చేసుకున్నాడు.

గది అంతా మరోమారు పరికించి, జాగ్రత్తగా తలుపులు దగ్గరికి లాగి, మెట్లమ్మట చప్పుడు చేయకుండా హాల్లోకి వచ్చాడు. తలుపులు తెరుచుకొని, వీధిలో ఎవరైనా ఉన్నారేమోనని ఆలకించి బయటకు వచ్చాడు.

తలుపులు దగ్గరికి లాగి, తాళం వేసి, చీకట్లో కలిసిపోయాడు.

రాత్రి అమృతరావ్ పడుకోడానికి ముందుగా తను ధరించిన ఉడుపులు, గ్లవుస్ అన్నీ విడిచి, భద్రంగా మడిచి బీరువా అడుగున పెట్టేశాడు.

* * *

ఉదయం పదిగంటలైంది. అమృతరావ్ తన రూంలో కూర్చొని పేపరు చదువు కుంటున్నాడు అప్పుడే పనిపిల్లలోపలికి వచ్చి, "అయ్యా! మీకోసం ఎవరో పోలీసు దొర వచ్చింద్రు మీతో మాట్లాడాలంట" అంది.

అమృతరావ్ నవ్వుకున్నాడు. తనకు తెల్సు. బహుశా, పనిమనిషి సుగుణాకర్ ఆత్మహత్యను చూసి వుంటుంది. కెవ్వున కేకవేసి పోలీసులకు కబురు పంపి

వుంటుంది. పోలీసులు దర్యాప్తు ప్రారంభించి అతని ప్రాణస్నేహితుడు తనే కనుక, ఏవైనా వివరాలకోసం వచ్చివుంటారు. అంతే.

తన మిత్రుడి చావు వార్త తెలియదు కనుక సంతోషంగా వున్నట్టే కనిపించాలి. అని ఆలోచిస్తూ, పేపరు చేతబట్టుకొని క్రిందకు దిగి వచ్చాడు అమృత రావ్.

ఇన్స్పెక్టర్ రవీంద్రనాథ్ తననుతాను పరిచయం చేసుకున్నాడు. అతని చూపులకన్నా సినిమాల్లో రాక్షసుడి చూపులే నయం అనుకున్నాడు అమృతరావ్.

"మిస్టర్ అమృత రావ్! మీ ఫ్రెండ్ సుగుణాకర్ని రాత్రి ఎవరో హత్య చేశారు. అతని పడక గదిలోని ఫాన్కి తాడుకట్టి, ఉరి తీసి, ఆత్మహత్యలా కనిపింప చేయడానికి ప్రయత్నంచేశారు. శవపరీక్ష చేసిన మా డాక్టరు ఒక విషయం చెప్పారు హతుడి శరీరంలో విపరీతంగా మద్యం సేవించిన సూచనలు కనిపించాయి. అంత ఎక్కువగా త్రాగిన వాడు ఉరి పోసుకోడానికి కావలసిన సన్నాహాలు చేసుకోలేడని ఆయన అభిప్రాయం. కుర్చీమీద ఎక్కి నిలబడి, ముడులువేసి, ఉచ్చు బిగించే శక్తి ఆ చేతులు కోల్పోయాయి అని నిశ్చయంగా తెలిపాడు. అసలా కుర్చీమీద ఎక్కగలడా అని ఆయన సందేహం!" అన్నాడు కఠినంగా.

అమృతరావ్ ఉక్కిరిబిక్కిరవుతూ నోరుతెరిచాడు.

"అంతేకాదు. ఆ యింటి తాళానికి మూడు తాళం చెవులున్నాయని తెలిసింది. భార్యా భర్తల దగ్గర రెండూ, ప్రత్యేకంగా మీదగ్గరఒకటి వుందటగా? పుట్టింటికి పోయిన అతని భార్య మిసెస్ కోకిల దగ్గర ఆ

తాళంచెవివున్నట్టు ఆవూరి పోలీసులద్వారా నిర్ధారణ చేసుకున్నాము. రాత్రి యింట్లోనికి ప్రవేశించినవాళ్ళు తాళానికి ఎలాంటి బలప్రయోగం చేయలేదని మా నిపుణులు కనుక్కొన్నారు. అంతేకాదు. ఎలాంటి మారు తాళంచెవి పెట్టి తీసినా అది వచ్చేదికాదు. కాబట్టి మీరు ..." ఇనస్పెక్టర్ మాటలు ఖంగుమంటూ కంచులా మ్రోగాయి.

అమృతరావ్ నోట్లో తడారిపోయింది. పెదవులు తడుపుకొని, తన అదురుపాటు కనిపించనీయకుండా, "అఫ్ కోర్స్! అయితే ఏం? సుగుణ దగ్గరకూడ తాళం చెవి వుందిగా?" అని ప్రశ్నించాడు

"అవును. అతని ప్యాంటుజేబులో తాళంచెవి వుంది. అందువల్లనే మీరు దొరికి పోయారు అతను ఆత్మ హత్య చేసుకోలేదని, హత్యచేయబడ్డాడని నిర్ధారణ అయిం ది.అటువంటప్పుడు ఆ ఇంటి తాళంతీసుకొని వచ్చి అతన్ని హత్యచేసి, తిరిగి యింటికి తాళంవేసి వెళ్ళిపోయే అవ కాశం మీ ఒక్కరికే వుంది. అంటే, మీ దగ్గరున్న తాళం చెవితో రాత్రిమీరే ..." రవి సడన్‌గా ఆగి అమృత రావ్ కళ్ళల్లోకి పరీక్షగా చూశాడు.

"నో పచ్చిఅబద్ధం! వాడ్ని నేనెందుకు చంపుతాను?" అన్నాడు అమృతరావ్ తడబడుతూ.

"వాటికి కారణాలు వెదికే బాధ్యత మాది. మిస్టర్ అమృతరావ్! మరో విచిత్రమైన విషయం వినండి. సుగుణాకర్ రాత్రి ఉరి తీయబడటానికి కొంచెం ముందుగానే గుండె ఆగి మరణించాడు! పాపం. చీకట్లో ఆ విషయం తెలియక మీరు చచ్చిన శవాన్ని ఉరి తీశారు?"

అమృతరావు ఉలిక్కిపడ్డాడు. 'ఆఁ!' అంటూ నోరు తెరిచాడు.

ఇన్‌స్పెక్టర్ రవీంద్రనాథ్ నవ్వాడు, "మిమ్మల్ని హత్యాప్రయత్నం నేరంమీద అరెస్టు చేస్తున్నాము. కాబట్టి మరే విషయం మాట్లాడినా మీకు వ్యతిరేకంగా తీసుకోబడుతుంది. మిస్టర్ అమృతరావ్! మీ పేరు అమృతం గాని నిలువెల్లా విషంతో కలుషిత మయ్యారు. అమాయకుడి ప్రాణాలతో చెలగాటాలాడారు" అన్నాడు.

పోలీసులు వేసిన బేడీలు అమృతరావు అరచేతుల చుట్టూ ఉచ్చులా బిగుసుకున్నాయి.

*

ఏ ఇనస్పెక్టరైతే నేం లెండి!

"ఒరేయ్ అసిస్టెంటూ, మన రూంలో దొంగతనం జరిగింది! వెంటనే ఇన్స్పెక్టర్ని రమ్మను" అన్నాడు డిటెక్టివ్.

అసిస్టెంట్ ఒక్క గంతులో ఫోను దగ్గరికి పరుగెత్తాడు. పదినిమిషాల తరువాత లోనికి వచ్చిన అతన్ని చూసి, అసిస్టెంట్ మీద మండిపడ్డాడు డిటెక్టివ్.

"ఏరా ఫూల్?" ఎవరికి ఫోన్చేసింది? కళ్ళెర్రచేసాడు.

"ముందు పోలీస్టేషన్‌కి ఫోన్ చేసానండి! కాని అక్కడ ఆయన లేరు. ఏ ఇన్స్పెక్టర్ కి అయితే ఏం అని మున్సిపాల్టీ కార్పోరేషన్ ఇనస్పెక్టర్ కి ఫోన్ చేసానండి" అన్నాడు అసిస్టెంట్.

హమేషా హంగామా

తానొకటి తలిస్తే....!?

రచన: మల్లాది వెంకట కృష్ణమూర్తి.

"గుడ్ లక్ ఎండ్ స్వీట్ నైట్" విష్ చేసారు స్నేహితులు వెళ్ళబోయే ముందు. ఇంట్లో పెళ్ళికి వచ్చిన బంధువులు మాత్రమే వున్నారు.

ముత్తయిదువులు, నర్మదను గుమ్మం దగ్గరకు తీసుకువచ్చి, గదిలోకి తోసి, తలుపు గడియ పెట్టారు బయట. సిగ్గుపడలేదు నర్మద. హంసలాగా నడచి వెళ్ళింది మంచంమీద కూర్చుని వున్న వీరేంద్ర దగ్గరకు.

"ఏం తీసుకుంటారు? పాలా? హార్లిక్సా?" అడిగింది మృదువుగా.

"థాంక్స్, హార్లిక్స్". హార్లిక్స్ తాగారు ఇద్దరూ. భుజంమీద చేయి వేసాడు వీరేంద్ర. చెయ్యి తోసెయ్యలేదు. చేతులు బిగించాడు.

"నాకు ఏదో మంచి ప్రజంటేషన్ ఇస్తానన్నారు. ఏదీ?" అడిగింది నర్మద.

"తర్వాత" మంచంమీదకు తోసాడు. రెండు చేతులతో మొహం కప్పుకుని కిలకిలా నవ్వింది నర్మద.

అరగంట గడిచింది. వీరేంద్ర మంచంమీదనుంచి లేచాడు మత్తుగా. నర్మద ఇప్పుడు కన్యకాదు. నర్మద కన్యాత్వం దోచుకున్నాడు, ప్రేమించి పెళ్ళిచేసుకున్న

వీరేంద్ర.

"ప్రజంటేషన్ కావాలా?" అడిగాడు వీరేంద్ర.

"కావాలి" అన్నది నర్మద గోముగా.

మంచం ప్రక్కన టేబిల్ మీద, భద్రంగా తెచ్చి పెట్టిన లేత గులాబీరంగు సిల్కుసంచీ అందుకున్నాడు, అతి జాగ్రత్తగా.

"ఏమిటా సంచిలో?" అడిగింది నర్మద, కుతూహలంగా చూస్తూ.

"నీకే తెలుస్తుందిగా కొద్దిక్షణాల్లో విప్పిచూడు" అన్నాడు.

సన్నటి మూతిగల ఆ సంచీ గులాబీరంగు పట్టు దారంతో కట్టివుంది. లోపల బరువుగా, ఒత్తుగా వుంది ఏదో.

నర్మద జారుముడి విప్పింది.

"కళ్ళు మూసుకో" అన్నాడు వీరేంద్ర నవ్వుతూ. కళ్ళుమూసుకుంది నర్మద.

"గుడ్ గర్ల్. ఇప్పుడు లోపలచెయ్యి పెట్టిచూడు." సరిగ్గా చెయ్యి పట్టేంత వెడల్పుగల మూతి మాత్రమే వుంది ఆ సంచికి.

"అబ్బ. ఏమిటిది? ఇంత మెత్తగా . . ."

రెప్పవాల్చకుండా, వూపిరి బిగబట్టి చూస్తున్నాడు వీరేంద్ర దూరంగా జరిగి.

"అరె, దీంట్లో ఏదో కదుల్తోంది . . ."

కెవ్వున అరచి, విదిలించి కొట్టింది సంచిలోని చెయ్యిని. సంచీ వెళ్ళి దూరంగా పడింది. కెవ్వున కేక లేస్తూ, చిందులు తొక్కుతోంది నర్మద.

సంచీలోంచి, జరజర బయటికి పాకి వస్తున్న

"సాస్కేల్ వేపర్" –పాము–పడగ మీద కోటు స్టాండ్ ఎత్తి మోదాడు, సిద్ధంగా వున్నవీరేంద్ర. తలచితికి పోయింది.

పాముని చూడగానే, షాక్ వల్లనో, భయంవల్లనో, దాని కాట్లకి ఎక్కిన విషంవల్లనో కేకలు వేయడం ఆపేసింది నర్మద. ఒంట్లోకి విషం ఎక్కుతున్న కొద్దీ, బాధతో మెలికలు తిరిగి పోసాగింది.

"వీరేంద్ర ప్లీజ్, నన్ను రక్షించు. కాటేసింది ఆ పాము" అన్నది నర్మద, ప్రాణభయంతో కంపించి పోతూ.

"రెండు నిముషాలు ఓపికపట్టు. అంతా అయి పోతుంది. దాని విషం వెంటనే పనిచేస్తుంది" అన్నాడు వీరేంద్ర.

"వీరేంద్ర, నేను చచ్చిపోవటం నీకిష్టమేనా? అందు కనే ఆసంచిలో ఆ పాముని పెట్టి తెచ్చావా?" అడిగింది నర్మద దీనంగా.

"సారీ. నువ్వు చచ్చి పోవటం నాకిష్టం వున్నా లేకపోయినా, నీఆస్తి అంటేనాకుఇష్టం.నువ్వు మరణించేంత వరకు అది నాకు రాదని వీలునామా వుందిగా" అన్నాడు వీరేంద్ర.

"అంతేనా? ఇన్నాళ్ళు నామీద చూపిన ప్రేమ కేవలం నటనేనా?" అన్నది నర్మద ఆశ్చర్యంగా.

"ఫర్‌గివ్ మి" అన్నాడు వీరేంద్ర తలవంచుకొని.

విషం పూర్తిగా రక్తనాళాల్లోకి వ్యాపించడం వల్ల మైకం వచ్చినట్లుగా అయింది నర్మదకు. నరాలు, అవయవాలు కంట్రోల్ తప్పుతున్నాయి. కళ్ళుమూసుకు పోతున్నాయి.

"గుడ్‌లక్ ఎండ్ స్వీట్ నైట్" అన్నాడు వీరేంద్ర. రెండు నిముషాలు, కదలికలేకుండా కింద పడివున్న నర్మదవంక మౌనంగా చూస్తూండిపోయాడు.

వంగి, గులాబీరంగు సిల్కుసంచీ తీసి జేబులో పెట్టుకొన్నాడు, బయటకు కనపడకుండా. ఒకసారి చుట్టూ పరీక్షగా చూసి, వెళ్ళి తలుపులు తెరిచాడు.

"ఏమయింది"? నర్మద కేకలువిని బయట గుమిగూడి వున్నారు చాలామంది గుంపుగా.

"పాము! పాముకాటేసింది నర్మదను. డాక్టర్‌ని పిల్చుకురండి త్వరగా" అన్నాడు కంగారు నటిస్తూ.

"పామా? ఎక్కడనుంచి వచ్చింది?" అడిగారు ఆశ్చర్యంగా.

"ముందు డాక్టర్‌ని పిల్చుకురండి. డామిట్. ఈ ఇంట్లో మీరే పాములు పెంచుతున్నారేమో?" అని అరిచాడు కోపంగా.

డాక్టర్ వచ్చాడు పదినిముషాల తర్వాత. మోకాళ్ళ మీద కూర్చుని, చచ్చి పడివున్న పాముని పరీక్షగా చూసి" సాస్కేల్ వేపర్ మైగాడ్ " అన్నాడు. అందరూ వూపిరి బిగబట్టి చూస్తున్నారు.

"ఎంతసేపయింది కాటువేసి!" అడిగాడు డాక్టర్.

"పదినిముషాలు దాటింది" అన్నాడు వీరేంద్ర.

"లాభంలేదు. వెరీ సారీ. అంతా అయిపోయింది" అన్నాడు డాక్టర్, పెదవి విరచి.

అందరూ అడిగే ప్రశ్నలనుంచి తప్పించుకునేందుకు, ప్రక్క గదిలోకి వెళ్ళి, ఒంటరిగా తలుపులు బిడాయించుకున్నాడు వీరేంద్ర.

*　　　*　　　*

కారులోంచిదిగి ఆఫీసులోకినడిచాడు వీరేంద్ర. తనని చూడగానే వినయంగా లేచి నుంచుని నమస్కారంపెట్టే వాళ్ళను చూసి నవ్వుకున్నాడు.

"డైరెక్టర్'' అనిరాసివున్న గదిలోకి నడిచాడు వీరేంద్ర. చల్లగా వుంది లోపల.

రివాల్వింగ్ చైర్‌లో కూర్చుని, టేబుల్ మీద. నీట్‌గా పేర్చిన కాగితాలు అందుకొని చూడసాగాడు వీరేంద్ర భార్య నర్మద చనిపోగానే, నర్మద పేరు మీద వున్న ఆ కంపెనీ షేర్లన్నీ, వారసుడైన వీరేంద్రకి చెందాయి. ఆ కంపెనీకి డైరెక్టర్ అయ్యాడు.

పావుగంట తర్వాత ఇంటర్ కమ్‌లో చెప్పింది వీరేంద్ర సెక్రటరీ "మీకోసం పోలీస్ ఇన్‌స్పెక్టర్ వచ్చారు అని."

"దేనికీ!" అడిగాడు వీరేంద్ర విసుగ్గా.

"చెప్పటంలేదు. స్వయంగా మాట్లాడాలట మీతో"

"పదినిముషాల తర్వాత పంపించు లోపలికి"

పదినిముషాల తర్వాత తలుపు మీద వేళ్ళతో కొట్టిన చప్పుడయింది.

"కమిన్" అన్నాడు. మళ్ళీ చప్పుడు వినిపించింది. ఏర్‌కండిషన్డ్ గదికాబట్టి, బయటికి వినిపించి వుండక పోవచ్చు, వీరేంద్ర మాటలు.

తలుపుతీసుకొని లోపలికి వచ్చాడు ఇన్‌స్పెక్టర్. "గుడ్ మార్నింగ్" అన్నాడు తలుపు మూసి, టేబిల్ దగ్గరకు నడిచివచ్చి.

"గుడ్‌మార్నింగ్.కూర్చోండి"అన్నాడు వీరేంద్ర.

కూర్చుని, టోపీ తీసి టేబిల్ మీద పెట్టాడు.

"బిజీగా వున్నారనుకుంటాను" అడిగాడు

ఇన్‌స్పెక్టర్ కాగితాలవంక చూసి, నవ్వుతూ.

"అవును చాలా ముఖ్యమైన పనులు మిగిలి పోయాయి." అన్నాడు.

"నాకు రెండు నిముషాలు చాలు" అన్నాడు ఇన్‌స్పెక్టర్.

"చెప్పండి" అన్నాడు వీరేంద్ర.

"నర్మద, అంటే మీ శ్రీమతి హత్య గురించి మాట్లాడదామని వచ్చాను" అన్నాడు వీరేంద్ర మొహం వంక పరిశీలనగా చూస్తూ.

"నర్మద హత్యా!"

"యస్"

"నర్మద హత్య ఏమిటి? మరణం అనండి" అన్నాడు కటువుగా.

"హత్యే అంటాను. కోల్డ్ బ్లడెడ్ మర్డర్" జవాబు చెప్పాడు ఇన్‌స్పెక్టర్, ఇంకా కటువుగా

"యుఆర్ మిస్టేకన్ ఎంట్లెర్లీ. ఆమె మరణం నేను స్వయంగా చూసాను" అన్నాడు వీరేంద్ర.

"అది హత్యఅని నిరూపించగలను."

"అది హత్య అని ఎవరు రిపోర్టు ఇచ్చారుమీకు?"

కొన్ని క్షణాలు మౌనంగా వుండిపోయాడు ఇన్‌స్పెక్టర్ ఆలోచిస్తూ. అకస్మాత్తుగా జేబులోంచి గులాబీ రంగు దారం తీసి, టేబిల్ మీద పడేసాడు.

"ఈ దారంగురించి మీరు చెప్పగలరా ఏమయినా" అడిగాడు.

గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి వీరేంద్రకి.

"తెలియదు" అన్నాడు వెంటనే.

"అది హత్య అని నిరూపించగలను."

"ఎలా ?" అడిగాడు వీరేంద్ర ఆతురతగా, భయంగా.

"ఒప్పుకుంటారా ?" అడిగాడు ఇన్‌స్పెక్టర్

"ఏమిటి ఒప్పుకునేది? అడిగాడు వీరేంద్ర అమాయకంగా.

ఇన్‌స్పెక్టర్, వీరేంద్ర కళ్ళలోకి సూటిగా చూసాడు. "మీరు హంతకులని"

"డామిట్. మతిపోయిందా నీకు ?" అరిచాడు వీరేంద్ర కోపంగా.

"అంతా రికార్డయింది." అన్నాడు ఇన్‌స్పెక్టర్.

"యుఆర్ వేస్టింగ్ మైటైమ్. రెండు నిముషాలు అయిపోయింది" అన్నాడు వీరేంద్ర.

"అంతా రికార్డయింది. టేప్ మీద."

"ఏమి రికార్డయింది టేప్ మీద?"

"కోర్టులో విందురుగాని. నాతో స్టేషన్‌కి రండి దయచేసి అరెస్ట్‌వారెంట్ నాజేబులో వుంది చూస్తారా?"

"అది హత్యఅని మీకు ఎవరు రిపోర్టిచ్చారు? ఏం రికార్డయింది టేప్ మీద?" అడిగాడు వీరేంద్ర.

"మీ గదిలో, మంచంకింద టేప్‌రికార్డర్ అమర్చారు నర్మద స్నేహితురాళ్ళు, మీ దురదృష్టంకొద్దీ. నర్మద శోభనం రోజు మీతో ఏంమాట్లాడుతుందో తెలుసుకొని తర్వాత ఏడిపించాలనే వుద్దేశంతో మీరు గదిలో రాబోయేముందు అమర్చారు. అందులో జరిగిన దంతా రికార్డయింది."

"గాడ్" అన్నాడు వీరేంద్ర.

"నర్మదక్లాస్ మేట్సురిపోర్టు" టేప్‌తోసహాఇచ్చారు.

"నేను ఆటేప్ వింటేకాని ఏమీ నమ్మను."

"కోర్టులో, బోనులో నించుని వింటారులే"

"ఎంతకావాలి" అడిగాడు వీరేంద్ర.

"ఏమిటి?"

"ఆ షేప్ ఎంతకి అమ్ముతారు?"

"యుఅర్ వేస్టింగ్ మైటైమ్."

"ఎన్ని వేలు కావాలి కేసులోంచి తప్పించేందుకు?"

"వెర్రాంపదండి లంచం" తీసుకోను

"కనీసం నన్ను ఓ అయిదునిముషాలు వంటరిగా వదలండి" అన్నాడు వీరేంద్ర తలపట్టుకొని.

"నో! మీలాంటి ధనవంతులు ఇలాంటి సమయాల్లో ఆత్మహత్యా ప్రయత్నాలు చేస్తారు, అవమానం భరించలేక. దయచేసి స్టేషన్‌కి నడవండి" ఇన్‌స్పెక్టర్ లేచాడు.

వీరేంద్ర. నీరసంగా లేచాడు.

"తానొకటి తలిస్తే, దేవుడు ఒకటి చేస్తాడు" అన్నాడు ఇన్‌స్పెక్టర్.

చెరపకురా చెడేవు!

రచన : జలంధర.

హైదరాబాదు మెయిన్ రోడ్డు కిటకిట లాడుతున్నది రాజారావు రోడ్డుమీద చకచక అడుగులు వేస్తున్నాడు. అతని ముఖం ఒక కృతనిశ్చయాన్ని తెలియచేస్తోంది.

ఒకచోట రాజారావు ఆగాడు. ఎదురుగానున్న బోర్డును పరికించి చూసాడు. "సేఠ్ హీరాలాల్, డైమండ్ జ్యూయలరీ" ఇదేనని తల పంకించి లోపలకు వెళ్ళాడు.

షాపులో కస్టమర్స్ ఎవరూ లేరు. రాజారావు కళ్ళు దేనికోసమో వెదుకుతున్నాయి. "టంగ్!టంగ్!!" ఉలిక్కిపడ్డాడు రాజారావు. గడియారం తొమ్మిది చూపుతున్నది. రాజారావు గడియారంను పరీక్షగా చూసాడు. గడియారం పెండ్యులంలో అమర్చబడివున్న వజ్రం ధగధగలాడుతున్నది.

సేఠ్ జీ, రాజారావును లోనికి ఆహ్వానించాడు. ఖరీదైన వజ్రాలన్నీ తీసి చూపించాడు. కావల్సిన వన్నీ ప్యాకెట్‌లో కట్టించాడు రాజారావు. ఎంతయిందో చెప్పాడు సేఠ్ జీ. రాజారావు జేబులో చెయ్యి పెట్టాడు. ఆశగా సేఠ్ జీ అతని వంక చూసాడు.

జేబులోంచి, నల్లని మెరుస్తున్న వస్తువేదో బయటికి వచ్చింది. అది రివాల్వరని సేఠ్ జీ గుర్తించాడు. అతనికి గురిపెట్టి "మర్యాదగా ఆప్యాకెట్ ఇలాయివ్వు" అన్నాడు రాజారావు కర్కశంగా.

హీరాలాల్ మారు మాట్లాడలేదు. "రెండు లక్షలు" టిక్కు టిక్కుమంటూ ప్యాకెట్టును అతని కందించాడు. కొంపమునిగినట్లు అందరూ అప్పుడే భోజనానికి వెళ్ళాలా!

రాజారావు రివాల్వరును అతనికి గురిపెట్టి ముందుకు నడిచాడు. గడియారంలోని పెండ్యులంను వూడదీసి జేబులో వేసుకున్నాడు. బయటకొచ్చేసాడు. ప్యాకెట్‌ను సూట్ కేస్‌లో పెట్టాడు.

ఇంతలో సేఠ్ గావుకేక పెట్టాడు. చాలామంది అక్కడకొచ్చేసారు. రాజారావు ఆలస్యం చెయ్యలేదు. ప్రక్కనే మోటారుసైకిలుంది. దాన్ని ఎక్కి స్టార్టు చేసాడు. అతని వెనకాల కానిస్టేబుల్స్ పరిగెత్తారు. కాని లాభం లేకపోయింది. మోటారుసైకిలు ముందుకు

దూసుకు పోయింది.

రాజారావు జనసంచారంలేని రోడ్డుమీద రివ్వుమని పోతున్నాడు. అతనిముఖంలో సంతోషం తాండవిస్తున్నది. ఒక పాతబంగళాను సమీపించాడు. గేటు తలుపులు తీసేవున్నవి. మోటారు సైకిలులోనికి పోనిచ్చాడు. ఇద్దరు వస్తాదులలాంటి వారు వచ్చి మోటారు సైకిలును రిసీవ్ చేసుకొన్నారు. సూట్ కేసుతో సహా రాజారావు లోనికి వెళ్ళాడు. లోపల దాదాపు అరడజను మంది రౌడీలు వున్నారు. మొదటిఇద్దరూ వచ్చి "బాస్! ఆ మోటారుసైకిల్ను మన స్టోర్ రూమ్‌లో పడేశాము" అన్నారు.

"వెరీగుడ్ ! దాని పార్ట్‌లను విడివిడిగా తీసి, రంగేసి ఏషాపుకన్నా అమ్మేయండి. ఇప్పుడు మనవద్ద 100 మోటారుసైకిళ్ళ విడిభాగాలు వున్నాయికదా!"

"అవును బాస్!"

రాజారావు సూట్ కేస్ తీసుకొని ఒక గదిలోనికి నడిచాడు. తాళాలు తీసుకొని బీరువా తెరిచాడు. ఒక అరలో బంగారంవుంది. ఇంకొక అరలో కరెన్సీ నోట్లతో నిండివుంది. ఆ అరవద్దనున్న ఒకమీటరు నొక్కాడు. "సర్" మంటూ ఇంకొక అర బయటకు వచ్చింది. అందులో వజ్రాలు, నగలు వున్నాయి. సూట్ కేసులో వున్నదంతా అందులో పెట్టాడు. ఆ మీటరును మళ్ళీ నొక్కాడు, ఆసొరుగు మూసుకొని పోయింది. రాజారావు సంతృప్తిగా నిట్టూర్చాడు. బీరువా మూసేసివచ్చి హాల్లో కూర్చున్నాడు.

ఒకవ్యక్తి వచ్చి, "బాస్, మనల్ని పట్టుకొనేందుకు సి.ఐ.డి.ని పంపిందిసార్!" అన్నాడు.

"అతని ఫోటో నీ వద్ద వున్నదా" అన్నాడు రాజారావు. "యస్, వుంది సార్!" అని ఫోటో అందించాడు. రాజారావు ఫోటోను జాగ్రత్తగా పరిశీలించి జేబులో పెట్టుకున్నాడు.

"అతని కారునెంబర్ MSY 111" అన్నాడతడు నిశ్శబ్దాన్ని చీలుస్తూ.

"వెరీగుడ్! జగ్గూ! నువ్వూ గంగూ కలసి, ఆ సి.ఐ.డి. గాడి కారు బ్రేకులు లూజ్ చెయ్యాలి" అన్నాడు రాజారావు. "సరేబాస్" అన్నాడావ్యక్తి.

"ఇంకోమాట, మీరు రేపు పదిగంటలకల్లా ఇక్కడ వుండాలి. వుంటుందా జ్ఞాపకం?" అన్నాడు రాజారావు.

"జ్ఞాపకం వుంటుంది బాస్" అంటూ జగ్గూ వెళ్ళిపోయాడు.

రాజారావు ఆలోచిస్తున్నాడు. "తనీసంస్థ స్థాపించి మూడేళ్ళయింది. చాలానే సంపాదించాడు. ఇంకా మూడులక్షలు వస్తేసరి. రేపు తను తనవారి కళ్ళు కప్పి బొంబాయి వెళ్ళిపోవాలి. బొంబాయిలో గొప్ప ధనవంతుడుగా చెలామణీకావచ్చు. తనముతా వారందరూ చచ్చే ఏర్పాట్లన్నీ చేసే వుంచాడు. సరిగ్గా రేపు 10 గంటలకు!! సరే రేపు ప్రొద్దున్న సేఠ్ అహమ్మద్ ఖాన్ షాపు దోచుకోవాలి. ఆతనివద్ద స్వచ్ఛమైన బంగారం లభిస్తుంది. ఈ నగరంలోకెల్ల పెద్దషాపు అతనిదే. అతని వద్ద ఎల్లప్పుడు మూడు లక్షలు రెడీక్యాష్ వుంటుంది. అతను పొద్దున్నే 8 గంటలకు షాపుతెరుస్తాడు. అప్పుడు ఎవరూ షాపులో వుండరు, అహమద్ఖాన్ తప్ప. దోచుకోడానికి అదే మంచిసమయం. అదేమంచి

సమయం." రాజారావును నిద్రాదేవి తన వడిలోకి తీసుకొన్నది.

మర్నాడు ఉదయం రాజారావు అనుకొన్న ప్రకారం అహమద్ ఖాన్ షాపుకు బయలుదేరాడు. అతని రెండుచేతుల్లోను రెండు సూట్ కేసులున్నాయి. అతని వేషం చూస్తే ఎక్కడికో వెడ్తున్న యాత్రికుడిలా వున్నాడు. రెండు సూట్ కేసులలోను అతడు సంపాదించిన డబ్బు, బంగారము, వజ్రాలు వున్నాయి.

రాజారావు అహమద్ ఖాన్ షాపులోనికి ప్రవేశించాడు. మాటల్లోనే రివాల్వరు చూపి బెదిరించాడు. రివాల్వర్ ను జేబులో వుంచాడు. ఇనప్పెట్టిలోంచి మూడులక్షలు తీసి సూట్ కేసులో పెట్టాడు. అప్పుడే అహమద్ ఖాన్ గట్టిగా అరిచాడు. రాజారావుకు రివాల్వరు ప్రేల్చక తప్పలేదు. 'ఠయ్' మంటూ బుల్లెట్ అహమద్ ఖాన్ గుండెల్లోంచి దూసుకు పోయింది. అహమద్ ఖాన్ వెనుకకు విరుచుకుపడిపోయాడు.

రాజారావు చేతులు వణుకుతున్నాయి అనుకోకుండా చేసిన హత్య! వెంటనే సూటుకేస్ తోసహా బయటకు వచ్చాడు. అతని వెనకాల చాలామంది పరిగెత్తారు. అప్పుడే అక్కడకు వచ్చిన బీట్ కానిస్టేబుల్ ఈలవేస్తూ అతన్ని వెంబించాడు.

రాజారావు ఒక హోటల్ దగ్గరాగేడు. ఒక కారును చూసి అందులో ఎక్కాడు, కారు తాళాలు తీసే వున్నాయి. "ఎవరో కాఫీ కెళ్ళారేమో" అనుకుంటూ కారు స్టార్ట్ చేసాడు. కారుముందుకు దూసుకుపోయింది.

రాజారావు కారులో స్పీడుగా పోతున్నాడు. తన ప్రాణాలు బతికి బయట పడ్డాయి. అసలు తాను

తప్పించుకోగల్గుతాననుకోలేదు. అతని ముఖం సంతోషంతో వెలిగిపోతోంది. తను త్వరగా బొంబాయి వెళ్ళాలి. ఇప్పుడు తన వద్ద దాదాపు రెండుకోట్లు ఈ సూటుకేసుల్లో భద్రంగా వున్నై. అందరూ 10 గంటలకు తన బంగళాలోనికి వస్తారు. తను సరిగా పదిగంటల పది నిముషాలకు ప్రేలేటట్లు టైమ్‌బాంబు నమర్చాడు. వారందరూ నాశనమవుతారు. అతని పెదవులపై పైశాచిక నవ్వు తాండవమాడింది.

ఎదురుగా కొండవచ్చింది. బ్రేకులు వేసాడు, అవి పడలేదు. "ఎవరో బ్రేకులు లూజ్ చేసారో" అనుకుంటూ కారులోపల చూసాడు. **MSY** 111 అన్న నెంబరు అతన్ని వెక్కిరించింది. రాజారావు గుండెలలో రైళ్ళు తిరుగుతున్నాయి. ఈ కారు సి.ఐ.డి.ది! తను చెప్పినట్లు తన వాళ్ళు ఈ కారు బ్రేకులు లూజ్ చేసుంటారు. బయటకు ఉరికేస్తే అమ్మో! చుట్టూ లోయలు, కాలుజారితే ప్రమాదం!

రాజారావుకేమీ తోచటం లేదు. కళ్ళు మసక గమ్ముతున్నాయి. స్టీరింగ్ వీల్ తిరిగి పోయింది. వెంటనే కారు ఒక కొండకు గుద్దేశింది. కారు ముక్కలు ముక్కలై పోయింది. రాజారావు ముఖం నిండా గాజు పెంకులు గుచ్చుకు పోయాయి. అతని ప్రాణాలు ఎప్పుడో అనంతవాయువుల్లో కలిసిపోయాయి. పూర్ క్రీచర్! అతని ఆశే, అతన్ని అంతంచేసింది. తను త్రవ్వుకొన్న గోతిలో తానే పడ్డాడు.

* *

వింతలు విపరీతాలు

మతి మరుపు ప్రొఫెసర్

సెప్టెంబరు నెలాఖరులో ఆగ్రాలోని ఒకానొక ప్రొఫెసర్ తన కారును ఎవరో దొంగిలించారని పోలీసులకు రిపోర్టిచ్చాడు. కారు మోడల్, నెం. వగైరాల సహాయంతో పోలీసులు దర్యాప్తు ప్రారంభించి, పాట్నాలోని ఒక పెద్ద వర్తకుడిని అరెస్టు చేయడం జరిగింది. ఆ వర్తకుడు, ఆగ్రాలోని ప్రొఫెసర్ ఆ కారును తనకు అమ్మేశాడని, చట్టప్రకారం దాని స్వంతదారుడు తనేనని పత్రాలు చూపించాడు.

పోలీసులు మరేం మాట్లాడకుండా ప్రొఫెసర్‌ను కలుసుకొని జరిగింది చెప్పారు. అప్పుడు గుర్తుకొచ్చినట్టుంది. నాలిక కరుచుకొని క్షమాపణలు చెప్పుకున్నాడు కాని ప్రయోజనం లేక పోయింది.

ఒకప్రక్క ఆ ఆగ్రావర్తకుడు ప్రొఫెసర్ మీదా, పోలీసుల మీదా పరువు నష్టం దావా వేస్తే, పోలీసులు ప్రొఫెసర్ మీద అనవసరంగా శ్రమకలిగించారనే కేసును బనాయించారు! పాపం పూర్ ప్రొఫెసర్!

పాపం! మూగజీవులు !!

మనిషికి జంతువుకు ఉన్నవ్యత్యాసమల్లా 'భాష' ఒక్కటే. మానవకోటికి ఈ మాట్లాడే గుణమే లేక పోతే ప్రపంచం ఎలా ఉండేదో అనూహ్యం.

నమ్మలేని నగ్నసత్యాలు

—శ్రీ యుగంధర్

55. దేవుడు ఆగ్రహించాడు

ఒకప్పుడు ఆఫ్రికా దేశంలోని యుగాండా రాష్ట్రాన్ని మతేసా అనే మహారాజు పరిపాలించేవాడు. ఆయనకు మూఢనమ్మకాలెక్కువ. తనకిష్టం లేని పనులు తన కెదురుగా ఎవరైనా చేస్తే కఠినంగా శిక్షించేవాడు. తను నిలబడి వున్నప్పుడు ఖర్మంచాలక ఎవరైనా కూర్చొని వుంటే అతనికి వెయ్యి కొరడా దెబ్బలు శిక్షగా వేయించేవాడు. ఆయనకు సూర్యచంద్రులే భగవంతులు. ప్రతిరోజూ అంతఃపురం డాబా మీదనుండి సూర్య చంద్ర నమస్కారాలు బహు వింతగా జరిపించేవాడు.

ఏ ఒక్కనాడు వాళ్ళిద్దర్ని చూడకపోయినా తమ సంతతి అనారోగ్యంతో క్షీణించి పోతుందని నమ్మేవాడు. దానికి తగినట్లే అమావాస్యనాడు, చంద్రుడు కనిపించకుండా మాయమైన నాడు, ఆయన జరిపే 'దీపపూజ', వాళ్ళ హడావుడి అతి విడ్డూరంగా వుండేది. ప్రతి యింట్లోనూ దీపం వెలగాలని, వెలిగించాలని ఆజ్ఞాపించేవాడు. అధికారధిక్కారానికి మరణదండనే ఆఖరిశిక్ష!

ఒక అమావాస్యనాడు మహారాజుకు తల్లి అయిన నమసోలె మహారాణికి పంటినొప్పి పట్టుకొంది. వైద్యులు

ఎంతగా ప్రయత్నించినా పంటినొప్పిని తగ్గించలేక పో యారు. ఆ విషయం మహారాజుకు తెలిస్తే తమ ప్రాణాలు వుంటాయో పోతాయో అని వైద్యులు గాభరాపడే సమయంలో మహారాజు రానేవచ్చాడు.

తన తల్లి నొప్పితో బాధపడుతూంటే క్షణకాలం ఒకపట్టున నిలవలేకపోయాడు. చంద్రపూజలో ఏదో లోపం జరిగివుంటుందని, అందుకే ఆ దేవుడు తనను శిక్షి స్తున్నాడని భయపడిపోయాడు.

మంత్రులను అత్యావసరంగా పిలిపించి, సమావేశ పరిచాడు. మంత్రులందరూ కూడా ప్రాణాలు అరచేతు ల్లో పెట్టుకొని, ఏంచెబితే ఏం అవుతుందో అనే భయం కొద్దీ ఆ నేరాన్ని పురప్రజలమీదకు తోసేశారు.

ఎవరో కావాలని, మహారాజును పరిహసించాలని, అమావాస్యనాడు తమ ఇళ్ళల్లో దీపం ముట్టించలేదనీ, అందుకే చంద్రుడు ఆగ్రహించాడని చెప్పి తప్పించు కున్నారు.

ఆ మాటలతో మహారాజు ఉగ్రుడై పోయాడు. తన రాజ్యంలో 'వూహూ' ప్రాంతం ప్రజలందర్నీ సమూలంగా నిర్మూలిస్తే, తల్లిగారి బాధ మాయమౌతుందని ఎవరో సలహా యిచ్చారు.

ఆ సలహా ఇచ్చినవ్యక్తికి 'వూహూ' ప్రాంతం ప్రజలంటే అసూయో, విద్వేషమో మనకు తెలియదు. మతేసా మహారాజు పిచ్చిగా ఆ సలహాను ఆదేశంగా తీసుకొని వాళ్ళనందర్నీ మట్టుపెట్టమని మంత్రులను పురమాయించాడు.

మరుసటి రోజే మూక ఉమ్మడి హత్యాకాండ హృదయ విదారకంగా అసలు జరుపబడింది.

నగరంపట్టణం భయంకరంగా, ఆకాశాన్నంటే నిలువెత్తు మంటలలో భస్మీపటలమైంది. పదివేలమంది పుర ప్రజలు "లేక్ విక్టోరియా" సరోవరంలో బలవంతం మీద సజీవంగా ముంచబడి ప్రాణాలు కోల్పోయారు మరో పదివేల మందిని గుర్రాలు, ఏనుగుల చేత తొక్కించి చంపించాడు. ఆనాడు ఆ లోకహంతకుడి కళ్ళముందు యిరవై ఐదువేలమంది ప్రాణాలు కోల్పోవడం ప్రపంచాన్ని దుఃఖసాగరంలో ముంచెత్తింది. ఆనాడు ఆ దారుణ భీకర మారణహోమంలో వీధులలో రక్తం కాల్వలై ప్రవహించాయని ఒక వదంతి!

యింతజరిగినా మహారాణి పళ్ళనొప్పి నయం కాలేదు. ఆ తరువాత ఆ బాధను పోగొట్టేందుకు మహారాజు మరే యితర పద్ధతులు అవలంబించారో చరిత్రకు పూర్తిగా తెలియదు. కాని భీకరహత్యాకాండ జరిపిన సంవత్సరానికి పురప్రజలే అంతఃపురం మీదకు దండెత్తి, మహారాజును పట్టుకొని అతన్ని అతిక్రూరంగా చంపేసి తమ కోపాన్ని చల్లార్చుకున్నారు. *

56. నరభక్షణ!

5 జనవరి 1819 లో బ్రిటిష్ వారి అధికారంలో వున్న 'సియురాలోన్' లోని ఛార్లెటీ పట్టణంలో జరిగిన వుదంతం తెలుకుంటే ఒళ్ళు జలదరిస్తుంది. రక్తం గడ్డకట్టక మానదు. అంతటి అనూహ్యమైన భయంకర సంఘటన అది!

విలియమ్ ఆష్‌ఫర్డ్ అక్కడి నేటివ్ సూపరింటెండెంట్. ఆయన దగ్గర నీగ్రోజాతికి చెందిన ఆఫ్రికా

దేశపు బానిసలు చాలామంది సేవకులుగా వుండేవారు. వారిని అజామాయిషీలో వుంచుకోడానికి హాయానా అనే ఒకతను విలియమ్ దగ్గర కుదిరాడు ఒకరోజు మధ్యాహ్నం అతని దృష్టినుండి యిద్దరు బానిసలు మాయమై పోయారు. వాళ్ళలో ఒకతను జాంగోబియా, మరొకతను క్వియాపై.

వారిద్దరి కోసం అన్వేషణ ప్రారంభమైంది. ఆరోజు సాయంత్రం క్వియాపై అడవులమధ్య గాభరాతో పడు తూ లేస్తూ రావడం కనిపించింది. హాయానా వెంటనే అతన్ని పట్టుకొని జాంగోబియాను గురించి ప్రశ్నించాడు. వాడు తనకేమీ తెలియదన్నాడు అతనిచేతిలో చిన్న సంచీవుంది. అది అడవిలో తను చంపిన కుందేలు తాలూకు మాంసం అన్నాడు.

హాయానా అనుమానంతో ఆ సంచిని లాక్కొని, లోపల ఏముందోనని పరీక్షగా చూశాడు.

అది మాంసమే! అయితే కుందేలు మాంసము కాదు. ముక్కలు ముక్కలుగా చేయబడ్డ చేయి తాలూకు భాగాలు, ఒక చిన్న బొటనవ్రేలు, రక్తంతో తడిసిన మాంసం, గొంతుక్రింద భాగం, కొంత ప్రేగులు అందులో కనిపించాయి! మనిషిని చంపి, అమానుషంగా ముక్కలు చేసి తీసిన మాంసం అది!!

హాయానా కళ్ళు తేలిపోయాయి. జాంగోబియాను చంపేశారా? నానా హింసలు పెట్టిన తరువాత క్వియాపై లొంగి పోయాడు. పోలీసులను అడవిలో ఒక పొదల చాటుకు తీసుకెళ్ళాడు.

ఆ పరిసరాలను గాలించిన పోలీసులు భయంతో హడలిపోయారు. ఒకచోట మొండెంనుండి వేరైన తల

కనిపించింది. కళ్ళు మిడిగ్రుడ్లతో తెరుచుకొని వుంది. ఎర్రనినాలుక బయటకు వచ్చి పెదవుల మధ్య కదలకుండా వుంది. ఆ శిరస్సు జాంగోబియాదేనని అందరూ గుర్తు పట్టారు.

మరోచోట పెద్ద ఎముకల గుట్ట! మనిషిలో వుండే ఎముకలన్నీ అక్కడ కనిపించాయి! పాదాలు, కాళ్ళు, మొండెం అన్నీ మాంసాన్ని కోల్పోయి తెల్లగా, అక్కడక్కడ అంటుకొని వున్న మాంసపు కణాలతో ఎర్రగా కనిపించాయి. మరోప్రక్కనే నిప్పు రాజేసిన సూచనలు కనిపించాయి. అక్కడే ఒక చిన్న మట్టిపాత్రలో ఎర్రటి రక్తం, దానిప్రక్కన ఒక బలమైన యినుప ఆయుధం కూడా దొరికాయి

జాంగోబియాను హత్యచేసి ఏం చేసారో అని ఊహించుకోలేక పోయారు. పేయ్ అనే మరో నీగ్రో కూడా ఆ సందర్భంలో క్వియాప్లై కు సహాయం చేసాడనే నేరంమీద అరెస్టయ్యాడు.

మొదట్లో ఎవ్వరూ నోరు మెదపకపోయినా, చివరకు పేయ్ జరిగిన ఉదంతాన్ని ఒక్కొక్కటిగా వివరించాడు.

ఆరోజు మధ్యాహ్నం క్వియాప్లై, తనను పిలిచి, తనకో మంచి విందు యిస్తానని చెప్పి అడవిలోకి తీసుకు పోయాడట.

అక్కడే ఒకచోట జాంగోబియా వాళ్ళకు కనిపించాడు. అతను లావుగా, బలిష్ఠంగా వుంటాడు. వాడిని చూడగానే క్వియాప్లై పెదవులు తడిచేసుకొని 'ఈరోజు విందు భోజనం వీడే' అని అరుస్తూ, అక్కడే తయారుగా వున్న ఒక ఆయుధంతో జాంగోబియామీదపడ్డాడు. పేయ్,

జాంగోబియా రెండు చేతులనీ వెనక్కు విరచిపట్టుకొని ప్రతిఘటించడానికి వీలులేకుండా సహాయపడ్డాడు.

తమ పట్టు నుండి పారిపోయే అవకాశం లేకుండా వుండేందుకు మొదట్లో ఆ అమాయకుడి కాళ్ళు, చేతులు కర్కశంగా తెగ్గొట్టేశారు! ఆ తరువాత తలను, కంఠం పై నుండి వేరుచేసి, అప్పుడు కారిన ఆ వేడిరక్తాన్ని పాత్రలో పట్టుకొన్నారు.

ఆ తరువాతే అసలు తంతు ప్రారంభమైయింది. అక్కడే చిన్న గోతిత్రవ్వి, మంటరాజేసి జాంగోబియా మాంసాన్ని తీరికగా కాల్చుకొని సుష్టుగా భోజనము చేసారు! మధ్యలో అప్పుడప్పుడు నోటిలో తడి లేనప్పుడు దాహంక్రింద రక్తాన్ని గడగడ త్రాగేశారు!!

ఆ యిద్దరి దుండగుల దానవత్వం. రాక్షసకోరికలు పోలీసులను గడగడలాడించాయి. అ యిద్దర్ని బంధించి జైల్లో పడవేశారు.

ఆ యిద్దరి మనస్తత్వాలు ఎందుకలా మారిపోయాయో, తోటి మనిషినే చంపుకు తినాలనే పిచ్చికోరిక వాళ్ళల్లో ఎందుకు జనించాయో అనికొందరు నిపుణులు పరిశోధన ప్రారంభించారు. ఒకటి రెండు విషయాలు మాత్రం వెలుగుకు వచ్చాయి.

వాళ్ళ పూర్వ సంతతి 'మనియాని' అనే ఒక రాక్షసజాతికి చెందిన దనీ, వాళ్ళ పూర్వీకులు— ఎప్పుడో వందల ఏళ్ళ క్రితం—అలా మనుష్యులను చంపుకు తినే వారనీ తేలింది! అప్పట్లో వాళ్ళకు ఆ అలవాటు వున్నా కూడా, మనిషి తలను మాత్రం ఎవ్వరూ ముట్టుకునే వారు కారట! కారణం. ఆ శిరస్సును కూడా నంజుకు తింటే, అలాంటి వాళ్ళకు 'పిచ్చి' ఎక్కుతుందనే ఒక

నమ్మకముండేదట!

1819, జూలై నెలలో యీ కేసు కోర్టు విచారణకు వచ్చింది. కేసు విషయం పూర్తిగా వెలుగులోకి వచ్చింది. పురప్రజలు, జడ్జీలు అందరూ భయంతో నమ్మలేకపో యారు.

ఎప్పుడో రాతియుగంలో పూర్వీకులకు ఆ అలవాటు వుండేదని అందరూ చదువుకున్నారు. ఈ నాగరిక ప్రపం చంలో కూడా అలాంటి రాక్షసులు వున్నారంటే గుం డెలు ఆగినంత పనైంది!

విచారణ సాగుతుండగానే జైలులో క్వియాపై మరణించాడు. పేయ్ ఒక్కడి మీదే కేసు నమోదు అయింది. విచారణ అయినతరువాత జడ్జి, ముద్దాయితో "నువ్వేమైనా చెప్పదలచుకున్నావా?" అని అడిగాడు.

పేయ్ అవునన్నట్టు తలాడించాడు. "నా చేతికి చిక్కావంటే నిన్ను వట్టి చేతులతోనే పీక్కు తింటాను!" అన్నాడు.

అంతే! మరోక్షణం ఆలస్యం లేకుండా అతనిని ఉరితీశారు! *

57. దగాపడ్డ తమ్ముళ్లు!

అయిదు సంవత్సరాల క్రితం 1965లో కెంటకీ రాష్ట్రంలోని కేంప్టన్ టౌనులో జరిగిన విడ్డూరం యిది. ఆ ఊరులో వున్న వాళ్ళందరూ లక్షాధికారులే. గొప్ప గొప్ప వర్తక శ్రేణులు కలిసి వుంటున్న ప్రదేశమది.

అందులో ఒకవ్యక్తి గొప్ప వజ్రాల వ్యాపా రస్తుడు. బ్రిటిష్ మహారాణి క్వీన్ ఎలిజబెత్ కూడా

ఒకోక్కసారి తనకు కావలసిన వజ్రాలకోసం జాన్‌జాక్సన్‌కి కబురు పంపుతుండేదట!

ఆయన యింట్లో, యినప్పెట్టిలో లక్షలు మూలుగుతుంటాయ్. అయినా జాన్ తన యింటికి ఎవర్నీ కాపాలకోసం నియమించలేదు! అంతడబ్బును, కోట్లు విలువచేసే వజ్రాలను అలా పెట్టెలో పడేసి కాపలా లేకుండా, నిశ్చింతగా ఎలా నిద్రపోగలడా అని అతని మిత్రులందరికీ ఒక పెద్ద ధర్మసందేహం!!

ఆ విషయం అలా అలా ముగ్గురు వ్యక్తుల చెవుల్లో పడింది! వాళ్ళు ముగ్గురూ తోడుదొంగలు. ఆ ముగ్గురు మొనగాళ్ళూ కలిసి కట్టుగా పనిచేసి ఎన్నో అంగళ్ళను, దుకాణాలను, బ్యాంకులను దోచుకున్నారు. చిట్టచివరకు వాళ్ళ దృష్టిని ఈ వజ్రాలపైన కేంద్రీకరించారు.

యికనేం? ఆ తోడుదొంగలు పాల్‌స్కాట్, ఎర్ల్ మోరిస్ మరియు డాన్ స్కాట్ తీవ్రంగా చర్చించి ఒక చక్కటి పథకాన్ని వేసుకుని 1965 నవంబరు 13 న తమ ప్లాను అమలు జరపాలని నిర్ణయించారు.

ఆ రోజు రానేవచ్చింది. అదృష్టం కొద్దీ వజ్రాల వ్యాపారస్తుడు కూడా వ్యాపారం మీద లండన్‌కు వెళ్ళిపోయాడు. ఇక యింట్లోవుండేదల్లా ముసలి తలిదండ్రులు, సతీమణి, వారిపిల్లలే!

ముగ్గురు మొనగాళ్ళు రెండుకార్లల్లో బయలుదేరారు. ఒక కారును ఊరి పొలిమేరల్లో రోడ్డువారగా ఆపి, మరోదాంట్లో ముగ్గురూ వూర్లోకి ప్రవేశించారు. అర్ధరాత్రి దాటింది. వీధులన్నీ నిర్మానుష్యంగా, ఎక్కడా అలికిడి లేకుండావుంది.

తమ కారును యింటికి ఎదురుగా ఆపేశారు.

డాన్‌స్కాట్ వీధిలో నిలబడి కాపలా కాయసాగాడు. మిగిలిన యిద్దరూ కిటికీ తలుపులు తెరుచుకొని యింట్లోకి ప్రవేశించారు. రెండుమూడు గదులు దాటుకుని ఒక గది వద్ద ఆగిపోయారు.

మోరిస్ చేతుల్లో అసిటిలేన్‌టార్చ్, ఫ్లాష్‌లైట్ పెన్‌టార్చ్ వున్నాయి. పాల్‌స్కాట్ చేతుల్లో ఒక పెద్ద మెషిన్‌గన్ తయారుగా వుంది. మోరిస్ పెన్‌టార్చ్‌ని నోట్లో యిరికించుకొని, దాని వెలుగులో నెమ్మదిగా కిటికీని పైకెత్తి లోనికి దిగటానికి ప్రయత్నించాడు.

సరిగ్గా ఆ సమయంలోనే యినప్పెట్టె ముందు కుర్చీలో కూర్చొనివున్న ఆకారం ఉలిక్కిపడింది. చప్పుడు చేయకుండా చెవులు రిక్కించి, ఎవరో లోపలకు ప్రవేశిస్తున్నట్టు పసికట్టింది. ఆ ఆకారం డాన్‌స్టోన్ అనే మిలిటరీ రిటైర్డ్ కేప్టన్‌ది. వజ్రాలవ్యాపారి అతన్ని తన యినప్పెట్టె సంరక్షణార్థమై రహస్యంగా నియమించుకున్నాడు!

డాన్‌స్టోన్ కుర్చీప్రక్కనేవున్న P-38 ఆటోమెటిక్ చేతుల్లోకి తీసుకొని కిటికీవంక గురిపెట్టి కదలకుండా నిల్చున్నాడు.

పాల్‌స్కాట్ కిటికీగుండా లోపలికి వచ్చాడు. అతనివెనుకనే మోరిస్ కూడా లోనికి రాబోయాడు. అతని నోట్లోని పెన్‌టార్చ్ యింకా అలాగే వెలుగుతూ వుంది.

అంతే! స్టోన్ చేతుల్లోని ఆటోమెటిక్ ఆగకుండా నిప్పులు కురిపించింది. ఒకగుండు మోరిస్ టార్చి అద్దాన్ని బ్రద్దలుచేసి టార్చ్‌ని నోట్లోకి తోసేసింది. గుండు పెదవులను, పళ్ళను చీల్చుకొని, గొంతు వెనుకభాగంలో పెద్ద

రంధ్రం చేసుకొని బయటికి దూసుకుపోయింది!

నాలుగు గుళ్ళు పాల్‌స్కాట్ ఎడమకాలిని ఒకే చోట బలంగా గాయపరిచింది!

ఆ హఠాత్పరిణామానికి యిద్దరూ ఉలికిపోయారు. నోట్లోనుండి, గొంతులోనుండి రక్తం కారుతూంటే కెవ్వుకెవ్వున అరుస్తూ, బాధ భరించలేక మోరిస్ పెడబొబ్బలు పెట్టసాగాడు. పాల్‌స్కాట్ చేతుల్లోని మెషీన్‌గన్ కూడా బలహీనంగా మ్రోగింది!

డాన్‌స్టోన్‌కు ఆ చీకట్లో దుండగులు ఎంతమంది వున్నదీ అర్థం కాక పోవడంతో సహాయం కోసం వెనుక తలుపులు తెరుచుకొని ప్రక్కనే వున్న పోలీస్ స్టేషనుకు పరుగెత్తాడు.

మోరిస్, స్కాట్‌లిద్దరూ తాము తెచ్చుకున్న ఆయుధాలను అక్కడే వదిలిపెట్టి పరుగు లంగించుకొని ఒక్క ఉదటున వీధిలోకి వచ్చి కారులో కూర్చున్నారు.

కారు శరవేగంతో ఊరి పొలిమేరల్లోకి వచ్చి, రెండవకారును సమీపించింది. అప్పుడుగాని జరిగిన ఘోరమేమిటో మూడవ వ్యక్తి డాన్‌స్కాట్‌కు తెలిసిరాలేదు

పెన్‌టార్చికున్న అద్దం ముక్కలై మోరిస్ నాలుక నిండుగా గుచ్చుకుపోయాయి. టార్చి గొంతులో యిరుక్కుపోయి ఊపిరాడడం కష్టంగా వుంది. తూటావల్ల ఏర్పడిన రంధ్రం భయంకరంగా గొట్టంలా కనిపిస్తూంటే అందరి కళ్ళూ తిరిగి పోయాయి.

నాలుక భగభగ మని మండిపోతూంటే మోరిస్ హృదయ విదారకంగా అరవసాగాడు.

తూటాలతో గాయపడ్డ పాల్‌స్కాట్ మోకాలు వజ్రాలవ్యాపారి యింట్లోనే ఎప్పుడో తెగి పడిపోయింది.

ఆ విపరీత రోదనల మధ్య, చేతులు వణుకుతూంటే డాన్‌స్కాట్ కారును సరిగ్గా నడపలేకపోయాడు మరో పావుగంట తరువాత ఎత్తైన ఒక గుట్టమీద నుండి ఆ కారు దొర్లుకుంటూ వెళ్ళి ఒకచెట్టును ఢీకొట్టి ఆగిపోయింది!

ఆ రోజు తెలతెలవారుతూండగా పోలీసులు గాయపడ్డ ముగ్గుర్నీ ఆ కారు శిథిలాల నుండి వెలికితీసి రక్షించారు! హాస్పిటల్లో డాక్టర్లు మోరిస్‌ను పరీక్షించి, మరో గత్యంతరం లేక నాలుకను పూర్తిగా తీసేశారు! పాల్‌స్కాట్ మోకాలును పోగొట్టుకున్నాడు. మూడవ వ్యక్తి డాన్‌స్కాట్ ఎడమచేతి మణికట్టు పూర్తిగా తెగిపోయింది. స్టీరింగ్ వీల్‌కు గుద్దుకొని ముక్కు బాగా పచ్చడైంది!

విచారణలో మేజిస్ట్రేటు ముగ్గురికీ పదిహేను సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించాడు. మొనగాళ్ళు ముగ్గురూ తమ తరఫున వాదించడానికి న్యాయవాదికోసం ప్రయత్నించారు కాని ఫలితం లేకపోయింది.

ఆ ముగ్గురు వికలాంగులూ నేటికీ నెం. 529 సెల్‌లో వజ్రాలు సంపాదించలేకపోగా, జైలుపాలైనందుకు విచారిస్తూ కాలం గడుపుతున్నారు.

మోరిస్‌కు మాత్రం అతని గొంతులో యిరుక్కుపోయిన పెన్‌టార్చ్ యింకా అలాగేవుంది. మెడలోని గాయంకూడా పూర్తిగా మానలేదు!

శిరీన్ కసి

కె. శివరామ్

230 అంతర్జాతీయ గూఢచారులు
- ఇంటూరి ప్రకాష్

నూరున్నిసా

రెండవ ప్రపంచ మహాసంగ్రామం అతి భీషణంగా జరుగుతోంది. ఫ్రాన్స్ ను ఆక్రమించిన జర్మనులు తమ అధికారాన్ని చెలాయిస్తున్నారు. ఫ్రాన్స్ పోగొట్టుకున్న ప్రతి అంగుళం భూమిని తిరిగి రాబట్టుకోడానికి ఫ్రాన్స్ తరఫున మిత్రరాజ్యాల సేనలు విఫల ప్రయత్నం చేస్తున్నాయి. పారిస్ లోని అధిక భాగం జర్మనుల అధికారంలోకి చేరిపోయింది. పారిస్ లో నాజీల 'గెస్టాపో' దళం బ్రిటిష్ గూఢచారులనెందరినో ట్రాన్స్ మీటర్లతో సహా పట్టుకుంది. ఏ దేశపు గూఢచారి అయినా యుద్ధసమయంలో అలాగ ఆ దేశానికి వెళ్ళడమంటే చావులాంటిదే వాడు.

16 జూన్ 1943. ఆరోజున 'మేడలిన్' అనే బ్రిటిష్ యువతి పారాచూట్ ద్వారా పారిస్ కి సమీపంలో దించబడింది.

ఫ్రాన్స్ లో గూఢచారి దళ విభాగంలో ఈ యువతి పేరు 'జీన్ మేరీ' గా నమోదు చేయబడింది. కాని వాస్తవంలో ఆమె

పేరు — మేలుకొలుపు . ఇవి

శైలి — ము . పెంచుకొంటారా

ఆకరము — లక్ష్మి . ఆమె గ్రామవాసిని

సేకరణ — ఆమెతో శంకర భారతి

ఊరు — — — —

రక్తముంది. మిత్ర రాజ్యాల తరఫున పోరాడుతున్న భారతీయ సేన ఆమెను పారిస్‌లో గూఢచారిణిగా నియమించింది. అజేయమైన హిట్లర్ సేనలో ప్రవేశించి అక్కడి సమాచారాలను మిత్ర రాజ్యాలకు అందజేయడమే ఆమె పని.

ఒక నిర్మానుష్యమయిన స్థలంలో దిగిన తర్వాత నూర్ తన పారాచూట్ మడిచి దాచింది. ఆమె వద్ద అతి చిన్నగావున్న అటాచీ తప్ప మరేమీలేదు. అందులో రెండు జతల దుస్తులు ఒక మైనర్ ట్రాన్స్ మీటర్, మరి కొన్ని ముఖ్యమయిన వస్తువులు వున్నాయి. మడిచిన పారాచూట్‌ని ఒక పొదలో దాచి పెట్టింది.

తాను దిగినస్థలం వైపునుండి దక్షిణం వైపుకి సుమారు ఒక అర్ధగంట నడిచిన తర్వాత ఆమెకు బార్లీ, యవల పొదాలు కనిపించాయి. అక్కడి నుండి ఫర్లాంగు దూరంలో చుట్టుముట్టి వున్న చెట్లమధ్య శిధిలావస్థలో నున్న ఒక 'ఫార్మ్‌హౌస్' కనిపించింది. నూర్ అటు నడిచి అయిదారు అడుగుల దూరంలో నిలబడి ఆ ఇంటినీ పరీక్షగాచూసింది. నిర్మానుష్యంగానూ, నిర్జనంగానూ వున్న ఆ ఫార్మ్‌హౌస్‌ని చూసి నూర్ ఒక శాంతిశ్వాస వదిలి ఆ ఇంట్లోకి అడుగు పెట్టింది. ఆ ఇంటిలోని ఒక గదిలోకి చేరి ట్రాన్స్‌మీటర్ సహాయంతో తాను సురక్షితంగా చేరినట్లు ఫ్రాన్స్‌కి వార్తపంపించింది.

'గెస్టాపో'దళం అప్రమత్తతగా కాపలా కాస్తుందని నూర్ కి బాగా తెలుసు. వారికారులోవున్న ఆధునికమయిన యంత్రాలద్వారా ఇటునుండి ఏ గూఢచారి ఎక్కడికి ఏ వార్త పంపినా అదెక్కడి నుండి పంపుతున్నారో తెలుసుకుని వారిని ఖైదు చేస్తున్నారు.

1857లో జరిగిన ప్రథమ స్వాతంత్ర్య పోరాటంలో మరణించిన 'టిప్పుసుల్తాన్' ఏకైక పుత్రునికి ఒక కూతురుండేది. స్వామి భక్తులయిన ఇద్దరు సిపాయిలు 'టిప్పుసుల్తాన్' మనుమరాలయిన ఆ పాపని రక్షించి పెంచి పెద్ద చేసి "మౌలాబక్షి" అనే అతనికిచ్చి వివాహం చేశాడు. టిప్పుసుల్తాన్ మనమరాలికి, మౌలాబక్షీకి పుట్టిన కూతురు "ఖుదీజాబీబీ". ఈమెకు "రహ్మాత్ ఖాన్" అనే అతనితో వివాహమయింది. వీరి ముగ్గురు కుమారుల్లో పెద్దవాడు ఇనాయత్ ఖాన్ అమెరికాలో వున్నపుడు అతనికి మిస్. అరోరా బేకర్ తో పరిచయం జరిగింది. ఆ పరిచయం ప్రణయంగా మారి ఫ్రాన్స్‌లో వారి పరిణయానికి దారి తీసింది.

1 జనవరి, 1914న మాస్కోలోని క్రెమ్లిన్ భవనంలో ఆ దంపతులకు నూరున్నిసా జన్మించింది. ఆమెకు మీర్ జాదీనూరున్నిసా ఇనాయత్ ఖాన్ అని పేరుపెట్టారు. ఆమె తల్లి ఫ్రెంచివనిత కావటం వల్ల నూర్ శిక్షణంతా ఫ్రెంచిలోనే జరిగింది.

1926లో ఇనాయత్ ఖాన్ భారత దేశం తిరిగి వచ్చాడు. ఆ తర్వాత అతను 1927లో ఢిల్లీలో న్యూమోనియాతో మరణించాడు. తండ్రి మరణం తర్వాత ఇంటి బాధ్యతలన్నీ నూర్ పై పడ్డాయి. ఆమె అన్న వుద్యోగాన్వేషణలో ఎప్పుడూ బయట వుండటం వల్ల ఆ తర్వాత పిల్లలందరిలోను పెద్దదయిన నూర్ ఇంటి బాధ్యతలను స్వీకరించింది. ఇంత చేస్తూ కూడా ఆమె తన చదువుని మానలేదు. భారత దేశ ఇతిహాసాన్ని ఆమె బాగా అధ్యయనం చేసింది. ఆమె ఇంగ్లీషు, ఫ్రెంచి, హిందీ భాషల్లోనూ మంచి ప్రావీణ్యం సంపాదించింది.

ద్వితీయ ప్రపంచ సంగ్రామసమయంలో నూర్, ఆమె అన్న ఇలాయత్ ఖాన్ లిరువురూ ఎర్ ఫోర్స్‌లో చేరి పోయారు. ఇంటర్వ్యూ సమయంలో ఎర్ ఫోర్స్ అధి కారులు నూర్‌లో ఒక లేడీస్పైకుండవల్సిన అన్ని అర్హతలు వున్నట్లు గమనించారు. అన్నిటిని మించి ఆమె అపురూప సుందరి. మొదట ఆమెను రేడియోఆపరేటర్‌గా ఎన్నుకున్నారు. ఆ తర్వాత ఆమెకు అన్నివిధాల తర్ఫీదునిచ్చారు.

గూఢచారిత్వం వినడానికి ఎంతవుత్తేజకరంగానూ, ఎడ్వంచరస్‌గానూ వుంటుందో. చేయడానికి అంత ప్రాణాపాయ కరంగా వుంటుంది. అయినా నూర్ అందుకు సిద్ధపడింది. స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న తన దేశం పట్ల నూర్‌కి అభిమానం వుంది. అంతే గాక హిట్లర్ పరాజయం తర్వాత తన దేశానికి స్వాతంత్ర్యం ఇచ్చే విషయం ఆలోచిస్తామని బ్రిటిష్ సామ్రాజ్యా ధినేతలు చెప్పారు. అందుకే నూర్ గూఢచారిణిగా చేరి, హిట్లర్ పరాజయానికి ఏమాత్రం కారకులయినా, తన దేశం త్వరలో స్వతంత్ర దేశం కావచ్చని ఆశపడింది తన దేశం పట్ల ఆమెకున్న అభిమానం అటువంటిది.

నూర్ ఒకనాడు ఒక లోకల్ ట్రేన్‌లో ప్రయాణం చేస్తోంది. ఆమె చేతిలో అటాచీ వుంది. అందులోనే ఆమెతోపాటు మరి ఇద్దరు జర్మన్ సిపాయిలు ప్రయాణం చేస్తున్నారు. అనుమానం కొద్దీ ఒక జర్మన్ సిపాయి "అందులో ఏముంది?" అని అడిగాడు.

అంతటితో నూర్ తన కథ సమాప్తమేనని నిర్ణ యించుకుంది. అయినా ఆమె ఏమాత్రం కంగారు పడ కుండా "పిల్లలకు సినిమా చూపించే ఎనిమిది మిల్లీమీటర్ల

ప్రొజెక్టింగ్ మిషన్" అని "కావాలంటే చూడండి" అంటు అటాచీ కొద్దిగా తెరిచి చూపించింది. ఆ కొద్ది పాటి స్థలం నుండి చూసిన ఆ సిపాయికి లోపలున్న ట్రాన్స్‌మీటర్ అలాగే కనిపించి "ఓ. కే." అన్నాడు. రెండవ స్టేషన్‌లో వాళ్ళు దిగిన తర్వాత గాని ఆమె ప్రాణాలు కుదుట బడలేదు.

బ్రిటన్, ఫ్రాన్స్ గూఢచారులు ఫ్రెంచి గడ్డపై జర్మనుల రహస్యాలను కనిపెట్టి తమ దేశాలకు పంపుతున్నా, అక్కడున్న 'గెస్టాపో' దళం కూడా చాలా జాగ్రత్తగా వుంటున్నారు. బ్రిటిష్ గూఢచారులు తమ తమ స్థావరాలను మారుస్తున్నా ప్రతిపక్షం వాళ్లు తమ వద్దనున్న ఆధునిక పరికరాలతోను, తమ 'పంచమాంగ దళం, దేశద్రోహానికి ఒడిగట్టిన ఫ్రెంచి పౌరుల) తోను, మిత్ర రాజ్య గూఢచారులపై ఒక కన్ను వేసి వుంచారు. ఒకసారి ఒక బ్రిటిష్ గూఢచారి పారిస్‌లో పట్టుబడి పోయాడు.

పట్టుబడి పోయిన ఆ గూఢచారి తన ప్రాణాలు కాపాడుకొనడానికి తమ దళం లోని పేర్లు చెప్పేశాడు. ఇంకేముంది? 'గెస్టాపో' దళం ఆ బృందాన్ని మొత్తం పట్టి బంధించింది. అయితే అదృష్టవశాత్తు 'నూర్' మాత్రం వారికి చిక్కలేదు.

లండన్ నుండి ఒక విమానం ఆమెకోసం పంపబడింది. సహచరులంతా పట్టుబడిన తర్వాత నూర్ ఒక్కత్తే ఏం చేయగలదని ప్రభుత్వం అభిప్రాయ పడింది. కాని నూర్ తిరిగి వెళ్లడానికి నిరాకరించింది. తన పసితనం గడిచిన ఫ్రాన్స్ అంటే ఆమెకు అభిమానం. అదీ కాక ఆమె బ్రిటిష్ తరఫున పనిచేస్తుందంటే తన

మహాత్వాకాంక్ష తీరాలనే!

ఇక్కడ 'గెస్టాపో' దళం ఆమె కోసం తిరుగుతున్నారు. ఒక పటాలం, పటాలమే మేడిలిన్ (నూర్ ప్రస్తుత నామం) కోసం తిరగటం మొదలు పెట్టారు. మేడిలిన్ ఆ పరిస్థితులలో ఒక స్త్రీ ఇంట్లో తలదాచుకుంది. కాని, ఎంతో నమ్మకస్తురాలనుకున్న ఆ స్త్రీ ధనలోభంతో గెస్టాపో దళానికి మేడిలిన్ గురించి తెలిపింది.

మేడిలిన్ పట్టుబడింది. ఆమెను రకరకాలుగా హింసించారు. తన సహచరులెవరో, వారే వుద్దేశంతో వచ్చారో తెలుపమని రకరకాల ప్రశ్నలు అడిగారు. కాని ఆమె పెదవుల పైని చిన్న మందహాసం తప్ప మరో మాటరాలేదు. ఏ వుద్దేశం కోసం ఆమె వచ్చిందో, ఆ వుద్దేశం ఆమె ప్రాణాలకన్నా విలువయింది. విసిగిపోయిన గెస్టాపో దళం వారు ఆమెను, ఐదంస్తుల బిల్డింగ్ లోని మూడవ అంతస్తులో బంధించారు. అందులోనే ఆమె సహచరులిరువురు బందీగా వున్నారు. అది తెలిసి ఆమె సంతోషించింది. కాని ఆమెపై గట్టి బందోబస్తు వుంచింది జర్మన్ ప్రభుత్వం.

ఇంత బందోబస్తులోంచి నూర్ తప్పించుకోలేదన్న నమ్మకంలోను, ఇతర స్థావరాల నుండి అలజడుల వత్తిడి పెరగటంతో గెస్టాపో దళం ఆమెను అలా వదలివెళ్లారు. అవకాశం కోసం ఎదురు చూస్తున్న నూర్ తన సహచరులతో పారిపోవడానికి పథకం వేసింది.

అందుకు సహచరులుకూడ ఒప్పుకోవడంతో నూర్ ఒక నాడు తమకు భోజనం తెస్తున్న పరిచారికను తన వైపుకు తిప్పుకుని, ఆమెకు తన ఒంటిపైనున్న విలువయిన నగలు ఇచ్చివేసింది. ఆ బహుమానంతో తృప్తి

పొందిన ఆ పరిచారిక ఆ రాత్రి భోజనంలో ఒక చిన్న రంపం పెట్టి, తెచ్చింది.

సన్నగా, చిన్నగావున్న ఆ రంపంతో వెంటిలేటర్‌కున్న ఇనుప చువ్వలు తీయడానికి వారికి రెండు వారాలకుపైనే తీసుకుంది. అయితే వారు మూడవ అంతస్తు నుండి కిందికెలా రావడం? వచ్చినా క్రిందనున్న గెస్టాపో దళం నిర్దాక్షిణ్యంగా కాల్చి పారవేస్తుంది. అందుకని వారు క్రిందికి రావడానికి మారుగా పైకి ఐదవ అంతస్తులోకి చేరుకు, అక్కడి నుండి పక్కనున్న బిల్డింగ్ పైకి చేరుకుని పారిపోవాలని పథకం వేశారు.

కాని, అదృష్టం ఆమెతో చెలగాటం ఆడుతున్నట్టుంది. వారు సరిగ్గా ఐదవ అంతస్తులోకి చేరుకున్న సమయంలో ఒక ఆఫీసర్ మేడిలిన్ వున్న గది ముందు నుండి వెడుతూ ఒకసారి లోపలకు చూడాలనుకున్నాడు. నూర్ చాలా అందమైనదే కాక అతి తెలివిపరురాలని విని వుండటం వలన ఆమె ఏం చేస్తుందో చూద్దామని లోపలకు వెళ్ళాడు. కాని, అతన్ని శూన్యం వెక్కిరించింది. నూర్ కాని ఆమె సహచరులు కాని కనిపించలేదు. వెంటిలేటర్‌ని చూస్తూనే జరిగిందేమిటో గ్రహించాడు.

పెద్ద ఆఫీసర్లలోను, నాజీ సైనికులలోను, గందరగోళం పెరిగింది. వెంటనే సైనికులందరికి ఆ చుట్టుపట్ల నున్న బంగళాలను ముట్టడించమని ఆర్డర్ వచ్చింది. ఐదవ అంతస్తులోకి చేరుకున్న గెస్టాపో దళం ఆఫీసర్లకు ఖైదీలు ఇంకా పక్క బిల్డింగ్ లోనె వున్నట్లు తెలిసింది. మేడిలిన్, ఆమె సహచరులకుకూడా, తాము నలువైపుల ముట్టడించపబడినట్లు తెలిసిపోయింది. తప్పుకోవడానికిక అవకాశం లేదు. ఏ విధమయిన ప్రతిఘటన లేకుండా

నూర్ ఆమె సహచరులు తిరిగి బందీలయ్యారు.

కాళ్ళకి; చేతులకి బేడీలువేసి, సంకెళ్లు తగిలించి నూర్‌ని గట్టికాపలాతో జర్మన్ జైలుకి పంపారు. అక్కడ బ్రిటిష్ గూఢచారులెందరో ఖైదీలుగావున్నారు. పట్టుబడిన ఆమె సహచరులు ఆమె ధైర్యానికి అచ్చెరువు చెందారు. ఆమె వారికి ధైర్యం చెబుతూ "భయపడకండి విజయం మనదే" అనేది.

11 సెప్టెంబర్ 1944లో నూర్‌ని 'డిశావో కాంప్'కి పంపారు అక్కడ ఖైదీలపై అమానుషమయిన అత్యాచారం జరిగేది.

ఇప్పటికైనా ఆమె నిజం చెప్పి, తమ రహస్యాలు మొదలగునవి చెప్పి క్షమాపణ చెప్పుకుంటే వుదారమయిన జర్మనీ ప్రభుత్వం ఆమెను దయతో క్షమిస్తుందని ఒత్తిడి చేసింది. కానీ, తాను నిజంచెప్పినా, చెప్పకున్నా తన మృత్యువు తప్పదనీ, నాజీ సైనికుల తుపాకి గుళ్లకి తన శరీరం 'టార్గెట్' అవుతుందని ఆమెకు బాగా తెలుసు. తాను తన నిజ నామం చెప్పి, తాను భారతీయురాలనని చెప్పి చావు నుండి తప్పించుకోవచ్చుకాని, ఆమె తండ్రి ఇనాయత్ ఖాన్ 'అత్యాచారాలకు ఎప్పుడు తలవంచకు' అన్న తొలిశిక్షను ఆమెకు వుగ్గుపాలతో రంగరించి పోశాడు. దానినామె చివరి వరకు పాటించింది.

ఆనాడు సాయంత్రం (12 సెప్టెంబర్ 1944) టిప్పుసుల్తాన్ వంశవృక్షపు ఆఖరు మొలక, నూర్, నాజీల తుపాకీ గుళ్లకి బలియిపోయింది. టిప్పుసుల్తాన్ లాగే నూర్ కూడా తన ఆఖరు రక్తపు బిందువు నేల రాలే వరకు అత్యాచారాన్నిఎదుర్కొంది. అయినా ఆమె బ్రిటిష్ ప్రభుత్వానికి అత్యంత విలువయిన రహస్యాలను

అంద చేసింది. వాటి సహాయంతోనే బ్రిటిష్ తమ ప్రబల శత్రువులను జయించి జర్మనీని చేపట్టింది.

16 జనవరి 1946లో ఫ్రాన్సు జనరల్ డిగాలే, చనిపోయిన నూర్ సమాధిపై 'వీరనారీమణి' అన్న పతకముంచాడు. ఆ తర్వాత 15 ఏప్రిల్ 1949 లో బ్రిటిష్ ప్రభుత్వం ఆమెను సంస్మరిస్తూ ఒక సావనీర్ అచ్చు వేయుంచింది. అప్పుడు గాని ఒక అసమాన్య భారత మహిళ, తన వీరత్వాన్ని ప్రదర్శించి అడాల్ఫ హిట్లర్ అత్యాచారాలను ఎదుర్కొని ఎలా పోరాడింది ప్రపంచానికి తెలిసిరాలేదు. ✻

4. మిస్ హిల్డా.

ఒకానొక మీటింగ్‌లో మిస్ హిల్డాకు, యువకుడయిన ఫుష్‌కి పరిచయం కలిగింది. అతని ముఖంలోని తేజస్సుని, కళ్లలోని మెరుపుని అతని మాటల్లోని తీయదనాన్ని చూసి హిల్డా తన మొదటి చూపులోనే ఫుష్ వైపు ఆకర్షింపబడింది. మొదటి సారే, ఆమె మనస్సులో 'నేను జన్మించింది డాక్టర్ ఫుష్ కోసమే! మరొకరి కోసం కాదు' అన్న భావం మొలకెత్తి బలపడింది.

ఆ మొదటి పరిచయం తర్వాత ఫుష్ వారానికి రెండు మూడు సార్లు 'హిండిక్ వర్గ్‌లో' వుంటున్న ఆమె ఇంటికి వెళ్లేవాడు. వాళ్లిద్దరూ గంటల తరబడి కూచుని సామ్యవాద సిద్ధాంతాలను బలపరిచే విషయమై ఆలోచనలు జరిపేవారు. ఆ మూమెంట్‌లో జర్మనీలో కమ్యూనిస్ట్ ఆందోళనలను జరపడం కాని, బలపరచడం కాని చట్టప్రకారం మహా నేరం. కాని నాజీల అత్యా

చారం, పుష్, హిల్డాల హృదయాలలో కమ్యూనిస్ట్ సిద్ధాంతాలను మరింత బలపరచిందే కాని తగ్గించ లేక పోయింది.

నాజీ గూఢచారుల నుండి తప్పించుకోవడానికి డాక్టర్ పుష్, హిల్డా లిరువురూ, ఒక రహస్యస్థావరాన్ని ఎన్నుకుని అక్కడ నివసించ సాగారు. ఇక్కడినుంచే యీ ఇరువురు కమ్యూనిస్ట్ ఆందోళనలను ముందుకు సాగించడానికి కార్మికుల్లో కలసి పని చేయ సాగారు. ఆ యువ హృదయాల్లోని ధ్యేయం ఒకటే! అదే కమ్యూనిజమ్!!

నాజీ ప్రభుత్వం కమ్యూనిస్టులని బంధించడానికి అడుగడుగునా గూఢచారుల వలను పరిచివుంచింది. వీరిరువురూ వారాల తరబడి తమ గదిలోంచి బయటకు వచ్చేవారు కాదు. ఆ చుట్టుపట్ల ఎవరికీ వారి అసలు పేర్లు తెలియదు.

భోజన పదార్థాల కొరతపర్పడి నప్పుడు మాత్రం హిల్డా బయటకు వెళ్లి కావలసిన సరుకులు కొనుగోలుచేసి తొందరగా తిరిగి ఇంటికి వచ్చేసేది. ఆ సమయంలోనే మహానియంత హిట్లర్ పట్టుబడిన కమ్యూనిస్టులందరినీ మృత్యులోయలోకి తోలేవాడు.

ఆ రహస్య స్థావరంలోనే మరికొన్ని రోజులు గడిచిన తర్వాత వారిరువురూ పెళ్లి చేసుకున్నారు. ఆ తర్వాతకొన్ని వారాలపాటు వారి జీవితం హాయిగానూ, ఆనందంగానూ, గడిచి పోయింది. హనీమూన్ పేరుతో వీరిరువురూ జర్మనీ నుండి బయటపడాలనీ, నాజీల నుండి తప్పించుకోవాలని చూశారు. కాని జర్మనీ వదలడం

అంత సులభం కాలేదు. ఎప్పుడూ ఒకే గదిలో ఒంటరిగా, రహస్యంగా జీవితం గడపటం వల్ల అప్పుడప్పుడు పుష్ బాగా పిసిగిపోయాడు. ఆ సమయంలో హిల్డా అతన్ని నెమ్మది పరచలేక చాలా బాధ పడేది. ఎంత రహస్యంగా గడుపుతున్నా నాజీలు ఎప్పుడొచ్చిపడతారోనని ప్రాణాలు అరచేత పెట్టుకొని వుండేవారు. నాజీ గూఢచారులనుండి బయట పడడానికి హిల్డా-తన, మరియు డాక్టర్ పుష్ యొక్క ఐడెంటిఫికేషన్లు తెలిపే అన్ని కాగితాలను, తమను గురించి తెలిపే అన్నివస్తువులను అగ్నికి ఆహుతి చేసింది. చివరకు వారు పుస్తకాలపై కూడా తమపేర్లు రాసే వారు కాదు. తమ సర్టిఫికెట్లను, పాస్‌పోర్ట్‌లను కూడా చింపి ముక్కలు చేసి చలికాచుకునే మంటలో వేశారు.

1934లో మొదటి సారిగా కమ్యూనిస్టుల తరఫున హిల్డా కొన్ని ప్రభుత్వ పత్రాలను సంపాదించడానికి బయలుదేరింది. ఈ పని సఫలం పొందడానికి ఆమె తనభర్త ప్రియుడుఅయిన పుష్‌ని సలహాఅడిగింది.అక్కడి పోలీసులకు కమ్యూనిస్టులు ఎప్పుడూ చవకరకం హోటళ్లలో వుంటారనీ చవకరకం వస్తువులనే వుపయోగిస్తారని తెలుసు. "అందుకని నీవు లక్జరీ పీపుల్సువుపయోగించే హోటళ్లలో బసచేయి. అవసరమున్నా లేకున్న విలువయిన భోజనం తెప్పించుకో. కేవలం పెద్దవారికి, డబ్బున్న వారికి మాత్రం వుపయోగపడే టాక్సీలలో తిరుగు" అని సలహా ఇచ్చాడు. ఇందుక్కావలసిన డబ్బంతా హిల్డా తన చిన్నమ్మ వద్ద తీసుకుంది.

కొన్నిరోజుల్లోనే ఆమె పార్టీ పనిని ముగించుకుని ప్రభుత్వ పత్రాలను మాయం చేసి తిరిగి వచ్చింది

హిల్డాను చూసిన డాక్టర్ ముఖం పూవులా వికసించింది. హిల్డా పేరు అతనికి గర్వకారణమయింది. అప్పటి నుండి తాను గూఢచారిణిగా పనికి వస్తానని హిల్డాకు గట్టి నమ్మకం ఏర్పడింది. ఈ సంఘటనే ఆమె గూఢచారిజీవితానికి దోహదం చేసింది. డాక్టర్ పుష్ గూఢచారి జీవితంలో అవలంబించాల్సిన పద్ధతులు, సిద్ధాంతాలు, ఎదుర్కొనవల్సిన కష్టాలను గురించి ఆమెకు విపులంగా చెప్పాడు. హిల్డా అతని మాటలను అతి జాగ్రత్తగా వినేది.

చివరకు ఒకరోజు వీరిద్దరూ రహస్యంగా బయలు దేరి బ్రిటన్ చేరుకున్నారు. అక్కడికి చేరుకున్న డాక్టర్ పుష్ తన వైజ్ఞానిక జీవితాన్ని ఆరంభించి పరిశోధనలు చేయసాగాడు. బ్రిటన్‌లోని ఎందరో ధనవంతులు అతనికి సహాయం చేయసాగారు. ఇటు హిల్డా సోవియట్ రష్యా తరఫున గూఢచారిత్వం నెరపడానికి ఏజెంటుగా నియమించ బడింది. బ్రిటన్‌నుండి పుష్ ఫ్రాన్స్ వచ్చి నప్పుడు హిల్డా ఇంగ్లాండ్‌లో వుండిపోయింది. అప్పటికిఆమె కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ తరఫున పశ్చిమ యూరపులో గూఢచారిణిగా పని చేయడానికి వచ్చింది. ఈ గూఢచారి వృత్తిలో హిల్డా బ్రిటన్, ఫ్రాన్స్, పోలాండ్, జెకోస్లావేకియా, స్కాండినేవియా, మొదలగు దేశాలు తిరిగింది. ఆమె వెళ్ళిన ప్రతి స్థలం నుండి ఆమె రష్యాకు కావలసిన సమాచారాలను, అత్యంతనిపుణంగా సేకరించి పంపేది. అంతేకాక ఆయాదేశాల్లో కమ్యూనిస్టు ఆందోళనలను తన కార్యకుశలతతో నడిపించేది. ఇక్కడ బ్రిటన్‌లో వైజ్ఞానిక పరిశోధనల్లో మునిగి పోయిన

కారణంగా కమ్యూనిస్టు పార్టీనుండి డాక్టర్ ఫుష్‌ని పార్టీ తొలగించింది. తన భర్తను పార్టీ నుండి తొలగించినా హిల్డా పార్టీ తరఫున పనిచేస్తూనే వుంది. చివరకు ఒకనాడు "నీవు డాక్టర్ ఫుష్‌తో ఏ విధమయిన సంబంధ బాంధవ్యాలను పెట్టుకో కూడదు" అని పార్టీ నుండి ఆదేశం వచ్చింది. ఆ ఆదేశం చూసి హిల్డా మనస్సు కృంగి పోయింది. ఆనాడంతా ఆమె కుళ్లి కుళ్లి ఏడ్చి కృంగి పోయింది.

ఇటు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ మొదలగు మిత్ర దేశాలు, అతి రహస్యమూ, భయంకరము అయిన బాంబులను హిట్లర్ ప్రయోగించనున్నాడని తెలిసికలవరపడ్డాయి. దాంతో ఆయాదేశాలవైజ్ఞానికులు హిట్లర్ వద్దనున్న బాంబుల కంటే కూడా అధిక శక్తి వంతమయిన బాంబులను తయారు చేయడానికి పూను కున్నారు. డాక్టర్ ఫుష్, అణు సంబంధమై కొంత పరిశోధ నలు జరిపాడు కనుక అతని సలహా సహాయాలు వారికి అనివార్య మయ్యాయి. వెంటనే బ్రిటన్ అతనికి తమదేశ పౌరసత్వాన్నిచ్చింది. హిల్డా, డాక్టర్ ఫుష్‌ని ఆప్రలోభం నుండి తప్పించి అతన్ని తనతోపాటు తమ పార్టీలో తిరిగి చేర్పించాలనుకుంది. కాని ఆమె ప్రయత్నం ఫలించకపోవడంతో ఆమె సజలనయనాలతో డాక్టర్‌ని చివరిసారిగా కౌగిలించుకుని అతని మార్గం నుండి తప్పు కుంది.

కాని, తిరిగి వృత్తిరీత్యా అతన్ని కలవాల్సి వుంటుందని ఆమె ఏమాత్రం వూహించి వుండలేదు.

ఆటంబాంబుని తయారుచేసేప్రయత్నంలో డాక్టర్

పుష్ ఎన్నోసార్లు బ్రిటన్ నుండి అమెరికా వెళ్ళాల్సి వచ్చింది. అతని ప్రతి ప్రయాణం లోను, ఈసారి తప్పక హిల్డా తనను కలుస్తుందన్న నమ్మకముండేదతనికి. కాని, అతను అమెరికాకు వెళ్తే, ఆమె బ్రిటన్‌లో వుండేది. అతను బ్రిటన్ తిరిగివస్తే ఆమె అమెరికాలో వుండేది. ఎడతెగని పరిశ్రమఫలితంగా డాక్టర్ పుష్ పరిశోధనలు ఫలించి ఆటంబాంబుని తయారు చేసే విధానం కనుగొన్నాడు. బ్రిటిష్ ప్రభుత్వం అతని విజయానికి గర్వించి పొంగి పోయింది. డాక్టర్ పుష్ ఇక ఒకటి, రెండురోజుల్లో ఆ ఫార్ములాలను బ్రిటిష్ ప్రభుత్వానికి అంద చేసేవాడే! ఈలోగా ఒకరోజు హిల్డా అనుకోకుండా డాక్టర్‌ని కలిసింది. హిల్డాను చూసిన డాక్టర్ పుష్ హృదయం వికసించి అతని జీవితంలో తిరిగి వసంతం ప్రవేశించింది.

హిల్డాని కలిసిన డాక్టర్ పుష్ ఎంతో బ్రతిమలాడగా ఒకరాత్రి కేవలం ఒకేరాత్రి అతనితో వుండడానికి ఒప్పుకుంది. డాక్టర్ పుష్, హిల్డా ఆరాత్రి ఏ విషయం మాట్లాడక కేవలం ప్రేమాయాణంలో పడ్డారు. మరునాడు వుదయం డాక్టర్ పుష్ ఏదోపనిపై 'ట్రేఫాల్గర్ స్క్వేర్' వెళ్లాడు. అతనటు వెళ్లగానే ఇటు హిల్డా అతని గదిలోని ప్రతిమూలా విడవకుండా వెదికింది. చివరకు హిల్డా ఆటంబాంబు తయారుచేసే ఫార్ములాలని వెదికి చేబట్టుకుంది. ఆ కవరుని ఆమె తన నడుముకున్న బెల్టు కింద దాచి డాక్టర్ పుష్ గది నుండి బయటకు వచ్చింది. వెనువెంటనే ఆ కవరుని సోవియట్ రష్యాకు పంపించింది.

ఈ కవరే సోవియట్ రష్యాకు అణు సంబంధమయిన పరిశోధనల్లో ఒక దశాబ్దం యొక్క పరిశ్రమను, ఆర్థిక వ్యవస్థను, ఆదా చేయకలిగింది. ఈ నాడు రష్యా అన్ని రాజ్యాలకంటే కూడా అగ్రగామియై ప్రగతిసాధించ డానికి కారణం ఈ కవరే! మహానియంత హిట్లర్ అదృష్టాని తిప్పికొట్టి, జర్మనీలోని అధికాంశ భాగాన్ని రష్యాలో కలిపింది ఈ కవరే!

అక్కడ డాక్టర్ ఫుష్ ఇంట్లోంచి ఆ కవరు మాయమయిన కారణంగా బ్రిటిష్ ప్రభుత్వం అతన్ని అనుమానించి ఖైదు చేసింది. అతనిపై దేశద్రోహి అన్న అభియోగం తెచ్చి కోర్టు ముందు నిలపెట్టింది. కాని ఈ అభియోగంలో డాక్టర్ ఫుష్ ప్రియురాలిగా, భార్యగా తనకు స్వర్గాన్ని, వృత్తిరీత్యా నరకాన్ని చవి చూపించిన హిల్డా పేరుని ఒక్కసారి కూడా వుచ్చరించ లేదు. బ్రిటిష్ ప్రభుత్వం తనకిచ్చిన శిక్షను మౌనంగాభరించాడు.

ఆ కవరు సోవియట్ రష్యాకు పంపిన తర్వాత హిల్డా ఏమయింది. ఇంతవరకు ఎవరికీ తెలియదు. రష్యాకు రహస్య గూఢచారిణిగా వెలిగిన నారీమణి హిల్డా చివరకు తన అంతర్ధానాన్ని ప్రపంచానికి ఒక రహస్యంగా వదిలి ఎటు పోయింది ఎవరికీ తెలియదు.

ఆమె అంతర్ధానం తరువాత, ప్రపంచ ప్రసిద్ధిపొందిన గూఢచారు లెందరో ఆమెను అన్వేషించారు. కాని ఆమె విషయం ఇంత వరకు ఎవరూ కనుక్కోలేక పోయారు. ఆమె ఎక్కడుందో, అసలు జీవించి వుందో లేదో, ఆమెకి తప్ప మరెవరికీ తెలియదేమో!

హమేషా హంగామా

కథలు చెప్పకు!

రచన: జ్వాలా చంద్రిక

రాజారావు టేబిల్ మీది గ్లాసులోనికి వంచుకున్నాడు విస్కీని. కొద్దిగా చప్పరించి గొంతు సవరించుకున్నాడు.

హాల్లో ఓ పెద్ద టేబిల్ ముందు సమావేశమయ్యారు వారు. రాజారావుకి కుడిప్రక్క ప్రసాద్ కూర్చున్నాడు. అతనికి ఓ బట్టల షాపుంది. అతని ప్రక్కన రామచంద్రరావు. అతను రచయిత కథలు నవలలూ రాస్తుంటాడు. రామచంద్రరావుకి ప్రక్కన అప్పారావు. అతను రాజారావుకి బంధువవుతాడు. పెద్దహోటల్ మేనేజర్. ఇక రాజారావు. అతనికి విపరీతమైన ఆస్తివుంది. డబ్బుకి కొదువలేదు. తేనె చుట్టూ ముసిరే ఈగల్లా, డబ్బున్నవాడి చుట్టూ తయారయ్యే దగుల్బాజీల్లా వీరంతా ఉన్నారు. రాజారావు నోటినుండి జారిపడే ప్రతి మాట కూడా చాలా విలువైంది వారికి. అతని మాటలకోసం ఎదురుచూస్తారు. కనీసం ఎదురుచూస్తున్నట్లు నటిస్తారు.

రాజారావు గొంతు సవరించుకొని "ఈ రోజు మంచి డిటెక్టివ్ కథకి ప్లాట్ దొరికింది నాకు" అన్నాడు.

రామచంద్రరావు చిన్నగా నవ్వి "నీలాంటి వాళ్ళు

కథలు వ్రాస్తే నాలాంటి మీద సోదరులేం కావాలయ్యా"
అన్నాడు.

"నేను రాయనోయ్. చెబుతానంతే" అన్నాడు రాజారావు.

అందరూ నిశ్శబ్దంగా ముందుకు వంగి కూర్చున్నారు.

"ఓ లక్షాధికారి. అతనికో అందమైన లేడి సెక్రటరీ"

"ఓల్డ్ లైవ్ మై ఫ్రెండ్, లక్షాధికారి చస్తాడు అంతేనా!" అన్నాడు రామచంద్రరావు మధ్యలో.

"ఓ! యు కీప్ క్వైట్! చస్తాడు కాదు చంపబడతాడు. ఎలా అంటే ఓ సాయంత్రం అతను ఇంటికి వస్తాడు. అతనికి ఎవరూ లేరు, ఒక్క కూతురు తప్ప. ఇంట్లో లేడీసెక్రటరీ ఉంది. ఆవిడ పేరు లీల అనుకుందాం. హాల్లోకి వచ్చాడు. లీల లేచి నిలుచుని విష్ చేసింది. కాఫీ తెచ్చి పెట్టమని ఆమెను పురమాయించాడు. లీల లోనికి వెళ్ళి కాఫీ తయారు చేసి వేడిగా పొగలు కక్కుతుండగా తెచ్చింది హాల్లోనికి. ఆమె హాల్లోకి రాగానే అడుగులు తడబడ్డాయి. ఎదురుగా—"

"ఓ మనిషి, చేతిలో పిస్తోలు, పిస్తోల్లోంచి పొగ. లక్షాధికారి డెడ్. సాక్షి లీల" రామచంద్రరావు మందహాసం చేస్తూ అన్నాడు.

"అబ్బ నువ్వుండవోయ్! లీల హాల్లోకి వచ్చేసరికి లక్షాధికారి సోఫామీదకి ఒరిగివున్నాడు. గిలగిల్లాడి పోతున్నాడు. అతని చెయ్యి గుండెల మీదుంది. నీరసంగా ఆమెనుచూసి." డాక్టర్ అని గొణిగాడు

"ఆవిడ డాక్టర్‌కి ఫోన్ చేసింది. చిరకాలంగా

అతన్ని ట్రీట్ చేస్తున్న డాక్టర్ రత్నం కొద్దినిముషాల్లో వచ్చేశాడు. ఆయన్ని ప్రక్కగదిలో పరుండచేసింది లీల డాక్టర్ రత్నం అక్కడకు వెళ్ళాడు. లాన్ వైపు కిటికీని తెరిచి డాక్టర్ రత్నం "వేడినీళ్ళు పట్రా" అన్నాడు. లీల పెద్ద అంగలతో వెళ్ళింది. మళ్ళీ వచ్చేసరికి సిరెంజ్ బయటకి తీస్తున్నాడు డాక్టర్. నీడిల్ ను వేన్నీళ్ళలోఉంచి మందు బాటిల్ బేగ్ లోంచి లాగి షేక్ చేశాడు. లీల అత్య అతని వంక ఆశ్చర్యంగా చూస్తూంది."

"అదో పాయిజనో లేక సయినైడో అయుంటుంది" అన్నాడు రామచంద్రరావు చల్లగా.

"కాదులేవోయి! అది హార్ట్ పేషంట్స్ కి వాడే మందేలే" అన్నాడు రత్నం.

ఏదో అనబోయి మళ్ళీ నోరుమూసుకున్నాడు రామచంద్ర.

రాజారావు తనకథని కంటిన్యూ చేశాడు— "లీల హాల్లోనికి వెళ్ళింది. పదిహేను నిముషాలకి డాక్టర్ రత్నం వచ్చాడు. "సారీ లీలా హి ఈజ్ డెడ్" అన్నాడు విచారంగా. ఆయన కూతురు వచ్చింది. విచారించింది విపరీతంగా. లీల ఇంటికి వెళ్ళింది. ఆవిడకి విచారంగా వుంది చిరాగ్గా ఉంది శరీరమంతా. బాత్ రూంలోకి వెళ్ళి షవర్ ఆన్ చేసింది. చల్లటి నీళ్ళు నగ్నశరీరంమీదపడి వేడిగా కాళ్ళమీదినుండి క్రిందికి జారుతున్నాయి. టవల్ చుట్టబెట్టుకుని బెడ్ రూం లోనికి వచ్చింది. స్విచ్ ని ఆన్ చేయగానే లైట్ వెలిగింది. ఐరన్ మంచంమీద బెడ్ సర్దేందుకు ముందుకు వంగింది. జల్ మంది షాక్! బలంగా గోడవైపు తోయబడింది. ఆ మంచంలో కరెంట్ పాస్ అవుతూంది. గోడమీద వరుసగా విచ్చుకున్న కత్తు

లున్నాయి. ఓ స్టాండ్ అమర్చారు ఎవరో కత్తుల్తో. ఆవిడ స్విచ్ ఆన్ చేయగానే ఒకేసారిమంచంలోనికి కరెంటు పాస్ అయినప్పుడే కత్తులుకూడా విచ్చుకున్నాయి. ఆమెనడుము లోనికి దూసుకు పోయింది ఓ కత్తి, ఆమె వీపుగుండా వక్షం సగందాకా దిగబడింది మరో కత్తి. వెచ్చటి రక్తం వెలుపలికి పరుగులెట్టింది. పంజరంలో పక్షి స్వాతంత్ర్యం కోరుతుంది. శరీరంలోని రక్తం కూడా అంతేలే. కొద్ది సేపయింతర్వాత కరెంట్ ఆటోమేటిక్‌గా ఆఫ్ అయింది".

రాజారావు తన కథనాన్ని ఆపాడు. చటుక్కున హాల్లో దీపాలారిపోయాయి. అందరూ నిశ్శబ్దంగా ఉన్నారు. ఐరన్ ఛైర్స్‌లో కూర్చునున్నారందరూ. రాజారావు మూలిగాడు. మిగిలిన వారి ముక్కులకు మాంసం కాలుతున్న వాసన బలంగా తగిలింది.

*　　　*　　　*

ఇన్స్‌పెక్టర్ విశ్వాస్ అడిగాడు "ఊ! వివరాలు చెప్పండి!"

"దీపాలారి పోయాయి, అంతే! మరికొంత సేపటికి రాజారావు చిన్నగా మూలిగాడండి. మాంసం కాలుతున్న వాసన ఘాటుగా వేసింది. ఏమిటో అనుకున్నాం. కంగారు పడ్డాం" రామచంద్ర ఆపి ఊపిరి పీల్చుకున్నాడు, "రామారావు అంటూ పిలిచాను. జవాబియ్య లేదు. నేను జేబులోంచి లైటర్ తీసి వెలిగించబోయాను అంతలో లైట్ వెలిగింది"

విశ్వాస్ ముందుకు వంగి కూర్చున్నాడు.

రామచంద్రరావు మొఖంలో భయం, జుగుప్స ఆందోళన స్పష్టంగా కనిపించ సాగాయి. జరిగిన విష యం గుర్తుకు రాగానే వణుకుతున్న కంఠంతో

చెప్పాడు. "లైట్లు రాగానే రాజారావు కూర్చున్న కుర్చీవంక చూశాను. అక్కడ రాజారావు లేడు! అతని శరీరం నల్లగా కాలి మాడిపోయి వుంది. ఎలక్ట్రిక్ షాక్ అట భయంకరంగా ఉన్నాడు. అంతవరకూ ఎంతో కులాసాగా మాట్లాడుతున్నాడు. అతని శరీరాన్ని చూసేసరికి—"
ఇక చెప్పలేక పోయాడు రామచంద్ర. కంఠం బొంగురు పోయింది. కళ్ళల్లో నీరు తిరిగింది.

విశ్వాస్ కొన్ని క్షణాలు మౌనంగా ఉండిపోయాడు.

ఆ తరువాత, "మిస్టర్ ప్రసాద్, రాజారావు మీకొక కథ చెప్పాడు. ఇంతలో లైట్లారిపొయ్యాయి. ఎలా ఆరిపోయిందన్నదొక సమస్య. కరెంట్ లేకపోతే రాజారావు మరణం సాధ్యమయ్యేదే కాదు. అయితే అవి ఎలా ఆరిపొయ్యాయి. ఎవరయినా ఆర్పి వుండాలి. స్విచ్ దగ్గరకు ఎవరయినా లేచివెళ్ళారా! జాగ్రత్తగా ఆలోచించండి. కథ బహుశా చాలా ఇంటరెస్టింగ్‌గా ఉండి ఉండొచ్చు కథలో లీనం అయుండొచ్చు, మీరు. బాహ్య దృష్టి పూర్తిగా నశించి ఉండొచ్చు, కానీ కొన్ని సంఘటనలు మనకు తెలియకుండానే మెదడులో రికార్డవుతుంటాయి. థింక్ వెల్. జాగ్రత్తగా ఆలోచించి చెప్పండి," నొక్కి చెప్పుతూ అడిగాడు ఇనస్పెక్టర్ విశ్వాస్.

ప్రసాద్ కళ్ళు మూసుకున్నాడు.

కొద్దికాలం గడిచిన తర్వాత మళ్ళీ తెరిచాడు. మళ్ళీ ఏదో చెప్పడానికి నోరు తెరిచాడు. మళ్ళీ ఆగాడు. "ఎవరూ లేవలేదు, ఎవర్నీ చూడలేదు!" అన్నాడు నిదానంగా.

* * *

విశ్వాస్ టేబిల్‌ని మరోసారి జాగ్రత్తగా పరిశీలించాడు. ఏమీ కనిపించలేదు. టేబిల్ క్లాత్‌ని ఎత్తాడు, వంగి ప్రతిఅంగుళాన్ని పరిశీలించాడు. ప్రత్యేకత లేదు. అతని కళ్ళు ఆనందంతో మెరుస్తున్నాయి. టేబిల్ క్రొత్తగా తళతళ మెరుస్తోంది కానీ ఆ టేబిల్ ఒక ప్రక్కగా రంధ్రం ఉంది! అది ఏదైనా పనిముట్టుతో అతేపనిగా చేసినట్లుంది. ఆ రంధ్రంలోంచి చూశాడు విశ్వాస్. క్రింద కార్పెట్టు కనిపించింది. తల మెల్లగా విదిపి స్విచ్ వైపు నడిచాడు. అక్కడా ప్రత్యేకత లేదు. గోడకున్న పెయింట్ అక్కడక్కడా గీరుకు పోయివుంది.

వేలిముద్రల నిపుణుడు వచ్చాడు. గోడ, టేబిల్ అంతా పరిశీలించాడు. ఎక్కడా వేలిముద్రలు లేవు. నిరాశగా వెనక్కి తిరిగాడతను.

విశ్వాస్ తీవ్రంగా ఆలోచిస్తూ గడియారం పెండ్యులంలా అటూ ఇటూ తిరగసాగాడు. అతని మెదడులో ఆలోచనలు తీవ్రంగా కదులుతున్నాయి. అకస్మాత్తుగా అతని మస్తిష్కం ఓ కొత్త తలపు తెరిచింది.

"కార్పెట్ మీద, కార్పెట్ క్రింది నేలమీద ప్రయత్నించి చూడు" అన్నాడు.

ఈసారి ప్రయత్నం విజయవంతం అయింది!

*   *   *

అదే గది. టేబిల్ అలాగే ఉంది. కుర్చీలుమాత్రం ఎక్కువగా ఉన్నాయి. పోలీస్ కమీషనర్ మరికొంత మంది ప్రముఖులు కూర్చుని వున్నారు. ప్రసాద్, అప్పారావు, రామచంద్ర మూడు సీట్లలో కూర్చుని వున్నారు. ఒక కుర్చీ ఖాళీగా ఉంది. అది రాజారావు

కూర్చున్న కుర్చీ. దానికి దగ్గరగా వేరే కుర్చీలు లేవు. అది ఒంటరిగా వుంది. దానిమీద పచ్చి ఆకులు కప్పబడి ఉన్నాయి. ఇనస్పెక్టర్ విశ్వాస్ లేచి నిలుచున్నాడు. గొంతు సవరించుకున్నాడు.

"రాజారావు హత్య చేయబడ్డాడు; కరెంట్ షాక్ మూలాన. ఆయన ఆ రోజు అదే కుర్చీలో కూర్చు న్నారు" అని ఆ కుర్చీవైపు చూపించాడు. "అకస్మాత్తుగా దీపాలారిపోయాయి. మళ్ళీ వెలిగే సరికి రాజారావు మరణించారు. అతని జీవితం కాంతికి దూరమయింది. ఎవరు చేశారు? ఎలా చేశారు? ఎలా చేశారన్న విషయం మీరిప్పుడు చూస్తారు." అందరి మొఖాల్లోనూ ఉత్కంఠ ఉంది.

విశ్వాస్ చేతులు టేబిల్ క్లాత్ క్రిందకు వెళ్ళాయి. అక్కడున్న స్విచ్ ని నొక్కాడు కరెంటు పోయింది. పచ్చిఆకులు కాలుతున్న వాసన అక్కడున్నవారి ముక్కు పుటాల్లోకి దూరింది. లైట్లు వెలిగాయి.

స్విచ్ దగ్గిర విశ్వాస్ నిలుచున్నాడు. కుర్చీలో పచ్చటిఆకులు నల్లగా మాడి ఉన్నాయి. టేబిల్ దగ్గరకు వచ్చాడు విశ్వాస్ మెల్లగా. టేబిల్ క్లాత్ తొలగించాడు. అక్కడ స్విచ్ వుంది. ప్రక్కనే ఉన్న రంధ్రం గుండా వైర్ కార్పెట్ క్రిందికి వెళ్ళింది. కార్పెట్ తొలగించాడు. వైర్ స్విచ్ దాకా వెళ్ళి స్విచ్ దగ్గర గోడను అధిరోహించి స్విచ్ కి కనెక్టు చేయబడింది.

విశ్వాస్ టేబిల్ మీదున్న స్విచ్ ని చూపించి, "దీన్ని నొక్కితే గోడమీది స్విచ్ ఆరిపోతుంది. కానీ అదేసమయంలో ఈ కుర్చీకి కరెంటు ప్రవేశిస్తుంది. రాజారావు చనిపోయాడు ఇలా! కానీ చంపిందెవరు?"

ఆపాడు.

ఇంతలో బూట్ల చప్పుడు వినిపించింది. సార్జెంట్, అప్పారావుని భుజం పట్టుకుని తీసుకు వచ్చాడు. "సార్! మీరు చెప్పినట్లు వెనకవైపు కాపలా ఉన్నాం సార్. ఈయన పరుగెట్టుక వచ్చారు. నేను పట్టుక వచ్చాను."

" వెల్, మంచి పని చేశావ్" అన్నాడు విశ్వాస్. మళ్ళీ "అప్పారావు లేచి వెళ్ళి స్విచ్ ఆన్ చేశాడు. అతనికి తెలుసు కరెంట్ పోలేదు కాని స్విచ్ ఆఫ్ అయింది అని. ఇతర్లకు తెలియదు! అతని వేలిముద్రలూ పెద్ద సాక్ష్యం'' అన్నాడు.

కమీషనర్ మందహాసం చేస్తూ "కథలు చెప్పకండి" అన్నారు.

హంతకుడొకడు–హత్యలు రెండు!

రచన : 'శేషు'

ఫోన్ మ్రోగింది. కుర్చీలో కూర్చుని ఏదో మేగజైన్ తిరగేస్తున్న ప్రైవేట్ డిటెక్టివ్ శివాజీ చటుక్కున రిసీవర్ అందుకున్నాడు.

"హలో, శివాజీగారేనా,'' భయంగా బాధగా వినిపించింది అవతల.

"యస్! నేనే ఏంకావాలి,'' సానునయంగా అడిగాడు డిటెక్టివ్ శివాజీ.

"నా పేరు శాంతి, మొన్న నేను టార్జాన్ హోటల్‌కి సర్దాగా వెళ్ళి టీ త్రాగుతుండగా ప్రక్క టేబిల్ వద్దనుంచి 'బ్రేకులు ఫెయిల్ చేసెయ్' అని

చిన్నగా వినిపించింది. ఎవరి ప్రాణాలో తియ్యడానికే ఆ సమాలోచనని జ్ఞాపకం వచ్చేసరికి నాకక్కడ వుండ డానికి భయంవేసింది. వాళ్ళ ముఖాలైనా చూడకుండా ఖంగారుగా బయటకు వచ్చేసాను. కానీ.... నేను వాళ్ళని చూడలేకపోయినా, వాళ్ళు నన్ను చూశారని ఇప్పుడే తెలిసింది. అప్పటినుండీ నా ప్రాణాలు ప్రాణాలుగా లేవు."

ఆమె కంఠం క్రమక్రమంగా బొంగురుగా మారి పోయింది.

"నిన్న ఆదివారం రాత్రి నాకు ఎందుకో మెలుకువ వచ్చింది. అంతలో కిటికీలో ఎవరిదో నీడ కదిలింది. వెంటనే సర్....సర్ మని చిన్న శబ్దంతో సైలెన్సర్ రివాల్వర్ నామీద పేల్చారెవరో! దేవుని దయవల్ల నా ప్రాణాలు పోలేదు భయంగా వంటమనిషిని లేపి, గెస్ట్ రూంలోకి తీసుకెళ్ళి పడుకున్నాను. అయినా ఆరాత్రి నిద్ర పట్టలేదు........" అని క్షణం ఆగి–

"మైగాడ్ మీకు అంతా ఫోన్‌లోనే చెప్పేస్తు న్నానా? శివాజీగారూ, మీరు దయుంచి మాయింటికి రండి. అక్కడే అన్ని వివరాలూ వివరంగా చెప్తాను. మా యిల్లు తాంబరంలో పదో...."

అనేంతలో 'కెవ్వు' మన్న కేక ధభీమని పడిపోయిన చప్పుడూ వెంట వెంటనే వినిపించాయి.

శివాజీ ఖంగారుగా 'హలో....హలో' అన్నాడు. గబుక్కున రిసీవర్ పెట్టేసి, చొక్కా కాలర్ సవరించు కుంటూ పరుగు పరుగున బయటకు వెళ్ళి "ఫియట్"లో కూలబడ్డాడు. రయ్యి మంటూ 'ఫియట్' వేగంగా తాంబరంవైపు వెళ్ళసాగింది.

రెండు నిముషాల్లో తాంబరంలోని పదో నెంబర్ మేడముందాగింది. ఒక్క గెంతులో క్రిందకురికి గబగబా లోనికెళ్ళాడు, శివాజీ.

హాలులో ఎదురుగా చిన్న స్టూలు, దానిమీద టెలిఫోన్. క్రింద రక్తపు మడుగులో అస్పష్టంగా కొద్ది కొద్దిగా కదులుతున్న శాంతి శరీరం, ప్రక్కన రిసీవర్. ఒక మగమనిషి, ఒక ఆడమనిషి విచార వదనాలతో ఆ ప్రక్కనే నిలుచున్నారు. బహుశా, పనిమనుషులవొచ్చు.

గిరుక్కున వెనుదిరిగాడు శివాజీ.

క్రైంబ్రాంచ్ చీఫ్ ఇనస్పెక్టర్ గంగాధర్రావుకి ఫోన్ చేసి, ఆవిషయం చెప్పకపోతే అతడు మండిపడతాడనుకొని బయటకు వెళ్ళడానికి రెండడుగులు వేశాడు.

బొయ్యిమని సైరన్ వూదుకుంటూ సింహద్వారంముందాగింది....పోలీస్ జీప్!

టకటక బూట్స్ శబ్దంతో లోనికి ప్రవేశించాడు క్రైంబ్రాంచ్ చీఫ్ గంగాధర్రావ్, శివాజీకేసి అనుమానంగా తీక్షణంగా చూస్తూ.

"మిస్టర్ శివాజీ, నువ్విడుగు బయటపెట్టడానికి వీల్లేదు. ఇక్కడే కూర్చో," అన్నాడు కఠినంగా.

"థాంక్స్" అంటూ అక్కడి సోఫాలో కూర్చున్నాడు శివాజీ.

"హత్య జరిగి పావుగంటకంటే ఎక్కువ కాలేదు," అన్నాడు డాక్టర్ రమేష్ స్టెతస్కోప్ మెళ్ళో తగిలించుకుంటూ.

ఫోటోగ్రాఫర్ కెమెరా సర్దుకున్నాడు. ఫింగర్ ప్రింట్ ఎక్స్పర్ట్ వేలిముద్రలు వెతకసాగాడు.

క్రైంబ్రాంచ్ చీఫ్ గంగాధర్రావ్ తాపీగా

శివాజీవైపు తిరిగాడు

"మిస్టర్ శివాజీ! ఈ సమయంలో నువ్విక్కడ వుండడానికి కారణం?"

"హతురాలు నాకు ఫోన్ చేసి రమ్మంది."

"ఎందుకు?" ఆశ్చర్యంగా అడిగాడు గంగాధర్రావ్.

"తననెవరో హత్య చెయ్యడానికి ప్రయత్నిస్తున్నారట. ఆ విషయంలో నా సహాయం కావాలంది సరే నన్నాను ఇక్కడికొస్తే అన్నీ వివరంగా చెబుతానంది. అందుకని వచ్చాను" అన్నాడు శివాజీ.

"హత్య చెయ్యబడడానికి కారణం చెప్పిందా?"

"ఆఁ. టార్జాన్ హోటల్లో ఒకమనిషి ఇంకొకడితో బ్రేకులు ఫెయిల్ చేసేయ్, అని చెబుతున్నాడట. ఆ మాటలు హతురాలు విందట. ఈమె ఆమాటలు విన్నట్లు వాళ్ళకు తెలిసి పోయింది. అందుకని హత్యాప్రయత్నం చేసి ఇప్పుడు నిజంగా చంపేశారు. రాస్కెల్స్, నిన్న రాత్రి కిటికీలోంచి సైలెన్సర్ రివాల్వర్ పేల్చారట కూడా..."

"నీకీ విషయాలన్నీ ఫోన్లోనే చెప్పిందా?" అనుమానంగా అడిగాడు గంగాధర్రావ్ 'స్పెన్సర్' చుట్ట ముట్టిస్తూ.

"అవును ఫోన్లోనే చెప్పింది," అన్నాడు శివాజీ తాపీగా.

"అన్నట్టు హత్యా విధానం ఏమిటి?" అడిగాడు మళ్ళీ.

"38 కాలిబర్ సైలెన్సర్ రివాల్వర్" చెప్పాడు గంగాధర్రావ్.

శవాన్ని "మార్చురీ" కి పంపమని ఆగదిలో

పనికివచ్చే కాగితాలు ఉత్తరాలూ ఏమన్నా ఉన్నాయే మోనని వెతకసాగాడు. గంగాధర్రావ్.

పోలీస్‌లు శవాన్ని వానలోకి చేర్చారు.

నిశితంగా చుట్టూచూస్తున్న శివాజీ కళ్ళు ఆ గది మూల మంచం కోడువద్ద ఉన్న చిన్న అగ్గిపెట్టెలాంటి దానిమీద పడ్డాయి.

శివాజీ బుర్రలో తళుక్కున ఒక మెరుపు మెరిసింది.

జేబులోంచి సిగరెట్ పెట్టె తీసి, పైకి ఎగరేసి పట్టుకుంటూ, ఒక్క దెబ్బ మంచంకోడు వద్ద పడేలా కొట్టాడు సిగరెట్ పెట్టె అనుకున్న చోటులో పడగానే శివాజీ గబుక్కున లేచి, "ఇదో గంగాధరం, నాసిగరెట్ పెట్టె అక్కడ పడిపోయింది. తీసుకుంటున్నా," అనిచెప్పి జవాబు కెదురుచూడకుండా అక్కడికివెళ్ళి సిగరెట్ పెట్టెతో సహితంగా ఆ పెట్టెలాంటి దాన్ని కూడా జేబులో వేసుకున్నాడు.

"ఇదిగో గంగాధరం, నువ్వు మనుషుల్ని ప్రశ్నించడం మర్చిపోయావా? లేక అక్కర్లేదా?" అన్నాడు శివాజీ.

"ఎందుకక్కర్లేదు?" అంటూ అక్కడున్న ఒక కానిస్టేబిల్‌కి సంజ్ఞ చేసాడు.

మరో రెండు నిముషాల్లో ఆ యిద్దరు పని మనుషులతో అక్కడికి వచ్చాడు కానిస్టేబుల్.

"నీ పేరు?"

"రంగయ్యండి" చెప్పాడు పనిమనిషి రంగయ్య.

"ఈమె నీకేమవుతుంది," అంటూ ఆడమనిషి వేపు చూపెట్టాడు.

"నా పెళ్ళామండి" తలొంచుకొని చెప్పాడు రంగయ్య.

"ఇక్కడ మీరిద్దరు ఏం జేస్తుంటారు?"

"నేను తోటపని చేస్తానండి. ఇది వంటపని చేత్తా దండి."

"నీ పేరు?" ఆడమనిషిని అడిగాడు గంగాధర్రావ్.

"రత్తమ్మండి"

"మీ యజమానురాలు చచ్చి పోయిందిగా, ఎవరు ముందు చూశారు?"

"నేనేనండి" అంది రత్తమ్మ.

"ఎలా చూశావ్?"

"అమ్మగారు నన్ను పిలిచారండి. కాఫీ తెమ్మన్నారండీ. నేను కాఫీ ఇచ్చేసరికి ఎవరికో ఫోన్ చేత్తున్నారండి కాఫీ అక్కడ బల్లమీద పెట్టి, నేను వంట చెయ్యడానికి ఎల్లిపోయానండీ. వంట చేత్తునప్పుడు ఎవరో గళ్ళ చొక్కాయన హాల్లోకి ఎల్లారండీ. హాల్లోకి ఎల్లాలంటే వంట గది దగ్గర్నించే ఎల్లాలండి. అంతలో అమ్మగారు కెవ్వని అరసినారండీ. నేను ఖంగారుగా బయట వచ్చేసరికి అంతకు ముందు వచ్చినాయనకు గళ్ళ సొక్కా లేదు. కానీ తెల్ల సొక్కా వేసుకుని ఖంగారుగా బైట కెళ్ళిపోయాడండి. నేను అమ్మగారి దగ్గరకు వెళ్ళే సరికి అమ్మగారు రకతం మడుగులో కొట్టుకుంటున్నారండి. నాకు భయమేసి కేకలు పెట్టినానండి. ఆ కేకలు విని మాఆయనొచ్చి చూసేడండి. ఎల్లి పోలీసోళ్ళకి ఫోన్ చేసాడండి.ఫోన్ చెయ్యడం అమ్మగారే నేర్పినారండి," అని స్పీడుగా చెప్పేసి ఆగింది రత్తమ్మ.

"గళ్ళచొక్కా వేసుకొచ్చినతను ఎంతపొడు

గుంటాడు," పెద్ద క్లూ దొరికినంత సంతోషపడిపోతూ అడిగాడు గంగాధర్రావ్.

"మీయంతుంటాడండి," ఠకీమని చెప్పింది రత్తమ్మ

సగం బిక్కచచ్చిపోయి, "గుర్తుపట్టగలవా?" అడిగాడు

గట్టిగా నవ్వబోయి ఊరుకున్నాడు శివాజీ

"ప్చ్! గుర్తు పట్టలేనండి ఎల్లేప్పుడు గళ్ళసొక్కా వచ్చేప్పుడు తెల్లసొక్కా. ఎల్లేప్పుడు మీసాలూ గడ్డాలూ ఉన్నట్టుగుర్తు. వచ్చేపుడు లేవు. ఇంక ఎలాగుర్తువట్టగల్ను"

"ఇది రామకోటిగారి భవనం కదూ?" అడిగాడు గంగాధరం.

"అవునండి. ఆరి కూతురుగారే కదండి శాంతమ్మ గారు"

"అలాగా, మీ అమ్మగారికి పెళ్ళయిందా?"

"అబ్బే, లేదండి"

"మీ అమ్మగారికి స్నేహితులెవరన్నా ఉన్నారా?"

"అబ్బె లేరండి."

"సరే, మీరు వెళ్ళండి" ఆజ్ఞ ఇచ్చాడు గంగాధర్రావ్.

"మిస్టర్ శివాజీ! హాతురాలి మీదకు మొన్న.... కాదు నిన్న అర్ధరాత్రి కిటికీలోంచి సైలెన్సర్ ప్రేల్చారన్నావ్ కదూ?"

"ఇందాక చెప్పినపుడు నీకు వినిపించలేదా?" ఎదురు అడిగాడు శివాజీ వేళాకోళంగా.

శివాజీ వేపు గుర్రుగా చూసి "ఫోమ్ బెడ్ వేపు నడిచాడు గంగాధర్రావ్. మంచం మీదకు ఒంగి చూసి

"టూ బుల్లెట్ హోల్స్" అన్నాడు ఆశ్చర్యంగా. మంచం క్రిందకు దూరాడు.

రెండు నిముషాలు అటూ ఇటూ వెదికి రెండు బులెట్లకు బదులు ఒక్క దాన్తోనే బయటకు వచ్చాడు. అదొక్కటే అనుకున్నాడు. దాన్ని కర్చీఫ్‌లో చుట్టబెట్టి జేబులో వేసుకుని గబగబా బైటకు వెళ్ళిపోయాడు. గదికి సీలు వెయ్యడం ఖంగారులో మర్చిపోయాడు గంగాధర్రావ్.

శివాజీ చట్టున లేచి గదంతా వెతికాడు. రెండో బుల్లెట్ దొరికింది. బైటకువచ్చి బెడ్ మీద పక్క సర్దు తుండగా చేతికి ఏదో ఎత్తుగా తగిలింది వెంటనే చాకు తీసి అక్కడ కోశాడు. చిన్న చప్పుడుతో కాళ్ళదగ్గరపడింది. ...డైరీ! ఆనందంగా దాన్ని జేబులో వేసుకుని గబగబా బైటకు వెళ్ళిపోయాడు. ఎదురొచ్చిన గంగాధరం, శివాజీని తీక్షణంగా చూస్తూ "ఇంత సేపు ఇక్కడేం చేస్తూన్నావ్," అన్నాడు.

"అది సరేలే, నువ్వు సీలెందుకు మర్చిపోయావ్! కమీషనర్ గారికి తెలిస్తే ఇంకేమన్నా ఉందా?" అని శివాజీ అనేసరికి గంగాధర్రావుకి ఖంగారు పట్టుకొచ్చింది. గబగబా గదివేపు నడిచాడు.

శివాజీ వేగంగా అక్కణ్ణించి కదిలాడు. మరు క్షణంలో ఫియట్ స్టార్టయింది.

శ్రీనిలయం ముందాగింది ఫియట్. ఒక్క దూకులో క్రిందకు దిగి లోపలకు వెళ్ళాడు. లాబొరేటరీ తలుపులు తెరచి వెళ్ళి డ్రాయర్ దగ్గర కూర్చున్నాడు. హత్యా ప్రదేశంలో దొరికిన చిన్నబాక్సులున్న స్క్రూ

లను విడదీయసాగాడు. చిన్న ప్లేట్ ఊడివచ్చింది. దాన్తో పాటే చిన్న రీలుచుట్ట కూడా ఊడిపడింది. అది కెమేరా రీలు.

వాటిని విడివిడిగా కత్తిరించి క్లీన్ చేశాడు. కుడి కంటిక్రింద పుట్టు మచ్చ, నుదుటి మీద కాల్చిన పెద్ద మచ్చతో ఒక వ్యక్తి రూపం అస్పష్టంగా పైకి తేలింది. వాటిని ఆరనిచ్చి ఆనందంగా జేబులో వేసుకున్నాడు డిటెక్టివ్ శివాజీ.

బయటికివచ్చి హాల్లో సోఫామీద కూలబడి "హాతురాలి డైరీ" తీసి పేజీలు తిరగేయసాగాడు.

'జూన్ 1' సోమవారం, అనే మాటలక్రింద ఆకుపచ్చ సిరాతో అండర్ లైన్ చేసుండడం చూసి ఆగి, అక్కడ దృష్టి నిల్పాడు శివాజీ.

జూన్ 1, సోమవారం: ఇవాళ మానాన్నగారి మిత్రుడు చలపతిరావ్ గారబ్బాయి "రఘు" తో పరిచయం అయింది పార్కులో. చాలా మంచి మనిషి.

2, మంగళవారం: ఏమిటో రఘుని చూడకపోతే, ఉండలేక పోతున్నాను. ఇంతకుముందు రాజారావ్ తో పరిచయం అయ్యింది కానీ ఇంత ఆనందంగా లేదు. రఘుతో పరిచయం అయ్యిన దగ్గర్నించీ రాజారావు ఎందుకో కోపంగా ఉంటున్నాడు. ఒకసారి నాతో "నిన్ను ప్రేమిస్తున్నాను శాంతీ" అన్నాడు. ఇదే కాబోలు ప్రేమ"

శివాజీ చిన్నగా తల పంకించి, డైరీ మూసే లోగా ఫోన్ మోగింది. రిసీవర్ అందుకున్నాడు.

"మిష్టర్ శివాజీ! ఇక్కడ నేను పూనమల్లి హైరోడ్డులో హత్య చేశాను. ఇంతకుముందు నీకాబోయే

క్లయింట్ ని హత్యచేశాను. నువ్వు గనుక దీనిలోంచి తప్పుకోకపోతే, నిన్నూ హత్యచేస్తా జాగ్రత్త!" అవతల రిసీవర్ పెట్టేసినట్లు చప్పుడవ్వగానే తనూ రిసీవర్ పెట్టేశాడు.

మరుక్షణంలో ఫియట్, పూనమల్లివైపు సాగిపోయింది.

ఒకచోట హైరోడ్డుమీద జనం గుమికూడి వున్నారు. పోలీసులు జనాన్ని దగ్గరగా రానివ్వటంలేదు. శివాజీ నెమ్మదిగా లోపలికి వెళ్ళాడు.

ఒకకారు చిత్తుగా చిత్తయి పడివుంది. విరిగిన డోర్సుగుండా ఒక మానవాకారం కనిపిస్తోంది నిశ్చలంగా.

చిత్తుగా పడివున్న "షెవర్లెట్" చుట్టూ అయోమయంగా తిరుగుతున్నాడు గంగాధరం.

కారు శిధిలాలనుండి ఫింగర్ ప్రింట్స్ ఎక్స్పర్ట్స్ బయటకు వచ్చారు. గంగాధరం వంక నిస్పృహగా చూశారు.

"గంగాధరం! హంతకుడిని ఒగంటలో నీ కప్ప చెపుతాను," అంటూ వేగంగా బయటికి వచ్చి కారెక్కాడు శివాజీ.

వేగంగా అడయార్ వైపు బయలుదేరింది ఫియట్, ఒక్కచేత్తో స్టీరింగ్ పట్టుకుని రెండోచేత్తో "దొరికిన డైరీ" తెరిచాడు. మళ్ళీ కొన్ని కొన్ని పేజీలు తిరగేసి చదువుకున్నాడు.

కారు ఒక భవనం పోర్టికోలో ఆగింది. చకచకా లోపలికి వెళ్ళాడు.

హాల్లో ఒకవ్యక్తి అటూ, ఇటూ పచార్లు చేయ సాగాడు.

"గుడ్ మార్నింగ్ మిష్టర్ రాజారావ్," అన్నాడు శివాజీ ఒక కుర్చీలో కూర్చుంటూ.

ఆ వ్యక్తి గిరుక్కున వెనుతిరిగాడు. "నేను డిటెక్టివ్ శివాజీని, ఆశ్చర్యపోకు. జూలై శనివారం 12వ తేదీన టూర్జాన్ హోటల్లో కూర్చుని ఎవరికో బ్రేకులు ఫెయిల్ చెయ్యమని సలహా యిచ్చావ్ గదూ!"

"నేనా? నాకలాంటి బుద్ధులేమీలేవు. మిష్టర్.... నువ్వెవరో నాకు తెలీదు. నాగొడవ నీకనవసరం. నువ్వు ముందు బయటకెళ్ళు?"

"బుకాయించకు, మిష్టర్ రాజారావ్! ఆనాడు నువ్విచ్చిన సలహా నీ లవర్ శాంతి విన్నది. అది తన డైరీలో రాసుకుంది ఆ సలహా ఇచ్చినది నువ్వేనని. మాత్రం తెలీదు. ఆ రోజు మీ బెంచీలవద్ద "సర్వ్" చేసిన సర్వర్ సుందరం నువ్వేటయింలో అక్కడున్నావో నిముషాలతోసహా చెప్పాడు. అదేసమయానికి "శాంతి" కూడా సలహావిని డైరీలో ఎక్కించింది. ఆడైరీ, సాక్షి సర్వర్ సుందరం చాలు నీ మెడలో "వురి త్రాడు" పడటానికి. అదీగాక .38 కాలిబర్ సైలెన్సర్ రివాల్వర్ నీ పేరుమీదే రిజిష్టరయివుంది, ఒక్క సైలెన్సర్ తప్ప. ఆ .38 కాలిబర్ రివాల్వరే హత్యాయుధం. ఈ ఇంట్లో వెతికితే అది దొరక్కపోదు," అంటూ లేచి, డ్రాయర్లు, బీరువాలూ వెతకసాగాడు.

రాజారావ్ పిచ్చివాడిలా శివాజీ వంక చూస్తుండిపోయాడు. లోపలి ద్వారంపై తగిలించిన జింక తలకాయ శివాజీని ఆకర్షించింది.

అక్కడవున్న కుర్చీ తెచ్చి గుమ్మంవద్ద వేసాడు. కుర్చీ ఎక్కి జింక తలకాయ తీశాడు.

"ఖంగ్" మంటూ క్రిందపడింది రివాల్వర్.

క్రిందికి దిగి ఆనందంగా దాన్ని చేతిలోకి తీసుకుని "ఏమంటావ్, రాజారావ్" అన్నాడు శివాజీ.

"రెండు నిండు ప్రాణాల్ని, ప్రేమజీవుల్ని విడదీసిన ఫలితంగా నీకు 'ఉరి శిక్ష' తప్పదు రాజారావ్ తప్పదు. ఇప్పుడైనా నిజంచెప్పెయ్యి! నువ్వెవరితో చెప్పావ్ బ్రేకులు ఫెయిల్ చెయ్యమని?"

"రామకోటిగారి పనిమనిషి రంగయ్యతో" చెప్పాడు నిస్పృహగా.

ఉలిక్కిపడ్డాడు శివాజీ.

"అవును. అతనికీ నాకూ కొద్దిగా పరిచయముంది.. అదీగాక అతను అంతకుముందు ఒక కార్ల కంపెనీలో పనిచేసాడు. అందువల్లే ఆ పని అతనికి అప్పచెప్పాను. కానీ డబ్బుతో అతనినోరు మూసి, నేనే ఆ పని చేశేసాను శివాజీగారూ, నేనే ఆపని చేశాను. నన్ను చిత్రవధ చెయ్యమనండి. చంపేయమనండి. నేను దుర్మార్గుణ్ణి, పాపాత్ముణ్ణి, నా పాపానికి ప్రాయశ్చిత్తంలేదు." అంటూ మొఖంపై చేతులతో కప్పుకుని రోదించ సాగాడు.

శివాజీ నెమ్మదిగా రాజారావ్‌ను నడిపించు కుంటూ కార్లో కూర్చోబెట్టాడు.

కారు కదిలింది. కొంతసేపటికి ఫియట్ క్రైం బ్రాంచ్ ముందాగింది.

క్రైంబ్రాంచ్ చీఫ్ ఇనస్పెక్టర్ గంగాధరం తలెత్తిచూశాడు.

"ఇతనే హంతకుడు. గంగాధరం ఇవిగో ఎలిబీలు" అంటూ ఒక రివాల్వర్, ఒకడైరీ, సర్వర్‌సుందరం సాక్ష్యంకల కాయితం టేబిల్‌పై పెడుతూ అన్నాడు

శివాజీ.

"అన్నట్టు రామకోటిగారి మనిషి రంగయ్య వద్ద కూడా స్టేట్‌మెంట్ తీసుకో. అతనికీ ఇందులో లైట్‌గా భాగం ఉంది"

"ఈ హంతకుడి పేరు రాజారావ్ ఇతనికి శిక్షత గ్గేట్లు చూస్తావుకదూ?" అన్నాడు శివాజీ తిరిగి.

గంగాధరం మొఖంలో ఎన్నో భావాలు రకరకాలుగా మారసాగాయి. చిన్నగా నవ్వుకుంటూ బైటకు నడిచాడు శివాజీ.

మరుక్షణంలో "ఫియట్" శ్రీనిలయం వైపు సాగిపోయింది.

*

పాముకాటు

రచన : పోలవరపు ఆనందరావు

ప్రఖ్యాత డిటెక్టివ్ ఆనంద్ కారు నుండి దిగాడు. రవి కూడా దిగాడు. ఇద్దరూ కలసి ఒక చిన్న ఇంటిలోకి ప్రవేశించారు. ఎదురుగా మెట్లు కనిపించాయి. రెండు నిముషాలలో పైకి చేరుకున్నారు!

మేడమీద వున్న ఒక్క చిన్న గదిఅంతా పోలీసులతో నిండివుంది. డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, ఆనంద్‌ని చూడగానే విష్ చేశాడు.

"మిస్టర్ చంద్రశేఖర్! ఈ గదిలో ఏమన్నా పోలీస్ స్టేషన్ పెట్టబోతున్నారా?" నవ్వుతూ అడిగాడు రవి.

"నాన్‌సెన్స్! ఇక్కడ పోలీస్ స్టేషన్ ఏమిటి? మిస్టర్ రవి! రేపు నాకు హాలిడే. రేపు నువ్వు మా

ఇంటికొచ్చినట్లయితే తీరిగ్గా జోక్సు వేసుకోవచ్చు!" అన్నాడు చంద్రశేఖర్ కాస్త కోపంగా!

రవి ఏదో అనబోయేసరికి ఆనంద్ వారించి, సంగతేమన్నట్లుగా చూశాడు.

"మిస్టర్ ఆనంద్! ఈ గదిని చూశారు గదా! ఈ గది విజయలక్ష్మి అనే కాలేజి స్టూడెంట్‌ది. అరగంట క్రితంనాకు లక్ష్మి తన ఇంటిలో ఏదో ఆకారం పడి వున్నదనీ, తనకు భయమేస్తుందనీ ఫోన్ చేసి చెప్పింది. నేను ఇంటికి వచ్చేసరికి ఈ కుర్రవాడి శవం ఇక్కడ, ఇదే పొజిషన్‌లో వుంది. మిస్ విజయలక్ష్మి ఈ కుర్రవాడిని గుర్తు పట్టింది. ఈ కుర్రవాడి పేరు రాజేశ్వరరావు. ఈమె క్లాసేనట. ఎందుకొచ్చాడో తెలియదని చెప్పింది. ఇక తరువాత పరిశోధించవలసిన భారం నీది," చెప్పటం ఆపాడు ఇనస్పెక్టర్.

డిటెక్టివ్ ఆనంద్ అప్పటి దాకా పోలీసుల మధ్యనున్న శవాన్నీ, మిస్. విజయలక్ష్మినీ చూడలేదు. ఇన్‌స్పెక్టర్ చెప్పటం ఆపగానే పోలీసులందరూ గది బయటకు వచ్చారు.

డిటెక్టివ్ శవాన్ని పరిశీలనగా చూశాడు. శరీరం కొంచెం నల్లగా వుంది. కుడిచేతిలో చిన్న చాకు వుంది. చాకుకి రక్తం. శవం వెల్లకిలా పడి వుంది. అరికాలిలో పెద్ద గాయం! గది అంతా శుభ్రంగా అమర్చబడి వున్నది. శవం పడున్న చోట కొంచెం రక్తం! అది డేంజర్ అన్నట్లుగా తెలుపుతోంది!

ఇంతలో డాక్టర్ వచ్చాడు.

ఆనంద్ గదిలో ఒక మూలగా కుర్చీలో కూర్చున్న విజయలక్ష్మి వద్దకు వచ్చాడు. విజయలక్ష్మి నల్లగా

వుంటుంది. పందొమ్మిదేళ్ళుంటాయి. ఆమెకు ఆ పేరు అనవసరం అనుకున్నాడు ఆనంద్. డిటెక్టివ్ తన వద్దకు రావటం చూసి కుర్చీలో నుండి లేచి నిలబడింది.

"విజయలక్ష్మి! నువ్వు ఊహించి చెప్పు! ఇతను ఎందుకు వచ్చి వుంటాడు" ఆనంద్ అడిగాడు.

"బహుశా డబ్బుకోసమై వుంటుంది సార్!" చెప్పింది.

"నీవద్ద డబ్బుందేమిటి?"

"ఆఁ నిన్ననే బాంక్ నుండి రెండు వేలు డ్రా చేశాను."

"ఆ సంగతి ఇతనికెలా తెలిసివుంటుంది?"

"నిన్న క్లాస్‌లో మా స్నేహితురాలితో చెబుతూంటే విని వుంటాడండి! అప్పుడు నా వెనుక బెంచిలోనే కూర్చున్నాడు కూడా!"

"నువ్వు శవాన్ని చూసి గదిలోపలకు వచ్చావా?"

"లేదు సార్! నాకు శవాన్ని చూడగానే వణుకు పుట్టింది. వెంటనే క్రిందకు దిగి వెళ్ళి, రోడ్ ప్రక్కనవున్న మెడికల్ షాప్ నుండి ఇన్‌స్పెక్టర్ గారికి ఫోన్ చేశాను."

ఆనంద్ ఇన్‌స్పెక్టర్ వైపు తిరిగాడు.

"శేఖర్! నీవు వచ్చేప్పటికి పరిస్థితి ఎలా వుందో చెప్పు!"

"విజయలక్ష్మి మాకు మెట్ల క్రింద కనబడింది. అందరమూ పైకి వచ్చి, గది తలుపులు తోసి, లోపలకు వచ్చి లైట్ వేసి చూస్తే ఈ దృశ్యం కనపడింది" చెప్పాడు ఇన్‌స్పెక్టర్.

ఆనంద్ గది బయటకొచ్చాడు. బయట బూట్లు వున్నాయి. "విజయలక్ష్మి! ఈ బూట్స్ ఎవరివి?"

కేకేసి అడిగాడు.

"రాజేశ్వరరావు కూడా ఇలాంటి బూట్స్ వేసు కొస్తాడు. అతనివి అయివుండాలి" అంది.

ఇంతలో డాక్టర్ పరీక్ష అయింది. డిటెక్టివ్‌ల గుంపుదగ్గరకువచ్చాడు. "హత్య గంట క్రితం జరిగింది. వేలిముద్రలు ఎక్కడా లేవు. శరీరంలోకి పాయిజన్ ప్రవేశించటం వలన మరణం సంభవించింది. పాయిజన్ అరికాలు నుండి ప్రవేశించింది." అన్నాడు డాక్టర్.

"సార్! ఇందాక నేను మొదటిసారి ఇక్కడికి వచ్చినపుడు పాము ఒకటి మెట్ల ప్రక్కన వున్న గోడ మీద కనపడిందండి" అన్నది విజయలక్ష్మి.

డిటెక్టివ్స్, డాక్టర్ బయటకు వచ్చి హత్య మీద మరికొన్ని విషయాలు చర్చించు కున్నారు!

ఇంతలో విజయలక్ష్మి కేక వేసింది. అందరూ లోపలకు వెళ్ళారు. "ఆనంద్ గారూ! నేను నా పెట్టెలో పెట్టిన రెండు వేలు కనబడటం లేదండి," అన్నది కంగారుగా.

"డాక్టర్ గారూ! ఇక శవాన్ని కదిలించవచ్చుగా?" ఆనంద్ అడిగాడు.

"నిరభ్యంతరంగా!" అన్నాడు డాక్టర్.

ఆనంద్ రాజేశ్వరరావు జేబులన్నీ వెదికాడు. పాంటుకున్న కుడి జేబులో రెండు వేలూ దొరికాయి. డబ్బుని విజయలక్ష్మికి అందించాడు.

"విజయలక్ష్మి, నువ్వు వచ్చేసరికి తలుపులు తీసి వున్నాయికదూ!'' ఆనంద్ అడిగాడు.

"లేదుసార్! వేసి వున్నాయి!" చెప్పింది.

"ఇన్‌స్పెక్టర్! ఈ కేసు అయిపోయింది,"

అన్నాడు డిటెక్టివ్. "నాకు తెలుసు ఇది తొందరగా అయిపోతుందని." అన్నాడు ఇన్‌స్పెక్టర్.

"ఇంకొక్క సందేహం!'' అని విజయలక్ష్మి వైపు తిరిగి, "నువ్వు బయటకు వెళ్ళేముందు తాళం వేసావా?" అడిగాడు.

"ఆఁ! ఆ టేబిల్ మీద వున్న తాళమే?" అన్నది.

''రాజేశ్వరరావు దొంగతనం కోసం ఈమె గదికి వచ్చి వుంటాడు. మారు తాళంతో తాళం తీసి లోపలకు ప్రవేశించి, పెట్టెలో వున్న డబ్బును తీసుకొని. జేబులో వేసుకొని వుంటాడు. ఇంతలో అంతకు ముందే ఈ గదిలో వున్న పాము కాటు వేసి వుంటుంది. ఆ విషం తీయటానికి జేబులో వున్న చాకు తీసి కాలిలో రంధ్రం చేసి వుంటాడు. కాని అలస్యం వల్ల, పాయిజన్ ఒళ్ళంతా వ్యాపించి, పరలోకానికి దారి చూసుకుని వుంటాడు. ఇంతకీ హంతకి అయిన ఆ పాము దొరకలేదు గదా!'' అన్నాడు ఇన్‌స్పెక్టర్.

''ఎక్కడికి వెళ్ళిందో ఆ పాము" ఆశ్చర్యంగా అడిగాడు ఆనంద్.

" పారిపోయింది!'' చంద్రశేఖర్ హేళనగా అన్నాడు.

''ఎక్కడికీ పోలేదు. ఈ గదిలోనే వుంది. పాముని నీ ఎదుట పెట్టుకొని ఇంకా వెదకటం దేనికి మిస్టర్ చంద్రశేఖర్" ఆనంద్ గొంతు ఖంగున మ్రోగింది.

"ఎవరూ?" అర్ధోక్తిలో ఆగిపోయాడు ఇన్‌స్పెక్టర్. "తొందరగా మిస్. విజయలక్ష్మిని అరెస్ట్ చెయ్యి" అన్నాడు ఆనంద్.

కానిస్టేబుల్స్, ఇన్‌స్పెక్టర్ ఆజ్ఞ అందుకొన్నదే

తడవుగా విజయలక్ష్మికి బేడీలు వేశారు.

"నా కేం తెలుసు! ఏదో పాము కరిచి చస్తే నన్ను పట్టుకున్నారు? నేను నిర్దోషిని!" గట్టిగా అరిచింది.

"బుకాయించి లాభంలేదు మిస్ విజయలక్ష్మి! హంతకురాలివి నువ్వేనని చెప్పటానికి చాలా సాక్ష్యాలున్నాయి. చెబుతా విను."

అందరూ ఆనంద్ కేసే చూస్తున్నారు.

"రాజేశ్వరరావు నీ రూమ్‌కి డబ్బుకోసం రాలేదు. దొంగతనానికే వచ్చి నట్లయితే తీరిగ్గా బయట బూట్స్ విడిచి లోపలకు రాడు. గదిలోకి వచ్చినప్పుడు లైట్ వేయకుండానే పెట్టెను కనుక్కోవటం అసాధ్యం! పోని అది సాధ్యమైనా పాము అతని అరికాలులో కాటు వేయలేదు. కాటు వేస్తే కాలు పైనే వేస్తుంది. ఇంకొకటి, నువ్వు మెల్లిగా తలుపు తీశానన్నావు కదూ! అలా తలుపు తీస్తే చీకటిలో నీకు ఆకారం ఎలా కనబడింది? ఈ గదికి కిటికీలు కూడా లేవు. నీవు తలుపు వేసి పోలీసులను

పది నిముషాలుండు!

పిసినిగొట్టు భూస్వామి రంగయ్య పొలం పని ఎలా జరుగుతుందో చూడ్డానికి పొలానికి వెళ్ళాడు. అక్కడ కాలు జారి బావిలో పడ్డాడు. పక్కనే వున్న అతని ఇల్లాలు, "వుండండి పని వాళ్ళను పిలుస్తాను" అంది.

"మరో పది నిముషాలుండవే! వాళ్ళు పని లోంచి దిగిన తర్వాత పిలుద్దువు గాని. లేకుంటే అనవసరంగా పని పాడవుద్ది", అన్నాడా భూస్వామి.

పిలిచినాక కదా, ఈ గదితలుపులు మరలా తీసింది. పాము ఎలా బయటకు పారిపోయింది? ఇన్‌స్పెక్టర్ వచ్చే సరికి గదిలో లైట్ లేదు. ఇదంతా చీకటిలో జరగటం ఇంపాజిబుల్! ఇంకో ముఖ్యమైన పాయింట్ విను. రాజేశ్వరరావుకు ఎక్కిన పాయిజన్ పాముది కాదు. అది సైనైడ్! స్నేక్స్‌పాయిజన్స్‌కి మామూలు కెమిస్ట్రీ పాయిజన్స్‌కి చాలా డిఫరెన్స్ వుంది. ఇన్ని విధాల నువ్వు హంతకురాలివని ఋజువవుతోంది. ఇక అబద్ధం ఆడక నిజం చెప్పు!" గట్టిగా ఊపిరి పీల్చుకున్నాడు ఆనంద్.

"అవును! నేనే చంపాను. ఆరునెలల క్రితం నేను నా ప్రియుడైన ప్రసాద్‌తో తిరిగిన రోజుల్లో ఈ రాజేశ్వరరావు ఫోటోలు తీసాడు. ఆ ఫోటోలలో నేను, ప్రసాద్ నగ్నంగా వున్నాము. మూడు నెలల క్రితం ప్రసాద్ చనిపోయాడు. అప్పటి నుండి ఈ రాజేశ్వర రావు నన్ను బ్లాక్ మెయిల్ చేస్తున్నాడు. నిన్న క్లాస్ రూంలో అతని కోరిక తీర్చమన్నాడు. ఇక అతనిని వదిలించుకుందామని ఈ వేళ నా రూమ్‌కి రమ్మని చెప్పాను. అది ఇంటర్‌వల్ కాబట్టి ఎవ్వరూ ఈ విషయాన్ని పట్టించుకోలేదు. అనుకున్న ప్రకారంగా రాజేశ్వరరావు వచ్చాడు. అతన్ని బూట్స్ విడిచి లోపలకు రమ్మని, మంచం మీద పడుకున్నప్పుడు మెల్లిగా సైనైడ్‌ని అరికాలిలోకి ఇంజెక్ట్ చేశాను. అంతకు ముందే కాలేజీలోని కెమిస్ట్రీ లాబ్ నుంచి సైనైడ్‌ని దొంగిలించాను. రాజేశ్వరరావు నేను చేసిన మోసం తెలుసుకుని విషాన్ని తీయటానికి చాకుతో అరికాలులో పొడుచుకున్నాడు. అందువల్లనే మొదట డాక్టర్ గారు

అది పాముగాటో, ఇంజెక్షన్ చేసిన గాటో తెలుసుకో లేకపోయారు. చచ్చిపోయిన రాజేశ్వరరావు జేబులో రెండు వేలు పెట్టి, కంగారులో లైట్ తీసేసి, తలుపులు వేసి బయటకు వెళ్ళి ఫోన్ చేశాను. కాని నా పాపం పండింది. రాజేశ్వరరావుని హత్య చేసింది స్వయంగా నేనే" మొహం చేతులతో దాచి ఏడుస్తోంది విజయలక్ష్మి.

ఇనస్పెక్టర్ విచారంతో పెదిమలు విరిచాడు. ✳

సీక్రెట్ కోడ్ నంబర్—ఫోర్

రచన : 'రాకేష్'

"అలా బజారు వేపు వెళ్ళొస్తా" నంటూ, చిలిపిగా నవ్వాడు సుబ్బారావు. జానకి చిరుకోపంగా చూసిందతనివేపు. "రావటమెప్పుడో" గోముగా అంటూ అతని షర్ట్ గుండీలు సర్దసాగింది జానకి—సుబ్బారావు ధర్మపత్ని.

"చెప్పలేను," అంటూ జానకి బుగ్గ గిల్లాడు సుబ్బారావు. జానకి దీనంగా చూసిందతనివేపు. కాని ఆమెకు తెలుసు, అతను తప్పక వెళ్తాడని. ఆగమన్నా ఆగడని. ఇంతకు ముందలా ఎన్నోసార్లు జరిగింది. ఎక్కడికెళ్తారంటే, నవ్వుతూ బుగ్గగిల్లి తప్పించుకోచూస్తాడే కాని జవాబివ్వడు, ఎక్కడికెళ్ళేది చెప్పడు. అందుకే అతను చెప్పినట్లుగా చేస్తూ ఊరుకోవడం మినహా ఏమీ చెయ్యలేక పోతుంది జానకి

"ఆఁ అన్నట్లు నేను రెండ్రోజుల్లో రాకపోతే, ఈ కవరును పోస్ట్ చేసెయ్యి" అంటూ ఒక కవరు చేతుల్లో వుంచాడు. జానకి మౌనంగా కవరందుకుంది.

సుబ్బారావు టాటా అంటూ వెళ్ళిపోయాడు.

అప్రయత్నంగా కవరు మీది అడ్రసు చూసింది జానకి. "పి. చంద్రశేఖరం, నెం. 3/12 కాచిగూడ, హైద్రాబాదు" అని వ్రాసుంది. ఆలోచనలో పడింది జానకి. "ఎవరీ చంద్రశేఖరం! ఎప్పుడు వ్రాసినా ఇతనికే వ్రాస్తారు. పరిచయస్థుడా, బంధువా? కాక పోతే ఎవరు? ఈ సారి వీరు ఇతనికేమని వ్రాసారు??" కుతూహలం ఆపుకోలేక కవరు చింపింది. లోపల ఒక చిన్న తెల్ల కాగితముంది. అది నలుచదరంగా ఉంది. ఎర్రసిరాతో ఒకే ఒక పదముంది. 'రామారావు' అని. దాని క్రిందుగా 'నాలుగు' అని వ్రాసి అండర్‌లైన్ చేయబడింది.

ఏమీ అర్థంకాక అయోమయంగా కళ్ళు తిప్పుతూ, నుదురుమీద కొట్టుకుంది, మునివేళ్ళతో జానకి.

2

"సుబ్బారావు మా బ్రాంచిలో నమ్మకమయిన వాడు, తెలివైన వాడు. అకుంఠిత దేశభక్తి కలవాడు. తను పరిశోధించే కేసు విషయంలో ఎదురైన ఆటంకాలను దాటుకుని, సునిశిత మేధా సంపత్తితో చురుకుగా పని చేసి విజయము పొందేవాడు. అందుకే ఈ కేసును కూడ సుబ్బారావుకు అప్పగించాము." అంటూ ఒక్క క్షణం ఆగి, తిరిగి ప్రారంభించాడు ఐ. జి. పి. చంద్రశేఖరం "ఇంటర్నేషనల్ లెవెల్‌లో జరిగే స్మగ్లింగ్‌ను అరికట్టాలని ప్రయత్నించిన మా పోలీసు బృందం, దాదాపు విజయవంతంగా తన పని నిర్వహించింది. కాని అసలు దీనికంతకు కారకులయిన 'స్మగ్లింగ్

కింగ్స్' ను బంధించడంలో పరాజయం పొందింది. వారెంతో తెలివిగా తప్పుకున్నారు. దొరికిన బందీలను తరచితరచి ప్రశ్నిస్తే, తెలిసిందేమిటంటే నలుగురు వ్యక్తులు మారువేషాల్లో వుంటూ వీరికి ఆజ్ఞలు జారీచేశే వారని వారి అసలు రూపాలు ఎవరికీ తెలియవనీ. ఎక్కడుంటారని ప్రశ్నిస్తే తెలియదన్నారు. కొన్ని వారాల తర్వాత హఠాత్తుగా హైదరాబాద్‌లో మొదలయింది స్మగ్లింగ్. ఆ కింగ్స్ కూడ ఇక్కడే దొర కొచ్చని వూహించి, వారి అనుపానులు తెలుసుకోవడానికి ససాక్ష్యంగా బంధించడానికి సుబ్బారావును నియమించాము." దీర్ఘంగా నిశ్వసిస్తూ ఆగాడు ఐ. జి. పి. చంద్రశేఖరం.

తదేకంగా అతన్నే చూస్తూండిపోయాడు డిటెక్టివ్ నాగేశ్వర్.

"నిన్న ఇనస్పెక్టర్ శ్రీనివాస్‌కు 'చార్‌మినార్ వద్ద గుర్తు తెలియని శవముందని' ఫోనొచ్చింది. వెళ్ళి శవాన్ని చూశాడు. ఎందుకో అనుమానం వేసి మాకు తెలిపితే మేముకూడా వెళ్ళి పరీక్షలు, పరిశోధనలు జరిపాం. వాటివల్ల తేలినదేమిటంటే—ఆ శవం సుబ్బారావుది. అప్పటికే హత్య చేయబడి ఒక్కరోజయింది. రివాల్వర్ బుల్లెట్‌ల వల్ల మరణం సంభవించింది. అంతకంటే ఇంకే వివరాలు తెలియలేదు. కాని," ఆగిపోయి జేబులోంచి ఏదో కవరు తీశాడు ఐ. జి. పి. చంద్రశేఖరం.

"ఈ కవరు యివాళ ఉదయం పోస్టులో వచ్చింది. ఏమీ అర్థం కావటం లేదు. అందుకే మిమ్మల్ని పిలిపించాను." అంటూ, కవరులోని కాగితం చూడమన్నట్లుగా చేస్తూ, కవరును డిటెక్టివ్ నాగేశ్వర్

కందిచ్చాడు.

కవరులోని కాగితాన్ని బయటకు తీశాడు నాగేశ్వర్. నలుచదరంగా ఉన్న చిన్న తెల్లని కాగితం. దానిమీద—'రామారావు-4' అని వుంది. అంతే ఇంకేం లేదు. తలెత్తుతూ, ఐ. జి. పి. వేపు చూశాడు.

"అది సుబ్బారావు వద్దనుండి వచ్చిన కవరే. అనుమానం లేదు. అతని ఇంటికెళ్ళి విచారిస్తే, ఆతని భార్య అన్ని వివరాలు యిచ్చింది. 'తను రెండ్రోజుల్లో రాకపోతే, ఆ కవరును పోస్టు చెయ్యమన్నాడుట సుబ్బారావు. పాపం! ఆవిడ అతను చెప్పినట్లే చేసింది" అంటూ చెప్పుకు పోయాడు ఐ. జి. పి., "ఇక మిమ్మల్నెందుకు పిల్చిందీ ఈ పాటికే అర్థమయ్యేంటుంది. ఆ కాగితంలోని కోడ్‌ను తెలుసుకుని, ఆ స్మగ్లింగ్ కింగ్‌ని పట్టి బంధించడమనే భారాన్ని మీ కప్ప చెబుతున్నాను" అంటూ నవ్వాడు

"ఆై ఆల్ మిన్స్... కాని దీన్ని భారంగా అనుకోవటం లేదు నేను. సుబ్బారావును చూసీ, ఇంత కాలం చట్టాని ధిక్కరిస్తూ జీవిస్తున్న ఆ గోముఖ వ్యాఘ్రాలను బంధించడమే నా కర్తవ్యం! ఆఁ, అన్నట్లు రామారావు పేరుతో సుబ్బారావు స్నేహితులలో కాని, బంధువులలో కాని ఎవరైనా ఉన్నారేమో తెలుసుకోండి. అంతే కాదు. అతడు ఈ మధ్య ఎవరినైనా తరుచుగా కలుసుకుంటున్నాడా లేక అతన్ని కలుసుకోవడానికి తరచుగా ఎవరైనా వస్తున్నారా అనే విషయాన్ని గురించి తెలుసుకుని వీలయినంత త్వరగా తెలపండి... ఇక నేవస్తా," అంటూ లేచాడు డిటెక్టివ్ నాగేశ్వర్.

* * *

"ఇదీ లిస్ట్! దీన్లో వున్నవాళ్ళను సుబ్బారావు ఈ మధ్య చాలా సార్లు కలుసుకున్నాడుట," అంటూ ఒక లిస్టును డిటెక్టివ్ నాగేశ్వర్ చేతికందిచ్చాడు ఐ. జి. పి. చంద్రశేఖరం.

దాన్నందుకుని 'థ్యాంక్స్' అంటూ తన దృష్టిని పేర్ల మీదికి సారించాడు డిటెక్టివ్ నాగేశ్వర్.

దాన్లో ఏడుగురి పేర్లున్నాయి. మహేశం... కేశవరావు.... చిదానందం.... మాధవరావు మెహతా రామ్మూర్తి నాయుడు... రాజేశ్వర్.... ఉమాపతి...

"వీళ్ళు," అర్థాంతరంగా ఐ.జి.పి.ని చూశాడు నాగేశ్వర్.

"సుబ్బారావు స్నేహితులు. వారిలో మహేశం బ్యాంకిలో స్టెనో. చిదానందం ఏ.జి. ఆఫీసులో క్లర్కు. వాళ్ళమీద బ్యాడ్ రిమార్కేమీ లేదు. కేశవరావు పహిల్వాన్. రాజేశ్వర్ ఫేమస్ స్టేజ్ యాక్టర్. రామ్మూర్తి నాయుడు, మాధవరావు మెహతా వ్యాపారస్తులు. కొత్తగా పెట్టిన బట్టల దుకాణంలో భాగస్తులయ్యారు ఈ మధ్యనే. ఉమాపతి రిట్రెంచ్ మెంట్‌లో తొలగించబడ్డ సబ్ ఓవర్సీర్! (పి.డబ్ల్యూ.డి.) ఇదీ సంగ్రహంగా వీరి వీరి చరిత్రలు" అంటూ చెప్పాడు చంద్రశేఖరం.

దీర్ఘాలోచనలో పడిపోయాడు డిటెక్టివ్ నాగేశ్వర్. రెండు క్షణాల తర్వాత చటుక్కున కళ్ళు విప్పాడు.

"చూడండి... సుబ్బారావుకు డైరీ వ్రాసే అలవాటుందేమో కనుక్కొన్నారా?" అడిగాడు.

"అవును, ఆ విషయమే మరిచాను. సుబ్బారావుకు

డైరీ వ్రాసే అలవాటుంది. అది కూడా సంపాదించాము. ఇదిగో డైరీ" అంటూ ఒక డైరీని అందించాడు ఐ. జీ. పి.

డైరీ పేజీలు తిప్పసాగాడు నాగేశ్వర్. ఒక దగ్గర ఉలిక్కిపడి ఆగిపోయాడు. సుబ్బారావు మరణించడానికి మూడు రోజుల ముందు వ్రాసుకున్నాడు డైరీలో...

"ఇంకో రెండ్రోజుల్లో రామారావు నిజరూపాలు తెలుసుకోవాలి" అని దాని క్రిందుగా రామారావు ఈక్వల్ టు నాలుగు అని వ్రాసుంది.

నుదురు మీద అరచేతో రుద్దుకుంటూ తీవ్ర ఆలోచనలో పడిపోయాడు డిటెక్టివ్ నాగేశ్వర్.

3

"కమాన్, గెటిన్" అంటూ నవ్వాడు రామ్మూర్తి నాయుడు. ఉమాపతి, రాజేశ్వర్, మాధవరావు మెహతా ఒకరి తర్వాత ఒకరుగా లోనికడుగుపెట్టారు. అందరూ కలిసి డ్రాయింగ్ రూం దాటి 'ప్రైవేట్' అని వ్రాసున్న గదివేపు సాగారు.

"భీముణ్ణి పిలిచి 'జలం' తెప్పించండి" అంటూ అదోలా నవ్వాడు వుమాపతి.

"ష్యూర్" అంటూ, 'భీమా' అని కేకేసాడు రామ్మూర్తి.

"అదేం మాట దొరా! నాపేరు ఈరడని పదిసార్లు చెప్తినే," అంటూ వచ్చాడు ఒక నల్లని కండలు తిరిగిన వ్యక్తి. ఎర్రని కనుగుడ్లు, బుంగ మీసాలు, చారల బనియన్, కుడిచేతి దండకు తాయెత్తు, నీలం ఎర్రని చారల లుంగీ. బలిష్టమైన విగ్రహం.

"వీడెవడు?" తలెగరేస్తూ ప్రశ్నించాడు రాజేశ్వర్.

"భీమన్న తోడబుట్టిన బంగారమ్మకు వేలు విడిచిన మేనమామ గారి బావమర్ది కొడుకునండీ'' అంటూ ముసి ముసిగా నవ్వాడు ఈరడు. "సరేలే సోది" విసుగ్గా అన్నాడు రామ్మూర్తి, ''మా నలుగురికి స్పెషల్‌గా డిన్నర్ తయారు చేయమని వంటవాడికి చెప్పి, నాలుగు గాజు గ్లాసులు అలమారులో ఉన్నవి ఇలా పట్రా''

రెండు నిముషాల తర్వాత 'ఇదో, దొరా!' అంటూ గ్లాసులతో ప్రవేశించాడు ఈరడు!

"గుడ్....ఇక నువ్వు బయట తలుపు వద్ద వుండు, ఎవరొచ్చినా లేనని చెప్పి పంపెయ్యి...అంతగా అవసరమైతే నన్ను పిలు..." అంటూ ప్రైవేట్ రూం తలుపులు మూశాడు రామ్మూర్తి.

* * *

''ఏమిటీ అత్యవసర సమావేశం?'' అనుమానంగా అడిగాడు వుమాపతి, సిగరెట్టు వెలిగిస్తూ.

"అవసరమైంది," అంటూ విస్కీ ఒక గుటక వేసి, గ్లాసు టేబుల్‌పై పెడ్తూ ప్రారంభించాడు రామ్మూర్తి. "సుబ్బారావు హత్య తప్పనిసరి కావడంతో చెయ్యాల్సి వచ్చింది. అతను మన రహస్యాలన్నీ తెలుసుకున్నాడు."

''ఇంతకూ ఏమయింది?." విసుగ్గా అన్నాడు రాజేశ్వర్ సిగరెట్ నుసి ఆష్‌ట్రేలో రాలుస్తూ.

"శవం చార్మినార్ వద్దుంచి పోలీసులకు ఫోన్ చేశాడు మాధవ్. పోలీసులు పరిశోధించి చచ్చిందెవరో కనుక్కున్నారు. కేసు క్రైం బ్రాంచ్ హ్యాండోవర్ చేసుకుంది. ఐ. జి. పి. డిటెక్టివ్ నాగేశ్వర్ సహాయం కోరాడు. అతడేమో కూచున్న స్థలం నుండి కదలకుండా రాకెట్ వేగంతో పరిశోధనను ప్రారంభించాడు. అను

కోని ఆపదలు చుట్టుముట్టాయి....''

"ఇది చెప్పాలనేనా పిలిపించింది." అదోలా అన్నాడు వుమాపతి.

"కాదు...మనం ఇకనుండి జాగ్రత్తగా వుండాలి. కొన్ని రోజుల్లోనే ఇక్కడి నుండి బిచాణా ఎత్తెయ్యాలి, అసలు విషయం....లాస్ట్ టైం మనకొచ్చిన లాభాలను భాగాలుగా చేసి పెట్టాను. లెటజ్ షేర్ యిట్!" అంటూ రామ్మూర్తి లేచి వెళ్ళి మూలగా నున్న బీరువా నుండి రెండు చిన్న పెట్టెలు (అట్టవి) తీసుకొచ్చాడు. అందరూ ఆతృతగా వాటికేసి చూడసాగారు. రామ్మూర్తి ఆ పెట్టెల మూతలు తెరిచాడు. అందరి కళ్ళు జిగేలుమన్నాయి. రత్నాలు....వజ్రాలు....మణులు వింత వింత రంగుల్లో కళ్ళు మిరుమిట్లు కొలుపుతున్నాయ్.

"ఫ్రెండ్స్! ఈ సారి వస్తువులు అమ్మి డబ్బు తయారు చేయాలని ప్రయత్నించలేదు. ఆ కారణం మీకూ తెలుసు. పోలీసు నిఘా ఎక్కువగా వుంది. అందుకే ఆ గడబిడలు సద్దుమణి గాక డబ్బు చేసుకోవచ్చు," అంటూ అందరికేసి సాభిప్రాయంగా చూశాడు రామ్మూర్తి నాయుడు.

అందరూ సంతోషంగా తలలూపారు.

అదే సమయంలో 'ఢామ్' అన్న శబ్దంతో గెడ విరిగి పడింది.

తలుపుతోసుకుని లోనికడుగు పెట్టాడు ఈరడు.

చేతిలోని కెమెరాను 'క్లిక్' మనిపించాడు.

ఫ్లాష్ కాంతికి కళ్ళు చీకట్లు కమ్మినట్లయ్యాయి.

అందరూ ఉలిక్కిపడ్డారు.

"ఈరడూ...ఇదేం పని..." తేరుకుంటూ అడి

గాడు రామ్మూర్తి, అనుమానంగా ఈరణ్ణి చూస్తూ.

"షటప్! నా పేరు అరుణ్ కుమార్, సి.ఐ.డి.ని, తెలుసా" కఠినంగా అన్నాడు ఈరడు అలియాస్ అరుణ్ కుమార్.

అందరి ముఖాలు మ్లానమయ్యాయి.

"మిస్టర్ రాజేశ్వర్! ప్రాణాలమీద ఆశవుంటే చెయ్యి కదపకు," అంటూ విలాసంగా రివాల్వర్ నూగిస్తూ అడుగులు లోనికి వేశాడు అరుణ్ కుమార్.

బిక్క మొహంతో నిలబడిపోయాడు రాజేశ్వర్.

సన్నగా 'సైరన్' మోతవిన్పించింది.

అరుణ్ కుమార్ మొహం దీపంలా వెలిగింది.

"అదిగో, పోలీసులు మీకోసం సర్వసన్నద్ధులై వస్తున్నారు," అంటూ చిలిపిగా నవ్వాడు.

మరుక్షణంలో—

వూహించనంత వేగంగా మాధవరావు చేతిలోని గాజుగ్లాసు రివ్వుమంటూ దూసుకెళ్ళి, అరుణ్ కుమార్ చేతిలోని రివాల్వర్‌ను ఎగరగొట్టింది. రాజేశ్వర్ ఒక్క సారిగా ముందుకు దుమికి, అరుణ్ కుమార్ గెడ్డం మీద కొట్టాడు. తూలి, వెనక్కి పడ్డాడు అరుణ్ కుమార్. మాధవరావ్ మెహతా ముందుకొచ్చి, కసిగా అరుణ్ కుమార్ డొక్కలో తన్నాడు.

'అమ్మా' అని బాధగా అరిచాడు అరుణ్ కుమార్.

'కమాన్ లెట్స్ గో', అంటూ అట్టపెట్టెలతో సహా బయటికి పరిగెత్తాడు రామ్మూర్తి. అందరూ అనుస రించారు. ఎవరి దృష్టిగూడ, మూలనున్న కెమెరా మీద పడలేదు.

గేటులోపలికి ప్రవేశించింది పోలీస్ వ్యాన్. దుష్ట

చతుష్టయం దాన్ని చూస్తూనే ఉలిక్కిపడి ఇంటి వెనుక వేపు పరిగెత్తారు. పెరటి తలుపులు తెరిచి, అడుగు ముందుకు వెయ్యబోయాడు ఉమాపతి.

మరుక్షణం . . . బాంబు పడ్డట్టుగా అదిరిపడ్డాడు. చటుక్కున చేతిని జేబు వేపు పోనిచ్చాడు. వెడీలు మంటూ గెడ్డం మీద బలమయిన గుద్దు పడింది. 'అబ్బా' అని మూల్గుతూ వెనక్కి విరుచుకు పడబోయాడు. అతన్ని పట్టుకుంటూ, తలుపు వేపు చూసిన మిగతా ముగ్గురూ అదిరిపోయారు. తలుపువద్ద. . .నల్లసూట్‌తో తలమీద హ్యాట్‌తో కుడి చేతిలో రివాల్వర్ నుంచుకుని, ఎడమచేతి పిడికిలి బిగించి నవ్వుతూ నిలబడ్డాడు డిటెక్టివ్ నాగేశ్వర్.

అతని వెనుకే ఐ. జి. పి. చంద్రశేఖరం పదిమంది కానిస్టేబుల్స్‌తో లోపలకు ప్రవేశించాడు.

"కమాన్ ఫ్రెండ్స్ . . . మీకోసమే ఎదురు చూస్తున్నాం," అన్నాడు నాగేశ్వర్ హేళనగా నవ్వుతూ!

నలుగురూ తలలు క్రిందికి వాల్చారు.

"అరెస్ట్ దెమ్. . . ." గంభీరంగా అన్నాడు ఐ. జి. పి. చంద్రశేఖరం.

4

"సుబ్బారావుకు రామ్మూర్తి, మాధవరావు, రాజేశ్వర్, వుమాపతుల మీద అనుమానం వచ్చింది. అందుకే వారిని తరచు కలుసుకొంటూ వారి వద్ద నుండి రహస్యాలు కనుక్కొన్నాడు. స్మగ్లింగ్ కింగ్స్ వారే అని తెలుసుకున్న సుబ్బారావు, రుజువులు సంపాదించ

డానికి వారి వద్దకు వెళ్ళాడు. ఎందుకైనా మంచిదని ముందు జాగ్రత్తగా డైరీలో మనకు ఉపయోగపడే విధంగా; ఇతరులు చదివితే అనుమానం రాని విధంగా ముఠా నాయకుల వివరాలు వ్రాసాడు. . ."అని ఆగాడు డిటెక్టివ్ నాగేశ్వర్.

"మీరెలా కనుక్కున్నారు." ఉత్సాహంగా అడిగాడు సి. ఐ. డి. అరుణ్ కుమార్.

నవ్వుతూ చూశాడు డిటెక్టివ్ నాగేశ్వర్. "డైరీలో రామారావు నిజరూపాలు తెలుసుకోవాలి"అని వ్రాశాడు. 'రామారావు' అనేవారెవ్వరూ అతనికి తెలియదు. ఆ పేరుగల స్నేహితులు లేరు అందులో ఏదో 'కోడ్' ఉందని అప్పుడే అనిపించింది. అతడు ఈమధ్య కలుసుకున్న వారి పేర్లలిస్టును పరీక్షిస్తున్న నాకు అనుమానం వచ్చింది. రామారావ్ ఈక్వల్ టు నాలుగు అని వ్రాసిన వాక్యం చదివితే ఆ పేరులో నలుగురు వ్యక్తుల పేర్లు ఇమిడివున్నాయా అని అనుమానం వేసింది. లిస్టులో వున్న పేర్లతో 'రామారావు'ను కలిపి పరీక్షించి, పరిశీలించి, పరిశోధిస్తే ఈ నలుగురు మహాశయులుబయట పడ్డారు," అంటూ ఆగాడు నాగేశ్వర్ దీర్ఘంగా శ్వాసపీలుస్తూ.

"ఐసీ" అంటూ తలూపాడు ఐ.జి పి. చంద్రశేఖరం.

"ఇంకేముంది ... వారు ఎప్పుడు కలుసుకుంటారా అని కొట్టుమిట్టులాడాను నేను. అరుణ్‌ను పిలిచి ఆ విషయమై తెలుసుకోమన్నాను ప్రతి పదిహేను రోజులకు ఒక్కసారైనా తప్పక కలుసుకుంటారని తెలసింది. అంతేగాదు, వారప్పటికే కలిసి పన్నెండు రోజులైంది. అందుకే వారింట్లో పని చేసే భీమన్నను

బంధించి, వాడి బంధువుగా అరుణ్‌ను మారు వేషంలో పంపించాను. ఏమైనా వివరాలు తెలిస్తే తెలపమన్నాను. అదే విధంగా నలుగురూ కలిసి ప్రైవేట్ రూం ప్రవేశించిన తర్వాత బయటపడి, పబ్లిక్ ఫోన్ నుండి మనకు ఫోన్ చేసి, మనం వెళ్ళేలోపలే వారిని స్మగ్లింగ్ వస్తువులతో పాటు ఫోటో తీశాడు. అరుణ్‌ను దెబ్బతీసి పారిపోయే వాళ్ళను, మనం వెనుక తలుపు వద్దనుంచుని, స్వాగతం పలికి అరెస్టు చేశాం,'' అంటూ నవ్వాడు డిటెక్టివ్ నాగేశ్వర్.

నుదుటిమీద పడ్డ జుట్టును వెనక్కితోశాడు అరుణ్ కుమార్, తలెగరేస్తూ.

"అరుణ్ ఈ కేసులో బాగా పనిచేశాడు. దొంగలను ఐమీన్ స్మగ్లర్స్‌ను రెడ్ హ్యాండెడ్‌గా రుజువులతో బంధించిన క్రెడిట్ అతనిదే . . ." అన్నాడు డిటెక్టివ్ నాగేశ్వర్.

"థాంక్ సార్". .అంటూ క్షణం ఆగి, "థాంక్యూ సర్" అన్నాడు గర్వంగా.

"మహత్తరమయిన తన మేధాసంపత్తి నుపయోగించి, స్మగ్లర్స్ చేతిలో మరణమొందిన సుబ్బారావు, తన విధ్యుక్త ధర్మం కోసం సీక్రెట్ నెంబర్ ఫోర్‌ను అమోఘంగా సృష్టించాడు. వారు పట్టుబడేందుకు కారకుడయ్యాడు," అన్నాడు డిటెక్టివ్ నాగేశ్వర్ గంభీరంగా.

''అతడు ధన్యజీవి" అంటూ నిట్టూర్చాడు ఐ. జి. పి. చంద్రశేఖరం.


ఆ రోజుని
నేను
జీవితంలో
మరిచిపోలేను!

STOP
చంద్ర..

ఈ సంచికలో . . .

కథలు

6. హత్యఒకటి-హంతకులు ముగ్గురు!! — కె. శివరామ్
26. అపూర్వ సహోదరులు — జోకర్.
32. మరణహోమం (నవల) — ఏ. వి. మోహన్రావ్.
86. ఎత్తుకు పై ఎత్తు — M.V.K. మూర్తి.
116. మూడవ ప్రపంచ యుద్ధం — కె. శివరామ్.
160. శవం రాసిన ఉత్తరాలు! — జి. వి. జి.
204. మాయమైన మాలతి — వి. ఎస్. చెన్నూరి.
229 రక్తం చిమ్మిన రాత్రి (సీరియల్) — టెంపోనాధ్

శీర్షికలు

4. చంద్ర కార్టూన్లు.
19. అపరాధ పరిశోధన పోటీ-40.
20 పాఠకుల ప్రశ్నలు?
26 పాఠకుల పరిశోధన పోటీ.
31. గోపి కార్టూన్.
55 మీరే న్యాయ నిర్ణేతలైతే?
81. వింతలు-విపరీతాలు.
106. అంతర్జాతీయ గూఢచారులు.
132 నమ్మలేని నగ్నసత్యాలు.
137. ముఖచిత్ర వ్యాఖ్యల పోటీ.
147. నేరాలు - పరిశోధనలు.
157. మీకు తెలుసా?
176 హమేషా-హంగామా.
216. రచయితతో బాతాఖానీ.
223. రీడర్స్ క్లబ్.
245. క్రైమ్‌లో తమాషాలు.
254. లేఖలు.

— ఇంకా మరెన్నెన్నో ఆకర్షణలు !!!

లకు వజ్రాలను అమ్మినట్టే అమ్మి, వెనకగా నీ రౌడీలను పెట్టి తిరిగి వాటిని సంపాదిస్తున్నావు. ఆ విధంగా ఇప్పటికి చాలా మందిని మోసగించావు. వారిని చంపించావు.

"చాలా మంది యీ వూరు వజ్రాలు కొనడానికి వచ్చి, తిరిగి ఇళ్ళకు చేరక పోవటంతో యీ విషయం పోలీసుల దృష్టిలోనికి వచ్చింది. యీ విషయంలో సహాయం చేయటానికి నన్ను పిలిపించారు. ఆ విషయం గురించి నేను, ఎస్.పి. గారు చర్చించు కుంటుండగా తిరుపతయ్యగారు రావటం, రౌడీల విషయం చెప్పటం జరిగింది.

"ఆ రౌడీలనుబంధించినా వారివెనుకనున్న ముఠా నాయకుడు, ముఠాలోని ఇతర వ్యక్తులు దొరకక పోవచ్చు. అందువలన రాజును ఇచ్చి తిరుపతయ్యగారిని బయటికి పంపించాను. తరువాత వారిని నేను దూరంగా నీడలా అనుసరిస్తూ వచ్చి అన్ని విషయాలు తెలుసు కున్నాను. అలాగే మీ స్థావరం కూడా. తిరిగి వెళ్ళి పోలీసు బలగంతో వచ్చి మీ స్థావరాన్ని ముట్టడించాము. రాజుకు కత్తి దెబ్బ చిన్నగానే తగిలింది. కట్టుకట్టి డాక్టరు పంపించి వేశాడు. అయినా, మోసం ఎంతో కాలం దాగదు. చట్టానికి పట్టుబడక తప్పదు" అని చెప్పాడు కిశోర్. ❁

ఒకరు:-అబ్బో, అబ్బో! మావాడి వెనకాల ఎప్పుడూ గొప్పగొప్ప పోలీసాఫీసర్లు, సి. ఐ. డి. అఫీసర్లు తిరుగు తుంటారు.

మరొకరు:-అయితే, పోలీసు శాఖలో పెద్ద పలుకుబడే వుందన్న మాట. యేం ఉద్యోగం ఏమిటి?

మూడోవ్యక్తి:-గజదొంగ!!

రచయితతో బాతాఖానీ!

ప్రసిద్ధ రొమాంటిక్ డిటెక్టివ్ రచయిత
శ్రీ 'విజయ-బాపినీడు' గారితో పరిచయం.

ప్ర: బాపినీడు గారూ! మీ పూర్తి పేరు తెలుపుతారా?

జ: గుత్తా బాపినీడు చౌదరి.

ప్ర: మరి మీ రచనలకు 'విజయ-బాపినీడు' అని వ్రాస్తారు. కారణం తెలుసుకో వచ్చా?

జ: నా భార్య పేరు విజయ. నేను రచనలు చేసే సమయంలో ఆమె సహకారం వుంటుంది. అందువల్ల 'విజయ-బాపినీడు'గా మా రచనలుసాగుతూ వుంటాయి.

ప్ర: మీ రచనా వ్యాసాంగం ఎప్పుడు మొదలైంది? మీ మొదటి డిటెక్టివ్ నవల పేరేమిటి? అది ఎవరు ప్రచురించారు?

జ: 1952లో. అంటే నేను S.S.L.C. చదివే రోజుల్లో. నా మొదటి డిటెక్టివ్ నవల 'చీర విడిచిన వీర వనిత!, యం. వి. యస్ వారు ప్రచురించారు.

ప్ర: మీ మొదటి నవల ప్రచురించబడి నప్పుడు మీ కెలాంటి అనుభూతులు కల్గాయి. ఇప్పుడు వ్రాసే నవలల మీద ఏలాంటి అనుభూతులు కల్గుతున్నాయి?

జ: యం. వి. యస్ వారు మొదట్లో ఒక నవల పంప

మని వ్రాశారు. నేను వ్రాసిన నవల ప్రచురితం కాబో తోందంటే పట్టలేనిఆనందం కలిగి,ఆఆనందంలో కొత్త నవల మూడు రోజుల్లో వ్రాసి పడేశాను. దాని బాగోగులు కూడా తెలియనంత ఆనందంలో వున్నానప్పుడు. ఇప్పుడు వ్రాస్తుంటే 'రొటీన్' ఫీలింగ్. నిన్న వ్రాశాను. ఇవాళ వ్రాస్తున్నాను. రేపు వ్రాయాలి ఇలా రాయటమే జీవితం గా తయారయింది. అయితే యిది కావాలని కోరు కున్న 'లైన్' గనుక—నిస్పృహా లేదు.

ప్ర: మీరు డిటెక్టివ్ నవలలే వ్రాయటానికి ఏవైనా ప్రత్యేక కారణాలు వున్నాయా? యీ సాహి త్యం పై మీ అభిప్రాయం ఏమిటి?

జ: నేను ఏ నవల వ్రాసినా అందులో యింతో అంతో శృంగారం వుంటుంది. నాకు తెలియకుండానే నా పాత్ర లన్నీ శృంగారం వైపు పరుగూ తీస్తాయి. నిజానికి యీ మధ్యకాలంలో కేవలం 'డిటెక్టివ్ నవల' అంటూ ఏదీ వ్రాయలేదు. వ్రాయలేక పోయాను కూడా. అటు వంటప్పుడు డిటెక్టివ్ నవలలే వ్రాశానని చెప్పి, వాటి ప్రత్యేక కారణాలంటూ వ్రాస్తే 'విజయ—బాపినీడు' రచ నల సంగతి తెలిసిన పాఠకులు నవ్వుతారు.

ఈ సాహిత్యంలో రచయిత, పాఠకుల మెప్పు పొందాలంటే, సాంఘిక రచయిత కన్నా యితగాడు మొనగాడై వుండాలని నా అభిప్రాయం.

ప్ర: మీ జన్మస్థలం ఎక్కడండి?

జ: చాటపర్రు, ఏలూరు తాలూకా, పశ్చిమ గోదావరి జిల్లా.

ప్ర: మీ వయస్సు, విద్యాభ్యాసం, ఉద్యోగం మొదలైన వివరాలు చెప్తారా?

జ: వయస్సు 36. బి.ఎ. డిప్యూటీ పంచాయితీ ఆఫీసరుగా పదేళ్లు పనిచేశాను.

ప్ర: మీకు పిల్లలెందరు? మీ పిల్లలు కూడా మీకు వలెనే పెద్ద డిటెక్టివ్ రచయితలు కావాలని మీరు కోరు కుంటున్నారా?

జ: పిల్లలునలుగురు. నేనుపెద్దడిటెక్టివ్ రచయితను కాదు. నా పిల్లలు నాకంటే మెరుగైతే ఎంతో సంతోషం. కాని వాళ్ళల్లో ఆ లక్షణాలు కనిపించటంలేదు. ముమ్ముందు వారి శక్తి- సామర్ధ్యాలు బయిట పడక పోవని ఆశ!

ప్ర: మీరు యీ మధ్య కొన్ని 'క్రైమ్ చిత్రాలకు కథలు వ్రాశారు. ఆ చిత్రాలన్నీ విజయ వంతమై మీ నిర్మాతలకు బాగా డబ్బు తెచ్చి పెట్టాయని అనుకుంటున్నాను. మీరేమంటారు?

జ: నేను వ్రాసింది కేవలం రెండు చిత్రాలకు మాత్రమే! 'జగత్ జెట్టీలు,' బాగా డబ్బు చేసుకుంది. 'హంతకులు—దేవాంతకులు' పర్వాలేదను కుంటాను.

ప్ర: మీరు చిత్రానికి ఒక కథ వ్రాసేటప్పుడు నిర్మాతకు అవసరమైన పద్ధతిలో కథ వ్రాస్తారా? లేక మీరే ఒక మంచి కథను ఆలోచించి నిర్మాతకు యిస్తారా?

జ: రచయిత యిష్ట ప్రకారం కథ నడపటమనేది— సినిమా ప్రపంచంలో ఏ రచయితకూ అంతగా సాధ్య పడదు. నిర్మాతలు ముందుగానే వారి కథల్లో వుండా ల్సిన మనుష్యులగురించో, కుక్కలుగురించో, గుర్రాల గురించో చెబుతారు. అవన్నీ తీసుకురావాలి. అలా తెస్తేనే సినిమా రచయిత.

ప్ర: కథతోపాటు ఏదైనా చిత్రానికి మాటలు కూడా వ్రాశారా?

జ: లేదు.

ప్ర: కథ, మాటలు— యీ రెంటిలో ఏది వ్రాయటం కష్టమని మీ అభిప్రాయం?

జ: కథ ఒక్కటే వ్రాసేవాడు-- కథ అల్లటం కష్టమని భావిస్తాడు. మాటలు వ్రాసేవాడు- 'కథలో ఏముంది?—మాటల్లోనే వుంది.' అనుకుంటాడు ఎవరి కష్టం వారికి దృష్టిలో వుంటుంది గనుక యిద్దరి భావాలు కరక్టే.

ప్ర: నిర్మాతకు ఆర్థికంగా విజయం సాధించి పెట్టటానికి మీరు, నిర్మాతతో ఏవిధంగా సహకరిస్తారు?

జ: నిజం మాట్లాడాలంటే సినిమారంగంలో పరస్పర సహకారాలు అంతగా కనిపించవు. నేను వ్రాసిన కథకు మంచి పేరు రావాలని రచయిత అనుకోవచ్చు. అందుకు కృషిచేస్తాడు. ఆకృషి ఫలిస్తే-అదే ప్రొడ్యూసర్ కు పరోక్షంగా రచయితనుండి అందిన సహకారం అవుతుంది.

ప్ర: ఇప్పుడు తెలుగులో వస్తున్న క్రైమ్ చిత్రాలపై మీ అభిప్రాయం ఎలావుంది. ఇంకా మంచిచిత్రాలు రావాలని, అందుకు మీరు ఇంకా కృషిచేయాలని అనుకుంటున్నారా?

జ: మనకొస్తున్న క్రైమ్చిత్రాలలో వెరైటీ కనిపించటంలేదు లక్షలు పెట్టి చిత్రాలు తీసేవారు వేరే గనుక—నాలాంటి రచయిత 'మంచిక్రైమ్' అని ఏవేవో ఊహించినంత మాత్రాన ప్రయోజనంలేదు. కృషి అంతకంటే అనవసరం.

ప్ర: మీ డిటెక్టివ్ చంద్రమోహన్, అసిస్టెంట్స

గిరిధర్, సుధలను ఏదైనా చిత్రంలో పరిచయం చేయ బోతున్నారా?

జ: లేదు.

ప్ర: మీకు దెయ్యాలు, భూతాలపై నమ్మక ముందంటాను. ఏమంటారు?

జ: దెయ్యాలను, భూతాలను నేనెప్పుడూ చూడ లేదు. గనుక అవి వున్నాయంటే నమ్మకంలేదు. అయితే నేను దేవుడినికూడా చూడలేదు. కాని దేవుడున్నాడని నా నమ్మకం. కారణం; దేవుడేదైనా సహాయంచేస్తే నేను బాగుపడుతానని ఆశ!

ప్ర: మీరు 'పుట్టుమచ్చల శాస్త్రం' కూడా వ్రాసి నట్లు గుర్తు. అవి ఎంతవరకు కరెక్టు అవుతాయంటారు?

జ: 'పుట్టుమచ్చల శాస్త్రం' నేను మరో పబ్లిషర్ కి వ్రాసివ్వలేదు. నేను వ్రాసి, నేనే అమ్ముకుంటున్నాను గనుక-నన్ను 'కరెక్టా-కాదా?' అని అడిగి ప్రయోజనం ఏమిటి? కరెక్టు కాదని అంటే, నా పుస్తకం ఎలా అమ్ముడవుతుంది?

ప్ర: మీరింతవరకు మొత్తం ఎన్ని డిటెక్టివ్ నవలలు వ్రాశారు? సోషల్స్ కూడా ఏవైనా వ్రాశారా?

జ: 128 డిటెక్టివ్ నవల్సు, 3 సోషల్సు వ్రాశాను.

ప్ర: ప్రస్తుతం మీరు కొత్త నవలలు ఏవీ వ్రాయటం లేనట్లుంది. కారణం ఏమిటి?

జ: ఖాళీలేక.

ప్ర: అన్నట్లు మీరు ఒక సెక్స్ పత్రిక, మరొకటి పిల్లల పత్రిక నడుపుతున్నారు. విభిన్నమైన మూడు సాహిత్యాలను ఏకకాలములో వ్రాస్తున్న మీకృషిని అభి నందిస్తున్నాను. ఆవిధంగా వ్రాయటంలో మీకు ఏవిధమైన

ఇబ్బంది కల్గడంలేదా?

జ: నేను పిల్లల పత్రిక పెడుతున్నాననగానే 'పిల్లలకుకూడా సెక్స్ నేర్పడానికా?', అని కొందరు వేళాకోళం చేసారు. ఆవేళాకోళం చేసినవారంతా 'మా సెక్స్ పత్రిక'ను బాగా మననంచేసినవారై వుంటారని నాకు తెలుసు. లేకపోతే, నా సెక్స్ పవర్ వాళ్ళకేం తెల్సు? 'బొమ్మరిల్లు' ఆ అపహాస్యానికి విరుద్ధంగా బ్రహ్మాండంగా పోతోంది. నేను యిదివరకు వ్రాసిందే గాకుండా-విజయవంతమయ్యేలా ఏదైనా వ్రాయగలను. ఇది గర్వం కావచ్చు. చేతకానిదాన్ని ఒప్పుకునేటప్పుడు, చేతనైనదాన్ని చెప్పుకోవడం తప్పు కాదనుకుంటాను.

ప్ర: మీ అభిమాన రచయితలెవరు?

జ: కొడవటిగంటి కుటుంబరావు, కొమ్మూరి సాంబశివరావు.

ప్ర: మీరు రచయితగా నిలబడడానికి, వృద్ధిలోనికి రావటానికి సహకరించిన వారెవరు?

జ: ఎంతమాత్రం అనుమానంలేని సత్యం. శ్రీశ్యామ దామోదర రెడ్డి.

ప్ర: ఔత్సాహికులైన యువ రచయితలకు మీరిచ్చే సలహా ఏమిటి?

జ: ఎప్పటికీ 'చిన్న రచయితను' అని అనుకోవటం.

టీచర్:—పరీక్ష ఫీజు ఎవరెవరైతే చెల్లించలేదో, వారిని పరీక్షహాలులో కూర్చొని రాయనివ్వరు.

విద్యార్థి:-పర్వాలేదు సార్! నేను నిలబడి రాయగలను.

—చామల సుదర్శన్ రెడ్డి, శాలిగౌరారం.

నరమాంస భక్షకులు

శ్రీభగవాన్

వెన్నెలలో మెరుస్తూ కనిపిస్తున్న రైలుపట్టాలవంక మళ్ళీ ఓసారి చూసాడు స్వామి. చేతి గడియారం వంక చూసుకున్నాడు మరోసారి.

ఇంకో అయిదు నిముషాలలో రావాలి రైలు.

బీడీని ఆఖరిసారిగా పీల్చి, పైజామా జేబులోంచి మరో బీడీతీసి, అంటించి, పాతబీడీ పారేసాడు. బీడీతాగుతూ ఆలోచించసాగాడు.

నాలుగేళ్లుగా ఇలాంటి పని చేస్తున్నాడు. చేస్తూనే వుంటాడు. అది వృత్తిగా మారింది స్వామికి.

రెండు నెలల క్రితం? నవ్వొచ్చింది స్వామికి.

తను నిజంగా చాలా అదృష్టవంతుడు ఆరోజు. తను జీవితంలో కోరుకునే రెండూ దొరికాయి ఆరోజు.

మద్రాస్ ఎక్స్‌ప్రెస్ ఆ రోజు. మరోచోట, ఇక్కడ కాదు.

ఆగిన రైల్లోని ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంటులోకి ఎక్కాడతను.

'ఎ' కేబిన్ తలుపు తెరిచి వుంది. రైలు ఎందుకు ఆగిందో చూద్దామని తెరచినట్లున్నారు.

పంజాబీ ఫేమిలీ. ఇద్దరు ముసలి దంపతులు. ఒక మనుమరాలు. పంజాబీలకి, అందులో సిక్కులకు స్వతహాగా ధైర్యం ఎక్కువని విన్నాడు తను. కాని తనని చూసి బెదిరిపోయారు ముగ్గురూ.

వాళ్ళు తన చేతిలోని పిస్తోలు చూసి, వూపిరిపీల్చడం కూడా మర్చిపోయారు. నిశ్శబ్దంగా వుండిపోయారు, తను చేసే పనిని గమనిస్తూ.

తెరచివున్న సూట్ కేస్‌లో విలువయిన వస్తువులు ఖరీదయిన బట్టలు అన్నీ. వాళ్ళ పక్కనవున్న కేష్

రికార్డర్, ట్రాన్సిస్టర్ సూట్ కేసుతో పడేసి, సూట్ కేస్ అందుకున్నాడు.

అప్పుడు చూసాడు ఆ అమ్మాయిని. మొదట చిన్న పిల్లను కున్నాడు. కాదు గౌనులో వుండటం వల్ల చిన్న పిల్లలాగా కనబడింది. పదిహేనేళ్లుంటాయి. గుండెల మీద ఎత్తుగా వున్న గౌనునిచూడగానే గుర్తొచ్చింది, తను అమ్మాయిల దగ్గరికి వెళ్లి చాలా రోజులయిందని. ఆకలి రేగింది

కూడా తీసుకు వెళ్ళాలి ఆ అమ్మాయిని. ఆ సూట్ కేస్ తో పరిగెత్తలేడు తొందరగా. సూట్ కేస్ లేదా అమ్మాయి.

"ఎంతడబ్బు వుంది?" అడిగాడు ఆ సిక్కుని వచ్చీ రానీ హిందీలో.

మాట్లాడకుండా జేబులోంచి పదిరూపాయలకట్ట తీసి పడేసాడు, తన చేతిలోని పిస్తోలు వంకచూస్తూ.

నోట్లకట్ట అందుకుంటూ గమనించాడు తను.

ఆ వృద్ధుడికి ఓ కాలు లేదు. తళుక్కుమంది ఆలోచన.

"జాగ్రత్త! అరిచారో తుపాకి పేలుస్తాను. ఇద్దరికి కలిపి ఒక గుండు చాలు''

అరవమన్నట్లుగా తల అడ్డంగావూపారు ఇద్దరూ. ఫర్వాలేదు. హిందీ బాగానే వస్తోంది. వాళ్ళకి అర్థమయింది.

సూట్ కేస్ అందుకుని, చటుక్కున గౌనులో వున్న ఆ అందమయిన అమ్మాయి చేయిపట్టుకుని లాగాడు.

అరుస్తుందనుకున్నాడు. అరవలేదు. భయంతో ఒణికిపోతూ నిలుచుంది. ప్చ్! ముగ్గురూ భయస్తులే!!

రెక్క పట్టుకుని ఆ అమ్మాయిని లాగి, సూట్ కేస్‌తో కిందికి దూకాడు. వెంటనే రైలు కంపార్ట్‌మెంట్ లోంచి పడే వెలుతురు మేరదాటి చీకటిలోకి పురికాడు, ఓ చేత్తో సూట్‌కేస్‌తో, మరో చేత్తో ఆ అమ్మాయి నడుం చుట్టూ పట్టుకుని. పిస్తోలు జేబులో వుంది.

తప్పకుండా అరుస్తారు. గొడవచేస్తారు. వెతకడానికి వస్తారు వెనక చాలామంది. పరిగెత్తాలి. టార్చిలైటు వెలుగు పారేమేరదాటి పరిగెత్తాలి.

చాలా దూరం పరిగెత్తి ఆగాడు. వెనక్కి తిరిగి చూసాడు, రైలు కూతవిని. టార్చిలైట్లు కనబడ్డాయి చాలా. రైలు కూత వేయగానే అందరూ రైలు ఎక్కారు. కొద్ది నిముషాలలో రైలు కదిలింది, అంతసేపూ జాటర్ సిగ్నల్ దగ్గర నిలబడ్డ మద్రాస్ ఎక్స్‌ప్రెస్.

ఏడుస్తోందని గ్రహించాడు ఆ అమ్మాయి. చీకటిలో కన్నీళ్లు కనబడకపోయినా ఏక్కిళ్లు వినపడుతున్నాయి.

"ఏడవకు పాపా!"

అనునయంగా భుజం తడుతూ అన్నాడు.

"ఏడువకు. నిన్ను చంపను."

"నన్ను చంపద్దు"

"నేను చెప్పినట్లువింటే చంపను."

"వింటాను,"

"గుడ్. నువు చాలా మంచి పిల్లవి."

అయిదు నిమిషాల తర్వాత దూరంగా రైలు ఇంజన్ హెడ్‌లైట్ కాంతి కనపడింది. కాస్సేపట్లో ఓ గూడ్స్‌బండి వెళ్లిపోయింది. తనకోసం వెదుకుతూ మద్రాస్ ఎక్స్‌ప్రెస్ ఆగివుంటే, గూడ్స్‌వచ్చి దాన్నిగుద్దుకునేదే. బహుశ, అందుకే రైలు ఆగివుండదు.

పట్టాల దగ్గరనుంచి దూరంగా నడిపించుకు వెళ్లాడు ఆ పాపని.

చీకట్లో సరిగ్గా చూడలేకపోయాడు ఆ పాపని. కాని స్పర్శతో చూడగలిగాడు, కంటితో చూడలేక పోయినా.

"ఏం చేస్తున్నావు?" అడిగింది పాప భీతిగా, తను చేసేది గమనించి.

"తమాషా"

"తమాషా వద్దు"

"కావాలి"

"నా కొద్దు"

"పోనీ వద్దులే,చంపెయ్యనా?"

గొంతుచుట్టూ చేతులు బిగించాడు, భయపెట్ట డానికి.

"వద్దు. వద్దు."

ఏడిచింది.

"తమాషా కావాలా? వద్దా ?"

మాట్లాడలేదు.

గొంతుమీద ముద్దుపెట్టు కున్నాడు, తర్వాత ఏం చేసినా అభ్యంతరం చెప్పలేదు ఆ పదిహేనేళ్ల పాప. ఏడు స్తుంది నిశ్శబ్దంగా.

ఒళ్ళంతా తడిమి చూసాడు. గౌను జాగ్రత్తగా విప్పి నేలమీద పడేసి బ్రాసరీ డ్రాయర్ విప్పాడు.

తర్వాత......

మర్నాడు తన ఇంట్లో చూసాడు ఆ పాపని వెలు తురులో. చాలా అందంగా వుంది. ముఖంలోని అమా యకత్వం చూస్తే ముద్దొస్తుంది. పచ్చగా, పండిన నిమ్మ

పండు రంగులో వున్న ఒళ్ళు. అప్పుడే పరిపక్వం చెందు తున్న ఒంట్లోని ఒంపులు.

పులకరించి పోయాడు తను.

మరో పదిహేనురోజులు ఇల్లు కదలలేదు తను. పాపని వదలలేదు. మంచం దిగలేదు. పాప ఏడవని క్షణం లేదుకూడా.

తన దగ్గిర డబ్బయిపోయింది. పాప ఏడుపువిని కొంచెం కొంచెం జాలి కలుగుతోంది.

తీసుకువెళ్ళి వాళ్ళ ఇంటి దగ్గిర వదిలేద్దామను కున్నాడు. తర్వాత తనని గుర్తుపట్టి పట్టిస్తే? డబ్బుకూడా అవసరం ఇప్పుడు.

తనకి తెలిసిన ఓ బ్రోకర్‌కి అప్పచెప్పాడు ఆ పాపని, వెయ్యి రూపాయలు తీసుకుని. అలా చేయ డమే మంచిదనిపించింది తనకి.

అదృష్టం అంటే ఆ విధంగాకలసి రావాలి. ఎంతో ధనవంతుల కూతురు. అటువంటి అమ్మాయి తను పొంద గలడా మళ్ళీ ఈ జన్మలో?

బీడీ చురుక్కుమంది. విసిరేసాడు దూరంగా. దూరంగా రైలు హెడ్‌లైట్ కాంతి కనపడింది. కొద్దిగా వెనక్కి వెళ్ళి దాక్కున్నాడు స్వామి.

హౌరామెయిల్. ఇవాళ ఇంకోచోట. ఎలావుందో తన అదృష్టం చూడాలి. జేబులోని పిస్తోలుతీసి పట్టు కున్నాడు సిద్ధంగా చేతిలో.

ఆ పిస్తోలుకూడా తనదికాదు. ఇది దొరకక మునుపు మామూలు కత్తివాడేవాడు తను.

ఓ రోజు లింక్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేస్తున్న ఓ మిలటరీ ఆఫీసర్ కంపార్ట్‌మెంటులో ఎక్కాడు తను.

కేబిన్ మొత్తానికి అతనొక్కడే.

చేతిలో కత్తితో నిలబడ్డ తనవంక చూసాడు. వెంటనే జేబులోంచి పిస్తోలు తీసాడు.

అదే మొదటిసారి తను పిస్తోలు చూడటం. అంతకు ముందు చూసాడు, ఇంగ్లీష్ సినిమాలలో మాత్రమే— నిజంగా కాదు.

అనాలోచితంగా చేతిలోని కత్తి విసిరాడు తను, బలం అంతా కూడదీసుకుని. కంపార్ట్ మెంట్ లో ఎక్కువ దూరం లేదు తా...ద్దరిమధ్యా. కత్తి ఇంకా లోతుగాదిగ బడేది, దూరం ఎక్కువగా వుంటే.

గుండెల్లో గుచ్చుకుంది కత్తి. వెంటనే తుపాకీ పేల్చాడు అతను. కానీ గురితప్పింది. ఎక్కడో తగిలింది గుండు. బాధవల్ల చెయ్యి అతని స్వాధీనంలో లేదు.

ఒక్క గంతులో అతని మీదపడి, చేతిలోని పిస్తోలు అందుకున్నాడు. వెంటనే వురికాడు బయటకి.

ఆరోజు పిస్తోలుతప్ప మరేం దొరకలేదు. కాని తర్వాత మూడుసార్లు వుపయోగించింది ఆ పిస్తోలు, ముగ్గురి ప్రాణాలు తీయడానికి.

ఆరు గుళ్లు వుంటాయి దాంట్లో. ఒకటి ఆ మిలటరీ ఆఫీసర్ పేల్చేసాడు. ఒకటి పొరపాటున తనచేతిలోనే పేలింది, ఆ పిస్తోలు ఎలా వుపయోగించాలో చూస్తూంటే. మూడు అవసరం వచ్చినప్పుడు వుపయోగించాడు. ఇంక మిగిలింది ఒక్కటే. తర్వాత దాని నిజమయిన వుపయోగం తక్కువ. ఖాళీ పిస్తోలు తోనే బెదిరించాలి.

హౌరా మెయిల్ వచ్చి ఆగింది ముందర. గుడ్. తను అనుకున్నట్లుగానే సిగ్నల్ పనిచేసింది. వెంటనే కంపార్ట్ మెంట్ల పైకి పరిగెత్తాయి కళ్ళు.

థర్డ్ క్లాస్. సెకండ్ క్లాస్. టూటైర్ స్లీపర్. మళ్ళీ థర్డ్ క్లాస్... ఫస్ట్ క్లాస్.

చేతిలో తుపాకి సద్దుకుని ముందుకి పరిగెత్తాడు. కంపార్ట్ మెంట్ తలుపు తోసి చూసాడు. లోపల తాళం వేసి వుంది, తను అనుకున్నట్లుగానే. వెంటనే కిటికీల దగ్గరకి వెళ్ళి చూసాడు. అదృష్టం. తీసి వుంది ఒకటి. కోచ్ కండక్టర్ చూసుకుని వుండడు.

లోపలకి ఎక్కాడు అలవాటు ప్రకారం. అన్ని కేబిన్ తలుపులూ మూసి వున్నాయి. ఓ కేబిన్ దగ్గరకి వెళ్ళి ముని వేళ్ళతో తట్టాడు తలుపుని.

రెండు నిముషాలు తట్టినా జవాబు లేదు.

కొత్తగా పెళ్ళయిన వాళ్ళు లోపల వుండివుండచ్చు అనుకున్నాడు, నవ్వుకుంటూ.

పక్క కేబిన్ తలుపు తెరచుకుంది అకస్మాత్తుగా.

"మీరు!"

ఇరవై పళ్ళతను బయటకి రాబోతూంటే, చేత్తో బలంగా తోసాడు అతన్ని లోపలకి.

"ష్."

చేతిలో పిస్తోలు ఆడిస్తూ, నోటి మీద వేలు వేసుకున్నాడు స్వామి.

పరీక్షగా చూసాడు కేబిన్‌లో. ఓ పదిహేడేళ్ళ అమ్మాయి కూర్చుని ఏదో ఇంగ్లీష్ పుస్తకం చదువుకుంటోంది.

"ఏన్ బేకు?" ఆ యువకుడు అడిగాడు ఖంగారుగా.

చదువుకుంటున్న ఆ అమ్మాయి పుస్తకం మూసేసి చటుక్కున చేతులు ఎత్తింది పైకి.

భయస్థురాలన్న మాట. రెండు నెలల క్రిత

చూసిన పాప గుర్తుకు వచ్చింది. పరీక్షగా చూశాడు ఆ అమ్మాయి వంక. అందంగా వుంది, చక్కటి ఒంపులతో.

"మీరు? ఏన్ బేకు." అడిగాడు ఆ యువకుడు మళ్ళీ.

"బూతులు మాట్లాడక" అన్నాడు స్వామి పక పకా నవ్వి.

వెంటనే ఆ అమ్మాయి వంక చూసి లేవమన్నట్లుగా సౌంజ్ఞ చేశాడు పిస్తోలుతో.

"రైలు కూత వినిపించింది. వెంటనే రైలు కదిలింది. పిస్తోలు వాళ్ళ మీద గురిపెట్టివుంచే బయటకి చూసాడు. రైలు కదులుతోంది. కంపార్ట్ మెంట్ తలుపు దగ్గరకి పరిగెత్తి, తెరచి బయటకి దూకవచ్చు, రైలు వేగం అందుకునే లోపల కాని ఆ అమ్మాయిని చూసాక అలా చేయలేక పోయాడు.

కేబిన్ తలుపు మూసేసాడు వెంటనే, తమ సంభాషణ బయటకి వినపడకుండా. ఎలాగయినా ఆ అమ్మాయిని అనుభవించాలి. ఎలా?

వీణ్ణి కాల్చేస్తే? ఇక అడ్డు పడేవాళ్ళుండరు. కాని పిస్తోలు పేలిన చప్పుడు వినపడుతుంది బాగా. ఎవరయినా వస్తే? ఆ అమ్మాయిని తీసుకుని పారి పోవాలి. ఎలా? రైలు ఆగాలి

గబగబా సూట్ కేస్ వెతకి, విలువయిన వస్తువులు జేబులో.కుక్కుకున్నాడు. ఫ్లాస్క్ లోని హార్లిక్స్ తాగాడు కడుపు నిండా. కిటికీ లోంచి బయటకి విసిరేసాడు ఫ్లాస్క్ పూర్తిగా తాగి. పక్కనే వున్న ఏపిల్ పండు అందుకుని కొరుక్కు తింటూ చూడ సాగాడు ఆ అమ్మాయి వంక.

'ఈ ఏపిల్ పండు నువ్వే' అన్నట్లుగా సౌంజ్ఞ చేసి

మళ్ళీ కొరికాడు పందుని.

అయిదు నిముషాలు గడిచాయి. ఎవరూ కదలలేదు. గుడ్లప్పగించి చూస్తూండి పోయారు ఇద్దరూస్వామి వంక.

ఓ నిర్ణయానికి వచ్చాడు స్వామి. వెంటనే అలారం గొలుసు లాగాడు. కొన్ని నిముషాల తర్వాత ఆగింది రైలు.

"రా, రమ్మని ఇందాకే చెప్పాను."

అర్థం కాలేదు తెలుగు, ఆ కన్నడం అమ్మాయికి.

"రమ్మంటూంటే."

చెయ్యి పట్టుకుని లాగాడు ఆ అమ్మాయిని. కేబిన్ తలుపు కాలితో పక్కకితోసి, బయటకి వచ్చాడు, వెనుగులాడుతున్న ఆ అమ్మాయిని లాక్కుంటూ.

మీదకి దూకాడు ఆ యువకుడు, ధైర్యం చేసి. మీద పడుతున్న ఆ యువకుడి మీదకే గురి పెట్టి వుంది పిస్తోలు. పేల్చాడు ఆఖరి గుండుని.

పెద్దగా కేక పెట్టాడు అతను. పిస్తోలుకి, చేతికీ అంటింది, అతని పొట్టలోంచి కారుతున్న రక్తం.

గబగబా రెండు కాబిన్ తలుపులు తెరచుకున్నాయి. ఇద్దరు మొగవాళ్ళు బయటకి వచ్చారు.

"ఖబర్దార్."

అరిచాడు స్వామి గట్టిగా. అలాంటి పరిస్థితుల్లోనే ఆ మాట వుపయోగిస్తాడు.

అచేతనంగా చూస్తూండి పోయారు, ఆ ఇద్దరూ, స్వామిని, స్వామి చేతిలో పిస్తోలుని, అంటిన రక్తాన్ని, కింద పడివున్న ఆ యువకుడిని, ఆ యువకుడి చెల్లెలిని.

తలుపు వైపు పరిగెత్తాడు, ఆ అమ్మాయిని చేత్తో లాగుతూ. మరో రెండు కేబిన్ తలుపులు తెరచుకున్నాయి,

ఆ అమ్మాయి ఏడుపులు విని.

"ఖబర్దార్"

మళ్ళీ అరచాడు స్వామి. గొంతు చించుకుంటూ. చేతిలోని పిస్తోలు ఝళిపించాడు వాళ్ళ వైపు.

తలుపు తెరచాడు ఒకచేత్తో, ఆ అమ్మాయి నడుం చుట్టూ చేయివేసి.

"నా తోరా. లేక పోతే నిన్నూ కాలుస్తాను."

తలుపు పూర్తిగా తెరచాడు. కటిక చీకటి.

"దిగు."ముందర తను మెట్టు దిగి, ఆ అమ్మాయిని లాగాడు కిందకి. రివ్వున వీస్తోంది చలిగాలి.

"నేను దిగి నిన్ను దింపుతాను. కిందకి దిగక పొయావో, పిస్తోలు పేలుతుంది. చచ్చిపోతావు"

చెప్పి, క్రిందికి దిగాడు స్వామి లెక్కపెట్టుకుంటూ. ఒకటి, రెండు, మూడు, నాలుగో మెట్టు వుండదు. నేల.

అంతే!'కెవ్వు'న భయంకర మయిన కేక. దిక్కులు పిక్కటిల్లే కేక. కేక ఆగి పోయినా ప్రతి ధ్వని ఆగలేదు, కొన్ని క్షణాలదాకా.

ఖంగున చప్పుడు.

పాపం! స్వామి పాపం పండింది. పారి పోవాలనే ఖంగారులో, ఆ అమ్మాయి అందం పిచ్చిలో గమనించ లేదు రైలు ఎక్కడ ఆగిందో. మామూలు పరిస్థితిలో వుంటే గమనించే వాడేమో?

రైలు ఓ నదికి, వెయ్యి గజాలపైనే వున్న ఓ బ్రిడ్జి మీద ఆగివుంది.

అంత పై నుంచి బ్రిడ్జికి కొట్టు కుంటూ నదిలో పడ్డాడు స్వామి. పడక ముందే ప్రాణం పోయింది, తల పగిలి.

కత్తి మాత్రం కొంచెం బరువు తక్కువగా వున్నది. మిగిలిన కత్తులు మాత్రం సమాన బరువును కలిగివున్నాయి

మీకు ఒక త్రాసు ఇవ్వబడినది. తూనికరాళ్ళు వుపయోగించ కుండా ఆ తొమ్మిది కత్తులలో ఏకత్తి బరువు తక్కువగావున్నదో మీరు కనుక్కోవాలి. కాని ఒకషరతు. త్రాసుని రెండుమార్లు కన్నా ఎక్కువ వుపయోగించ కూడదు.

ఆలోచించండి. మీరు ఏవిధంగా తూచితే, ఆ తొమ్మిది కత్తులలో బరువు తక్కువగల కత్తి తెలుస్తుందో?

—యం. వి. కె. మూర్తి, వరంగల్.

పోటీ నెం. 14 [జవాబులు]

(1) నేడే గోపీ హత్య

(2) 8162(+−×÷ ప్రకారం)

(3) బంగారయ్య చేయించిన 5 వుంగరాల బరువులు విడివిడిగా—15, 8, 4, 2, 1 తులాలు.

పై సమాధానం ప్రకారం కరెక్టుగా వ్రాసిన వారి పేర్లు ఇవి:

1. చిల్లర ప్రభాకర రాయశర్మ, సికింద్రాబాదు. 2. జోకర్, విజయనగరం. 3. డి. వెంకట రాజేశం, కల్వ శ్రీరాంపురం. 4. రాణిశ్రీ కామేశ్వరి, సీత, విజయవాడ. 5. కోనేనాగవెంకట ఆంజనేయులు, ఏలూరు. 6. బి. శ్యామలాగాంధీ, భీమవరం. 7. ఏ. ఎస్. జి. శర్మ, విజయనగరం. 8. కురుమద్దాలి విజయలక్ష్మి విజయవాడ. 9. గోపాలరావు చౌధరి విజయవాడ. 10. బి. సింగయ్య, హైద్రాబాదు. 11. విజయాసత్యమూర్తి. విజయవాడ. 12. కె. సురేంద్రబాబు, బొంబాయి.

పోలవరపు
ఆనందరావు

"ఆనంద్ గారూ! జీవితంలో అనేక దెబ్బలు తగులు తుంటాయ్. కొందరు వాటిని తట్టుకో గలరు. నాకా శక్తి లేదు. అందుకే మీ దగ్గరకు వచ్చాను."

చెప్పటం ఆపి, డిటెక్టివ్ ఆనంద్ మొహంలోకి చూశాడు ధర్మారావు.

"చెప్పండి" ప్రోత్సహించాడు ఆనంద్.

"నా పేరు ధర్మారావ్ మీకు తెలుసుగదా! నా భార్య కాంతమ్మ, నా కొడుకు రమేష్ నిన్నటి నుండి కనబడటంలేదు. వివరంగా చెబుతాను.

"నా కొడుకు రమేష్ నిన్న కాలేజీకి వెళ్ళాడు. నేను సాధారణంగా పదింటికే షాప్‌కు వెళ్ళిపోతాను. మరలా సాయంకాలం ఆరింటికి గాని ఇంటికిరాను. నిన్న కూడా మామూలుగానే ఆరింటికి ఇంటికి వచ్చేసరికి తాళం పెట్టి ఉంది. రమేష్ ఐదింటికల్లా ఇంటికి చేరుకుంటాడు. పోతే నా భార్య ఎక్కడికీ వెళ్ళదు! ఇద్దరూ ఏమైపోయారా అని ఆలోచించి బుర్ర పగలకొట్టుకోవటం ఇష్టంలేక ఇద్దరూ కలిసి చుట్టాలింటికి వెళ్ళి ఉంటారని సరి పెట్టు కున్నాను. కాని, పొద్దున్న కూడా రాకపోవటం వలన భయమేసి అంతా వెదికాను. ఎక్కడా కనబడలేదు. ఇద్ద రిలో ఒకరు మాయమైతే ఏదైనా అనుకోవచ్చు! ఇద్దరూ కలసి మాయమయ్యారు. నేను మధ్యకుటుంబీకుడిని. నేను నడుపుతున్న డ్రింక్ షాప్ కూడా ఏమంత వృద్ధిలోకి రాలేదు కాబట్టి, మీ ఫీజు ఎక్కువగా ఇచ్చుకోలేను."

చెప్పటం ముగించాడు.

"మీ షాప్ ఎక్కడుంది?" ఆనంద్ అడిగాడు.

"బిసెంట్ రోడ్డులో"

"అన్నట్టు, మీ అబ్బాయి ఏ కాలేజీ?"

"వాడు పి.యు.సి. తప్పాడు. అందువలన ట్యుటోరియల్ కాలేజీలో చేర్పించాను. ప్రయివేటుగా చదవరా అంటే నా భార్య వద్దని దానిలోనే చేర్పించింది. ఇప్పుడేమో వాడు కనబడటంలేదు"

ఆయన మొహంలోని బాధ స్పష్టంగా కనబడతోంది.

"సరే! ట్యుటోరియల్ కాలేజీ అడ్రస్, మీ ఇంటి అడ్రస్ ఇచ్చి వెళ్ళండి. మేం పరిశోధించగలిగినంత పరిశోధిస్తాము. ఆ పైన విధి!"

ధర్మారావు అడ్రస్‌లు చెప్పి భారంగా బయటకు కదిలాడు.

"రవీ! నువ్వు ఈ ట్యుటోరియల్ కాలేజీకి వెళ్ళి ఏమైనా విషయాలు తెలుస్తాయేమో ఆరా తీసి, నాకు ఫోన్ చెయ్యి?"

అప్పటివరకూ 'అపరాధ పరిశోధన' చదువుతున్న రవీ, ఆనంద్ మాటలు వినగానే పుస్తకాన్ని జేబులో కుక్కుకుంటూ బయటకు పరుగెత్తాడు.

* * *

"మీకు రమేష్ తెలుసా?" అడిగాడు రవి అక్కడ నిలబడిఉన్న ఇద్దరు విద్యార్థులను."

"ఏ క్లాస్?" ఇద్దరిలో ఒకడు అడిగాడు.

"పి.యు.సి."

"ఎలా ఉంటాడు?" రెండోవాడు అడిగాడు.

"ఎర్రగా, అయిదడుగుల ఎత్తు, పద్దెనిమిదేళ్ళుంటాయి."

"అయితే మాకు తెలీదు'' అన్నారు వాళ్ళిద్దరూ.

రవికి వాళ్ళను తన్నాలనిపించేంతటి కోపం వచ్చింది. తమాయించుకుని ప్రిన్సిపాల్ రూమ్ వద్దకు

వెళ్ళాడు. రూమ్ ముందు స్టూల్ మీద కూర్చున్న ప్యూన్‌ని అడిగాడు.

"ప్రిన్సిపాల్ గారిని చూడాలి" చెప్పాడు ప్యూన్‌తో.

వాడు లోపలకు వెళ్ళి వచ్చి, వెళ్ళమన్నట్లుగా తలుపుల వైపు చూపించాడు. మెల్లిగా లోపలకు అడుగు పెట్టాడు. ఎదురుగా సుమారు ముప్పయి అయిదేళ్ళు, కొంచెం లావుగా, నల్లగా ఉన్న వ్యక్తి చైర్‌లో కూర్చుని సిగరెట్ పొగను రింగులు రింగులుగా వదులుతున్నాడు. రవిని చూడగానే కూర్చోమని కుర్చీ చూపించాడు. రవి నమస్కారం చేసి కూర్చున్నాడు

"మీ రెందుకు వచ్చారో తెలుపుతారా?" రవి వైపు చూస్తూ అడిగాడు ప్రిన్సిపాల్.

"తప్పకుండా మీ కాలేజీలో పి.యు.సి. చదువుతున్న రమేష్ అనే కుర్రాడు నిన్న ఇంటికి రాలేదట? దయచేసి అతన్ని గురించి మీకు తెలిసినదంతా చెబితే సంతోషిస్తాను." జేబులోంచి సిగరెట్ తీస్తూ అడిగాడు.

"రమేష్ కనబడటంలేదా? అరె, చాలా మంచివాడు. బాగా చదువుతాడు. కాకపోతే కొంచెం రౌడీయిజం ఉంది. రెండు మూడు సార్లు ఈ కాలేజీ దగ్గరే గొడవలు జరిగాయి."

"అయితే నిన్న కాలేజీకి వచ్చాడా?" పొగను ముక్కులోంచి వదులుతూ అడిగాడు రవి.

"రాలేదనుకుంటా. అయినా అటెండెన్స్ రిజిస్టర్‌లో చూద్దాం"

కుర్చీలోంచి లేచి, బీరువాలో వరుసగా పెట్టబడి ఉన్న రిజిస్టర్‌ని వెదికి ఒక దానిని పట్టుకొచ్చి చూసి,

"నిన్న ఇంటర్వెల్ వరకూ ప్రజెంట్ ఉంది. ఆ తరువాత లేదు." రిజిస్టర్ మూస్తూ చెప్పాడు ప్రిన్సిపాల్.

"థాంక్స్! వస్తానండి!" చెప్పి బయటకు వచ్చే సాడు. టైమ్ చూసాడు. నాలుగూ ఇరవై అయింది.

ప్రిన్సిపాల్ ఈశ్వరరావు చెప్పింది రవికి అంత తృప్తికరంగా తోచలేదు. క్లాసులు జరిగే చోటుకు వెళ్ళి పి.యు.సి. క్లాస్ ఎక్కడుందో కనుక్కొని వెళ్ళాడు. లెక్చరర్ ఏదో పాఠం చెబుతున్నాడు. క్లాస్‌లోకి వెళ్ళి ముందు బెంచీలో కూర్చున్న అబ్బాయిని బయటకు రమ్మన్నాడు. క్లాస్‌లోని వాళ్ళందరూ రవివైపు విచిత్రంగా చూస్తున్నారు.

రవి పిలిచిన కుర్రాడు బెదురు చూపులు చూస్తూ బయటకు వచ్చాడు.

"బాబూ! నీకు రమేష్ తెలుసా?"

"ఆఁ"

"నిన్న కాలేజీకి వచ్చాడా? సరిగ్గా జ్ఞాపకం చేసుకుని చెప్పు!"

"వచ్చాడు. ఇంటర్వెల్‌కు ముందు ప్రిన్సిపాల్ గారు పిలిపించారు. ఆ తర్వాత మాకెవ్వరికి కనబడలేదు. మరలా వచ్చాడేమో కాని మేమంతా బయటకు వెళ్ళిపోయాం" చెప్పాడు కుర్రాడు.

రవి ఆ కుర్రాడికి థాంక్స్ చెప్పి, రోడ్డు మీదికి వచ్చాడు.

"అసలు రమేష్ ఎలా మాయమయ్యాడు? ఆతను రౌడీ అని ప్రిన్సిపాల్ చెప్పాడు. ఒకవేళ ఎవరైనా విరోధులు ఎత్తుకెళ్ళారా? నిన్న ప్రిన్సిపాల్ తన రూమ్‌కు పిలిచాడని క్లాస్ కుర్రాడు చెప్పాడు. కాని తను మొదట

రమేష్ గురించి అడిగినప్పుడు రిజిస్టర్ చూసి చెప్పాడు. నిజంగా ప్రిన్సిపాల్ పిలిపించినట్లయితే వచ్చాడో రాలేదో చెప్ప గలిగి ఉండే వాడు కదా? విరోధులు గనుక ఎత్తు కెళ్ళినట్లయితే మరి వాళ్ళ అమ్మ సంగతేమిటి? ఇద్దరిని ఒకేసారి మాయం చేసారా?

రవి ఒక నిశ్చయానికి రాలేక పోతున్నాడు. ఆనంద్ గారికి ఫోన్ చేసి సలహా అడుగుదామని ఫోన్ కోసం చుట్టు ప్రక్కలకు చూశాడు.

ఎదురుగ్గా హోటల్లో ఉంది! గబ గబా అటువైపు నడిచాడు.

ఇంటికి రెండు సార్లు రింగ్ చేసినా ఎవరూ ఫోన్ తీయలేదు. ఆనంద్ లేడు! ఎక్కడికెళ్ళి ఉంటాడు? ఏమో.

సర్వర్ కు కాఫీ తీసుకు రమ్మని చెప్పి, రోడ్డు వైపు చూస్తున్నాడు.

సర్వర్ తెచ్చిన కాఫీ త్రాగి బిల్లు చెల్లించి కిల్లీకొట్టు దగ్గరకు వెళ్ళి ఒక ప్యాకెట్ బర్కిలీ తీసుకున్నాడు. ఏదో ఆలోచన వచ్చింది.

"నీ పేరేమిటి?" అడిగాడు కిల్లీకొట్టులో కూర్చున్న వ్యక్తిని.

"సోమయ్య బాబూ!" అన్నాడు చిల్లర డబ్బులు తీస్తూ.

"చూడు సోమయ్యా! ఆ ఎదురుగా నున్న కాలేజీ లోని పిల్లలకు అప్పు పెడుతుంటావా?"

"చాలా మంది అప్పు తీసుకెళ్తుంటారు బాబూ! కాని, దానిని తీర్చేవారు కొద్ది మందే."

"సరేగాని సోమయ్యా! నీకు రమేష్ తెలుసా? ఎర్రగా ఉంటాడు. అతను నీకేమైన అప్పు పెట్టాడా?"

జేబులో చెయ్యి పెడుతూ అడిగాడు రవి.

చాలా మంది పిల్లలు అప్పులు చెయ్యటం, వాళ్ళ తల్లి దండ్రులు వచ్చి తీర్చటం ఇది సహజంగా జరిగే పనే? ఇది కూడా అలాంటి బాపతే అయి ఉంటుంది.

"అవును బాబూ! రూపాయిన్నర ఇవ్వాలి?" రవి జేబు వంక ఆశగా చూస్తూ చెప్పాడు.

"ఇస్తాలేగాని, నిన్న రమేష్ కనబడ్డాడా?"

"ఆఁ!"

"ఎక్కడ?" హుషారుగా అడిగాడు రవి.

"నిన్న మూడున్నర ప్రాంతంలో ఆకు పచ్చని రంగు కారులో ఎక్కి వెళ్ళాడు"

"ప్రక్కనే ఎవరైనా ఉన్నారా?"

"ముగ్గురున్నారు. కారులో ఒకడున్నాడు."

"అంటే బయట కలుసు కున్నారా?"

"ఎక్కడో తెలీదు కాని, రమేష్, మిగతా ముగ్గురు నవ్వుకుంటూ అదుగో, ఆఇంటి ముందున్న కారు వద్దకు వచ్చి, అందులో ఎక్కి వెళ్ళి పోయారు."

"అది ఎలాంటి కారు?"

"నాకు పేర్లు తెలీవు. అదుగో దూరంగా వస్తోందే, నల్ల రంగు కారు. అలాగే ఉంటుంది."

అంబాసిడర్ కారుని చూపించాడు.

రవి జేబులోంచి రూపాయిన్నర తీసి వాడికిచ్చి, మరో రెండు రూపాయలు తీసాడు.

"ఇదుగో! ఈ డబ్బు దగ్గరుంచుకుని మరలా నీకు ఆ కారు కనబడితే ఈ నంబర్ కు ఫోన్ చెయ్యి, రెండు రూపాయల మీద ఫోన్ నంబర్ వేసి సోమయ్య కిచ్చాడు.

"అలాగే బాబూ!" అంటూ సోమయ్య రెండు

రూపాయల కాగితాన్ని జేబులో కుక్కు కున్నాడు.

రవికి ఇక ఏమి చెయ్యాలో తోచక ఇంటికి బయలు దేరాడు.

* * *

రవి బయటకు వెళ్ళి పోగానే డిటెక్టివ్ ఆనంద్ ధర్మారావు గురించి ఆలోచిస్తూ కూర్చున్నాడు. ఫోన్ మ్రోగింది. అందుకున్నాడు.

"హల్లో... ఆనంద్ గారేనా! మీరు వెంటనే మా ఇంటికి రావాలి! దయచేసి శ్రమ అనుకోవద్దు .... థాంక్స్!" అవతలది ధర్మారావు కంఠం.

ఆనంద్ రిసీవర్ పెట్టేసి కారు వద్దకు నడిచాడు. పది నిముషాల్లో కారు ధర్మారావు ఇంటి ముందు ఆగింది.

ఇల్లు అంత పెద్దదేమీ కాదు. ముఖ ద్వారం కూడా చిన్న దే!లోపలకు నడిచాడు. ధర్మారావు,ఆనంద్ ని చూడ గానే కుర్చీ వేసాడు.

"మీరు నన్ను ఇంత అర్జంటుగా పిలిపించటం ఎందుకో చెబుతారా?" అడిగాడు ఆనంద్.

"ఏమీలేదు. మీరి కేసుని వదిలిపెట్ట వచ్చు! నేను అనవసరంగా కంగారు పడ్డాను. మిమ్మల్ని శ్రమ పెట్టి నందుకు ఫీజు ఇదుగోండి!"

జేబులోంచి మూడు పదులు తీస్తూ, అన్నాడు ధర్మారావు.

"అయితే మీ భార్యా కొడుకు వచ్చేసారన్న మాట!" ధర్మారావు మొహంలోకి చూస్తూ అన్నాడు

"ఇప్పుడే చూపిస్తాను. కాంతం...కాంతం...." గట్టిగా అరిచాడు.

సమాధానంగా ఒకామె లోపలి గది నుండి వయ్యా

రంగా నడుచుకుంటూ వచ్చింది.

"ఈమె నా భార్య కాంతమ్మ!" పరిచయం చేసాడు ధర్మారావ్.

ఆనంద్ కాంతమ్మను బాగా పరిశీలించాడు. మనిషి కొంచెం అందంగానే ఉంది. వయస్సు సుమారు ముప్ఫయి రెండేళ్ళుంటాయి.

"నిన్న మీరు హఠాత్తుగా ఎక్కడి కెళ్ళారు?" పరిశీలించటం ఆపి అడిగాడు ఆనంద్.

"ఇప్పటి వరకూ ఈయన గారితో చెప్పలేక చచ్చాను. అయినా అసలిలా చెప్పకుండా వెళ్ళి పోవటం నా కర్మ!

ధర్మారావ్ భార్య వైపు ఉరిమి చూశాడు.

"నేను నిన్న మధ్యాహ్నం మా అక్కయ్యగారింటికి వెళ్ళాను. ఇంత హఠాత్తుగా ఎందుకు వెళ్ళానంటారా, వాళ్ళ ఇల్లు కాలిపోయిందని నాకు నిన్న మధ్యాహ్నం లెటర్ వచ్చింది. తీరా వెళ్ళే సరికి అక్కడ ఏ ఇల్లు కాలి పోలేదు. ఎవడో ఏడిపించ టానికి రాసుంటాడని ఈరోజు బయలుదేరి వచ్చాను."

"ఏ ఊరు?"

"కైకలూరు."

"మరి మీ అబ్బాయి సంగతేమిటి?"

"అదా.... వాడు నిన్న [illegible] మద్రాసు వెడతానన్నాడు. అందుకని ఓ పంద రూపాయలు వాళ్ళ నాన్నగారికి తెలీకుండా ఇచ్చాను. తరువాత చెబుదా మనుకున్నాను. ఈ లోపుగా నేను కైకలూరు వెళ్ళ వలసి వచ్చింది."

"అయితే మీ కొడుకు మద్రాసు వెళ్ళి పోయా

డంటరా?"

"తప్పకుండా. ఈ పాటికి వాళ్ళ బాబాయితో కలిసి ఏ సినిమా హాల్లోనో ఉంటాడు.

"గుడ్ లక్! అనుకోకుండా కేసు విడి పోయింది. పోతే, ఇందులో నేను పరిశోధించింది ఏమీలేదు. కాబట్టి ఫీజు అనవసరం. వస్తా!"

ఆనంద్ లేచాడు.

"మీకు చాలా శ్రమ ఇచ్చాము. అయామ్ వెరీ సారి!" ధర్మారావు బాధగా అన్నాడు.

"నెవర్ మైండ్!" ఆనంద్ కారు ఎక్కి స్టార్టు చేసాడు.

పోస్ట్ ఆఫీస్ ముందు కారాపి దిగాడు.

ఎదురుగా అప్పుడే వచ్చిన పోస్ట్‌మేన్ నిలబడి ఉన్నాడు.

"సూర్యా రావు పేటకు ఉత్తరాలు ఇచ్చేది మీరేనా?" అడిగాడా వ్యక్తిని.

ఆ వ్యక్తి ఆనంద్ వైపు విచిత్రంగా చూస్తూ, "యస్ సార్! మీరెవరు?" అడిగాడు.

"నేను ఓ ప్రయివేట్ డిటెక్టివ్ ని." అంటూ ధర్మా రావ్ అడ్రస్ ని చెప్పి "నిన్న ఏమయిన లెటర్ వచ్చిందా" అడిగాడు.

పోస్ట్ మేన్ కొంచెంసేపు ఆలోచించి, "రాలేదండి!" చెప్పాడు

"నమ్మకంగా చెప్పగలరా?" అడిగాడు.

"ఓ. ఎందుకంటే ఆ ఇంటికి చుట్టు ప్రక్కలనున్న పది ఇళ్ళకు కూడా లెటర్స్ రాలేదు. నేను సైకిల్ దిగ లేదు కూడా" దృఢంగా చెప్పాడు పోస్ట్ మేన్.

ఆనంద్ అతనికి 'థాంక్స్' చెప్పి, సరాసరి ఇంటికి బయలు దేరాడు.

* * *

రవి ఇంటికి వచ్చి ఆనంద్ కోసం చూచాడు. లేడు! ఏమయ్యాడా అని ఆలోచిస్తూ, అప్పటి వరకూ తాను సేకరించిన విషయాలను లెటర్ పాడ్ మీద వ్రాసి, తరువాత ఏం చెయ్యాలోనని ఆలోచించేంతలో ఫోన్ మ్రోగింది.

"సార్! నేను చెప్పిన కారు ఇప్పుడు హోటల్ ముందే ఉన్నది మీరు త్వరగా రావాలి!" అవతల నుండి కిళ్లీ కొట్టువాడు ఆదుర్దగా చెప్పాడు.

"సరే! ముందు దాని నెంబరెంతో చెప్పు!"

రవి వాడు చెప్పిన నంబర్‌ని లెటర్ పాడ్ మీదవేసి, రిసీవర్ పెట్టేసాడు స్కూటర్‌ని బయటకు తీసాడు. ఐదు నిముషాలలో కిళ్ళీకొట్టును చేరుకున్నాడు. గ్రీన్ కలర్ అంబాసిడర్ హోటల్ ముందు ఆగి ఉంది. దానిలో ముగ్గురు వ్యక్తులున్నారు. ఒకడు బాక్ సీట్లో, ఇద్దరు ఫ్రంట్ సీట్లో కూర్చున్నారు. రవి స్కూటర్‌ని ఎలక్ట్రిక్ పోల్ ప్రక్కగా ఆపి, వాళ్ళ కారు బయలు దేరటం కోసం చూస్తూ నిలుచున్నాడు.

మరో పావు గంటలో హోటల్ నుండి ఇద్దరువచ్చి, బాక్ సీట్లో కూర్చున్నారు. కారు ముందుకు కదిలింది. స్కూటర్ దాకి వెనకనే వందగజాల దూరంలో వెంబడించ సాగింది.

పది నిముషాలకు కారు ఓ గేట్‌లోకి తిరిగింది. కారునుండి దిగిన ఐదుగురూ లోపలకు వెళ్ళిపోయారు. రవి స్కూటర్‌ని ఆ బిల్డింగ్‌కు కొంచెం దూరంగాఆపాడు.

'అది ఎవరి ఇల్లు? రమేష్‌ను ఆ ఇంట్లోనే దాచారా? వీళ్ళకి రమేష్‌కి సంబంధం ఏమిటి?' రవి ఆలోచిస్తూ అక్కడే ఉన్న బడ్డీకొట్టు దగ్గరకు వచ్చి, అగ్గిపెట్టె ఒకటి కొన్నాడు.

"ఆ బిల్డింగ్ ఎవరిది?" ఎదురుగా ఉన్న ఇల్లును చూపిస్తూ, అడిగాడు రవి.

బడ్డీకొట్టులో ఉన్న వ్యక్తి రవిని ఒకసారి ఎగాదిగా చూసి,

"రాజ్యలక్ష్మిగారిది!" చెప్పాడు.

ప్రతీ ఇంట్లో కూడా మగవాడి పేరు ప్రసిద్ధితో ఉంటుంది. అలాంటిది వీడు ఆడదాని పేరు చెపుతాడేమిటి?

"ఆమెకు భర్త లేడా?" అడిగాడు అనుమానంగా.

"భర్తలున్నారు బాబూ!"

రవి ఉలిక్కిపడ్డాడు. ఏమిటి? 'భర్తలు' అని బహు వచనం పలుకుతున్నాడు?

"ఏంతమం దేమిటి?"

"నేను లెక్క పెట్టలేదు బాబూ! నగరంలో డబ్బున్న ప్రతివాడూ ఆమె భర్తే!" చిల్లర ఇస్తూ అన్నాడు.

రవి వాటిని జేబులో వేసుకుంటూ గేటు వైపు చూశాడు. ఎవ్వరూ లేరు. స్కూటర్‌ని బడ్డీకొట్టు ప్రక్కనే పెట్టి మెల్లిగా గేట్ వైపు కదిలాడు.

ముందు గది తలుపులు వేసి ఉన్నాయి. చెవులు పెట్టి విన్నాడు. ఏమీ వినపడలేదు. మెల్లిగా తలుపులను తోసాడు. తెర్చుకున్నాయి. లోపల ట్యూబ్‌లైట్ వెలుగుతోంది. రవి ఒక్కక్షణం ఆలోచించాడు.

వెళ్ళాలా? వద్దా?

ముందుకే కదిలాడు. ఎందుకైనా మంచిదని జేబులో నున్న పుస్తకాన్ని తీసాడు. టేబుల్ మీద పెట్టి అటూ ఇటూ చూశాడు. ఒక ప్రక్కగా మెట్లున్నాయి. శబ్దం కాకుండా ఒక్కొక్క మెట్టే ఎక్కుతూ పైకి చేరుకున్నాడు. అక్కడ కూడా ఎవ్వరూ లేరు!

"మిస్టర్, శబ్దం చేయకుండా ఆ గదిలోకి నడు!" మెల్లిగా వినిపించిందో గొంతు.

రవి గబుక్కున వెనుక్కు తిరిగాడు. మెట్లమీద రివాల్వర్ పట్టుకొని నిలుచున్నాడో వ్యక్తి. రవి అతన్ని తేలికగా గుర్తుపట్టాడు. ఇందాక కారులో డ్రైవింగ్ సీట్ ప్రక్కనే కూర్చున్న వ్యక్తి.

రవి మాట్లాడకుండా గది తలుపులు తోసుకుని లోపలకు వెళ్ళి నిలబడ్డాడు. ఆ వ్యక్తి బయటనుంచి తలుపులు వేసి తాళం పెట్టాడు.

రవికి లోపల అంతా చీకటిగా ఉంది. తాను తెలిసి తెలిసి శత్రువుల ఇంటిలోకి అడుగు పెట్టాడు. తనని వాళ్ళు చాలా తేలికగానే గుర్తు పట్టారు. రమేష్‌ని కూడా ఈ ఇంట్లోనే దాచి పెట్టారా? ఆనంద్ ఈ పాటికి ఇంటికి చేరుకుని ఉంటాడా? రాజ్యలక్ష్మి సంగతేవిటి? తను ఇక్కడనుంచి తప్పించుకోవటానికి అవకాశముంటుందా?

ఆలోచనలు ఆపి లైట్‌స్విచ్ కోసం వెదికాడు. తేలిగ్గానే కనబడింది. మరు క్షణం ట్యూబులైటు ఆ గదిని ప్రకాశవంతంగా చేసింది. రవి గదిని పరిశీలనగా చూశాడు సింపుల్‌గానే ఉంది. మంచం ఒకటి, దాని మీద ఎత్తయిన పరుపు, రెండు దిండ్లు, బ్లూకలర్ దుప్పటి ఉన్నాయి. ఇంకొక ప్రక్కగా కుర్చీ ఒకటి, మరొక మూలగా ఒక

బల్ల మీద టెలిఫోన్ ఉన్నాయి. గోడలకు... ఫోన్, మ్రోగింది.

ఫోన్ తనకేనా ? రవి మెల్లిగా ఎత్తాడు.

"హాలో మిస్టర్ రవి?" అవతల నుండి వినిపించింది ఆడదాని గొంతు!

"యస్ మేడమ్"

"రవీ! నువ్వు రెండు రోజుల వరకూ మా అతిథిగా ఉండక తప్పదు. ఆ తరువాత నిన్నేం చేస్తామో మేం చెప్పలేం. ఇప్పుడే ఆ విషయం చెప్పి నీ మనస్సుని బాధ పెట్టడం మాకంతగా ఇష్టం లేదు. దయచేసి ఈ రెండు రోజులూ గొడవ చేయకుండా ఆ రూమ్‌లోనే పడుండు! ఆ తరువాత నీ వెక్కడో? మే మెక్కడో... ఎవ్వరికీ తెలీదు..."

"నాకు తెలుసు" రవి మధ్యలో అందుకున్నాడు.

"చెప్పు !"

"నీవు పోలీస్ స్టేషన్‌లో. నేను ఇంట్లో"

"పటప్!" అవతల ఫోన్ పెట్టేసిన శబ్దం!

రవి చేసేదిలేక ఫోన్ పెట్టేసి, మంచం మీద కూర్చున్నాడు టైమ్ చూశాడు. ఐదునిముషాలు తక్కువ ఆరయింది. పగలంతా తిరగటం వలన కళ్ళు మూతలు పడుతున్నాయి. కళ్ళు మూసుకుని మంచం మీద అలాగే పడుకున్నాడు.

* * *

"చంద్రశేఖర్! కాస్త నీ సహాయం కావాలి!" కూర్చుంటూ అడిగాడు ఆనంద్.

"ఏమిటది?" చంద్రశేఖర్ ముందుకు వంగుతూ ప్రశ్నించాడు.

ఆనంద్ మొదటి నుంచి జరిగినదంతా చెప్పి, "ఈ నెంబరుగల కారు ఎవరిదో ఇనఫర్మేషన్ కావాలి!"

"అలాగే!" అంటూ సార్జంట్‌ని పిలిచి కారు నెంబరు ఇచ్చి పంపాడు.

"అయితే ఇప్పుడు రవి ఎక్కడుండి ఉంటాడు?" చంద్రశేఖర్ అడిగాడు.

"కరెక్టుగా చెప్పలేం. శత్రువుల చేతికి చిక్కి ఉంటాడని ఊహించటానికి అవకాశముంది. ముఖ్యంగా మనం ధర్మారావ్ మీద నిఘా వేయాలి! వాళ్ళ ద్దరి పరిస్థితి అనుమానంగా ఉంది. ప్రస్తుతం ఈ నెంబరు తప్పితే శత్రువుల ఉనికి తెలిసే అవకాశం లేదు ఇదైనా నిలుస్తుందని నాకు నమ్మకం లేదు."

"ఎందుకని ?"

"నెంబర్ ప్లేట్ మార్చవచ్చు. తీరా మనం పరిశోధనలోకి దిగేసరికి లాయర్‌దో, డాక్టర్‌దో అయి కూర్చుంటుంది."

"సరే! మనం ఒక పని చేద్దాం! మీరు ఆ నెంబర్ గల అడ్రస్‌కు వెళ్ళిపరిశోధించండి. నేను!ధర్మారావ్ ఇంటి మీద నిఘా వేయించుతాను."

ఇంతలో సార్జంట్ సత్యం వచ్చాడు.

"సార్! ఈ నెంబర్ గల కారు కాంట్రాక్టర్ శేషగిరిరావుది!" అడ్రస్ చెప్పాడు.

"ఐనా సరే. మిస్టర్ చంద్రశేఖర్! నేను శేషగిరి రావు ఇంటికి వెడతాను. నీవు నీ ప్రయత్నం చెయ్యి! వస్తాను!"

* * *

శేషగిరిరావు ఇల్లును చేరటానికి సరిగ్గా అరగంట

పట్టింది. గేట్ ముందు ఎవ్వరూ లేరు. కారుని సరాసరి లోపలకు పోనిచ్చాడు.

ముందు హాల్లోకి ప్రవేశించగానే నౌకరు వచ్చి విజిటర్స్ రూమ్ చూపించాడు. ఐదు నిముషాలలో శేష గిరిరావు అక్కడకు వచ్చాడు. ఇద్దరూ ఒకరి నొకరు పరి చయం చేసుకున్నారు.

"మీ పేరు ప్రఖ్యాతులు గురించి చాలా కథలు విన్నాను" శేషగిరిరావు ఫ్రిజిడైర్ నుండి కోకాకోలా బాటిల్స్ తీస్తూ అన్నాడు.

ఆనంద్ చిరునవ్వు నవ్వి "మీరు నాగురించి కథలను మాత్రమే విన్నారు నేను మీ శక్తి సామర్థ్యాలను రోజూ కళ్ళారా చూస్తున్నాను" తమాషాగా అన్నాడు ఆనంద్.

శేషగిరి ముహంలో రంగులు మారాయి.

"అంటే మీ ఉద్దేశ్యం?" కొంచెం తీవ్రంగానే అడి గాడు.

"ఆఁ! ఏమీ లేదు. మీచేత నిర్మించ బడిన బిల్డింగ్స్‌ని హోటల్స్‌ని రోజూ నేను చూస్తూనే ఉంటాను" అన్నాడు.

శేషగిరి తేలికగా ఊపిరి పీల్చుకుని, "నాతో ఏం అవసరం వచ్చింది?" బాటిల్ ను ఆనంద్‌కు అందిస్తూ అడి గాడు.

"నిన్న ప్రొద్దుటి నుండి మీ కారు ఏ ఏ ప్రదేశాల కెళ్ళిందో ఇన్ ఫర్ మేషన్ కావాలి. నిజంచెబితే సంతోషి స్తాను."

"నా కారుని నా ఇష్టం వచ్చిన ప్రదేశానికి నడుపు కుంటాను దానితో మీకేం అవసరం?"

"శేషగిరిరావుగారూ! ఒక కేసు విషయంలో మీ

కారునంబరు బయట పడింది. నా అనుమానాన్ని తీర్చుకుందామని వచ్చాను. అందుకు మీరు అవకాశం కల్పించక పోతే వెళ్ళి ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖరుని పంపుతాను. అతను అధికారంగా అడిగితే అప్పుడు బాగుంటుంది కదూ!"

ఆనంద్ బాటిల్‌ను టేబిల్ మీద పెట్టి లేచి నిలబడ్డాడు.

"మిస్టర్ ఆనంద్! మీరు త్వరపడే మనిషిలా కనబడుతున్నారు. నాకు ఎవరు అడిగినా ఒకటే! నిన్న ఎనిమిదింటికి కారుని మా తమ్ముడింటికి పంపాము. అక్కడనుంచి పదింటికి బయలు దేరి గుంటూరు వెళ్ళి సాయంకాలం వచ్చింది. ఇక ఈ రోజు ఎక్కడికీ వెళ్ళలేదు." చెప్పాడు శేషగిరి.

"మీకారు ఈ రోజు పోర్టికోలో ఉన్నదనటానికి విట్నెస్ ఏమైనా ఉందా?"

"చూచే మనుష్యులు ఉంటే చెప్పగలరు కాని చూచిన పోర్టికో ఏం చెబుతుంది?"

"ఆల్ రైట్! నేను వస్తాను" ఆనంద్ బయలు దేరటానికి సిద్ధమయ్యాడు.

"ఈ సారి నాతో అవసరం రాదనుకుంటా!" గూఢార్థంగా అన్నాడు శేషగిరి.

"అది ఆ పెరుమాళ్ళకే ఎరుక!" అంటూ ఆనంద్ బయటకు వచ్చేసాడు. టైమ్ చూశాడు. పదిన్నర అయింది.

గ్రీన్ కలర్ అంబాసిడర్ పోర్టికోలో నిద్రపోతోంది. ఆనంద్ దానిని చూస్తూ జేబులోంచి చిక్‌లెట్ తీసి గబగబా నమిలి వెడుతూ, ఎవరూ చూడకుండా గబుక్కున బాక్ డోర్ హాండిల్‌కు అడుగు భాగాన అతికించేశాడు. గేట్ వద్దనున్న వాచ్ మెన్ గేట్ తీసాడు. కారుని బయ

టకు పోనిచ్చాడు. ట్రాఫిక్ ఎక్కువగా లేక పోవటం వలన ఇరవై అయిదు నిముషాలలో. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాడు. ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ ఎవరితోనో ఫోన్‌లో మాట్లాడుతున్నాడు.

ఆనంద్ వెళ్ళి ఎదురుగా నున్న కుర్చీలో కూర్చు న్నాడు.

చంద్రశేఖర్ ఫోన్ పెట్టేసి, ఆనంద్ వైపుకు తిరిగాడు.

"ఏమైన రిజల్ట్ కనబడిందా?" అడిగాడు ఇనస్పె క్టర్.

"అనుకున్నంత లభించలేదు. ధర్మారావ్ ఇంటికి ఎవరిని పంపించావు?"

"సార్జంట్ సత్యాన్ని పంపించాను. ఇప్పుడు అతనే ఫోన్ చేశాడు. ధర్మారావ్ ఇంటికి కారు వచ్చి, భార్యా భర్త లిద్దరినీ తీసుకుని వెళ్ళిందట! కారు నెంబరు సరిగ్గా కనబడటం లేదట! తాను దానిని వెంబడిస్తున్నాడని చెప్పాడు."

"సరే! నేను ధర్మారావ్ ఇంటికి వెళ్ళి ఇన్‌ఫర్మేషన్ ఏమైనా దొరుకుతుందేమో ప్రయత్నిస్తాను. నువ్వు ఎవరినైనా శేషగిరిరావు ఇంటికి పంపు!"

ఆనంద్ బయటకు దూకి కారు స్టార్టు చేశాడు.

పది నిముషాల్లో కారుని ధర్మారావు ఇంటికి నాలు గిళ్ళ ఇవతల ఆపి నడుస్తూ ఇంటి ముందుకు చేరుకున్నాడు. చుట్టు ప్రక్కల ఇళ్ళల్లో వాళ్ళందరూ నిద్రపోయినటు గుర్తుగా బెడ్‌లైట్స్ వెలుగుతున్నాయి.

ధర్మారావ్ ఇంటి ముందు చిన్న పిట్టగోడొకటి ఉంది. ఒక్క ఎగురులో ఆవరణలోకి ప్రవేశించాడు. స్ట్రీట్

లైట్ రెండిళ్ళకు అవతల ఉండటం వలన కొంచెం వెలుతురు వస్తోంది. జేబులోంచి రెండు తాళలు తీసాడు. మొదటి తాళానికే వచ్చేసింది. మెల్లిగా తలుపులు తెరిచి మళ్ళీ మూసేశాడు. లైట్ వేసాడు. అన్ని వస్తువులు తాను పగలు చూచిన స్థానంలోనే ఉన్నాయి

బీరువా తాళాలు దానికే ఉన్నాయి. తలుపులు తెరిచాడు. అంతా ఖాళీగా ఉంది. డ్రాయరు చూశాడు. ఏవో కొన్ని పుస్తకాలు ఉన్నాయి. కవర్స్ పైన రమేష్ పేరు ఉంది. వాటి వలన ప్రయోజనం లేదనుకుంటూనే పుస్తకాల్ని తిరగేశాడు. బోటనీ గైడ్‌లో ఓ రశీదు దొరికింది. పరీక్షగా చదివాడు. శ్రీకాంత్ స్టూడియో అని ఉంది. మొత్తం మూడు ఫోటోలకు ఐదు రూపాయలు అడ్వాన్సుగా చెల్లించ బడింది.

'ఎవరివా ఫోటోలు?' ఆలోచిస్తూ రశీదుని పాకెట్‌లో పెట్టుకున్నాడు.మిగతా పుస్తకాలన్నీ శ్రద్ధగా వెదికాడు. ఇంక ఏమీ కనబడలేదు.

బీరువాలోని సామాను అంతా ఏమయినట్లు?ఇక్కడ నుండి మకాం ఎత్తేసారు. మరి ఈ మిగిలిన సామాను సంగతేమిటి? అంత త్వరగా పరుగెత్త వలసిన అవసరం ఏం వచ్చింది? అసలు ఆ కారు ఎవరిది? బీదవాడిని అని చెప్పుకునే ధర్మారావ్ కారులో అంత త్వరగా ఎలా వెళ్ళగలిగాడు? కారుని సార్జంటు సత్యం వెంబడించ గలిగాడా? అసలు కేసు అంతా గందరగోళంగా ఉంది. కాంతమ్మ లెటర్ సంగతి అబద్ధం ఎందుకు చెప్పింది. అంత అవసరం ఏమొచ్చింది? కొడుకు నిజంగానే మద్రాసు వెళ్ళాడా? నిన్న కనబడకుండా వెళ్ళిన కాంతమ్మ ఈ రోజు ప్రత్యక్షమవడానికి వేరే కారణాలు ఏమైనా ఉన్నాయో? మొగు

అపరాధ పరిశోధన పోటీ–43 [ఫలితాలు]

ఫిబ్రవరి'72 నెల "అపరాధ పరిశోధన"లో నిర్వహించబడిన 'అపరాధ పరిశోధన పోటీ–43' కి సరియైన సమాధానాలు.

1. పశ్చిమ పాకిస్తాన్. 2. అర్ధనగ్న నృత్యాలు. 3. ఎన్.ఆర్.నంది. 4. ఎర్రతేలు. 5. అత్యయికపరిస్థితి.

పై జవాబుల ప్రకారం ఇద్దరు ఆల్ కరెక్టుగా పంపారు. వీరికి మే '72 నుండి సంవత్సరం పాటు 'అపరాధ పరిశోధన' సచిత్ర డిటెక్టివ్ మాసపత్రిక ఉచితంగా పంపబడుతుంది. లేదా ఆ సొమ్ముకు సరిపడే ఇతర పుస్తకములు పంపగోరితే, ఈ నెల 15 వ తేదీలోగా ఆ విషయం మాకు తెలియజేయ గోర్తాం.

(1) శ్రీ కె. అంబాదాస్,
సెంట్రల్ డిటెక్టివ్ ట్రైనింగ్ స్కూల్,
ఇంటలిజెన్స్ బ్యూరో (యం. ఎచ్.ఎ.)
గవర్నమెంట్ ఆఫ్ ఇండియా,
5-8-342, చిరాగలీలైన్
హైదరాబాదు.

(2) శ్రీ యం. సత్యనారాయణ రావు,
[బ్రాంచ్ పోస్టుమాస్టరు]
మాల్యవంతం–పోస్టు,
ధర్మవరం––తాలూకా,
అనంతపురం––జిల్లా.

డికి తెలియకుండా వెళ్ళేంతటి రాచకార్యాలు ఏము న్నాయి?

ఈ ఫోటోలు సంగతి కనుక్కోవాలి! ఈ పాటికి స్టూడియో క్లోజ్ చేసి ఉంటారు. ఈ రాత్రికే ఈ ఫోటోలు ఏమిటో చూడాలి! 'రెసిడెన్స్ ఆఫ్ శ్రీకాంత్ స్టూడియో' ఎక్కడుందో ట్రై చేయాలి!

తీవ్రంగా ఆలోచిస్తున్న ఆనంద్ ఒక్కసారిగా ఉలిక్కి పడ్డాడు.

బయట పిట్టగోడ దూకిన శబ్దం!

ఆనంద్ ఇక ఆలస్యం చేయదల్చుకోలేదు. ఒక్క దూకులో స్విచ్ బోర్డు దగ్గరకు వెళ్ళి ఆఫ్ చేశాడు. అంతా గాఢాంధకారం!రివాల్వర్ నిగట్టిగా పట్టుకున్నాడు. బయట అడుగుల చప్పుడు ఆగిపోయింది.

"లోపలకు ఎవడో వెళ్ళినట్లున్నాడు?" ఒకడి గొంతు వినబడింది.

"అవును. తలుపు తీసి వున్నాయి కదా! వాడు దొంగ కావచ్చు-డిటెక్టివ్ కావచ్చు!వాడి దగ్గర ఆయుధ మేదయినా ఉండవచ్చు! కాబట్టి మనం గుడ్డిగా లోపలకు ప్రవేశించటం అంత మంచిది కాదనుకుంటాను" ఇంకొకడి గొంతు వినపడింది.

ఆనంద్ కి ఏం చేయాలో అర్థంకాకుండా పోతోంది. ముందు తాను ఇక్కడ నుండి బయట పడాలి! బయట ఎంత మంది ఉన్నారో తెలియటం లేదు. వాళ్ళ కళ్ళు గప్పి బయట పడటానికి ఒకటే దారి ఉంది. కనీసం వెనుక మార్గమైనా లేదు. ముందు వాళ్ళు లోపలకు రావాలి! బయటే కూర్చున్నారంటే వేసుకున్న ప్లాన్ పాడయి పోతుంది.

పది నిముషాలు గడిచి పోయాయి.

బయట ఉన్న వాళ్ళకు విసుగు పుడుతోంది.

"లోపల ఎవ్వరూ ఉండి ఉండరు. ఆ ధర్మారావ్ గాడు తొందరలో తలుపు తాళం వేయటం మర్చిపోయి ఉంటాడు. అంతేకాక, లోపల ఎవరయినా ఉన్నట్లయితే మనం ఏమీ అంత చేతకాని వాళ్ళం కాదు. నలుగురం నాలుగు తన్నినా ఎంతటి బలవంతుడయినా పడిపోవాలి! పదండి!" ఇంకొకడి గొంతు వినబడింది.

ఆనంద్ గబుక్కున రివాల్వర్‌ని బల్బు కేసి గురి పెట్టాడు. ఠప్ మంటూ పగిలి పోయింది. అది సైలెన్సర్ అమర్చ బడినది కాబట్టి ధ్వని రాలేదు.

తలుపు తీయ బోయిన వాడు సందేహిస్తూ అక్కడే ఆగి పోయాడు.

"ఏమయింది?" విసుగ్గా అడిగాడొకడు.

"లోపల ఏదో శబ్దమయింది" చెప్పాడు.

"ని మొహం! నీలాంటి పిరికి వాళ్ళు, ఉండబట్టే మన ముఠాలు నాశనమయి పోతున్నాయి. అంత ధైర్యం లేకపోతే నువ్విక్కడే ఉండు" కోపంగా అంటూ తలుపు తీసుకుని లోపలకు ప్రవేశించాడు.

తమ అనుచరుడు ప్రవేశించగానే మిగతావాళ్ళుగూడా మెల్లిగా లోపలకు వచ్చారు. స్విచ్ కోసం వెదుకుతూ తలో మూలకు నడిచారు.

అప్పటి వరకూ తలుపు ప్రక్కనే ఉన్న ఆనంద్ మెరుపులా బయటకు దూకి గొళ్ళెం పెట్టాడు. లోపల నుండి తలుపుల్ని బాదుతున్నారు ఆనంద్ గబగబా లాక్ చేసి, మళ్ళీ గోడ దూకాడు. మెయిన్ రోడ్డు దగ్గరకు చేరుకున్నాడు. టెలిఫోన్ బూత్‌లోకి వెళ్ళి చంద్రశేఖర్‌కు

ఫోన్ చేసి, కారు ఎక్కాడు. కారు ముందుకు పరుగెత్తింది.

*　　*　　*

సార్జంట్ సత్యం టైమ్ చూశాడు. కరెక్టుగా పది న్నర అయింది. అప్పుడే తాను వచ్చి నలభై నిముషా లయింది. ఇంత వరకూ ఎలాంటి ఇన్ ఫర్ మేషన్ అంద లేదు. ఆనంద్ అనుమానించినట్లు నిజంగా ధర్మారావ్ అలాంటివాడేనా? అయితే ముందు ఆనంద్ దగ్గరకు ఎందుకు వెళ్ళాడు?

ఆలోచిస్తూన్న సత్యంకు కారు శబ్దం వినబడింది. అటు తిరిగి చూశాడు. అంబాసిడర్! గ్రీన్ కలర్ అయి ఉంటుంది. సరిగ్గా కనబడ్డం లేదు. ధర్మారావ్ ఇంటి ముందు ఆగింది. సత్యం గబుక్కున ప్రక్కనే ఉన్న టెలిఫోన్ బూత్‌లోకి దూకి, ఇన్‌స్పెక్టర్‌కి ఫోన్ చేసి, చక చకా జరిగింది చెప్పి ఫోన్ పెట్టి, బయటకు వచ్చాడు. అంబాసి డర్ కదిలింది ఒక్క దూకులో జీప్, కూడా దాని వెంటపడింది.

ఎందుకో చాలా కంగారుగా పరుగెడుతున్నారు. జీప్ వెంబడిస్తోందని అనుమానం కలుగలేదు కాబోలు అనుకున్నాడు సత్యం.

అంబాసిడర్ బందరు రోడ్డు మీదుగా పోతోంది. పావు గంటలో పటమట కూడా దాటింది.

సత్యం ఆశ్చర్యపోయాడు. అంబాసిడర్ మామూలు స్పీడులోనే పోతోంది. ఊరు దాటి పోయింది. కారు హెడ్ లైట్స్ తప్ప అంతా గాఢాంధకారం!

మరో మైలు వెనక్కు పరుగెత్తింది.

పరుగెత్తుతున్న అంబాసిడర్ ఒక్కసారిగా ఆగి పోయింది. హెడ్ లైట్స్ ఆరిపోయాయి. సత్యం ఫర్లాంగు దూరంలో చెట్టు క్రిందగా జీప్‌ను ఆపాడు. తను కూడా

హెడ్‌లైట్స్ తీసేసాడు. అంతా చీకటి! ఏం చేయాలా అని ఆలోచించసాగాడు.

అంబాసిడర్ అకారణంగా ఎందుకు ఆగిపోయింది? తాను వెంబడిస్తున్నట్లు కనిపెట్టారు. అయితే ఫైటింగ్‌కు రాలేదే! దొంగ దెబ్బ తీస్తారేమో! ఈ ఆలోచన రాగానే బ్యాటరీలైట్‌ను తీసుకుని జీప్ దిగి రోడ్డు మీదకు వచ్చాడు. ఇందాక క్లియర్‌గా కనిపించిన అంబాసిడర్ ఇప్పుడు చీకటిలో అదృశ్యమైంది! తాను ఎలాగైనా అంబాసిడర్ దగ్గరకు చేరుకోవాలి! నడిచి వెళ్ళటం ప్రమాదకరం! మార్గం కోసం ఆలోచిస్తున్న సత్యంకు దూరానఏదోలైట్ కనబడుతోంది. అది విజయవాడ నుండి వచ్చే ఏ లారియో కావచ్చు! అతని ఆలోచన నిజమయింది. లారీ వెలుగులో జీప్ ఆగిపోయి ఉండటం గమనించి డ్రైవర్ లారీని ఆపి, సత్యాన్ని పిలిచాడు.

"చెడిపోయిందా సార్?" అడిగాడు.

"అవును ఇప్పుడు బాగు చెయ్యటం కదరదు! దూరాన ఆగి ఉన్న కారు ప్రక్కగా మెల్లిగా పోనివ్వు!" అంటూ గబగబా పైకి ఎక్కేసాడు. లారీ కదిలింది.

సత్యంకు అప్పుడు తెలిసి వచ్చింది తాను చేసిన తప్పేమిటో! విజయవాడ నుండి లోడ్ లేని లారీ రావటమేమిటి?

సత్యం తేరుకునే లోపలే అప్పటి వరకూ గోతాల క్రిందున్న మనుష్యులు బటన్‌నైఫ్స్ తీసి నిలబడ్డారు. లారీ అంబాసిడర్ ప్రక్కగా ఆగింది. సత్యం కారు లోపలకు చూచే లోపలే తల మీద పెద్ద దెబ్బ పడింది. ఒక్క కేక పెట్టి, వెనక్కు ఒరిగి పోయాడు సార్జంట్ సత్యం!

* * *

గాఢ నిద్రలో నున్న రవికి గబుక్కున మెలుకువ వచ్చింది. రెండు నిముషాల వరకూ అంతా అయోమయంగా ఉంది. తరువాత మెల్లిగా ఒక్కొక్కటే గుర్తుకు వచ్చాయి. అత్రుతగా టైమ్ చూశాడు.

పన్నెండున్నర అయింది.

ఆకలిగా ఉంది.కడుపులోని ప్రేవులు ఉండ చుట్టుకు పోతున్నాయి. ఏం చేయటానికీ పాలుపోక నీరసంగా టెలిఫోన్ వైపు అడుగులు వేసాడు.

ప్రయోజనం లేదు! తాను చెప్పేది అంతా వాళ్ళు విని కనెక్షన్ తీసి వేస్తారు. వాళ్ళేమీ అంత తెలివి తక్కువ వాళ్ళు కారు, తనను ఫోన్ అరేంజ్ చేసిన రూమ్‌లో బంధించటానికి! తానింతసేపూ నిద్ర పోయాడు. ఆనంద్ ఈ పాటికి ఏం చేస్తుంటాడో! బహుశా, తనను విడిపించే ప్రయత్నాలు చేస్తూండ వచ్చు!

ఆలోచిస్తున్న రవికి రూమ్ తాళం తీస్తున్న అలికిడి అయింది. మంచం మీద నుండి లేచి నిల్చున్నాడు. ఆ పాటికే ముగ్గురు బలవంతులైన వ్యక్తులు రివాల్వర్స్‌తో లోపలకు వచ్చారు. నాలుగోవాడు పొడవాటి తాడొకటి తీసుకొచ్చి, రవిని పెడరెక్కలు విరిచి కట్టేసాడు.

"పద"మన్నట్లు రివాల్వర్‌తో సైగచేశారు ఇద్దరు. చేసేదిలేక బయటకు నడిచాడు. నాలుగవ వాడు ముందుండి దారి తీస్తున్నాడు. ఐదుగురు మెట్లుదిగి పెద్ద హాలును చేరుకున్నారు.

ఆ హాలులో ఒక ప్రక్కగా పెద్ద ట్రంకు పెట్టె ఉంది. దాని ప్రక్కనే స్థంభానికి ఒక వ్యక్తి కట్టి వేయబడి ఉన్నాడు. హాలు మధ్యలో సోఫాలో కొన్ని విస్కీ

బాటిల్స్, జీడి పప్పు చెల్లా చెదురుగా పడి ఉన్నాయి. ఇంకొక ప్రక్క గోడకు హంటర్ వ్రేలాడుతోంది. దాని ప్రక్కనే రకరకాల జంతువుల తలకాయలు మట్టితో చేసినవి తగిలించి ఉన్నాయి. సోఫాకు కొంచెం దూరంలో, ఎదురుగా నాలుగు కుర్చీలు ఎడం ఎడంగా వేసి ఉన్నాయి.

ఇద్దరు వ్యక్తులు రవిని హాలుకు మరొక ప్రక్కనున్న స్థంభానికి కట్టేసారు. రవి తనలాగే బంధించ బడిన వ్యక్తి వైపు పరికించి చూశాడు. రవి అతనిని గుర్తు పట్టాడు.

ధర్మారావ్ !!

ఇతని వలనే కేసు బిగిన్ అయింది. ఇతని వలనే తాను చిక్కుల్లో పడ్డాడు. అలాంటి ధర్మారావ్ తనలాగే నిస్సహాయంగా బంధించ బడి ఉన్నాడు. ధర్మారావ్‌ని వాళ్ళు ఎందుకు బంధించారో అర్థం కావటంలేదు—అనుకున్నాడు రవి.

పది నిముషాలు మెల్లిగా నడిచాయి.

తెల్లటి ట్యూబ్ లైట్స్ కాంతిలో, నల్లగా మెరిసిపోతున్న ముసుగు వేసుకున్న వ్యక్తి హాలులోకి వచ్చాడు. కళ్ళకున్న గంతల్లోంచి అతని నిప్పు రవ్వల్లాంటి కళ్ళు మెరుస్తున్నాయి. రవి వైపొక సారి క్రూరంగా చూసి, వికృతంగా నవ్వుతూ సోఫాలో కూర్చున్నాడు.

రవివైపు తిరిగి ఏదో అనబోయేంతలో హాలులోకి ఒకడు వచ్చి ముసుగు మనిషి దగ్గరగా వెళ్ళి ఏదో గొణిగాడు. ముసుగు మనిషి ఇంకా వికృతంగా నవ్వుతూ, "సరే! వాడిని కూడా లాక్కురండి!" ఆజ్ఞాపించాడు.

మరు నిముషంలో స్పృహ తప్పి పడున్న సార్జంట్ సత్యాన్ని తెచ్చి, సోఫా ప్రక్కనే పడుకో బెట్టాడు.

రవి, ముసుగు మనిషినే చూస్తున్నాడు.

"నన్ను గురించి సస్పెన్స్‌తో నీ బుర్ర పగలగొట్టుకోకు! బుల్లెట్ లాంటి కుర్రాడివి ! ఈనాడు నా రివాల్వర్ బుల్లెట్‌కు బలి కావల్సి వచ్చింది. ప్చ్! విధి!" అంటూ ముసుగు మనిషి రివాల్వర్ తీశాడు.

రెండు నిముషాలు గడిచాయి.

రవికి భయం పట్టుకుంది. ఈ ముసుగు మనిషి నిజంగా అన్నంత పనీ చేస్తే తానీ విధంగా మరణించితే, తాను ఇన్నాళ్ళు బ్రతికిన బ్రతుక్కి అర్థం ఏముంటుంది? ఆనంద్ చేతిలో చచ్చిపోవాలనుకునే తన కోరిక ఇలా బుగ్గి అయిపోవాల్సిందేనా?

మరో రెండు నిముషాలు గడిచాయి.

ముసుగు మనిషి వికృతంగా నవ్వుతూ, "చివరిసారిగా మీ మీ ఇష్టదైవాలను ప్రార్థించుకోండి." అంటూ ట్రిగ్గర్ మీద వేలు బిగించాడు.

రవికి బ్రతికి బయట పడతాననే ఆశ సన్నగిల్లుతోంది.

ఒక్క నిముషం గడిచి పోయింది.

రవి కళ్ళు మూసుకున్నాడు. ఆనంద్ కళ్ళల్లో కనబడుతున్నాడు. భారంగా నిట్టూర్చాడు.

"బాస్! మీరు చెప్పిన విధంగా ఫోటో స్టూడియో వద్ద కాపలా కాసి, డిటెక్టివ్ ఆనంద్‌ని, ఫోటోలతో సహా తీసుకు వచ్చాం!" అని వినిపించింది.

రవి అదిరే గుండెలతో గబుక్కున కళ్ళు విప్పాడు.

ఇద్దరు రివాల్వర్స్ పట్టుకుని ఆనంద్‌కు ఇరువైపులా నిలబడి ఉన్నారు.

"గుడ్! ఇందాకటి నుంచి తోడు లేకుండా ఎలా

వెళ్ళటమా అని మీ అసిస్టెంట్, అతన్ని మీ నుండి వేరు చేస్తున్నానే అని నేను ఒకటే బాధ పడిపోతున్నాము. మీరు వచ్చి లైన్ క్లియర్ చేశారు." నవ్వాడు బాస్.

"మిస్టర్! ఈ కేసు యొక్క స్వరూపం నాకు అంతా తెలిసి పోయింది ప్రస్తుతానికి నువ్వు ఎవరో కూడా నాకు తెలుసు. పోతే ఇందాకటి నుంచి పైకి పంపిస్తానని వాగుతున్నావే, అది నీ తరం కాదు" కవ్వించాడు ఆనంద్.

"నాన్ సెన్స్! మీ డిటెక్టివ్స్‌కి ఉన్న రోగమే ఇది! తాము చావబోతున్నామని తెలిసి కూడా, చివరి క్షణాల్లో చావంటే భయం లేని వాళ్ళలా వాగుతారు" అన్నాడు కోపంగా.

"నీకు చేతనయితే ప్రయత్నించు" ఆనంద్ గంభీరంగా అన్నాడు.

ముసుగు వ్యక్తి వికటాట్టహాసంచేస్తూ, ట్రిగ్గర్ నొక్క బోయాడు.

అప్పటి వరకూ స్పృహ రానట్టు నటిస్తూ, ప్రతిదీ గమనిస్తున్న సార్జంట్ సత్యం. ఆనంద్ తనకు సైగ చేయటంతో రెండుకాళ్ళు ఎత్తి, ముసుగు మనిషి చేతిలోనున్న రివాల్వర్‌ని బలంగా తన్నాడు.

అనుకోని ఈ హఠాత్పరిణామానికి అందరూ విస్తుపోయి నిల్చున్నారు

ముసుగు మనిషి చేతిలో నుండి ఎగిరిన రివాల్వర్‌ని ఆనంద్ పట్టుకుని ముసుగు మనిషికి గురి పెట్టాడు అతని కిరువైపులా ఉన్న వాళ్ళు దగ్గరకు రాబోయారు.

"మర్యాదగా మీ ఆయుధాలు క్రింద పెట్టండి!

లేదా, మీకు ధారాళంగా డబ్బు ఇచ్చే మీ బాస్ ఈ టితో గోవిందా!" పరిహాసంగా అన్నాడు డిటెక్టివ్.

అందరూ తమతమ ఆయుధాలను మెల్లిగా క్రిందకు జార విడిచారు.

"మిస్టర్! తెలివి అనేది నీ సొత్తు కాదు. ఇంద్రా కట్నించీ నువ్వు వేలిన నీ పేలాపనను నేనీ క్షణంలో నిజం చేయగలను. నీ రూపం ఇక్కడున్న వాళ్ళందరికి ఒక్క సారి చూపించు!" రివాల్వర్‌ని ఊపుతూ అడిగాడు ఆనంద్

"మిస్టర్ ఆనంద్! ఇప్పుడు మీరు చెప్పారే, తెలివి ఒకరి సొత్తు కాదు, నిజమే! కాబట్టి, మీరు బుద్ధిగా రివాల్వర్‌ని వదిలేసి చేతులెత్తి నిలుచోండి!"

గుమ్మం వద్ద రాజ్యలక్ష్మి రివాల్వర్‌ని ఆనంద్‌కి గురి పెట్టి విలాసంగా నవ్వింది. ఆనంద్ క్షణంపాటు నివ్వెరపోయి రివాల్వర్‌ని వదిలేసాడు. రాజ్యలక్ష్మితో పాటు మరో ఇద్దరు ముసుగు మనుషులు లోపలకు వచ్చారు.

"ఆలస్యం చేసిన కొద్దీ వీళ్ళతో ప్రమాదం! త్వరగా ఒకొక్కళ్ళనూ కాల్చెయ్యి" రాజ్యలక్ష్మి రివాల్వర్‌ని బాస్‌కు అందించింది.

"అవును నిజమే! నేను ఇంద్రాకట్నించీ చాలా ఆలస్యం చేశాను." అన్న గంభీరమైన గొంతు వినబడింది. అందరూ ఉలిక్కిపడి ద్వారం వైపు తిరిగారు.

పిస్టల్‌ని కుడిచేత్తో పట్టుకుని రివాల్వర్‌ని ఎడంచేత్తో పట్టుకుని గుమ్మం దగ్గర నిలబడి ఉన్నాడు డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ చంద్రశేఖర్ !!

రాజ్యలక్ష్మి మొహం పాలిపోయింది.

పోలీసులు ఆ గదిలోకి దూకి అందరిని బంధించే

సారు. డిటెక్టివ్ ఆనంద్ బాస్ దగ్గరకు వచ్చాడు. "ఇంకా ముసుగు ఎందుకు? మీ ఫీలింగ్స్‌ని చూడాలని నా కెంతో ఉబలాటంగా ఉంది మిస్టర్ శేషగిరిరావ్!" అంటూ ముసుగు లాగేసాడు.

తర్వాత రెండవ ముసుగు మనిషి వద్దకు వచ్చి, "నువ్వు భర్తకు చేసిన ద్రోహాన్ని దుర్మార్గాన్ని జీవితంలో నేను మరువలేను కాంతమ్మా!" అంటూ ముసుగును తొలగించాడు

"పాపం! దుర్మార్గుడయిన అన్నకు సహాయ పడి, నువ్వుకూడా నేరస్తుల జాబితాలో చేరి పోయావ్ మిస్టర్ ఈశ్వరరావ్!" అతని ముసుగు కూడా తొలగించాడు.

ఒక్క ధర్మారావ్ తప్ప హాలులో ఉన్న ప్రతివాడు ప్రూన్పడి పోయారు. అచేతనులై, ఆశ్చర్యంతో నోట మాట రాక ఆ ముగ్గురిని చూస్తూ శిలా ప్రతిమల్లా నిలబడి పోయారు.

"ఆనంద్! మీ ఫోన్ అందుకుని వెంటనే ఇక్కడకు వచ్చాను. సరేకాని, నాకు మొదట్నించీ ఈ కేసు ఏమీ అర్థం కాలేదు. కాస్త విపులంగా చెప్పు" అడిగాడు చంద్రశేఖర్.

"రాజ్యలక్ష్మి, కాంతమ్మగార్లు అక్కాచెల్లెళ్ళ బిడ్డలు. అయితే వారి కా విషయం కొన్ని కారణాంతరాల వలన పెద్దయ్యాక తెల్సింది. కాని ఆనాటికే రాజ్యలక్ష్మి వ్యభిచార వృత్తి కొనసాగిస్తోంది. రాజ్యలక్ష్మి తన అక్క అని తెలుసుకున్న కాంతమ్మ ఈ ఇంటికి రాకపోకలు సాగించింది. ఎల్లప్పుడూ భోగ భాగ్యములతో తులతూగుతున్న రాజ్యలక్ష్మిని చూసేసరికి కాంతమ్మలో కూడా ధనపిశాచం పుట్టింది. ఫలితంగా కాంట్రాక్టర్

శేషగిరిరావుతో శరీర సంబంధం పెట్టుకొని, డబ్బులు విరివిగా లాగి, జల్సాగా ఖర్చుపెట్టుకోసాగింది. ధర్మారావ్‌గారు ప్రొద్దున్నే వెళ్ళిపోతారు. అలాగే రమేష్ కూడా కాలేజీకి వెళ్ళిపోతాడు ఇక కాంతమ్మకు అడ్డు లేకపోయింది.

"అయితే, దురదృష్టవశాత్తు ఒకసారి శేషగిరి వ్రాసిన లెటర్ రమేష్ కంట పడింది. రమేష్ దానిని చదివి తల్లి మీద అనుమానం వచ్చి, కాలేజీ మానేసి వెంబడించ సాగాడు. రమేష్ చాలా తెలివి గలవాడు. రాజ్యలక్ష్మి చరిత్ర నంతా లాగి, తన తల్లికీ—శేషగిరి రావుకీ ఉన్న సంబంధం కనిపెట్టాడు తండ్రితో చెప్పాడు. కాని సాక్ష్యం ఉంటేకాని, విడాకులు ఇవ్వటానికి సాధ్యం కాదని ధర్మారావ్ చెప్పాడు స్నేహితుడిని అడిగి కెమేరా తీసుకొని, తల్లిని వెంబడించి—శేషగిరిరావు కాంతమ్మ కలిసి—రాజ్యం ఇంట్లో వుండగా మూడు ఫొటోలు తీసి బయటకు పారిపోయాడు. అయితే ఇది కని పెట్టిన రాజ్యలక్ష్మి కాంతమ్మతో చెప్పింది; దానితో కాంతమ్మకు భయం పట్టుకుంది. మొగుడికి తెలిస్తే తనను చంపెయ్యగలడు అనుకొని, ఆ మర్నాడు రమేష్ కాలేజీ వెళ్ళినపుడు, ఆ కాలేజీ ప్రిన్సిపాల్—శేషగిరిరావు తమ్ముడు అయిన ఈశ్వరరావుతో తెలివిగా నాటకమాడి రమేష్‌ను వాళ్ళ నాన్న పిలుస్తున్నాడని, కారులో ఎక్కించుకుని, తీసుకుని వెళ్ళి బంధించారు. అంతకు క్రితం రోజే రమేష్ తాను తీసిన ఫోటోలను శ్రీకాంత్ స్టూడియోకు ఇచ్చి, అడ్వాన్స్‌గా ఐదు రూపాయలు ఇచ్చి రశీదుని పుస్తకాలలో పెట్టాడు.

"రమేష్‌ని మాయం చేసిన మరుసటి రోజునే

ధర్మారావ్ గారు మా దగ్గరకు వచ్చి—భార్యనూ, కొడుకునూ వెదకి పెట్టమన్నారు.

"ఆ మర్నాడు కాంతమ్మ ఇంటికి వచ్చి, ధర్మారావ్ గారు నాకు రిపోర్ట్ ఇచ్చారని తెలిసి, పోట్లాడి, కొడుకును మద్రాసు పంపించానని నాటక మాడి, ఆయన చేత నన్ను ఈ కేసుని వదిలి పెట్టమని చెప్పించింది. నిజానికి నేను కేసుని వదిలేసే వాడినే. కాని, అప్పటికే రవి కనిపించటం లేదు. శత్రువుల చేతికి చిక్కి ఉంటాడని ఊహించి పరిశోధన కొనసాగించాను. ఫోటోలను స్టూడియోనుండి తీసుకున్న నేను బయటకు రాగానే వీళ్ళకు చిక్కాను. అంబాసిడర్ కారులో ఉన్న ఫోను నా అనుమానాన్ని బలపరచింది. నేను పెట్టిన చూయింగ్ గమ్‌ను ఇందాక నన్ను బంధించినపుడు చూడగానే దీనికి కారకుడు శేషగిరిరావు అని ఊహించాను.

"నాకు కాంతమ్మ మీద అనుమానం కలిగింది. నీతో చెప్పి, సత్యాన్ని కాపలా పెట్టించాను. కాంతమ్మ తెలివిగా ధర్మారావ్‌ని కూడా ఇక్కడికే తీసుకు వచ్చి బంధింప చేసింది. ధర్మారావుగారికి ఈవిడ విషయమంతా ముందే తెలుసు! రమేష్, ఆయనకు ఏ రోజు సంగతులు ఆ రోజు చెబుతుండేవాడు కాని, ఆయన పరువు పోతుందనే భయంతో భార్య సంగతు లేపీ బయట పెట్టలేదు. నేను శేషగిరిరావు ఇంటికి వెళ్ళి నందువల్ల, శేషగిరిరావుకి భయం వేసి రవిని, ధర్మారావుని చంపేయాలనుకున్నాడు. ఇంతలో సత్యం కూడా వచ్చి చేరాడు."

"అవును సార్! వీళ్ళు అంబాసిడర్ కారు లోనుండి ఫోన్ చేసి లారీని తెప్పించి నన్ను బంధించారు" సార్జంట్ సత్యం అన్నాడు.

శేషగిరిరావు, కాంతమ్మ తలలు దించుకున్నారు.

"నాకీ విషయాలన్నీ ఎలా తెలిశాయి అనుకొంటు న్నారా? నేను మొదటిసారి మీ ఇంటికి వచ్చినపుడు, మీ డ్రాయర్ మీద రమేష్ డైరీ కనబడింది. తిరగేసి చూడగా దానిలో ఈసంగతులన్నీ స్పష్టంగా ఉన్నాయి."

కాంతమ్మ కళ్ళవెంబడి కన్నీళ్ళు కురుస్తున్నాయి.

"చంద్రశేఖర్, వ్యభిచారవృత్తి సాగించిన దానితో కలిసి, కట్టుకున్న మొగుడికి అన్యాయం చేసి, కన్న కొడుకు కళ్ళుకప్పి, డబ్బు, కామపిశాచాలు ఆవహించగా ఈ ముగ్గురితో చేతులు కలిపి, ఏ కన్నతల్లీ చరిత్రలో చేయనటువంటి ఘోరాన్ని చేసిన ఈ కామపిశాచిని, నరరూపరాక్షసినీ- ఈ ముగ్గురుతో కలిపి హంతకు రాలిగా అరెస్టుచెయ్యి!" ఆనంద్ గంభీరంగా అన్నాడు

అతని కళ్ళల్లో నిప్పు లురిగాయి. ధర్మారావు స్పృహతప్పి పడిపోయాడు.

"అయితే రమేష్‌ని...?" భయంగా ఆనంద్ వైపు చూస్తూ అడిగాడు చంద్రశేఖర్.

"తమ రహస్యాన్ని లోకానికి వెల్లడి చేయ కుండా, తమ గౌరవాన్ని డబ్బుని నిలబెట్టుకోవటం కోసం రమేష్‌ని..." ఆనంద్ చెప్పలేక ట్రంక్ పెట్టె వద్దకు పరుగెత్తి, ఒక్క విసురున మూతను పైకి లాగాడు.

రక్తంలో ఎర్రగా తడిసి, దేవుడిచ్చిన రూపాన్ని ముక్కలుగా నరికి వేయబడిన రమేష్ యొక్క శవ ఖండాలను భయంతో, జాలితో, విలవిల్లాడే హృదయాలతో చూస్తూ, కన్నీరుని తుడుచుకుంటూ, రెండు నిము షాలసేపు మౌనంగా నిలబడింది. డిటెక్టివ్ బృందం !! ❁

"ఆల్ రైట్, ఏం చేశావో చూద్దాం పద!" అన్నాడు విస్కీ.

ఇద్దరూ డైనింగ్ హాల్లోకి అడుగు పెట్టారు. టేబుల్ దగ్గరకు వెళ్ళి సత్యం ప్లేటును కప్పి వున్న మరో ప్లేటును పైకెత్తాడు.

ప్లేటులో ఎర్రగా కాలిన పూరీలు, గిన్నెలో పొటాటో కుర్మా వెక్కిరిస్తున్నట్టుగా సత్యం కళ్ళ బడింది.

"సార్!" అన్నాడు సత్యం ఆశ్చర్యంగా.

"చాల్లే! నోర్ముయ్!" అని అంటూ విస్కీ కుర్చీ ముందుకి లాక్కొని కూర్చొన్నాడు.

సత్యంతో అనవసరంగా తానెందుకు పూరీలను గురించి ప్రస్తావించాడో బుర్ర బద్దలు కొట్టుకున్నా విస్కీకి అర్థం కాలేదు.

—[సశేషం]

ప్రయాణీకుడు:- మీరు డబ్బులు లెక్క పెట్టడంలో పొరపడ్డారను కుంటాను.

బుకింగ్ క్లర్క్: (విసుగుతో) డబ్బు తీసుకునేప్పుడే మీరు లెక్క పెట్టుకుని వుండాల్సింది.

ప్రయాణీకుడు:- నేను లెక్క పెట్టుకునే వచ్చాను. మీరు ఇకమీద జాగ్రత్తగా వుండండి. ఇదిగో ఒక పది రూపాయల కాగితం ఎక్కువగా వచ్చింది.

నేరాలు-పరిశోధనలు

—టెంపోనాథ్

16. అష్ట దిగ్గజాలు!

(సి.సి.సి. పోలీసుల పరిశోధన)

మార్టిన్ డర్కిన్ వయస్సు ముప్పై ఆరేళ్ళు. ఎత్తుగా బలంగా, ఆడవారిని ఆకర్షించే కండలు తిరిగిన శరీరంతో ఎప్పుడూ నవ్వుతూ కనిపిస్తాడు. అతనొక లక్షాధికారి. డబ్బుతో ఎన్నెన్ని సుఖాలు కొనుక్కోవచ్చో ఒక్కసారి మార్టిన్‌ని చూస్తే చాలు, తెలుస్తుంది.

నిగ నిగ మెరిసే కొత్త బూట్లు, మడతలు పడని అతి విలువైన సూటు, తళ తళ మెరిసే సరికొత్త కారుతో మార్టిన్ దర్జా వెలగ బెడుతూంటాడు. అతనికి వున్నవి మూడే మూడు హాబీలు. ఎప్పుడూ కొత్త బట్టలతో, పెద్ద పెద్ద హోటళ్ళల్లో, క్లబ్బుల్లో వుండటం. అందమైన అమ్మాయిల్ని వెంటేసుకొని తిరగడం. అవకాశమున్నప్పుడల్లా అతి విలువైన కార్లు మారుస్తూండటం. చికాగో పట్టణం మొత్తంలో అతన్ని తెలియని వారు లేరు.

ఆ రోజు అక్టోబర్ 11, 1925.

మార్టిన్ డర్కిన్ దర్జాగా కాలిఫోర్నియాలోని ఒక పెద్ద కార్ల కంపెనీలోకి అడుగు పెట్టాడు. మేనేజర్ అతన్ని సాదరంగా ఆహ్వానించాడు. డర్కిన్ అతన్ని

కొత్తగా వచ్చిన కార్లు చూపెట్టవలసిందిగా కోరాడు.

మేనేజర్ అతన్ని షోరూమ్‌కి తీసుకెళ్ళాడు.

షోరూమ్‌లోని కార్లను చూడగానే డర్కిన్ కళ్ళు జిగేలుమన్నాయి. పియర్స్ ఏరో, కాడిలాక్, పాకార్డ్, రోల్స్-రాయిస్‌లు అతని కళ్ళకు విందు చేశాయి. చివరకు అన్నీ పరీక్షించి ఒక కాడిలాక్ ను ఎన్నుకున్నాడు.

"మేనేజర్, ఈ కారు నాకు బాగా నచ్చింది. నేను రేపు పొద్దున్నే వస్తాను. మీరు శ్రమ అనుకోకుండా కారులో గాస్, ఆయిల్ అన్నీ పోసి సిద్ధంచేసి వుంచండి. వచ్చి రాగానే ట్రాన్సాక్షన్స్ పూర్తిచేసుకొని నేను వెంటనే బయలుదేర వలసి వుంటుంది. అన్నట్టు, ఈ అడ్వాన్సు కూడా వుంచుకోండి," అని అంటూ డర్కిన్ కొంత డబ్బును కూడా మేనేజర్ కి అందించాడు.

మేనేజర సంతోషంతో తలాడించాడు. డర్కిన్ మరోసారి అక్కడి కార్లను పరీక్షించి, పరిసర ప్రాంతాల్ని వాటినీ గమనించి, సెలవు తీసుకొని వచ్చేశాడు.

మరుసటి రోజు ఉదయం ఎనిమిది గంటలకి డర్కిన్ మళ్ళీ వచ్చాడు. అయితే అక్కడ మేనేజర్‌తో పాటు, మరికొందరు పోలీసాఫీసర్లు కూడా వున్నారు. మేనేజర్ మొహం పాలిపోయింది. ఏడ్పు మొహంతో డర్కిన్‌కి జరిగింది చెప్పాడు.

రాత్రి షోరూమ్‌లోని కార్లల్లో ఎనిమిదింటిని ఎవరో దుండగులు దొంగిలించి పారిపోయారట! ఒకటి కాదు, రెండు కాదు.... ఎనిమిది! అన్నీ ఫ్యాక్టరీలో నుండి వారం రోజుల క్రితమే అమ్మకానికి వచ్చాయట. దుండగులు పట్టుకెళ్ళిన వాటిల్లో డర్కిన్ ఎన్నిక చేసిన కారు కూడా వుంది.

పోలీసులు డర్కిన్‌ని కూడా అవీ ఇవీ ప్రశ్నించారు. డర్కిన్ తన్ను గురించి చెప్పుకున్నాడు. తర్వాత అడ్వాన్సు డబ్బు వాపసు తీసుకొని నింపాదిగా బయట పడ్డాడు.

డర్కిన్ సంతోషానికి పట్ట పగ్గాలు లేకపోయింది. పోలీసులను, మేనేజర్‌ని తలుచుకొని నిండుగా నవ్వు కున్నాడు.

ఇంతకూ ఆ కార్లను దొంగలించిందెవరో కాదు. డర్కిన్ అనుచరులే! ఆ కార్లను దొంగిలించడానికి ఎలాంటి అవకాశాలున్నాయో, ఎక్కడెక్కడ గార్డులు, తలుపులు, అలారం సిగ్నల్సు వున్నాయో తెలుసుకో డానికే అతను దొంగతనం జరిగిన ముందు రోజు నాడు షోరూమ్‌ని దర్శించింది!

డర్కిన్ తేనె పూసిన కత్తి. చికాగోలోని ఒక పెద్ద దొంగల ముఠాకు నాయకుడు. అతని చెప్పు చేతుల్లో వున్న వారిలో ఎనిమిది మంది అతి ముఖ్యులు. ఏ పని అయినా అది వారి ద్వారా జరగ వలసిందే. రాచకా ర్యాలు అన్నీ వాళ్ళు చేసి పెడుతూంటే, డర్కిన్ తెర వెనుక వుండి పథకాలు వేస్తుంటాడు.

ఎలాంటి దొంగతనం అయినా డర్కిన్ దాని బాగోగులు నిర్ణయించి, పథకం వేసి 'పాస్' చేస్తేనేగాని అది అమలులోకి రాదు.

ఈ ముఠాకు అన్నింటికన్నా కార్లను దొంగలించ డమే చాలా సులభమైన పని. ఆ పనిలో ఆ ముఠాలో ఎవరికివారే సాటి.

ఏ కారైనా కంటికి అందంగా కనిపించిదంటే చాలు! ఇక ఆ కారు యజమాని దాని మీద ఆశ వదులు

కోవలసిందే!!!

మాయమైన కారు మళ్ళీ మార్కెట్‌లోకి వస్తే దాన్ని గుర్తుపట్టలేం. చక్రాల దగ్గర నుండి చిన్న నట్ వరకు,బోనెట్ డిజైన్ దగ్గర నుండి కారు రంగు వరకు అన్నీ మారిపోవలసిందే. ఒక్కొక్కసారి విడి విడిగా కారు ఇంజన్లు, విడిభాగాలు అన్నీ వర్క్‌షాపులో అమ్ముడు పోతుంటాయ్.

డర్కిన్ ముఠా ఈ దొంగతనాలు చేయడం ఒక్క చికాగోలో మాత్రమే కాదు, అటు లాస్ ఏంజెల్స్,ఇటు కాలిఫోర్నియా. మయామి బీచ్, ఫ్లోరిడా వగైరా చిన్న చిన్న పట్టణాలన్నీ వారి 'పరిపాలన' క్రింద వున్నాయి.

డర్కిన్ చేతి కింద వున్న ఎనిమిది మంది కూడా ఎప్పుడూ ఒకచోట కలిసింది లేదు. అష్ట దిగ్గజాల్లా ఎనిమిది దిక్కుల్లో ఆ ఎనిమిది మందీ తమ కేంద్రాల్లో పనులు చూసుకునేవారు. వారికున్న పేర్లు కూడా ఆంగ్ల అక్షర క్రమంలో వచ్చినవే. మిస్టర్ ఎ—ఆల్‌బర్ట్, మిస్టర్ బి–బిల్లీ, మిస్టర్ సి–ఛార్లి, మిస్టర్ డి–డేనియల్. ఆ విధంగా మిగిలిన నలుగురి పేర్లు– ఇలియట్, ఫాక్స్, గన్‌బోల్డు మరియు హార్వే.

అందరూ కూడా అతిరథ మహారధులే. చేయాలనుకున్న పని చేసి తీరవలసిందే. ఇక వారి ప్రయత్నాలకు ఎవ్వరూ అడ్డురాకూడదు. పోలీసు పరంగానైనా, మరే సాధారణ పౌరుడి పరంగానైనా– వాళ్ళ కార్యక్రమాలకు కించిత్ అంతరాయం కలిగితే చాలు, ఇక ముఠా వ్యక్తులు ఆ అమాయకుల ప్రాణాల్ని బలి తీసుకోకుండా వదిలి పెట్టరు.

అలాంటి కర్కశ హృదయం వాళ్ళది! వారి వల్ల

ఎంత మంది అమాయకులు చనిపోయారో, చిత్రహింసల పాలయ్యారో లెక్కలేదు.

ప్రతి దిగ్గజమూ రాజరాజ వైభవంతో, అక్రమంగా సంపాదించిన డబ్బుతో జల్సా జీవితం గడిపేవాడు.

1925 వ సంవత్సరంలో ఈ కార్ల దొంగతనాలు మొత్తం ఎన్ని జరిగాయో లెక్కలేదు. ట్రాఫిక్ పోలీసులకు ఆ సంవత్సరం అంతా ఒక భయంకర స్వప్నంగా గడిచి పోయింది.

రోజుకు సరాసరి 7 కార్ల దొంగతనాల చొప్పున తొమ్మిది నెలలు ఎడతెరిపి లేకుండా స్టేషన్ ఫైళ్ళల్లో ఈ కంప్లైంట్లు రాయబడ్డాయి. అంటే సుమారు 1,900 కార్లు!

ఈ దొంగతనాలు అమెరికా ప్రజల్లో, పోలీసుల్లో పెద్ద సంచలనం రేకెత్తించింది.

పెద్ద పెద్ద దిన పత్రికలు ప్రభుత్వాన్ని, పోలీసు శాఖను దుమ్మెత్తిపోస్తూ ఈ దొంగతనాలను అరాతీయడానికై ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని సూచించాయి.

'చికాగో న్యూస్' దినపత్రికలో ప్రతిరోజు కార్లు పోగొట్టుకున్నవారి అనుభవాలు వ్యంగ్య హాస్య ధోరణిలో రావడం ప్రారంభించాయి. ఒక న్యూస్ రిపోర్టర్ ఒకసారి వీరిని గురించి ప్రస్తావిస్తూ, అతనికి భారత దేశపు చరిత్రతో పరిచయం వున్న కారణంగానూ, దొంగలు సర్వాంతర్యాములుగా వుంటున్నందువల్లనూ, వారిని అభినవ 'అష్ట దిగ్గజాలు' అన్నాడు. అంతే! అప్పటి నుండి ఆ ముఠాకు అష్ట దిగ్గజాల ముఠా అనే పేరు స్థిరపడి పోయింది.

ప్రజల ఆందోళన ఫలితంగా కొత్తగా 'చికాగో కార్ కల్ప్రిట్స్ పోలీస్, ఏర్పడింది. అదే క్లుప్తంగా సి.సి.సి. పోలీస్! వీరు ఇటు లోకల్ సి.ఐ.డీ లతోనూ, ఎఫ్.బి.ఐ. ఏజెంట్లతోనూ పొత్తు కుదుర్చుకుని దర్యాప్తు ప్రారంభించారు.

ఆ సమయంలోనే ఆనాడు అక్టోబర్ 11 న, కాలి ఫోర్ని యా కంపెనీలో ఒకేసారి ఎనిమిది కార్లు దొంగలింప బడ్డాయి.

సి.సి.సి. పోలీసులు రంగంలోకి వచ్చారు. వారికి మార్టిన్ డర్కిన్ మీద అనుమానంగానే వున్నా, అతనికా విషయంలో ఎలాంటి సందేహం రానివ్వ కూడదని ప్రశ్న లతో విసిగించకుండా బయటికి పంపించేశారు. డర్కిన్ వెనుకనే ఇద్దరు ఏజెంట్లు సివిల్ దుస్తుల్లో అతన్ని వెంబ డించారు.

ఆ తర్వాత మరో రెండు నెలల వరకు ఆ ఏజెంట్లు డర్కిన్‌ని నీడలా వెన్నంటి తిరుగుతునే వున్నారు, ఎప్పటి కప్పుడు అతన్ని గురించిన రిపోర్టు హెడ్‌క్వార్టర్స్‌కి పంపుతూనే వచ్చారు.

దరిమిలా డర్కిన్ ద్వారానే మరో 12 సార్లు కార్ల దొంగతనాలు జరిగాయి మొత్తం 23 కార్లు అతని చేతుల్లో రంగులు మార్చుకొని మార్కెట్‌లోకి వచ్చాయి.

ఆ 23 కార్లల్లోనూ తొమ్మిది కార్లు పోలీసులవే. చేపను పట్టుకోడానికి ముందుగా ఎర వేసినట్టు, పోలీసులు రహస్యమైన టేప్ రికార్డర్లు, మైక్రోఫోనులు మొదలైన వాటితో నింపి,ఆ కార్లను 'ఎరగా'డర్కిన్‌కి అందించారు!

కార్ల దొంగతనాలు జరుగుతుంటే రోడ్డు ప్రక్కన వుండే చెట్ల మీదనుండి, దీప స్తంభాల మీదనుండి, ఎత్తైనా

భవానల కాల్కనీలలో నుండి రహస్య కెమెరాలు సాక్ష్యం కోసం, డర్కిన్ యొక్క 'పనితనాన్ని' ఫిల్ములోకి ఎక్కించుకున్నాయి!

డర్కిన్ ముఖాని బంధించే సన్నహాలు ఒక్కొక్క టిగా రహస్యంగా పూర్తి కాసాగాయి.

ఆ రోజు జనవరి 17, 1926.

కాలిఫోర్నియా, సాన్‌డియాగో లోని ఒక భవనంలో డర్కిన్ గత మూడు రోజుల నుండి వుంటున్నాడు.

ఆ మూడు రోజుల నుండీ కూడా డర్కిన్ భవనానికి ఎదురుగా వున్న చిన్న పర్కషాపులో నుండి సి.సి సి. పోలీసులకు చెందిన ముగ్గురు ఏజెంట్లు ఓపికగా డర్కిన్‌ని కాపలా కాస్తున్నారు.

డర్కిన్ బయటకు వస్తే, ఆ విషయం వైర్ లెస్ ద్వారా హెడ్ ఆఫీసుకి తెలిపి, అతని వెంటపడటమే వారి పని

అయితే మూడ్రోజుల క్రితం ఆ భవనంలోకి వెళ్ళిన వాడు ఆనాటి వరకు బయటికి రాలేదు! క్లబ్బులే స్వర్గసీమలా భావించే డర్కిన్ ఒంటరి పక్షిలా ఆ భవనంలో గడుపుతున్నాడంటే ఎవ్వరికీ నమ్మేట్టుగా లేదు.

ఒక ప్రక్క ఫలితంలేని వృధా కాపలా కాస్తున్నామేమో అని అనుమానం. మరో ప్రక్క తగ్గి పోతున్న ఓపిక. చివరకు వేచిచూసి చూసి విసిగిపోయిన ఇద్దరు ఏజెంట్లు, అలా బయటకు వెళ్ళి, క్లబ్బుల్లో విచారించి తిరిగివస్తామని, బయటికి వెళ్ళారు. మూడవ వ్యక్తి అయిన ఏజెంట్ షనహాన్ మాత్రం అక్కడే వుండిపోయాడు.

ఆ పాటికి సమయం మధ్యాహ్నం పన్నెండు దాటింది.

కాపలా వున్న ముగ్గురిలోనూ ఇద్దరు బయటికి వెళ్ళారనే వార్తను సర్వెంట్ ద్వారా తెలుసుకొన్న డర్కిన్ వెంటనే తన పథకాన్ని అమలులో పెట్టాలను కున్నాడు.

గత రెండు రోజుల నుండీ తను అలాంటి అవకాశం కోసమే ఎదురు చూస్తున్నాడు.

"రాస్కెల్స్! మీ పోలీసులకు అసలు బుర్రలు లేవు. నాతో చెలగాటాలాడుతున్న కుందేలు పిల్లలు మీరు. చూడండి నా తడాఖా" అనుకుంటూ డర్కిన్ టేబుల్ మీద తయారుగా వున్న తన సూట్ కేసును అందుకొని బయటకు వచ్చాడు.

వర్క్ షాపులో కిటికీ దగ్గర కునికిపాట్లు పడుతున్న షవహాన్ కి అకస్మాత్తుగా డర్కిన్ ను చూడగానే నిద్రమత్తు తొలిగిపోయింది. పిస్టల్ ని చేతిలో తయారుగా వుంచుకొని బయటికి పరిగెత్తాడు.

"ఏయ్ డర్టీ డర్కిన్! ఎక్కడికి వెళ్తావ్? చేతులు పైకెత్తు" అని అంటూ షవహాన్ ముందుకి అడుగు తేశాడు.

డర్కిన్ ఏజెంటుని చూడగానే ఆశ్చర్యపోతున్నట్టుగా బొమ్మలా నిలబడిపోయాడు. ఎడమ చేతిలో ఒక న్యూస్ పేపరున్నూ, కుడిచేతిలో సూట్ కేసూ, టోపీ వున్నాయి. డర్కిన్ తలాడించి "ఓకే, ఓకె ..డోంట్ షూట్" అని అంటూ కుడిచేతిలోని సూట్ కేసును క్రింద పెట్టడానికన్నట్టు నడుంవంచాడు. అలా వంచుతునే ఆ చేతిలో టోపీ వెనుక దాచి పెట్టుకున్న తన పిస్టల్ ట్రిగ్గర్ చుట్టూ వేలు బిగించాడు.

టోపీని క్రిందకు వదిలేసి డర్కిన్ పిస్టల్ ని ఏజెంట్

షనహాన్ గుండెలకు గురిచూశాడు.

సరిగ్గా ఆ సమయంలోనే ఏజెంట్ షనహాన్, డర్కిన్ ఆలోచన ఏమిటో గ్రహించాడు. గబుక్కున తన పిస్టల్ని కూడా తయారుగా వుంచుకొని చాటు కోసం ప్రక్కకు పరిగెత్తాడు.

డర్కిన్ పిస్టల్ ప్రేల్చాడు. సరిగ్గా అప్పుడే షన హాన్ కూడా పిస్టల్ ప్రేల్చాడు. ఆ ప్రాంతమంతా 'ధన్ ధన్' మనే చప్పుళ్ళలో మారు మ్రోగిపోయింది.

అంతా కేవలం రెండే క్షణాలు!

డర్కిన్ అంతటి తెలివితో దెబ్బతీయ గలడని షన హాన్ అనుకోలేదు ! దానికి ఫలితంగా రెండు తూటాలను కడుపులోకి దిగుమతి చేయించుకో వలసి వచ్చింది! రక్తపు మడుగులో షనహాన్ నేల కూలాడు.

డర్కిన్ విషపు నవ్వు నవ్వి, "థూ" అని ఉమ్మి, పరుగెత్తుకుంటూ వెళ్ళి గారేజీలో తయారుగా వున్న ఒక కాడిలాక్లోకి ఎక్కి కూర్చున్నాడు. యమ స్పీడుతో ముందుకి కదిలించాడు.

రక్తపు మడుగులో గిల గిల తన్నుకొంటున్న స్పెషల్ ఏజెంట్ షనహాన్ అది గమనించాడు. డర్కిన్ ఆ సమయంలో కనుక చేజారితే మళ్ళీ దొరకడం కష్టం. ఎన్నో నెలల తమ సంస్థ పరిశోధన, మూ్రడోజుల తన శ్రమ అంతా వృథా అయిపోతుంది.

వెంటనే షనహాన్ పెదవులు బిగించి ఎలాగో లేచి నిలబడ్డాడు. చేతిలోని పిస్టల్ చుట్టూ వ్రేలు బిగించి, డర్కిన్కి ఎదురు వెళ్ళాడు.

కారు స్టార్టు చేసి ముందుకి కదలబోతున్న మార్టిన్ డర్కిన్కి ఎదురుగా ఏజెంట్ నిలబడి వుండే సరికి తల

తిరిగి పోయింది. కోపం మిన్నంటింది. "ఇడియట్ చావు!" అంటూనే కారుని సరాసరి స్పీడుగా ఏజెంట్ మీదకే పోనిచ్చాడు!

రోడ్డును కబళిస్తూ బ్రహ్మరాక్షసిలా కారు మీదకు వస్తున్నా షనవాన్ చలించలేదు. పిస్టల్‌ని గురిపెట్టి 'ఢన్ ఢన్' మని కాలుస్తూనే వున్నాడు.

కాడిలాక్ ఢఢీ మని షనవాన్‌ని గుద్దుకొంది. ఆ ఏంజెట్ మీదుగా వెళ్ళి, అతని కాళ్ళను పచ్చడిచేస్తూ కాడిలాక్ వెళ్ళిపోయింది!

సరిగ్గా ఆ సమయానికే అటు వచ్చిన కొందరు వ్యక్తులు జరుగుతున్న ఘోరాన్ని చూసి కెవ్వు మన్నారు. దేశ క్షేమం కోసం,న్యాయంకోసం తన ప్రాణాల్ని తృణ ప్రాయంగాఎంచిన ఆ ఏంజెటుధైర్యానికి అందరూ నివ్వెర పోయారు.

మరుక్షణమే రెండు పోలీస్ కార్లు కాడిలాక్‌ను వెతుక్కుంటూ హైరోడ్డు మీద పడ్డాయి. చిట్ట చివరకు ఒక ఎడారిలో కొండరాళ్ళ మధ్య కాడిలాక్ కనిపించింది. అయితే లోపల డర్కిన్ లేడు.

ఆ కారును పరీక్షించిన పోలీసులకు, ఆ కారు క్రింద పడి మరణించిన స్పెషల్ ఏజెంటు షనవాన్ ప్రయత్నం వృధా కాలేదని తెలిసివచ్చింది

కారు విండ్ షీల్డ్‌లో రెండు చోట్ల బుల్లెట్లు తగిలిన రంధ్రాలు వున్నాయ్. డ్రైవింగ్ సీటులో బొట్లు బొట్లుగా రక్తం, స్టీరింగ్ వీల్‌కి అంటిన మరకలు చూసి,తద్వారా డర్కిన్ బాగాగాయపడి వుంటాడని నిర్ణయించుకున్నారు.

ఆ ఎడారికి దగ్గర్లోనే రెండు రైల్వే స్టేషన్లు వున్నాయి. పోలీసులు అక్కడకు కూడా వెళ్ళి దర్యాప్తు

చేశారు. అంతకు అర్థ గంట క్రితమే సెంట్ లూయిస్‌కి వెళ్ళడానికి ఒక వ్యక్తి టిక్కెట్టు తీసుకున్నట్టుగా తేలింది.

వెంటనే పోలీసులు సెంట్ లూయిస్‌లోని ఎఫ్ బి.ఐ. బ్రాంచ్‌కి ఎక్స్‌ప్రెస్ న్యూస్ పంపించి, పారిపోతున్న హంతకుడ్ని గురించిన వివరాలు అందజేశారు.

ఆ ట్రైను సెంట్ లూయిస్‌ని చేరుకోవాలంటే ఎక్కడా ఆగకుండా ఆరు గంటలు పయాణం చేయవలిసి వుంటుంది. అదృష్ట వశాత్తు ఆ కాలవ్యవధి పోలీసులకు చివరకు ఎంతగానో ఉపకరించింది.

డర్కిన్ మళ్ళీ తప్పుకునే అవకాశాలు కూడా లేకుండా అతన్ని పటుకోడానికి పోలీసులు ఈసారి ఒక విచిత్రమైన ఎత్తు వేశారు.

రైలుబండి ఒక విశాలమైన మైదానంగుండా ప్రయాణిస్తున్న సమయంలో రైలు పట్టాల కిరు ప్రక్కలా నాలుగు పోలీసు కార్లు రైలుతో పాటే కొంత దూరం ప్రయాణం చేశాయి పోలీసుల సిగ్నల్స్ అందుకొని ఇంజన్ డ్రైవర్ రైలుని ఒకచోట ఆపేశాడు.

అంతే! పోలీసులు సరాసరి డర్కిన్ వున్న కంపార్ట్‌మెంటులోకి జొరబడి, అతను షాక్ నుండి తేరుకునే లోపలే చేతులకు బేడీలు తగిలించారు!

దాంతో అమెరికా అంతటినీ గజగజలాడించిన గజదొంగ మార్టిన్ డర్కిన్ కథ ముగింపుకి వచ్చింది. రైలు పెట్టెలో సీటు మీద డర్కిన్ తీసుకొచ్చిన సూట్ కేసు కూడా వుంది.

పోలీసులు ఆ సూట్ కేసుని విప్పి చూశారు. దాని నిండా డాలర్ల నోట్ల కట్టలు పేర్చబడి వున్నాయి. అడుగున

వాలుగు డైరీలు, ఒక పెద్ద నోట్ బుక్కు కూడా కని పించాయి.

ఆ నాలుగు డైరీల్లోనూ అష్ట దిగ్గజాల వివరాలు, వారి నౌఖర్లు, ఆదాయ వ్యయాల వివరాలు అన్నీ కని పించాయి ఆ డైరీల ద్వారా తేలిందేమిటంటే మార్టిన్ డర్కిన్ కింద, అష్ట దిగ్గజాల అజమాయిషీ క్రింద మొత్తం 82 మంది కేడీలు కిలాడీలు పనిచేస్తున్నారు. వారికి నెలసరి ఆదాయం 2 లక్షల డాలర్లు.

పెద్ద నోట్ బుక్కులో ఆ ముఠా అంత వరకు దొంగిలించిన కార్లు వివరాలు, వాటిని ఏం చేసిందీ మొద లైనవి వ్రాసి వున్నాయి. పుస్తకంలోనే ఒక చిరునామా ప్రముఖంగా కనిపిస్తే, పోలీసులు అక్కడికి వెళ్ళి ఒక భవ నాన్ని కూడా రెయిడ్ చేశారు.

చివరకు ఎలాగైతేనేం? అసలు నాయకుడితో సహా ముఠా మొత్తం దొరికిపోయింది.

కోర్టులో కేసు విచారణకు వచ్చిన వారం రోజు లకే న్యాయాధికారి తీర్పును చదివి వినిపించాడు

అష్ట దిగ్గజాలలో ఒక్కొక్కరికీ 30 ఏళ్ళ కఠిన కారాగార శిక్ష విధింపబడినది. ముఠాలోని మిగిలిన దొంగలకు వారికి వారికి తగ్గట్టుగా 5 సంవత్సరాల నుండి 20 సంవత్సరాల వరకు సామాన్య శిక్ష విధించబడింది.

ముఠా నాయకుడైన మార్టి డర్కిన్‌కి మాత్రం ఏజెంట్ షినహాన్‌ని క్రూరంగా చంపిన నేరంమీద 20 సంవత్సరాలు, కారు దొంగల ముఠాను నడిపించిన నేరం మీద 70 సంవత్సరాలు— మొత్తం తొంభై సంవత్స రాలు- కఠిన కారాగార శిక్ష అనుభవించేటట్లుగా తీర్పు చెప్ప బడింది.

*

పెళ్ళికొచ్చిన ప్రతి ఒక్కరూ రాజారావు అదృష్టాన్ని చూసి అసూయతో క్రుళ్ళిపోయారు. పాతిక లక్షల రూపాయల ఆస్తితో అయాచితంగా సుందరి అతనికి లభించింది.

సుందరికి తల్లీ, తండ్రి లేరు. తోబుట్టువులు లేరు. సినిమాహాల్లో ఆమెతో పరిచయం కలిగింది రాజారావుకు. నెలరోజుల్లో ఆమెను వందసార్లు కలుసుకున్నాడు.

లేమిలో పుట్టి పెరిగినందువల్ల రాజారావుకు సుందరి అనాకారి తనం, అనారోగ్యం, ఆమె ఐశ్వర్యం ముందు, కనుపించలేదు.

పెళ్ళి జరిగిపోయింది.

నెల రోజులు దేశమంతా 'హనీమూన్' పేరుతో చుట్టి వచ్చారు. అప్పుడే అతనికి తెలిసొచ్చింది. తను పోగొట్టుకున్న దేమిటో?

సుందరి పైన చెయ్యి వేసినప్పుడల్లా ఎముకల గూడును తాకినట్లుండేది. ఆమెను కౌగలించుకుంటే అస్తి పంజరాన్ని కౌగలించుకున్నట్లు తోచేది. తెల్లటి బొల్లి పెదాలపైన ముద్దు పెట్టుకొనేందుకు, అతను కళ్ళు రెండూ ఘట్టిగామూసుకొని, మనస్సునిండా అసహ్యం నింపుకొని, అయిష్టంతో అతి ప్రయత్నం చేసేవాడు. సుందరి సెక్రటరీగా సుమన పని చేసేది. ఆమెది అపురూపమైన అందం. ఆమెను చూచాక రాజారావు పిచ్చెక్కి పోయాడు. సుమన కూడా రాజారావును పరోక్షంలో ఆరాధించడం మొదలు పెట్టింది.

రాజారావే చొరవ తీసుకొని సుమనను వల్లో వేసుకున్నాడు.

సుందరికి భర్త ప్రవర్తనపై అనుమానం పుట్టుకు

రాసాగింది. సుమనను అతనికి దూరంగా వుంచడం, అతను ఆమెతో మాట్లాడే అవకాశం లేకుండా చెయ్యడం లాంటి జాగ్రత్తలు తీసుకోసాగింది.

రాజారావు కీ నరకయాతన అనుభవించడం చేత కాలేదు ఏలాగైన తనదారిలో నుండి సుందరిని తప్పించాలని తీర్మానించుకున్నాడు. అందుకు తగినమార్గం కోసం రాత్రింబవళ్ళు ఆలోచించసాగాడు. సుమన కూడా అతనికి తగినమద్దతు ఇచ్చేందుకు సిద్ధమైంది. ఇద్దరూ కలిసి ఎన్నో పథకాలు తయారు చేశారు. వాటి లోటుపాట్లు చర్చించుకున్నారు. సుందరిని హత్య చేయడం సులభమే! ఆ నేరం తమ యిరువురిలో ఏ ఒక్కరిపైనా పడకుండా వుండే విధంగా హత్యచెయ్యాలి. అప్పుడే తమ కోరికలు నేర వేరుతాయని భావించారు.

ఇంకో నెల గడిచి పోయింది.

పాలల్లో మత్తుమందు కలిపి యిచ్చాడు రాజారావు సుందరికి. అదిత్రాగి ఆమె జోగుతూ నిద్రపోయింది. మేడదిగి క్రిందికొచ్చి ఔట్ హౌస్‌లో వున్న సుమనను కలుసుకున్నాడు.

"సుమనా? ఆ పిశాచాన్ని మనదారిలోంచి తొలగించేందుకు తగిన పథకం సిద్ధంచేశాను. రేపు రాత్రికి దీన్ని మనం అమలు పరచాలి ఏమంటావ్?" అడిగాడు ఆతృతగా రాజారావు.

"ఏమిటా పథకం?" అడిగింది సుమన.

"రేపు వేకువ ఝామున మూడు గంటలకు మా స్నేహితుడికి పెళ్ళి జరుగుతుంది. నేను సాయంత్రమే వెళ్ళిపోతాను. రాత్రి పదింటి ప్రాంతంలో ఆమెకు నేనిలా పెళ్ళికి వెళ్ళాల్సి వచ్చిందనీ, తను కూడా వస్తే బాగుంటుం

దనీ, పెళ్ళికాగానే ఇరువురం కార్లో తిరిగి వచ్చేయ వచ్చనీ ఫోన్ చేస్తాను. అంతరాత్రప్పుడు డ్రైవరుండడు కాబట్టి, ఆమే కారుడ్రైవ్ చేసుకొని వస్తుంది. ఆ కారుకు, మాసబ్ ట్యాంక్ దాటాక, ముందు ప్రక్కనున్న కుడివేపు చక్రం బరస్టవుతుంది. దాంతో కారు యాభై అడుగుల ఎత్తున్న రోడ్ పైనుంచి, క్రిందకు దొర్లిపోతుంది. దాంట్లో వున్న సుందరి ప్రాణాలు విడుస్తుంది. అంతే! సింపుల్ గా లేదూ!" అడిగాడు రాజారావు.

సుమన కాసేపు ఆలోచిస్తూ కూర్చుంది

నువ్వు ఫోన్ చేశాక, ఆమె తనకు ఒంట్లో బాగు లేదనీ, రాలేననీ చెప్పి తప్పించుకుంటే..." అంటూ తన సందేహం వెలిబుచ్చింది.

"అందుకు అవకాశం యివ్వకుండా, బ్రతిమాలు తాను. రమ్మని ఘట్టిగా చెపుతాను. సుందరి నా మాట కాదనదు. ఖచ్చితంగా వస్తుంది రప్పించగలను!" అన్నాడు రాజారావు.

"డ్రైవరు రోజూ ఇక్కడే పడుకుంటాడుగా? లేకుండా ఎలా వెళ్తాడు?"

"వాణ్ణి పంపించేస్తాను"

"నన్నుతోడు రమ్మంటే..."

"అక్కడే వుంది అసలు కీలకమంతానిమ్ము రమ్మం టుంది. వెంటనే ఒప్పుకో. కారు గారేజీలోక సుందరి వెళ్ళ గానే, నువ్వు వెనకనే వెళ్ళి, ఇనుప హాండిల్ తో తలపైన బలంగాకొట్టు. ఆమెను వెనక సీట్లో వేసుకొని, నువ్వు కారు డ్రైవ్ చేసుకొని మాసబ్ ట్యాంక్ దగ్గరకురా. నేను నీ కోసమే ఎదురు చూస్తుంటాను. నువ్వువచ్చాక కారుముందు

షైర్ మార్చి, బరస్టయిన షైరు బిగించి, మెల్లగా తోసుకువెళ్ళి క్రిందికి తోద్దాం. దాంతో మన పీడవిరగడవుతుంది. డబ్బు చేజిక్కించుకొని మద్రాసు వెళ్ళి, హాయిగా కాలం గడుపుదాం. సరేనా?" అడిగాడు రాజారావు.

"ఏమో బాబూ, నాకంతా భయంగావుంది. సుందరి సామాన్యురాలు కాదు. మీరు ఊళ్ళోకి వెళ్ళి ఫోన్ చెయ్యడం, డ్రైవరు యింట్లో లేకుండా వుండడం, ఆమెకు అనుమానం కలిగిస్తే, తను పెళ్ళికి రావడం మానుకో వచ్చు. ఒకవేళ రాదలుచుకున్నా, నన్ను పిలవకుండా ఒంటరిగా వెళ్ళదలచుకుంటే ప్లాను ఫెయిలవుతుంది. రమ్మని పిలచినా కారు హాండిల్‌తో ఆమెను తలపైన నేను కొట్టే అవకాశం చిక్కుతుందో, లేదో తెలియదు. అవకాశం దొరికినా అలా కొట్టగలుగుతానో లేదో కూడా నాకు నమ్మకంగా తెలియటం లేదు. ఇంకేదైనా మార్గం చూడక పోయారా?" అంది సుమన.

"ఇంతకన్నా మంచి మార్గం మరింకేం లేదు. మీరు కాస్త ధైర్యం తెచ్చికోవాలి. సుందరి చాలా బలహీనురాలు. పైగా అనారోగ్యంతో తీసుకుంటూంది. ఆమెను కొట్టడం నీకు పెద్దకష్టమైన పనికాదు. ఎదురు తిరిగినా నువ్వామెను సులభంగా నోరు మూయించ వచ్చు. నిన్ను వెంటబెట్టుకుని రమ్మని నేనే ఫోన్‌లో చెపుతాను. నువ్వు రేపు సిద్ధంగా వుండు. కారు హాండిల్ గారేజీలో వుంది. దాన్నితీసి కారు వెనుక సీట్లో పెడతాను. ఆమె స్టీరింగు ముందుకు పోగానే నువ్వు నీ పని కానివ్వాలి. సరేనా?" అడిగాడు రాజారావు.

"సరే!" అంది సుమన.

రాజారావు సంతోషంగా ఈలవేసుకుంటూ, బంగా

శాలో కొచ్చి, మేడ మెట్లెక్కి, బెడ్ రూం కేసి నడిచాడు. సుందరి మత్తుగా పడుకొనే వుంది. తను కూడా ఆమె మంచంపైనే ఒత్తిగిలి పడుకున్నాడు. అతనికి నిద్ర పట్టలేదు. తెల్లారాక తను చెయ్యవలసిన పనులన్నీ నెమరు వేసుకుంటూ, మేలుకునే వుండి పోయాడు. డబ్బులేనన్ని దినాలు, జీవితంలో డబ్బుంటే సుఖపడ వచ్చునన్న పిచ్చి నమ్మకం వుండిందతనికి. డబ్బు చిక్కాక, దానివల్ల కలిగే ఆనందం కన్నా, విచారమే ఎక్కువన్న సత్యం అనుభవంలో కొచ్చింది.

*　　　*　　　*

తెల్లారగానే ముందు డ్రైవర్ను పిలిచి వందరూపాయ లిచ్చి, "నువ్వు అర్జంటుగా విజయవాడ వెళ్ళాలి. అక్కడ అలంకార్ సినిమా వాళ్ళ తాలూకు ఇంపాలా కారు అమ్మ కానికి పెట్టినట్లు తెలిసింది. నేను పంపానని చెప్పి, కారుని ట్రయల్ చూడు. ఇంజన్ పరిస్థితి చెక్ చెయ్యి. ఎంత రేటు చెపుతున్నారో కనుక్కొని రేపు మధ్యాహ్నాని కల్లా వచ్చెయ్!" అన్నాడు రాజారావు.

"చిత్తం బాబూ!" అంటూ డబ్బందుకుని వెళ్ళి పోయాడు డ్రైవరు.

గారేజీ తలుపులు తనే స్వయంగా తీశాడు. ఒక దాంట్లో పెద్ద ప్లిమత్ కారుంది. రెండో దాంట్లో చిన్న ఫియట్ కారుంది. సాయంత్రం తను ఫియట్ తీసుకొని వెళ్ళాలని తీర్మానం చేసుకున్నాడు. ఇనుప హేండిల్ తీసి, ప్లిమత్ కారులో బ్యాక్ సీటులో, కాళ్ళు పెట్టుకొనే దగ్గర పెట్టి, స్పేర్ టయిర్ తీసి, ఫియట్ కారు డిక్కీలో పడేశాడు. అంతా సిద్ధం చేసుకొన్నాక బంగళాలో కొచ్చాడు.

హాల్లో కూర్చుని పేపరు చదువుతున్న సుందరి భర్తను విష్ చేసింది. రాజారావు వెళ్ళి ఎదురుగా వున్న సోఫాలో కూర్చున్నాడు.

"రాత్రి బాగా నిద్ర పట్టిందా?" అడిగాడు రాజారావు.

"ఆఁ! మత్తు మందు వేసుకున్నట్లు, ఒళ్ళు తెలియకుండా నిద్ర పోయాను" అంది సుందరి

"ఆరోగ్య వంతులకలా నిద్ర పోవడం లక్షణం. వస్తాను. అలా ఊళ్ళోకి వెళ్ళి రావలసిన పనివుంది." అంటూ లేచాడు రాజారావు.

"మధ్యాహ్నం విమానంలో మద్రాసు వెళ్దామనుకుంటున్నాను " అంది సుందరి

"మద్రాసా? ఎందుకు?"

"మనం వెళ్ళప్పుడు ఆర్డరిచ్చిన రవ్వల నెక్లెసు తయారుగా వుందట వచ్చి చూసుకొని నచ్చితే వెంటనే తీసుకు వెళ్ళవచ్చునని ఫోన్ చేసి చెప్పారు. రేపు ఉదయం వచ్చేస్తాను." అంది సుందరి.

నిరాశా నిస్పృహాలు నిండుకున్నాయి రాజారావు మనస్సులో. నీరుగారి పోకుండా "ఒక్క రాత్రి ఒంటరిగా యిక్కడ నన్ను గడప మంటావ్?" అన్నాడు.

"సారీ! అంత దూరం ఆలోచించలేదు. పోనీ మీరూ రండి. వెళ్ళొద్దాం "అంది సుందరి.

"నాకా వూరంటే చికాకు. పైగా యివాళ నాకు చాలా పనులున్నాయి. నాలుగు రోజులు ఆగాక వెళ్దాం. నేను కూడా వెంట వస్తాను." అన్నాడు రాజారావు.

"ఆల్ రైటు! మీరొద్దంటుంటే నేను వెళ్ళి చావుకు వేదేముంది. మీరూ వస్తామంటున్నారుగా. అలాగే

నాలుగు రోజులు పోయాక వెళ్దాం." అంది సుందరి లోలోపలే భర్తకు తనపై వున్న ప్రేమకు పొంగిపోతూ.

రాజారావు పదకొండు గంటలకల్లా ఫోన్ చేసి, ఫియట్ కారు తీసుకుని వెళ్ళిపోయాడు.

రాజారావు కోసం ఎదురుచూస్తూ కూర్చుంది సుందరి.

గంట పదయినా అతని జాడలేదు.

ఆమెలో అర్థంలేని అనుమానాలు, భయాలు పుట్టు కొచ్చాయి.

పని మనిషి ద్వారా సుమనను పిలిపించింది. పిచ్చా పాటీ మాట్లాడుతూ కూర్చుంది.

మరో గంట వెనక్కి వెళ్ళింది.

హాల్లోవున్న గోడ గడియారం పదకొండు కొట్టింది. దాంతోపాటే టేబుల్ పై నున్న టెలిఫోన్ కూడా మోగింది.

సుందరి లేచి రిసీవర్ అందుకుంది. అవతల వేపు నుండి రాజారావు కంఠం వినిపించగానే, లోతుగా వున్న ఆమె చిన్న కళ్ళు, తళుక్కుమన్నాయి.

ఐదు నిముషాలు మాట్లాడి, ఫోన్ పెట్టేసి, వచ్చి సుమన కెదురుగా కూర్చుంది'

"వారే ఫోన్ చేసింది." అంది సుందరి.

"వస్తున్నారటనా యింటికి." అడిగింది సుమన.

"లేదు. ఎవరో స్నేహితుడి పెళ్ళట. బజార్లో ఆ మిత్రుడు కనిపించి బలవంతం చేసి లాక్కుపోయాడట. మీ శ్రీమతిని కూడా వెంటనే రమ్మని ఫోన్ చెయ్యమని, వత్తిడి చేస్తున్నాడట. నన్ను రెండు గంటల ప్రాంతంలో బయలుదేరి రమ్మన్నాడు. ముహూర్తం మూడు గంటల

కట." అంది సుందరి.

"అంతరాత్రప్పుడు మీరు ఒంటరిగా ఎలా వెళ్తారు. వారే వచ్చి కార్లో తీసుకొని వెళ్ళ వచ్చుగా?" అంది సుమన.

"ఆ మాటే చెప్పాను. వారి కారును పెళ్ళికొచ్చిన వాళ్ళు పనులమీద తిరిగేందుకు ఉపయోగిస్తున్నారట. ఒంటరిగా రావద్దని వారే చెప్పారు. నిన్ను తోడు తీసుకు రమ్మన్నారు." అంటూ ఆగి, "సుమనా! మా వారికి నా మీదెంత ప్రేమో చూశావా?అందరూ ఆయన్ను నాడబ్బు కోసం కక్కుర్తిపడి చేసుకున్నాడంటారు. నాకు మాత్రం నన్ను ప్రేమించి చేసుకొన్నారని పిస్తుంది, వారి ప్రవర్తన చూసి. నీకేమని పిస్తుంది?" అడిగింది.

"చూడండి! మీరు యజమానులు. నేను మీ దగ్గర పనిచేసేదాన్ని. మా వంటి వాళ్ళకు ఏమీ అనిపించ కూడదు కానీ నేను కోరేది మీ సుఖం, సంతోషం. అంతే!" అంది సుమన.

"మనం స్నేహితులం. కాబట్టి, ఇంత చొరవగా నీతో అన్ని విషయాలు చెప్పుకొంటున్నాను. నువ్వు డ్రైవర్ను రెండు గంటలకల్లా కారు సిద్ధం చెయ్యమని చెప్పి, వెళ్ళి డ్రస్ చేసుకొని టైమ్కు వచ్చెయ్యి. నేను గంట రెస్టు తీసుకొని ఆ తర్వాత డ్రస్ చేసు కుంటాను. సరేనా?" అంది సుందరి.

"ఓ. కే!" అంటూ వెళ్ళిపోయింది సుమన.

* * *

"అన్నీ ఒకేమారొస్తాయి. అయినా డ్రైవరు విజయ వాడ ఎందుకు వెళ్ళాడు. ఎవరు పంపారు వాడ్ని?" అడి గింది గారేజివైపు నడుస్తూ సుందరి.

"అయ్యగారే పంపారని వాడి పెళ్ళాం చెప్పింది" అంటూ వెంట నడచింది సుమన. గారేజీ తలుపులు తీసి, సుందరి లోనికెళ్ళి కారెక్కి స్టీరింగు ముందు కూచుంది. సుమన వెనక సీట్లో ఎక్కేందుకు ప్రయత్నం చేయ బోయింది. సుందరి తిట్టి, ముందు సీట్లో తన ప్రక్కనే కూర్చోమంది.

విధిలేక వచ్చి కూర్చుంది. కారు స్టార్టయింది.

ఆదిలోనే హంసపాదు అన్నట్లయింది. తమ ప్రయత్నానికి ప్రారంభోత్సం. సుమనకెట్లూ పాలుపోలేదు.

సుందరినా స్థితిలో తీసుకెళ్తే, రాజారావు బండారం, తన గుట్టు రెండు బయట పడతాయి. చేతిలోవున్న హాండ్ బాగ్‌ను మెల్లగా వెనక సీటుకు, ముందు సీటుకు మధ్యనున్న ఖాళీ జాగలో జారవిడిచింది.

"మేడమ్! నా హాండ్ బాగ్ పడిపోయింది. కాస్త ఆపండి. వెళ్ళి తీసు కొంటాను." అంది సుమన.

"అక్కడవుంటుందిలే! మళ్ళీ కారాపడమెందుకు. వారు మన కోసం వెయిట్ చేస్తుంటారేమో?" అంది సుందరి.

"కాదు. అందులో తిలకం సీసా వుంది. దాని మూత వాగా లూజు. బ్యాగ్ మొత్తం ఖరాబవుతుంది." అంది సుమన.

సుందరి విసుక్కుంటూ కారాపింది. సుమన దిగి బ్యాక్ డోర్ తీసి ఎక్కగానే కారు స్టార్టుచేసి, "నువ్వక్కడే కూర్చో!" అంది కారు వేగం పుంజుకుంది.

సుమన రెండు వైపులా చూసింది. రోడ్డంతా నిర్మానుష్యంగా వుంది.

మెల్లగా వంగి, ఇనుప హాండిల్ చేతికి తీసుకుంది.

సుందరి డ్రైవ్ చేస్తూనేవుంది. ఇనుపహేండిల్ సీటు భాగా
న్నుంచి పైకి లేపింది. బలంగా సుందరి తలపైన కొట్టింది.

"అమ్మా!" అంటూ సుందరి ప్రక్క కొరిగింది.

సుమన ముందు సీట్లోకి దూకి కారు స్టీరింగు అందు
కుంది. స్పృహ తప్పిన సుందరి శరీరం సీటు పై నుండి
క్రిందకు దొర్లింది. సుమన కళ్ళు విజయ గర్వంతో మెరి
శాయి.

మరో ఐదు నిముషాల్లో కారు మాసబ్ టాంక్
ప్రక్కనున్న పెట్రోలు బంక్ ముందాగింది. అక్కడ
ఫియట్ కారులో కూర్చుని ఎదురు చూస్తున్న రాజారావు
ప్లిమత్‌ను చూడగానే సంతోషంతో దిగొచ్చాడు.

కారులోవున్న బరస్టయిన టైరును తీసి ప్లిమత్ కారు
ఢిక్కీలో వేసుకొని, కారు స్టార్టుచేసి ముందుకుపోనిచ్చాడు

ఆ రోడ్డు అట్టె వెడల్పులేదు అందులో సగ భాగం
మాత్రమే ట్రాఫిక్‌కు వదిలి పెట్టబడివుంది మిగతా సగం
సిమెంటు కాంక్రీటుచేసి, క్యూరింగ్ కోసం నీళ్ళు
పోసివున్నారు. రోడ్డు మధ్యలో కారాపి. ఢిక్కీలోంచి
జాకీ తీసి టైరు మార్చేందుకుద్యుక్తుడైనాడు. సుమన
దిగి క్రింద. నిలబడింది.

మరో రెండు నిముషాల్లో పెద్దగా సైరన్
మ్రోగించుకుంటూ పోలీస్ కారు, దాని వెనుక గవర్న
రుగారి కారు దూసుకొచ్చాయి. రోడ్డుకు అడ్డంగావున్న
ప్లిమత్ కారును చూసి, పోలీసు కారు ఆగిపోయింది.

అందులోంచి దిగిన కమీషనర్ ఆఫ్ పోలీస్,
తిన్నగా ప్లిమత్ వద్దకొచ్చి "ఏమయింది?" అన్నాడు.

రాజారావుకు మతి పోయింది ఏం చెయ్యాలో
తోచలేదు వళ్ళంతా చెమటలు పట్టాయి. బ్యాటరీ లైటు

ముఖచిత్ర వ్యాఖ్యల పోటీ

(బహుమతి రు. 20/–లు)

ఈ నెల ముఖచిత్రాలను (1. అట్ట మీద బొమ్మ 2. అట్ట చివరి బొమ్మ) పరిశీలించండి. ఆ రెండు ముఖచిత్రాలకు సంబంధం వుండేటట్లుగా ఒక్క మాటలో గాని, చిన్న వాక్యంలోగాని వ్రాసి, యీనెల 15వ తేదీలోగా "అపరాధ పరిశోధన, నారాయణ గూడ, హైద్రాబాద్–29" చిరునామాకు చేరేటట్లు పంపండి.

ఒక్కొక్కరు ఎన్ని వ్యాఖ్యలైనా పంపవచ్చు.

మాకు వచ్చిన వ్యాఖ్యలలో, అత్యుత్తమమైన వ్యాఖ్యకు రు. 20–00లు విలువచేసే ప్రముఖ రచయితల డిటెక్టివ్ నవలలు బహుమతిగా పంపుతాము.

ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు. తుది నిర్ణయం సంపాదకులదే. ఫలితాలు వచ్చే సంచికలో ప్రకటిస్తాము.

—×—

మార్చి '72 నెల పోటీ ఫలితాలు:

మార్చి '72 నెల "అపరాధ పరిశోధన" ముఖచిత్రాలకు బహుమతి పొందిన వ్యాఖ్య.

ప్రణయ హంస!

చిత్ర హింస!!

పంపినవారు; శ్రీ యల్. వెంకటరామన్ గార్, యం. బి. బి. యస్, గాంధీ మెడికల్ కాలేజీ, హైద్రాబాదు.

పై విజేతకు యీ నెలాఖరులోగా బహుమతి పుస్తకాలు అందజేయబడతాయి.

తీసి కారు టైరుకేసి చూశాడు కమీషనర్. ప్రక్కనే వున్న బరస్టయిన టయిర్ను చూశాడు. ఆ తర్వాత లైటును కారు లోనికి వేశాడు.

గుండ్రని వెలుగు మధ్య రక్తపు మడుగులో పడి వున్న స్త్రీ కనుపించింది. గవర్నరు కారు సైరన్ దగ్గరయింది. పైలట్ వాన్‌లో వున్న పోలీసుల్ని క్రిందకు దించి, రోడ్డుకు అడ్డంగా వున్న కారును, శవాన్ని, రాజారావును, సుమన్ను హెడ్ క్వార్టర్సుకు తీసుకెళ్ళమని ఆదేశాలిచ్చి, పైలట్ వాన్ ఎక్కాడు కమీషనరు.

సుందరిని వెంటనే హాస్పటల్‌కు పంపారు. బలమైన గాయం తగిలిందే తప్ప, ఆమె ప్రాణం పోలేదు. రాజారావును, సుమనను, హత్యా నేరం పైన అరెస్టు చేశారు.

"ఆ గవర్నరుగారి కారు రాకుండా వుంటే మనం ఈపాటికి ఎక్కడుండేవాళ్ళమో?" అన్నాడు జైలులో పల రాజారావు

"నాకు తెలుసు? హత్యలు చెయ్యడం, చేసి తప్పించుకోవడం అంత సులభం కాదని." అంది సుమన కమ్ముల వెనుక చిక్కిపోయి.

మద్రాసు వెళ్ళిన విమానం ప్రమాదానికి గురయి, అందులోని ప్రయాణికులందరూ చనిపోయారన్న వార్త, స్టేషనలోని రైటరు పెద్దగా చదువుతుంటే విన్న రాజారావు, విభ్రాంతుడై, సుందరిని మద్రాసు పోనిచ్చినా తన అదృష్టం మారేదనుకొంటూ రాజారావు తలను జైలు కమ్ములకేసి బలంగా బాదుకున్నాడు.

హమేషా హంగామా

అసిస్టెంటు కావాలి !

రచన : మంగు రాజగోపాలరావు

—అసిస్టెంట్ కావాలి.

పాతికేళ్ళకు పైన, ముప్ఫైఐదుకు లోపు వయసు కలిగి ఉండాలి. స్విమ్మింగ్, షూటింగ్. డ్రైవింగ్, తెలిసుండాలి. ముఖ్యంగా అవివాహితుడై ఉండాలి. ఇతర బాధ్యత లేవీ ఉండకూడదు. అంటే అతడి మీద ఆధారపడి జీవిస్తున్నవాళ్ళు ఉండ కూడదు. డిటెక్షన్ అంటే ఉత్సాహముండాలి. గ్రాడ్యుయేట్ కాకపోయినా పరవా లేదు. కాని ఇంగ్లీషులో మాట్లాడ గలగాలి.

అప్లికేషన్ ఫారం కావలసిన వారు ఈక్రింది ఎడ్రస్ కు ఒక రూపాయి M. O. చేసి పొందవచ్చును.

సి. యోగీంధర్

(ప్రైవేట్ డిటెక్టివ్)

హాబీబుల్లారోడ్, మద్రాసు-26

* * *

"ఎన్ని అప్లికేషన్లు వచ్చాయి కాత్యాయినీ?" కాత్యాయినిని చూస్తూ అడిగాడు యోగీంధర్.

"ఏభై రెండు" ఒక ఫైలు అందిస్తూ చెప్పింది కాత్యాయిని.

ఒక్కొక్కటే తీసి చదవ సాగేడు యోగీంధర్.

సరైన పెర్సనాల్టీ ఉన్నవాళ్లకి షూటింగ్, డ్రైవింగ్ తెలీదు. అది తెలిసిన వాళ్ళకి. పెర్సనాల్టీలేదు. సగానికి పైగా అప్లికేషన్లు పనికిరానివే.

పెదిమ విరిచాడు యోగీంధర్.

చిరునవ్వు నవ్వింది కాత్యాయిని.

ఓపిగ్గా మళ్లీ అన్నీ పరిశీలించి, ఒక పదిహేను తీసి వేరుచేశాడు

"కాత్యా! వీళ్ళకి పదిహేడో తారీఖుకి రమ్మని ఉత్తరాలు రాయి" అన్నాడు యోగీంధర్.

మరి మిగతావి..."

"వాళ్ళకి ఆ అప్లికేషన్లు తిప్పిపంపి వేస్తూ, వాళ్లు పంపించిన రూపాయి కూడా పంపించెయ్యి" సిగరెట్ వెలిగిస్తూ అన్నాడు యోగీంధర్.

యోగీంధర్ సంగతి కాత్యాయినికి తెలుసు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా సరే, ఉత్తినే ఒకళ్ళడబ్బుకి ఆశించడు

తలవూపింది కాత్యాయిని.

*　　　*　　　*

స్వింగ్ డోర్స్ తోసుకొని లోపలికి వచ్చేడు యోగీంధర్.

గదిలో అయిదుగురూ లేచి నిలబడ్డారు.

"కూచోండి" తనుకూచుంటూ అన్నాడు యోగీంధర్.

వాళ్లు యోగీంధర్ ని పరీక్షగా చూసేరు.

ఆరడగుల మూడంగుళాల విగ్రహం యోగీంధర్ ది కళ్లు లోతుగా ఉన్నా సూదంటూ రాయిలా యిట్టే ఇవతలి వాళ్ళని ఆకర్షిస్తాయి. పెదిమలు బిగించి

నవుడు పైకి తేలి కనిపించే దవడఎముకలు అతడిలోని పట్టుదలని సూచిస్తాయి.

యోగింధర్ని చూడగానే వాళ్ళందరికి ఏదో గౌరవభావం కలిగింది. ఇటువంటి యోగింధర్కి తాము అసలు అసిస్టెంట్గా ఉండడానికి అర్హులేనా? అని ఎవరికి వారు తర్కించుకోసాగేరు.

వాళ్ళందరిని పరీక్షగా చూసేడు యోగింధర్.

"మీ పేరు..." ఆగేడు యోగింధర్.

"నరసన్న" పూర్తి చేసేడొకతను.

"మీ పేరు?" రెండో అతన్ని చూస్తూ అన్నాడు యోగింధర్.

"సుగ్రీవ్" అతడు తన బుగ్గ మీసాలు నిమురుకుంటూ అన్నాడు.

"మీ వయసెంత?" ఏదో అనుమానం కలిగి అడిగేడు యోగింధర్.

"అబ్బాయ్! నా వయసిప్పుడు సరిగ్గా ముప్పైరెండేళ్ళు" గంభీరంగా అన్నాడు సుగ్రీవ్.

యోగింధర్కి కోపం వచ్చింది.

"మీరు ముందు ఎవర్ని పడితే వాళ్ళని అబ్బాయ్, అమ్మాయ్ అనడం మానెయ్యాలి. ప్రస్తుతం మీరు నా దగ్గరికి ఉద్యోగం కోసం వచ్చారన్న సంగతి మర్చిపోకూడదు" కఠినంగా అన్నాడు యోగింధర్.

"సారీసర్! అది నా అలవాటు" తలొంచుకొని అన్నాడు సుగ్రీవ్.

"అదే మానెయ్యమంటున్నాము" అని మరొకతన్ని చూస్తూ "మీ పేరు" అడిగేడు యోగింధర్.

చక్రపాణి సర్" వినయంగా అన్నాడతడు

మరొకతన్ని చూసేడు యోగీంధర్.

అతడు గొంతు సవరించుకున్నాడు. కొన్నిక్షణాలు మౌనంగా వూరుకొని, "నా పేరు భగవాన్లు" శాంత గంభీర స్వరాలతో అన్నాడు.

"మీ పేరు రాజా కదూ!"ఆఖరి వ్యక్తిని చూస్తూ అన్నాడు. యోగీంధర్.

"ఎస్ సర్" అన్నాడతడు.

కాస్సేపు ఊరుకొని, గొంతు సవరించుకున్నాడు యోగీంధర్.

అతడేం చెప్పబోతాడోనని ఆసక్తిగా యోగీంధర్‌నే రెప్పవాల్చకుండా చూస్తున్నారంతా.

"వెల్? ఈ యింటర్వ్యూకి మొత్తం పదిహేను మందిని పిలిపించిన సంగతి మీకందరికి తెలిసిందే షూటింగ్ టెస్ట్, ఛేంజింగ్ ఆఫ్ వాయిస్ టెస్ట్... వీటిలోనే డ్రైవింగ్ టెస్ట్ చాలా మంది ఫేలయ్యారు. వీటన్నిటికి తట్టుకొని మిగిలిన వారు మీరైదుగురు మాత్రమే," అంటూ ఊపిరి పీల్చుకున్నాడు యోగీంధర్.

నిశ్శబ్దంగా వింటూన్నారంతా.

"...ఇపుడు మీకు మరికొన్ని పరీక్షలు పెడుతున్నాను.అందులో మొదటిదిఇవాళ.జాగ్రత్తగా వినండి.

ఉడ్‌లాండ్స్ హోటల్లో,రూం నెంబర్,నూట యిరవైలో ఒక అమ్మాయి ఉంటుంది. పేరు గ్లోరి.పాతికేళ్లుంటాయేమో.కి. గ్లోరి దగ్గర అయిదు రహస్యమైన పత్రాలున్నాయి.అవి మీరు సంపాదించి తేవాలి.అంటేఒక్కొక్కళ్లు ఒక్కొక్కటి తెస్తేచాలు.ఇరవయినాలుగ్గంటల్లోగా మీరు అవి సంపాదించాలి,"అంటూ వాళ్ళని చూసేడు యోగీంధర్.

నరసన్న తీవ్రంగా ఆలోచిస్తున్నాడు.

సుగ్రీవ్ కుర్చీలో వెనక్కి వాలి. కళ్లుమూసుకొని, బుగ్గమీసాల్ని దువ్వుకుంటున్నాడు.

చక్రపాణి పేపర్ వెయిట్ ని శ్రద్ధగా పరిశీలిస్తున్నాడు.

భగవాన్లు, మౌనంగా ఆలోచిస్తున్నాడు.

రాజా చిన్నగా దగ్గేడు.

యోగీందర్ చెప్ప మన్నట్టుగా చూసేడు.

రాజు గొంతు సవరించుకొని, "సర్! ఆకాయితాల్లో ఏముందో తెలుసుకోవచ్చా" అడిగేడు.

యోగీంధర్ తలవూపి," చెపుతాను. వినండి. ఆ యితాల్లో మీకు తర్వాత చెయ్యబోయే టెస్ట్ గురించి వ్రాసి వుంటుంది. అంటే ఆకాయితాలు సంపాదించిన వాళ్లకే ఆ తర్వాత టెస్టులో నిలబడే అర్హత వుంటుంది" తాపీగా అన్నాడు.

అయిదుగురూ లేచి నిలబడ్డారు.

"ఓ.కె. సర్! మేం వెళ్తున్నాం"అన్నారంతా.

"విష్‌యూ బెస్ట్ ఆఫ్ లక్" రాజుని చూస్తూ అన్నాడు యోగేంధర్.

* * *

రూం నెంబర్ నూటయిరవై ముందాగి వేళ్ళతో శబ్దం చేశాడు చక్రపాణి.

"కమిన్" సన్నగా వినిపించింది.

తలుపు తోసుకుని లోపలికి ప్రవేశించాడు చక్రపాణి

ఎదురుగా సోఫాలో ఒక యువతి కూచుని వుంది. పాతికేళ్ళుంటాయి ఆమెకి. కళ్ళు తిప్పుకోలేని అందం

ఆమెది.

చక్రపాణి ఆమెను చూస్తూ నిలబడ్డాడు.

"రండి. కూచోండి" అంటూ ఆమె ఆహ్వానించింది.

పాణి కూచున్నాడు.

"మీరు..." ఆగిందామె.

సర్దుకుని కూచున్నాడు చక్రపాణి

"నా పేరు సుదర్శనం సినిమా ప్రొడ్యూసర్ని. తెలుగులో ఒక కలర్ పిక్చర్ తీస్తున్నాను. అందులో హీరోయిన్‌గా కొత్త వాళ్లని తెరకి పరిచయం చేద్దామని నా ఆశయం.

పొద్దునమిమ్మల్ని క్రింద చూశాను. మీరే హీరోయిన్ పాత్రకి కరెక్టుగా సరిపోతారనిపించింది. మేనేజర్‌ని మీ గురించి అడిగి వచ్చేను" ఆగేడు పాణి.

గ్లోరి ముఖం వికసించింది.

"జస్టెమినెట్" అంటూ లోపలికి వెళ్లి, ఫ్రిజ్ తెరిచి రెండు విస్కీ సీసాలు, సోడాలు తెచ్చింది

వాటిని చూడగానే చక్రపాణి కంగారు పడ్డాడు.

"సారీ మేడమ్! నాకిలాంటి అలవాటు లేదు" అన్నాడు. గ్లోరి పకపకా నవ్వింది.

"పోనీ, ఇప్పుడు అలవాటు చేసుకోండి" అంటూ సోఫాలో అతడికి తగుల్తూ కూచుంది.

పాణి పక్కకు జరిగేడు గ్లోరి ఒక చెయ్యి అతడి మెడచుట్టూ వేసి, మరొక చేత్తో గ్లాసు అతడి పెదిమల దగ్గరికి చేర్చింది.

పాణి ఇబ్బందిగా చూసేడు.

"ఏం, నేనందగాలేనూ" అంటూ గ్లోరి అతడి తలని ముందుకివంచి పెదిమల్ని అందుకోబోయింది.

చక్రపాణి ఛీవాళ్ళ లేచి నిలబడ్డాడు.

"మేడమ్ హద్దులు దాటి ప్రవర్తిస్తున్నారు" కోపంగా అన్నాడు

"మిస్టర్ పాణీ! కోరి వచ్చిన ఆడదాని కాదనకు" నవ్వుతూ అంది గ్లోరి.

అదిరి పడ్డాడు పాణి తన పేరు గ్లోరి కెలా తెలిసింది.

గ్లోరి విలాసంగా కాళ్లు వూపుతూ అంది.

"నాకంతా తెలుసు మిస్టర్ చక్రపాణీ! నీకు కాయితం కావాలంటే..." అతడి చెయ్యి పట్టుకుని లాగిందామె. చెయ్యి విదిలించుకున్నాడు పాణి.

"పాణీ! డిటెక్టివ్ అన్నవాడు ఏ పనికైనా సిద్ధంగా ఉండాలి. ఈ మాత్రం తెగించలేనివాడివి నువ్వెలా డిటెక్టివ్ కి పనికొస్తావోయ్!" హేళనగా అంది గ్లోరి

పాణి దెబ్బతిన్నట్టుగా చూసేడు.

"ఈ ఉద్యోగమైనా వదులుకుంటాను గాని నా కంఠంలో ప్రాణం వుండగా అలా జరగనివ్వను." విసురుగా బైటికి నడిచేడు పాణి.

గ్లోరి పకపకా నవ్వింది

* * *

గ్లోరి కారు పార్క్ చేసి, షాపులోకి నడిచింది.

ఎవరూ చూట్టం లేదని నిశ్చయించుకుని నరసన్న ఆమె కారు దగ్గరికి వచ్చాడు.

చటుక్కున స్టీరింగ దగ్గరికి చెయ్యిపోనిచ్చి, తోసేశాడు. కనురెప్ప పాటు కాలంలో అతడి వేళ్లు అక్కడి వైర్లని డిస్కనెక్ట్ చేశాయి.

ఏం ఎరగనట్లు షాపులోకి వెళ్లేడు.

ఆదే క్షణంలో....

"ఇప్పుడెలా? నాకవి అర్జెంటుగా కావాలి" అంటోంది గ్లోరి

"సారీ మేడమ్! స్టాకు అయిపోయాయి. ఒక్క నాలుగు రోజుల్లో వస్తా " అంటున్నాడు మానేజర్.

నర్సన్న ఆమెని సమీపించాడు

"మీకొక్కవల్సింది XXX పౌడర్ డబ్బాలు కదూ!" అడిగేడు.

"ఔను." అంది గ్లోరి అతడ్ని పరీక్షగా చూస్తూ.

"మీ కభ్యంతరం లేకపోతే నాతో రండి ప్రక్క రోడ్‌లో నాకు తెలిసిన షాపు ఒకటుంది. అక్కడ అవి దొరుకుతాయి." అన్నాడు నరసన్న.

"పదండి" అన్నది గ్లోరి నడుస్తూ

"ఇద్దరూ షాపులోంచి బయటకి వచ్చేరు.

"టాక్సీ" అని పిలిచింది గ్లోరి

"టాక్సీ ఎందుకు? మీరు కార్లో వచ్చినట్లున్నారు" అన్నాడు నరసన్న.

"కాని ఆ కారు కదలదు" అన్నది గ్లోరి.

"ఏం?"

"ఇగ్నిషన్ వైర్లని మీరు డిస్కనెక్ట్ చేశారు కదాని మిస్టర్ నర్సన్నా" నవ్వుతూ అంది గ్లోరి.

అదిరి పడ్డాడు నరసన్న.

"ఏం? మీ రహస్యం నాకెలా తెలిసిందనా మీ అనుమానం? మిస్టర్ నర్సన్నా! ఇంకెప్పుడూ కాపీ పరిశోధనలు చెయ్యకండి. ఎప్పుడో యోగీంధర్ గారి పరిశోధనలో ఈ రకం సీక్వెన్సుందని ఇప్పుడు కూడా మీరిలా

చేసి ఆకాయితం సంపాదిద్దామనుకున్నారు. కాని మీ పప్పులు నా దగ్గర ఉడకవు. ఇలా కాపీడిటెక్టువ్లు ఎన్నాళ్లు చేస్తారు? అలా చేస్తూ డిటెక్టివ్ గా చలామణి అయ్యేకంటే ఎందులోనన్నా పడిచావరాదూ?" అని విసవిసా నడిచి టాక్సీలో కూచుంది

నర్సన్న ముఖం జేవురించింది.

* * *

తలుపుతోసుకుని లోపలికి ప్రవేశించిన వ్యక్తిని చూసి అదిరిపడింది గ్లోరీ.

ఎదురుగా సుగ్రీవ్ నిలబడి ఉన్నాడు. ఒక చేత్తో బుగ్గ మీసాలు నిమురుకుంటున్నాడు. మరొక చేతిలో నల్లని పిస్టల్ గ్లోరీవైపు గురిపెట్టి వుంది. నోట్లో చుట్ట కొరికి ఉమ్మేశాడు.

"ఎవరు మీరు? ఏం కావాలి" వెనక్కి అడుగువేస్తూ అంది గ్లోరీ

సుగ్రీవ్ గంభీరంగా నవ్వేడు

గ్లోరీ చెయ్యి డ్రాయిర్ మీద పడింది

"అమ్మాయ్! ఆపదలో పడతావ్" సుగ్రీవ్ కళ్లు చిత్రంగా మెరిశాయి.

చెయ్యి తీసేసింది గ్లోరీ

"అసలెవరు మీరు? ఏమిటీ దౌర్జన్యం? ఏం కావాలి మీకు" గబగబా అంది.

"నీ దగ్గరున్న రహస్యపత్రాలు కావాలి"

"రహస్యపత్రాలా? అంటే?"

సుగ్రీవ్ పిస్టల్ని ఎగిరేసి పట్టుకున్నాడు.

గ్లోరీ గతుక్కుమంది.

"అమ్మాయ్! ఎరగనట్లు మాట్లాడక ఆడవాళ్లు

అబద్ధాలాడ కూడదు." నవ్వుతూ అన్నాడు సుగ్రీవ్.

అలాగే నిలబడింది గ్లోరి

"అమ్మాయ్! నన్నాట్టే విసిగించక. నాకు దయా దాక్షిణ్యాలు అసలే లేవు చుట్ట కాల్చినట్టు కాల్చేయ గలను జాగర్త" గంభీరంగా అన్నాడు సుగ్రీవ్.

చేసేదిలేక ఒక కాయితం తీసిఇచ్చేసింది గ్లోరి.

"అమ్మాయ్! ఇలాచెప్పినట్లు చేస్తే ముందు ముందు వృద్ధిలోకి వస్తావ్! జాగ్రత్తగా తలుపేసుకో. అసలే ఆడ పిల్లవి" అంటూ బయటికి నడిచేడు సుగ్రీవ్.

* * *

రాత్రి పది గంటలైంది.

భగవాన్లు కారిడార్‌లో నడుస్తూ అప్పుడప్పుడు ఆగి వెనక్కి చూస్తున్నాడు. దీపాలు గుడ్డిగా వెలుగు తున్నాయి.

రూం నెంబరు నూటయిరవై ముందాగేడు. వంగి తాళం కన్నంలోంచి లోపలికి చూసేడు భగవాన్లు.

లోపల బెడ్ మీద గ్లోరి గాఢ నిద్రలో మునిగి వుంది. చిన్నలైటు మాత్రం వెలుగుతోంది

కాస్సేపు ఆలోచిస్తూ నిలబడ్డాడు భగవాన్లు

జేబులోంచి ఒక చిన్న బల్బు తీసి, తాళం కన్నంలో పెట్టేడు. ఒకచిన్న పుల్ల తీసి, దానితో ఆ బల్బుని లోపల పడేటట్టుగా మెల్లగా తోసేడు. ఆ బల్బు రూంలో పడి, పగిలింది దాన్లోంచి పొగ బయల్దేరి గది అంతా వ్యాపించింది.

కాస్సేపు ఊరుకుని, జేబులోంచి రివాల్వర్ తీసి సైలెన్సర్ బిగించేడు. తాళం కన్నం గురిచూసి, ట్రిగ్గర్ నొక్కేడు.

టస్ మంది రివాల్వర్.

క్లిక్ మన్న శబ్దంతో తలుపు తెరుచుకుంది.

నెమ్మదిగా లోపలికి అడుగు పెట్టేడు భగవాన్లు

"వెల్‌కమ్ మిస్టర్ భగవాన్లు!"

ఎదురుగా గ్లోరీ నవ్వుతోంది.

త్రుళ్లి పడ్డాడు భగవాన్లు! క్లోరోఫాం పని చెయ్య లేదా?

"చాలా శ్రమ పడ్డారుగాని భగవాన్లూ! ముందిలా కూర్చోండి. డ్రింక్స్ తీసుకొస్తాను" విలాసంగా నడుస్తూ లోపలికి నడిచింది.

అయోమయంగా ఆమె వెళ్ళినవైపే చూస్తూ సోఫాలో కూలబడ్డాడు భగవాన్లు

డ్రింక్స్ తీసుకొచ్చి, ఇచ్చింది గ్లోరీ.

భగవాన్లు మౌనంగా అందుకున్నాడు.

"మీకు కావాల్సింది ఇదేగా" ఓ కాయితం పట్టుకుని అడిగింది గ్లోరీ.

తలెత్తి చూసేడు భగవాన్లు.

"తీసుకోండి" ఇచ్చింది.

"మిస్ గ్లోరీ! నువు దయాధర్మంగా ఇచ్చింది నాకక్కరలేదు." శాంత గంభీరస్వరంతో అన్నాడు భగవాన్లు.

"మిస్టర్ భగవాన్లూ! అపార్థం చేసుకోకండి. పాపం, ఇంత కష్టపడ్డారు కదా అని ఇస్తున్నాను ఇప్పటి! ఈ కాయితం సంపాదించింది ఒక్కడే. అదిగాక యోగింధర్ గారు పెట్టిన గడువు కూడా పూర్తి కావచ్చింది అందుకే మీకిస్తున్నాను తీసుకు వెళ్ళండి" అన్నది గ్లోరీ.

ఆలోచనలో పడ్డాడు భగవాన్లు.

అటూ ఇటూ చూసి, చటుక్కున ఆ కాయితం

తీసి జేబులో పెట్టేసుకున్నాడు.

గ్లోరి నవ్వింది.

"చాలా థాంక్స్ గ్లోరి! వస్తాను" అని వెళ్ళబోయాడు.

"మిస్టర్ భగవాన్లు! ఇల్లలగ్గానే పండుగకాదు" హేళనగా నవ్వుతూ అంది గ్లోరి.

ఆమె మాటల్లో అర్థం ఆలోచిస్తూ బయటికి నడిచేడు భగవాన్లు.

* * *

తలుపు వెయ్యబోతున్న గ్లోరి ఆగి, ఎదురుగానున్న రూంవైపు చూసింది

ఆ గుమ్మంలో ఒక యువకుడు తనవైపే పరీక్షగా చూస్తూ నిలబడి ఉన్నాడు.

అతన్నెక్కడో చూసి నట్లయింది. వెంటనే జ్ఞాపకం కూడా వచ్చింది.

ఆనాటి సాయంత్రం......

గ్లోరి రోడ్ మీద నడుస్తోంది. చటుక్కున వెనక్కి తిరిగి చూసింది.

ఇంకా వెంబడిస్తున్నాడు అతడు. అర గంటనించి గ్లోరి ఎక్కడికెళ్తుంటే అక్కడికి ఫాలో అవుతున్నాడు. గ్లోరి దీనంతేమిటో తెలుసుకోవాలనుకుంది.

వెనకనించి ఈల పాట వినిపిస్తోంది.

చటుక్కున ఆగింది గ్లోరి.

"మిస్టర్!"

తనని దాటిపోతున్న అతడ్ని పిలిచింది గ్లోరి.

"ఎస్ మేడమ్! పిలిచారా?" ఆగి, వెనక్కి తిరిగి అడిగేడు.

"ఎవరు మీరు? ఎందుకిలా నన్ను వెంబడిస్తు న్నారు?" కోపంగా అడిగింది.

కాస్సేపు ఊరుకున్నాడతడు.

గ్లోరి విసుగ్గా చూసింది.

"నిజం చెప్ప మంటూరా? అబద్ధం చెప్పమంటూరా?" పాంట్ జేబుల్లో చేతులు దూర్చి, సినిమా సెల్‌లో అడి గేడతడు.

గ్లోరికి నవ్వొచ్చింది.

"ఆల్ రైట్! నిజమే చెబుతున్నాను. నూటికి, కోటికి కూడా మీలాంటి అందగత్తెలుండరు. ఇంత అందాన్ని ఇప్పటిదాకా నేనెక్కడ చూడలేదు. హిందీ యాక్టర్స్ కూడా మీ కాలిగోటికి కూడా సాటిరారు. సో, నేనిలా మీ వెంట పడ్డానంటే కారణం పూర్తిగా మీ అందమే" సూటిగా చూస్తూ అన్నాడు.

అంతే! చిత్తైపోయింది గ్లోరి. పొగడ్తకి లొంగి పోని ఆడ దుండదు.

"మీ పేరు?" నడుస్తూ అంది.

"రాజా" అన్నాడు.

"ఏం చేస్తున్నారు?"

"ప్రస్తుతం మిమ్మల్ని చూస్తూన్నాను. మీ అను మతి ఉంటే జీవితాంతం...." మత్తుగా ఆమె కళ్ళల్లోకి చూస్తూ అన్నాడు రాజా.

ఆ కళ్లలో ఎంతో ఆకర్షణ ఉంది.

ఆలోచనల్లోంచి తెప్పరిల్లిందిగ్లో రి.

ఇప్పుడు కూడా అలాగే చూస్తున్నాడతడు.

గ్లోరి నేదో మత్తు ఆవహించినట్లయింది.

"మేడమ్! అయితే మీరు యిక్కడ ఉంటున్నారన్న మాట" గదిలోకివస్తూ అన్నాడు రాజు

ఉలిక్కి పడింది గ్లోరి.

"ఆఁ అవును మీరెప్పుడు ఈ గదిలోకి వచ్చేరు?" అనుమానంగా అడిగింది

"ఆ రూం మా ఫ్రెండిది. తను వచ్చే దాకా కూచోమని చెప్పి, తాళంచెవులిచ్చి ఎక్కడికో వెళ్లేడు" అంటూ సోఫాలో కూచున్నాడు రాజా.

ఎదురుగా సోఫాలో కూచుంది గ్లోరి

రాజు కాళ్లు ఆమె కాళ్లకి తగుల్తున్నాయి.

గ్లోరిలో కరెంటు ప్రవహిస్తున్నట్లయింది.

ఆమె అర చేతుల్లో చెమట పట్టింది.

ఎంత అందం రాజాది! ఆ ఉంగరాల జుత్తు, సన్నని మీసకట్టు, చురుకైనా ఆ కళ్లు— అబ్బా! ఆ కళ్ళలో ఎంత ఆకర్షణ?

ఆమె మనసులో ఎక్కడో రాజా డిటెక్టివ్ అనీ, లొంగిపోకూడదనీ ఉంది. ఆ ఆలోచనని నొక్కి పెడు తోంది

ఎంత ప్రయత్నించినా గ్లోరి రాజాని చూడకుండా ఉండలేక పోతోంది

"చ-తనిలా అయిపోతోందేం? లేదు ఆ కళ్ళల్లో ఏదో మెస్మరిజం ఉంది" అనుకుంది.

ఆమెలోని సంఘర్షణ పసికట్టేడు రాజా.

ఆమె భుజాల మీద చేతులు వేసి, మొహానికి దగ్గరగా మొహం వంచి, ఆమె పెదిమల్ని తన పెదిమలతో పట్టుకున్నాడు.

అంతే! గ్లోరి పూర్తిగా లొంగిపోయింది.

* * *

మర్నాడు......

యోగీంధర్ పార్క్ ముందు కారాపేడు.

వాచీ చూసుకున్నాడు.

సరిగ్గా తొమ్మిది గంటలైంది.

కాత్యాయిని సరిగ్గా తొమ్మిది గంటలకల్లా అక్కడ ఉంటానని చెప్పింది.

"ఇంకా రాదేం?" అనుకున్నాడు విసుగ్గా.

కారుకి జేరుబడి. సిగరెట్ వెలిగించాడు.

"బాబూ! ఓ పైసా ధర్మం" దీనంగా ఓ ముష్టి వాడు అడుగుతున్నాడు.

జేబులోంచి ఓ పావలా తీసి, పడేశాడు యోగీంధర్.

నమస్కారంచేసి వెళ్లిపోయాడు ఆ ముష్టివాడు.

ఆ ముష్టివాడు వెళ్లిన వైపే చూస్తూ, సిగరెట్ పొగ వదిలేడు.

"ఆ నడక... అదేనడక.... పూర్ ఫెల్లో" నవ్వుకున్నాడు.

జేబులోంచి రూపాయినోటు తీసి, పెన్‌తో దాని మీదేదో రాశాడు.

"ఈ మేకప్ టెస్ట్‌లో తను గెల్చినట్లే. యోగీంధర్ గుర్తుపట్టలేక పోయాడు తనని" అనుకుంటూ నడుస్తున్న ముష్టివాడికి వెనకనించి చప్పట్లు వినిపించేయి.

వెనక్కి తిరిగి చూసేడు.

యోగీంధర్ చెయ్యూపూపేడు.

దగ్గరికి వెళ్లేడు ఆ ముష్టివాడు.

"ఇంద, ఈ రూపాయి తీసుకో!" అని నోటు అతడి

చేతుల్లో పడవేసి, కారెక్కి స్టార్ట్ చేసేడు యోగీంధర్.

నోటు వైపు చూసేడు.

దాని మీద ఇలా రాసుంది.

"సారీ మిస్టర్ భగవాన్లూ? హార్టీ కండోలెన్సస్"

* * *

"టక్...టక్..."

తలుపు శబ్దమైంది.

యోగీంధర్ లేచి వెళ్ళి తలుపు తీసేడు.

"టెలిగ్రామ్ సర్"

ఎదురుగా ముక్కు క్రింద తుడుచుకుంటూ అన్నాడు టెలిగ్రాం మెసెంజర్.

యోగీంధర్ అందుకుని, పెన్ కోసం జేబులు వెతికేడు.

"ఇదుగో సార్ పెన్" అంటూ ఇచ్చేడు.

సంతకం పెట్టేసి, పెన్ తిరిగిచ్చేశాడు.

అతడో మారు ముక్కు కింద తుడుచుకుని మెట్లు దిగేడు.

యోగీంధర్ నవ్వుకున్నాడు. సుగ్రీవ్ తన కళ్ళనే కప్పాలనుకున్నాడు.

చప్పట్లు కొట్టి పిల్చాడతడిని.

ఆ టెలిగ్రాం మెసెంజర్ లోపలికి వచ్చేడు.

"మిస్టర్ సుగ్రీవ్!" నవ్వుతూ అన్నాడు యోగీంధర్.

అతడేం మాట్లాడలేదు.

"మీసాలు లేకపోయినా పాతలవాటు కొద్దీ తడుముకోకుండా వుంటే..." యోగీంధర్ ఇంకా ఏదో అనబోయాడు.

తలుపు చప్పుడైంది.

తలుపు తీసేడు యోగీంధర్.

ఎదురుగా సుగ్రీవ్....... బుగ్గ మీసాలు నిమురు కుంటూ.... నోట్లో చుట్టతో...

యోగీంధర్ కనుబొమలు ముడిచాడు. వెంటనే ఆ మెసెంజర్ ఎవరో బోధ పడింది మనసారా అతడిని అభినందించుకున్నాడు.

"అబ్బాయ్! అన్నాడు" సుగ్రీవ్

యోగీంధర్ విసుగ్గా చూసేడు.

సద్దుకున్నాడు సుగ్రీవ్.

"సర్! మీరు నాకప్పగించిన మొదటి పని జయ ప్రదంగా నిర్వహించేను కాని మేకప్ టెస్ట్‌లో పాల్గొన బోవటంలేదు. కారణం చెప్తాను వినండి. నిజం చెప్పాలంటే నేను మేకప్ మరొకళ్లు గుర్తు పట్టలేనంతగా వేసుకోలేను. మీరు గుర్తుపట్టలేకుండా ఉండాలంటే నా తరం కాదుకదా, ఆ బ్రహ్మ తరం కూడా కాదు అదీగాక నా మీసాల్ని ఈ జన్మలో తియ్యనని ఒట్టు పెట్టుకున్నాను.

సో, ఈ టెస్ట్‌లో నేను ఫేలయినట్లుగా ఒప్పుకుంటు న్నాను." అని యోగీంధర్ నుండి జవాబు కూడా ఆశించ కుండా పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ బయటికి నడి చాడు సుగ్రీవ్.

అతడు వెళ్లిన వైపే చూస్తూ నిట్టూర్పు విడిచి మెసెంజర్ వైపు తిరిగేడు యోగీంధర్.

"కంగ్రాచ్యులేషన్స్ మిస్టర్ రాజా! నీ మేకప్ అమోఘం" అంటూ అతడి చెయ్యి ప్రగాఢంగా అదిమేడు యోగీంధర్.

*

"అసలు హంతకులు"

రచన : కె.వి.బాలప్రకాశ్ రెడ్డి

అది పెద్ద హాలు. హాలు మధ్యలో టేబుల్ ఉంది. టేబుల్ చుట్టూ ఉన్న నాలుగు కుర్చీలలో నలుగురు పేకాడుతున్నారు.

హాలుకు బంధోబస్తుగా ఉన్న పెద్ద ద్వారముంది ద్వారానికి ఎదురు గుండా టైంపీసు. ఒక మూల టెలి ఫోన్ ఉంది.

టైంపీసు పన్రెండు గంటలు చూపింది.

"కుమార్! పన్నెండు అయ్యింది. ఇంకా బాస్ రాలేదు." అన్నాడు ఒకడయిన నరేష్.

"ఏముంది నాలుగు లక్షలు చేతిలో ఉన్నాయి. వస్తాడన్న నమ్మకమేముంది....?" నసిగాడు కుమార్.

"ఛ! మన బాస్ అలాంటి వాడు కాదు" బాస్ పై ఉన్న నమ్మకంతో అన్నాడు శశీధర్.

"ఆ డిటెక్టివ్ చంద్రప్రకాశ్ వెంట పడ్డాడో ఏమో? వాడిని కప్పిపుచ్చి, తప్పుకొని రావడానికా ఆల స్యం, లేక ఆ డబ్బు మీది ఆశ..." అని విజయ్ అనబోతుం డగా "ఛఛ! అన్ని మీకు అనుమానాలే, ఏ కారణం చేతో మనిషికి ఆలస్యం అయితే ఉన్నవీ లేనివన్ని ఊహించు కొంటారు... సరే మీ అనుమానం కూడా తీరాలిగా, ఇంకో గంట సేపు ఆగి చూద్దాం" అన్నాడు శశీధర్. బాస్ తరువాత పై చేయి శశీధర్ దే. తిరిగి అందరూ ఆటలో లీనమైపోయారు.

"ట్రింగ్ ...ట్రింగ్ ...ట్రింగ్" మూలమన్న టెలిఫోన్ మ్రోగింది. శశిధర్ రిసీవర్ ఎత్తాడు.

"హల్లో ...అ. ఆ.., నేను శశీధర్‌ను మాట్లాడుతున్నాను... ఆ.... అందరూ ఇక్కడే ఉన్నాము."

"హల్లో శశీ...నేను మీబాస్ మురళీధర్‌ని డిటెక్టివ్ చంద్రప్రకాశ్ నావెంటపడ్డాడు వాని కంట్లో కారం కొట్టి తప్పించుకొని, పొంచి వుండి వాన్ని బంధించాను. సంచిలో వేసిమూత కట్టి, ఊరి వెలపల ఊడల మర్రి చెట్టు కాడ పడేశాను ఆ సంచిని మీరొచ్చి తీసుకెళ్ళి, అతిథి సత్కారాలు చెయ్యండి. వాడు జగత్‌కిలాడి. ఎటువంటి పరిస్థితులలో నైనా మూత మాత్రం తెరువకండి. ఏ మాత్రం వీలు చిక్కినా తప్పించుకు పారిపోతాడు. జాగ్రత్త..." అంటూ బొంగురుగా వినిపించింది అవుతలి కంఠం.

"మీరెక్కడి నుండి మాట్లాడుతున్నారు." అడిగాడు శశి.

"మర్రిచెట్టు దగ్గరలోనే ఉన్న పబ్లిక్ టెలిఫోన్ బూత్‌నుండి. నేనూ వస్తున్నాను. నేనొచ్చేసరికి పని జాగ్రత్తగా పూర్తి చెయ్యండి"

"ఓ. కె. బాస్" అంటూ రిసీవర్ పెట్టేశాడు. మిగతా వారి కందరికి బాస్ చెప్పినే పని చెప్పాడు.

అందరూ ఊరి చివర మర్రి చెట్టును చేరుకున్నారు. ఫోన్‌లో బాస్ చెప్పినట్టు అక్కడ మూత బిగించిన సంచి ఉంది. అందులోని శరీరం తప్పించుకోటానికి విశ్వప్రయత్నం చేస్తుంది. నోటికి గుడ్డలు బిగించారు కాబోలు. మాటలు వినరావటం లేదు. కాని చిన్నగా మూల్గు విపబడుతుంది.

నలుగురు నవ్వుకుంటూ ఆ సంచిని ఎత్తుక పోయారు.

* * *

సంచి టేబుల్ పైన ఉంది. శశీధర్, నరేష్, కుమార్ విజయ్ నలుగురూ టేబుల్ చుట్టూ నిలబడి విరుగ పడి నవ్వుతూ, వికటాట్టహాసం చేస్తున్నారు.

"రాస్కెల్! మా ప్రతి ప్లానుకు అడ్డొస్తూ చెడ గొడ్తావా" అంటూ ఒక్క పోటు పొడిచాడు శశీధర్.

ఆ దెబ్బకు సంచి టేబుల్ మీది నుండి క్రింద పడింది. క్రింద పడగానే విజయ్ బలం కొద్దీ కాలితో తన్నాడు. సంచి మూల వద్దకు దొర్లింది. అక్కడి నుండి వంగి శశీధర్ రెండు చేతులు బిగపట్టి కొట్టాడు.

"బాస్ వెంట పడ్తావా బద్మాస్... ఇప్పుడెవరి వెంట పడ్తా"వంటూ సంచి మధ్యలో, శరీరం కడుపు భాగంలో గ్రుద్దాడు కుమార్. ఆ సంచిని అమాంతం లేవట్టి దూరంగా ఎత్తేశాడు నరేష్. ఆ సంచిలోని శరీరం బాధతో ఎగిరెగిం పడింది "అః. ఉ..."అంటూ చిన్నగా బాధగా మూల్గు వస్తుంది సంచిపైన అక్కడక్కడ రక్తం వస్తూ తడిసిన మరకలగుతున్నవి.

డిటెక్టివ్ .చంద్రప్రకాశ్...హః.... హః. హః అంటూ సంచినీ కొడ్తూ, తంతూ, లేవట్టి పారెస్తూ ఫుట్ బాల్ ఆటలా ఆడుతూ నవ్వసాగారు.

"చేతులెత్తండి" అంటూ పిడుగు లాంటి అరపు వచ్చింది. నలుగురూఅటువైపు దృష్టిని మరలించారు.

ద్వారం వద్ద డిటెక్టివ్ చంద్ర ప్రకాశ్ నిల బడ్డాడు. అతని చేతిలో నల్లగా మెరుస్తూ, పొగలుగ్రక్క డానికి సిద్ధంగా రివాల్వర్ ఉంది. డిటెక్టివ్ వెనుకగా ఇన్

మీరే న్యాయనిర్ణేతలు అయితే:

(జవాబులు)

1. ఈ కేసులో, నిజానికి సత్యం డ్యూటీకాదు సిగ్నల్ ఇవ్వటం. అయినా ఇచ్చాడు. అంటే దాని బాగోగులు, పూర్తి బాధ్యత సత్యం వహించ వలసిందే. అంతేకాకుండా సత్యానికి కనిపిస్తున్న రోడ్ విశ్వానికి కనిపించడం లేదు. కాబట్టి సత్యం మాటల్నే నమ్మ వలసి వచ్చింది. అలాంట ప్పుడు ఏదైనా తప్పు జరిగితే, దానికి కారణం ఆతనే అవుతాడు. కాబట్టి సత్యం ఓడిపోక తప్పదు.

–(సమస్య– 57 వ పేజీలో)

* * *

2. ఈ విషయంలో మనం డాక్టర్ని తప్పు పట్టలేం. డాక్టర్ దగ్గరికి వచ్చే ప్రతివాడూ తన రోగాన్ని గురించి గోరింతలు కొండంతలు చేసి చెపుతుంటాడు. అలాగని అందర్ని తనే చూసుకోగలడా?

ఒకవేళ సీరియస్ అయి, డాక్టర్ అవసరమే ఏర్ప డితే, వారే స్వయంగా వచ్చివుండవల్సింది. లేదా కబురు పంపించాలి. కనీసం ఫోన్ అయినా చేయవచ్చు. అలాంటి ప్రయత్నాలు ఏమీ లేనప్పుడు, డాక్టర్ని నిందించి ప్రయో జనం లేదు. ఆయన నిర్దోషి.

(సమస్య 105 వ పేజీలో)

స్పెక్టర్ వజ్రఖారత్ తన బలగంతో ఉన్నాడు.

గత్యంతరం లేక నలుగురు చేతులెత్తడం తప్పని సరి అయ్యింది. చేసేదిలేక గుడ్లప్పగించి చంద్రప్రకాశ్ వైపు చూస్తూ ఉండిపోయారు.

"ఏం అలా చూస్తున్నారు. ఆ సంచిలో ఉన్నది నేననుకొని చితుక బాదారూ కదూ." మీతో అన్ని దెబ్బలు తిన్న ఆ నిర్భాగ్యుడు ఎవరో తెలుసు కోవాలని ఉబాలాట పడ్తున్నారూ కదూ! అయితే, మీ కళ్ళార చూడండి... ఇన్‌స్పెక్టర్" అంటూ వజ్రఖారత్ వైపు చూశాడు చంద్రప్రకాశ్.

ఇనిస్పెక్టర్ వజ్రఖారత్ కానిస్టేబుల్‌కు సైగ చేశాడు. కానిస్టేబుల్ సంచి మూత విప్పాడు. సంచిలోని ఆకారం దొర్లుతూ క్రింద పడింది. దాన్ని చూడగానే నలుగురూ తెల్ల మొహాలు వేశారు.

"బాస్.. మీరా?" అంటూ అప్రయత్నంగా నలుగురూ ఒకే కంఠంతో అన్నారు.

మురళీధర్ ఒళ్ళంతా రక్తసిక్తమైంది. మోహంపై దెబ్బలు పడటం మూలాన అక్కడక్కడ ఉబ్బింది. రక్తం కూడా చిట్లింది. కాలు కదిపే స్థితిలో లేదు. కన్ను తెరవ లేక పోతున్నాడు. నోటమాట రావడం లేదు.

నలుగురూ డిటెక్టివ్ మోహంలోకి చూస్తూ ఉండిపోయారు. వాళ్ళ చూపులు ఇది ఎలా జరిగింది అని ప్రశ్నిస్తున్నట్టు ఉన్నాయి.

"ఎలా జరిగిందో చెప్తాను వినండి" చెప్పటం ప్రారంభించాడు డిటెక్టివ్ చంద్రప్రకాశ్.

"నేను మురళీధర్‌ను వెంటాడాను. ఊరి వెలపల మర్రిచెట్టు దగ్గర పట్టుబడ్డాడు. అతని జేబులోని

డైరీలో మీ ఫోన్ నెంబరుంది. సంచిని తెచ్చి తన్న మని మీ బాస్‌లా నేనే ఫోన్ చేశాను. మీరు నమ్మి సంచిని తెచ్చారు. అప్పుడు మేము మర్రిచెట్టు వెనుకగా నక్కి, మిమ్ముల్ని అనుసరించాము. ఆ ఫోన్ నెంబరు పేరు పొందిన నగల వ్యాపారి భద్రినారాయణ సెట్టిదని దని కూడ తెలిసింది. ఆనాడు భద్రినారాయణ సెట్టిని హత్యచేసి తప్పించుకున్నారు. ఆ నాటినుండి నేను మీపై ఓ కన్ను వేసి ఉంచాను. ఈనాడు మాధవరావు ఇంట్లో నాలుగు లక్షలు దోచారు. ఈ దోపిడిలో దొరికిన మీ డైరీలు అనాటి అసలు హంతకులు మీరేనని చూపుతు న్నాయి. అన్యాయంగా బద్రినారాయణ సెట్టి బావమరిది సత్యనారాయణ సెట్టిని అనుమానించాము. ఇక మీ ఆట కట్టింది సాక్షాలతో సహా మీరు దొరికి పోయారు...ఇని స్పెక్టర్" అంటూ వజ్రభారత్ వైపు నవ్వుతూ చూసి అక్కడినుండి కదిలాడు డిటెక్టివ్ చంద్రప్రకాశ్.

ఒక ప్లీడరుతో, అతని స్నేహితుడు ఇలా అన్నాడు—
"నువ్వు ఏ నెలలో తక్కువ అబద్ధా లాడతావు"
"ఫ్రిబవరి నెల్లో!"
అన్నాడు ప్లీడరు.
"అదేం?"
"ఆ నెలల్లో 28రోజులేగా అందుకని" నవ్వుతూ జవా బిచ్చాడు ప్లీడరు.

రచయితలతో ఇంటర్వ్యూ

ప్రముఖ డిటెక్టివ్ రచయిత, సంపాదకుడు, నటకుడు శ్రీ జి. వి. జి. గారితో పరిచయం.

ప్ర: జి.వి.జి. గారూ! మీ పూర్తి పేరేమిటో చెబుతారండీ?

జ: గడియారం వేణుగోపాలకృష్ణ.

ప్ర: మీ వయస్సు?

జ: ఈ డిసెంబర్ కు నలభై.

ప్ర: మీ విద్యాభ్యాసం, స్వస్థలం, సంతానం మొదలైన మీ గురించిన వివరాలు చెబుతారండీ?

జ: సూళ్ళూరు పేట, బెంగళూరులలో చదువుకున్నాను. మా పూర్వీకులది వెంకటగిరి. ముగ్గురు పిల్లలు. పెద్దబ్బాయి ఇక్కడే మద్రాసులో వివేకానంద కాలేజీలో బి.ఎస్.సి. చదువుతున్నాడు. అమ్మాయి పదవ తరగతి. చిన్నబ్బాయి ఒకటో క్లాసు.

ప్ర: మీ మొట్టమొదటి రచన ఏది? అది ఎప్పుడు, ఏ పత్రికలో వెలువడింది?

జ: రచన పేరు జ్ఞాపకం లేదు కాని, అలనాటి సుప్రసిద్ధ వార పత్రిక "ఆనందవాణి"లో వెలువడింది. అదొక సోషల్ కథ.

ప్ర: అయితే మీ మొట్టమొదటి డిటెక్టివ్ కథ ఏది?

జ: నా మొట్ట మొదటి డిటెక్టివ్ కథ 'ట్రంక్ మర్డర్' అనుకుంటాను. మొదటి నవల 'ముగ్గురు కుంటి వాళ్ళు'

ప్ర: ఇంత వరకు మీరు మొత్తం ఎన్ని కథలు, ఎన్ని నవలలు వ్రాశారండీ?

జ: కథలు 187, నవలలు 60 వ్రాశాను.

ప్ర: మీరు గత 20 సంవత్సరాలుగా డిటెక్టివ్ సాహిత్యంతో పరిచయం వున్నారు. ఒక డిటెక్టివ్ పత్రికకు కూడా ఎడిటర్‌గా వుండి ఎంతో అనుభవాన్ని సంపాదించిన వారు. అసలు ఈ సాహిత్యం సంఘానికి ఏ విధంగా ఉపయోగ పడుతుందంటారు?

జ: ఏ డిటెక్టివ్ నవల అయినా చివరికి శిష్ట రక్షణ, దుష్ట శిక్షణతో సమాప్త మవుతూంటుంది సాధారణంగా. -'క్రైమ్ డజన్ట్ పే' అని భావి నేరస్థుల గుండెలకు గుచ్చుకునేలా చెప్పడమే నా రచనల్లోని ముఖ్యాశయం, అంటూ ఒక సుప్రసిద్ధ ఫ్రెంచ్ నవలా కారుడు సెలవిచ్చాడు. అపరాధ పరిశోధన రచనలు చదువరులలో తార్కిక జ్ఞానాన్ని, ఆలోచన పటిమను పెంపొందింప చేస్తుందని కొందరి అభిప్రాయం. వారిలో నేనొకడ్ని.

ప్ర: పూర్వపు డిటెక్టివ్ సాహిత్యపు స్థాయికి, నేటి స్థాయికి చాలా వ్యత్యాసాలున్నాయని, నేటి సాహిత్యం కొంతవరకు దిగజారి పోయిందని చాలా మంది విమర్శిస్తున్నారు. దీనికి మీ జవాబు?

జ: నేటి డిటెక్టివ్ రచనల్లో సెక్స్ మోతాదు ఎక్కువవడం వల్ల-స్థాయి దిగజారి పోయిందని కొందరు అనడంలో తప్పేమీలేదు. ఇప్పటి సినిమాలకు మల్లేనే కొంత కాలం క్రితం డిటెక్టివ్ నవలలు అసంఖ్యాకంగా

వెలువడడం వల్ల నవ్యత లోపించి ఉండొచ్చు.

ప్ర: సినిమా పరిశ్రమకు చెందిన ప్రముఖ పత్రిక 'సినిమా రంగం' మీ సంపాదకత్వంలోనే వెలువడుతూంది కదండీ?

జ: అవును.

ప్ర: అంటే మీరు రెండు విభిన్న రంగాలకు చెందిన పత్రికలను నడిపి ఎంతో అనుభవాన్ని సంపాదించి వున్నారు. మీ అనుభవ విశేషాల్ని కొన్నింటిని పాఠకులకు తెలుపాలని మా కోరిక—?

జ: "డిటెక్టివ్" మాస పత్రికకు పనిచేస్తున్నప్పుడు నాకెంతో తీరుబడి వుండేది. చక్కని నవలలు చదవడానికి, రాయడానికి వీల్పుండేది. ఇప్పుడా తీరుబడిలేదు. ప్రతి రోజూ ఏ 'ప్రెస్ షో'కో, ఏ చిత్రం తాలూకు రష్‌ని చూడడానికో, స్టోరీ డిస్కషన్స్‌లో పాల్గొనడానికో- ఎవరో ఒకరు నన్ను తీసుకెళ్ళి పోవడం మామూలై పోయింది. ఈ సినిమా రంగం ఒక లాటరీలా అయిపో యింది. ఇక్కడ రక రకాల వ్యక్తుల మధ్య మసలాలి.

ప్ర: మీరు సోషల్ నవలల్ని కూడా వ్రాశారను కుంటాను వాటి వివరాలు?

జ: "గ్రహణం, గంగా జమున" అనే రెండు సాంఘిక నవలలు రాశాను. 'గంగా జమున' నవల కన్న డంలో 'లక్ష్మి సరస్వతి' పేరుతో పిక్చరు తీశారు. త్వరలో తెలుగులోనూ తీయ బోతున్నారు.

ప్ర: చాలా సంతోషమండి. ఇంకా మీరు మరే చిత్రాలకైనా కథలు వ్రాశారా?

జ: వ్రాశానండీ. తెలుగులో 'భువన సుందరి కథ, కన్నడంలోపై చిత్రం కాకుండా మరో చిత్రానికి

ప్రాశాను. పేరు "గాంధీ నగరం."

ప్ర: మీకు సినీఫీల్డ్‌తో బాగాపరిచయముంది కదా! ఏదైనా చిత్రంలో నటించే అవకాశం లభించిందాండీ?

జ: లభించిందండీ. మునుపటి 'దేవదాసు' చిత్రం దగ్గర నుండి నేటి 'జగత్ జెట్టీలు' చిత్రం దాకా మొత్తం సుమారు ఇరవై తెలుగు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు ధరించాను. అదిగాక డజను కన్నడం, తమిళం చిత్రాల్లోనూ వేషాలు వేశాను. 'వీరసంకల్ప' అనే కన్నడ చిత్రంలో విలన్‌గానూ, 'ఆపరేషన్ జాక్‌పాట్' అని నాలుగు భాషల్లో వెలువడిన చిత్రంతో ద్విపాత్రాభినయం చేశాను. కొన్ని పౌరాణిక చిత్రాల్లో బ్రహ్మ, విష్ణువు, శివుడుగానూ కూడా నటించాను. త్వరలో విడుదలకు తయారవుతున్న ఒక క్రైమ్ థ్రిల్లర్‌లోనూ, భరణీ వారి 'అంతా మన మంచికే' చిత్రంలోనూ ప్రస్తుతం నటిస్తున్నాను.

ప్ర: నేడు విరివిగా క్రైమ్ చిత్రాలు వస్తున్నాయి కదా? ఈ చిత్రాలపై మీ అభిప్రాయం?

జ: నేటి యీ క్రైమ్ చిత్రాల కథలు అన్నీ ఒకే మూసలో తయారైనట్లుంటున్నాయి. కథలో వెరైటీ లోపిస్తున్నందువల్ల ప్రజాదరణ కూడా క్రమక్రమంగా సన్నగిలి పోతోంది.

ప్ర. సోషల్ కథలకు, డిటెక్టివ్ కథలకు ప్రధానంగా వున్న తారతమ్యాలు ఏమిటంటారు?

జ: ముఖ్యమైన తేడా శిల్పంలోనే.

ప: జి.వి.జి.గారూ! మీ హాబీ లేమిటి?

జ: ఫోటోగ్రఫీ. చదవడం. మంచి సినిమాలు చూడటం.

ప్ర. మీ అభిమాన రచయిత లెవరండీ?

జ: నేను అందరి రచనలూ చదువుతాను. ప్రత్యేకించి నా అభిమాన రచయిత–అంటూ ఎవరూ లేరు.

ప్ర: జి.వి.జి.గారూ! ఈ మధ్య కాలంలో మీ రచనలు చాలా తక్కువగా కనిపిస్తున్నాయి. ఎందువల్ల?

జ: మా ఆవిడ ఆరోగ్యం బాగా లేకపోవడం ఒక కారణం. కొంత కాలం క్రితం విరివిగా రచనలు సాగించడం వల్ల ఎక్కడ స్టేల్ అయిపోతానో అన్న శంకతో నా రచనా వ్యాసంగానికి కాస్త విశ్రాంతి ఇవ్వాలనిపించింది. అప్పట్నించి రాయడం తగ్గించి, చదవడం ఎక్కువై పోయింది.

ప్ర: మీకు దెయ్యాలపై నమ్మకముందా?

జ: (నవ్వుతూ)అసలు దయ్యాలు వున్నాయంటారా?

ప్ర: (నవ్వుతూ) ఆ ప్రశ్నకూ మీరే జవాబు చెప్పాలి?

జ: మనకు అర్థంకాని అతీత శక్తులు ఎన్నో వున్నాయి. లండన్‌లో వున్న 'స్పిరిట్యువల్ రినైసెన్స్ సెంటర్' లో చనిపోయిన వారి ఆత్మలతో సంభాషింప చేసే నిపుణులు కూడా వున్నారు. అట్లాగే ప్రపంచంలో ఎన్నో వింతలున్నాయి. అయితే ఈ శక్తులని నేను 'దెయ్యాలు' అనలేను. దెయ్యాలలో నాకు నమ్మకం లేదు.

ప్ర: మీరు ఒక ఎడిటర్‌గా పాఠకుల ప్రశ్నలకు అతి చక్కని సమాధానాలు ఇవ్వటంలో అఖిల పాఠక లోకానికి అభిమానులయ్యారు. అయితే ఆ గొప్పదనం వేసే ప్రశ్నల్లో వుంటుందో, ఇచ్చే సమాధానంలో వుంటుందో సూటిగా చెప్పండి?

జ: గొప్ప సమాధానాన్ని రాబట్టగలిగే ప్రశ్నలో నే

అంతకన్నా గొప్పదనం ఉంటుందనుకోవాలి.

ప్ర: మీకు అత్యంత ప్రీతికరమైన దేది?

జ: తాంబూలం.

ప్ర: మానవ జీవితంలో ఎంత గొప్పవారికైనా ఏదో తీరని కోరికలంటూ వుంటాయని అంటారు. మీ విషయంలో కూడా తీరని కోరికలంటూ ఏదైనా వుందా?

జ: నేనసలెప్పుడూ కోరికలు పెంచుకోలేదు. ఎందుచేతంటే, అవి నెరవేరనప్పుడు మరింత క్రుంగి పోవలసి వస్తుందని చిన్ననాడే గుర్తించాను.

ప్ర: మీరు దేన్ని గొప్పగా మెచ్చుకుంటారు?

జ: మనిషిలోని మంచిని.

ప్ర: అన్నట్టు జి.వి.జి.గారూ! మీకు మరేవైనా కలం పేర్లు వున్నాయా?

జ: 'చాణక్య, మహెన్' పేర్లతో కొన్ని కథలు వ్రాశాను.

ప్ర: ఒక రచయిత తన అసలు పేరును కాక ఒక కలం పేరును ఎన్నుకోవడంలో దాగిన ఆంతర్యం ఏమిటంటారు?

జ: నా విషయంలో మటుకు పేరు కాస్త పెద్దగా ఉందని పొడి అక్షరాలలో కుదించానంతే. నా పూర్తి పేరు చాలా మందికి తెలీదు.

ప్ర: చివరి ప్రశ్న. ఒక సుప్రసిద్ధ రచయితగా మా పాఠకులకు, యువ రచయితలకు మీ రిచ్చే సందేశమేమిటి?

జ: "మనిషి"లో "మంచి" ని పెంచే రచనలు విరివిగా వెలువడడానికి దోహదం కలిగించమని. ✿

రచన:

కాఫీకి వెళ్ళి వచ్చిన కుమార్‌కు చేతులు వెనక్కి పెట్టుకుని, తల క్రిందకు వాల్చి, ఆలోచనలో మునిగి పచార్లు చేస్తున్న విశ్వం కనిపించాడు. కాఫీకి వెళ్ళి వచ్చే లోపల బుర్రబద్దలు కొట్టుకుపోయే కేసు ఏం వచ్చి వుంటుందబ్బా! అనుకున్నాడు కుమార్. అయినా విశ్వం ఆలోచనలను భంగ పరచటానికి ఇష్టంలేక మెల్లగా వెళ్ళి కుర్చీలో కూర్చున్నాడు.

విశ్వం పచార్లు చేస్తున్న వాడల్లా ఆగి, టేబుల్ మీదవున్న రోజ్ కలరు కాగితాన్ని కుమార్‌కు అందిస్తూ, "ఇంతకు ముందే ఈవెనింగు డెలివరీలో వచ్చింది. పైకి చదువు. వింటాను" అన్నాడు.

ఆ కాగితం మీద తారీఖు గాని, సంతకం గాని, అడ్రస్‌గాని లేవు.

"ఇవ్వాళ రాత్రి 7-45 నిాలకు అత్యవసరమైన విషయంలో సలహా కోసం మీ దగ్గరకు వస్తున్నాను. ప్రభుత్వం తరఫున కూడా మీరు పని చేసి వుండటం వల్ల రహస్యాలను రహస్యాలుగానే వుంచగలరని నమ్ముతున్నాను. పైనఉదహరించిన సమయానికి ఆఫీసులోనే వుండగలరు."

"ఉత్తరం చాలా గమ్మత్తుగా ఉందే! సంతకంగాని, అడ్రస్‌గాని అసలేలేవు. మీకేమైన అంతు బట్టిందా?" అని కుమార్ అడిగాడు.

"ఏది ? తగిన సమాచారం ఇంకా లభించనిదే! సరైన ఆధారాలు లేకుండా ఏమైనా చెప్ప బూనటం చాలా అవివేకమైన పని. లభించిన సమాచారాన్ని ఊహలకు జోడించటానికి బదులు, చాలా మంది ఊహల కనుగుణంగా సమాచారాన్ని అన్వయించటానికి ప్రయత్నిస్తారు. నీకేమైనా తెలిసిందా?"

కుమార్ చేతి వ్రాతను, ఉపయోగించిన కాగితాన్ని జాగ్రత్తగా పరిశీలించాడు.

"దీనిని వ్రాసిన మనిషి బీదవాడు కాదనుకుంటాము. ఇటువంటి కాగితం అన్ని చోట్ల దొరకదు. ఈ పేపరు చాలా మందంగా, స్టిఫ్‌గా, అందంగా వుండి మామూలు కాగితాలకన్నా ప్రత్యేకంగా కనిపిస్తున్నది" అని అన్నాడు కుమార్, విశ్వం యొక్క విశ్లేషణాత్మక పద్ధతిని అనుసరించటానికి ప్రయత్నిస్తూ.

"ప్రత్యేకత—అదే మనకు కావాల్సిన విషయం. ఇది మనదేశంలో తయారు చేయబడిన కాగితం కానే కాదు. లైటుకు ఎదురుగా పట్టుకొనిచూడు.

కుమార్ దాన్ని లైటు కెదురుగా పట్టుకొని, "సూపర్ బాండ్, మేడ్ ఇన్ ఆస్ట్రియా" అని చదివాడు.

"కరక్ట్! ఈ పేపరు ఆస్ట్రియాలో తయారు చేయబడింది. వ్రాతచూడు. తెలుగు సరిగా రానివాడు వ్రాసినట్లుంది. దస్తూరిలో కన్నడ లిపి పోలికలు కనిపిస్తున్నాయి. ఇతని పూర్వీకులు మైసూరు రాష్ట్రానికి వెళ్ళి స్థిరపడి వుండవచ్చు. మన సందేహాలు తీర్చటానికి అదిగో, అతనే దేవునిలా వస్తున్నాడు."

విశ్వం మాటలు పూర్తయినాయో లేదో, క్రింద టాక్సీ ఆగిన శబ్దం, తలుపు గట్టిగా వేసిన చప్పుడు వినిపించాయి. ఐదు నిముషాలసేపు విశ్వం, కుమార్ మాట్లాడకుండా కూర్చున్నారు.

మెత్తని, బరువైన అడుగుల చప్పుడు మెల్లగా మెట్ల మీదుగా వరండాలోకి వచ్చి, గది గుమ్మం ముందు నిలిచి పోయాయి. గది తలుపు మీద దర్పంతో మెల్లగా తట్టటం వినిపించింది.

"కమిన్"

దాదాపు ఆరడుగుల ఎత్తువున్న, బలమైన వ్యక్తి లోనికి ప్రవేశించాడు.

ఆయన ధరించిన దుస్తులు అయిదు వ్రేళ్ళకున్న ఉంగరాలు ఆయన భాగ్యాన్ని చాటుతున్నాయి. ఆయన సిల్కులాల్చీ, గ్లాస్కో ధోవతి ధరించాడు. చేతికి వున్న సీకో వాచీకి బంగారపు చైను వుంది.

సామాన్యంగా ధనికులలో కనిపించే గాంభీర్యం దర్పం, ఠీవి ఆయనలో తొంగి చూస్తున్నాయి.

" నా ఉత్తరం మీ కందిందా ?" అని అడిగాడు గొంతులో కన్నడపు యాస కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. "మిమ్మల్ని కలుసుకుంటానని చెప్పాను" అన్నాడు ఇద్దరిలో ఎవరితో మాట్లాడ వలసినది తెలియక, తికమక పడుతూ.

"దయ చేసి కూర్చోండి. ఇతను నా స్నేహితుడు, సహాధ్యాయి, పేరు కుమార్. కొన్ని, కొన్ని కేసులలో నాకు తరచు సాయపడుతుంటాడు. నేను ప్రస్తుతం ఎవ రితో మాట్లాడుతున్నా నో తెలుసుకోవచ్చా?" అని అడు గుతూ విశ్వం ఆయన సమస్యను పరిష్కరించాడు.

"మీరు నన్ను 'రామకృష్ణ' అని పిలవవచ్చు. బెంగుళూరు సిటీలోని ప్రారిశ్రామిక వేత్తలలో ఒకడిని. మీ స్నేహితుడు గౌరవనీయుడని, ముఖ్యమైన విష యాలను బయటకు వెల్లడించడని భావిస్తున్నాను.''

"నేను మాట ఇస్తున్నాను'' అని అన్నాడు విశ్వం.

"దాదాపు అయిదు సంవత్సరాల క్రిందట నేను మద్రాసులో కొంత దీర్ఘ కాలం వుండటం జరిగింది. అప్పుడు ప్రసిద్ధ నర్తకీమణి కల్యాణితో నాకు పరిచయ

మైంది. ఆమె పేరు మీరు వినే వుంటారనుకొంటాను.''

"విన్నాను. ఆవిడ ప్రస్తుతం రంగస్థలం నుండి విరమించారు కదూ! మీరు ఆ యువతితో ప్రేమ వ్యవహారం నడిపి, పెళ్ళి చేసుకుంటానని నమ్మిస్తూ, కొన్ని వుత్తరాలు వ్రాశారు. ప్రస్తుతం ఆ ఉత్తరాలు తిరిగి తీసుకోవాలనుకుంటున్నారు" అని అన్నాడు విశ్వం కళ్ళు తెరవకుండా.

''అంతే. కాని ఎలా?''

''రహస్య వివాహం జరిగిందా?''

"అలాంటి దేమీ లేదు''

''మీ ఇద్దరి సంబంధం గురించి పత్రాలు కాని, సర్టిఫికెట్లు కాని ఏమైన వున్నాయా?''

"ఏమీ లేవు"

"మీ ప్రేమ వ్యవహారం మీ బంధువులలోగ్గాని, స్నేహితులలోగాని ఎవరికైనా తెలుసా?"

"ఎవరికీ తెలియదు"

"మీ సమస్యని అర్థం చేసుకోలేక పోతున్నాను. మిమ్మల్ని బ్లాక్ మెయిల్ చెయ్యటానికి గాని, ఇంక దేనికైనాగాని, ఆమె మీ ఉత్తరాలను బయటపెడితే అవి నిజమైనవే నని ఎలారుజువు చేస్తుంది?"

"నాదస్తూరి కనిపిస్తుంది?"

''దానిని ఆమె అనుకరించిం దనవచ్చు"

"నాస్వంత పనులకు ఉపయోగించే కాగితాల మీద వ్రాశాను?"

"వాటినామె బజారులో కొన్న దనవచ్చు"

"వుత్తరాల చివర నా సంతకం వుంది?"

"ఆ సంతకం ఫోర్జరీ దనవచ్చు."

"నా ఫోటో కూడా ఆమె దగ్గర వుంది."

"స్నేహం కొద్ది మీరే దాన్ని ఇచ్చారటానికి అవకాశం వుంది."

"అది కాదండి! ఆఫోటోలో మేమిద్దరమూ కలిసి వున్నాం"

"ఐసీ! అదా సమస్య! ఆలోచించ దగినదే !"

"ఆమె ప్రేమలో పిచ్చివాడి నయ్యాను. పైగా అప్పుడు నూనూగు మీసాల యౌవ్వనంలో వున్నాను. ప్రస్తుతం నా వయస్సులో 28 సంవత్సరాలు దాటి పోయాయి"

"ఇప్పుడు ఆ ఉత్తరాలు తిరిగి సంపాదించాలి. అవునా?"

"అవును. నేను ప్రయత్నించి భంగపడ్డాను"

"మీరు వాటిని డబ్బు ఇచ్చికొనాల్సింది!"

"ఆమె అమ్మితే అలాగే కొనేవాడిని !"

"పోనీ దొంగిలించలేక పోయారా?"

"అయిదు సార్లు ప్రయత్నించాను. రెండు సార్లు నేను డబ్బిచ్చి పంపిన దొంగలు ఆమె ఇంట్లో ప్రవేశించారు. ఒకసారి ఆమె ప్రయాణం చేస్తుండగా సూట్ కేస్‌లు మార్పించాను. మరి రెండుసార్లు ఆమె దారికి అడ్డం కాయించాను. కాని లాభం లేకపోయింది. వాటిని ఆమె ఎక్కడ దాచిందోనన్న విషయం కూడా తెలియ లేదు."

"ఇది అందమైన సమస్యలా వున్నది" అని విశ్వం మెల్లిగా చిరునవ్వు నవ్వాడు.

"నాకు మాత్రం ఇది చాలా సీరియస్ విషయంలా వుంది" అని అతని దగ్గర నుండి సమాధానం వచ్చింది.

"సరే! తన దగ్గరున్న ఫోటో తో ఆమె ఏం చేయ దలుచుకున్నది!"

"నన్ను నాశనం చేయాలని చూస్తున్నది"

"ఏ విధంగా?"

"నేను త్వరలో వివాహం చేసుకోబోతున్నాను. మంచి సంప్రదాయం, గౌరవ మర్యాదలు గల కుటుంబం లోని పిల్లను చేసుకోబోతున్నాను. వారి పరువు ప్రతిష్ఠ వంశ మర్యాద నన్ను అమితంగా ఆకర్షించాయి. నా ప్రవర్తన గురించే ఏ విషయమైన బయటకు పొక్కితే చాలు, ఈ వ్యవహారం ఇతంటితో బెడిసిపోతుంది. కల్యాణి వాళ్ళకు ఆ ఫోటో పంపిస్తానని బెదిరిస్తోంది. ఆమె అందుకు తగినదే. ఆమె అందంగావున్నా, హృదయం మాత్రం చాలా ధృఢమైనది."

"ఆమె ఇంకా పంపించకుండా వుంటుందా?"

"ఆమె ఇంకా పంపలేదు."

"ఆ విషయం మీకెలా తెలుసు?"

"మా ఎంగేజ్ మెంటు పత్రికలో ప్రకటించబడిన రోజు పంపిస్తానని చెప్పింది. వచ్చే సోమవారం మా ఎంగేజ్ మెంటు ప్రకటించబోతున్నాను."

"ఓ! అయితే ఇంకా మూడు రోజుల టైము వుంది." అని అన్నాడు విశ్వం ఆవలిస్తూ. "ప్రస్తుతానికి మీరు మద్రాస్‌లోనే వుంటారనుకుంటాను."

"మీరు నన్ను గ్రీన్ లాండ్స్ హోటల్. రూమ్ నెంబరు థర్టీలో కలుసుకోవచ్చు. నేను అక్కడే బస చేస్తున్నాను."

"కేసు ఏమైన ముందుకు సాగితే మీకు ఫోన్ చేస్తాను."

"అలాగే చేయండి. ప్రస్తుతానికి ఐదువేల రూపాయలు ఖర్చుకు వుంచండి."

విశ్వం పాకెట్ నోట్‌బుక్‌లో కాగితం చింపి, రశీదు వ్రాసి ఇచ్చాడు.

"మరి మీరు కళ్యాణిగారి అడ్రస్ ఇవ్వలేదు"

"కల్యాణ మందిర్, అన్నా ఎవెన్యూ, మాంబళం"

విశ్వం దాన్ని నోట్ చేసుకుని "ఇంకొక్క ప్రశ్న మిగిలిపోయింది. ఫొటో కాబినెట్ సైజులో వుందా?"

"అవునండి. మళ్ళీ మిమ్మల్ని కలుస్తాను. గుడ్ నైట్!"

"సరే! గుడ్ నైట్! మీకు త్వరలో శుభవార్త అందించటానికి ప్రయత్నిస్తాము"

* * *

మరునాడు, సాయంత్రం మూడు గంటలకు కుమార్ ఆఫీస్‌కు వచ్చాడు. లోపల విశ్వం కనుపించలేదు.

ఉదయం 8 గంటలకు బయటకు వెళ్ళిన విశ్వం ఇంకా తిరిగిరాలేదని బోయ్ చెప్పాడు. కుమార్ అతని కోసం ఎదురుచూస్తూ కూర్చున్నాడు.

దాదాపు నాలుగు గంటలవుతుండగా గది తలుపు తెరుచుకుంది.

త్రాగిన వాడి వాలకంలో, చింపిరిజుట్టుతో, వాడిపోయి చెమట పట్టిన మొహాన్ని మాసిపోయిన జేబు గుడ్డతో తుడుచుకుంటూ చినిగి పేలికలైన బట్టలు ధరించిన వ్యక్తి లోపలకు వచ్చాడు.

మారు వేషాలు ధరించటంలో తమ గురువుగారి ప్రతిభ జ్ఞాపకంవున్నా, ఆయనే ఈ రూపంలో వచ్చాడని నిర్ధారించుకోటానికి, కుమార్ రెండు మూడు సార్లు అతన్ని ఎగాదిగా చూశాడు.

విశ్వం, కుమార్‌ను చూసి, తలవూపి ప్రక్కగది లోకి వెళ్ళాడు. పది నిముషాల తరువాత మళ్ళీ ఎప్పటిలా ట్వీడ్ సూట్‌లో ప్రత్యక్ష మయ్యాడు. జేబులో చేతులు పెట్టుకుని, కుర్చీలో చేరబడి కాళ్ళు బార జాపుకుని నవ్వ సాగాడు. తెరలు, తెరలుగా వస్తున్న నవ్వుని ఆపటానికి అవస్థ పడుతున్నాడు.

"ఏమిటంత ఇదిగా నవ్వుతున్నారు ?"

"అమ్మ!... ఇంకా నవ్వ వస్తున్నది. నేను ప్రొద్దున ఏ పని మీద బయలు దేరి సాయం కాలానికి ఏ పని చేసు కోచ్చానో నువ్వు వూహించ లేవు."

"అది నిజమే ననుకోండి. బహుశా, కల్యాణిగారి అలవాట్లు, ఇంటిని, అక్కడి పరిసరాలను పరిశీలించారను కుంటాను."

"అదే జరిగింది. కాని... ఆశించని విధంగా జరి గింది. అంతా వివరంగా చెప్తాను. ఈ రోజు ఉదయం 8 గంటలకు ఇక్కడి నుంచి బయలు దేరాను. డాన్సర్ కల్యాణి వుంటున్న బజార్లో ఒక కార్ల గారాజ్ వున్నట్లు నాకు తెలుసు. అందుకని పనికోసం తిరిగే వాడిలా వేషం ధరించాను.

"సాధారణంగా పనికోసం తిరిగేవారి పట్ల, కార్లు తుడిచే వాళ్ళకు, మెకానిక్‌లకు సానుభూతి వుంటుంది. వారిద్వారా ఎలాంటి విషయాలనైనా, తేలికగా తెలుసు కోవచ్చు. కల్యాణ మందిర్ దగ్గరకు వెళ్ళాను. అది రెండు అంతస్థుల భవనం. రోడ్‌కు కుడివైపున నిర్మించబడి వుంది. ఆ బిల్డింగ్‌కు నాలుగు వైపులా ఖాళీ స్థలం వుంది. ఇంటి ముందు పూలచెట్లు కొన్ని వున్నాయి. క్రింది భాగంలో కుడివైపున విజిటర్స్ రూమ్, దాని కిటికీలు కనిపిస్తున్నాయి.

కారు గారాజ్ మీదుగా రెండో అంతస్తు చేరటానికి అవకాశం వుంది. నేను ప్రక్క బజారులోకి కూడా వెళ్ళి ఆ భవనాన్ని అన్ని కోణాలలో పరిశీలించాను.

"బజారు అంతా రెండు మూడుసార్లు కలయ తిరిగాను, నేను ఆశించిన విధంగానే కార్ల గరాజ్ కనుపించింది. కార్లు తుడవటంలో నేను వాళ్ళకు ఒక చెయ్యి అందించాను. అందుకు ప్రతి ఫలంగా ఒక అర్ధ రూపాయి, రెండు బీడీలు, కావాల్సినంత సమాచారము నాకు లంభించాయి. కల్యాణిగారి వివరాలతో బాటు, ఆ బజారులోనే వుంటున్న అరడజను మంది వ్యక్తులకు సంబంధించిన అనవసరమైన విషయాలను నేను బలవంతంగా వినాల్సి వచ్చింది."

"కల్యాణి గారి వివరాలేమిటి?" అని అడిగాడు కుమార్.

"ఆ బజార్లో ఒక ప్రముఖవ్యక్తిగా ఆమె చలామణి అవుతున్నది. ఆ పరిసరాల్లోని మగవాళ్ళందరి మీద అధికృత సంపాదించుకున్నది. రంగ స్థలం నుండి విరమించినా, ఆమె అప్పుడప్పుడూ కచేరీలు చేస్తూ జీవితం మామూలుగా గడుపు తున్నది. ప్రతిరోజూ సాయంత్రం 5 గంటలకు షికారుకు వెళ్ళి, రాత్రి 7 గంటలకు భోజనం చేసే టైముకి ఇంటికి తిరిగివస్తుంది. ఇతర సమయాలలో కూడా అప్పుడప్పుడు బయటికి వెళ్ళి వస్తుంటుంది.

"ఆమెను తరుచుగా చూడటానికి వచ్చే వ్యక్తి ఒక్కడే వున్నాడు. కొద్దిగా నల్లగా వున్నా మొత్తానికి అందంగానే వుంటాడు. చురుకుగా దూసుకుపోయే స్వభావం అతనిది. రోజుకి కనీసం ఒక్కసారైనా ఆమె దగ్గరకు వచ్చి వెళ్తుంటాడు. ఒక్కొకప్పుడు రెండు మూడు సార్లు

కూడా వస్తాను. అతని పేరు శ్రీనివాసన్, వృత్తి రీత్యా న్యాయవాది. టాక్సీ డ్రైవర్లతో పరిచయమైతే ఎన్ని లాభాలో చూడు! వాళ్ళు ఏ పాతికసార్లో అతన్ని ఇక్కడకు తీసుకొచ్చి దించి వుంటారు. అందు వలనే వాళ్ళు మనకు కావాల్సిన సమాచారాన్ని అందించ గలిగారు. వాళ్ళు చెప్పిన దంతా విన్న తరువాత, రంగంలోకి ఎలా దిగాలా? అని ఆలోచిస్తూ బజారు ఆ చివర నుండి, ఈ చివరకు ఒకసారి తిరిగాను.

"శ్రీనివాసన్ ఈ వ్యవహారంలో చాలా ప్రముఖమైన పాత్ర వహిస్తున్నాడు. అతను ప్లీడరు. వాళ్ళిద్దరూ కలుస్తుండటం నాకు చాలా వింతగా తోచింది. ఆమె అతని క్లయింటా? స్నేహితురాలా? లేక ప్రేమికురాలా? మొదటి విధమైతే ఆమె తన దగ్గరున్న ఫోటోని అతనికి స్వాధీన పరచి వుండ వచ్చు. వేరే విధంగానైతే అలా జరిగి వుండక పోవచ్చు.

"పరిశోధన కల్యాణ మందిర్ దగ్గర కొనసాగించాలా? లేదా టాక్సీ డ్రైవర్ ఇచ్చిన అడ్రస్‌లో ప్లీడర్ శ్రీనివాసన్‌ని కలుకోవాలా? అన్నది నాకు పెద్ద సమస్యయి కూర్చుంది. ఈ విషయం నా పరిశోధనా పరిధిని విస్తృతం చేసింది. నువ్వు పరిస్థితినంతా అర్థం చేసుకుంటున్నావనుకుంటాను.

"మీ మాటలు శ్రద్ధగా వింటున్నాను" అని అన్నాడు కుమార్.

"నేను ఈ సమస్యను పరిష్కరించలేక ఏం చెయ్యాలో తెలియక కొట్టు మిట్టాడుతున్నసమయంలో, కల్యాణ మందిర్ ముందు కారు ఆగింది. ఒక వ్యక్తి బయటకు దిగాడు. అతను కొత్తిదిగా వున్నా, అందం

గానే వున్నాడు. ముక్కు పొడుగ్గా కొన దేలివుంది. నేను ఇందాక విన్న మనిషి ఇతనేనని నాకు స్పష్టపడింది. అతను తొందరలో వున్నాడులా వుంది. డ్రైవర్‌ని తనకోసం వెయిట్ చేయమని చెప్పి,సొంత ఇంట్లో ప్రవేశించినట్లు, తలుపు తెరిచిన పనిమనిషిని నెట్టుకుంటూ లోపలకు పోయాడు.

"అతను ఇంట్లో అరగంట సేపువున్నాడు.ఇంట్లోంచి బయటకు వచ్చాడు. ఇందాకటిలా ఆదుర్దాగానే వున్నాడు. కారెక్కుతూ, చేతికున్న వాచీ చూస్తూ, 'త్వరగా రిజిస్ట్రార్ ఆపీసుకు పోనివ్వు. మౌంట్ రోడ్ లో కాసేపు ఆపు, చిన్న పని వుంది." అన్నాడు.

"అతను వెళ్ళిపోయాడు. నేను అతనిని అనుసరించాలా, వద్దా అని అనుకుంటుండగానే, ఒక ఆటో రిక్షా కళ్యాణ మందిర్ ముందు వచ్చి ఆగింది. ఆటో రిక్షా ఇంటి ముందు ఆగడంతోనే, కళ్యాణి ఇంటి తలుపు వేసి దాంట్లో ఎక్కింది. అప్పుడే ఆమెను ఒక క్షణం సేపు చూశాను.ఆమె అందంగా వుంది. మగవాళ్ళు ఆమె చుట్టు తిరగటంలో ఏ మాత్రం అతిశయోక్తి కనిపించటంలేదు.

"రిజిస్ట్రార్ ఆపీస్‌కు తీసుకు వెళ్ళు. పది నిముషాల్లో అక్కడకు చేరుస్తే అర్ధరూపాయి ఎక్కువిస్తాను'' అన్నదామె.

"కుమార్! అప్పటికే నేను చాలా ఆలస్యం చేశాననిపించింది. ఎదురుగా వస్తున్న టాక్సీని ఆపి,'రిజిస్ట్రార్ ఆఫీసుకు 10 నిముషాలలో చేరుస్తే రూపాయి అదనంగా ఇస్తాను'అని చెప్పి,దాంట్లో ఎక్కాను. అప్పటికి 12 గంటలు అవటానికి ఇంకా పదినిముషాలు మిగిలి వున్నాయి.

"నాటాక్సీ రిజిస్ట్రార్ ఆఫీస్ చేరేసరికి వాళ్ళిద్దరూ అప్పుడే అక్కడికి వచ్చినట్లుంది. ఆపీసు ముందు టాక్సీ, ఆటో రిక్షా కనుపించాయి. నేను టాక్సీవాడికి త్వరగా డబ్బులిచ్చి లోపలకు పోయాను. ఆపీస్‌లో వీళ్ళిద్దరూ, ఆపీసరు తప్ప ఇంకెవరూ లేరు. పని వుండి వచ్చినవాడిలా ఆపీస్ లోకి వెళ్ళాను.

నేను లోపలకు వెళ్ళటంతోనే శ్రీనివాసన్ నాకెదురుగా పరుగెత్తుకు వచ్చి 'రండి! త్వరగా రండి! ఎవరూ లేరనుకుంటుంటే, దేవుడిలా వచ్చి మమ్మల్ని రక్షించారు. ముహూర్తానికి ఇంకా మూడు నిముషాలే వుంది' అంటూ నా చెయ్యి పట్టుకొని లోపలకు లాక్కెళ్ళాడు. నా పరిస్థితి వూహించుకునేలోపల శ్రీనివాసన్‌కు, కల్యాణికి జరిగిన వివాహానికి నన్ను సాక్షిగా సంతకం చెయ్యమన్నారు. నాకు తెలియకుండానే, నేను సంతకం చేయటం జరిగింది. సాక్షులు ఎవరో ఒకరు రిజిస్ట్రార్ ఆపీసులో దొరుకుతారని వాళ్ళు వచ్చివుంటారు. ఎవరూ లేకపోవటంలో, వాళ్ళను వెంబడిస్తూ ఆపీసులో అడుగు పెట్టిన నేను వాళ్ళకు ఇంకొకరిని సాక్షిగా బజారులో వెదికి తేచ్చే బాధ్యతను తప్పించాను"

"పరిస్థితులు వూహించని విధంగా మారిపోయాయి. ఆ తరువాతేం జరిగింది?" అని కుతూహలంగా ప్రశ్నించాడు కుమార్.

"నా పథకమంతా తారుమారై పోయింది జంట త్వరగా నాకంటిముందు నుండి దాటి పోతుందని అనుమానించాను. కాని ఇద్దరూ ఆపీసు బయట విడిపోయి అతను తన ఆపీసుకి, ఆమె తన ఇంటికి వెళ్ళిపోయారు. ఆమె వెళ్తూ 'నేను మామూలుగా 5 గంటలకు పార్కుకి

వస్తాను' అని చెప్పింది. ఇద్దరూ చెరొక వైపుకు వెళ్ళిపోయారు. నేను నా ఏర్పాట్లు చేసుకోటానికి బయలు దేరాను."

"ఏమిటవి?"

"భోజనం చేయటం కన్నా ఇంకా ఏమున్నాయి. ? తిండి తిప్పలు గురించి ఆలోచించటానికే నాకు ఇప్పటి వరకు తీరిక దొరకలేదు. సాయంత్రం ఇంకా తీరిక వుండదనుకుంటాను. బై దిబై !కుమార్! ఈ కేసులో నీ సహాయం కూడా కావాలి."

"సంతోషంగా చేస్తాను"

"అవసరమైతే చట్టాన్ని అతిక్రమించ గలవా ?"

"అందుకేం అభ్యంతరం లేదు!"

"ఒకవేళ అరెస్ట్ అవాల్సిన అవసరం వస్తే?"

"తగిన కారణముంటే అరెస్టు అవుతాను"

"కారణానికేం? అద్భుతమైనది వుంది"

"అయితే నేను మీ వాడినే. నేనేం చేయాలి?"

"భోజనం చేస్తూ చెప్తాను. నాకెక్కువ టైము లేదు" అని భోజనం ప్లేటుని ముందుకు లాక్కున్నాడు. "ఇప్పుడు దాదాపు అయిదు గంటలవబోతున్నాయి. రెండు గంటలలో మనిద్దరం రంగ ప్రవేశం చేయాలి. మిస్. కల్యాణి లేదా శ్రీమతి కల్యాణి 7 గంటలకు షికారు నుండి తిరిగి వస్తుంది. మనిద్దరమూ ఆమెను కలుసుకోవటానికి కల్యాణి మందిర్‌కు వెళ్ళాలి"

"ఆ తరువాత?"

"మిగతా విషయములన్నీ నాకు వదిలెయ్యి ఏం జరగాలో నేను ముందే ఏర్పాటు చేశాను. నేను చెప్పాల్సిన విషయం ఒకటే వుంది. ఏమిజరిగినా నువ్వు జోక్యం

చేసుకో కూడదు."

"నేను ఇంట్లోకి వెళ్ళటంతో వాతావరణం మారి పోతుంది. నాలుగైదు నిముషాల తరువాత విజిటర్స్ రూము కిటికి తెరుచుకుంటుంది. ఆ తెరచిన కిటికీకి దగ్గరలో నువ్వుండాలి"

"అలాగే వుంటాను"

"నన్ను గమనిస్తుండాలి. ఆ కిటికీలోంచి నేను కనిపిస్తుంటాను"

"అలాగే..."

"నేను చెయ్యి ఎత్తినపుడు— నేను నీ కివ్వబోయేది ఆ గదిలోకి విసిరి వెయ్యి. వెంటనే "మంటలు!! బిల్డింగ్ నిప్పంటుకుంది." అని పెద్దగా కేకలు వెయ్యి. నేను చేప్పేది సరిగా వింటున్నావా"

"శ్రద్ధగానే వింటున్నాను."

"పెద్దగా భయపడాల్సిన పనేమీ లేదు'' జేబులోంచి బంతిలా గుండ్రంగా వున్న వస్తువు బయటకు తీసి "ఇది మామూలు స్మోక్ బాంబు. దానంతటదే ప్రేలి అంటుకుంటుంది. నువ్వు చేయాల్సిన దింతే! నువ్వు 'మంటలు! మంటలు!!' అని అరవగానే బయటి 'జనం కూడా నీతోపాటు గోలగా అరుస్తారు. తరువాత నువ్వు వీధి చివరకు వెళ్ళి నుంచుంటే, పదినిముషాల్లో నిన్ను కలుస్తాను. నేను చాలా స్పష్టంగా చెప్పాననుకుంటాను"

"కిటికీ దగ్గరగా నుంచోని, మిమ్మల్ని గమనిస్తూ, మీరు సంజ్ఞ చేయగానే చేతిలోని స్మోక్ బాంబును లోపలకు విసిరి వేయటం, వెంటనే నిప్పంటుకుందని అరవడం, తరువాత వీధి మూలలో మీ కోసం ఎదురు చూడటం, ఇవేగా నేను చేయాల్సిన పనులు."

"అంతే!"

"మీరు నా మీద పూర్తిగా ఆధార పడవచ్చు"

"అయితే సరే! నేను కొత్త పాత్ర ధరించేసమయం వచ్చిందనుకుంటాను."

విశ్వం ప్రక్క గదిలోకి వెళ్ళి, పది నిముషాలలో అందరితో స్నేహంగా వుండే, కలుపుగోలు మనిషిలా నవ్వుతూ బయటకు వచ్చాడు. వదులుగా వుండే పైజమా లాల్చీ, నుదుటి మీద జేరాడే వెంట్రుకలు, పెదవుల మీద చిరునవ్వు, మనిషిలోని నిర్మలత్వాన్ని వ్యక్త పరుస్తున్నాయి. విశ్వం వేషం మార్చుటయేకాక, తను ధరించబోతున్న పాత్ర కనుగుణంగా తన పద్ధతిని, భావాలను. చివరకు మనస్సును కూడా మార్చుకున్నాడు.

ఆరున్నర దాటిన తరువాత ఇద్దరూ ఆఫీసునుంచి బయలు దేరారు.

"ఈ వెళ్ళి మన కేసును తేలిక పరచవచ్చు" అని అన్నాడు విశ్వం దారిలో. "ఆఫోటో ఇప్పుడు రెండు వైపులా పదును గల కత్తిలా తయారైంది మన క్లయింట్ ఆఫోటో తన భార్య కంటపడకుండా వుండాలని ఆశిస్తున్నట్లు, కల్యాణిగారు కూడా దాన్ని శ్రీనివాసన్ కంట పడకుండా దాచటానికి ప్రయత్నిస్తుందని మనం ఆశించటానికి అవకాశాలు వున్నాయి. ఇంతకూ, ఆ ఫోటో ఎక్కడ దొరకుతుంది? అన్నదే మన సమస్య"

"ఎక్కడ వుంటుందనుకుంటున్నారు?"

"బ్యాంకులో కాని, లాయర్ దగ్గరగాని ఉండటానికి అవకాశం వుంటుంది. కాని నేను వీళ్ళద్దరి దగ్గర కూడా వుంటుందనుకోను కొందరు స్త్రీలు తమకు సంబంధించిన విషయాలలో చాలా గోప్యంగా వుంటారు.

వాళ్ళు తమ రహస్యాలను తామే కాపాడుకుంటారు. కల్యాణి గారు కూడా అలాంటి వారిలో ఒకరు కావటం వల్ల ఆమె ఇంకొకరికి ఎందుకిస్తుంది?ఆమెకు తన స్వశక్తి మీద నమ్మకం వుంది. అందువల్ల ఫోటో ఆమె దగ్గరే వుందను కోవాలి.

"ఆమె దాన్ని తన వెంటతిప్పుతుండక పోవచ్చు. అది కాబినెట్ సైజు దవటంవల్ల దుస్తులలో దాచుకోవ టం చాలా కష్టమైన పని. రామకృష్ణగారు రెండుసార్లు ఆమె దారి కాయించి వెతికించటంవల్ల, ఆమె ఫోటోను తన దగ్గర వుంచుకోలేదు. కొద్దిరోజులలో ఆమె దాన్ని ఉపయోగించ బోతున్న విషయం నీకు జ్ఞాపకం వుందను కుంటాను. అందువల్ల ఫోటో ఆమెకు అందుబాటులోనే వుండాలి. అంటే ఆమె ఇంట్లోనే వుండి వుండాలి."

"రామకృష్ణగారు ఆమె ఇంట్లో రెండు సార్లు దొంగతనం చేయించారు కదా!"

"ఉష్! అరవక! ఎలా వెతకాలో వాళ్ళకు తెలి యదు."

"మరి మీరు వెతుకుతారా?"

"నేను వెతకను"

"మరి ఎలా?"

"ఆమే నాకుచూపించేట్లు చేస్తాను."

"ఆమె అంగీకరించకపోతే?"

"ఆమె అంగీకరించకుండా వుండలేదు."

ఇలా మాట్లాడు కుంటూనే ఇద్దరూ అన్నా ఎవెన్యూ చేరారు. అనుకున్న సమయానికి ఇంకా పది నిముషాలు మిగిలి వున్నాయి. బాగా చీకటి పడటం వల్ల లైట్లు వెలుగుతున్నాయి. కల్యాణ మందిర్‌లోకి

చెప్పుకోండి చూద్దాం?

1. రెండవ ప్రపంచ యుద్ధమునకు మూల కారకు డెవరు?

2. 'భూమి' వయస్సు ఎంత?

3. తెల్లని సూర్యకిరణంలో రంగులెన్ని?

—మర్రిసూర్యనారాయణ, పుల్లేటికుర్రు.

4. ప్రపంచంలో కెల్లా పెద్ద టెలిస్కోపు ఎక్కడుంది?

5. ఆసియాలో కెల్లా లోతైన సరస్సు ఏది?

6. ప్రపంచం మొత్తంలో పెద్దగోడ ఎక్కడ వుంది?

—కోనే నాగవెంకట ఆంజనేయులు, ఏలూరు.

7. అమెరికా అధ్యక్షుడు అబ్రహాంలింకన్ ఎలా మృతి చెందారు?

8. నక్షత్రాలలో కెల్లా పెద్దది ఏది?

9. ప్రపంచంలో కెల్లా పొడవైనవీధి ఎక్కడుంది?

—మంచోళ్ళ ఎస్. ఆచార్య, ఖాజాపూర్.

జవాబులు: 1.హిట్లర్ 2.సుమారు 200 కోట్లసంవత్సరములు. 3.ఏడురంగులు. 4.అమెరికాలో. 5.బైకల్ సరస్సు. 6.చైనాలో. 7.1865లో ఒక నాటకం చూస్తుండగా హత్యచేయ బడ్డాడు. 8.అంటారస్. దీని వ్యాసం సూర్యుని వ్యాసం కన్నా 50 రెట్లు పెద్దది. 9.న్యూయార్క్‌లోని బ్రాడ్వే.

తొంగి చూసి, ఇంటి యజమాని ఇంకా తిరిగి రాలేదని పరిసరాల్లో తిరుగున్నారు.

కార్ల గరాజ్‌లోని పనివాళ్ళు బీడీలు తాగుతూ కబుర్లు చెప్పుకుంటున్నారు. కత్తెరలు సానబట్టే మనిషి ఒక ప్రక్క పాతకత్తెరలు, రాతి చక్రం పెట్టుకుని కూర్చున్నాడు. ఇద్దరు కాపలా వాళ్ళు పని పిల్లలతో సరస మాడుతున్నారు. కొంత మంది పనిలేని వాళ్ళు రోడ్డు మీద చుట్టలు, బీడీలు తాగుతూ కూర్చున్నారు.

"దగ్గరలో కారు చప్పుడు వినిపిస్తోంది. ఆమె కానేనమకుంటాను. నేను చెప్పిన మాటలు బాగా జ్ఞాపక వుంచుకో" అంటూ విశ్వం విడిపోయాడు.

ఇంతలో కారు హెడ్ లైట్లు బజారు మలుపు తిరగటం కనిపించింది. రోడ్డు మీద కూర్చున్న మనుష్యులు లేచి ప్రక్కకు తొలిగారు.

కారు 'కల్యాణ మందిర్' ముందు ఆగి పోయింది.

కారు ఆగటంతో బజారులో తిరుగుతున్న వాళ్ళలో ఒకడు తలుపు తెరిచి రెండు పైసలు సంపాదించు కొందామని పరుగెత్తాడు. అదే ఉద్దేశ్యంతో వస్తున్న ఇంకొక వ్యక్తిని ఢీకొట్టాడు. పెద్ద కొట్లాట మొదలైంది.

ఇద్దరు కాపలా వాళ్ళు, కత్తులు సానబట్టే మనిషి ఇతరవ్యక్తులు కొందరు, రెండు వైపులా చేరటంతో కొట్లాట తీవ్రరూపం దాల్చింది.

తలుపు తెరుచుకుని బయటకు వచ్చిన కల్యాణి, చేతులతో, కర్రలతో కొట్టు కుంటున్న గుంపు మధ్యలో చిక్కు పడింది ఆమెను రక్షిద్దామని, జనాన్ని నెట్టుకుంటూ, విశ్వంగుంపులోకి దూసుకుపోయాడు. ఆమె చెయ్యి పట్టుకొని బయటకు లాక్కుని వస్తుండగా, ఎవరో కొట్టటంతో

పెద్దగా అరుస్తూ నేల మీద వాలిపోయాడు విశ్వం. అతని నుదుటి మీదనుండి రక్తం కారుతోంది.

అతను క్రిందపడటంతోనే పోట్లాడుకుంటున్న జనం చెదిరినలువైపులకు పరుగెత్తారు. కొట్లాటలో పాల్గొనకుండా చూస్తూనుంచున్న పెద్దమనుష్యులుగాయపడినవిశ్వంసంగతి చూడటానికి చుట్టూమూగారు. ఇంతలో కల్యాణి ఇంటి మెట్లెక్కి వరండాలో నుంచుని, బజారులోకి చూస్తున్నది.

"పాపం! బాగా దెబ్బలు తగిలాయా?"

"తగిలాయి. అందుకనే స్పృహతప్పి పడిపోయాడు. కాసేపట్లో తెలివి రావచ్చు"

"చాలా ధైర్యవంతుడు. ఆయనరాకపోయినట్లయితే నేనేమయ్యేదాన్నో! బజారులో వుంచటం దేనికి? ఇలా లోపలికి తీసుకురండి, సోఫాలో పడుకోబెట్టవచ్చు" అందామె జాలిగా.

నెమ్మదిగా విశ్వాన్ని 'కల్యాణ మందిర్'లోకి తీసుకు వెళ్ళారు. కుమార్ కాంపౌండులోని చెట్లు చాటు నుండి ఇదంతా గమనిస్తున్నాడు. శబ్దం కాకుండా కుమార్ విజిటర్ రూమ్ కిటికీ ప్రక్కకి చేరాడు. ఇంట్లో దీపాలన్నీ వెలుగుతున్నాయి. తెరలు వేయక పోవటం వల్ల, అద్దాల కిటికీ నుండి విశ్వం సోఫా మీద పడుకోబెట్ట బడటం కుమార్‌కు కనిపించింది. ప్రక్కన ఇతర మనుష్యుల ఆకారాలు కూడా కనిపిస్తున్నాయి.

తాము ఆడుతున్న నాటకానికి విశ్వం బాధపడు తున్నాడో లేదో కాని, కుమార్‌కు మాత్రం ఆమెను మోసగిస్తున్నందుకు బాధ కలిగింది. ఇంత జరిగాక ఇప్పుడు తప్పుకోవటం వల్ల మిత్రునికి ద్రోహం చేసినట్లవుతుంది. 'మేమేం ఆమెకు హాని చేయటం లేదు. పైగా

ఆమె ఇంకొకరికి హాని చేయకుండా నిరోధిస్తున్నాం' అనే సంతృప్తితో, మనస్సు ధృఢ పరుచుకొని, కుమార్ జేబులోంచి స్మోక్ బాంబు బయటికి తీసి, చేతిలో పట్టుకున్నాడు.

విశ్వం సోఫాలో లేచి కూర్చున్నాడు. గాలి కావాలని సంజ్ఞ చేస్తున్నట్లు కుమార్‌కు, కనిపించింది. ఒకరు వచ్చి కిటికీ తలుపులు తెరిచారు. అప్పుడే విశ్వం చెయ్యెత్తటం గమనించిన కుమార్, స్మోక్ బాంబ్‌ను కిటికీ గుండా ఇంట్లోకి విసిరి "మంటలు! మంటలు!! ఇల్లంటు కుంది!" అని పెద్దగా కేకలు వేశాడు. కుమార్ నోటి నుండి మాటలు బయటకు రావడంతోనే అక్కడ వున్న వాళ్ళు— మంచి బట్టలు తొడుక్కున వాళ్ళు, చినిగిన గుడ్డలు వేసుకున్నవాళ్ళు, టాక్సీ డ్రైవర్లు, పనివాళ్ళు- అందరూ "మంటలు! మంటలు!!" అని గోలగా అరిచారు. దట్టమైన నల్లని పొగ మేఘంలా,గది కిటికీ నుండి చుట్టలు, చుట్టలుగా బయటికి వస్తోంది.ఇంట్లో గాభరాగా పరుగెత్తుతున్న ఆకారాలు కనిపిస్తున్నాయి.

కాసేపటికి తరువాత విశ్వం 'ఇల్లు అంటుకోలేదు' అని నచ్చచెప్పటం వినిపించింది. గోలగా అరుస్తున్న జన సమూహాం మధ్యనుండి త్రోవ చేసుకుని బజారు చివరకు చేరాడు కుమార్.

కాసేపటిలో విశ్వం కూడా అతన్ని కలవటంతో ఇద్దరూ త్వరగా ఆపరిసరాల నుండి నిష్క్రమించారు.

విశ్వం మౌనంగా నడిచాడు. తరువాత మౌంట్ రోడ్ చేరుతుండగా "కుమార్! నీకు నా కృతజ్ఞతలు. నీ పని చాలా చక్కగా నిర్వర్తించావు. అంతా సక్రమంగానే జరిగింది" అన్నాడు.

"మరిపోటో దొరికిందా?"

"అది ఎక్కడుందో తెలుసుకున్నాను"

"మీరెలా తెలుసుకున్నారు?"

"ఆమే చూపించింది. ఆమే చూపిస్తుందని నేను నీకు ముందే చెప్పాను కదా!"

"మీరు చెప్పేదంతా నాకమగ్యగోచరంగా వుంది"

"ఇదేమంత మిస్టరీ కాదు'' అన్నాడు నవ్వుతూ. "చాలాసింపుల్ విషయం ఆ బజార్లో వాళ్ళంతా తోడు దొంగలన్న విషయం గమనించి వుంటావు.మధ్యాహ్నమే డబ్బిచ్చి వాళ్ళను మన పనికి వినియోగించాను"

"నేను అలాగే అనుకున్నాను"

"తగాదా రావటంతోనే నేను తడిసిన ఎర్రరంగు అరచేతులలో పోసుకుని పరుగెత్తాను. క్రింద పడిపోతూ ఆ చేతులను మొహానికి అదుముకున్నాను. ఇది చాలా పాత వద్దతే అప్పుడు నన్ను అందరూ లోపలికి మోసుకెళ్ళారు. నేను అనుమానించిన రూమ్‌లోకే తీసుకువెళ్ళారు. అఫోటో ఆరూమ్‌లో కాని, ప్రక్కరూమ్‌లో కాని వుందేమో స్పష్టంగా తెలుసుకోవాలని నిర్ణయించుకున్నాను. నన్ను సోఫాలో పడుకోబెట్టారు. గాలికోసం సైగ చేయటంతో కిటికీ తలుపు తెరిచారు.అదే నీ పనిని సుకరం చేసింది."

"నేను చేసిన పని మీకెలా ఉపయోగించింది?"

"బాగా ఉపయోగించింది. తన ఇంటికి నిప్పంటుకుందని తెలిసినపుడు, ఏస్త్రీయైనా తనకు అతి ముఖ్యమైన వస్తువు దగ్గరకు, దాన్ని రక్షించుకుందామని పరుగెత్తుతుంది. అది అప్రయత్నంగా జరిగే పని. వివాహ

మైన స్త్రీ తన బిడ్డ కోసం పరుగిడుతుంది— అవివాహిత ఆభరణాల కోసం వెళ్తుంది.

"మనం వెతుకుతున్న ఫోటో తప్ప, కల్యాణి గారికి ప్రియమైన వస్తువు ఏదీ లేదని నాకు తెల్సు.అందు వల్ల ఆమెదాన్ని తీసుకోవటానికి వెళ్తుందని ఆశించాను. దట్టంగా పొగరావటం, జనం అరుపులు ఆమెను కదిలించాయి. ఆమె ఒక్క అంగలో బెడ్‌రూమ్ ద్వారం దగ్గరకు వెళ్ళింది. ద్వారం ప్రక్కనే వున్న ప్రకృతి చిత్రం ఎత్తి, అడుగున వున్న గూట్లో చెయ్యి దూర్చి ఫోటోను సగం తీయటంతోనే 'మంటలు లేవు! ఏమీ లేవు ఇల్లు అంటుకోలేదు.' అని కేకేశాను. ఆమె దాన్ని అక్కడే వుంచి ఇవతలికి వచ్చింది. రూములో పడిన స్మోక్ బాంబుని చూసి,బయటికి వెళ్ళిపోయింది.

"మళ్ళీనాకు కనిపించలేదు. నేను ఫోటో తీసుకుందామని ముందుకు అడుగు వేయగానే కారు డ్రైవరు లోపలికి వచ్చాడు. అంతటితో ఆ ప్రయత్నం విరమించుకొని బయట పడ్డాను

"ఇప్పుడేం చేయాలి?"అని అడిగాడు కుమార్.

"ప్రస్తుతం ఏమీ చేయక్కర్లేదు. మన అన్వేషణ ఫలించింది. రేపు నువ్వూ, నేనూ, రామకృష్ణగారూ, అంతా కలిసి కల్యాణిగారింటికి వెళాం. మనల్ని విజిటర్స్ రూమ్‌లో కూర్చోబెడతారు. ఆమె వచ్చే సరికి మనం గాని, ఫోటోగాని, కనుపించం. తనచేతులతో ఫోటోని అందుకోవటం రామకృష్ణగారికి అమిత ఆనందానిస్తుంది"

"అయితే రేపు ప్రొద్దున ఎన్నింటికి రమ్మంటారు?"

"ఉదయం ఏడున్నర గంటలకు వస్తే మంచిది. అప్పటికి ఆమె ఇంకా లేవదు. పరిస్థితి మనకు అను

కూలంగా వుంటుంది. మనం వెంటనే ఈ విషయాన్ని రామకృష్ణగారికి ఫోన్ చేయాలి"

ఆఫీస్ చేరిన తరువాత విశ్వం తాళం తీస్తుంటే, ప్రక్కనుండి పోతున్నవారిలో ఎవరో "గుడ్ నైట్!" అనడం వినిపించింది.

ఆసమయంలో పేవ్‌మెంటు మీద చాలా మంది జనం వున్నా పలకరింపు మాత్రం ఓవర్ కోటు తొడుక్కొని త్వరగా పోతున్న ఒక యువకుడి నుండి వచ్చింది.

"ఈ గొంతు ఎక్కడో విన్నట్లుగా వుందే!" అన్నాడు విశ్వం క్షీణించిపోయిన బజారు వెలుతురులో కళ్ళు చిట్లించుకొని చూస్తూ.

* * *

మరునాటి వుదయం విశ్వం, కుమార్ కాఫీ త్రాగుతుండగా రామకృష్ణగారు లోపలికి దూసుకు వచ్చారు

"నిజంగా మీకు ఫోటో దొరికిందా?" విశ్వం భుజాలు పట్టుకొని వూపుతూ, కళ్ళలోకి ఆతృతగా చూశాడు.

"ఇంకా చేతికందలేదు"

"అందే ఆశలు వున్నాయా?"

"పూర్తి వున్నాయి"

"అయితే పదండి! వెళాం!"

"టాక్సీలో వెళామా?"

"ఎందుకు? క్రింద నా కారు వుంది."

"అయితే మరీ మంచిది!"

ముగ్గురూ కలిసి కారులో మాంబళంలోని 'కల్యాణ మందిర్' వైపు బయలు దేరారు.

"కల్యాణి గారికి వివాహమైంది"

"వెళ్ళా! ఎప్పుడైంది?"

"నిన్నటి మధ్యాహ్నం."

"ఎవరితో జరిగింది?"

"శ్రీనివాసన్ అనే లాయర్‌తో జరిగింది."

"ఆమె అతడిని ప్రేమించిందా?"

"ప్రేమించిందనే నేను అనుకుంటున్నాను."

రామకృష్ణగారు మళ్ళీ మాట్లాడలేదు. కల్యాణి మందిర్ ముందు కారు ఆగింది. ఇంటి తలుపులు తెరిచి వున్నాయి. వయస్సు మళ్ళినావిడ ఒకామె మెట్ల మీద నుంచుంది. కారు దిగినవారినందరినీ విచారంగా చూసింది.

"మీలో విశ్వం ఎవరు?"

"నా పేరే విశ్వం" విశ్వం విస్మయపడుతూ, ప్రశ్నార్థకంగా ఆమెవైపు చూశాడు.

"మీరు ఇవ్వాళ రావచ్చని చెప్పారు మా అమ్మగారు. వారు బొంబాయి వెళ్తున్నట్లు మీతో చెప్పమన్నారు"

"ఏమిటి? మీ అమ్మగారు మద్రాసు నుండి వెళ్ళిపోయారా? ఎప్పుడు వెళ్ళారు?" అంటూ ఆశ్చర్యంతో విశ్వం వెనక్కు అడుగు వేశాడు.

"అయ్యగారితో కలిసి. వారు ఇవ్వాళ్టి ఉదయం 5 గం॥ల బండికి బొంబాయి వెళ్ళారు. మళ్ళీ తిరిగిరారు."

"ఇక ఫోటోగాని, ఉత్తరాలుగాని మనకు దొరకవా?" అంటూ రామకృష్ణగారు నిరాశ పడ్డారు.

"లోపలకు వెళ్ళి చూద్దాం!" అంటూ విశ్వం ఆమె ప్రక్కనుండి విజిటర్స్ రూంలోకి పరుగెత్తాడు. కుమార్, రామకృష్ణ అతడిని అనుసరించారు. ఫర్నిచరు గది నలుమూలలకు చెదిరి వుంది. డ్రాయరు సొరుగులు, అల్మైరాలు,

బీరువాల తలుపులు తెరిచి వున్నాయి. ఆమె వెళ్ళేటప్పుడు తన ఇంటిని తానే దోచుకున్నట్లుంది. విశ్వం బెడ్ రూమ్ ద్వారా... ...న్న చిత్రాన్ని క్రిందికిలాగి గూట్లో చెయ్యి పెట్టి ఒక ఉత్తరాల కట్ట, ఒక ఫోటో, ఇంకొక ఉత్తరం బయటికి లాగాడు. ఉత్తరాల కట్టను రామకృష్ణగారికి అందిస్తూ "మీరు కల్యాణిగారికి వ్రాసిన ఉత్తరాలు ఇవిగో!" అన్నాడు.

ఫోటోలో కల్యాణి నైట్ డ్రస్‌లో వుంది. వేరుగా వున్న ఉత్తరం మీద విశ్వం అడ్రస్ వ్రాసివుంది. విశ్వం దాన్ని చింపాడు. ఆ ఉత్తరం నిన్నటి తారీఖు వేయబడి రాత్రి వ్రాయబడింది.

ముగ్గురూ దాన్ని చదివారు. దానిలో ఇలావుంది.

"ప్రియమైన విశ్వం గారికి,

మీ పరిశోధన ఫలించింది నన్ను బాగా మోస గించారు. ఇల్లు అంటుకుందన్న విషయం అబద్ధమని మీరు చెప్పేంత వరకు నేను మిమ్మల్ని అనుమానించ లేదు. తరు వాత నేను మోసగింప బడినట్లు తెలుసుకున్నాను.

కొన్ని నెలల క్రిందటే నాకు మీ విషయంలో జాగ్రత్తగా వుండాలని హెచ్చరిక వచ్చింది. రామకృష్ణ గారు తమ తరుపున ఎవరినైనా నియమించుకొంటే వారు, మీరే అవుతారని కూడా నాకు రూఢిగా తెలిసింది. మీ అడ్రస్ కూడా తెలుసుకున్నాను. మీకు కావాల్సిన వస్తు వేమిటో నాకు స్పష్టంగా తెలియ పరిచారు.

మీ మీద అనుమానం వచ్చినా, మీ వేషాన్ని, ప్రవర్త నను చూసి, మీగురించి చెడుగా ఆలోచించలేకపోయాను.

నేను రంగస్థల నర్తకి, నటినినని కూడా మీకు

తెలుసు. మిమ్మల్ని ఒక కంట చూస్తుండమని డ్రైవరుని నియమించి, వేషం మార్చుకొని, మిమల్ని అనుసరించాను.

ఆఫీస్ వరకు మిమ్మల్ని వెంబడించి, మీ కళ్ళలోనే పడ్డానని నిశ్చయం చేసుకున్నాను. మీకు 'గుడ్ నైట్' చెప్పి, నా భర్తను కలిశాను

మేమిద్దరమూ మద్రాసు నుండి వెళ్ళి పోవటమే మంచిదని భావించాము. మీరు రేపు వచ్చే సరికి గూటిలో ఉత్తరాల కట్ట మాత్రం వుంటుంది. దాన్ని రామకృష్ణ గారికి అంద జేయండి. ఫోటోకు సంబంధించినంత వరకు మీ క్లయింట్ నిశ్చింతగా వుండవచ్చు. నేను అంతకన్నా మంచివారినే ప్రేమిస్తూ, వారి చేత ప్రేమింపబడుతున్నాను.

తను మోసం చేసిన వారి దగ్గర నుండి అపాయ మేమీలేదని రామకృష్ణగారు గ్రహించవచ్చు. నేను ఆ ఫోటో నా దగ్గరే వుంచుకుంటాను. రామకృష్ణగారు భవిష్యత్తులో నా మీద ఏదైనా చర్య తీసుకో దలచుకుంటే, ఈ ఆయుధం నాకు తగిన రక్షణ కల్పిస్తుంది. నా ఫోటో ఒకటి వారి కోసం వదిలి వెళ్తున్నాను. వుంటాను. టా! టా!!. —కల్యాణి శ్రీనివాసన్."

"మీకు పూర్తిగా సాయం చేయలేక పోయి నందుకు విచారిస్తున్నాను.'' అన్నాడు విశ్వం బాధగా.

"లేదండి! నేను కల్యాణికి రాసిన ఉత్తరాలు సంపాదించి ఇచ్చారు. ఇంతకన్నా చేయ గలిగిన సాయమే ముంటుంది. ఆమె మాట ఇచ్చిందంటే దానికి తిరుగు వుండదు. ఫోటో తగల బెట్టిన దానికన్నా అధిక ఆనందం నాకు కలిగింది. దీంట్లో మీరు సంపూర్ణవిజయంసాధించారు" అన్నాడు రామకృష్ణ.

*

మీరలా, ఇంట్లోలా కష్టైరు జేస్తే
ఇక్కడ కాఫీ వేడెక్కదు సార్!
నేనే వేడెక్కాల్సి వుంటుంది
మరి!

ఊఁ
చెరు
ఇదిగో పొంతిక్స
నాకంట్లో నలుసు
పడింది. కొస్తా
చూడు!
గోపి

రీడర్స్ క్లబ్

15

1 దిగువన ఒక చదరము ఇవ్వబడినది. ప్రక్కనే ఇచ్చిన ఆధారముల సహాయముతో చదరమును పూరించండి. చివరన చూస్తే పూరించిన అన్ని మాటలలోను చివరి రెండు అక్షరాలు ఒకేలాంటివి వస్తాయి.

1				1. శరీరము.
2				2. నీరు.
3				3. అశ్వశాల.
4				4. పుండు.
5				5. వేగము.
6				6. రాబడి.
7				7. గెలుపు.

—ఎమ్. జయంత్, సికింద్రాబాదు–26.

2 649–951=6 ఎలా?

—జోకర్, విజయనగరం–2.

3 ఒకని వద్ద తొమ్మిది కత్తులు వున్నాయి. అవన్నీ ఒకే విధంగా వున్నాయి. కాని అందులో ఒక

నమ్మలేని నగ్నసత్యాలు

— శ్రీయుగంధర్

103. విషప్రయోగం

మొహమాటం లేకుండా చెప్పాలంటే హత్యలు చేయడం కూడా ఒక పెద్దకళే! హంతకుడు ఒకటికి పది సార్లు ఆలోచించి, తాను పట్టు బడకుండా ఉండాలనే పథకంతోనే నేరాలు చేస్తూ వుంటాడు కదా!

ఈ హత్యా విధానాలు శతలాది రకాల వున్నాయి వాటిల్లో విషప్రయోగం కూడా ఒకటి. అయితే ప్రయోగించే విధానంలో, ఇచ్చే మోతాదులో ఆ విషాన్ని గురించి హంతకుడికి ఏమీ తెలియక పోతే పెద్ద ఇబ్బందే

అలాంటి పెద్ద ఇబ్బందికి లోనైన విషప్రయోగం లో కూడా రికార్డు స్థాపించిన వ్యక్తి లోనెట్ బాస్.

బాస్ 1916 లో, న్యూయార్కులో ఒక దంత వైద్యుడిగా వుండేవాడు. వైద్యుడన్న మాటేగాని ఆదాయం మాత్రం సున్న! దానితో అతనికి రోజూ డబ్బుకి మహా ఇబ్బందిగా వుండేది!

బాస్ అత్తమామలు ఒక ఉన్నత కుటుంబాని చెందినవారు. బాగా డబ్బున్న వాళ్ళే. వాళ్ళకున్న ఒక్క గారాల కూతురూ ఆ వైద్యుడి భార్య అయింది. అంటే ఒకవేళ ఆ 'అత్తమామలు' కనుక అకస్మాత్తుగా పుటుక్కు మంటే, వారి ఆస్తి అంతా భార్యకే చెందుతుంది.

బాస్ ఆలోచించి, ఆలోచించి—చివరకు సులభంగా
తన చేతుల్లో కొంత డబ్బు మెదలాలంటే అత్తమామలు
స్వర్గాన్ని చేరుకునే ఏర్పాట్లు తనే స్వయంగా ప్రారంభిం
చాలనుకున్నాడు.

రైటు! అయితే వారిని చంపడమెలా?

తన మీద అనుమానం రాకుండా వుండేటట్లు
జాగ్రత్తపడి, రోజుకో కొంత చొప్పున మెలమెల్లగా విష
ప్రయోగం చేసి చంపాలని నిశ్చయించుకున్నాడు

బాస్ మొదట్లో తన అత్తగారి మీద ప్రయో
గాలు ప్రారంభించాడు.

ఆమె తీసుకునే తిండిద్వారా, తాగే కాఫీద్వారా
అతి రహస్యంగా, భయంకరమైన రోగాలు తెచ్చిపెట్టే
జెర్మ్స్—(సూక్ష్మక్రిములు)ను ఆమె ఒంట్లోకి ఎక్కిం
చాడు. అవి లోపల ప్రవేశిస్తే ఆ తర్వాత మంచం పట్ట
టం, తలనొప్పితో ప్రారంభమై తీవ్రమైన జ్వరంగా
మారటం జరుగుతుంది.

వారం రోజులు తిరిగిపోయాయి.

అతని అత్తగారు అనారోగ్యం కాదు కదా, ఇంకా
పదింతలు గట్టిపడిన ఒంటితో కళకళ లాడుతూ తిరగ
సాగింది.

లోనెటి బాస్ ఉగ్రుడై మరింత ఎక్కువ మోతా
దులో విషాన్ని ఆమెకు ప్రయోగించాడు.

రోజులు గడుస్తున్నా ఆమె కనీసం తల నొప్పిగా
వుందని కూడా అనదేమిటబ్బా? అని ఆలోచించాడు.
బాస్ ఆమెకు మొత్తం-ఆరుట్యూబుల నిమోనియా
రోగపు క్రిములు, రెండు ట్యూబుల ఫ్లూజ్వరం క్రిములు,
నాలుగు ట్యూబుల టైఫాయిడ్ రోగక్రిములు సరఫరా

చేసాడు!

నిజానికి పై వాటితో సుమారుపాతిక మంది
చంపవచ్చు! అయినా కూడా ఆమె బెల్లంకొట్టిన రాయిల
కదలక, మెదలక వుందంటే ఏమనాలి?

అంతా చేస్తే ఆమెకు ఒకసారి మాత్రం 'పడిశం
పట్టింది! అదీ ఒక్కరోజే!

బాస్‌కి ఒళ్ళుమండి పోయింది. వెంటనే తన దృష్టి
మామగారి మీదకు మరల్చాడు.

మామగారికి కూడా బాస్ పదిరోజుల వ్యవధిలో
ఒక్కొక్కటి నాలుగు ట్యూబుల చొప్పున మూడు
వ్యాధుల— టైఫాయిడ్, ఫ్లూ, నిమోనియా—
క్రిముల్ని ఎక్కించాడు.

ఊహుఁ. ఆయనేనా తీసిపోయింది? ఆయన కూడ
నిండుకుండ తొణకదన్నట్టుగా హాయిగా తిరగసాగాడు

బాస్ ఇక తన ఆగ్రహాన్ని నిగ్రహించుకోలే
పోయాడు. ఒంట్లోని శక్తిని తగ్గిస్తే, రోగక్రిము
ధాటికి లొంగి పోతాడనుకొని బాస్ ఈ సారి 'కెలో
మెల్' బిళ్ళలు పొడరు క్రింద నలగ్గొట్టి రహస్యంగా
భోజనంలో కలిపేశాడు.

మరో వారం రోజులు గడిచాయి. ముసలా
స్నేహితులు, బాస్ దగ్గర అతని మామగారి ఆరోగ్యాన్ని
గురించి తెగపొగడుతూ "రోజు రోజుకీ మీ మామయ
యువకుడు అవుతున్నాడోయ్" అని కూడా అనడ
ప్రారంభించారు.

బాస్‌కు తల తిరిగి పోయింది.

తాను అత్తమామల మీద ప్రయోగించిన రో
క్రిములు ఎంత లేదన్న రమారమి యాభై మందిని సు

ంగా చంపేయ గలదు!

అంతటి ప్రభావం కలదైతే మరి వీరు మాత్రం ద్విరుద్ధంగా రోజుకురోజుకూ పెరిగిపోతున్నారెందుకు? ు శరీరాలు చల్లబడ! మీవి ఒళ్ళా? లేక ఇనుపగుళ్ళా!" పశ్నించుకున్నాడు.

మరో నెలరోజులు గడిచిపోయాయి.

దాస్ ఊరంతా అప్పుల పాలయ్యాడు. ఎలా ర్చాలో అతనికి అంతు పట్టలే . ఇక ఇదిపని కాదను ని, ఒక రాత్రి సరాసరి మామ గదిలోకి ప్రవేశించాడు. ంచం మీద పడుకొని నిద్రపోతూన్న మామగారి మీద ల దిండును గట్టిగా అదిమి పెట్టి, ఊపిరి సలపనీయకుండా సి ప్రాణాలు తీసేశాడు.

తాళం చెవులతో ఇనపెట్టె తలుపులు తెరిచి కావలసి ంతడబ్బును తీసుకొని ఇంటికి తిరిగి వచ్చేశాడు

మరుసటి దినం ఉదయం పోలీసులు రావటం, ుసలాయన శరీరాన్ని పోస్టుమార్టం కని లేబరేటరీకి సుకెళ్ళడం, జరిగిపోయింది.

పోస్టుమార్టెమ్ లో డాక్టర్, ముసలాయన ఒంట్లో లిసిన రోగక్రిముల్ని చూసి గజ గజ వణికి పోయాడు. మాభై మందిని చంపేటంత విష క్రిములు ఒంటినిండా కమ్ముకునివున్నా, అతని మరణం అందువల్ల సంభవించ కేదంటే ఆశ్చర్యపోయాడు.

డాక్టరు తను తెలుసుకున్న విషయం గురించి పోలీ ులతో చెప్పడం జరిగింది.

దర్యాప్తుతో అన్నీ తేలిపోయాయి.

చివరకు దాస్ తనే హత్యచేసినట్లుగా ఒప్పుకొని పోలీసులకు లొంగిపోయాడు.

పోతే, అంతగా విషక్రిమి ప్రయోగం జరిగినా అత్తామామలు సజీవంగా, చక్కగా కళ కళ లాడటమే తనకు అబ్బురమని పిస్తోందని చెప్పుకున్నాడు.

అయితే ఆ విధంగా అబ్బుర పడింది ఆతనొక్కడే కాదు. పోలీసాఫీసర్లు, డాక్టర్లు, చివరకు బాస్ అత్త గారు కూడా ఆశ్చర్యపోయారు.

అయితే అంతకంటే చేయగలిగిందేముంది?

వారి ఒళ్ళు నిజంగానే ఇనుపగుళ్ళేమో?!

104. వింత బహుమతి!!

ఆ రోజు 1788 సెప్టెంబర్ 2 వ తేది.

మెరాకో మహారాజు అకస్మాత్తుగా చనిపోయాడు. దానికి కారణం సింహాసనం కోసం అతని దాయాదులు పన్నిన కుట్రే. అప్పుడు అ మహారాజుకు పదేళ్ళ కొడుకు కూడా వున్నాడు. ఆ యువరాజు పేరు అబ్దుల్ రెహ్మాన్ బెన్ హికమ్. అతన్ని కూడా చంపేయాలనే పథకం వేసుకున్నారు.

అయితే, అంతఃపురంలో వున్న రాజ సేవకుడు ఒకడు యువరాజుకి రాబోయే ప్రమాదాన్ని ముందుగానే గ్రహించాడు. ఎవరికీ తెలియ కుండా ఆ రాత్రికి రాత్రే పసి పిల్లవాడిని తీసుకొని పలాయనం చిత్తగించాడు.

దాయాదుల అనుచరులు కూడా చివరిక్షణాల్లో ఈ విషయం గ్రహించి రాజ సేవకుడి వెంట పడ్డారు. అడవులలోకి తరుముకు వెళ్ళారు సేవకుడు తన బొందిలో ప్రాణాలున్నంత వరకు వీరో చితంగా పోరాడాడు.

కానీ చివరకు ఆ ముష్కరుల చేతుల్లో చనిపోవలసి వచ్చింది. అనుచరులు ఆ పసిబాలుడి కాళ్ళు చేతులు తీగలతో కట్టి, ప్రక్కనే వున్న మొగరేబ్ నది లోకి గిరాటేసి వెళ్ళి పోయారు.

ఆ సమయంలో మొగరేబ్ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. వరద ప్రమాదం కూడా వుంది. ఆ నదిలో సుడి గుండాలు అనేకం. మొసళ్ళు ఆహారం కోసం ఆవురావురు మని ఎదురు చూసే తరుణం అది

ముష్కరులు అటు వెళ్తూండగానే, ఇటు ప్రక్క నుండి ఒక అలిబేన్ మొహమ్మద్ అనే పశువుల కాపరి వచ్చాడు. సుడిగుండంలో చిక్కు కున్న పసివాడిని చూడగానే అతను తన్ను గురించి ఆలోచించకుండా, ధైర్యంగా నదిలోకి దూకాడు అడ్డు వచ్చిన ఒక మొసలితో వీరోచితంగా పోరాడి, చివరకు ఆ పసిబాలుడితో సురక్షితంగా ఒడ్డును చేరుకున్నాడు.

మొహమ్మద్ ఆ పసిబాలుడ్ని గురించి వివరాలు తెలుసుకొని మరుసటి దినం అతన్ని వెంట బెట్టుకొని ఆస్థానానికి వెళ్ళాడు. సభలో అందరి ఎదుట దాయాదులకు అతన్ని ఒప్పగించాడు. దాయాదులు మొదట్లో యువరాజు బ్రతికి రావటం గురించి బాధ పడ్డా, చివరకు అతను బ్రతికి వుండటం వల్లనే ఎక్కువ లాభాలున్నయని ఊహించారు. నామమాత్రానికి అతన్ని రాజుని చేసి తెర వెనుక పనులన్నీ దాయాదులు చూసుకో సాగారు.

ముప్పై అయిదు సంవత్సరాలు గిర్రున తిరిగి పోయాయి. సింహాసనం దక్కించుకోవాలనే పేరాశతో ఆ దాయాదుల్లోనే ఒకరు మీద ఒకరు కుట్ర పన్నారు. చివరకు అంతా రక్త పాతంతో ముగిసింది. చరిత్ర 24

భయంకర రాజకీయ హత్యల్ని చవి చూసింది.

ఎట్టకేలకు అబ్దుల్ రెహ్మాన్ సింహాసనాన్ని సంపాదించుకొని మొరాకోకు చక్రవర్తి అయ్యాడు.

35 ఏళ్ళ క్రితం తాను కాపాడిన ఆ పసిబాలుడే ఆనాటికి చక్రవర్తి కావడంతో పశువుల కాపరి అలిబేన్ మొహమ్మద్ సంతోషానికి పట్ట పగ్గాలు లేకపోయింది. చిన్నప్పటి తన సాహసాన్ని చక్రవర్తికి గుర్తుచేసి, తగినంతగా బహుమతి సంపాదించుకు రావాలని రాజధానికి బయలు దేరాడు.

అలిబేన్ మొహోమ్మద్‌కి ఆనాటికి 55 ఏళ్ళు నిండాయి. ముసలి వాడై పోయాడు. అయినా తన పల్లెటూరి నుండి కాలినడకన బయలు దేరాడు. చివరకు ఎలాగైతేనేం రాజధాని చేరుకున్నాడు. మహారాజ దర్శనం సులభంగానే దొరికింది.

మెహమ్మద్ కళ్ళ ఆనంద బాష్పాలు జల జల కారుతూంటే వణుకుతున్న చేతులతో చక్రవర్తి పాదాలను స్పృశించాడు. "మహారాజా! ఆ నాటి ఈ దాసుడి సేవను మీరు మరువలేదనే నా నమ్మకం. అందుకు తగిన బహుమానం మీ బంగారు చేతులద్వారా అందుకోవాలని నా ఆశ!" అన్నాడు.

చక్రవర్తి తల పంకించాడు. ఆయన మొహంలో విచారం అలుముకుంది. రెండు నిముషాలు కళ్ళు మూసుకొని తీవ్రంగా ఆలోచించాడు. చివరకు కళ్ళు తెరిచాడు.

"నిజమే! నీ సేవకు తగ్గ ప్రతిఫలం తప్పకుండా ఇవ్వగలము" అన్నాడు మెల్లగా.

మొహమ్మద్ చేతులు కట్టుకొని ఆశతో ఎదురు

చూస్తూ ఒక మూలగా నిలబడ్డాడు. చక్రవర్తి చేతులతో ఏదో సంజ్ఞ చేయగానే ఒక మూల నుండి సైనికుడు ముందుకు వచ్చాడు. నడుముకున్న ఒరలో నుండి కత్తిని పైకి తీశాడు. కత్తి తళుక్కు మంది. సైనికుడు కత్తితో తయారుగా నిలబడ్డాడు.

"ఈ ముసలతన్ని బయటికి లాక్కెళ్ళి తల నరికి పారేయండి. ఇది నా ఆజ్ఞ" అన్నాడు చక్రవర్తి.

మొహమ్మద్‌తో పాటే సభాసదులందరూ ఉలిక్కి పడ్డారు. మొహమ్మద్ అవస్థ వర్ణనాతీతం. "మహారాజా! ఇదేనా మీ న్యాయం? ఈ సేవకుడిపై మీకున్న అభిమానం ఇంతేనా?" అని ప్రశ్నించాడు.

దానికి చక్రవర్తి ఇచ్చిన సమాధానం అతి విచిత్రం!

"నీ మీద నాకున్న గౌరవం ఎలాంటిదో నేను వర్ణించలేను. ఆ నాడు నీవే కనుక నన్ను రక్షించకపోతే నేనీనాడు ఈ సింహాసనం పై వుండేవాన్ని కాను. ఇప్పుడు నేను నీ చక్రవర్తిని. ప్రపంచంలో వున్న సమస్త ధన రాసుల్ని పోగు చేసి నీకు అప్పగించినా అది నీ విలువకు సరిపోదు. నీ విలువను లెక్కకట్టడం అసాధ్యం. ఎలాంటి రూపంలోనైనా నేను నీఋణం తీర్చుకోలేను, అలాగని నా ప్రాణదాతకు ఏదీ బహూకరించలేక పోయాననే మాటను కూడా నేను వినలేను. అందుకే దీనికి పరిష్కారంగా నీ ప్రాణాలు తీయమని ఆజ్ఞాపిస్తున్నాను" అన్నాడు అబ్దుల్ రెహ్మాన్ విచారంగా.

మరుక్షణమే సైనికుడు ఆ పశువుల కాపరి కుత్తుకను ఖండించాడు!

తదుపరి అతని అంత్యక్రియలు మాత్రం చక్రవర్తి

బ్రహ్మాండంగా జరిపించాడు. అతని నిలువెత్తు విగ్రహాలను మొత్తం పదకొండింటిని పూర్తిగా బంగారంతో చేయించి తన ఖజానాలో పెట్టించాడు.

ఆ తర్వాత కూడా మొహమ్మద్ పేరు చిరస్థాయిగా నిల్చిపోయేటట్లు అబ్దుల్ రెహ్మాన్ తన పరిపాలనలో అనేక మార్పులు జరిపించాడు.

చరిత్రలో ఈ సంఘటన 'వింత బహుమతి' గా ప్రత్యేక స్థానాన్ని సంపాదించింది.

105: కరకు కత్తి!!

లండన్ మహా నగరం.

ఆ రోజు ఫిబ్రవరి 3,1942 వతేదీన బిల్డింగు కాంట్రాక్టరు డేవీస్‌ని అదృష్టం వరించింది.

ఆ రోజు ఉదయం ఒకానొక ఇంటికి పునాదులు త్రవ్విస్తూండగా, మట్టి మధ్యలో కూరుకు పోయిన ఒక పాత కత్తి డేవీస్ దృష్టిని ఆకర్షించింది.

అది బాకులా ఎనిమిది అంగుళాల పొడవు వుంటుంది. నాలుగు అంగుళాల పిడి. నాలుగు అంగుళాల బ్లేడు, కత్తి కరకుగా వుంది. పిడి మధ్యన ఎర్రగా మెరుస్తున్న ఒక వజ్రం.

డేవీస్ ఆలస్యం చేయకుండా కారులో ఇంటికి వచ్చి తన డ్రాయింగ్ రూంలోకి జొర బడ్డాడు. ఒక సానకర్ర తీసుకొని పిడిని పాలిష్ చేశాడు. తడి గుడ్డతో కత్తికి అంటిన మట్టిని తొలిగించాడు.

సరిగ్గా అదే సమయానికి డేవిస్‌ని వెతుక్కుంటూ అతని ప్రియురాలు టాయ్‌లర్, మరో స్నేహితుడు స్మిత్

అక్కడికి చేరుకున్నారు.

పాత కత్తితో డేవిస్ తంటాలు పడటం గమనించి ఇద్దరూ నవ్వుతూ అతని ప్రక్కనే నిలబడ్డారు. మరో పావు గంట వరకూ డేవీస్ మాట్లాడలేదు

కత్తి పిడి వెండితో చేయబడి వుంది. వెండి మీద మెలికలు తిరిగి ఒకటికొకటి పెనవేసుకున్న పాములు చెక్కబడి వున్నాయి. ఆ పాముల మధ్య నేత్రంలా మెరుస్తున్న ఒక ఎర్రటి వజ్రం!

అక్కడ వున్న ముగ్గురి కళ్ళూ ఆశ్చర్యంతో మెరిశాయి. "మీ ఎగతాళి ఏమైంది? అదేమిటో తెలుసా? రెడ్ డైమండ్! కొన్ని లక్షలు విలువ చేస్తుంది," అన్నాడు డేవీస్ గర్వంగా వజ్రాన్ని నిమురుతూ

డేవిస్ కళ్ళు చెదిరిపోయాయి మత్తుగా తల విదిలించాడు. అనూహ్యమైన అదో రకం అనుభూతితో ఒళ్ళంతా జలదరించింది.

"ఇది చేతుల్లో వుంటే నరాల్లో ఏదో కలవరం పుట్టుకొస్తోంది. కరెంటు పాకు తిన్నట్టుంది," అన్నాడు కత్తి పదును చూస్తూ డేవీస్.

"అలాగా, ఏదీ ఇలా యివ్వు. ఎంత బరువుందో చూద్దాం," అన్నాడు స్మిత్ ముందుకు వచ్చి

డేవిస్ తల విదిలించాడు. "ఇది నాది. నాకు దొరికినది. దీన్ని మరెవ్వరూ తాకడానికి వీల్లేదు," అన్నాడు లేచి నిలబడి

టాయ్‌లర్ గలగలమని నవ్వింది. ప్రియుడి దగ్గరికి వచ్చి. "నీది కాదని ఎవరన్నారు డార్లింగ్! చూసి ఇవ్వడానికేగా ఇమ్మన్నది. ఈ కత్తితోనే పారిపోతారనుకున్నావా?" అని విలాసంగా అంటూ కత్తిని పట్టుకొంది.

ఆమె చేతి స్పర్శతో డేవిస్ చేతిలోని కత్తి గజగజ వణికి పోయింది. డేవిస్ కోపంతో ఆమె మీదకు విరుచుకు పడ్డాడు. చేతిని వెనక్కు తీసుకున్నాడు.

"అబ్బ! నీది భలే మొండిపట్టు. ఆ వజ్రం ఎలా వుంటుందో చూద్దామనేగా" అంటూండగానే డేవీస్‌ని ఎవరో వెనక నుండి ఒక్క తోపు తోసినట్టయింది. అతనికి తెలియకుండానే కత్తి పట్టుకొన్న చేయి కోపంతో పైకి లేచి విసురుగా ఆమె గుండెల్లో దిగబడింది.

టాయ్‌లర్ ఆ హఠాత్పరిణామానికి బిత్తర పోతూ కెవ్వున కేక వేసింది. తన గుండెల్లో లోతుగా దిగబడిన కత్తి పిడి మధ్యన మెరుస్తున్న వజ్రం వంక చూస్తూ నేల కూలింది.

డేవిస్ చేయి కత్తిని వదిలి పెట్టలేదు. అందువల్ల టాయ్‌లర్ పడిపోవడంలో కత్తి ఆమె గుండెల్లో నుండి బయటకు వచ్చేసింది! టాయ్‌లర్ శవం చుట్టూ రక్తం మడుగు కట్టుతూంటే డేవీస్ పిచ్చివాడయాడు. స్మిత్ భయంతో కొయ్యబారి పోయాడు.

"అయ్యో, నేను చంపలేదు. నా చేతిలోని కత్తే ఆమెను చంపేసింది. ఆ కత్తిని నేనాపలేక పోయాను. ఇది నిజం" అని అరుస్తూ చేతిలోని కత్తిని నేలమీద విసిరికొట్టి డేవీస్ పలాయనం చిత్తగించాడు.

అక్కడేవున్న స్మిత్ తెరుకొని, ఒక్క క్షణం దీర్ఘంగా ఆలోచించాడు. అతని దృష్టి కత్తి మీద పడింది. వజ్రం మెరుస్తోంటే అతని బుర్రలో కూడా ఒక ఉపాయం తళుక్కున మెరిసింది. కత్తిని తీసుకొని, అక్కడే వున్న తడి గుడ్డతో దానికి అంటిన రక్తాన్ని తుడిచి, దాన్ని జేబులో వేసుకొని మరికొంత సేపటికి తన ఇంటికి

చేరుకున్నాడు.

పోలీసులకు ఫోనుచేసి, డేవిస్ ఇంట్లో జరిగిన ఘోరాన్ని గురించి చెప్పాడు. "డేవిస్ పారిపోయాడు. ఎందుకైనా మంచిదని హత్యాయుధాన్ని తీసుకొని మా ఇంటికి వచ్చాను. ఎవరినైనా పంపించితే ఈ కత్తిని మీకు అప్పగించ గలను" అన్నాడు స్మిత్.

పోలీసు అధికారులు మరో పది నిముషాలలో అక్కడికి వస్తామన్నారు.

స్మిత్ వెంటనే మరో క్షణమైనా వృధాకానీయక, తన ప్లానుని అమలులో పెట్ట దలచుకున్నాడు. ఒక చిన్న పేనాకత్తిని తీసి కరకు కత్తి పిడి మధ్య వున్న వజ్రం చుట్టూతొలచడం ప్రారంభించాడు. పోలీసులు వచ్చేలోగా ఆ వజ్రాన్ని తీసుకొని, ఖాళీ కత్తిని వారికి అప్పగించాలని అతని ఆశ!

వజ్రం గురించి తెలిసింది ఇద్దరికే. ఒకటి తనకు. రెండవది డేవిస్‌కు. పోలీసులకు పట్టుబడిన తరువాత డేవిస్ వజ్రం గురించి చెప్పినా, తనకు తెలియదని బుకాయించ వచ్చు. అక్కడ ఇంట్లో కత్తిని నేలమీదకు విసిరికొట్టి నప్పుడు అది జారిపోయి వుంటుందని అందరూ అను కుంటారు.

అందుకే ఆ ఆత్రుత!

అయితే స్మిత్ అనుకొన్నంత సులభంగా ఆ వజ్రం వూడిరాలేదు. అతని చేతులు వణుకుతూంటే పేనా కత్తిని మరింత గట్టిగా పట్టుకొన్నాడు. స్మిత్ మొహం నిండా చెమటలు పట్టేశాయి. చేయి జారింది. పేనా కత్తి కుడి అర చేతిలో కసుక్కున దిగబడింది. అరచేతి నుండి కారిన రక్తం ఎర్రగా వెండి పిడిని కూడా రక్తంతో తడిపేసింది.

స్మిత్ ఆ కత్తిని చేతిలోకి తీసుకొని కోపంతో వజ్రం వంక చూస్తూ నిలబడ్డాడు. వజ్రం నవ్వినట్టుగా తళుక్కున మెరిసింది.

సరిగ్గా అప్పుడే అతని భార్య గదిలోకి అడుగు పెట్టింది. భర్త చేతుల వంక చూసి భయంతో నోరు తెరిచింది. "ఏమయిందండీ? ఆ రక్తం ఏమిటి? అయ్యో దేవుడా!" అని వాపోతూ భర్త చేతిని అందుకొంది.

స్మిత్ నిలువెల్లా గజగజ వణికిపోయాడు. "యూ ఫూల్, గెటవుట్" అన్నాడు. అతనికి కళ్ళు తిరిగినంత పనైంది. పైకి లేస్తున్న చేతిని బలవంతగా నిగ్రహించుకోవాలనుకున్నాడు. కాని సాధ్యపడలేదు.

కరకు కత్తి మొండిగా స్మిత్ భార్య గొంతుకలో దిగబడింది!

స్మిత్ బిత్తరపోతూ అరుస్తూ వుంటే, పోలీసులు గదిలోకి అడుగు పెట్టారు..

డేవిస్ లాగే స్మిత్ కూడా తన భార్యను తాను చంప లేదన్నాడు.

"ఆ వజ్రంలోనే ఏదో పీడ వుంది. దాన్ని ముట్టిన మరుక్షణం నుండీ నా బుద్ధి వక్రగతిని, దాన్ని దొంగిలించాలనే ఆశకు లోబడింది. అదొక్కటే నా నేరం. అంతకంటే నాకు మరేమీ తెలియదు. నన్ను నమ్మండి. నేను హంతకుణ్ణి కాను" అన్నాడు.

పోలీసుల పరిశోధన ప్రారంభమైంది.

కేసును సార్జెంట్ టామిన్స్ చేపట్టాడు.

"ఇదీ సంగతి సార్. డేవిస్, స్మిత్ ఇద్దరూ అలాగే అంటున్నారు. మేమా హత్య చేయలేదు. ఆ కత్తే మాకు తెలియకుండా ఆ అఘాయిత్యాలని చేయించింది. అంటు

న్నారు. అంతా విచిత్రంగా వుంది సాబ్!" అని అంటూ కానిస్టేబుల్ హత్యాయుధాన్ని బల్లమీద పెట్టి లోపలకు వెళ్ళాడు.

టాబిన్స్ లేచి ఆ కత్తిని అందుకున్నాడు. అతనికి అలాంటి వాటిల్లో బొత్తిగా నమ్మకమే లేదు. ఆలోచిస్తూ గదిలో పచార్లు చేయసాగాడు. ఏదో అనుకొని నవ్వు కుంటూ వెనక్కు తిరిగాడు.

ఎవ్వరో ఆతన్ని వెక్కిరించి నట్లయింది. ఏదో పరిహాసం. ఆడదాని నవ్వు అతని చెవులకి తాకింది. పాదాల నుండి వెన్ను వరకూ నరాలు జివ్వుమంటూ పులకరించాయి.

ఎవరో హఠాత్తుగా వెనుక నుండి అతన్ని ఒడిసి పట్టుకొని ఈడ్చి తన్నినట్టుగా ముందుకి వెళ్ళి పడ్డాడు. స్టెనోగ్రాఫర్ మిస్ మేప్స్ అతని దగ్గరకు పరిగెత్తుకువచ్చి, అతని రెండు చేతులూ పట్టుకొని లేవనెత్తింది.

టాబిన్స్ ఏదో అనబోయాడు అదే నవ్వు ఒంట్లో గిలిగింత. మేప్స్ చేతి స్పర్శతో నిలువెల్లా ఒణికి పోయాడు. ఎవరో చెవుల్లో దూరి రొద చేస్తున్నట్టు అదో రకం గలగల!

మీట నొక్కితే ముందుకి కదిలే బొమ్మలా సార్జెంట్ టాబిన్స్ కుడిచేయి పైకి లేచి ముందుకు దూసుకు వచ్చింది. అరచేయిలో ఇమిడిన కత్తిపిడిలోని వజ్రం తళుక్కున ఎర్రగా మెరిసింది. పదునైన కత్తి మొండిగా మిస్ మేప్స్ మొహాన్ని చెక్కేసి, కడుపులో బలంగా దిగబడింది!

మేప్స్ కెవ్వున అరవబోయి, నోరు తెరిచింది. అంతే ఆ నోరు మళ్ళీ మూసుకోలేదు. రక్తపు మడుగులో ఆమె శరీరం గిజ గిజ లాడిపోయింది.

"అయ్యో! నేను చంపలేదు. నాకేమీ తెలీదు ఇది ఘోరం," సార్జెంట్ కేకలు పెడుతూ, ఆమె నిర్జీవ శరీరాన్ని ఒడిలోకి తీసుకున్నాడు. ఎవరో వెనుక నిలబడి విరగబడి నవ్వుతున్నట్టుగా ఫీలయ్యాడు.

ఆశ్చర్యంగా వుంది కదూ?

ఆ విధంగా ఆ 'కరుకు కత్తి' పోలీసాఫీసర్ల టాపిక్ అయింది. కొందరు టాబిన్స్ వాగ్మూలాన్ని నమ్మగా, మరి కొందరు కత్తిలోనే ఏదో రహస్య ముందన్నారు. ఆ రహస్యమేదో తెల్సుకోడానికి నలుగురు ఆఫీసర్లు కూడా ప్రత్యేకంగా నియమించబడ్డారు.

ఒకనాటి సాయంత్రం ఆ నలుగురు డిటెక్టివ్‌లూ పయనిస్తున్న కారుకు ఒక చిన్న ఆక్సిడెంట్ జరిగింది. ఆ ఆక్సిడెంట్‌లో ఒకానొక ఆఫీసరు కోటు జేబులో లెదర్ కేస్‌లో జాగ్రత్తగా దాచి పెట్టబడిన ఆ కత్తి క్రింద పడటం, ఆది ఒక సేల్స్‌మన్ కంట పడటం జరిగింది.

మరుసటి రోజు ఉదయానికల్లా ఆ సేల్స్‌మన్ తన భార్యను చంపిన 'హంతకుడు' అయ్యాడు!

పోలీసాఫీసర్ల మతులు పోయాయి. ప్రజలు సరేసరి!

చివరకు ఆ 'కరుకు కత్తి' కేసు అలా అలా ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. కొందరు నిపుణులు దాని పుట్టు పూర్వోత్తరాలను ఆరాతీయడం ప్రారంభించారు. మరి కొందరు శాస్త్రవేత్తలు వజ్రాన్ని, పిడిని ప్రయోగ శాలల్లో పరీక్షించారు. 'ఆడగాలి' అంటే ఆ కత్తికి ఎందుకు అంత కోపమో ఎవ్వరూ నిర్దిష్టంగా చెప్పలేక పోయారు. నిజంగా అందులో దాగిన విడ్డూర మేమిటో మరి?

నవంబరు, 1888 లో లండన్‌లో కొన్ని మూక

ఉన్మాది హత్యలు జరిగాయనీ, అందులో హతులైన వారందరూ అందమైన అమ్మాయిలనీ, వారిని చంపడానికి ఉపయోగించుకో బడ్డ కత్తి అదేనని కొందరు తేల్చారు.

మరి కొందరు, ఒకప్పటి మాస్ మర్డరర్ జాక్ ది రిప్పర్- ఉపయోగించిన కత్తి అదేనని అన్నారు.

చివరకు ఎటూ తేలకపోవడంతో, ప్రపంచ ప్రజల దృష్టిని ఆకర్షించిన ఆ కత్తి పోలీసులచేత బ్రిటిష్ మ్యూజియం అధికారులకు 1944 లో అప్పగించ బడింది. అప్పటి నించి అది 1954 వరకు 'లండన్ నేషనల్ మ్యూజియం' లో ప్రదర్శింప బడుతూ వుండేది. చివరకు ఆ కత్తి అక్కడి నుండి 1954 మే నెలాఖరులో కొందరి దుండగుల చేతుల్లో పడింది.

ఆ తర్వాత ఆ కత్తిని గురించిన విశేషాలు ఎక్కడా వినిపించలేదు. ఎక్కడుందో ఎవరి చేతులు మారాయో కూడా తెలియదు. కాకపోతే అదే కత్తి మరెన్ని హత్యలు చేయించిందో కూడా ఎవ్వరికీ తెలియదు.

తస్మాత్ జాగ్రత్త! ఆ కత్తి మీ చేతుల్లోకి రాకుండా జాగ్రత్త పడండి!

ఒక మహా రచయిత డాక్టర్ కి ఫో చేసి" డాక్టర్! మీరు వెంటనే మా ఇంటికి రండి. మా అబ్బాయి వా పెన్ను పాళీ మింగాడు:" అన్నాడు.

"నేనిప్పుడే బయలు దేరుతాను, కాని నేనొచ్చేవరకు మీరేం చేస్తారు?"

"ఏం చేస్తాను, మీరొచ్చే వరకు పెన్సిల్‌తోనే నా పని నడిపిస్తాను" అన్నాడా రచయిత తాపీగా.


అతను నాకు పోటీగా
నిలబడుతానంటే -
ఊర్లో బెదిరించ
మన్నాను కానీ,
చంపమన్నానా!
Gopi


దొంగనాయాల - పోయిన ఎలక్షన్లలో
దొంగనోట్లు పంచి ఓట్లు వేయించు
కున్నావ్ - మేం జయిలు
కెళ్లాం! మళ్ళీ ఇప్పుడు
ఓట్లేయ్యమని

రక్తం చిమ్మిన రాత్రి

టెంపోనాథ్

మల్లాది వెంకట కృష్ణమూర్తి

అర్ధరాత్రి. నగరం అంతా నిద్రపోతోంది, ఒక్క మూన్ లైట్ క్లబ్ తప్ప.

పేరుకు తగ్గట్టుగానే అది రాత్రిపూట, చంద్రుడు ఆకాశంలో కనపడే సమయంలో మాత్రమే తెరచి వుంటుంది. వుదయం మూసివేయబడి వుంటుంది శని వారం నాడు ఆ క్లబ్ లో సందడి చాలా అధికంగా ఉంటుంది, మామూలు రాత్రుల కన్నా.

మూన్ లైట్ క్లబ్ లో పేకాట టేబిల్ ముందు కూర్చున కాంభోజ రావు చేతి గడియారం వంక చూసుకున్నాడు.

రెండూ నలభై దాటింది.

సిగరెట్ ఆఖరి సారిగా పీల్చి, యాష్ ట్రేలో పడేసి, అప్పుడే ఎదుటి అతను పంచిన ముక్కలు అందుకున్నాడు. చేతిలో అమర్చేసాడు, ముక్కలు చకచకా రెండు క్షణాల్లో.

మిగతా ముగ్గురు ముక్కలు చూసుకున్నారు,తమ చేతుల్లోవి. అందరి మొహాల వంక పరిశీలనగా చూశాడు కాంభోజరావు. ఎలాంటి భావాలు లేవు ఎవరి మొహాల్లో.

ఎదుటి వాడి మొహంలోకి చూసి వాడి చేతులో ఏ ముక్కలు ఉన్నాయో గ్రహించగలరు కొందరు.అందుకని ముక్కలని చూశాక తమలో కలిగే భావాలని ముఖం మీదకు రానివ్వరు, పేకాట బాగా ఆడటం తెలిసిన వాళ్ళు.

పావు గంట ఆట తిరిగిన తరువాత, ప్రక్క అతను వేసిన ముక్కని చూశాడు కాంభోజరావు.

ఇస్పేట్ రాజు.

దాని కోసమే ఇందాకటి నుంచి చూస్తున్నాడు. నవ్వుతూ ఆ ముక్క చేతులోకి తీసుకున్నాడు.

"ఆట అయిపోయిందా!" అన్నట్లుగా చూశాడు ముక్క వేసినతను, కాంభోజరావు మందహాసం చూసి.

"ఆట అయిపోయింది."

చేతిలోని ఒక ముక్క బోర్లావేసి, చేతిలోని సెట్స్ క్రింద పరిచాడు కాంభోజరావు.

కాంభోజరావుతో ఆడుతున్న ముగ్గురూ క్రింద వున్న సెట్స్ వంక చూసారు, నిస్పృహాగా.

"ఇంకో ఆట తిరుగుతే నేనే డిక్లెర్ చేసేవాణ్ణి." అన్నాడు కాంభోజరావు కుడిప్రక్క కూర్చున్నతను తన చేతిలోని ముక్కలు క్రింద పడేస్తూ.

"ఈసారి ముక్కలు సరిగా కలవలేదు నాకు. పంచిన వాళ్ళ చెయ్యి మంచిది కాదు." అన్నాడు ఎడమ ప్రక్క కూర్చున్నతను కోపంగా.

చిన్నగా నవ్వాడు కాంభోజరావు.

"ఈ ఆటలో ముక్కలు పంచింది నువ్వే." అన్నాడు.

కాంభోజరావుకి ఎదురుగా కూర్చున్నతను ఏం మాట్లాడలేదు. మౌనంగా తన ముందున్న పది రూపాయల నోటు కాంభోజరావు వైపు తోసాడు, అయిష్టంగా. అప్పటికే ఏభై రూపాయలు పోగొట్టుకున్నాడు అతను. ఒక్క ఆటలో కూడా గెలవ లేదు.

కాంభోజరావు అందరూ తన వైపు తోసిన డబ్బు లెక్క పెట్టి, జేబులో పెట్టుకుని, ఆవలించాడు.

పేక ముక్కలు మళ్ళీ కలుపుతున్నతని వంక చూసి "నిద్రవస్తోంది. ఇంక లేద్దాం" అన్నాడు కాంభోజ

రావు.

మిగతా ముగ్గురూ చేతి గడియారాల వంక చూసుకున్నారు.

"అరె! మూడున్నర అవుతోంది అప్పుడే. ఇవాళ రాత్రి తొమ్మిది గంటలకి ట్రైలులో ఎక్కించాలి, కారు తీసుకుని ఆఫీసు నుంచి నేరుగా రమ్మని చెప్పింది, నా మిసెస్. మర్చిపోయాను" అన్నాడు కాంభోజరావు ఎదురుగా కూర్చున్నతను.

మందహాసం చేశాడు కాంభోజరావు.

"ఒక్కొక్క రోజు ఒక్కొక్కరి అదృష్టం బాగుంటుంది. ఇవాళ నాది బాగుంది. ఇంక్రిమెంట్ వచ్చిందన్న వార్త ఇవాళ ఉదయమే తెలిసింది. ఇక్కడా అదృష్టం వచ్చింది. ట్రై యువర్ లక్ నెక్స్ట్ టైమ్." అన్నాడు.

"గుడ్. అయితే డ్రింక్స్‌కి ఆర్డర్ యివ్వండి. లెటజ్ హేవ్ ఎనదర్ రౌండ్ ఆఫ్ డ్రింక్స్."

కుర్చీకి వ్రేలాడుతున్న కోటు అందుకుని తొడుక్కున్నాడు కాంభోజరావు.

"తప్పకుండా. కాని ఇవాళ కాదు. ఇంకోసారి." టైనాట్ బిగించుకుని లేచాడు.

"అప్పుడే వెళ్ళిపోతున్నారా?" అడిగారు ప్రక్క టేబుల్స్ మీద కూర్చుని ఆడుతున్న వాళ్ళు.

"ఇంకా స్సేపయితే పూర్తిగా తెల్లవారిపోతుంది. ఈ ఆటలో పడితే టైం తెలియదు." అన్నాడు కాంభోజరావు నవ్వి.

కాంభోజరావు క్లబ్ లోంచి బయటకు వచ్చి, పార్కింగ్ లాట్‌లో ఆగివున్న స్టుడీ బేకర్ తలుపు

తెరచి, డ్రైవింగ్ సీట్‌లో కూర్చుని తలుపు మూసాడు. డేష్ బోర్డులోంచి సిగరెట్ టిన్ తీసి,సిగరెట్ వెలిగించి కారు స్టార్టు చేశాడు.

ముందుకు పరుగెత్తింది కారు.

క్లబ్ నుంచి కాంభోజరావు ఇంటికి దాదాపుగా పదిహేను మైళ్ళ దూరం ఉంటుంది. అర్ధరాత్రి దాటింది గాబట్టి, రోడ్డు మీద జనసంచారం గానీ, మరేమీ లేదు. ఎదురుగా సిమెంట్ రోడ్ ఖాళీగా ఉంది, ఆహ్వానిస్తూ. ఎక్సలేటర్ నొక్కాడు కాంభోజరావు బలంగా. అరవై నుంచి డెబ్భై మైళ్ళకి మారింది స్పీడ్.

ఉదయం పూటవుతే జనసమ్మర్దంగా ఉన్నప్పుడు పోలీసు కానిస్టేబుల్స్ వున్నప్పుడు, అంత వేగంగా వెళ్ళటం కుదరదు.అందుకని అవకాశం వచ్చినప్పుడు,రాత్రుళ్ళు, కాంభోజరావు స్పీడుగా పోనిస్తాడు కారు.

కాంభోజరావు అమెరికన్ కొలాబరేషన్‌తో స్థాపించిన ఓ మందుల కంపెనీలో జనరల్ మేనేజర్, పదేళ్ళుగా. కారు కంపెనీదే. ఇష్టం లేకపోయినా, ఉద్యోగ రీత్యా, క్లబ్‌లో మెంబర్ కావలసి వచ్చింది.

ఆ క్లబ్ మెంబర్సు అందరూ వ్యాపారస్తులే కాబట్టి, తన కంపెనీ పనులు చాలా వరకు తేలికగా చేయవచ్చు, వాళ్ళతో స్నేహం పెంపొందించుకుంటే.

క్లబ్ లో చేరిన దగ్గర నుంచి పేకాట ప్రారంభం అయింది కాంభోజరావుకి.

పేకాటలో పెద్దగా ఆర్జన వుండదూ., నష్టమూ ఉండదు. నెలాఖరుకు లెక్క చూసుకుంటే తను పోగొట్టుకున్నదీ,గెలుచుకున్నదీ దాదాపు సమానంగా ఉంటాయి. పేకాటలో డబ్బు పోతుందనే భయం వుండదు గాని, శని.

వారం రాత్రి నిద్ర వుండదు.

కారు వేగంగా వెడుతోంది. కిటికిలోంచి చల్లగాలి వస్తోంది రివ్వున.

క్రిందటి రోజు, తను స్టెనో పోస్టులకు ఇంటార్వ్యూస్ చేసిన నలుగురిని గురించి ఆలోచిస్తున్నాడు కాంభోజ రావు, ఎవరిని సెలెక్ట్ చెయ్యాలా అని. అందరూ మంచి అనుభవం కలవాళ్ళే, ఆకర్షణీయంగా ఉన్నవాళ్ళే అవటంతో; ఎవరిని సెలెక్ట్ చెయ్యాలో తెగటం లేదు. సిగరెట్ బయటికి విసిరేసాడు.

ఎదురు కుండా చూసాడు రియర్ విండ్ స్క్రీన్ లోంచి రోడ్డు మీదకి.

తెల్లటి ఆకారం రోడ్డుకి ఎడమ ప్రక్కన నిలబడి చెయ్యి ఊపుతున్నాడు, కారు ఆపమన్నట్లుగా.

కారు ఇంకొంచెం ముందుకు వెళ్ళాక పరీక్షగా చూసాడు. తెల్లటి బట్టల్లో ఉన్నాడు. మొగాడు. ఎడం కాలికి బాండేజ్.

కుడి చెయ్యి వూపుతున్నాడు అతను 'ఆప' మన్నట్టుగా.

హారన్ కొట్టాడు కాంభోజరావు గట్టిగా. వెంటనే స్పీడు పెంచాడు. హారన్ మీదనుంచి చెయ్యి తియ్యలేదు. అర్ధరాత్రి సినిమా చూసి, బస్సులు దొరక్క లిఫ్టు అడగటం చాలా మందికి అలవాటు.

దొంగ కూడా అయివుండ వచ్చునని అనుమానం కలిగింది. లిఫ్టు అడుగు తున్నారని కారు ఆపగానే, కత్తి చూపించి, బెదిరించి దోచుకుంటారు దొంగలు, ఒక్కొక్క సారి అదృష్టం బాగుండకపోతే, కారుతో సహా. ఇంటికి నడిచే వెళ్ళాలి.

హారన్ చప్పుడుకి, కారు వేగానికి ప్రక్కకు తప్పుకుంటాడనుకున్నాడు కాంభోజరావు. కాని ప్రక్కకి తప్పుకోలేదతను. అడ్డంగా నడచి వచ్చాడు రోడ్డు మీదకి త్వర త్వరగా, కారు ఆపమని చేయివూపుతూ.

అలా కారుకి అడ్డంగా రోడ్డు మీదకి వస్తాడనుకోలేదు కాంభోజరావు. అందుకు సిద్ధంగా లేడు. కారుకి అడ్డంగా ఉన్న అతన్ని చూసి బ్రేక్ వేసాడు వెంటనే, చటుక్కున. కాని అప్పటికే సమయం మించిపోయింది.

కారుకి అడ్డంగా ఉన్న అతన్ని కారు గుద్దుకోవటం కారు హెడ్ లైట్‌లో రియర్ విండ్‌స్క్రీన్ లోంచి చూసాడు కాంభోజరావు. ఎగిరి పడ్డాడు అతను.అరుస్తూ. స్టుడీబేకర్ ముందు చక్రాలు రెండూ అతని శరీరం మీదకి ఎక్కటం కుదుపు వల్ల తెలుసుకోగలిగాడు కాంభోజరావు.

హారన్ మీద నుంచి చెయ్యి తీసి కంగారుగా కారు తలుపు తెరచి క్రిందకి దిగి చూసాడు.

కారు హెడ్ లైట్స్ వెలుగులో స్పష్టంగా కనపడుతున్నాడు, కారు క్రింద పడివున్న వ్యక్తి గిలగిలా కొట్టుకుంటూ.

రెండు చక్రాలు పొట్ట మీద, కాళ్ళ మీద ఎక్కి ఉన్నాయి. ఎర్రటి రక్తం కారుతోంది పొట్టలోంచి. కాళ్ళకి కట్టివున్న బాండేజ్ తెల్లగా లేదు ఇప్పుడు. ఎర్రగా వుంది, రక్తంతో తడిసి.

భయంగా చూశాడు కాంభోజరావు, అటూ ఇటూ రోడ్డుకి రెండువైపులా. ఎవరూ లేరు. వేరే కార్లు ఏమీ రావటం లేదు.

క్రింద తన కారు చక్రాల క్రింద పడివున్న తన్ని

చూసాడు.

గిలగిలా కొట్టుకోవటం లేదు ఇప్పుడు. కదలకుండా నిశ్చలంగా పడివున్నాడు. ప్రాణం పోయిందని గ్రహించాడు కాంభోజరావు వెంటనే.

కాళ్ళలోంచి వణుకు పుట్టుకు వస్తోంది. కాంభోజరావుకి. ఆలస్యం చెయ్యకుండా కారు ఎక్కి కూర్చుని, స్టార్టు చేసి పది గజాలు వెనక్కి పోనిచ్చాడు, రివర్స్‌లో.

రోడ్డు మీదకి చూసాడు, ఆపి. కట్టెలాగా పడివున్నాడు అతను, కదలకుండా. స్టుడీబేకర్ పెద్దకారు, హెరాల్డ్ లాగా కాదు. దాని క్రింద పడితే బ్రతకటం కష్టం.

గేర్ మార్చి, కారు అతని ప్రక్కనుంచి ముందుకి పోనిచ్చాడు.

పది నిముషాల్లో చేరుకున్నాడు ఇంటికి. కారు దిగి, తాళం తీసి, కారుషెడ్ తలుపులు తెరిచాడు. కారుషెడ్‌లో పెట్టి, ముందు చక్రాల దగ్గిర, మోకాళ్ళ మీద కూర్చుని పరీక్షగా చూశాడు. టైర్లకి, వీల్‌ప్లేటుకి రక్తం అంటుకుని వుంది ఎర్రగా, చిక్కగా షెడ్ తలుపు మూసి ఇంట్లోకి వెళ్ళాడు.

ముఖానికి పట్టినచెమటను తుడుచుకుంటున్న భర్తని చూసి అడిగింది కాంభోజరావు భార్య.

"అలావున్నారే? దేనికి ఖంగారు పడుతున్నారు?"

"ఏంలేదు." అన్నాడు కాంభోజరావు.

"భోజనం సిద్ధంగా ఉంది. వడ్డించనా?" అడిగింది భర్తని.

"వద్దు. నాకు ఆకలిగా లేదు."

కాంభోజరావు వంక చూసింది అతని భార

విచిత్రంగా. ప్రతి శనివారం రాత్రి ఎంత ఆలస్యమయినా తప్పకుండా వచ్చి, ఇంట్లోనే భోజనం చేస్తాడు కాంభోజ రావు. బయట ఎప్పుడూ తినడు.

కోటు విప్పి మూలకి విసిరేసాడు. బూట్లు విప్పి మేజోళ్ళతోనే పక్క మీదకి వాలిపోయాడు.

తను ఇంటర్వ్యూ చేసిన నలుగురు గురించి ఆలో చించడం లేదు కాంభోజరావు యిప్పుడు. తను డ్రైవ్ చేస్తున్న కారు క్రింద పడి అప్పహాయంగా మరణించి నతన్ని గురించి ఆలోచిస్తున్నాడు.

ఈ పాటికి ఆదారిన వెళ్ళేవాళ్ళు చూసి వుంటారు అతన్ని. పోలీసులకి రిపోర్టు ఇస్తారు. ఎవరి కారు క్రింద పడి మరణించాడో తెలుసుకోడానికి ప్రయత్నిస్తారు పోలీసులు.

తన కారు క్రింద పడి మరణించాడని పోలీసులు ఆచూకీ తీయగలిగితే? తను పట్టు పడేతే?? తనని పట్టుకో గలరా???

ఆ ఏక్సిడెంట్ జరిగినప్పుడు ఎవరూ లేరు చుట్టు ప్రక్కల. తన ఆచూకీ ఎలా తీయగలరు? తన కారు క్రిందే పడి మరణించాడని చెప్పే వాళ్ళుగాని, సాక్ష్యం ఇచ్చేవాళ్ళుగాని ఎవరూ లేరుగా. కాబట్టి తను పట్టుబడడు అంత తేలికగా.

అయినా పోలీసులు ఎలాగయినా తనని పట్టుకో గలిగితే?

"ఏం జరిగింది?" అడిగింది కాంభోజరావు భార్య, భర్త ముఖంలోకి చూస్తూ, లాలనగా.

"ఏం లేదు." అన్నాడు పొడిగా.

"మీరు చెప్పడం లేదు. నిజంగా ఏదో జరిగింది."

"ఏదో జరిగిందని నీకెలా తెలుసు?"

"మీ మొహం చూస్తుంటేనే తెలిసిపోతుంది. ఎందుకు అంత భయపడుతున్నారు?" అడిగింది ప్రేమగా.

కొన్ని క్షణాలు ఆలోచించాడు కాంభోజరావు చెప్పాలా వద్దా అని. చెప్పడానికే నిర్ణయించుకున్నాడు. జరిగింది చెప్పడమే మంచిది, ఎలాగోలా పోలీసులు తనని పట్టుకుంటే అప్పుడయినా తెలిసిపోతుంది. ఒకవేళ పోలీసులు కనుక్కోలేకపోయినా చెప్పటమే మంచిది ,ముందు జాగ్రత్త కోసం. చెబితే వచ్చే నష్టం లేదు.

"ఇందాక క్లబ్ నుంచి వస్తుంటే ఏక్సిడెంట్ అయింది " చెప్పాడు.

"ఏక్సిడెంటా? మీకు దెబ్బలేం తగల్లేదుకదా? మరి ఇంత సేపు చెప్పకుండా, బెల్లం కొట్టిన రాయిలాగా కూర్చున్నారేం? " అడిగింది కాంభోజరావు భార్య కంగారుగా

"నాకేం దెబ్బలు తగల్లేదు."

"కారుకా?"

"కాదు. మనిషికి"

"మనిషా?"

"అవును. ఎవడో నా కారు క్రింద పడ్డాడు."

"అయ్యో! పాపం ఎలావున్నాడు? హాస్పిటల్లో చేర్పించారా వెంటనే"

"లేదు"

"అట్టే దెబ్బలు తగల్లేదా?"

గుటకలు మింగాడు కాంభోజరావు. "చచ్చిపోయాడు" చెప్పాడు నెమ్మదిగా.

"నిజంగా?" కళ్ళప్పగించి చూస్తూ ఉండిపోయింది

ఆవిడ.

"అవును. నిజంగానే."

"వెంటనే చచ్చిపోయాడా?"

"కారు చక్రాలు పొట్ట మీదకి, కాళ్ళ మీదకి ఎక్కాయి. హారన్ కొడుతున్నా వినిపించుకోకుండా కారుకి అడ్డంగా వచ్చాడు. రెండు, మూడు నిముషాల్లో చచ్చిపోయాడు వెంటనే. పాతికో ముప్పై ఏళ్ళుండ వచ్చు. ముసలివాడు కాదు. పడుచువాడే ఎడం కాలికి బాండేజ్ కట్టి వుంది."

"బహుశ ఇది వరకే ఒకసారి ఏక్సిడెంట్ అయి వుండొచ్చు ఇలాగే. ఇవ్వాళ రెండోసారేమో. మరీ అంత నిర్లక్ష్యంగా, కారుకి అడ్డంగా రావటం దేనికి?"

కాంభోజరావు మాట్లాడలేదు. దిగులుగా చూస్తూండి పోయాడు. "ఎక్కడ జరిగింది?" అడిగింది కాంభోజరావు భార్య, భర్తని.

"లైబ్రరీ ఎదురుగా"

"పోలీసులకి రిపోర్టు యిచ్చారా?" అడిగింది శాస్త్రపాగి.

"లేదు."

"ఏం?"

"వద్దు"

"రేపు పోలీసులకి తెలిస్తే ఏంకాదుగా?" అడిగింది అనుమానంగా.

"ఫరవాలేదు. మన అదృష్టం కొద్దీ ఎవరూ లేరు అక్కడ ఆ సమయంలో ఎవరూ చూడలేదు."

"పోలీసులు ఎలాగయినా కనుక్కోగలిగితే? వాసన చూసి పసికట్టే కుక్కలుంటాయిట కదా వాళ్ళ

దగ్గిర?" అడిగింది.

"అవును. వుంటాయి." అన్నాడు కాంభోజరావు.

కొన్ని నిముషాలు ఆలోచించి అన్నాడు "ఏక్సిడెంట్ సంగతి నేను నీకు ఇంటికి రాగానే చెప్పాను. మర్నాడు గుర్తు చెయ్య మన్నాను, పోలీసు రిపోర్టు చెయ్యడానికి. నువ్వు గుర్తు చెయ్యటం మర్చిపోయావు. పోలీసులు వచ్చి నిన్నేమయినా అడిగితే, అలా చెప్పాలి నువ్వు. తెలిసిందా?"

"పోలీసులు నమ్ముతారా? వెంటనే ఎందుకు రిపోర్టు చెయ్యలేదని అడిగితే?"

"నమ్మినా, నమ్మకపోయినా అదే చెప్పాలి నువ్వు. అంతకంటే మనమేం చెయ్యలేము."

"సరే. ఇంక భోజనం చేద్దురుగాని లేవండి." అన్నది కాంభోజరావు భార్య.

"వద్దు. ఆకలిగా లేదు" అన్నాడు కాంభోజరావు.

"తింటే అదే వేస్తుంది. నా మాట విని లేవండి." బలవంతం చేసింది.

కాంభోజరావు మేజోళ్ళు విప్పి లేచాడు.

"పోలీసులకి తెలిస్తే ఏం చేస్తారు?" అడిగింది అన్నం వడ్డిస్తూ.

"చచ్చిపోయిన అతని బంధువులకిగాని, అతని కుటుంబానికి గాని ఏదయినా డబ్బు నష్టపరిహారం క్రింద యిచ్చుకోవాల్సి రావచ్చు, బహుళ కోర్టుకి వెళితే. కోర్టుకి వెళ్ళకుండానే ఏదో సెటిల్ చేసుకునే మార్గం చూడాలి. లేకపోతే అందరికీ తెలిసిపోతుంది. అమర్యాద. పరువు నష్టం." చెప్పాడు.

"ఇంక ఇవాళ రాత్రి నిద్రపట్టదు నాకు. రేపు

లేవకు నన్ను బాగా నిద్రపోనీ" అన్నాడు కాంభోజరావు మజ్జిగ పోసుకుని.

"నేనొక ప్రశ్న అడుగుతాను. మీకు కోపం రాకుండా ఉంటుంది కదా?" అడిగింది భర్త పక్క పడు కుంటూ.

"అడుగు ఏమిటి "అన్నాడు కాంభోజరావుసీలింగ్ వంక చూస్తూ ఇంకా ఆయన మనస్సు సర్దుకోలేదు

అడగలేదు కాంభోజరావు భార్య. రెండు నిము షాలు ఆగి"ఏమిటి నీ అనుమానం? అడుగు" అన్నాడు కాంభోజరావు.

"అయితే... ఒక వేళ పోలీసులు పట్టుకుని కోర్టుకి తీసుకువెడితే జైల్లో పెట్టరుగా?"

"పెడతారు కస్టడీలో"

"ఉరి శిక్ష వెయ్యరుగా." అడిగింది బెదురుతూ.

"చాల్లే పడుకో "విసుక్కున్నాడు కాంభోజరావు.

అరగంట దాటినా నిద్ర పట్టడంలేదు. కాంభోజ రావుకి. మనసులో తన కారు క్రింద పడ్డ ఆ ఆకారం, పోలీసులు, కోర్టు తిరుగుతున్నారు. ఇక పడుకోలేక పోయాడు.

లేచి, భార్య వంక చూసాడు. గాఢంగా నిద్ర పోతోంది. అలసట ఛాయలు కనబడుతున్నాయి ముఖం మీద. భార్యని లేప బుద్ధి కాలేదు కాంభోజరావుకి.

బట్టలు మార్చుకుని, బయటకి వచ్చాడు నిశ్శబ్దంగా. టార్చిలైట్ వెలిగించి కారు షెడ్‌లోకి వెళ్ళాడు. వంగొని మళ్ళీ ముందరి రెండు టైర్లు పరీక్షగా చూసాడు. ఎర్రగా రక్తం అంటుకుని, స్పష్టంగా కనపడుతోంది. భూతద్దం అవసరం లేకుండానే.


ఏరా సాంబూ
రోజు రోజుకి
అలా
చిక్కిపోతున్నావ్!
ఏమీలేదు సరూ
క్యూల్లో త్వరగా
దూరొచ్చని!
ఏమయ్యా సర్వరూ
పులుసులో
బొద్దింక పడింది
చూడు!
పెద్దవారు అబద్ధాలాడకండి
సార్ - ఇప్పుడేగా రెండు
తీసివేసి మరీ
తెచ్చాను!!
Gopi

టార్చిలైటు వెలుగులోనే, అరగంట శ్రమపడి నీళ్ళతో పూర్తిగా కడిగేసాడు, టైర్లకి అంటుకుని వున్న రక్తం. కారుషెడ్‌లో టైర్లు కడిగిన ఛాయలు తెలియకుండా వుండాలి. పొడి గుడ్డతో నేలమీద వున్న నీళ్ళని పూర్తిగా తుడిచేసాడు. పావు గంటలో నీళ్ళు ఆరిపోతాయి. పొడి గుడ్డని మళ్ళీ చక్కగా పంపు దగ్గర జాడించి, పిండి ఆరేసాడు. అది ఆరిపోగానే దాన్ని మాయం చేయాలి. లేకపోతే, పోలీసు లేబరెటరీలో, దాన్ని పరీక్షించి అక్కడక్కడా కంటికి కనపడకుండా వున్న రక్తపు కణాలు రసాయనిక పద్ధతులతో కనుక్కోగలరు. క్రైమ్ సైన్స్ ఇండియాలో కూడా బాగా అభివృద్ధి చెందింది, స్వతంత్రం వచ్చాక. చిన్నగా నవ్వుకున్నాడు తన దూర దృష్టికి.

కారు ముందు నుంచుని చూసాడు. టైర్లు నిగ నిగ మెరుస్తున్నాయి, వల్లగా. లైట్ కాంతిలో రక్తపు ఛాయలే లేవు.

కొన్ని క్షణాలు కారు టైర్ల వంక చూస్తూ, ఆలోచిస్తూండిపోయాడు, తనే పోలీస్ డిటెక్టివ్‌గా భావిస్తూ. ఏ విధంగా కనుక్కోగలరు? వెనక టైర్లు దుమ్ము కొట్టుకుపోయి వున్నాయి. కాని ముందు టైర్లు?కడిగినట్లు తెలుస్తున్నాయి. ఎందుకు కడుగుతారు ముందు టైర్లు మాత్రమే? ఏం సమాధానం చెప్పగలడు ఆ ప్రశ్నకి?

ఎలిబీ కూడా కావాలి తనకి. చాలా అవసరం. అసలు తను ఆ హత్య జరిగిన ప్రాంతాలకే పోలేదు అని నిరూపించుకోవాలి.

ఏ విధంగా ఎలిబీ సంపాదించటం? పోలీసులు తన ఎలిబీని నమ్మే విధంగా వుండాలి, తెలిగ్గా. కొన్ని నిము

పాలు ఆలోచిస్తూండిపోయాడు.

కారులో ఎక్కి కూర్చుని, గేట్ తలుపులు తీసి కారు బయటకు తీసుకు వచ్చాడు. ఇంటి గేటు తలుపులు మళ్ళీ మూసి ముందుకి పోనిచ్చాడు కారును. సిగరెట్ తాగుతూ ఆలోచిస్తున్నాడు ఎలిబీ గురించి.

చటుక్కున బ్రేక్ వేసి ఆపాడు కారు. రోడ్డు పక్కన వున్న తారు డబ్బా వంక కొన్ని క్షణాలు ఆలోచనగా చూస్తూండిపోయాడు. తర్వాత ఎదురుగా వున్న గాంధీ మహాత్ముడి విగ్రహం వంక చూసాడు పరిశీలనగా.

గుడ్ అయిడియా!

సిగరెట్ ఆర్పి పీక బయట పడేయకుండా కారులోనే పడేసాడు. కారు లైట్లు ఆర్పి, కారు దిగి తారు డబ్బా దగ్గరి కెళ్ళాడు. పొడుగాటి కర్ర వుంది. రోడ్డు వేయటానికి వుపయోగించే ఆ తారు డబ్బాలో, కర్ర నిండా తారు అంటేలాగ కదిపి,ఆ కర్రతో గాంధీవిగ్రహం దగ్గరకి వెళ్ళాడు మెరుపులా. గాంధీ గారికి తారుతో మీసాలు పెట్టాడు. నామం పెట్టాడు. విగ్రహం క్రింద భాగం అంతా తారు పూసాడు బాగా.

తన బట్టలకికూడా తారు రాసుకుని కర్రదూరంగా విసిరేసి, కారు దగ్గరికి వచ్చి ఆగాడు. రోడ్డంతా నిర్మానుష్యంగా వుంది. అర్ధరాత్రి కాబట్టి,ఎవరూ లేరు.

కారులో ఎక్కి సరాసరి దగ్గరలోవున్న పోలీస్ స్టేషన్ ముందు ఆపాడు కారు. లోపలికి వెళ్ళబోయే ముందు ఒకసారి కారు టైర్ల వంక పరీక్షగా చూసాడు.

కడిగినట్లుగాలేవు. మామూలు గావున్నాయి. కనుక్కోలేరు ఇప్పుడు.

"ఏమయింది?" అడిగాడు సబ్ ఇన్‌స్పెక్టర్, ఒంటి

నిండా తారుతో వున్న కాంభోజరావుని చూసి.

"నా పేరు కాంభోజరావు" చెప్పాడు కాంభోజ రావు ఆయాసపడుతూ.

"ఏమయింది?" అడిగాడు ఇన్‌స్పెక్టర్ వచ్చే నవ్వు ఆపుకుంటూ.

"నేను మూన్‌లైట్ క్లబ్‌లో మెంబర్ని. రాత్రి ఇంటికి తిరిగి వెళుతూంటే, ఎవరో నలుగురు గాంధి విగ్రహానికి తారు పూస్తూండటంచూసి, కారు ఆపి దిగివెళ్ళాను వాళ్ళ దగ్గరకి. నన్ను చూసి కూడా ఆగలేదు వాళ్ళు. నేను ఎందుకు అలా తారు పూస్తున్నారని అడిగాను.అంతే. వాళ్ళలో ఒకడు నా మీదకి దూకి ఒంటి నిండా తారు పూసాడు. మిగతా ముగ్గురూ నన్ను కదలకుండా పట్టుకున్నారు.

"ఎప్పుడు?"

"చాలా సేపయింది ఇది జరిగి. రెండు గంటల క్రితం అయివుండచ్చు."

"తర్వాత?"

"ఇద్దరూ నన్ను కదలకుండా అక్కడే ఆ విగ్రహం దగ్గరే కూర్చొపెట్టారు,పట్టుకుని. మరో ఇద్దరు నా కారు తీసుకుని వుడాయించారు."

"కారు పోయిందా?"

"లేదు. వాళ్ళు దొంగలు కారు. స్టూడెంట్స్ అనుకుంటాను. తమాషా కోసం రంగు పూసారట గాంధీకి. కారులో సరదాగా తిరిగి మళ్ళీ కారు తీసుకు వచ్చి అప్పగించారు."

"తర్వాత?"

"నలుగురూ కలసి వెళ్ళిపోయారు సందుల్లో పడి.

సరాసరి ఇక్కడికి వస్తున్నాను."

"రిపోర్ట్ రాసివ్వండి. ఈ రోజుల్లో స్టూడెంట్స మరీ మితిమీరి పోతున్నారు."

"అలాగే. తప్పకుండా వాళ్ళ మీద చర్యతీసుకోవాలి మీరు"

"మా ప్రయత్నం మేం చేస్తాం."

"వాళ్ళలో ఒక్కడికే డ్రైవింగ్ వచ్చు." కాంభోజరావు రిపోర్ట్ రాస్తుంటే టెలిఫోన్ మోగింది. సబ్ ఇన్స్పెక్టర్ అందుకుని అంతా విని పెట్టేసాడు. రైటింగ్ పేడ్ మీద సబ్ ఇన్స్పెక్టర్ రాసుకున్న మాటలు ఓరగా చూసాడు కాంభోజరావు, రిపోర్ట్ రాస్తూనే.

"లైబ్రరీ, ఏక్సిడెంట్, ఎడంచేతికి బేండేజ్" మొదలయిన మాటలు చదవగానే గుండెలు కొట్టుకున్నాయి ఒక్కమాటు.

"మీరు రిపోర్ట్ రాసివ్వండి. వేరేపని తగిలింది. వెంటనే వెళ్ళాలి."

హడావిడిగా వెళ్ళిపోయాడు సబ్ ఇన్స్పెక్టర్.

* * *

మర్నాడు సాయంత్రం అవుతోంది.

"మిమ్మల్నేనండి లేవండి."

లేవలేదు కాంభోజరావు. మెలకువరాలేదు అసలు, భార్య పిలుపులకి. తెల్లవారి అయిదున్నరకి తిరిగి వచ్చాడు.

"మిమ్మల్నే. ఏమండోయ్" తట్టిలేపుతుంది భర్తని.

"ఏమిటి?" అడిగాడు కాంభోజరావు నిద్రమత్తులో.

"నాలుగవుతోంది సాయంత్రం. మరీ అంత మొద్దు నిద్రా?" అన్నది దుప్పటి లాగేస్తూ.

4–అపరాధ పరిశోధన (ఏప్రెల్ '72)

"ఇంకో అరగంట తర్వాత లేస్తాను" అన్నాడు. నిద్రమత్తులోనే, లేవకుండా.

"ఏమండి. లేవండి"

లేవలేదు కాంభోజరావు.

"వినికోపించుకోరేమిటి. లేవండి" అన్నది కోపంగా భర్తని తట్టిలేపుతూ.

"వేరే పనేం లేకపోతే నువ్వుకూడా పోయిపడుకో. నన్ను లేపకు" అరిచాడు కాంభోజరావు.

"మీకు గొప్పబహుమతి వచ్చింది. లేవండి."

"ఎవరు చెప్పారు?" అడిగాడు కళ్ళు తెరవకుండానే.

"పేపర్‌లో పడ్డది." చేతులోని ఈవెనింగ్ ఎడిషన్‌తో భర్తనుతడుతూ అన్నది కాంభోజరావు భార్య.

వెంటనే లేచి కూర్చున్నాడు కాంభోజరావు మంచం మీదే,

"డి సిరీస్, పదమూడువేల నాలుగువందల అరవై రెండో నెంబర్. అవునా? ఫస్ట్‌ప్రయిజా?" అడిగాడు.

"కాదు"

"అయితే 'సి' సిరీస్. పదిహేడు వేల ఎనిమిది వందల యిరవై ఆరోనంబరా?హార్యానా కదూ?"

పకపకా నవ్వింది కాంభోజరావు భార్య. "నిద్రలో లేపి అడిగినా లాటరీ టిక్కెట్ నెంబర్లు చెప్పగలరు మీరు"

"ఫస్ట్‌ప్రయిజుకాలేదా? సెకండ్ ప్రయిజా?" అడిగాడు.

"లాటరీలో కాదు మీకు ప్రయిజు వచ్చింది"

"మరిదేంట్లో?"

"నిన్నరాత్రి మీరు చేసిన ఘనకార్యానికి." నవ్వింది గర్వంగా.

"ఎంచేసాను?" అన్నాడు ఆలోచిస్తూ.

"లేచి, మొహం కడుక్కుని రండి. చెప్తాను."

"ముందు చెప్పు"

పేపరు వెనక దాచేసింది.

"నేను చెప్పినట్టు చెయ్యండి మీరు''

" సరే. ఇది చెప్పు. ఎన్ని వేలు?

"వెయ్యిన్నూటపదహారులు."

"చంపక. త్వరగా చెప్పు. ఏమిటా ప్రయిజ్? పేపర్‌లో పడిందా నా పేరు?" అడిగాడు.

"మీరే చదవండి" తెలుగు పేపర్ భర్తకి అందించింది చివరకు.

"ఎక్కడ?" అడిగాడు పేపర్లో చూస్తూ.

కాంభోజరావు కళ్ళు "పైన్ల వెంట పరుగెత్తాయి వేగంగా.హంతకుని మరణం"అన్న హెడ్డింగ్ కనపడింది.

"రెండు రోజులుగా పోలీసులని తప్పించుకుని తిరుగుతున్న 'కాబూల్' అనే ఓ నేరస్తుడు చేసే అరాచకాలను గురించి పాఠకులు యిదివరకే చదివి వుంటారు. ఇండియన్ ఆర్మీలో హవల్దారు యితను.ఇతనికి మతిస్థిమితం లేనట్టుగా తెలుస్తూంది.ఉన్మాదస్థితిలో ఉన్న ఇతన్ని మిలటరీ హాస్పిటల్లో చేర్చారు.కాని అక్కడనుంచి తప్పించుకొన్నాడు మూడు రోజులు క్రితం.

ఈ రెండు రోజుల్లో ఇతను పదిహేడేళ్ళ అమ్మాయిన్ని ఇద్దరు ముప్ఫై ఏళ్ళయువతులని బలవంతంగా అనుభవించి, హత్యచేసాడు. వాళ్ళలో ఇంకా ఒక యువతి బ్రతికే వుంది. సివిల్ పోలీసులు, మిలటరీ పోలీసులు కాబూల్‌ని పట్టుకోవాలని విశ్వప్రయత్నం చేస్తున్నారు.

నిన్న ఉదయం పదకొండు గంటలకు ఇతని మీద ఉపాకి వేల్పటం జరిగింది కాలికి దెబ్బ తగిలి వుండ వచ్చని ఊహిస్తున్నారు. కాబూల్ విషయం నగరంలో అందరికీ ముఖ్యంగా ఆడవారికి హెచ్చరిక చేయడం జరిగింది. ఇతన్ని పట్టుకున్న వాళ్ళకి వెయ్యిన్నూట పదహార్లు బహుమానం ప్రకటించారు పోలీస కమీషనర్, నిన్న సాయంత్రం స్థానిక లయన్స్‌క్లబ్ భరిస్తుంది ఆ బహుమానం, ప్రజల శ్రేయస్సు దృష్టిలో వుంచుకుని.

నిన్న రాత్రి సుమారు మూడుగంటల ప్రాంతంలో కాబూల్ మరణించడం జరిగింది, జిల్లా లైబ్రరీ ఎదురుగా ఓ కారు క్రింద పడి. పోలీసులకి అదే దారిన వెడుతున్న ఒక లారీ డ్రయివర్ రిపోర్ట్ చేయగానే వచ్చి, శవాన్ని స్వాధీనంలోకి తీసుకున్నారు. వెంటనే, మరణించింది కాబూల్ అని గుర్తించారు.

కాబూల్ రోడ్డుకి మధ్యగా పడివున్నాడు, పోలీసులు చూసినప్పుడు అంటేపుట్ పాత్ దిగి రోడ్డుకిఅడ్డంగా వచ్చాడు కారు వస్తున్నప్పుడు.

కాబూల్ పడివున్న తీరు చూస్తే, కారు నడిపినతని తప్పు ఏమాత్రం లేదని కాబూల్‌దే తప్పని తెలుస్తోంది, స్పష్టంగా. కాబూల్ మరణానికి కారకులయిన వారి మీద కేసు పెట్టడంలేదు.

కాబూల్ మరణానికి కారకులయిన వాళ్ళు నిర్భయంగా పోలీస్ కమీషనర్‌ను కలుసుకుని, లయన్స్ క్లబ్ ప్రకటించిన బహుమతి గ్రహించవచ్చు—అని కమీషనర్ తెలియ జేస్తున్నారు.

వారం రోజుల్లో ఆబహుమానం కోసం ఎవరూ రాకపోతే, అది తర్వాత ఎవ్వరికి యివ్వబడదు"

ఆ వార్త క్రింద రోడ్డుమీద చచ్చిపడివున్న కాబూల్ ఫోటో,పోలీసులు సంపాదించిన ఇతర కాబూల్ ఫోటోలు ప్రచురింప బడ్డాయి.

పూర్తిగా చదివి పేపరు మడిచాడు కాంభోజరావు. అతనికి తల తిరగసాగింది.

"ఏం చేస్తారు ఇప్పుడు?" అడిగింది భర్త మొహం లోకి చూస్తూ.

తనేపొరపాటున ఆహత్య చేసాడని నిరూపించడానికి వుపయోగించతగిన ఆధారాలన్నీ ఏవిధంగా క్రితం రాత్రి తను తుడిచి వేసిందీవివరించాడు కాంభోజరావు,భార్యకు.

"అయ్యో!అయితే ఇప్పుడు పోలీసులు చెప్పినా నమ్మరు"అన్నది కాంభోజరావుభార్య.

''అవును నిజం చెబితే ఇప్పుడు నమ్మరు.

అబహుమానంకోసం అబద్ధంఆతున్నాననుకుంటారు. ఏక్సిడెంట్ జరిగిన సమయంలో కారు నాదగ్గరలేదని,నిన్న పోలీస్ స్టేషన్‌లో స్వయంగా రాసిచ్చాను. అది వాళ్ళ దగ్గరవుంది.ఇప్పుడు ఆధారాలను రూపుమాపి,ఫాల్స్ఎలిబీ సృష్టించినందుకు మొదలుజైల్లో పెడతారు.నన్నుప్రయోజనంలేదు'' అన్నాడు కాంభోజరావుదిగాలుపడిపోతూ.*

డిటెక్టివ్ తన కూతురితో...

"అమ్మాయ్: నువ్వు ప్రేమించానంటున్నావే, ఆ అబ్బాయి పేరేమిటి? వివరాలు చెప్పు. ముహూర్తం "పెట్టిచ్చేస్తాను."

"అతని పేరు తెలియదు నాన్న.... కాని..."

"కాని...?"

అతని వేలి ముద్రలు, ప్రేమలేఖలు, పెదవుల ముద్రలు వున్నాయి నాన్నా. అతని వూరూ, పేరు మీరే అచూకీ తీయండి'' సలహా ఇచ్చింది ఆ అమ్మాయి.

అంతర్జాతీయ గూఢచారులు

—శ్రీ యుగంధర్

12. ఐవానోవిచ్ ఏబెల్
(అమెరికాలో రష్యా గూఢచారి)

ఆ రోజు ఫిబ్రవరి 1, 1957.

బ్రూక్లిన్ నగరం అంతా అప్పుడే మేల్కొం టోంది.

నగరంలో రోడ్లన్నీ పేపర్లు పంచిపెట్టే న్యూస్ పేపర్ బాయ్స్ తోనూ, పాలసీసాలు అందించే యువకుల తోనూ హడావుడిగా వున్నాయి.

జిమ్మి బోజార్ట్ కూడా న్యూస్ పేపర్లు పంచి పెడుతూంటాడు. అతని వయస్సు 14 ఏళ్ళు. పసివా డైనా హుషారైన వాడు.

ఆ రోజు కూడా అతను ఎప్పటిలాగే ఒక్కో ఇంటికి వెళ్ళి వారికి ఇవ్వవలసిన పేపర్లు ఇచ్చి వస్తు న్నాడు.

ఉదయం ఆరు గంటలైంది.

జిమ్మి బోజార్ట్ చేతుల్లో ఇంకా రెండు పేపర్లు వున్నాయి. ఒకానొక బిల్డింగులో పేపరు ఇచ్చి ఆదరా బాదరా మెట్లమ్మట క్రిందకి వస్తున్నవాడల్లా సర్రున కాలు జారి అలాగే తూలిపడ్డాడు.

అంతే!

జిమ్మీ అలాగే మెట్లమీద నుండి గుమ్మడి కాయలా దొర్లుకుంటూ క్రిందకు వచ్చి పడ్డాడు.

అతని జేబులో వున్న చిల్లర పైసలంతా చెల్లా చెదరై వరండా నలుమూలలకూ దొర్లిపోయాయి.

జిమ్మీ అతి కష్టం మీద లేచి నిలబడ్డాడు. అదృష్ట వశాత్తుఎక్కువగా దెబ్బలు తగల్లేదు. కాళ్ళూ చేతులూ విది లించుకొని.చిల్లర డబ్బును ఏరుకోసాగాడు.

జిమ్మీ అలా డబ్బులు ఏరుకుంటున్న వాడల్లాఒక్క సారి హఠాత్తుగా నిలబడి పోయాడు. వాటిలో అయిదు సెంట్ల నాణెం ఒకటి సరిగ్గా నిలువునా రెండుకు చీలి పోయి వున్నది. అలా చీలిన వాటిల్లో ఒక ప్రక్కన -లోన- నల్లని మచ్చ రూపంలో ఏదో మెరుస్తూ కని పించింది.

జిమ్మీ, ఆ వయస్సులో కలిగే ఉత్సాహం కొద్దీ రెండుగా విడిపోయిన ఆ నాణేలను తీసుకొని జేబులో వేసుకున్నాడు.ఆ ఉదయం తన పనులన్నీ ముగించుకున్న తర్వాత జిమ్మీ, తన తండ్రి దగ్గరకు వెళ్ళాడు.

ఉదయం జరిగినది చెప్పి, ఆ నాణేలను కూడా చూపించాడు. జిమ్మీ తండ్రి ఆశ్చర్యపోతూ వాటిని అందుకున్నాడు.

మన అర్ధరూపాయి బిళ్ళ అకస్మాత్తుగా రెండు గుండ్రని ముక్కలుగా మధ్యకు చీలిపోతే మనం మాత్రం ఆశ్చర్యపోమూ?

జిమ్మీ తండ్రికి 52 ఏళ్ళు. లోక జ్ఞానం కావలసి నంత వుంది. డిటెక్టివ్ నవలలు, గూఢచారి కథలు కోలెడు చదివిన బుర్ర అది. అయిదుసెంట్ల నాణెంలో నల్లగా ఏదో వుండటం కనిపించగానే ఆయన మరోక్షణం

ఆలస్యం చేయకుండా తనకు తెలిసిన పోలీసాఫీసరు ఫ్రాంక్ ఆర్, మిల్లీని కలుసుకొని, జరిగింది చెప్పి, ఆ నాణేలను కూడా ఆయన చేతిలో పెట్టాడు.

ఫ్రాంక్ మిల్లీ పై అధికారుల దగ్గరకు వెళ్ళడం, ఆ నాణెం లాబో రేటరీకి–పరీక్షకోసం–పంపడం జరిగింది.

పరీక్షల్లో ఎక్సిపియన్స్ మిస్టరీ విడదీశారు.

నాణేనికి కరుచుకొని వున్న నల్లని చుక్క ఒక మైక్రో డాట్.

మైక్రో డాట్ అంటే ఏమిటో మీకు తెలిసే వుంటుంది. మీరు చదువుతున్న ఈ 'అపరాధపరిశోధన' పుస్తకం మొత్తాన్ని–అంటే256 పేజీలలో వున్న మొత్తం కథల్ని–మైక్రోడాటింగ్ పద్ధతి ద్వారా ఒక్క గుండు సూది తల మీద ఎక్కించవచ్చు!

మొదట్లో మొత్తం 256 పేజీలను మైక్రోఫిల్ము, ద్వారా ఫోటో తీసి, వాటిని మళ్ళీ సూక్ష్మీకరించి ఒక మచ్చ (డాట్) క్రింద మార్చేయ వచ్చు.

అక్కడ లాబొరేటరిలో నిపుణులు ఆ మైక్రో డాట్ ని ఎన్‌లార్జ్ చేశారు.

అలా ఎన్‌లార్జ్ చేయగా ఒక మైక్రోఫిల్ము, ఆ ఫిల్ములో కోడ్ నెంబర్లతో వున్న పెద్ద పెద్ద ఉత్తరాలు 16 కనిపించాయి.

ఆ రహస్య ఉత్తరాలను విడదీయటానికి వాషింగ్టన్ నుండి 'డీకోడింగ్ ఎక్స్‌పర్ట్స్' కూడా వచ్చారు. ఎన్నెన్నో అతి క్లిష్టమైన రహస్యాలను, 'కోడ్‌కీలు' అవసరం లేకుండానే విడదీసిన వారికి,ఆ 16ఉత్తరాలు పెద్ద ఛాలెంజ్‌గా నిల్చాయి.

ఒక ప్రక్క ఇది'ఇన్‌డోర్'లో జరుగుతూండగానే

మీరే న్యాయ నిర్ణేతలు అయితే:–1

విశ్వం స్పీడుగా డ్రైవ్ చేస్తున్న వాడల్లా తన హెరాల్డ్ కారుకు సడెన్ బ్రేకు వేశాడు. కొద్ది దూరంలో రోడ్డు మధ్యన ఒక లారీ ఆగిపోయి వుంది. లారీకి అటు తర్వాత రోడ్డు కూడా బాగా మలుపు తిరిగి వుండటం వల్ల ఏమీ కనిపించడం లేదు. విశ్వం విసుగ్గా హారన్ నొక్కాడు. లారీ ప్రక్కనుండి సత్యం వచ్చాడు. రోడ్డుని అటూ ఇటూ పరిశీలించి, ముందుకు వెళ్ళమన్నట్టు చేత్తో విశ్వానికి సంజ్ఞ చేశాడు. హెరాల్డు కదిలింది. లారీని దాట బోయేంతలోనే అటు ప్రక్కనుండి దూసుకుంటూవచ్చిన అంబాసిడర్ 'ధనేల్' మని విశ్వం కారుని గుద్దుకుంది. అంబాసిడర్ బాగా దెబ్బ తింది. ఆ కారు యజమానిముండి పడుతూ, రాంగ్ సైడ్‌లో డ్రయివ్ చేస్తున్నాడని నష్ట పరిహారం చెల్లించ వలసిందని విశ్వంమీద కేసు పెట్టాడు.

అయితే విశ్వం అందుకు ఒప్పుకోలేదు. తప్పంతా సత్యం మీదకు నెట్టాడు. ఆల్–క్లియర్ సిగ్నల్ ఇచ్చి, ముందుకి వెళ్ళ వలసిందిగా సత్యం చెప్పబట్టే కదా నేను నడిపించింది. అతను చెప్పక పోతే, నా జాగ్రత్తలో నేను వుండేవాణ్ణి. నేను రాంగ్‌సైడలో కారు నడపడానికి కారణం కూడా సత్యం లారీ రోడ్డు మధ్యన వుండటమే. కాబట్టి సత్యం ఈ నష్టం భరించాలి" అన్నాడు.

"ఇది అన్యాయం. ఆక్సిడెంట్ చేసిన కారు హెరాల్డ్. దాన్ని డ్రయివ్ చేస్తున్నది విశ్వం. అతని జాగ్రత్తలో అతను వుండ వల్సింది. హారన్ నొక్కడం వల్ల ఏదో సహాయం చేద్దామనే సదుద్దేశంతో సిగ్నల్ యిచ్చాను. సిగ్నల్ ఇవ్వడం నా డ్యూటీ కాదు. వాటి బాగోగులు నేను పట్టించు కోనవసరం లేదు కాబట్టి నేను నిర్దోషిని" అన్నాడు సత్యం,

సరే, మీ తీర్పు ఏమిటి?

(జవాబు 175 వ పేజీలో)

పోలీసులు 'అవుట్ డోర్' లో విడిగా వుండిపోయారు.

పోలీసులుజిమ్మీ బోజాడ్ ని తమ కేసులో ముఖ్యా సాక్ష్యంగా తీసుకున్నారు. ఆ అయిదు సెంట్ల నాణెం అతని దగ్గరికెలా వచ్చిందో జాగ్రత్తగా జ్ఞాపకం చేసుకో మన్నారు.

పాపం, పసివాడు ఏమని చెప్పగలడు. ఆ రోజు ఉదయం తాను మొత్తం 23 ఇళ్ళల్లో డబ్బు వసూలు చేశానని, అందులో చాలామంది ఇచ్చిన చిల్లరలో అయిదు సెంట్ల నాణేలున్నాయనీ అన్నాడు.

కాబట్టి జిమ్మీ మూలంగా తేలేదేమీలేదని నిర్ణయించుకున్న తర్వాత పోలీసులు ఆ 23ఇళ్ళ మీద రహస్యంగా నిఘా వేశారు.

అయినా ఆ ఇళ్ళల్లోని వారే ఆ మైక్రోడాట్ నాణేన్ని తయారు చేసి వుంటారని ఎలా చెప్పగలరు? వారికి కూడా ఆ విషయం తెలియకనే, ఒక మామూలు నాణెంగా చేతులు మారి వుండవచ్చుకదా? అయినా, వాళ్ళే ఆ రహస్యాన్ని తయారు చేసిన పక్షంలో, మళ్ళీ వారే దాన్నెందుకు జిమ్మీకి ఇచ్చారు? ఏదైనా పొరపాటున జరిగిపోయిందా?

వారం రోజులు గడిచిపోయాయి.

ఎనిమిదవ రోజు ఉదయం నిపుణులు కోడ్ ఉత్తరాల్ని డీకోడ్ చేయగలిగారు.

తీరా ఆ ఉత్తరాల్లో దాగిన రహస్యాలు చూసేటప్పటికి మేధావుల బుర్రలు దిమ్మెక్కిపోయాయి.

ఎవరో ,అమెరికా ఇంటెలిజెన్స్ సర్వీస్, మిలిటరీ, న్యూక్లియర్ సైన్సు-రహస్యాలను అతి వివరంగా రష్యాకు అందచేస్తున్నారు!

ఆ దేశద్రోహి ఒక రష్యాగూఢచారి! సోవియట్ రష్యా లోని ఓవర్‌సీస్ ఇంటెలిజెన్స్ సర్వీస్ యొక్క శాఖ యైన K.G.B, లో అతనొక ఉన్నతోద్యోగి.

అతను మారు వేషంలో అమెరికాకు వచ్చి మార్టిన్ కోల్లిన్స్ అనే మారు పేరుతో ,మన్‌హాటన్, నగరంలో ఫోటోగ్రాఫర్ గా స్థిరపడిపోయి వున్నాడు.

అవకాశం దొరికినప్పుడల్లా తన రహస్య గూఢ చారి కార్య కలాపాలతో సేకరించే వివిధ రహస్యాలను మైక్రోడాట్, ద్వారా రష్యాకు అందజేస్తున్నాడు.

మిలిటరీ పోలీసులు వెంటనే బ్రూక్లిన్‌లో, ఫాల్టన్ స్ట్రీట్‌లో మార్టిన్ కోల్లిన్స్ నడుపుతున్న ఫోటో స్టుడియో పై దాడిచేశారు.

పోలీసులకు ఆ దాడి ఎంతగానో ఉపయోగ పడింది.

మార్టిన్ కోల్లిన్స్ ఒక రష్యా గూఢచారి అని తెలిపే సాక్ష్యాధారాలే కాకుండా,అతను ఏవిధంగా సమాచారాన్ని, ఎన్నెన్ని రకాలుగా పంపిస్తున్నాడో పోలీసులు తెలునుకో గలిగారు. వందలాది రహస్య డాక్యుమెంట్స్,అర్జెంట్ సీక్రెట్ ఫైళ్ళు వారికి దొరికాయి.

ఇంకా విచిత్రమేమిటంటే,కోలిన్స్ ఆ ఒక్క పేరు మీదే కాకుండా మరో రెండు పేర్ల మీద కూడా ప్రజల మధ్య సంచరిస్తున్నాడు.

మెక్సికో, టెక్సాస్ లో అతను ఎమిల్ ఆర్. గోల్డ్‌ఫస్!

సాలిడో, క్వీంసీ, లాంగ్ ఐలాండ్‌లలో అతను రేపన్ కోట్స్!

ఆ, స్టుడియోలో వాళ్ళకి మొత్తం 126వస్తువులు దొరికాయి. కెమెరాలు, ఫ్లాష్ బల్బులు, మైక్రో ఫిల్ముల దగ్గర నుండి,కఫ్ లింక్స్, బటన్స్, బ్లోటార్చిలు, చైనా పెన్స్,పెన్సిళ్ళు కళ్ళున్న చోట రహస్యమైన అరలు వుండే చిన్న చిన్న బొమ్మలు– ఒక్క టేమిటి.... అన్ని రకాల వస్తువులు అక్కడ లభించాయి.

పోలీసులు వెంటనే కోల్లిన్స్‌ను అరెస్టు చేశారు.

మొదట్లో కొన్ని రోజులు తనకేమీ తెలియదని బుకాయించినా చివరకు,నిజం ఒప్పుకున్నాడు.

స్టుడియోలో దొరికిన వివిధ వస్తువులద్వారానే అతను రహస్యాలను తమ మిత్ర గూఢాచారులకు (కాంటాక్ట్సు) అందజేస్తున్నాడట. వారు వాటిని మరో విధానంతో రష్యాకు చేరవేసేవారట.

కోల్లిన్స్ అసలు పేరు రడాల్ఫ్ ఐవానోవిచ్ ఏబెల్. ఆయన వయస్సు 56 ఏళ్ళు. గూఢచారిగా ఆయనకు 30 ఏళ్ళ అనుభవముందట! రష్యాఇంటెలిజెన్స్ శాఖలో అతనో ముఖ్యాధికారి. అతని క్రింద అమెరికాలో మరో 8 మంది పనిచేస్తున్నారట

చివరకు ఆ ఎనిమిది మందిని కూడా అమెరికా పోలీసులు అరెస్టు చేశారు.

అమెరికా పోలీసులు బంధించిన అనేకానేక గూఢచారులలో ఐవానోవిచ్ అతి ముఖ్యుడు. అంతటి ఉన్నతాధికారిని బంధించటం వారికి అదే ప్రధమం.

అదీ జిమ్మీ బోజార్ట్ ద్వారా!

ఆ నాడు ఐవానోవిచ్ ఒక అయిదుసెంట్ల నాణెంలో మైక్రోడాట్‌ని ఎక్కించి, దాన్ని పదిగంటలకు కలుసుకోబోతున్న మరోగూఢచారికి అందివ్వా

లని, ఆ నాణేన్ని తన కుడి కోటు జేబులో వేసు కున్నాడు. ఎడమ జేబులో అతను మామూలుగా చిల్లర డబ్బులు పెట్టుకొంటూంటాడట.

అప్పుడే జిమ్మీ పేపరు అందించాడు. పేపరులో ఆ రోజు ఒక రాజకీయ వార్తను గురించి పెద్ద పెద్ద హెడ్‌లైన్స్‌తో వేసివున్నారు. పేపరు వచ్చిందే తడవుగా ఐవానోవిచ్ దాన్ని చదువుతూ, ఆ ఇంట్రెస్టులో సర్వం మరచిపోయాడు. పరధ్యానంగా కుడిజేబులోని నాణేన్ని తీసి జిమ్మీకి ఇచ్చేశాడు!

తన నాణెం తన దగ్గర నుండి చేజారిపోయిందని మిత్రుడు వచ్చాక గాని, ఆయనకు గుర్తు రాలేదు. కానీ అపాటికే సమయం మించిపోయింది. అనుకోనిది జరిగి పోయింది!

కనీసం ఆ నాణెం విడిపోకపోయివుంటే నైనా అది ఎందరి చేతులలో మారి, వందలాది నాణేలతో కలిసి పోయేది.

అయినా పతనంలో ఏం జరుగబోతూందో ఎవరు మాత్రం ఎలా చెప్పగలరు?

చివరకు రష్యా ప్రభుత్వం అతన్ని విడిపించడానికి ప్రయత్నం చేస్తుందేమో, అమెరికా కొన్ని రోజులు ఎదురు చూసింది.

అయితే రష్యా అలాంటి సూచన ఏదీ చేయలేదు.

చివరకు నవంబరు 15, 1957 వ తేదీన జడ్జి మార్టిమర్ బయర్స్ కేసును విచారించి, రష్యా గూఢచారిగా నిరూపించబడ్డ రడాల్ఫ్ ఐవానోవిచ్ ఏబెల్‌కి ముప్పై ఏళ్ళకఠిన కారాగార శిక్ష విధించాడు. *



వింతలు విపరీతాలు

పిల్లి మహారాజు!!

'పిల్లికి చెలగాటం, ఎలుకకు ప్రాణ సంకటం' అనే సామెత మనం ఎప్పుడూ వినేదే. అయితే ముందు ఒకప్పుడు ఈజిప్టులో ఈ పిల్లుల వల్ల మహారాజులకే మహా సంకటంగా వుండేది.

అప్పటి వాళ్ళకు 'పిల్లి' ఒక ఆరాధ్య దేవత. మొండెం అంతా మనిషి రూపంలో వుండి, తలకాయ మాత్రం పిల్లిలా వుండే ఈ దేవతకు 'బాస్ట్' అని పేరు. ఎవరి హయాములో నయితే రాత్రిళ్ళలో పిల్లులు చని పోవడం ప్రారంభమౌతుందో, వారి దగ్గర నుండి ఈజిప్టు సామ్రాజ్యం పతనమై పోతుందని పూర్వీకుల నమ్మకం.

ఎవ్వరికి వారే ఆ నమ్మకాన్ని వమ్ము చేయాలని పిల్లుల రక్షణకు దేశంలో వివిధ పద్ధతులు అవలంభించారు.

ఒక మహారాజైతే ఈ పిల్లులకని ప్రత్యేకంగా ఒక 'నిలయం' ఏర్పాటు చేసి, వాటిని జాగ్రత్తగా పరిరక్షించే బాధ్యతను జైళ్ళల్లోని నేరస్థులకు అప్పగించాడు. నేరస్థులకు అదే శిక్ష.

ప్రతి పిల్లి పిల్లనూ పసిపాపలా జాగ్రత్తగా పెంచాలి. ఎక్కడైనా ఏదైనా లోపం జరిగి, పిల్లే కనుక చనిపోయిందో, ఇక ఆ ఖైదీకి మరణ శిక్షే!

ఈ సంచికలో...

కథలు

4. రెండు సూట్‌కేసులు!—జి. వి. జి

22. నరమాంస భక్షకులు—శ్రీ భగవాన్.

32. నేనే చంపాను—మల్లాది వెంకట కృష్ణమూర్తి.

68. నాలుగు హత్యలు(నవలిక)—సురేఖ.

124. రక్తం చిమ్మిన రాత్రి-టెంపోనాధ్.

142. విధివంచితులు—ఏ.వీ. మోహన్రావ్.

184. కల్యాణి—సారధి.

214. కామపిశాచి!—పోలవరపు ఆనందరావు.

శీర్షికలు

11. అపరాధ పరిశోధన పోటీ-45.

19. పాఠకుల ప్రశ్నలు?

21. చంద్ర కార్టూన్.

54. అంతర్జాతీయ గూఢచారులు.

57. మీరే న్యాయ నిర్ణేతలైతే?

62. వింతలు—విపరీతాలు.

107. నమ్మలేని నగ్న సత్యాలు.

130. నేరాలు - పరిశోధనలు.

153. ముఖచిత్ర వ్యాఖ్యల పోటీ.

155. హమేషా-హంగామా.

17 . రచయితతో బాతాఖానీ.

201. చెప్పుకోండి చూద్దాం?

212. రీడర్స్ క్లబ్.

247. క్రైమ్‌లో తమాషాలు!

254. లేఖలు.

— ఇంకా మరెన్నెన్నో ఆకర్షణలు !!!

రెండు హత్యల కేసులు

జి.వి.జి

మానేపూడి వినాయకరావు తనను కలుసుకోడానికి తొమ్మిది— పది గంటల మధ్య తన భవనానికే వస్తారని తెలియగానే డిటెక్టివ్ చాణక్యులు ఏంతైనా ఆశ్చర్యం వేసింది.

వినాయకరావుని ఎరుగని వారుఅరుదు. దక్షిణాఫ్రికాలో మన దేశపు రాయబారిగా రెండు సంవత్సరాల క్రితం పంప బడ్డారు. స్వాతంత్రోద్యమపు పోరాటంలో ప్రముఖ పాత్ర వహించి, అనేక సంవత్సరాలు కారగార శిక్ష అనుభవించిన సుప్రసిద్ధ రాజకీయవేత్త.

ఆయన జ్యేష్ట పుత్రునికి మొన్ననే వివాహం జరిగింది. అంతకు రెండు రోజుల క్రితమే ఆయన విమానంలో మద్రాసు చేరుకున్నారు.

ఆయన 9 30 కు చాణక్య భవనాన్ని చేరుకున్నాడు. ఆయనకు దాదాపు యాభై ఏళ్ళు టాయి. కాస్త చాందసుడిలా అగుపిస్తాడు.

"మీ గురించి నేను చాలా విన్నాను." అన్నాడాయన సోఫాలో కూర్చుంటూ.

జవాబుగా చాణక్య చిరునవ్వు నవ్వాడు.

"నేను మీతో ఓ విషయం చెప్పడానికి వచ్చాను. ఆ విషయం మూలంగా నాకు చిల్లి గవ్వంత నష్టం కూడా వాటిల్లలేదనుకోండి. అయినా, అటు వంటి పొరబాటు ఎందుకు జరగాలీ అని సతమతమై పోతున్నాను. అందుకనే పని కట్టుకొని ఇంత దూరం వచ్చాను...." అంటూ వినాయకరావు ప్రారంభించాడు.

"మా అబ్బాయి వివాహానికి నేను హుటాహుటిగా బయలుదేరి రావలసి వచ్చింది. విమానంలో నా వెనుక సీట్లో మా బంట్రోతు కూర్చున్నాడు. వాడి పక్కన

ఓ యువతి కూర్చుంది. మన దేశపు యువతే. పాతి కేళ్ళుంటాయేమో. ఆమె చేతిలో ఒక సూట్ కేస్ ఉంది. నాకెంతో ఆశ్చర్యం వేసింది. అచ్చం అలాంటి సూట్ కేసే నా వద్ద ఒకటుంది.

"ఆమె సూట్ కేస్ మీద 'ఎం.వి' అనే పొడి అక్షరాలు నా సూట్ కేస్ మీద ఉన్నట్లే ఉండడం మరింత విస్మయం గొల్పింది. నా సూట్ కేస్ ఉందో లేదో చూడ మన్నాను బంట్రోతును. వాడి వద్దనే భద్రంగా ఉందన్నాడు. ఆ యువతి పేరు ఎం.వనజ అని తెలుసు కున్నాను. అంచేత, ఆమె సూట్ కేసు మీద కూడా ఆ 'ఎం.వి' అనే అక్షరాలే ఉండడం సహజమనుకున్నాను.

"మా రెండు సూట్ కేస్‌లూ ఒకే విధంగా ఉండ డం వల్ల విమానంలో ఎప్పుడు తారు మారయిందో నాకు తెలీదు కాని, ఇక్కడ నిన్న ఉదయం ఆ యువతి నా సూట్ కేస్‌ను తీసుకుని మా ఇంటికి వచ్చిందట

"ఆ సమయంలో నేను మేడ మీద కొందరు అతి థులతో ఏవో కబుర్లలో మునిగి ఉన్నాను. ఈ లోగా ఆ యువతి వచ్చి, మా బంట్రోతును కలుసు కుందట. సూట్ కేసుల తారుమారు గురించి ఆవిడే వాడితో చెప్పి, తను తెచ్చిన నా సూట్ కేసును వాడి కిచ్చి, ఆమె సూట్ కేస్‌ను పట్టుకు పోయిందట.

"ఇంత దూరం వచ్చి ఆమె నన్ను కలుసుకో కుండా పోవడం వల్ల అది పొరబాటు అయి ఉండక పోవచ్చేమోనని నాకేదో అనుమానం వేసింది ఇంతకీ, నా సూట్ కేసులో ఉన్నవి బూట్లు! దక్షిణ ఆఫ్రికాలో ఒక తోళ్ళ కంపెనీ వారి వార్షికోత్సవాలకు నేను ఆహ్వానించ బడ్డాను. ఆ సందర్భంలో ఆ కంపెనీ వారు

వాకు కొన్ని నగిషీ చెక్కిన బూడ్సులను బహూకరించారు. ఆ బూట్లను ఆ సూట్ కేసులో ఉంచి ఇచ్చారన్నమాట. ఆ సూట్ కేసు మీద నా ఇనిషల్ 'ఎం.వి' అని వాళ్ళు రాయించారు... ఇంతకీ, ఈ తమాషా ఏమిటంటారు? ఈ పొరపాటు యాదృచ్ఛికం అంటారా-లేక ఇందులో ఏదైనా గూడుపుఠాణి ఉండొచ్చంటారా?"

చాణక్య పైప్ వెలిగిస్తూ, "చూడండి. ఆ యువతి మీ సూట్ కేసును తీసుకొచ్చి ఇచ్చేసి పోయిందంటున్నారు కదా? అందులోని ఆ బూడ్సులు అలాగే ఉన్నాయా?" అని అడిగాడు.

"చెక్కు చెదరకుండా అన్నీ అలాగే ఉన్నాయి."

"మిమ్మల్ని ఒక విషయం అడుగుతున్నందుకు క్షమించాలి. ఆ బూట్లతో పాటు మీరు రహస్య పత్రాలేవైనా ఆ సూట్ కేసులో గుప్తంగా ఉంచారేమో?"

"అబ్బె- అలాంటిదేమీ లేదండి," వినాయకరావు చిరునవ్వుతో సమాధానమిచ్చాడు.

"అంతకు ముందు ఆ యువతి సూట్ కేస్ మీ వద్ద ఉన్నప్పుడు దాన్ని మీరెప్పుడైనా తెరవడం జరిగిందా?"

"లేదండి. నేను ఒక వేళ చూసి వుంటే ఇందులో మిస్టరీ ఏదైనా ఉందన్న విషయం అప్పుడే తేలిపోయేదేమో!"

"ఇప్పటికీ మించి పోయిందేమీ లేదు," అంటూ చాణక్య కొన్ని నిముషాలపాటు ఆలోచించాక,వినాయకరావుచే కొన్ని ప్రముఖ దిన పత్రికలలో ఈ విధంగా ప్రకటన చేయించాడు.

విజ్ఞాపన:

'ఈ నెల 16 వ తారీఖున దక్షిణాఫ్రికా జోన్స

బర్గ్ విమాన కేంద్రం నించి బయలు దేరిన బి.ఒ.ఎ.సి. కాన్‌స్టిలేషన్ విమానంలో ఆ దేశంలో మన దేశపు రాయబారియగు మానేపూడి వినాయకరావు గారితో పాటు ఎం. వనజ అనే యువతి ప్రయాణం చేసింది. ఆ యువతి పొరబాటున తీసుకెళ్ళి పోయిన వినాయకరావుగారి సూట్‌కేస్‌ను భద్రంగా తెచ్చి వినాయకరావుగారి భవంతిలో అంద జేసి పోయింది.

కాని, ఆమె వినాయకరావుగారిని మాత్రం కలుసుకోకుండానే వెళ్ళి పోవడం బాధాకరంగా ఉంది. వినాయకరావుగారు, ఆ యువతి సౌజన్యానికి తగు విధంగా కృతజ్ఞతను అందజేయ సంకల్పించారు. కనుక, ఆ యువతి దయచేసి గాంధి నగర్, రెండవ మెయిన్ రోడ్డు, 236 వ నెంబర్ భవంతికి వచ్చి, వినాయకరావుగారిని కలుసుకోవలసిందిగా మనవి."

పై ప్రకటన ఫలితంగా అప్పుడే ఓ ఉత్తరం వచ్చిందని ఆ మర్నాడే వినాయకరావు, చాణక్యకు ఫోన్ చేశాడు.

చాణక్య వెంటనే వినాయకరావు భవనానికి జీప్ మీద వెళ్ళాడు.

వినాయకరావుకు వచ్చిన ఉత్తరంలో ఇలా ఉంది:

"మీ పత్రిక ప్రకటన చూశాను. అంతగా కృతజ్ఞతలు చెప్పాలని ఉంటే, మీరే శ్రమ అనుకోక నేటిరాత్రి 7–8 గంటల మధ్య క్రింద తెలియ జేసిన విలాసానికి వచ్చి, నన్నెందుకు కలుసుకో కూడదు?

ఇట్లు
విమల
717, కోడంబాక్కం హైరోడ్
మద్రాసు."

"చూశారా ఆ విచిత్రం. నాకూ విమానంలో తారసిల్లిన యువతి పేరు వనజ అయితే, ఈ ఉత్తరంలో 'విమల' అని సంతకం ఉంది భలే మిస్టరీగా ఉందే! ఐతే, ఈ వేళ రాత్రి అక్కడికి వెళ్లనా?" అన్నాడు వినాయక రావు.

"మీరు ఒంటరిగానా? ఉండండి. ఆలోచిద్దాం." అంటూ చాణక్య పైప్ పొగను గాలిలోకి గుప్పున వదిలాడు.

*   *   *

రాత్రి ఏడు గంటలు దాటింది.

కోడంబాక్కం హైరోడ్‌లో ఒక మైదానానికి పక్కనున్న 717 వ నెంబరు ఇంటి ముందు జీప్ ఆగింది పోలీసు వాన్‌ను అక్కడికి కొంత దూరంలో ఆపు చేయించాడు చాణక్య.

జీప్ నించి చాణక్య, వినాయక రావు, మామ్మూలు అనధికార దుస్తుల్లో ఉన్న ఇన్‌స్పెక్టర్ జాకబ్ దిగారు.

చాణక్య చుట్టు పక్కలా కలయ చూశాడు.

సమీపాన ఇళ్ళెక్కడా లేవు.

తిన్నగా వెళ్లి, ఆ ఇంటి తలుపు తట్టాడు. కిర్రుమంటూ తలుపు కొద్దిగా తెరుచుకుంది.

లోపల కటిక చీకటి. అలికిడీ లేదు.

జాకబ్ చేతిలోని టార్చ్‌లైట్‌ను అందుకొని, చాణక్య ఆ ఇంట్లోకి ప్రవేశించాడు.

హాలులో ఒక చిన్న పెట్టె తప్ప. మరే వస్తువూ లేదు. చాణక్య ఆ పెట్టెను తెరిచాడు. కొన్ని చీరలు, జాకెట్లు ఉన్నాయి.

ఉన్నట్టుండి ఏదో వాసన గుప్పున సోకింది.

చాణక్య ఇటు అటు చూశాడు.

పక్కన ఒక గది ఉంది. మెల్లగా ఆ గదిలోకి ప్రవేశించాడు.

అంతే! క్షణకాలం చాణక్య కళ్ళు చెదిరిపోయి నట్లయింది.

ఆ గదిలో నేల మీద నెత్తురు మడుగులో ఒక యువతి వెల్లకిలా పడిఉంది. ఆమె గొంతు మీద, గుండె మీద పెద్ద గాయాలున్నాయి. చేతులు మీద కూడా అక్కడక్కడ గాట్లు ఉన్నాయి.

చాణక్య వొంగి, ఆ యువతి ముఖం మీద టార్చ్ లైట్ వెలుగును కేంద్రీకరించి, నిశితంగా పరిశీలించాడు.

వెంటనే వినాయకరావును అక్కడికి పిలిపించి, విమానంలో ప్రయాణం చేసింది ఆ యువతేమో చూడమన్నాడు.

వినాయకరావు పెదవి విరిచి, ఆ యువతి కాదన్నాడు.

ఆ యువతిని హత్య చేసిన వాడు పొరబాటున వదిలిపోయిన ఆయుధాలు కాని, వస్తువులు కాని, దానికి సంబంధించిన ఆధారాలేవైనా కాని కనిపిస్తాయేమోనని చాణక్య ఆ గదంతా పరిశీలించాడు. కాని, ప్రయోజనం లేకపోయింది.

ఈ యువతి ఎవరు? ఎందుకు హత్య చేయబడింది? వినాయకరావుతో పాటు విమానంలో ప్రయాణం చేసిన యువతికీ, ఈమెకూ ఏమైనా సంబంధం ఉందా?

చాణక్య ఆలోచనలు పరి పరి విధాల సాగాయి.

"మిస్టర్ జాకబ్! వేలి ముద్రల నిపుణుడ్నీ, ఫోటోగ్రాఫర్‌నీ పిలిపించండి." అని ఆజ్ఞాపిస్తున్న చాణక్య

అపరాధ పరిశోధన పోటీ-45

ఈ క్రింద కొన్ని ప్రశ్నలు, వాటి ప్రక్కనే జవాబులు కూడా ఉన్నవి. మీరు సరియైనదని వూహించిన జవాబును, నెంబరు వారీగా ఒక తెల్ల కాగితంపై వ్రాసి, దానితో 50 పైసల విలువగల పోస్టలు స్టాంపులు జతపరిచి పంపండి. అల్ కరెక్టుగా పంపినవారికి ఒక సంవత్సరము పాటు "అపరాధ పరిశోధన" మాస పత్రికగాని, లేదా ఆ విలువకు సరిపడే డిటెక్టివ్ నవలలు గాని, ఏవి కోరుకుంటే అవి ఉచితంగా పంపగలము.

ఒక్కొక్కరు మూడుకూపన్లకు మించి పంపరాదు. ప్రతి కూపనుకీ 50 పైసల స్టాంపులు జతపరచాలి. ప్రతి కూపను వెనకా మీ పూర్తి చిరునామా స్పష్టంగా వ్రాయాలి కూపను లన్నీ ఒకే కవరులో పంపవచ్చును.

మీ కూపనులు 30-4-'72 తేదీ లోగా మాకు చేరేటట్లు పంపండి. తుది నిర్ణయం సంపాదకులదే. ఫలితాలు జూన్ 2 నెల సంచికలో ప్రకటిస్తాము.

1. చైనాకు యీ దేశమంటే అమితమైన ద్వేషం-? [రష్యా, తైవాన్.]
2. హంతకుడికి ఇది వుండాలి—? (బుద్ది బలం, భుజ బలం.)
3. ఈయనను అభినవ 'తుగ్లక్' అనవచ్చు-? (నిక్సన్, భుట్టో.)
4. కోర్టులో ఒక దావా వేయాలంటే వీరి సహాయం కావాలి--? (లాయరు, సాక్షులు)
5. క్రైమ్ చిత్రాల్లో ఈయనకు డిమాండ్ పెరిగి పోయింది—? (సత్యనారాయణ, కె.ఎస్. ఆర్. దాస్.)

ృష్టి అప్రయత్నంగా ఆ గదికి అవతల ఉన్న పెరటి
ులుపు మీదికి పోయింది.

చాణక్య తిన్నగా వెళ్లి ఆ తలుపు తెరిచాడు.
ార్చ్‌లైట్ వెలుగులో చుట్టూ పరకాయించి చూశాడు.

సమీపంలో ఒక పాక అగుపించింది.

అందులో ఒక పొయ్యి,కొన్ని కుండలు ఉన్నాయి.
ొయ్యి పక్కన నేల మీద ఏదో ఒక నల్లటి వస్తువు కని
ంచింది.

చాణక్య ఒక్క అంగలో వెళ్లి తేరిపార చూశాడు
ిదొక కాలిపోయిన షర్టు. అంతా బూడి దయిపోయి
ంది. "హంతకుడు చాలా జాగ్రత్త పడ్డాడన్న మాట!"
ినుకున్నాడు చాణక్య.

హఠాత్తుగా చాణక్య కళ్ళు మెరిశాయి.

"ఉండండి. ఒక చిన్న పనుంది. ఇప్పుడే వస్తా,"
ంటూ హడావిడిగా బయటకు నడిచాడు.

* * *

మర్నాడు సాయంత్రం ఆరు గంటల సమయం.

కోడంబాక్కం హైరోడ్ మీద చాణక్య జీప్,
ాని వెనుక పోలీస్‌వాన్ విడివిడిగా పోతున్నాయి.

జీప్‌లో చాణక్య పక్కన వినాయకరావు, వెనుక
ైపున ఇన్‌స్పెక్టర్ జాకబ్,మరొక వ్యక్తి కూర్చున్నారు.

ఆ కొత్త వ్యక్తి "అదో ఆ హోటలే నండి,"
ిన్నాడు ఎదురుగా రోడ్డు మలుపులో ఉన్న ఒక హోట
ిను చూపిస్తూ.

చాణక్య బ్రేక్ వేశాడు. ఒక్క కుదుపుతో ఆగి
ోయింది జీపు.

అందరూ జీప్ నించి దిగి, ఆ హోటల్లోకి అడు

గెట్టారు.

ఆ కొత్త వ్యక్తి కౌంటర్ ముందు కూర్చున్న తనితో ఏదో మాట్లాడి, "ఇలా పైకి రండి," అన్నాడు పక్కనే ఉన్న మేడ మెట్లు ఎక్కుతున్న చాణక్య ఆగి కౌంటర్ ముందున్న వ్యక్తిని ఏదో ప్రశ్నించాడు. అతన జవాబు చెప్పగానే చాణక్య అతనికి థాంక్స్ చెప్పి, మేడ మెట్లు ఎక్కాడు. అందరూ చాణక్యను అనుసరించారు

ఆ కొత్త వ్యక్తి మేడ మీద 17 వ నెంబర్ గది ముందు ఆగి, "ఈ గదే నండి," అన్నాడు.

చాణక్య ఆ గది తలుపులను తట్టాడు.

"ఎవరూ?" లోపల నుంచి ఒక పురుష కంఠం వినిపించింది.

పక్కనున్న ఆ కొత్త వ్యక్తి చేతిని నొక్కి "మీ పేరు చెప్పండి," అన్నాడు చాణక్య రహస్యంగా.

"నేను...లింగయ్యను," అన్నాడా కొత్త వ్యక్తి ఎలుగెత్తి.

"లింగయ్యవా! లింగయ్యా?" అంటూ ఒక వ్యక్తి మెల్లగా వచ్చి, తలుపులు తెరిచాడు.

హఠాత్తుగా ఆ కొత్త వ్యక్తి, చాణక్య కేసి తిరిగి "ఇతనే నండి" అన్నాడు గది తలుపులను పట్టుకొని తెల్లబోయి చూస్తున్న ఆ వ్యక్తిని చూపిస్తూ.

"మిస్టర్ జాకబ్! ఇతన్ని అరెస్ట్ చేయండి," గంభీరమైన కంఠంతో ఆజ్ఞాపించాడు చాణక్య.

ఆ వ్యక్తి చేతులకు ఇన్‌స్పెక్టర్ జాకబ్ బేడీలు వేశాడు. ఆ వ్యక్తి నోటమాట రాలేదు. అమాంతంగా స్తంభించి పోయాడు. చాణక్య ఆ వ్యక్తిని తోసుకొని, ఆ గదిలోకి ప్రవేశించాడు. గది లోపల ఒక వైపున మంచం

మీద ఒక యువతి పడుకొని నిద్రిస్తోంది.

"వినాయకరావుగారూ!"

చాణక్య కేకకు ఆ యువతి తృళ్ళి పడి మేల్కొని మంచం మీద లేచి కూర్చుంది.

వినాయకరావు అక్కడికి రాగానే ఆ యువతిని గుర్తు పట్టి, "ఈ మేనండి-మాతో పాటు ఆ నాడు విమానంలో ప్రయాణం చేసిన యువతి," అన్నాడు

"మిస్టర్ జాకబ్! ఈమెను కూడా అరెస్ట్ చేయండి." అని ఆజ్ఞాపించి, చాణక్య ఆ గది నలుమూలలా చూశాడు. మంచం క్రింద రెండు పెట్టెలు అగుపించాయి. ఒక కానిస్టేబుల్ చేత ఆ పెట్టెలను బయటకు లాగించి, "వీటి తాళం చెవులేవీ?" అని అడిగాడు చాణక్య.

ఆ యువతి కిక్కురు మనకుండా తలగడ కిందనించి ఒక తీగాలు గుత్తిని తీసి ఇచ్చింది.

చాణక్య ఒక పెట్టెను తెరిపించాడు. అందులో కొన్ని బట్టలున్నాయి. వాటి నంతా బయటకు తీయించాడు. అడుగున కొన్ని విగ్గులు, తదితర వేషధారణ సామగ్రి, రెండు రైల్వే టిక్కట్లు కనిపించాయి.

ఆ టిక్కట్లను చేతికి తీసికొని చూసి, "ఓహో! రేపు ఎక్స్‌ప్రెస్‌కు రిజర్వ్ చేయించారా? రేపు ఉదయం విజయవాడకు పరారై పోయి, అక్కడ మారు వేషంలో గడప దల్చుకున్నారు కదూ?" అంటూ ఆ యువతికేసి తీక్షణంగా చూశాడు చాణక్య.

ఆ యువతి తల వంచుకుంది

చాణక్య రెండవ పెట్టెను తెరిపించాడు

అందులో ఒక సూట్‌కేస్ ఉంది. ఆ సూట్‌కేస్

కవర్ మీదున్న 'ఎం.వి' అనే అక్షరాలను గమనించాడు. ఆ సూట్ కేస్‌ను కూడా తెరిపించాడు. గుప్పున ఏదో వాసన వేసింది. ఆ సూట్ కేస్‌లో తడి గుడ్డతో కట్టబడిన ఒక మూట ఉంది.

చాణక్య స్వయంగా ఆ మూట విప్పాడు.

అందులో కొన్ని బార్ సోప్‌లు ఉన్నాయి. అవి కూడా తడిగా ఉన్నాయి. ఒక బార్ సోప్‌ను చేతికి తీసుకొని చూశాడు.ఆ సోపు మధ్య ఏదో పగులు కనిపించింది.

ఆ మూటలో ఉన్న మిగతా బార్ సోపులను కూడా చాణక్య ఒక్కొక్కటిగా పరిశీలించాడు. అవన్నీ కూడా మధ్య చీల్చి అతికించి నట్లున్నాయి.

ఒక సోపును విరిచి చూశాడు. లోపల చిన్న చిన్న బంగారు కడ్డీలు కనిపించాయి మిగతా సోపులలో కూడా అలాగే బంగారు కడ్డీలు జొప్పించబడి ఉన్నాయి.

చాణక్య వెనుక నిలుచొని ఉన్న వినాయకరావూ, జాకబ్, కానిస్టేబుల్స్ అందరూ ఆ బంగారు కడ్డీలవైపే కాస్సేపు రెప్పలార్పకుండా చూస్తూండిపోయారు.

* * *

మర్నాటి సాయంత్రం వినాయకరావు, చాణక్యను ప్రత్యేకంగా తన భవనానికి విందుకు ఆహ్వానించాడు. విందు అయిపోయాక అందరూ హాలులో సోఫాలలో ఆసీనులయ్యారు.

వినాయకరావు తాపీగా తాంబూలం సేవిస్తూ, "ఓహో! ఇప్పుడు అర్థమైందిలెండి. దక్షిణాఫ్రికానించ మన దేశానికి దొంగతనంగా బంగారం రవాణా చేసేందుకు వాళ్ళు పన్నిన పన్నాగమన్న మాట అదంతా... అవును లెండి. అక్కడ బంగారాం మన దేశంలో కన్నా

చాలా చౌకగా దొరుకుతుంది. అయినా, ఆ దొంగ బంగారం రవాణా చేసేందుకు వాళ్ళకు నేను తప్ప మరె వరూ దొరకలేదేమో!" అన్నాడు నవ్వుతూ.

చాణక్య పైప్ వెలిగించి, "రాయబారిగా హోదాలో ఉన్న వారి సామానులను అక్కడ ఇక్కడ కస్టమ్స్ వారు తణిఖీ చేయరు కదండీ," అన్నాడు.

"ఓహో– అదా సంగతీ! అవును లెండి. నేను విమానంలో బయలుదేర బోతున్నట్లు ఆ యువతికి ఎలాగో తెలిసి ఉంటుంది. నా వద్ద ఉన్న సూట్ కేస్ లాటిదే ఆమె కూడా కొన్నదన్న మాట. మేము విమానా శ్రయానికి బయలుదేరిన వేన్‌లో కూడా ఆమె నా వెనుక సీట్లో మా బంట్రోతు పక్కనే కూర్చుంది. అప్పుడు వాడి వద్ద నున్న ఇతర సామానులతో పాటు నా సూట్ కేసు ఉంది. అది గమనించిందన్న మాట. ఆ తర్వాత ఎప్పుడో వాడు ఏమరి పాటున ఉన్న సమయం చూసి చల్లగా ఆ సూట్ కేసులను తారు మారుచేసి, నా సూట్ కేసుతో తను విమానం నించి దిగి వెళ్ళిపోయి ఉంటుంది. ఇక, ఇక్కడికి వచ్చాక దాన్ని తీసుకొచ్చి వాపసుచేసి తన సూట్ కేసును పట్టుకెళ్ళిపోయి ఉంటుంది అంతేకదండీ?" అని వినాయకరావు ప్రశ్నించాడు.

వినాయకరావుకు ఇంకో సందేహం కలిగింది. "అయితే, హత్య చేయబడిన ఆ విమల ఎవరండి?"

చాణక్య తాపీగా పైప్ పొగ వదుల్తూ, "ఆమె వనజ చెల్లెలు. ఏడాది క్రితం ఆమె మద్రాసుకు వచ్చినట్లు తెలిసింది. ఇక్కడ స్టూడియోలో చిన్న చిన్న ఎక్స్‌ట్రా వేషాలు వేస్తూంటుందట," అంటూ కోటు జేబులోంచి ఒక ఉత్తరాన్ని తీసి వినాయకరావుకు ఇస్తూ, "వాళ్ళ గదిని

సోడా చేస్తే, మాకిది దొరికింది" అన్నాడు.

"అక్కయ్యా వనజకు,

నువ్వు నాతో ఆ విషయం చెప్పకుండా ఉన్నా పావుండేది. నా సంగతి తెలిసి కూడా నువ్వు నాతో చెప్పే వావు. అయిందేదో అయిపోయింది. నేను అప్పుల్లో మునిగి పోయి నానా అవస్థలు పడుతున్నానన్న సంగతి నీకు తెలి యనిది కాదు. ఫిలిమ్ కంపెనీల వాళ్ళు సరిగ్గా డబ్బు ఇవ్వ డం లేదు. అంచేత నువ్వు ఈవేళ మధ్యాహ్నం నాలుగు గంటల్లోగా నా ఇంటికి వచ్చి, ఒక వెయ్యి రూపాయలు ఇచ్చి పోవాలి. చెల్లెలు అయినందుకు నాకీ మాత్రం సాయం నువ్వు చేస్తే, నీ మేలు ఎన్నటికీ మరువను లేదా, నేను పోలీసులకు ఆ విషయం గురించి ఫిర్యాదు చేయ వలసి ఉంటుంది. నీ గురించి పత్రికల్లో పడిన ప్రకటనను నువ్వు చూసే ఉంటావు. నేను ఆ వినాయకరావుగారిని నా ఇంటికి రమ్మని ఉత్తరం రాశాను. అంచేత నువ్వు వెంటనే వచ్చి, నే కోరిన విధంగా ధనసాయం చేయి. ఆయన వస్తే, నేనేదైనా మాయమాటలు చెప్పి సాగనంపుతాను. నేను కోరిన విధంగా చెయ్యకపోతే, నువ్వు లేనిపోని అవస్థ లకు గురికాక తప్పదు. —ఇట్లు నీ సహోదరి విమల."

ఆ ఉత్తరాన్ని చదివాక "ఓహో! ఆమె హత్యకు అదా కారణం?" అన్నాడు వినాయకరావు.

పక్కన సోఫాలో కూర్చున్న వినాయకరావు కుమారుడు, "ఆమెను హత్య చేసిన వ్యక్తిని మీరెలా కను క్కున్నారండి?" అని కుతూహలంతో ప్రశ్నించాడు.

చాణక్య ఇలా జవాబిచ్చాడు. "శవ పరీక్ష రిపో ర్ట్‌లో ఆ విమల మధ్యాహ్నం షుమారు నాలుగు గంటల ప్రాంతంలో హత్య చేయబడినట్లు తెలియజేయ బడింది.

కత్తితో పొడువగానే ఆమె హంతకుని షర్టును గట్టిగా పట్టుకొని ఉంటుంది. హంతకుడు ఆమె చేతులు విడిపించుకొని, ఆమెను బలంగా నేల మీదికి తోశాడు. అంచేతనే ఆమె తల వెనుక భాగాన బొప్పి కట్టింది.

కాని, రక్తం మరకలున్న ఆ షర్టుతో హంతకుడు ఆ ఇంట్లోంచి బయటకు ఎలా వెళ్ల గలడు? అతనికే ప్రమాదం కదా? అంచేత, అతను తిన్నగా పెరట్లోకి వెళ్లి, అక్కడ తన షర్టును విప్పి, నేల మీద వడేశాడు. ఆ షర్టు మీది లాండ్రిమార్కు మూలంగా తను పట్టుబడి పోతానేమోనని భయపడి, దానికి నిప్పు అంటించాడు.

ఐతే షర్టు లేకుండా అతను బయటకు ఎలా వెళ్ల గలడు? ఆ వీధిలోనే ఆ ఇంటికి నాలుగైదు ఇళ్ళవతల ఒక రెడీమేడ్ బట్టల షాపు ఉండడం నే నదివరకే చూశాను. షర్టులేని వ్యక్తి ఎవరైనా అక్కడికి వచ్చి ఏ షర్టో, బుష్షర్టో, కొన్నారా అని ఆ కొట్టుకు వెళ్లి అడిగాను.

ఆ కొట్టతను నాలుగు గంటల ప్రాంతంలో షర్టు లేకుండా ఒక వ్యక్తి వచ్చి జుబ్బా ఉందా అని అడిగాడని లేదని తను అనగానే ఒక బుష్ షర్టు కావాలని అడిగి, తనతో ఎవరినైనా ఆ లాడ్జింగ్ హోటలకు పంపిస్తే ఆ బుష్ షర్టు ఖరీదు పంపిస్తానని అన్నాడనీ చెప్పాడా కొత్తతను. అతన లాగే ఆ హంతకునికి బుష్షర్టు ఇచ్చి, వెంట ఒక మనిషిని పంపించాడట కూడా," అన్నాడు చాణక్య లేస్తూ.

"ఓహో! అదా సంగతి. మిమల్ని ఏ విధంగా అభినందించాలో తెలియకుండా ఉంది" అంటూ వినాయకరావు చాణక్య కళ్ళల్లోకి అలాగే చూస్తూ నిలబడిపోయాడు.*

శబ్దం దూరమయింది. రమాదేవక్క కేకలు పెడుతూ అందర్నీ లేపింది. అన్నయ్యకి రహస్యంగా, నేను చూసింది చెప్పాను. ఆయన నోట మాట రాలేదు. పోలీసుల దృష్టి నాన్న మీదకి పోకుండా చేయవలసిన ప్రయత్నాలన్నీ జేశాడు. ఆఖరికి సల్లశంబిని కూడా కలుసుకుని, రాత్రి ఏదైనా చూసి వుంటే పోలీసులకు చెప్ప వద్దని చెప్పి, కొంత డబ్బు ఇచ్చి వచ్చాడు''అని చెప్ప సాగింది సరోజ ఏడుస్తూ.

దోషిని వాన్ లో ఎక్కించి తీసి కెళ్ళాడు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావ్.

ఇంట్లో వాళ్ళంతా గొల్లు మన్నారు.

"ఈ కేసుని మన రికార్డులో రాసి ఏం పేరు పెట్టాలి?'' అడిగాడు ప్రసాద్, జనార్దన్ తో బాటు గ్రాడ్విన్ కారెక్కుతూ.

"మరణ శిక్ష!" అన్నాడు డిటెక్టివ్ జనార్దన్ పూర్తయిన సిగిరెట్ ని అవతలికి విసురుతూ.

(ఐయిపోంది.)—

ఆకాశంలో అతి స్పీడుగా వెళ్తున్న ఆ విమానం లోని పైలెట్ ఉన్నట్టుండి విపరీతంగా నవ్వడం ప్రారంభించాడు.

"ఏంటోయ్ ఆ జోకు! మాకూ చెప్పరాదూ. మేమూ సంతోషిస్తాం'' అడిగాడు ఒక ప్రయాణికుడు.

"నేను ఆ జోకు పిచ్చాసుపత్రిలో నుండి తప్పించుకొని వచ్చి, ఇలా విమానం నడుపుతున్నానని తెలుసుకుంటే మీ అవస్థ ఎలా వుంటుందోనని ఆలోచిస్తున్నాను. మరేం లేదు'' అన్నాడు పైలెట్.

అంతర్జాతీయ గూఢచారులు

—శ్రీయుగంధర్

11. మిస్ బ్రాచా ఫుల్డ్

(హీరోయిన్ ఆఫ్ ఇజ్రాయిల్!)

ఆమె పేరు బ్రాచా ఫుల్డ్. వయస్సు కేవలం పందొమ్మిది సంవత్సరాలే!

నిండైన యవ్వనం ఆమెది. ఆ లేత వయస్సులో ఆమె సొగసులు పొంగులు వారుతుండేవి. మిల మిల మెరిసే ఆమె కళ్ళల్లో అదో ప్రత్యేక ఆకర్షణ, ఆమె నల్లని కురులో మత్తెక్కించే గుభాళింపు దాగి వుండేది. గౌను, ఫ్రాక్ వేసుకుంటే చిన్న అమ్మాయిలా ముద్దుగా కనిపించేది.

ఆమె పుట్టింది ఎక్కడో అయినా పెరిగింది బ్రిటన్‌లో. ఆంగ్లేయులన్నా, వారిదేశమన్నా ఆమెకు అంతులేని అభిమానం. అయినా చివరకు కేవలం ఆమె ఒక్కతే కారణంగా ఓటమి ఎరుగని బ్రిటిష్ అధి నేతలు మిలిటరీ పరంగా, రాజకీయంగా మిడిల్ ఈస్ట్‌లో చిత్తుగా ఓడిపోయారంటే అదొక అత్యంత ఆశ్చర్యాక రమైన విషయం.

మిస్. బ్రాచా ఫుల్డ్ ఇజ్రాయిల్ దేశీయురాలు కాదు. అయినా పాలస్తీనా ప్రజల హృదయాలలో ఆమె

చిరస్థాయిగా నిలిచిపోయింది. ఇజ్రయిల్ దేశానికే ఆమె ఒక హీరోయిన్! ప్రపంచ గూఢచారిణుల చరిత్రలో ఆమెకున్న స్థానం ప్రత్యేకమైనది!

ఫ్రాంచా డిశెంబర్ నెల26, 1926లో బెర్లిన్ నగరంలో జన్మించింది. ఆమె తల్లితండ్రు లిద్దరూ జర్మన్ దేశీయులే. వారిది ఒక సంపన్న కుటుంబం. ఫ్రాంచా కన్నా ముందే వారికి మరో అమ్మాయి పెట్రా పుట్టింది. ఇద్దరు అమ్మాయిలకీ తేడా వలం ఒక్క సంవత్సరమే.

ఫ్రాంచా తండ్రి జర్మనీలో గొప్ప పారిశ్రామిక వేత్తగా పేరు పొందిన వ్యక్తి. ఆయనకు ఎందరో సైన్యాధికారులతో, నాజీ నియంతలతో పరిచయం వుండేది. మొదటి ప్రపంచ యుద్ధంలో ఆయన నాజీ ఆర్మీలో చేరి,జనరల్ కైసర్ తరుపున పోట్లాడి, ఎన్నో ప్రశంసా పత్రాలు కూడా పొంది వున్నాడు.

అయితే జర్మనీ మిలిటరీ అధికారులు, నాజీ నియంతలకు మొదటి నుండీ యూదులతో బద్ధ వైరముందని ఫ్రాంచా తల్లికి తెలుసు. ఫ్రాంచా తల్లితండ్రు లిద్దరూ జర్మనులే అయినా, వారు కూడా యూదు వంశానికి చెందిన వారే. ఆ భయంతోనే ఆమె, తన పిల్లలతో సహా విదేశాలకు వెళ్ళిపోదామని పదే పదే భర్తతో చెప్పేది. కాని ఆయన మాత్రం ఆమె మాటల్ని పెడ చెవిని పెడుతూండే వాడు.

చివరకు ఫ్రాంచా తల్లి దేన్ని గురించి అయితే భయపడిందో, ఆ క్షణం రానే వచ్చింది.

నవంబర్ 9, 1938 తేదీ నాడు నాజీ నియంతలు రహస్యంగా ఒక ఆర్డరు జారీ చేశారు. యూదు జాతికి

చెందిన వారి ఆస్తిపాస్తు లన్నింటినీ దగ్ధం చేసేయాలనీ, మగవాళ్ళను ఎక్కడి కక్కడ కనిపించినవారిని కనిపించి నట్టుగా బంధించితెచ్చి, రహస్యంగా ఒక చోటకు తరలించి, అక్కడ వారినందర్నీ మట్టు పెట్టేయాలని ఆ ఆర్డరులోని సారాంశం.

వెంటనే నాజీ రాక్షసుల భయంకర హత్యా కాండ ప్రారంభమైంది. లక్షల సంఖ్యలో యూదు వంశీయులు హిట్లర్ చేత నియామకమైన జనరల్స్ చేతుల్లో చీమల్లా నలిగిపోగారు. అవకాశం దొరికన వాళ్ళు విదే శాలకు పలాయనం చిత్తగించారు. అయితే దురదృష్ట వశాత్తు బ్రాచా తండ్రి అధికారులకు దొరికిపోయాడు. వాళ్ళు అతన్ని విచారించక ముందే, ఆయన విషం మ్రింగి ఆత్మ హత్య చేసుకున్నాడు.

చివరకు బ్రాచా తల్లి మాత్రమే పన్నెండు, పద మూడేళ్ళ ప్రాయంలోవున్న తనఇరువురి పిల్లలక్షేమంకోరి, బెర్లిన్‌లో అపారమైన ఆస్తిని, ఇంటిని వదిలిపెట్టి ఎవరికీ తెలియకుండా రహస్యంగా దేశాన్ని దాటేసింది. పెద్దపిల్ల పెట్రాను అమెరికాకు తరలించి, తమ రెండవ అమ్మాయి బ్రాచాను తీసుకొని, ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని లండన్ చేరుకుంది.

బ్రాచాకు ఆ లేతవయస్సులో అదొక పెద్ద అడ్వెంచర్! తన తల్లి పడిన కష్టాలన్నీ ఆమె మనస్సులో గట్టిగా నాటుకుపోయాయి. ఆ సమయంలో నాజీ నియంతల మీద ఎక్కడ లేని కోపద్వేషాలు గుండెల్లో గూడు కట్టుకున్నాయి.

లండన్‌లో బ్రాచా, బ్రాచా తల్లి కొన్ని రోజులు సుఖంగానే వుండగలిగారు కాని, ప్రభుత్వం

వారికి పౌరసత్వం ఇవ్వడానికి నిరాకరించింది. తాత్కాలికంగా తమదేశంలో అతిథులుగా వుండటానికి మాత్రమే అంగీకరించింది. దాంతో బ్రాచా తల్లి లండన్ ని వదిలి పెట్టి, తమకు దూరపు బంధువులైన వారువుంటున్న పాలస్తీనాకు మార్చి నెల, 1933లో తరలి వచ్చింది. ఆమె అక్కడే స్థిరపడిపోవాలని నిశ్చయించుకుంది.

పాలస్తీనాలో యూదులు మొదటి నుండీ తమకై ఒక ప్రత్యేక రాజ్యం కోసం పోరాడుతున్నారు. హిట్లర్ కబంధ హస్తాల నుండి తప్పించుకోవాలన్నా, జర్మను సైనికులను ఎదిరించాలన్నా, యూదులకు ఇతర మిత్రదేశాల నుండి సహాయం అవసరం.

యూదు జాతికి చెందిన వివిధ వర్గాల వారు— యువకులు, విద్యార్థులు, వ్యాపారస్తులు— అందరూ కలిసి 'పాల్మాచ్' అనే పేరుతో సైన్యాన్ని ఏర్పరచారు. అయితే శత్రువులను ఎదుర్కోడానికి వారికి తగిన యుద్ధ శిక్షణగాని, ఆయుధ సామగ్రిగాని లేదు.

సరిగ్గా ఆ తరుణంలోనే మిస్. బ్రాచా రంగంలోకి వచ్చింది. పాలస్తీనా ప్రజల, యూదుల కడగండ్లను చూసి ఆమె హృదయం ద్రవించిపోయింది. పాల్మాచ్, సైన్యం తరుపున పనిచేయడానికి ఆమె నిశ్చయించింది.

ఆ సమయంలోనే బ్రిటిష్ అధిపతి విన్స్టన్ చర్చిల్, పశ్చిమ ఆసియాలో తమ అధికారం, ప్రతిపత్తి పెరగాలంటే, పాలస్తీనాను స్వతంత్ర రాజ్యంగా పరిగణించి తీరవల్సిందే అని నిశ్చయించుకున్నాడు. యూదుసైన్యం అయిన 'పాల్మాచ్'కి తగిన ఆయుధ సహాయం చేయడానికి అంగీకరించాడు.

పాలస్తీనాలో ఒక ప్రక్క బ్రాచా, పాల్మాచ్

సైన్యంలో చేరే స్త్రీ, పురుషులకి యుద్ధం గురించిన జాగ్రత్తలు, మెలుకువలు నూరి పోసింది. యుద్ధపరిక రాల్ని, మందు గుండి సామగ్రిని ఎలా ఉపయోగించాలో వారికి శిక్షణ ఇచ్చింది.

క్రమ క్రమంగా ఆమె 'ఇన్‌స్ట్రక్టర్' పదవి నుండి, 'ఆఫీసర్'గాను ఆ తర్వాత అండర్ గ్రౌండ్ లీడర్ గానూ ఉన్నత స్థానానికి చేరుకొంది.

తీరా సమయం వచ్చే సరికి, 1945 లో బ్రిటిష్ మిస్. బ్రాచాకు మొండి చెయ్యి చూపించింది. బ్రిటిష్ లేబర్ ప్రభుత్వం-స్వతంత్ర యూదురాష్ట్రానికి వ్యతిరేకత కనబరిచింది.

అంతే! అంత వరకు మిత్రుల మనుకుంటూ సంచరించిన 'పాల్మాచ్'—ఆంగ్లేయులు చివరకు కత్తులు దూశారు.

బ్రిటిష్ ప్రభుత్వం పాలస్తీనా నగరంలోకి యూదు శరణార్థులు రాకుండా వుండటానికి సరిహద్దుల్లో రక్షణ దళాలను వుంచారు.

అయినా ఒక ప్రక్క హిట్లర్, మరో ప్రక్క స్టాలిన్ అధికారుల రంపపు కోతల నుండి తప్పించుకొని ఎంతో మంది శరణార్థులు చావు బ్రతుకుల మధ్య పాలస్తీనాను చేరుకోవడం ప్రారంభించారు. అలాంటి వారికి పాపం, చివరకు పాలస్తీనాలో కూడా ప్రవేశం లేకపోతే యిక వారు ఏం చేయగలరు?

పరిస్థితులన్నింటిని గ్రహించి బ్రాచా చివరకుమహాంకాళి అయింది. ఆమే స్వయంగా ఆ శరణార్థుల రక్షణకు పూనుకుంది. రహస్యంగా వారికి నివాస సౌకర్యాలు కల్పించింది.

ఒక ప్రక్క ఇవి చూసుకుంటూనే, మరో ప్రక్క నుండి ఆంగ్లేయులలో బహిరంగంగా యుద్ధం సాగించింది.

"మరో మనిషిని చంపాలంటే అది మాకు ఇష్ట మైన పని కాదు. ఆంగ్లేయులంటే మాకెలాంటి విరోధం లేదు. మాకు కావలసింది ఒక స్వతంత్ర రాజ్యం. మేము కోరేది మా కోసం ప్రత్యేకమైన రాష్ట్రం... అదే ఇజ్రయిల్"—ఇవీ ఆమె ఆశయాలు!

మిస్. బ్రాచా నాయకత్వంలో 'పాల్మాచ్' వీరులు సాధించిన గొప్ప గొప్ప విజయాలు అనేకం.

బ్రిటిష్ పోలీసు స్టేషన్లు అనేకం దగ్ధమయ్యాయి. మందు గుండు సామగ్రి వుంచిన గిడ్డంగులు అకస్మాత్తుగా పేలిపోవడం ప్రారంభమయ్యాయి. యుద్ధనౌకలు అనూహ్యమైన పరిస్థితులలో మునిగిపో సాగాయి. ఎక్కడ ఏమూల చూసినా ఆంగ్లేయులకు అపార నష్టం కలుగ చేయడమే బ్రాచా ముఠా ప్రధాన లక్ష్యంగా వుండేది.

ఆ విధంగా అల్లర్లు, దౌర్జన్యాలు ప్రబలి పోయాయి. పాల్మాచ్ ముఠాకు నాయకులెవరో ఆంగ్లేయులు తెలుసుకో లేక పోయారు. ఐక్యరాజ్య సమితి ఆ సమయంలో పాలస్తీనాలో జరుగుతున్న యుద్ధానికి విచారం ప్రకటించింది.

బ్రిటిష్ అధిపతులు 'అండర్ గ్రౌండ్' లీడర్స్ అందరినీ కనిపించిన వారిని కనిపించినట్టుగా నిర్దాక్షిణ్యంగా కాల్చిపారేయాలని ఆదేశాలు జారీ చేశారు.

అయినా మిస్. బ్రాచా అలాంటి బెదిరింపులకి లొంగలేదు. తనకు కుడిభుజమైన గైడాన్ అనే నాయకుడితో కలిసి కిబ్బజ్ అనే చోట మరో స్థావరాన్ని నెలకొల్పి, అక్కడ మూడు వందల మందికి శిక్షణ ఏర్పాట్లు

కావించింది.

ఆమె ద్వారా మొత్తం 200 మంది ఏజెంట్లు బ్రిటిష్ సైన్యంలో చేరి, బ్రాచాకు రహస్యంగా మిలిటరీ వివరాలు పంపిస్తూ గూఢచారులుగా పని చేశారు. ఆమె చాకచక్యం వల్ల 13 మంది ఆంగ్ల సైనికాధికారులు ప్రాణాలు కోల్పోయారు. ఎన్నో లక్షల పౌండ్లు విలువ చేసే యుద్ధ పరికరాలు బూడిదలో పోసిన పన్నీరైంది.

మిస్. బ్రాచ్ ఫుల్డ్ ఆ విధంగా ఎన్నెన్నో మహాత్కార్యాలను సాధించి, స్వతంత్ర ఇజ్రాయిల్ రాజ్యంకోసం నిర్విరామంగా పాటు పడింది. 19 ఏళ్ళ లేత వయస్సులో ఆమె, అందరు యువతులు ఆశించే ప్రేమ, ప్రియుడు, పెళ్ళి అనేవి సర్వస్వం త్యాగం చేసి, ఇజ్రాయిల్ ప్రజల కోసం వీరనారీ మణిగా పోరాడింది.

చివరకు మార్చి నెల 25, 1946 న మిస్. బ్రాచా ఆంగ్లేయుల స్థావరాలపై పెద్ద ఎత్తున ముట్టడించడానికి తగిన 'ప్లాను' వేయటానికి మరో డజను మందితో కలిసి, సోలార్ లో వున్న ఒక పాడుపడ్డ మేడలో సమావేశమైంది.

అర్ధరాత్రి దాటిపోయిన ఆ సమయంలో వారి మనిషి పరిగెత్తుకుంటూ అక్కడికి వచ్చాడు. ఆ భవనంలో వాళ్ళందరూ సమావేశమై యున్నట్టు బ్రిటిష్ వాళ్ళకి ఎలాగో తెలిసి పోయిందట. రెండు టాంకులతోనూ, నాలుగు జీపుల తోనూ ఆ భవన్నాని సర్వనాశనం చేయాలని పెద్ద ప్లానుతో శత్రువులు వస్తున్నట్టుగా తెలియ జేశాడు.

దాంతో సమావేశంలోవున్న వారందరి గుండెలూ ఝల్లు మన్నాయ్. అందరూ లేచి నిలబడ్డారు. పారి పోదా

మను కుంటూండగానే భవనం బయట ఫిరంగి మ్రోతలు వినిపించాయి.

అందరూ పారిపోవడానికి సిద్ధమయ్యారు. అయితే మిస్. బ్రాచా మాత్రం అక్కడే ఆగిపోయింది.

"మీరు మగవాళ్ళు. దేశ రక్షణకు మీలాంటి వాళ్ళు ఇంకా చాలా మంది కావాలి. వెళ్ళండి. అలాంటి వాళ్ళ నందరినీ ఒక్కటిగా కలుపుకొని మీ మీ కర్తవ్యం మీరు నెరవేర్చండి. నేను ఇక్కడే వుండి కాల్పులుసాగించి, వుల దృష్టిని మరో వేపు మరలిస్తాను. మీరు వెళ్ళిపోండి" అని ఆదేశించింది.

అక్కడ నాయకులు మొత్తం 12 మంది వున్నారు. వాళ్ళెంత బలవంత పెట్టినా ఆమె అక్కడి నుండి కదల లేదు. ఆమె కళ్ళల్లో నీళ్ళు తిరుగుతుంటే, "నాకు చావు దగ్గర పడిందని తెలుసు. మీరు వెళ్ళండి. మా అమ్మకు నా ముద్దులు అందజేయండి'' అంది.

చివరకు అందరూ, బలవంతం మీద ఆమెను అక్కడే వదిలి పెట్టి వెనుక వేపుగా పారిపోయారు.

మరి కొంత సేపటికి శత్రువులు ఆ భవనం మీదకు కాల్పులు సాగించారు. మిస్. బ్రాచ్ మరో క్షణం ఆల స్యం చేయకుండా అక్కడ తమ స్థావరాలు తెలిపే కాగి తాలను, రహస్య ఫైళ్ళను అన్నింటినీ దగ్ధం చేసి, బయ టకు వచ్చింది.

ధైర్యంగా మెషీన్ గన్ కాల్పులకు ఎదురు నిల్చింది. అయినా ఒక్క స్త్రీ నాలుగు మెషీన్ గన్లని, రెండు టాంకులని ఎంత సేపని ఎదుర్కో గలదు?

రెండు గుళ్ళు ఆమె భుజాల్లో దిగ బడ్డాయి. ఒక గుండు ఆమె ఎడమ స్తనంలో కూరుకు పోయింది. మరో

నాలుగు గుళ్ళు కుడి మోకాలిని విరిచి పారేసింది. చివ రకు ఆమె ఒళ్ళంత గాయాలతో రక్తం కారుతూంటే నేల మీద వాలిపోయింది.

సైనికులు ఆమెను ఒక జీప్ లోకి ఎక్కించుకొని మిలిటరీ హాస్పిటల్ కి తీసుకొచ్చారు. కొన ఊపిరితో ఉన్న ఆమెను చూడగానే అధికారులకి ప్రాణం లేచి వచ్చింది.

డాక్టరు ప్రాథమిక చికిత్సలు ముగించిన వెంటనే అధికారులు ఆమె ద్వారా అండర్ గ్రౌండ్ ముఠా యొక్క రహస్యాలను, వివిధనాయకుల పేర్లను తెలుసు కోవాలని ఎంతగానో ప్రయత్నించారు. ఆమె నోరు విప్పక పోయేసరికి చిత్ర హింసలు పెట్టడం ప్రారంభిం చారు.

అయినా ప్రయోజనం లేక పోయింది.

అధికారులు చిత్రవధ చేస్తున్నా, నానా రకాలు హింసించినా ఆమె ఆ బాధలన్నింటిని సహించింది కాని, తన సహచరులకు మాత్రం ద్రోహం తల పెట్ట లేదు.

చివరకు దురదృష్ట వశాత్తూ మరునటి దినం అంటే మార్చి 26, 1946 న ఆ చిత్రహింసలకు తట్టుకో లేక మిస్ బ్రాచా ప్రాణాలు వదిలింది.

ఆమె తల్లి —ఈ విషయం తెలుసుకో గానే భోరు మంది. మిలటరీ హెడ్ క్వార్టర్స్ కి వెళ్ళి, ఆమె శవాన్ని తెచ్చు కోవాలని ప్రయత్నించింది కాని, అధికారులు అందుకు అనుమతించ కుండా, వారే అంత్యక్రియల ఏర్పాట్లు చేశారు.

అంత్యక్రియలన్నీ నిరాడంబరంగా, అతి వేగంగా జరిగి పోయాయి. అయినా మిస్. బ్రాచా మరణ వార్త ఎలా పొక్కి పోయిందో ఏమో, సముద్రం లాంటి జన

సమూహం కళ్ళ నీళ్ళతో స్మశాన వాటికకు చేరుకొంది.

అయినా పోలీసులు వారిని లోనికి అనుమతించ లేదు. జన సమూహాన్ని అదుపులో పెట్టడానికి వాళ్ళు పదిసార్లు లాటీ ఛార్జికి పూనుకో వలసి వచ్చిందంటే, మిగిలినవి ఊహించుకో వచ్చు.

ఇప్పుడు ఇజ్రాయిల్‌లో ఆమె పేరు మీద వెలసిన కంపెనీలు, భవనాలు, స్మారక మందిరాలు, వీధులు, కోకొల్లలు. ఇజ్రాయిల్ ప్రభుత్వం ఆమె పేరు మీదే ఒక పెద్ద నౌకను కూడా ఏర్పరచుకుంది.

ఆ విధంగా సర్వ స్వతంత్ర ఇజ్రాయిల్ కోసం వీరోచితంగా పోరాడిన వీరనారీమణి మిస్. గ్రాచా పుల్డ్. చివరకు అందరి హృదయాల్లోనూ ఆమె 'హీరోయిన్ ఆఫ్ ఇజ్రాయిల్ 'గా శాశ్వత స్థానాన్ని ఏర్పరుచు కుంది. *

ఇాకీ వసూలు దారుడిగా పని చేయాలను కుంటున్నాను. నువ్వేమంటావ్?'' రామం అడిగాడు తన స్నేహితుడు గోపిని.

''మంచి పనే. కాకపోతే ఈ విషయంలో నీకు ఎక్స్పీరియన్స్ కావాలి. నాకో వంద రూపాయలు అప్పుగా ఇవ్వు. ఎలాంటి ఫీజు తీసుకోకుండానే నీకు బాగా ఎక్స్పీరియన్స్ వచ్చేటట్లు చేస్తాను'' హామీ ఇచ్చాడు. గోపి.

అదృష్ట హీనుడు

మల్లాది
వెంకట కృష్ణమూర్తి

క్రైమ్‌లో తమాషాలు

ఫీజు !!

దొంగల నాయకుడు : ఒరే జగ్గూ, మొన్న మనం జడ్జి గారింట్లో వేసుకొచ్చిన రేడియో ఏది?

జగ్గూ : మన తరపున వాదించే లాయరు గారు ఆ రేడియోను చూసి ముచ్చట పడితే ఫీజుకు బదులు అదే ఇచ్చి వేశాను బాస్!

—చామల సుదర్శన్ రెడ్డి, కాలీగౌరారం.

హూ ఈజ్ విడో?

ఒక లాయరు క్రొత్తగా ప్రాక్టీస్ ఆరంభించాడు ఆయనకు "యువర్ ఆనర్" ఏవిధంగా ఉపయోగించాలో తెలియదు.

ఒక కేసులో లాయర్ ఈ విధంగా వాదించాడు, తన క్లయింటు ఒక విధవ అని తెలియ జేయడాన్కి

"యువర్ ఆనర్! మై క్లయింట్! యువర్ ఆనర్ ఈజ్ ఎ విడో"

లాయర్ వాదన విన్న జడ్జి "వ్హాట్" అంటూ రెచ్చి పోయాడు.

—బి. సునీతా దేవి, ఇందల్‌వాయి.

పాపం ! ప్రిన్స్‌పల్ !!

ఒకానొక కాలేజి ప్రిన్స్‌పాల్ గారికి ఏదో

ఇంగ్లీషు పదానికి అర్థం తెలియక లైబ్రరిలో ఉన్న డిక్ష నరి చూడటానికి వెళ్ళారు బుక్ స్టాండ్ లో ఉన్న పుస్త కాన్ని బయటికి తీసారు. ఇంతలో దానినుండి ఒక కాగి తం క్రింద పడింది. అందుకొని చూచారు. అందులో ఇలా వ్రాసి వుంది.

"ప్రియా, ఈ రోజు రాత్రి సినిమాకని బయలుదేరి, 'అజంతా' హోటల్ లోని రూమ్ నెంబర్–20 లో నన్ను కలుసుకో. మరచి పోవద్దు."

సంతకం లేదు.

దాన్ని చదువగానే ఆయన ముఖం రంగులు మారింది. కోపంతో కుత, కుత ఉడికిపోయారు. పెద్ద లకు తెలియకుండా ఇలా రహస్యంగా కలుసు కొంటున్న ఈ కాముకులకు తగిన శాస్తి చేయా లనుకొన్నారు. వెంటనే కాగితాన్ని పుస్తకములో ఉంచి, దాన్ని యధాస్థానంలో పెట్టేసి తిరిగి వచ్చేసారు.

సాయంత్రం కాలేజి వదలారు అందరితో పాటు ప్రిన్స్‌పాల్ గారు కూడ ఇంటికి వెళ్ళారు. టిఫిన్ వగై రాలు ముగించుకొని "అజంతా" హోటల్‌కు బయలు దేరారు మధ్యదారిలో కనిపించిన 'పోలీస్ స్టేషన్' కు వెళ్ళారు. జరిగినదంతా విన్నవించి యస్. ఐ. ను కూడ వెంట తీసుకొని బయలుదేరారు, హోటల్‌కు.

హోటల్ చేరే సరికి టైం సరిగ్గా 7–30 అయింది. త్వరగా వెళ్ళి రూమ్ చేరుకొన్నారు. తలుపులు మూసి ఉన్నాయి. తట్టారు. జవాబులేదు తిరిగి తట్టారు ఈ సారి "ఎవరూ?" అన్న కేకతో పాటు తలుపువైపు ఎవరో నడిచి వస్తున్న పాదధ్వని కూడ వినిపించింది ప్రిన్స్‌పాల్ గారు ఎదురుగా కనుపించబోయే ఆకారం కోసం ఆతృత పడ సాగారు. ఊపిరి బిగబట్టారు.

వెంటనే తలుపులు తెరచుకొన్నాయి. ఎదురుగా ఒక యువకుడు నిలబడి ఉన్నాడు. అతన్ని చూడగానే ప్రిన్స్‌పాల్‌గారి కళ్ళు బైర్లు కమ్మాయి. తను అగాధంలోకి జారిపోతున్నట్లు అనిపించింది.

ఇంతకూ తలుపు తెరచినయువకుడు ఎవరో కాదు. ప్రిన్స్‌పాల్‌గారి ఏకైక గారాల సుపుత్రుడు!

—యస్. యమ్. డి. ఖాసిం, దువ్వూరు.

నిమిత్తమాత్రుడు

లాయరు:- (ముద్దాయి గంగులుతో) భగవంతుని మీద ప్రమాణం చేసి అంతా నిజమే చెప్తాను. అబద్ధం చెప్పను.

లాయరు చెప్పినట్టుగా ముద్దాయి గంగులు అన్నాడు.

లాయరు: చూడు గంగులూ! నీవు నాగుల్ని చంపావా?

గంగులు: ఆఁ! నేనే చంపాను. వాడు చచ్చాడు.

లాయరు:అయితే నీకు ఉరిశిక్ష పడుతుంది తెలుసా?

గంగులు: అలా జరగడానికి వీల్లేదు నీవు ఏ గీత మీద ప్రమాణం చేసి నిజం చెప్పమన్నావో ఆ భగవద్గీత ప్రకారం కేవలం నేను నిమిత్త మాత్రుడనే! అయినా ఆత్మ చావదు. ఇంకా పోతే మిగిలిన శరీరమేగా, పాత డ్రెస్సువిడిచి కొత్త డ్రెస్సు వేసుకొన్నట్ట లెక్క. అలాంటప్పుడు శిక్షించ డానికి వీల్లే దంటూ, బిగ్గరగానవ్వాడు

ఇది విని జడ్జిగారు:- అయితే నీలాగే నేను కూడ న్యాయ అన్యాయ విచారణలో నిమిత్త మాత్రుడనే! రేపు ఉదయం నీకు ఉరి తీయ బడుతుంది. ఈ డ్రెస్సు

విడిచి కొత్త డ్రెస్సు వేసుకో బాబూ" అంటూ ముగించాడు.

గ్యాలరీ అంతా గొల్లు మన్నది.

— నీలా లక్ష్మణ గుప్త అలీసాగర్.

సమయస్ఫూర్తి.

ఒకసారి గంగమ్మ ఇత్తడి చెంబుతో నీళ్ళు తీసుకొని అవసర నిమిత్తం చేలల్లో గట్ల మీద వెళ్ళింది కాస్త దూరం వెళ్ళింది జన సంచారం ఎవరూ లేరు.

సహజంగా ధైర్యం కల రంగమ్మ అదేం పట్టించు కోలేదు.

ఇంతలో చేలల్లోంచి ఓ దొంగ గబుక్కున రంగమ్మ దగ్గరకు వచ్చి, "నీకు ప్రాణాల మీద తీపి ఉంటే నోరు మెదవక నీ వంటి మీద సొమ్ము అంతా ఇలా పడేయ్" అన్నాడు కత్తి ఝళిపించి.

రంగమ్మ నిర్ఘాంతపోయి అంతలోనే తెప్పరిల్లింది. "నాయనా, ప్రాణముంటే తీపి లేనివారు ఉంటారా. సొమ్ము లన్నీ వలిచిస్తాను. నన్ను చంపకు" అంది.

సొమ్ములూ, చెవుల దిద్దులతో సహా అంతా వలిచి ఇచ్చింది.

"చూడు నాయనా, కాళ్ళ కడియాలు రావటం లేదు. నీవే ప్రయత్నించి తీసుకో" అని కాలు ముందుకు చాపింది.

కడియాలు మటుకు ఎందుకు వదలాలి, అని దొంగ వంగి రంగమ్మ కాళ్ళ కడియాలు తీయటానికి ప్రయత్నించసాగాడు.

అంతే!

రంగమ్మ తన చేతిలో వున్న రెండు కిలోల బరువు

గల ఇత్తడి చెంబుతో దొంగ తల మీద బలం కొద్దీ ఠకా, ఠకా" అని మోదింది

ఒక్క మూలుగు మూలిగి రంగమ్మ కాళ్ళ దగ్గర ఒరిగి పొయ్యాడు దొంగ.

—విజయా సత్యమూర్తి, విజయవాడ.

హంతకుడెవరు?

తనని పెంచిన తండ్రిని ఎవరో హత్య చేయగా హంతకుడి ఆచూకి తెలుసుకోవడం కోసం ఒక డిటెక్టివ్ దగ్గరికి వెళ్ళాడు నాగభూషణం.

"ఏం పని మీద వచ్చారు మీరు?" అడిగాడు డిటెక్టివ్ ఏ.వీ. రావు.

"నన్ను పెంచిన తండ్రిని ఎవరో హత్య చేశారు."

"ఎప్పుడు? ఎలా?"

"నిన్న రాత్రి సరిగ్గా 10 గంటల 12 నిముషాలకి. విష ప్రయోగం చెయ్యబడింది"

"ఎక్కడ హత్య జరిగింది?"

"ఆయన పడక గదిలో!"

"హంతకుడు ఎవరు యింతకీ?" బ్రహ్మాండమైన ఫోజు పెట్టి అడిగాడు డిటెక్టివ్ ఏవీరావు.

"అది తెలిస్తే మీ దగ్గరికి రావడం దేనికి? మీరే కనుక్కోవాలి."

"సరే" అని అంటుండగా గుర్తుకు వచ్చింది, తను అతని పేరడగ లేదన్న విషయం. తన మంద మతికి తిట్టుకుని "మీ పేరు?" అడిగాడు డిటెక్టివ్ ఏవీరావు.

"నాగభూషణం."

"ఊహుం. మీరే ఈ హత్య చేశారు."

"ఆఁ!"

"అవును. మీరు హత్య చేద్దామని ముందే నిర్ణయించుకుని చెయ్యబట్టే వివరాలు యిలా స్పష్టంగా చెప్ప గలిగారు. అంతే కాకుండా మనుషుల్ని అనవసరంగా కాటు వేసి చంపే నాగులకి భూషణం మీ పేరు. వేరే చెపుతోంది మీరే హంతకులని."

"ఓరి దేవుడోయ్! నీకు కేసు అప్పగించటం కంటే రైలు పట్టాల మీద తల పెట్టడం నయం," అని చేతులు జోడించి దణ్ణం పెట్టి, వెనక్కి తిరిగి చూడకుండా వెళ్ళిపోయాడు నాగభూషణం.

కె. శశి కుమార్, విజయవాడ-2.

ఇంటర్వ్యూ

డిటెక్టివ్ మైండ్ అద్దెకు తీసుకున్న గదిలో కూర్చొని కేసుల కోసం ఎదురు చూస్తున్నాడు. డిటెక్టివ్ బోర్డు కట్టి ముచ్చటగా మూడు నెలలయినా ఒక్క కేసు కూడ దయ తలచ లేదని చింతిస్తున్నాడు. ఏది ఏమైనా ముందు ముందు కేసులు రావచ్చుననే ఉద్దేశ్యంతో తనకో అసిస్టెంటు కావాలని నిన్ననే పేపర్లో ప్రకటించాడు.

అప్పటి కింకా ఇంటర్వ్యూ కెవరూ రాలేదు. ఇంతలో తలుపు వద్ద చప్పుడయింది

"ఎస్, కమిన్." అన్నాడు మైండ్.

దాదాపు 5 అడుగుల ఆరంగుళాల పొడవు కలిగిన ఒక యువకుడు లోనికి ప్రవేశించాడు.

డిటెక్టివ్ మైండ్ అతని వివరాలను అడిగాడు. తరువాత అతనిని ఏ విధంగా పరీక్షించాలా అని ఆలోచిస్తున్నాడు డిటెక్టివ్ జేమ్స్‌బాండ్ ఫోజు పెట్టి కళ్ళు

మూసుకుని తెగ ఆలోచిస్తున్నాడు మైండ్. చివరకు నాలుగు నిముషాల తరువాత కళ్ళు తెరచి ఏదో అడగ బోతూ ఎదురుగా చూచాడు. అతను కన్పించలేదు. సరి కదా ఎరువు తెచ్చిన టేబిల్ వాచ్ టేబిల్ పై కన్పించ లేదు డిటెక్టివ్ మైండ్, మైండు గిరగిర తిరిగి నట్లయింది.

—టి వి ఎన్. కమలా కర్, బొల్లే పల్లి.

గొడవ చేయకూడదు!

ఒక ప్రఖ్యాత డిటెక్టివ్ రచయిత ఏదో ఓ పని మీద మద్రాసులో నెలరోజులు ఉండవలసి వచ్చింది. ఇంట్లో ఒక భాగం అద్దెకు ఇవ్వమని ఒక ఇల్లుగల ఆసామిని అర్థించాడు.

దానికి ఆయన కొన్ని షరతులు పెట్టాడు. "యిస్తుముదా...గాని, నిండా భద్రంగా వుండవాల... గొడవ గోల వినబడకూడదు శబ్దమే సెయ్యకూడదు. తలుపులు కిటికీలు ధఢీ ధఢీ మని మూయకూడదు. సమ్మతం దానా?" అన్నాడు.

వెంటనే ఆ డిటెక్టివ్. "మీ మతం మాకు సమ్మతమే. కాని, నేను కలం జీవిని. ఎన్నో డిటెక్టివ్ కథలు. నవలలు రాసిన నా పెన్ను కొద్దిగా పాతది. రాసేటప్పుడు కిర్రు కిర్రు మంటుంది మీరు కన్సుబుస్సు మన కూడదు సుమండీ." అని సమాధానం చెప్పాడు.

—మంచోళ్ళ యస్. ఆచార్యా, ఖాజాపూర్.

లేఖలు

నేను ఎంతకాలంగానో ఎదురు చూస్తున్న 'వైట్ హౌస్ దెయ్యాల కథ'ను వివరంగా తెలిపిన శ్రీయుగంధర్ గారికి నా ధన్యవాదాలు. ఈ సంచికలో మల్లాది వెంకట కృష్ణమూర్తిగారి 'అదృష్టహీనులు' కథ చాలా బాగుంది.

—*కోనే నాగ వెంకట ఆంజనేయులు, ఏలూరు.*

ఈ నెల 'నమ్మలేని నగ్నసత్యాలు' శీర్షిక యీ సంచికకే ఒక మకుటం వంటిది. పాఠకుల ప్రశ్నలకు మీరిస్తున్న సమాధానాలు చాలా గడసరిగా వుండి, హృదయానందకరంగా వున్నవని తెలుపుటకు గర్విస్తున్నాను.

—*కోమురవెల్లి ప్రభాకర్, కరీంనగర్.*

మార్చి '72 నెల సంచిక నిండుగా వుంది. 121 వ పేజీలో గోపి కార్టూనులు మమ్మల్నెంతో నవ్వించాయి 'అతన్ని చంపేయ్', 'బ్లూప్రింట్స్' కథలు బావున్నాయి. 'రచయితతో బాతాఖానీ' శీర్షిక క్రింద శ్రీయుగంధర్ గురించి తెలియజేసినందుకు మా థాంక్స్!

—*వి. ప్రభాకర్ రావు&సునందాబాయి, రామాజీపల్లి.*

పత్రికలలో, మేటర్ కంటె అడ్వర్టయిజ్‌మెంట్లు ఎక్కువగావుంటున్న ఈరోజుల్లో, ఒక్క అడ్వర్టయిజ్‌మెంటు కూడా లేకుండా మీరు పత్రికను ప్రచురించటము ఎంతో ఆశ్చర్యకరం! అభినందనకరం!! డిటెక్టివ్ సాహిత్యంతో కొత్త ప్రయోగాలు చేస్తున్న మీకు నా కృతజ్ఞతలు.

—*రంకిరెడ్డి రాము, కాకినాడ-3*

February 1972

హమేషా హంగామా

హంతకుల నెలా పట్టుకుంటారు?

రచన : శృంగారం సింగరాచార్య

అప్పుడే తెల తెల వారుతోంది. పక్షులు మేతకై బయలు దేరాయి. చల్లని గాలి నా గది నంతా నింపి వేసి నన్ను పడుకో నివ్వకుండా చేస్తోంది. చలి గాలి తగల కుండా ఉండ డానికి తలకు పెట్టుకునే ఉన్ని టోపీని చెవుల వరకు లాగు కొని మెల్లగా నా గదిలో నుండి వరండా లోనికొచ్చాను. దూరంగా కొండల మీద దట్టంగా మంచు పేరుకొని సూర్య కాంతికి ధగ ధగా మెరిసి పోతున్నాయి.

నేను విడిది చేసిన హోటల్ పూర్తిగా కొండ మీద ఉంది. అక్కడి నుండి క్రిందికి చూస్తే, సిమ్లా నగరం చిన్న బొమ్మల కొలువు అమర్చినట్లు వింతగా కనిపిస్తూంది.

నేను హైదరాబాదు వాసిని. నా యావ దాస్తి దాదాపు పది లక్షల వరకుంటుంది. కాని ఎంత ఆస్తి ఉండి మాత్రం ఏం లాభం. నాకు మన శ్శాంతి లేదు. అందుకే అన్నీ మరచి పోవడానికి నేను నా సర్వసంపదను నౌకర్ల మీద వేసి దేశదిమ్మరిలాగా తిరుగు తున్నాను. నాకు మన శ్శాంతి లేకుండా చేసింది నా భార్య. దాన్ని తలచుకో గానే నా మొత్తం పండ్లు పటపట మన్నాయి.

నాకు క్రొత్తగా పెళ్ళయి ఏడాది గడచి పోయింది

నా భార్య చాలా అంద మైనది. ఆవి డంటే నాకు పంచ ప్రాణాలు.

ఓ రాత్రి మా ఇంటి తోటలో నా భార్య, పక్కింటి జనార్ధనంతో కులుకు తుండడం కళ్ళారా చూచాను. వాళ్ళు కూడా నన్ను చూచారు. నేను కోపంగా తుపాకి తీసుకొని రావడానికి లోపలి కెళ్ళాను. అంతే వాళ్ళిద్దరూ పారి పోయారు. ఇంత వరకూ వారిద్దరూ నాకు కనిపించ లేదు. ఎలాగైనా వారిద్దరినీ నా చేతులతోనే చంపాలి. అందుకే భారత దేశం లోని ప్రతి ఊరూ, ప్రతి పట్టణమూ గాలిస్తున్నాను నేను సిమ్లా నగరానికి కొచ్చింది వారిని పట్టుకోవడం కోసమే

ఇదే నా ఆఖరి మజిలీ. దీనితో నా భారత దేశ యాత్ర పూర్తవు తుంది. ఈ మజిలీలో వారు గాని తటస్థ పడక పోతే ఇక వారి మీద ఆశను వదులు కో వల సిందే.

భోజనం పూర్తి చేసుకొని టాక్సీలో నగర మంతా తిరిగాను. వారు కనిపించ లేదు. సాయత్రం వరకు తిరిగి నిరాశగా నా గదికి తిరిగొచ్చాను.

సాయంత్రం ఒకటి నిర్ణయించుకున్నాను. ఎలాగూ ఇక వారు నాకు దొరకరు. తరువాత ఈ సిమ్లావే నాచివరి మజిలీ. నేను భారత దేశంలో ఎన్నో ప్రసిద్ధమైన పెద్ద పెద్ద నగరాలను చూస్తూ వస్తున్నాను. కాని ఇంతటి సుందర నగరం, ప్రశాంత నగరం నాకెక్కడా తటస్థ పడ లేదు. విశ్రాంతి నిమిత్తం ఓ నెల రోజులు ఇక్కడే ఉండి పోవాలని నిశ్చయించు కున్నాను.

జీవితంలో మళ్ళీ పెళ్ళి చేసుకో వద్దని ఎప్పుడో నిశ్చయించు కున్నాను. నా తరువాత నా ఆస్తి కి వారసుడు

కూడా లేదు. నేను పోయిన తరవాత నా యావ దాస్తి ప్రభుత్వ పర మౌతుంది. అందు కే ఒకటి నిర్ణయించు కున్నాను. హైదరాబాదుకు వెళ్ళ గానే అనాథలకు ఒక ట్రష్టును స్థాపించా లనుకున్నాను. ఆలస్యం చేయ కుండా, నే నొచ్చే సరికి ట్రష్టుకు సంబంధించిన రిజిస్ట్రేషను మొద లైనవి పూర్తి చేయించ వలసిందని, హైదరాబాదులోని నా ప్రియ మిత్రుడు రఘుకు ఓ ఉత్తరం రాసి పడ వేశాను.

సిమ్లాలో వారం రోజులు ప్రశాంతంగా గడిచింది. బాధలన్నీ మరచి పోయాను. వీలయితే ఇంకా నెల రోజు లైనా ఇక్కడే ఉండి పోవా లనుకున్నాను.

ఓ నాడు బాల్కనీలో నిలబడి ప్రశాంత మైన వాతావరణాన్నీ, మంచు కొండలనూ చూస్తున్నాను. అప్రయత్నంగా క్రిందికి చూచాను. ఆశ్చర్యం! నా కళ్ళను నేనే నమ్మలేక పోయాను. నే నెవరి గురించై తే భారత దేశ మంతా తిరుగు తున్నానో ఆ జనార్ధనం మరియు పదాది వరకూ నా భార్యగా చలామణి యైన ఆ కులటా, నే నున్న హోటల్ వైపుకే సామానులతో సహా వస్తు న్నారు. నా చేయి జేబులోని పిస్టల్ పై కెళ్ళింది. ఆ వేళ పడకు అంది మనస్సు. జేబులో నుండి చెయ్యి తీసివేశాను.

వెంటనే పరుగెత్తి రిశెప్షన్ గదిలో దూరాను. వాళ్ళిద్దరు కూడా సామానులతో సహా రిశెప్షన్ గది లోని కొచ్చారు. వారికి కనిపించ కూడా ఓ మూల నిలబడి గమ నించ సాగాను.

కాస్సేపటికి జనార్ధనం, రిసెప్షనిష్టు ఇచ్చిన తాళం చెవిని తీసుకొని మేడ మీదకి రా సాగాడు. అతని వెనకే సామానులతో సహా ఆ కులట కూడా రాసాగింది. నేను వారికి తెలియ కుండా అనుసరించ సాగాను. జనార్ధనం

ఇరవయ్యోవ నంబరు గది దగ్గర కొచ్చి ఆగాడు. తరవాత తాళం చెవితో తలుపులు తెరిచాడు. ఇద్దరూ సామాను లతో లోని కెళ్ళి తలుపులు మూసు కున్నారు నా గది కూడా అదే వరుసలో ఇరవయి ఎనిమిదవ నంబరుది. విజయగర్వంగా జేబులోని పిస్టల్ ని తీసి ముద్దు పెట్టుకొని నా గది వైపుకు నడిచాను.

* * *

మంచం మీద పడుకొని పై కప్పు కేసి చూస్తూ ఆలోచిస్తున్నాను. పైన ఫ్యాను గిర గిరా తిరుగు తోంది. నా బుర్రలో ఆలోచనలు గూడా ఫ్యాను లాగా తిరగ సాగాయి.

ఇంకా కొద్ది క్షణాలలో నేను హంతకుడిగా మారి పోతాను. తరవాత పోలీసులు నన్ను పట్టుకుంటారు. ఇద్దరిని హత్య చేశాను కాబట్టి నాకు ఉరి శిక్ష తప్పదు. పోతే పోయింది వెధవ ప్రాణం. నా కథ తీరుతుంది. అయినా నా గూర్చిపడ్చే వారెవ్వరు? నేను పోతే నష్ట మేముంది? బ్రతి కుంటే అనాధలకు సేవ చేస్తూ కాలం గడపా అను కున్నాను. కాని వారిద్దరూ కనిపించిన తరవాత బ్రతుకు మీద తీపి చచ్చిపోయింది. అయినా ఎలాగూ హత్య చేయ బోతున్నాను. ఈ హత్య చాలా జాగ్రత్తగా చెయ్యాలి. పైగా నేను పర రాష్ట్రీయుడిని. హత్యచేసిన తరవాత సిమ్లాను వదిలి వెళ్ళి పోతే అడిగే వారెవ్వరు?

పోలీసు డిపార్టు మెంటు చాలా తెలివిగల దంటారు. హంతకుడిని తప్పకుండా పట్టుకుంటుంద ంటారు. అదీచూద్దాం. ఒక వేళ పట్టు బడితే ఉరి శిక్ష. బ్రతికితే అనాధ సేవ.

"సై" అంది నా మనస్సు. ఉత్సాహంగా లేచాను. చేతికి గ్లౌవ్సు వేసుకున్నాను. బాకును నా బొడ్లో దోపు

కుని నా ముఖం కనిపించ కుండా నల్లని ముసుగు ధరించాను. కాళ్ళ అడుగు జాడలు గానీ, బూట్ల అడుగు జాడలు గానీ, పడతాయేమోనని కాళ్ళకి మేజోళ్ళు మాత్రమే ధరించాను.

రాత్రి వొంటి గంటయింది. గది తలుపులు తెరిచే ముందు లైటు ఆర్పాను. గది లోని వెలుతురు బైట పడ కుండా జాగ్రత్తపడి ఓసారి వోరగా నిలిచి నడవా అటూ ఇటూ చూచాను. అన్ని గదులూ తలుపులు బిగించి ఉన్నాయి. నడవా అంతా చీకటిగా ఉంది. మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ ఇరవయ్యవ నంబరు గది దగ్గర కొచ్చి నిలిచాను..

చేతిలోని ఒక ప్రత్యేకమైన ఆయుధముతో తలుపులు తెరిచాను. ఎదురుగా మంచం ప్రక్కన సన్నని బెడ్ ల్యాంపు వెలుగు తోంది.మంచం మీద జనార్ధనం మరియు నా మాజీ భార్య గాఢంగా నిద్రిస్తున్నారు.

ఆ దృశ్యం నా కళ్ళతో చూడలేక పోయాను.నా నరాలు మొత్తం దగ్గరగా లాక్కుపోయినవి. మెల్లగా మంచం దగ్గరికి వెళ్ళాను.ఉద్రేకంలో తప్పటడుగు వేస్తానో ఏమోనని ఓ సారి నా చేతి గ్లోవ్సును చూచుకున్నాను. అవి సరిగ్గానే వున్నాయి. చేతిలోని బాకు తళ తళ లాడింది. ఒక్క పోటు గుండెలో దిగబడితే చాలు. అరవ కుండా ఎంతటి వాడైనా చావడం ఖాయం.

ఓ సారి నా భార్యగా చలామణి అయిన ఆ కులటను చూచాను. తరువాత ఆమె గుండెలోనికి బలంగా బాకును గుచ్చాను. అంతకు ముందే చచ్చిన దానివలె నిశ్చలనంగా ఉండిపోయింది. రక్తం చిమ్మి నా గ్లోవ్సును తడిపేశాయి. ఆ బాకును అలాగే పైకి లాగి ఏమాత్రం ఆలస్యం చేయ

కుండా జనార్ధనం గుండెలోనికి గుచ్చాను. అతను రెండు సెకండ్లు కాళ్ళు ఆడించి నిశ్చలంగా ఉండిపోయాడు.

ఇద్దరూ చని పోయినట్లు నిర్ధారించుకున్నాను. ఆధారాలు దొరక కుండా ఉండాలని మళ్ళీ ఓ సారి అన్నీ పరిశీలించాను. అసలు నా పాదముద్రలూ, వేలిముద్రలూ లభించడానికే ఆస్కారం లేదు. నా చాకును కూడా నా వెంటే తీసుకొని వెడుతున్నాను సావి అంటూ అక్కడ ఒక్క వస్తువు కూడా లేదు.

నా పని సమాప్తమయింది. ప్రతీకారం నెర వేరింది. బైటికొచ్చాను. తలుపులు వేస్తే నా గ్లోవ్సుకున్న రక్తపు మరకలు అంటుకుంటాయి. అందుచేత నాకాలితో తలుపులను దగ్గరగా లాగాను. తరవాత నా గదిలోని కొచ్చాను. వచ్చీరాగానే ముందు నా గది తలుపులు బిగించి, తరవాత తాపీగా నా చేతికున్న గ్లోవ్సును బైటికి లాగాను. వాష్ బేసిన్ వద్ద కెళ్ళి ఒక చేత రెండు గ్లోవ్సును పట్టుకొని రెండో చేత సిగార్ లైటర్ వెలిగించి వాటిని పూర్తిగా కాల్చివేశాను. ట్యాపును త్రిప్పగానే "జర్రు..."మంటూ నీళ్ళుబైటకొచ్చి మొత్తం బూడిదను కొట్టేసుకొని వెళ్ళి పోయింది. అదే నీటిలో చాకును గూడా కడిగి దాన్ని హ్యాండ్ బ్యాగులో పడేశాను.

ఉదయం అరయ్యేసరికి, సామాన్లు సర్దుకొని వైటర్ని పిలిచి వాటిని క్రిందికి తీసుకొని పొమ్మన్నాను. నేను మళ్ళీ ఓసారి గదంతా బాగా పరిశీలించి, తలుపులకు తాళం వేసుకొని ఈల వేసుకుంటూ మెట్లు దిగి రిసెప్షన్ వద్ద కొచ్చాను. పది నిముషాలలో డబ్బులు కట్టి వేయడం, సామానులు టాక్సీలో పడవేయడం, టాక్సీ కదలడం జరిగిపోయింది.

కాన్సేపట్లో రైల్వే స్టేషన్ వద్దకొచ్చాను. మరి పది నిముషాలలో రైల్వే కంపార్టు మెంటులో ఉన్నాను. ఇక నా ప్రయాణం ఎక్కడా ఆగడం లేకుండా సరాసరి హైదరాబాదుకే......

* * *

ఇది ఆధారం లేని హత్య. ఎంతటి మొనగాడైనా నేనే హంతకుడినని ఎలా కనుక్కోగలరు? నేను హైదరాబాదుకు వచ్చి మూడు వారాలు దాటిపోయాయి. అయినా నా దగ్గరికి ఒక్క పోలీసు వాడు కూడా రాలేదు.

ఇంకో వారం కూడా గడిచి పోయింది. ఒకనాడు నా బంగళా డాబా మీద నిలిచి ఊరంతా చూస్తున్నాను. అప్రయత్నంగా మా మైన్ గేట్ వైపుకు చూచాను. గేటు ముందు ఓ పోలీసు జీపు ఆగి ఉంది. కానిస్టేబుల్ మా వాచ్ మెన్‌తో ఏవో మాట్లాడి తిరిగి జీపులోని కెక్కాడు. జీపు తిన్నగా కదిలి పోర్టికోలోని కొచ్చి ఆగింది.

నేను నిర్భయంగా క్రిందికి దిగాను.

"సుందరరావుగారు మీరేనా" అడిగాడు ఇన్స్పెక్టర్. అవునన్నట్లు తల ఊపాను.

"మీరు సిమ్లలో జనార్ధనాన్ని, విమలనీ హత్యచేసినందుకు మిమ్మల్ని అరెస్టు చేస్తున్నాము" అన్నాడు ఇన్స్పెక్టర్.

నేను అందుకు సిద్ధంగా వున్నాను కాబట్టి, వెంటనే నా నేరాన్ని అంగీకరించాను.

"ఇంత గుట్టుగా హత్యచేసినా, నేనే హంతకుడినని ఎలా కనుక్కున్నారో వివరిస్తే సంతోషిస్తాను" అన్నాను.

'ఓస్ ఇంతేనా' అన్నట్లు చూచాడు ఇన్స్పెక్టర్.

"అసలు మీరు దొరికే వారే కాదు" అంటూ ప్రారంభించాడు ఇన్స్పెక్టర్.

"హత్యా వార్త ఆ ఉదయం ఏడింటికి హోటల్ మొత్తానికి తెలిసి పోయింది. వెంటనే సిమ్లా పోలీసు ఇన్స్పెక్టర్ పరిశోధన ప్రారంభించారు. ముందు తను హత్య జరిగిన గదిలోని కెళ్ళాడు అక్కడ అతనికి పాదముద్రల్లు గానీ, వేలి ముద్రలుగానీ ఏవీ లభించలేదు. కనీసం ఆ ధారానికి హత్యాయుధమైన కత్తి కూడా కనిపించలేదు

ఆ రోజు హోటల్నుంచి ఎవరెవరు ఖాళీచేసి వెళ్ళిపోయారో వారి వివరా లడిగాడు ఇన్స్పెక్టర్. ఒకే ఒక వ్యక్తి ఖాళీచేసి వెళ్ళి పోయినట్లు, అతని గది నంబరు ఇరవై ఎనిమిదని, పేరు రతన్‌లాల్, 18, మేరిన్ డ్రైవు బొంబాయి అని తెలిసింది. వాకబు చేయగా బొంబాయిలో పద్దెనమిదవ నంబరులో అలాంటి పేరుగల వారెవ్వరూ లేరనీ, అంటే హంతకుడు మారు పేరుతో హోటల్లో చేరాడని తేలింది

ఇరవై ఎనిమిదవ నంబరు గదిని పూర్తిగా పరిశీలించగా వాష్ బేసిన్ అంచుల వద్ద కొద్దిపాటి రక్తపు మరకలు కనిపించాయి. రక్త పరీక్ష వలన ఆ రక్తం, హతులరక్తం ఒకటేనని తేలింది.

పోతే హంతకుడిని పట్టుకోవడమెలా యని సతమత మౌతున్న పోలీసులకు, రిసెప్షనిష్టు ఇచ్చిన ఒక ఉత్తరం వలన మిమ్మల్ని పట్టుకోవడానికి ఆధార మయింది. ఆ ఉత్తరము ఇక్కడి నుండే రఘు అనే మీ మిత్రుడు రాశాడు. అయితే మీ చిరునామా గాని, మీ మిత్రుడి చిరునామా గాని లేవు. కాని వుత్తరంలో మీ 'పేరధీన జనోద్ధరణ ట్రస్టు' ఒకటి రిజిష్టరు చేయబడినట్టు వుంది.

పోస్టల్ ముద్ర ఆధారంగా వెంటనే యీ పూరొచ్చి రిజిస్ట్రారు ఆఫీసులో మీ చిరునామా సంపాదించాము.

ఇక్కడ మీ పూర్వ చరిత్రను విచారించగా విమల మీ భార్యయనీ, జనార్ధనంతో లేచి పోయిందని తెలిసింది. అదే కక్షతో మీరు హత్య చేశారని ఊహించాము" అంటూ ఆగి జేబులో నుండి ఒక ఉత్తరాన్ని తీసి నాకిస్తూ "రఘు, మీకు రాసిన ఉత్తరం ఇదే. చదవండి" అన్నాడు.

ఉత్తరం విప్పి మనస్సులో చదువుకున్నాను,

"ప్రియమైన సుందరానికి,

నీవు సిమ్లా నుండి రాసిన ఉత్తరం ముట్టింది. నీవు రాసినట్టు వెంటనే రిజిస్ట్రారు ఆఫీసులో నీపేర 'దీనజనోద్ధరణ ట్రస్టు'నురిజిష్టరు చేయించాను.

నీవు హైదరాబాదుకి తిరిగి ఎప్పుడొచ్చేది రాయగలవు. సెలవు.

ఇట్లు
నీ రఘు"

అంతే. ఉత్తరాన్ని ఇన్స్పెక్టరుకు ఇచ్చి వేసి మారు మాట్లాడ కుండా పోలీసుల వెంట నడిచాను. ✲

దేశద్రోహి

రచన : ఎల్. ఎస్. దేవ్

"గాంధి పుట్టిన దేశమా యిది —నెహ్రూ కోరిన సంఘమా యిది"

రేడియోలో వస్తున్న పాట సౌండ్ తగ్గించి

మ్రోగుతున్న ఫోన్‌ను రిసీవ్ చేశాడు, ప్రొఫెసర్ పిళ్ళై.

"ప్రొఫెసర్! మీరు కనుక్కొన్న కొత్త ఆర్మీటాంక్ డిజైన్‌ను భారత దేశానికి యిచ్చే బదులు మా దేశానికి అమ్మండి..." అవతలి కంఠం అడిగింది.

"మీ దేశం అంటే ఏ దేశం?" ప్రొఫెసర్ పిళ్ళై ప్రశ్నించాడు.

"ఏ దేశం అయినా కావచ్చు. మీకనవసరం. మీరు డిజైన్‌ను మాకందచేస్తే పదికోట్ల రూపాయలను యిస్తాం ఏమంటావ్?"

"నేను దేశ ద్రోహం చెయ్యను"

"పిచ్చివాడా! నీవు స్వతహాగా కష్టపడి సాధించావ్. ఆడిజైన్‌ను నీ యిష్టం వుంటే భారతకు యివ్వ వచ్చు లేకుంటే లేదు.పన్నెండు కోట్లు,చెప్పు"

"మీరెవరో నాకు తెలీదు."

"నన్ను ఏజెంట్ ఎక్స్ అని పిలువ్."

"అలాగే మిస్టర్ ఎక్స్. మీకు యివ్వకుండా భారత్‌కు ఆ డిజైన్‌ను యిస్తే...."

"మీ శవాన్ని కూడా వారికి మేం యిస్తాం. నీకు కోట్లు కావాలా? లేక,కోరి తెచ్చుకున్న చావు కావాలా?"

"పదిహేను కోట్లయితే నా డిజైన్స్ యిస్తా."

"అలాగే.రాత్రి ఒంటిగంటకు డిజైన్స్‌తో నీ లేబరేటరీలో రెడిగా వుండు. నేను వచ్చి డబ్బులిచ్చి, డిజైన్‌ను పట్టుకపోతా."

"కాని, నాకో అనుమానం. మీరు యిచ్చే నోట్లు నకిలివి కావని."

"నోనో, అలాంటి భయం వుంచుకోకండి. మీరు డబ్బును లెక్క చూసుకొని, నోట్లు మంచివో, కావో

పరీక్షించుకున్న తర్వాతే ఆ డిజైను అంద చెయ్యండి."

"క్వయిట్ ఓకె" అంటూ, ఫోన్‌ను హుక్ మీద తగిలించాడు పిళ్ళె.

ప్రొఫెసర్ తీవ్రంగా ఆలోచించ సాగాడు. పది హేను కోట్లు!నోట్లు తన కళ్ళెదట కనిపిస్తుంటె, పిళ్ళె కళ్ళు మెరవ సాగాయి.

చటుక్కున ఏదో జ్ఞాపకం వచ్చి వెంటనే టెలిఫోన్ డైరక్టరి తీసి 'ఎన్' సిరీస్‌ను తీశాడు. కొంచెం సేపు ఎవ రితోనో మాట్లాడి,తర్వాత'వి'పేజీని తీశాడు,పిళ్ళె.

*　　*　　*

రాత్రి ఒంటి గంటయింది.ప్రొఫెసర్ లేబరేటరిలో లైట్లు దేదీప్యమానంగా వెలుగుతున్నాయ్. క్షణాల్ని లెక్కిస్తున్నాడు ప్రొఫెసర్ పిళ్ళె.

తలుపుల్ని తోసుకుంటూ, లౌన్‌కలల్ సూట్ ధరిం చిన వ్యక్తి, ఆదుర్దాగా లోనికి వచ్చాడు. ప్రొఫెసర్ పిళ్ళె నవ్వుతూ, ఆ వ్యక్తికి కరచలనం చేశాడు.

"ఇదిగో డబ్బు— ఆ డిజైన్స్ యిలా యివ్వండి ప్రొఫెసర్. అందులో నయాపైస కూడా తక్కువ లేదు." అంటూ ఏజంట్ ఎక్స్ ఒక బేగ్‌ను అందించాడు. జిప్ లాగి చూసాడు ప్రొఫెసర్. కళ్ళు జిగేల్‌మనే నోట్ల కట్టలు. ఆ డబ్బు సంచిని టేబుల్ పైవుంచి, టేబుల్ సొరుగు లాగి,ఒక ఫైల్‌ను తీసి ఏజెంట్ ఎక్స్‌కు అందిం చాడు. ఇప్పుడు ఆ ఒక్క ఫైల్ విలువ పదిహేను కోట్లు.

ఏజెంట్ ఎక్స్,ప్రొఫెసర్ యిచ్చిన ఫైలును అందు కున్నట్లె అందుకొని, అకస్మాత్తుగా డబ్బు సంచిని కూడా అందుకొని ప్రొఫెసర్‌ని ఎగిరితన్ని తలుపు వైపు పరు గెత్తసాగాడు. ప్రొఫెసర్ వెల్లకిలా పడ్డాడు. వెంటనే

తమాయించుకొని, కోటుజేబులోని పిస్టల్‌ని తీసి, పైకి రెండు సార్లు పేల్చాడు.

"మిష్టర్ ఎక్స్,అడుగుముందుకు వెయ్యకు." అరిచాడు పిళ్ళె.

ఏజెంట్ ఎక్స్ అలాగే నిలబడ్డాడు.

"మిష్టర్ ఏజెంట్ ఎక్స్! చేతులెత్తుతావా? చంపమంటావా?"

ఏజెంట్ ఎక్స్ నిర్లక్ష్యంగా చేయెత్తాడు. ఒక్క చెయ్యిని క్రిందే వుంచాడు. పైకెత్తిన చేతిలో డిజైన్స్ వున్న ఫైల్, క్రింద వున్న చేతిలో డబ్బు సంచి వున్నాయి.

"ఎక్స్, ఒక్కొక్క అడుగు వేసుకుంటూ నా వద్దకురా.. ఆ.. చాలు..ఆ డబ్బు సంచిని, ఫైల్‌ను యిలా యివ్వు.. మోసం చేసేవ్.. జాగ్రత్త.."

ఏజంట్ ఎక్స్ బేగ్‌ని యిస్తున్నట్లేయిచ్చి, పిళ్ళె కుడి చేతిలో పిస్టల్ కేసి బలంగా విసిరేడు. మరుక్షణంలో పిస్టల్ దూరంగా పోయి పడింది.ఏజంట్ ఎక్స్, ఆఫైలును, డబ్బు సంచిని జాగ్రత్తగా పట్టుకొని పరుగెత్త సాగాడు.

ప్రొఫెసర్ పిళ్ళె నిస్పృహగా, నిరాశగా చూడసాగాడు.

ఏజంట్ ఎక్స్ తలుపును తీశాడు.

మరుక్షణంలో ఒక వ్యక్తి వచ్చి బలంగా ఎక్స్ గుండెల మీదఎగిరి తన్నాడు. ఏజంట్ ఎక్స్ వెల్లకిలా పడి, దొర్లుకుంటూ ప్రొఫెసర్ కాళ్ళ వద్దకువచ్చి పడ్డాడు.

ప్రొఫెసర్‌కి అంతా అయోమయంగా వుంది.

ప్రొఫెసర్ పిళ్ళె ఆశ్చర్యంతో తన పిస్టల్ కోసం పరుగెత్త సాగాడు.

"మిష్టర్ పిళ్ళె!ఆగు.. నీ పాపం పండింది. దేశ

ద్రోహి!" అన్న ఘర్జింపు వినబడింది. తృళ్ళి పడుతు వెనక్కి తిరిగి చూశాడు.

తలుపుకు ఆనుకోని పిస్టల్‌ని ధరించిన వ్యక్తిని చూసి పిళ్ళె అదిరి పడ్డాడు. ఆ వ్యక్తి పోలీస్ ఇన్‌స్పెక్టర్ పాల్. ఫుల్ యూనిఫారంలో వున్నాడు.

పోలీస్ ఇన్‌స్పెక్టర్‌కి ఈ విషయం ఎలా తెలిసింది? ఏజంట్ ఎక్స్ రంగారుతో మెల్లగా పైకిలేచి ఒళ్ళు దులుపుకున్నాడు.

"మిష్టర్ ఏజంట్ ఎక్స్.. అండ్ మిష్టర్ పిళ్ళె.. బోత్ ఆఫ్ యు హాండ్సప్" అన్నాడు పాల్ గంభీరంగా.

పోలీస్ ఇన్‌స్పెక్టర్ వంక ఒక్క పోలీస్ కూడా లేక పోవటాన్ని గమనించాడు ప్రొఫెసర్ పిళ్ళె. వెంటనే, పాల్ లాగానే ఎవరైనా ద్రోహి మేకప్‌తో వచ్చారేమోనని అనుమానించాడు పిళ్ళె.

"మిష్టర్ డూప్లికేట్ ఇన్‌స్పెక్టర్...." పళ్ళు కొరుకుతూ అన్నాడు పిళ్ళె.

"షటప్. మీరే డూప్లికేట్ ప్రొఫెసర్ ఎందుకు కాకూడదు?" పాల్ గర్జించాడు.

ప్రొఫెసర్ వులిక్కి పడ్డాడు.

"మిష్టర్ ఇన్‌స్పెక్టర్, చూశారా? ఎంత ఘోరం జరిగిందో.. ఈ దేశ ద్రోహి ప్రొఫెసర్.. టాంక్ డిజైన్స్‌ను విదేశీ ఏజంట్లకు అమ్మటానికి ప్రయత్నించాడు. నేను రంగంలోనికి ప్రవేశించకుంటే ఏమయ్యేదో గదా.." అన్నాడు ఎక్స్.

"యూ ఆల్సో షటప్. ఇంతకి నీ వెవ్వరు?"

"నేనా– సి.బి.ఐ. ఏజంట్ శివరామ్ రాజన్‌ని.."

ఇద్దరు అదిరి పడ్డారు. ఇన్‌స్పెక్టర్ వణకసాగాడు.

చేతిలోని పిస్టల్ కూడా తదనుగుణంగా వణక సాగింది తను యింతవరకు అగౌరవంగా ప్రవర్తించింది సి.బి.ఐ. ఏజంట్ తోనా? పాల్ నోటమ్మట మాటరాక పిళ్ళై వైపు కోపంగా చూశాడు.

ప్రొఫెసర్ గొంతులో తడారి పోయింది. పెదాలు ఎండిపోయ్యాయి. దీనంగా పాల్ వైపు చూశాయి పిళ్ళై కళ్ళు.

పిళ్ళై కళ్ళు దీనంగా చూస్తుంటే.. పాల్ కళ్ళు కోపంతో ఇంకా ఎరుపెక్కాయి.

ఏజంట్ ఎక్స్ వురఫ్ సి.బి.ఐ. ఏజంట్ గంభీరంగా యిద్దరి వైపు చూడసాగాడు.

"సారి సర్. ఈ ప్రొఫెసర్ టాంక్ డిజైన్స్‌ను యితర దేశాలకు అమ్మాలనుకుంటున్నట్లు మీకెలా తెలిసింది?" తడబడే మాటలతో ఏజంట్ ఎక్స్‌ని అడిగాడు పాల్.

"ప్రొఫెసర్‌ని ఇన్వెస్టిగేట్ చెయ్యాటానికే ఢిల్లీ నుండి వచ్చా. ఇలాంటి ప్రొఫెసర్లు భారత్‌లో ఒక్క క్షణం వున్నా దేశానికి విపరీతమైన ప్రమాదం. మిష్టర్ పాల్, నేనిప్పుడే బైటకి వెళ్ళి వస్తా. నిన్ను స్టేషనులో కలుసు కొంటా.." అంటూ గంభీరంగా అడుగులు వెయ్య సాగాడు ఎక్స్ వురఫ్ రాజన్.

ఇన్‌స్పెక్టర్ తలూపాడు. ప్రొఫెసర్ తలవంచాడు.

"దేశద్రోహులయిన ఇలాంటి ప్రొఫెసర్లను పట్టించకుంటె.." అంటూ పిళ్ళై వైపు నడవసాగాడు పాల్.

ఇన్‌స్పెక్టర్‌కి ఈ విషయం ఎలా తెలిసిందో ఏజంట్ ఎక్స్‌కు కాని, ప్రొఫెసర్‌కి కాని అర్థంకాలేదు.

ప్రొఫెసర్ అవమానంతో తలొంచుకున్నాడు.

కాని చటుక్కున తలెత్తి చూశాడు. రెండు మూడు అడుగుల్లో ఏజంట్ ఎక్స్ వైటికి వెళ్ళగలడు. అతడు నిజంగా సి.బి.ఐ. ఏజంట్ అని నమ్మలేదు పిళ్ళె.

భారత దేశానికి ద్రోహం తలపెట్టి దేశద్రోహి క్రింద పరిగణించబడుతున్నాడుతను. పిళ్ళెదిగులుగా కళ్ళు మూసుకున్నాడు.

ఇన్‌స్పెక్టర్ పాల్ ట్రిగ్గర్ మీద వేలుంచాడు.

మరుక్షణం 'అబ్బా' అంటూ చావు కేక. చావు కేక వేసింది ప్రొఫెసర్ కాదు మటి ఎవరు?

ఆశ్చర్యంతో వెనక్కి తిరిగాడు పాల్. ఎదురుగా కనిపించిన దృశ్యాన్ని చూసి యిద్దరూ భయకంపితులయ్యారు. ఏజంట్ ఎక్స్ వురఫ్ సి.బి ఐ. ఏజంట్ కుడి కాలు ద్వారానికి బయట. ఎడం కాలు లాబరేటరి లోను వుంద. ఎక్స్ శవం రక్తపు మడుగులో తన్నుకలాడుతోంది.

క్షణ కాలం యిద్దరికి నోటమ్మట మాట రాలేదు. ఏజంట్ ఎక్స్‌ను చంపిందెవరు? ప్రొఫెసర్ వంక చూశాడు ఇన్‌స్పెక్టర్

ప్రొఫెసర్ తను కాదన్నట్లు కళ్ళతో జవాబిచ్చాడు.

మటి చంపిం దెవరో అర్థం కాలేదు యిద్దరికి.

"మిష్టర్ పాల్.. కాలు ముందుకు వేస్తే నీ కాళ్ళు గాలిలో కెగురుతాయ్. మర్యాదగా అడుగుల్ని వెనక్కి వెయ్యి —" నవ్వుతూ ఆజ్ఞాపించిందో స్వరం.

ఆ శబ్దం ఎక్కడి నుండి వచ్చిందో ఎవరికి అర్థం కాలేదు.

అనుమానంతోను, ఆశ్చర్యంతోను పిళ్ళె వైపు చూశాడు పాల్. పిళ్ళె యింకా ఆశ్చర్యంలో వున్నట్లు

పసిగట్టాడు పాల్.

ఆ ఆజ్ఞను ఇన్‌స్పెక్టర్ నిర్లక్ష్యం చేశాడు. దుండగు లెవరయింది అర్థం కాలేదు ఇన్‌స్పెక్టర్ కి." ...సి.బి.ఐ. ఏజెంట్‌ని హత్య చేశాడంటె, విదేశీ ఏజంట్ల వుద్దేశ్యం ఏమిటి? సి.బి.ఐ. ఏజంట్‌ని హత్య చేసిన ఆ హంత కుణ్ణి వదలకూడదు-"గట్టిగా నిశ్చయించుకున్నాడు పాల్. అంతే! పాల్ చేతిలోని పిస్టల్ గట్టిగా బిగుసుకొని పోయింది. పిస్టల్‌ని చుట్టూ త్రిప్పసాగాడు.

మరుక్షణం-పిస్టల్ ఢంమంటూ ఎక్కడో దూరంగా పడినట్లుంది. రెండు సెకండ్ల తరవాత ఖంగ్ అన్న శబ్దం. ఇన్‌స్పెక్టర్ కుడిచేతి వ్రేళ్ళు రక్తంతో తడిసి పొయ్యాయి.

ప్రొఫెసర్ దిగులుగా పాల్ వంక చూశాడు.

"ఇన్‌స్పెక్టర్ ...ఇప్పటికన్నా నామాటలు విను.. దూరంగా జరుగు.." అంటూ ఒక వ్యక్తి బీరువా చాటు నుండి వారి వద్దకు వచ్చాడు. ఆ వ్యక్తి చేతిలో నల్లని రివాల్వర్ మెరుస్తోంది.

అతన్ని చూసి యిద్దరు కంగారు పడ్డారు. ఆ వ్యక్తి ఎవరో కాదు- స్పెషల్ బ్రాంచిలో పని చేస్తున్న స్పెషల్ బ్రాంచ్ ఏజంట్ విశ్వజిత్.

"నువ్వా! డూప్లికేట్ విశ్వజిత్! నీవు చైనా గూఢా చారివో .. ఎవరివో కాని, అచ్చం--విశ్వజిత్ లాగానే తయారయ్యావ్--" పాల్ కోపంతో అన్నాడు.

"నోర్ముయ్. డూప్లికేట్ ఎవరో, ఒరిజనల్ ఎవ్వరో నిర్ణయించేది నువ్వు కాదు. నువ్వే డూప్లికేట్ ఇన్‌స్పెక్ట ర్‌వి కాదన్న నమ్మకం ఏమిటి?" అంటూ ఏజంట్ ఎక్స

వైపు చూశాడు విశ్వజిత్. ఏజంట్ ఎప్పుడో ప్రాణాలు విడిచాడు.

"మిష్టర్ విశ్వజిత్.. నువ్వు నిజమైన విశ్వజిత్ వైతే సి.బి.ఐ. ఏజంట్ ని ఎప్పుడూ చంపవ్. నీవు డూప్లికేట్ ఏజెంట్ అంటానికి ఇంత కంటె ఎక్కువ నిదర్శనాలు కావాలా?" అడిగాడు పాల్.

"మిష్టర్ విశ్వజిత్! మిష్టర్ ఇన్ స్పెక్టర్ పాల్! మిష్టర్ ఏజంట్ ఎక్స్! మిష్టర్ సి.బి.ఐ. ఏజంట్! ఎవరు నకిలీ? ఎవరు నిజమైన వ్యక్తులు?" పిళ్ళె ఆశ్చర్య పడ్డాడు. యిద్దరూ కోపంతో పిళ్ళె వైపు చూశారు.

"నీవు నిజమైన ప్రొఫెసర్ వని మాకు నమ్మకం ఏమిటి? నీవు నిజమైన ప్రొఫెసర్ వవుతే లంచం తీసుకొని టాంక్ డిజైన్లు అమ్మవ్. అలాంటప్పుడు నీవు డూప్లికేట్ కాదని గ్యారంటీ ఏమిటి?" పాల్ అడిగాడు.

"మిస్టర్ పాల్.. నీవు నిజమైన ఇన్ స్పెక్టర్ వని నమ్మకం ఏమిటి? నిజమైన పోలీస్ ఆఫీసర్ వవుతే నీ వెంట ఒక్క పోలీస్ కానిస్టేబుల్ కూడా రాకపోవటానికి కారణం ఏమిటి? నీవు డూప్లికేట్ ఇన్ స్పెక్టర్ వి కాకుంటె ప్రొఫెసర్ ని ఎందుకు చంపాలనుకుంటావ్? ఏజంట్ ఎక్స్ పారిపోతుంటె చూస్తూ ఎందు కూరుకుంటావ్? మాట్లాడ వేం?" గర్జించాడు విశ్వజిత్.

ఇన్ స్పెక్టర్ పాల్ కెంబే లెత్తాడు.

ఇద్దరు తల లొంచుకున్నారు.

అదే సమయంలో బయట ఏదో వాన్ వచ్చి ఆగిన శబ్దం అయింది.

"కంగ్రాట్స్ ప్రొఫెసర్.." అంటూ, స్పెషల్

బ్రాంచ్ డైరక్టర్ నటేష్ లోనికి అడుగు పెట్టాడు.

జరిగిందంత పూసగ్రుచ్చి నట్లు చెప్పాడు విశ్వజిత్.

"మీ దేశభక్తి అపారం" అంటూ శ్లాఘించాడు నటేష్.

"మీరెలా వచ్చారు?" పాల్ ని అడిగాడు విశ్వజిత్.

"ప్రొఫెసర్ టాంకు డిజైన్స్‌ను ఏజెంట్ ఎక్స్‌కు అమ్ముతున్నట్లు చెప్పి, అర్జెంట్ గా నన్ను రెయిడ్ చెయ్యమన్నాడు ఫోన్ లో, ఎవడో ఆకాశరామన్న."

"ఆ ఆకాశరామన్నను నేనే నయ్యా" అన్నాడు నటేష్.

పాల్ అదిరి పడుతూ, జరిగిన పొరపాటుకు వాలిక కొరుక్కున్నాడు.

"అయితే, ప్రొఫెసర్ లంచం తీసుకోవటం అబద్ధమా?" అడిగాడు పాల్.

"ఔను. విదేశీ ఏజంట్ల తరపున ఎజంట్ ఎక్స్ డిజైన్లను అడిగినట్లు, బెదిరించినట్లు ప్రొఫెసర్ నాతో చెప్పాడు. అలాంటి పరిస్థితులలో నా సలహా అడిగాడు. నిజంగానే ప్రొఫెసర్ ని హత్య చెయ్య వచ్చు. పిల్లని కాకుండా సైంటిస్టుతో, మిగతా ప్రొఫెసర్లను లోబరుచు కోవచ్చు. లేకుంటె చంప వచ్చు. ఇలాంటి ఏజంట్లను బంధించాలి. కాని వారిక లొంగ రాదు. అందుకనే తను లంచం తీసు కొంటున్నట్లు నటించాడు. ప్రొఫెసర్ ని కంటికి రెప్పలా రక్షించటానికి విశ్వజిత్ ని నియమించాను" అన్నాడు నటేష్.

కోరల్లో కైలాసం

శ్రీ యుగంధర్

పడింది.

ప్రపంచ పోలీసు కేసులలోనే యిది ఒక విడ్డూర మైన కేసుగా నిలచిపోయింది ✱

59. న్యాయముద్ర ?

1492, కొలంబస్ అమెరికాను కనుగొన్నది ఆ సంవత్సరంలోనే.

అప్పటి ప్రపంచ రూపురేఖలు, ఆచారవ్యవహారాలు నేడు మనకు కనిపించవు. వాటిని గురించి ఆలోచించ వలసిన అవసరం కూడా మనకు లేదు.

అయితే జర్మనీ ప్రజలు ముఖ్యంగా తుబీన్‌గెన్ పట్టణ ప్రజలు మాత్రం ఆ సంవత్సరంలో జరిగిన ఒక ఘోర సంఘటనను గురించి అప్పుడప్పుడు విచారంతో నెమరు వేస్తుంటారు.

1492, మార్చి నెలలో ఒకరోజు- రొట్టెలు, కేకులు తయారుచేసి వీధుల్లో తిరిగి అమ్ముకునే ఒక పన్నెండేళ్ళ పసివాడు ఎప్పుడూ నవ్వుతూ కనిపించేవాడు. ఆ బీద వాడికి నా అన్నవాళ్ళెవరూ లేరు. ఎక్కడ పుట్టాడో ఎలా పెరిగాడో ఎవ్వరికీ తెలియదు. ధనవంతులు ధరించే ఉడుపులవంక ఆశగా చూసేవాడు. వాళ్ళల్లాగే తాను చక్కగా చదువుకోవాలని ఉవ్విళ్ళూరే వాడు.

అదృష్టం కొద్దీ అతనికి మరో ఇద్దరు బాలలతో స్నేహం కుదిరింది. ఆ పిల్లలదగ్గరున్న పుస్తకాలన్నీ తీసుకొని 'బేకర్' ప్రతిరోజూ శ్రద్ధగా తిరగేసేవాడు. ఆనాడు ఆ బాలలిద్దరూ హడవుడిగా బేకర్‌ను కలుసు

కున్నారు. తమదగ్గరున్న పుస్తకాల సంచీ, డబ్బులు అతనికిచ్చి, చూస్తూండమని చెప్పి గబగబా ఎటో వెళ్ళిపోయారు. అంతే, వెళ్ళిన వాళ్లు మళ్ళీ తిరిగి రాలేదు.

తమ పిల్లలు కనిపించకుండా పోవడంతో వారి తల్లిదండ్రులు గాభరా పడిపోయారు. అందర్నీ విచారించుకుంటూ బేకర్ దగ్గరకు కూడా వచ్చారు బేకర్ వాళ్ళెక్కడికి వెళ్ళిందీ తనకు తెలియదన్నాడు. ఆ రోజు ఉదయం వాళ్ళు వచ్చిన సంగతీ, సంచులు, డబ్బులు తన దగ్గర పడేసివెళ్ళిన సంగతీ బేకర్ వారికి చెప్పాడు.

మరో రోజు గడచిపోయింది. పిల్లలిద్దరి జాడా తెలియలేదు. పట్టణ వాసులకు బేకర్ మీద అనుమానం వేసింది. అతనే పుస్తకాల మీద ఆశకొద్దీ, వారినేమైనా చేసాడేమో అనే వాదం అందరిలోనూ బయలుదేరింది. ఎవరికి వారే ఔననుకున్నారు. కోపంతో రెచ్చిపోయారు. గుంపుగా పసివాడు 'బేకర్'ను పట్టుకొని చితక బాదేశారు. అతను తన కేమి తెలియదని మొత్తుకుంటున్నా వినకుండా, వాడి ఆర్తనాదాలను పెడచెవిని పెట్టి, అమానుషంగా ఒక బండి చక్రాన్ని వాడి మీదుగా పోనిచ్చి చంపేశారు!

మరో రెండు రోజుల తరువాత మాయమయ్యారనుకున్న పిల్లలిద్దరూ గబుక్కున ప్రత్యక్షమయ్యారు. ప్రక్క ఊర్లో ఏవో తిరునాళ్ళు జరుగుతూంటే చూద్దామని అక్కడికి వెళ్ళారట! అక్కడున్న తమ స్నేహితుల యింట్లో నాలుగు రోజులు హాయిగా వుండి వస్తున్నామన్నారు.

పెద్దలందరూ ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు. అన్యాయంగా బేకర్ లాంటి అమాయకుడిని

ఆవేశంలో చంపేసిన దానికి నొచ్చుకున్నారు. ఆ విషయం ఆలాఅలా పై అధికారులకు తెలిసిపోయింది. వారు ఆ ఉదంతాన్ని జెర్మనీ చక్రవర్తి మాక్స్‌మిల్లన్‌కి తెలియజేశారు.

చక్రవర్తి కళ్లల్లో నీళ్ళు తిరిగాయి. తుబీన్‌గెన్ పట్టణ మంతేనే చీదరించు కున్నాడు. మొత్తం పట్టణాన్నే శిక్షించదలచు కున్నాడు. ఆ పట్టణ ప్రభుత్వానికి ఒక ప్రత్యేకమైన న్యాయ ముద్రను ఏర్పాటు చేశాడు. గుండ్రని ఒక చక్రం యిరుసులో చిక్కుకు పోయి విలవిల తన్నుకుంటున్న ఒక అబ్బాయి చిత్రం అది. ఆనాటి నుండి 'ది బ్రోకన్ బేకర్' అనే పేరుతో నేటి వరకూ ఆ బొమ్మ ప్రభుత్వ చిహ్నంగా నిలిచిపోయింది.✻

60. అపూర్వ దాన వ్రతం !

ప్రతి పోస్టాఫీసులోనూ, రైల్వే స్టేషనులలోనూ అక్కడక్కడ మనకు "మోసగాళ్లుంటారు జాగ్రత్త!" అనే బోర్డులు కనిపిస్తూ వుంటాయి. నిజమే మరి. అసలు రంగు బయట పడనంతవరకు మనం దొంగ ఎవరో దొర ఎవరో తెలుసుకోలేము కదా? మోసాగాళ్ళల్లో వివిధ రకాల వారున్నారు. వీరి చరిత్ర యిప్పటిది కాదు. తన తెలివి తేటలతో ఒక మహారాజునే మోసం చేసిన ఒక మోసగాడి విచిత్ర ఉదంతం వినండి.

1620 లో, యిప్పటి మన భారతదేశపు బిజాపూర్ నగర పరిసర ప్రాంతాలను ఇబ్రహీం అదిల్‌షా అనే మొగల్ చక్రవర్తి పరిపాలించే వాడు. ఆయనొక వెర్రిబాగుల వాడు. ఎవ్వరేం చెప్పినా పాపం గుడ్డిగా

నమ్మేస్తాడు. ఆయన ఆధీనంలో ఒకఆస్థాన జ్యోతిష్కుడు వుండేవాడు. అతని పేరు మనకు అనవసరం. అతనికి మహారాజు అంటే ఎనలేని ప్రీతి. ప్రతినిత్యమూ 'సలాములు' పల్లిస్తూ నక్కవినయాలు ప్రదర్శించే వాడు. మహారాజు కూడా జ్యోతిష్కుడిని సంప్రదించనిదే ఏ పనీ చేసే వాడు కాదు.

అయితే, నిజానికి ఆ జ్యోతిష్కుడు పెద్ద మోసగాడు. సమయం చూసి కోటలో పాగా వేయాలనీ, సాధ్యమైనంత మేరకు మహారాజు ఖజానాను కాళీ చేయించాలని అతని ఆశ ! దానికో చక్కని ఉపాయం ఆలోచించాడు.

ఒక రోజు హఠాత్తుగా మహారాజు శయన మందిరానికి నిప్పంటుకొనింది. కూలి పోయిన కప్పు క్రింద సజీవంగా దహనం కావలసిన మహారాజు సమయానికి తప్పుకున్నాడు. మరొక సారి, అర్ధరాత్రి వేళ ఇద్దరు దుండగులు అంతఃపురం లోనికి ప్రవేశించి ఈటెలతో మహారాజును చంప ప్రయత్నించారు. ఆ తరువాత మరోసారి ఏనుగు మీద అంబారిలో కూర్చో బోతుండగా హఠాత్తుగా అది పట్టుతప్పి క్రిందకు దొర్లిపోయింది. మహారాజు ఎగిరి అల్లంత దూరంలో వున్న కోనేరులో పడడంతో ప్రాణాపాయం తప్పింది. రెచ్చిపోయినానా అల్లరి చేస్తున్న ఆ మదగజం బారినుండి తప్పుకోవడంతో మహారాజు గారి పని చావు తప్పి కన్ను లొట్టబోయి నట్టయింది.

అలా వరుసగా జరుగుతున్న ప్రాణ గండాలు చక్రవర్తి గుండెలను పిండిచేసాయి. తన చావు దగ్గర పడుతోందేమోననే భయంతో విలవిల్లాడిపోతూ

జ్యోతిష్కుడి సలహాను అర్థించాడు. అతను పూజా మందిరంలో కూర్చొని, రెండు గంటల సేపు అంకెలు గుణింతాలతో కుస్తీ పట్టి, చెమటలు కక్కు కుంటూ బయటకు వచ్చాడు. మరో పదిరోజులకల్లా మహారాజు చనిపోవడం ఖాయమేనని ఏడ్పు ముఖంతో చెప్పి, దానికి నివారణోపాయం ఒకటి సూచించాడు.

దాని ప్రకారం, ఆనాటి నుండి సరిగ్గా పది రోజుల పాటు ప్రతిరోజూ మహారాజు సూర్యోదయానికి కన్నా ముందుగా లేచి, శుచిగా స్నానం చేసి, నగరంలోకి కాలినడకన బయలుదేరాలి. తనకు కనపించిన మొదటి వాడికి వేయి బంగారు వరహాలు దానం చేయాలి. అలా ప్రతి రోజూ నియమం తప్పకుండా వుంటూ ఆఖరి రోజున మాత్రం లక్ష బంగారు వరహాలు దానం చేయాలనీ, దానఫలం పొందిన వ్యక్తి ఆశీస్సులతో ప్రాణ గండం తప్పి మహారాజు చిరకాలం జీవించగలడని జ్యోతిష్కుడు వక్కాణించాడు.

ఇబ్రహీం మహారాజు నివారణోపాయం విని తేలికగా ఊపిరి విడిచాడు. అంత చక్కటి విధానాన్ని తనకు చెప్పినందుకు ఆయన మురిసి పోయి, జ్యోతిష్యుడిని ఘనంగా సన్మానించాడు. పాపం, ఆయనకు అసలు విషయం తెలియదు. అంత వరకు తాను ఎదుర్కొన్న హత్యా ప్రయత్నాలు, ప్రాణగండా లన్నీ జ్యోతిష్యుడు తనను బెదర గొట్టేందుకు పన్నిన పన్నాగ మని, నివారణోపాయం కూడా కేవలంబూటకమేనని తెలుసుకో లేక పోయాడు!

తొమ్మిది రోజులు గడిచాయి. శ్రద్ధగా మహారాజు 'అపూర్వ దాన వ్రతాన్ని' చేపట్టి నిర్వర్తిస్తున్నాడు.

ప్రతి రోజూ తనకు కనిపించిన మొదటి వాడికి వేయి వరహాలు చెల్లించుకొని తిరుగు ముఖం పట్టాడు. ఆ తొమ్మిది రోజులూ ముందే వేసుకున్న ప్లాను ప్రకారం జ్యోతిష్యుడి అనుయాయులు, బంధువులు తొమ్మిది మంది బంగారాన్ని స్వీకరించి మూటకట్టుకున్నారు. పదవ రోజు ఉదయం జ్యోతిష్యుడి తమ్ముడు నారాయణ దాస్ మహారాజు దగ్గర నుండి 'వ్రత ఫలాన్ని' దొరక పుచ్చుకోవాలని నిర్ణయమైంది.

ఈ రసవత్తర నాటకాన్ని పైనుండి దేవుడు కూడా తిలకిస్తున్నాడేమో? తొమ్మిదవ రోజు సాయంత్రం నారాయణ దాస్ యింటికి నిప్పంటుకొనింది. ఆమంటల్లో నారాయణ దాస్ మల మల మాడిపోయాడు. తొమ్మిది మంది బంధువుల్లో యిద్దరు ఆ రోజు సాయంత్రం ఒక చిన్న కాలువలో స్నానం చేస్తూ నీట మునిగి కొట్టుకు పోయారు! గుర్రపు శాలలో పనిచేసే మరో యిద్దరు గుర్రాల గిట్టల క్రింద నలిగిపోయారు! మిగిలిన అయిదు మంది తాము సంపాదించుకున్న తొమ్మిది వేల బంగారు వరహాలు భద్రంగా దాచుకొని ప్రయాణం చేస్తుండగా ఎవరో బందిపోటు దొంగలు వారిని ముట్టడించి, అమానుషంగా చంపి బంగారంతో పారిపోయారు!

ఆ ఒక్క రాత్రిలోనే అనూహ్యమైన సంఘటనలు జ్యోతిష్యుడిని పరోక్షంగా దెబ్బ తీశాయి విషయాలు తెలియని జ్యోతిష్యుడు అంతఃపురంలో తన గదిలో నిశ్చింతగా నిద్ర పోయాడు

ఆఖరి రోజున కూడా మహారాజు ఎప్పటిలాగే తెల్లవారు జామున నగరంలోకి బయలు దేరాడు. కొంత దూరంలో వీధిని ఊడుస్తున్న పాకీవాడు కనిపించాడు.

పాపం! అతని కేమీ తెలియదు. అయినా అదృష్టలక్ష్మి అతన్ని వరించింది. ఇబ్రహీం మహారాజు అతడికి లక్ష బంగారు వరహాలను సమర్పించుకొని వెనక్కు తిరిగాడు.

ఆ పాకీ వాడి ఆనందం ఏమని వర్ణించగలం? తనకు దొరికిన సంపదతో తన వృత్తికి స్మృతి చిహ్నంగా ఒక పెద్ద సత్రాన్ని కట్టించి, దానికి "మిహితర్-ఇ-మహల్" అని పేరు పెట్టాడు. తన వృత్తిలో జీవించే వారి నందరికి అందులో నివాసయోగ్యం కల్పించి పేరు పొందాడు. ఆ భవనం నేటికి బిజాపూర్ నగరానికి మైలు దూరంలో శిథిలావస్థలో కన్పిస్తుంది.

జ్యోతిష్కుడి మోసం ఆ తరువాత బయట పడింది. అయినా మహారాజు ఒప్పుకోలేదు. ఆయనకు జాతకాలంటే అంత గురి! ఆ సంఘటన తరువాత ఆయన మరో 16 ఏళ్ళు సుఖంగా జీవించాడు.

మహారాజు నిర్లిప్తంగా వుండడం గమనించిన ఆయన పరివారం మరో మార్గం కోసం వెదికారు. ఒక రోజు రాత్రి మూక ఉమ్మడిగా నలభై మంది జ్యోతిష్కుడి యింటిని ముట్టడించి, అతన్ని దూలానికి వేలాడ దీసి కోపం చల్లార్చు కున్నారు!

సెంట్ పర్సెంట్!

ఉపాధ్యాయుడు:—మన దేశంలో మృతుల శాత మెంత?

విద్యార్థి:—సెంట్ పర్సెంట్ సార్.

ఉపా:—(ఆశ్చర్యంతో) ఎలా?

విద్యార్థి:- పుట్టిన ప్రతి వాడూ చస్తాడు కదండీ!

నాలుగు గంటలకు ప్రమాదం!

కె. శివరామ్

మీరే న్యాయనిర్ణేతలు అయితే: (2)

రంగేళీ రాముడూ, బలశాలి భీముడూ కారులో షికారుకు బయలు దేరారు వీధిలో ఒక సీతాకోక చిలుక కనిపించింది. రాముడు ఈల వేసి, ఆమెకు లిఫ్ట్ యిస్తానని కారులోకి ఆహ్వానించాడు.

కారును భీముడు డ్రైవ్ చేస్తుంటే, రాముడు చిలుకతో అతి స్నేహాన్ని ఒలక బోశాడు. తిత్తర పోయిన ఆ అమ్మాయి, వ్యవహారం రాగాన పడిందను కొని లేవ బోయింది. అయినా ఏం లాభం ?

కారులోనే రాముడు ఆమెను నానా అల్లరి పెట్టి బలాత్కరించి, అనుభవించాడు భీముడిని కూడా ఆహ్వానించాడు. భీముడు తిరస్కరించి, ఆమెను వదిలి పెట్టేయ మని స్నేహితుణ్ణి శత విధాలా ప్రార్థించాడు. అయినా ప్రయోజనం లేక పోయింది.

వేగంగా పరుగెడుతూన్న ఆ కారులో నుండి దూకి ఆ అమ్మాయి ఎలాగో బ్రతికి బయట పడింది. కారు నెంబరు జ్ఞాపకం వుండటం వల్ల. పోలీసులకు కంప్లైంటు ఇవ్వడంతో యిద్దరు మొనగాళ్ళు పట్టుబడ్డారు.

పోలీసులు వారిని కస్టడీలోకి తీసుకొని యిద్దరికీ ఒకసంవత్సరం జైలుశిక్షపడేట్టు చూస్తామనిబెదిరించారు.

భీముడు మాత్రం దానికి వ్యతిరేకించాడు. ఆ రోజు జరిగిన పాపంలో తనకెంత మాత్రం వాటా లేదనీ ఆ అమ్మాయి ఒంటి మీద చేయి అయినా తాను వేయ లేదనీ అన్నాడు. అంతే కాదు! ఆమెను వదిలి పెట్ట వలసిందిగా రాముడిని రిక్వెస్ట్ చేసిన విషయం చెప్పి, ఆ అమ్మాయి ద్వారానే అవుననిపించాడు

పోలీసులు మాత్రం నోర్ముయ్యావోయ్. చట్టం తెలిసిన పెద్ద మనిషిలా మాట్లాడుతున్నావ్, అన్నారు.

పోనీ మీకేమైనా తెలుసా? పోలీసులకు చెప్పి సహాయ పడరాదూ?

(జవాబు 269 పేజీలో చూడండి.)

నేరాలు - పరిశోధనలు

—టెంపోనాథ్

స్కాట్ లాండ్ యార్డ్ :-

[న్యాయానికి విరుద్ధంగా, ధర్మానికి వ్యతిరేకంగా జరిగే ఎలాంటి అవినీతి పనులైనా చట్ట ధిక్కారణ క్రిందే వస్తాయి. ఏ దేశంలోనైనా, ఏ భాషలోనైనా నేరం నేరమే. నేరంతో నేస్తం కట్టే ప్రతివాడూ ప్రజలకు విరోధే. అలాంటి వారి బారి నుండి ప్రజలను రక్షించి, ప్రజల మానధన ప్రాణాలకు నష్టం వాటిల్లకుండా కాపాడే బాధ్యత పోలీసులది.

పోలీసులు ప్రపంచంలో ప్రతి చోటా కనిపిస్తారు. వివిధ దేశాల్లోని వివిధ పోలీసు సంస్థలు తమ కర్తవ్య నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా నిర్విరామంగా కృషి చేస్తున్నాయి. అమెరికాలోని FBI సంస్థ, బ్రిటన్ (ఇంగ్లాండు) లోని స్కాట్ లాండ్ యార్డు వాటికి మచ్చుతునకలు.

స్కాట్ లాండ్ యార్డు పుట్టు పూర్వోత్తరాలు బ్రిటిష్ చరిత్ర మొదటి పుటల్లోనే కనిపిస్తాయి. ఈ సంస్థ 1829 లో లండన్ నగరంలో 'మెట్రోపాలిటన్ పోలీస్ ఫోర్స్' అనే పేరుతో కల్నల్ చార్లెస్ రోవాన్, సర్ రిచార్డ్ మెయ్నె అనే యిద్దరు వ్యక్తులచే స్థాపించబడింది.

అప్పట్లో ఈ సంస్థ ప్రధాన కార్యాలయాలు ఒక పెద్ద భవనంలో నెలకొల్పబడ్డాయి. ఆ భవనంలోనే ఒకప్పుడు స్కాట్లాండు దేశపు మహారాజులు నివసించేవారట. మన నగరాలలోని కొన్ని ప్రాంతాలకు 'పేట', 'బస్తీ', 'బజారు', 'గూడెం'- అనే పదాలు వాడుకలోకి వచ్చి నట్టే ఆ మహారాజులు నివసించిన ఆ ప్రాంతాన్ని ఆంగ్లేయులు 'యార్డ్' (Yard) అని పిలిచేవారు. దాంతో ఆ పోలీసు సంస్థను పేర్కొనదలిచిన ప్రజలందరూ అలవాటు ప్రకారం 'స్కాట్‌లాండ్ యార్డు' అనే సంబోధించడంతో కాలక్రమేణా ఆ పేరే చిరస్థాయిగా నిలిచిపోయి, ప్రపంచంలోని ఉత్తమ పోలీసు పరిశోధనా సంస్థగా చెరగని ముద్ర వేసింది. ఈ సంస్థలో సుమారు 30,000 మంది దాకా పనిచేస్తున్నారు. ఈ 'యార్డ్' ఒక్క లండన్ నగరమే కాకుండా యింగ్లాండు దేశంలో జరిగే ప్రతి చిన్న పెద్ద నేరాలన్నింటికి వకల్తాపుచ్చుకొని సంఘ వ్యతిరేక శక్తులను బంధించడంలో ఎంతో పేరు పొందింది. వారు పరిశోధించిన అనేక క్లిష్టమైన భయం కర కేసులలో 1949వ సంవత్సరంలో జరిగిన ఒక భయం కరమైన కేసువివరాలు యీ నెల మీకు అందజేస్తున్నాము]

1. నెత్తురు త్రాగే 'హేయ్!'

తలుపులు కిర్రుమని తెరుచుకున్నాయి. ఆమె గదిలోకి ప్రవేశించింది. ఆమె వెనుకే అతడు కూడా లోపికి అడుగు పెట్టాడు. గోడ ప్రక్కనున్న స్విచ్ బోర్డును చేత్తో తడిమి ఆ వ్యక్తి స్విచ్‌ను నొక్కాడు. లైటు వెలగ లేదు. విసుక్కుంటూ మరో స్విచ్

నొక్కాడు. జీరోవాట్ బల్బు ఎర్రగా వెలిగింది. "పెద్ద బల్బు మాడిపోయిందేమో" అన్నాడు అతను బొంగరు గొంతుతో, "అలా కుర్చీలో కూర్చోండి" అన్నాడు మళ్ళీ.

ఆమె వెళ్ళి గోడవారగా నున్న కుర్చీలో సర్దుకొని కూర్చుంది. ఆ వ్యక్తి పెదవులు తడుపుకున్నాడు. ఎర్రగా, నున్నగా కనిపిస్తున్న ఆమె వంక ఒకసారి తీక్షణంగా చూశాడు. అతడి కళ్ళు నక్షత్రాల్లా వెలిగాయి. చటుక్కున ప్రక్కకు తిరిగి, తలుపులు మూసి గొళ్ళెం పెట్టేశాడు.

"చాలా రోజుల తర్వాత నా అదృష్టం పండింది" అన్నాడు. పళ్ళు పటపట కొరికి పిడికిలి బిగించాడు.

గదిలో గుడ్డిగా వెలుగుతున్న దీపం వెలుగు సరిపోవడం లేదు. ఆ చీకటిలో కుర్చీలో కూర్చున్న స్త్రీ కళ్ళు చిట్లించి, అతనంటున్న మాటలు అర్థంకాక బిత్తర పోతూ చూసింది. అతడు గబగబా ఆమె వద్దకు వచ్చి అడ్డంగా నిలబడ్డాడు. అతడు విడుస్తున్న వేడి ఊపిరి ఆమె నుదురును తాకింది. ఒక్క క్షణం ఆమె ఒంటి మీద తేళ్లు ప్రాకినట్లయింది. ఒళ్ళు జలదరిస్తూంటే, అర్థం కాని భయంతో ఆమె నోరు తెరిచింది.

"వద్దు అరవక" అన్నాడు అతడు. అతని రెండు చేతులకూ గ్లవుస్ వున్నాయి. అతడు ఆమె రెండు చేతుల్నీ పట్టుకొని, ఆమె విదిలించుకునే లోపలే గబుక్కున వెనక్కు విరిచాడు. బాధతో ఆమె కెవ్వున కేక వేసింది. గజగజ వణికి పోతూ కుర్చీలో నుండి లేవ బోయింది. అతగాడు అందుకు అవకాశం యివ్వలేదు, మోకాలిని ఆమె తొడల మీదవేసి నొక్కి పట్టాడు. ఆమె రెండు

చేతుల్ని మరింతగా కలిపి కిందకు వంచి గోడకున్న గొలుసులకు కట్టేశాడు.

విలాసంగా, వికటంగా, భయంతో ఆమె ప్రాణాలు ఎగిరి పోయేలా నవ్వి చేతులు ఆమె గుండెల మీద వేశాడు. మెడ క్రింద జాకెట్ అంచులు చేతులకు తగిలాయి. పట్టి పర్రున లాగి పారేశాడు. అందమైన ఆమె దేహ సౌందర్యం వంక ఆకలిగా చూసి తలాడించాడు.

ఆమె పెదవులు వణికాయి. భయంతో నరాలు ఎదురు తిరిగాయి "ప్లీజ్, నన్నేమీ చేయకండి. నాకు పెళ్ళయింది" అంది.

"షటప్. నాక్కావలసింది నీ అందం కాదు" అన్నాడు అతను.

ఆమెనలాగే వదిలి పెట్టి ప్రక్కనున్న టేబుల్ సొరుగులాగి, ఒక చిన్న పెట్టెను బయటకి తీశాడు. ఆమె దగ్గరకు వచ్చాడు. పెట్టెను ఆమె కళ్ళ ముందు ఆడించాడు. పెట్టెలో ఏముందో ఆమెకు అర్థం కాలేదు. దీపానికి అడ్డంగా అతను నిలబడడంతో చీకటిలో అంతా నల్లగా కనిపిస్తోంది. పెట్టె మూత మీద చేయి వేశాడు. ఆమె కళ్ళు పెద్దవిచేసుకొని, నోట మాట రాకుండా అలాగే వుండిపోయింది.

అతను పెట్టెను వెనక్కు త్రిప్పి మూత తెరిచాడు. మరింత ముందుకు తెచ్చి లైటు వెలుగు దాని మీద పడేటట్టు కొద్దిగా ప్రక్కకు తిరిగి ఆమె వంక చూశాడు.

ఆమె దృష్టి పెట్టెలోని దాని మీదకు మళ్ళింది. వెలుగు కిరణంలో అది తళుక్కుమని మెరిసింది. లోనున్న దానిని చూడగానే ఆమె ఆగకుండా కేకలు వేయడం ప్రారంభించింది. అర్థం కాని భయం.

అతడి చేయి గాలిలోలేచి ఆమె దవడమీద ఛెళ్ళు మని నాట్యం చేసింది. ఎడమ చేతితో ఆమె నోరు నొక్కిపెట్టి, పెట్టెను బల్లమీద పడేసి, అందులోని కత్తిని కుడి చేతిలోకి తీసుకున్నాడు. ఆమె గింజుకోవడం ప్రారంభించింది. అయినా అతను ఆగలేదు. అతనికో ఆటగా వుంది అది. కొత్త కత్తి పదునుతో తళుకులు విరజిమ్ముతోంది. కుడిచేతిని ఆమె కంఠం వద్దకు తెచ్చి కత్తి మొనను గొంతు క్రింద అదిమి పట్టాడు.

ఆమెలో భయం క్షీణించి పోయింది. బోనులో చిక్కుకున్న ఎలుకలా విలవిలలాడింది. శరీరం మీద కత్తి ఆలస్యం భరించ లేనట్టుగా కసుక్కున లోనికి బలంగా దిగబడింది. చివరిసారిగా కెవ్వుమన్న కేకతో ఆమె తల ప్రక్కకు వాలిపోయింది.

ఆ వ్యక్తి మరోక్షణంలో టేబుల్ మీద రెడీగా వున్న గ్లాసును అందుకొని ఆమె కంఠం క్రింద కత్తి దిగబడిన చోట పట్టుకొన్నాడు. కత్తిని గిరగిర త్రిప్పుతూ పైకి లాగేశాడు. రక్తం జివ్వున విరజిమ్మింది. గ్లాసు ఎర్రటి, చిక్కటి వేడి రక్తంతో నిండిపోయింది! మరో క్షణంలో దానిని గుటగుట త్రాగి ఆ వ్యక్తి నోరు తుడుచుకున్నాడు! ఆవేశం తగ్గి మనసు నెమ్మది పడింది.

స్విచ్ బోర్డు దగ్గరకు వెళ్ళి, మరో స్విచ్ నొక్కాడు. పెద్ద ట్యూబులైటు వెలుగుతో గది నిండి పోయింది. రూములో ఒక ప్రక్కగా నీళ్ళ తొట్టెలా కనిపించే ఒక పెద్ద స్టీలు డ్రమ్ము వుంది. దాని ప్రక్కనే మూడు పెద్ద పెద్ద డబ్బాలు కూడా వున్నాయి. ఒక్కొక్క డబ్బాలోనూ పది గాలన్ల నీళ్ళు పోయవచ్చు.

ఆ వ్యక్తి గబగబా కుర్చీలోని శవాన్ని పదిలంగా

మోసుకొచ్చి దబ్బున స్టీలు తొట్టిలో వడేశాడు. ఆ తరువాత ఆ మూడు డబ్బాలలోని ద్రావకాన్ని తొట్టి లోకి కుమ్మరించి, తొట్టెను రేకుతో మూసేశాడు. గది అంతటిని మరోసారి జాగ్రత్తగా పరిశీలించి తృప్తిపడి. నవ్వుకుంటూ బయటకు వచ్చాడు. తలుపులు దగ్గరకు లాగి తాళంవేసి, చీకటో కలిసిపోయాడు.

ఆ రోజు శుక్రవారం. ఫిబ్రవరి 28, 1949.

* * *

రెండు రోజులు గడిచిపోయాయి. ఆ రోజు ఆదివారం. లండన్‌కు దగ్గరలోవున్న సౌత్ కెన్సిన్‌గ్టన్‌లోని ఆన్‌స్లోకోర్ట్ హోటల్లోని రెస్టారెంటులో సందడిగా వుంది.

ఆ హోటల్ ఒక విధంగా పెద్ద సత్రం లాంటిది. అందులో వున్న వారందరూ చాలా కాలంగా, సంవత్స రాలనుండీ నివసిస్తున్నారు. లండన్‌లో ఎక్కడో యిళ్ళు తీసుకొని నివసించడం కన్నా యిలా హోటళ్ళలో వాటాలు అద్దెకు తీసుకోవడం చాలా చౌక.

ఆ హోటల్లో గత తొమ్మిదేళ్ళ నుండీ మిసెస్ ఓలివ్ డీకన్, మిసెస్ కాన్‌స్టన్స్ లేవ్ యిద్దరూ ప్రక్క ప్రక్క వాటాల్లో వుంటున్నారు. మిసెస్ లేన్‌కు డీకన్ అంటే ఎంతో అభిమానం. ఆమెతో రోజుకు రెండు సార్లు అయినా బాతాఖానీ వెయ్యందే లేన్‌కు నిద్రపట్టదు. అలాంటి ఆవిడకు గత రెండు రోజుల నుండీ డీకన్ కనిపించక పోవడంతో పిచ్చి పట్టినట్టు, ఎటూ తోచక కాలు గాలిన పిల్లిలా తిరుగుతోంది. డీకన్‌కు లండన్ మహా నగరంలో నా అన్నవాళ్ళెవ్వరూ లేరు. భర్త సంవత్సరం క్రితమే, అపారమైన ఆస్థిని ఆమె పరం చేసి కళ్ళు మూశాడు. మరైతే డీకన్ తనతో మాటవరస

కైనా చెప్పకుండా ఎక్కడికి వెళ్ళిందో లేన్‌కు అర్థం కాలేదు

రెస్టారెంటులో కనిపించినవారినందరినీ డీకన్ గురించిఏవిషయమైనా చెప్పగలరేమోనని వాకబుచేస్తోంది. అక్కడే కాఫీ త్రాగుతున్న జాన్ జార్జ్‌హేయ్ కనిపించాడు. అతను కూడా ఆ హోటల్లో గత అయిదేళ్ళుగా వుంటున్నాడు ఏదో ఇంజనీయరింగ్ ఫర్మ్‌కి డైరక్టరు. డ్యూరాన్ డీకన్ కనిపించడం లేదని తెలుసుకొని అతను కూడా ఆశ్చర్యపోయాడు. డీకన్‌కు ఏదైనా అపాయం కలిగిందేమోఅనే ఆదుర్దాతో అనుమానం పీడిస్తూంటే యిద్దరూ పోలీసులకు రిపోర్టిచ్చారు.

ఆవిడను వెతికేందుకు స్కాట్‌లాండ్ యార్డు వేట ప్రారంభించింది. ప్రతి సంవత్సరం అలా వందల కొద్దీ వ్యక్తులు మాయమౌతూంటారు. యింట్లో అలిగి చెప్పకుండా వచ్చేసే యువకులు. ప్రేమాయణంలో పడి లేచిపోయే టైలా మజ్నూలు కోకొల్లలు. అయినా వారి పూర్తి వివరాలు, క్షేమసమాచారాలు తెలుసుకోవడమే పోలీసుల కర్తవ్యం.

చీఫ్ ఇనస్పెక్టర్ షెల్లీ సైమ్స్, డిటెక్టివ్ ఇనస్పెక్టర్ ఆల్బర్ట్ వెబ్ మిసెస్ డీకన్ గురించి దర్యాప్తు ప్రారంభించారు. ఆమె మాయమైన రోజున, ఆ శనివారం సాయంత్రం మిసెస్ డ్యూరాన్‌డీకన్ చక్కగా అలంకరించుకొని జార్జ్ హేయ్‌ను, అతని ఫ్యాక్టరీలో కలుసుకోబోతున్నట్టుగా సర్వీస్ బాయ్‌తో చెప్పి బయలుదేరిందట. అందరూ ఆమెను చూడటం అదే ఆఖరు సారి! ఆ విషయం జార్జ్ హేయ్ కూడా ఒప్పుకున్నాడు. కాని ఆమె మాత్రం ఆనాడు తనను కలుసుకోలేదనీ, పెట్రోలు

బంకు వద్ద గంటసేపు కాచుకుని తాను వెళ్ళిపోయాననీ అన్నాడు. దర్యాప్తులో ఆ విషయం నిజమేనని తేలింది.

అయితే డీకన్ ఏమయినట్టు? మార్గమధ్యంలోనే ఎలా మాయమైంది?

*   *   *

అవే తలుపులు క్రిరుమని తెరుచుకున్నాయి. హంతకుడు లోపలికి ప్రవేశించాడు. మిసెస్ డ్యూరాన్ డీకన్ శవాన్ని స్టీలు డ్రమ్ములో పడేసి మూడ్రోజు లయ్యాయి. డ్రమ్ముదగ్గరకు వెళ్ళి పైన ఉన్న మూతను తొలిగించి లోపల పరిశీలించాడు. అందులో పోసిన ద్రావకం చిక్కగా, దుర్వాసనలు వెదజల్లుతూ నురుగులు కక్కుతోంది. డీకన్ శవం మచ్చుకైనా అందులో కని పించడం లేదు. హంతకుడు గర్వంగా నవ్వుకున్నాడు. ప్రక్కనే వున్న బాత్‌రూం లోనికి డ్రమ్మును మళ్ళించి ద్రావకాన్ని మోరీలోకి క్రుమ్మరించాడు. డ్రమ్ము ఖాళీ అయింది.

*   *   *

డీకన్ కనిపించకుండాపోయి వారం రోజులైంది. అహోరాత్రులు కృషి చేస్తున్నా ధర్యాప్తు కుంటినడకే నడుస్తోంది. డిటెక్టివ్ ఆల్బర్ట్ విసుక్కుంటూ లేచి నిల బడ్డాడు. అతని టేబుల్ మీద లెటర్ ట్రేలో ఒక మూల పడున్న విజిటింగ్ కార్డు అతని దృష్టిని ఆకర్షించింది. దాన్ని అందుకొని చూశాడు. అది జాన్ హేయ్‌ది. అతని ఫ్యాక్టరీకి వెళ్ళి అతనితో మరోసారి మాట్లాడి వద్దామని కారులో బయలుదేరాడు.

'క్రాలీ' లోని ఫ్యాక్టరీ మేనేజర్ ఒక చిత్రమైన

విషయం చెప్పాడు. జార్జ్ జాహేయ్‌కు ఆ కంపెనీకి ఎలాంటి లావాదేవీలు లేవట. అతను తమ కంపెనీకి డైరెక్టర్ అని చెప్పుకోవడం కేవలం మోసమేనని మేనేజర్ నొక్కి చెప్పాడు. అయితే ఒక విషయం మాత్రం ఒప్పుకున్నాడు. జార్జ్‌హేయ్ ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా గత పది సంవత్సరాలుగా ఆ కంపెనీకి లండన్ రిప్రెజెంటేటివ్‌గా వ్యవహరిస్తున్నాడట. ఆ సేవకు ఫలంగా మేనేజర్, జార్జ్ హేయ్ ఉపయోగార్థం లియోపోల్డ్ రోడ్డులోని ఒక చిన్న స్టోర్‌రూమ్‌ను అతనికి వప్పచెప్పాడు. ఏవో కొన్ని ప్రత్యేకమైన పరిశోధనలకు హేయ్ ఆ గదిని ఉపయోగించుకుంటున్నట్టు తెలిసింది, అని అన్నాడు.

డిటెక్టివ్ వెబ్‌కు హేయ్ మీద అనుమానం వేసింది. అయినా అతను ఆ కంపెనీకి డైరెక్టరు అని చెప్పుకున్నంత మాత్రాన మిసెస్ డీకన్ మాయం కావడంతో అతని పాత్రను ఎలా అనుమానించడం?

జార్జ్ హేయ్ మీద పోలీసులు నిఘావేశారు. డిటెక్టివ్ వెబ్ కొంత మంది అనుచరులతో లియోపోల్డ్ వీధిలోని స్టోర్ రూమ్‌ను వెదకడానికి బయలు దేరాడు. గదికి తాళం వుంది. పోలీసులు తాళం పగల గొట్టుకొని లోపల ప్రవేశించారు. గది లోపల స్టీల్ డ్రమ్ము ఖాళీగా వుంది. అంచులలో మాత్రం ఏవో ఎర్రగా అతుక్కున్నట్లు కనిపించడంతో దానిని వెలికితీశారు. ఒకటే కుళ్ళు వాసన. మాంసం ముక్కల్లా వున్నాయి.

స్టీలు డ్రమ్ము ప్రక్కనే మూడు పది గాలన్ల డబ్బాలలో ఏదో ఆసిడ్ వుంది. బాత్ రూంలో పరీక్షిస్తున్న పోలీసులకి మోరీలో ఏదో నల్లగా మెరుస్తూ

కనిపించింది. మరో పది మంది పోలీసులు వెంటనే పారలు, పలుగులు పట్టుకొచ్చి మోరికున్న జల్లెడను లాగి పారేసి, అందులో వున్న చెత్తనంతటిని బయటకు తీశారు. ఆ చెత్తలో ఒక చిన్న ఎర్రని ప్లాస్టిక్ పర్సు, ఒక చిన్న కట్టుడు దంతం, కొన్ని వెంట్రుకలు, మరికొన్ని చిన్న చిన్న ఎముకలు దొరికాయి. డిటెక్టివ్ వెబ్ వాటినంతటినీ భద్రంగా ప్యాక్ చేయించి పరీక్ష కోసం లాబొరేటరీకి పంపించాడు.

స్టోర్ రూమును పరిశీలించిన ఆ పరిశోధనా బృందానికి మరి కొన్ని క్లూలు కూడా దొరికాయి. టబులు సొరుగులో రబ్బరు చేతి తొడుగులు, ఒక చిన్న పెట్టె కనిపించాయి. పెట్టెలో ఒక చిన్న పదునైన కత్తి, ఒక 38 వెబ్లీ ఆటోమెటిక్, కొన్ని రశీదులు వున్నాయి. అందులో ఒక రశీదు మాత్రం డిటెక్టివ్ కళ్ళకు బాగా ఆకట్టాయి. ఏదో ఒక విలువైన లేడీస్ కోట్‌ను డ్రైక్లీనింగ్‌కు తీసుకున్నట్టు లాండ్రీవాళ్ళు యిచ్చే స్లిప్ అది.

గదికి సీలువేసి పోలీసులు వచ్చేశారు. లాబొరేటరీలో వెంట్రుకల్ని, ఎముకలని పరీక్ష చేసిన నిపుణులు అవి ఒక స్త్రీకి చెందినవదని నిర్ధారణ చేశారు. ఒక దంత వైద్యుడు పోలీసులు చూపెట్టిన పంటిని పరీక్ష చేసి, అది తాను ఒకానొక డ్యూరన్-డీకన్ అనే ఆవిడకు కట్టినట్టు సాక్ష్యం యిచ్చాడు. మిసెస్ లేన్ ఎర్ర ప్లాస్టిక్ పర్సును గుర్తు పట్టింది.

డిటెక్టివ్‌లకు జార్జ్ హేయ్ మీద అనుమానం బలపడింది. ఎక్కడో ఏదో ఘోరమే జరిగి వుండాలని నిశ్చయమైంది. అయితే ఆ ఘోరమేమిటి? స్టోరు రూములో డబ్బాలలోని సల్ఫ్యూరిక్ యాసిడ్ వీడికెందుకు?

అసలింతకూ మిసెస్ డీకన్ బ్రతికి వుందా, లేదా? ఆవిడ ప్రాణాలతో కనిపించక పోయినా కనీసం ఆమె శవమైనా కనిపించాలికదా?

స్కాట్‌లాండ్ యార్డులోని నిపుణులందరూ కలిశారు. ప్రతి చిన్న విషయాన్ని కూడా పొల్లు పోకుండా జాగ్రత్తగా ఆరా తీశారు. జార్జ్ హేయ్ లక్షణాలు గల వ్యక్తే ఆ లేడీస్ కోటును తమకు వేసినట్టు లాండ్రీ వాళ్ళు చెప్పారు. అక్కడే బజారులోని ఒక నగల దుకాణంలో ఒక చిన్న నెక్లెస్‌ను అదే వ్యక్తి తాకట్టు పెట్టినట్టు తేలింది.

ఆ నెక్లెస్‌ను, కోటును గుర్తు పట్టిన డీకన్ స్నేహితులు అందరూ ఘొల్లుమన్నారు.

పోలీసులు మరో క్షణం ఆలస్యం చేయకుండా కోర్ట్ హోటల్లోని జార్జ్ హేయ్ గదిని తమ వశం చేసుకున్నారు. కాని ఆ పాటికే పిట్ట ఎగిరి పోయింది!

జాన్ జార్జ్ హేయ్ కోసం పోలీసులు నగరం నలుమూలలా వల పన్నారు. ప్రతి పోలీసు స్టేషనుకీ అతని వివరాలు తెలిపి, హెచ్చరించడానికి జార్జ్ ఫోటో ఒకటి అవసరమైంది. ఫోటో కోసం పోలీసులు పాత ఫైళ్ళను తిరిగేయవలసి వచ్చింది. హేయ్ పాత నేరస్తుడైతే అతని వివరాలన్నీ ఫైళ్ళలో దొరకవచ్చునని ఆశ. అదృష్టం ఫలించింది.

దొరికిన కొద్దిపాటి వివరాలతో జాన్ జార్జ్ హేయ్ జీవిత చరిత్రను అతి చాకచక్యంతో తిరిగేశారు. తీగ కదిపితే డొంకంతా కదిలినట్టు అంతవరకు ఎవ్వరికీ తెలియని అనేక విషయాలు వెలుగుకు వచ్చాయి.

జె. జి. హేయ్ 1909లో లింకాన్ షైర్‌లోని స్టాంఫర్డ్‌లో జన్మించాడు. అతనికి చిన్నప్పటి నుండీ

ఆకతాయి పనులంటే చాలా యిష్టం. రక రకాల నేరాల మీద నాలుగు సార్లు పోలీసుల ఆతిథ్యాన్ని స్వీకరించాడు. అతను 'లాయర్'గా కూడా కొన్నాళ్ళపాటు వేషం వేసుకొని ఎందరితోనో లావాదేవీలు పెట్టుకున్నాడు. ఘంతకాలను, వీలునామాలను, ఫోర్జరీ చేయడంలో అఖండుడు. అంతవరకు పాతిక మందిని మోసం చేసి యిరవై వేల పౌనుల దాకా సంపాదించాడు.

చివరకు ఎలాగైతేనేం మరో నెలరోజులకు హేయ్ పట్టుబడ్డాడు. నెరసిన వెంట్రుకల్లా కనిపించే విగ్గుతో, కంటికి కళ్ళజోడుతో ముసలివాడులా నాటకం ఆడజూసిన హేయ్‌ను అతని పాదరక్షలు పట్టిచ్చాయి. ప్లోర్ రూములో దొరికిన రశీదులలో పాదరక్షలు కొన్న రశీదు కూడా ఒకటి. ఆ షాపులో విచారించగా హేయ్ ఎలాంటి రకం చెప్పులు కొన్నాడో, వాటి రంగేమిటో పోలీసులకు తెలిసింది. కొత్తగా మెరుస్తున్న ఆ చెప్పులే హేయ్‌ను పట్టివ్వడానికి సహాయపడింది.

నాలుగు రోజులపాటు హేయ్ పోలీసుల ప్రశ్నలకు జవాబులు చెప్పడానికి నిరాకరించినా, చివరకు పోలీసులు చూపించిన సాక్ష్యాలను ఖండించలేక పోయాడు. ఒక్కొక్కటీ బయటపెట్టాడు.

అతనిచ్చిన వాఙ్మూలం, అందులోని వివరాలూ పోలీసు ఆఫీసర్లని గడగడలాడించాయి.

"జైల్లో వున్నప్పుడు నేనొక విచిత్రమైన రహస్యాన్ని కనుక్కొన్నాను. సల్ఫ్యూరిక్ యాసిడ్‌లో ముంచిన ఎలుకలు మరో నాలుగు గంటలకల్లా కరిగి పోతాయని తెలిసింది. ఎలుకల మాంసమే కరిగిపోతున్నప్పుడు మనిషి

మాంసం మాత్రం ఎందుకు కరగకూడదు?.... అబ్బ! నా ఒళ్ళంతా ఒకటే వేడి. నాలుక దాహంతో పిడచ కట్టుకు పోతోంది. ఐ లైక్ బ్లడ్! ఆ చిక్కని వేడి రక్తం తాగితే కాని నా దాహం తీరదు.... అందుకే అంత మందిని హత్యచేసాను. పదమూడు సార్లు పదమూడుమంది మందిని ఆ స్టోరు రూమ్ లోకి తీసుకొచ్చి మొదట్లో పిస్టల్ తో కాల్చి చంపాను. ఆ తరువాత హాయిగా, నింపాదిగా వారి కంఠాల్ని కత్తిరించి నాక్కావలసినంత రక్తాన్ని పిండుకున్నాను. హాయ్! ఎంత బావుంది, అయినా నా దాహం తీరటం లేదు!...

...చచ్చిన వారిని ఏం చెయ్యాలి? ఆ శవాల్ని ఎలా మాయం చేయాలో నాకు తెలుసు. అందుకే ముందుగా ముప్పై నలభై గాలన్ల సల్ఫ్యూరిక్ యాసిడ్ లో వారిని ముంచెత్తాను. పాపం వాళ్ళందరూ చక్కగా ఆ ద్రావకంలో కరిగి కలిసిపోయారు...శవాలే లేనప్పుడు హత్య జరిగిందని మీరెలా ఊహిస్తారు, ఎలా నిరూపించ గలరు? నాకు తెలుసు—అసలు రహస్యం తెలుసుకోవడం మీ బ్రహ్మతరం కాదని...? అదో భయంకరమైన పీడ కల! నా గొంతు దాహంతో ఎండిపోవడం నా కిష్టంలేదు. నాకు పిచ్చి పట్టిందనుకుంటున్నారు కదూ? అవును. నిజంగా నేను పిచ్చి వాడినే!...."యిలా యిష్టం వచ్చినట్టు పిచ్చి గీతలు గీసాడు.

జాన్ జార్జ్ హేయ్ అంతటి భయంకరుడు పదమూడు మంది ప్రాణాలు హరించి, వారి రక్తం త్రాగి, శవాల్ని కరిగించి మాయం చేసిన మేధావి. పోలీసులు మరో నిమిషం అలస్యం చేయకుండా ఆ పద

మూడు మంది యొక్క వివరాలను కూపీ లాగారు. అందరూ ధనవంతులే. ప్రతి ఒక్కడి తోనూ పరిచయం పెంపొందించుకొని, మాయ మాటలతో మోసం చేసి, ఆ గదిలోకి తీసుకొచ్చి పిస్టల్ పేల్చో, లేక గొడ్డలితో తలమీద బాది స్పృహ తప్పించో, వాళ్ళ రక్తం త్రాగి, శవాలను ద్రావకంలో కరగించేశాడు. అలా చనిపోయిన వారి ఆస్థి పాస్తులను, దొంగనోట్లు, దొంగ వీలునామాలు సృష్టించి తన స్వంతం చేసుకున్నాడు.

అలా వారి వద్దనుండి వివిధ రకాలుగా సంపాదించిన మొత్తం ఎనభై వేల పౌనులు! అంటే సుమారు 17 లక్షల రూపాయలు! హతులకు సంబంధించిన వస్తువులు, రేషన్ కార్డులు, కొన్ని నగలు అన్నీ జార్జ్ హేయ్ వద్ద నుండి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

కొరత!

పాల కొరకు క్యూలో నిలబడిన ఒక పెద్దమనిషి, "ఛ! ఛ! అన్నింటికి కొరతే అయింది. 'పాలకి కొరత, బియ్యానికి కొరత, చక్కెరకి కొరత, నీటికి కొరత, కొరత లేనిది ఏది?" పక్కతనితో అన్నాడు.

"పెరుగుతున్న జనాభాకి" తక్షణ జవాబిచ్చాడతను.

పేరు కోసం?

"ఏమే తిలకం, ఇవాళ్టి నుండి మీ ఆయన ధరలు తగ్గించాలని నిరాహార దీక్ష పట్టారటగా" తన స్నేహితురాలితో అంది కనకం.

"ఏం చేయ మన్నావే. ఇంట్లో బియ్యం లేవు. చేతిలో చిల్లి గవ్వ లేదు. ఎలాగూ పస్తులుండటమే గదా అని ఆ బోర్డు వ్రాసి ముందేసుక్కూర్చున్నారు".

జూలై 20, 1949 న కేసు కోర్టు కెక్కింది. వివరాలు తెలుసుకున్న లండన్ ప్రజలు అచేతనులై పోయారు. వాఙ్మూలంలో తనకు పిచ్చి పట్టిందని వ్రాయటం హత్యానేరం నుండి తప్పుకోడానికే నని అందరూ అభిప్రాయపడ్డారు.

హేయ్ అంతా కేవలం ధనాశతోనే అలాంటి ఘాతుకానికి ఒడిగట్టాడని, గొంతుకోసి రక్తం పిండుకొని త్రాగానని వాఙ్మూలం యివ్వటం కేవలం బూటకమేనని పోలీసుల తరుఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించాడు.

తను పిచ్చివాడిననీ, తన మతిస్థిమితం తప్పిన తరుణంలో గుడ్డిగా తనకు తెలియకుండానే ఆ హత్యలను చేయవలసి వచ్చిందనే హేయ్ వాదాన్ని అందరూ త్రోసి పుచ్చారు.

ముద్దాయి నిజంగానే పిచ్చివాడయితే, హత్యలను చేసిన తరువాత ఆ శవాల్ని ఎవరికీ కనిపించకుండా చేయాలనే సెపంతో కరిగించడం ఎందుకు? ఆ ప్రయత్నాలన్నీ అంత పకడ్బందీగా చేయగల తాహతు, నేర్పు మతితప్పిన మనిషికెలా వచ్చింది? అన్న ప్రశ్నలు అతని వాదాన్ని బలపర్చలేక పోయాయి.

పదమూడు మంది అమాయకులను మోసం చేసి, మాయం చేసిన అమానుష చక్రవర్తిని హంతకశ్రీగా నిర్ణయించడానికి జ్యూరీ సభ్యులకు సరిగ్గా పదిహేడు నిమిషాలు మాత్రమే పట్టాయి.

లండన్ ప్రజల్లో 'అతి భయంకరుడు'గా మరిచిపోలేని మహత్తర చరిత్రను సృష్టించుకున్న జాన్ జార్జి హేయ్ వాన్డ్స్వర్త్ జైలులో ఆగస్టు 6, 1949న ఉరి తీయబడ్డాడు.

✿

మీరే న్యాయనిర్ణేతలు అయితే? (3)

విశ్వం ఉస్సూరు మంటూ ఆఫీసులో నుండి రోడ్డు మీదకు వచ్చాడు. ఆలోచనలతో, పరధ్యానంగా ఫుట్‌పాత్ మీద అడుగులు వేస్తున్నాడు.

రోడ్డు ప్రక్కనే వున్న ఒక బంగళాలో నుండి రివర్స్ గేర్‌లో ఒక చిన్నకారు హారన్ మ్రోగించుకుంటూ రివ్వుమని బయటకు వచ్చి దురదృష్టవశాత్తు విశ్వాన్ని బలంగా గుద్దుకుంది. ఆ ప్రమాదంలో విశ్వం బాగా దెబ్బలు తిన్నాడు. హాస్పిటల్లో ఒక కాలు తీసేయ వలసి వచ్చింది. విశ్వం, కారు డ్రైవరు గోపాలం మీద కేసు పెట్టి తనకు నష్ట పరిహారం యిప్పించ వలసిందని కోర్టులో వేడు కున్నాడు.

గోపాలం తరపు లాయరు తీవ్రంగా వాదించాడు. విశ్వం రోడ్డు మీద పర ధ్యానంగా నడుస్తున్నాడు. తన జాగ్రత్తలో వుండ వలసిన బాధ్యత అతనిది. అంతే కాదు. కారు రివర్స్ గేర్‌లో వుంది. అయినప్పటికీ చెవులు చిల్లులు పడేట్టు హారన్ మోగించ బడింది కదా? అందువల్ల తప్పంతా విశ్వానిదే అన్నాడు. నష్ట పరిహారం మాకేలేదన్నాడు.

విశ్వం తరపు లాయరు మాత్రం తక్కువ తిన్నాడా? ప్రభుత్వం రోడ్డు ప్రక్కన ఫుట్ పాత్‌ను కట్టించింది ఎందుకు? రోడ్డులో ప్రమాదాలు, అపాయాలు జరుగకుండా పౌరులు నిస్సంకోచంగా వెళ్ళడానికే గదా? అలాంటప్పుడు మళ్ళీ పౌరుడు తన స్వంత క్షేమం కోసం అక్కడ ఎందుకాలోచించాలి. అంతే కాదు విశ్వం ఆఫీసులో ప్రొద్దున నుండి పనిచేసి డస్సిపోయి వచ్చాడు కదా? కాబట్టి పరధ్యానంగా వుండటంసహజమే. కారును రివర్స్ చేయడమే పెద్ద తప్పు, అన్నాడు.

ఆ సమయంలో మీరే న్యాయమూర్తులుగా వుంటే తీర్పు ఏ విధంగా ఇస్తారు?

(జవాబు 269 పేజీలో చూడండి)

శ్రీ భగవాన్